| **124** (జ్ఞాపకం చేసుకోండి) ఇబ్రాహీం (అలైహిస్సలాం)ను అతని ప్రభువు అనేక విషయాలలో పరీక్షించగా, అతను అన్నింటిలోనూ (నికార్సుగా) నెగ్గుకు వచ్చాడు. అప్పుడు అల్లాహ్ అతన్ని ఉద్దేశించి, "నేను నిన్ను ప్రజలకు నాయకునిగా చేస్తాను" అన్నాడు. దానికి అతను, "నా సంతానాన్ని కూడానా!" అని | వ ఇజిబ్‌తలా ఇబ్‌రాహీమ రబ్బుహూ బి కలిమాతిన్‌ ఫ అతమ్మహున్న్ ఖాల ఇన్నీ జాఇలుక లిన్నాసి ఇమామా. ఖాల వ మిన్‌ జుర్రియ్యతీ | وَإِذِ ٱبْتَلَىٰٓ إِبْرَٰهِـۧمَ رَبُّهُۥ بِكَلِمَٰتٍ فَأَتَمَّهُنَّ ۖ قَالَ إِنِّى جَاعِلُكَ لِلنَّاسِ إِمَامًا ۖ قَالَ وَمِن ذُرِّيَّتِى ۖ قَالَ لَا يَنَالُ عَهْدِى ٱلظَّٰلِمِينَ ﴿١٢٤﴾ |

31. దాని బోధనలను తమ నిజ జీవితంలో పాటిస్తారు. (121వ ఆయతు)
32. గ్రంథవహుల్లో దైవప్రవక్త (సఅసం) సందేశాన్ని విశ్వసించనివారు నరకానికి పోతారు (సహీహ్ ముస్లిం). (121వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| అడిగాడు. అప్పుడు అల్లాహ్, "దుర్మార్గులకు నా వాగ్దానం వర్తించదు" అని సమాధానం ఇచ్చాడు. | ఖాల లా యనాలు అహ్ది జ్వాల్లిమీన్ (124) | |
| **125** (జ్ఞాపకం చేసుకోండి) మేము ఈ గృహాన్ని(కాబా గృహాన్ని)మానవులందరి పుణ్యక్షేత్రంగానూ, శాంతి నిలయంగానూ చేశాము. మీరు ఇబ్రాహీము నిలబడిన ప్రదేశాన్ని నమాజు స్థలంగా చేసుకోండి. "నా గృహాన్ని (సందర్శించి) ప్రదక్షిణ చేసే వారికోసం, అక్కడ ఏతెకాఫ్ పాటించేవారికోసం, రుకూ సజ్దాలు చేసే వారికోసం మీరు దానిని పరిశుభ్రంగా, పరిశుద్ధంగా ఉంచాలి" అని ఇబ్రాహీము, ఇస్మాయీలు నుంచి మేము వాగ్దానం తీసుకున్నాము. | వ ఇజ్ జఅల్‌నల్ బైత మత్సాబత ల్లిన్నాసి వ అమ్‌నా వత్తఖిజూ మిమ్ మ్మకామి ఇబ్‌రాహీమ ముస్వల్లా. వ అహిద్‌నా ఇలా ఇబ్‌రాహీమ వ ఇస్‌మాఈల అన్ త్వహ్హిరా బైతియ లి త్వాఇఫీన వల్ ఆకిఫీన వ ర్రుక్కఇ స్సుజూద్ (125) | وَاِذْ جَعَلْنَا الْبَيْتَ مَثَابَةً لِّلنَّاسِ وَاَمْنًا ۗ وَاتَّخِذُوْا مِنْ مَّقَامِ اِبْرٰهٖمَ مُصَلًّى ۗ وَعَهِدْنَآ اِلٰٓى اِبْرٰهٖمَ وَاِسْمٰعِيْلَ اَنْ طَهِّرَا بَيْتِيَ لِلطَّآئِفِيْنَ وَالْعٰكِفِيْنَ وَالرُّكَّعِ السُّجُوْدِ ﴿١٢٥﴾ |
| **126** "నా ప్రభూ! నీవుఈ ప్రదేశాన్ని శాంతి నగరంగా చెయ్యి. ఈ నగరవాసులలో అల్లాహ్‌ను, అంతిమ దినాన్నీ విశ్వసించే వారికి పండ్లు ఫలాలను ఆహారంగా ప్రసాదించు" అని ఇబ్రాహీం అర్థించినప్పుడు అల్లాహ్ ఈ విధంగా పలికాడు: "విశ్వసించనివారికి కూడా నేను కొంత ప్రయోజనం చేకూర్చుతాను. కాని చివరకు వారిని అగ్నిశిక్ష వైపుకు ఈడుస్తాను. అది అత్యంత చెడ్డ నివాస స్థలం." | వ ఇజ్ ఖాల ఇబ్‌రాహీము రబ్బిజ్అల్ హాజా బలదన్ ఆమినవ్ వర్‌జుక్ అహ్‌లహూ మిన త్సమరాతి మన్ ఆమన మిన్‌హుమ్ బిల్లాహి వల్ యౌమిల్ఆఖిర్ ఖాల వ మన్ కఫర ఫ ఉమత్తిఉహూ ఖలీలన్ త్సుమ్మ అద్వ్‌త్వర్రుహూ ఇలా అజాబి న్నార్ వ బిఅ్‌సల్ మస్వీర్ (126) | وَاِذْ قَالَ اِبْرٰهٖمُ رَبِّ اجْعَلْ هٰذَا بَلَدًا اٰمِنًا وَّارْزُقْ اَهْلَهٗ مِنَ الثَّمَرٰتِ مَنْ اٰمَنَ مِنْهُمْ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ۗ قَالَ وَمَنْ كَفَرَ فَاُمَتِّعُهٗ قَلِيْلًا ثُمَّ اَضْطَرُّهٗٓ اِلٰى عَذَابِ النَّارِ ۗ وَبِئْسَ الْمَصِيْرُ ﴿١٢٦﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్టు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 127 ఇబ్రాహీం (అలైహిస్సలాం), ఇస్మాయీల్ (అలైహిస్సలాం)– ఇద్దరూ (కాబా) గృహ పునాదులను, గోడలను లేపుతూ ఇలా ప్రార్థించే వారు: "మా ప్రభూ! మా సేవను స్వీకరించు. నీవు మాత్రమే సర్వం వినేవాడవు, సర్వం తెలిసినవాడవు." | వ ఇజ్ యర్ఫఉ ఇబ్‌రాహీముల్ ఖవాఇద మినల్ బైతి వ ఇస్‌మాఈల్ రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అన్‌తస్సమీఉల్ అలీమ్ (127) | وَإِذْ يَرْفَعُ إِبْرٰهِمُ الْقَوَاعِدَ مِنَ الْبَيْتِ وَإِسْمٰعِيلُ ۖ رَبَّنَا تَقَبَّلْ مِنَّا ۖ إِنَّكَ أَنْتَ السَّمِيعُ الْعَلِيمُ ﴿١٢٧﴾ |
| 128 "మా ప్రభూ! మమ్మల్ని నీ విధేయులు (ముస్లిములు)గా చేసుకో. మా సంతతినుండి కూడా నీ విధేయతకు కట్టుబడి ఉండే ఒక సమూహాన్ని ప్రభవింపజెయ్యి. మాకు మా ఆరాధనా రీతులను నేర్పు. మమ్మల్ని క్షమించు. నిశ్చయంగా నీవు మాత్రమే పశ్చాత్తాపాన్ని స్వీకరించే వాడవు, అపారంగా కరుణించే వాడవు." | రబ్బనా వజ్అల్‌నా ముస్‌లిమైని లక వ మిన్ జుర్రియ్యతినా ఉమ్మతమ్ ముస్‌లిమత ల్లక వ అరినా మనాసికనా వ తుబ్ అలైనా ఇన్నక అన్‌త త్తవ్వాబు ర్రహీమ్ (128) | رَبَّنَا وَاجْعَلْنَا مُسْلِمَيْنِ لَكَ وَمِنْ ذُرِّيَّتِنَا أُمَّةً مُسْلِمَةً لَكَ ۖ وَأَرِنَا مَنَاسِكَنَا وَتُبْ عَلَيْنَا ۖ إِنَّكَ أَنْتَ التَّوَّابُ الرَّحِيمُ ﴿١٢٨﴾ |
| 129 "మా ప్రభూ! నీ వాక్యాలను వారికి చదివి వినిపించే, గ్రంథ జ్ఞానాన్ని నేర్పించే, విజ్ఞతా వివేచనలను[33] విడమరచిచెప్పే, వారిని పరిశుద్ధపరచే[34] ఒక ప్రవక్తను స్వయంగా వారిజాతి నుండే వారిలో ప్రభవింపజెయ్యి. నిస్సందేహంగా నీవు సర్వాధికుడవు, వివేకవంతుడవు." | రబ్బనా వబ్అస్ ఫీహిమ్ రసూలమ్ మిన్‌హుమ్ యత్‌లూ అలైహిమ్ ఆయాతిక వ యుఅల్లిముహుముల్ కితాబ వల్ హిక్మత వ యుజక్కీహిమ్ ఇన్నక అన్‌తల్ అజీజుల్ హకీమ్ (129) | رَبَّنَا وَابْعَثْ فِيهِمْ رَسُولًا مِنْهُمْ يَتْلُوا عَلَيْهِمْ اٰيٰتِكَ وَيُعَلِّمُهُمُ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَيُزَكِّيهِمْ ۖ إِنَّكَ أَنْتَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿١٢٩﴾ |

33. గ్రంథం అంటే దివ్య ఖుర్ఆన్ అనీ, విజ్ఞత అంటే హదీసు అనీ భావం. (129వ ఆయతు)
34. 'పరిశుద్ధపరచటం' అంటే తన జాతి ప్రజలను మూఢాచారాల నుంచి, బహుదైవారాధన నుంచి కాపాడటం, నైతికపు రుగ్మతలను నిర్మూలించటం (129వ ఆయతు)

| | | |
|---|---|---|
| ع<br>అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث<br>త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز<br>జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ<br>జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **130** శుద్ధ అవివేకి మాత్రమే ఇబ్రాహీం ధర్మం (విధానం) పట్ల విరక్తి చెందుతాడు. మేము అతన్ని ప్రపంచంలోనూ ఎన్నుకున్నాము, పరలోకంలో కూడా అతడు సజ్జనుల సరసన ఉంటాడు. | వ మైఁ య్యర్‌గబు అమ్ మిల్లతి ఇబ్‌రాహీమ ఇల్లా మన్ఁ సఫిహ నఫ్‌సహ్. వల ఖదిస్త్వఫైనాహు ఫిద్దున్‌యా వ ఇన్నహూ ఫిల్ ఆఖిరతి ల మిన స్వాలిహీన్ (130) | وَمَنْ يَّرْغَبُ عَنْ مِّلَّةِ اِبْرٰهٖمَ اِلَّا مَنْ سَفِهَ نَفْسَهٗ ؕ وَلَقَدِ اصْطَفَيْنٰهُ فِى الدُّنْيَا ۚ وَاِنَّهٗ فِى الْاٰخِرَةِ لَمِنَ الصّٰلِحِيْنَ ﴿۱۳۰﴾ |
| **131** "(ఆత్మ) సమర్పణ చేసుకో" అని అతని ప్రభువు అతన్ని ఆదేశించినప్పుడల్లా, "సకల లోకాల ప్రభువు సమక్షంలో నన్ను నేను సమర్పించుకున్నాను"[35] అని అతను సమాధానం ఇచ్చాడు. | ఇజ్ ఖాల లహూ రబ్బుహూ అస్‌లిమ్. ఖాల అస్‌లమ్‌తు లి రబ్బిల్ ఆలమీన్ (131) | اِذْ قَالَ لَهٗ رَبُّهٗۤ اَسْلِمْ ۙ قَالَ اَسْلَمْتُ لِرَبِّ الْعٰلَمِيْنَ ﴿۱۳۱﴾ |
| **132** ఈ ఉపదేశమే ఇబ్రాహీం మరియు యాఖూబ్ తమ సంతానానికి చేశారు. (వారిలా అన్నారు:) "నా బిడ్డలారా! అల్లాహ్ మీ కోసం ఈ (విధేయతా) ధర్మాన్నే ఇష్టపడ్డాడు. కనుక మీరు ముస్లింలుగా తప్ప మరణించకూడదు సుమా!" | వ వస్సా బిహా ఇబ్‌రాహీము బనీహి వ యఅ్‌ఖూబ్. యా బనియ్య ఇన్నల్లాహస్త్వఫా లకుము ద్దీన ఫలా తమూతున్న ఇల్లా వ అన్ఁతుమ్ ముస్‌లిమూన్ (132) | وَوَصّٰى بِهَآ اِبْرٰهٖمُ بَنِيْهِ وَيَعْقُوْبُ ؕ يٰبَنِىَّ اِنَّ اللّٰهَ اصْطَفٰى لَكُمُ الدِّيْنَ فَلَا تَمُوْتُنَّ اِلَّا وَاَنْتُمْ مُّسْلِمُوْنَ ﴿۱۳۲﴾ |
| **133** ఏమిటీ, యాఖూబ్ మరణ ఘడియల్లో ఉన్నప్పుడు మీరక్కడ ఉన్నారా? ఆ సమయంలో ఆయన తన సంతానాన్నుద్దేశించి, "నా తదనంతరం మీరు దేనిని ఆరాధిస్తారు?" అని అడిగాడు. దానికి | అమ్ కున్ఁతుమ్ షుహదాఅ ఇజ్ హద్వర యఅ్‌ఖూబల్ మౌతు ఇజ్ ఖాల లి బనీహి మా తఅ్‌బుదూన మిమ్ బఅ్‌దీ. ఖాలూ నఅ్‌బుదు ఇలాహక వ | اَمْ كُنْتُمْ شُهَدَآءَ اِذْ حَضَرَ يَعْقُوْبَ الْمَوْتُ ۙ اِذْ قَالَ لِبَنِيْهِ مَا تَعْبُدُوْنَ مِنْ بَعْدِىْ ؕ قَالُوْا نَعْبُدُ اِلٰهَكَ وَاِلٰهَ اٰبَآئِكَ اِبْرٰهٖمَ |

35. అరబీలో అస్లిమ్ అని వుంది. ఇస్లాం దీని మూల పదం. అల్లాహ్ సమక్షంలో దాసుడు ఆత్మ సమర్పణ చేసుకోవటాన్ని ఇస్లాం అంటారు. అల్లాహ్ ఆజ్ఞాపించిన మతధర్మం ఇదే. మొట్టమొదటి మానవుడు ఆదం నుంచి చిట్టచివరి దైవప్రవక్త ముహమ్మద్ (స) ప్రబోధించిన జీవన విధానం కూడా ఇదే. అల్లాహ్ సమక్షంలో ఆత్మ సమర్పణ చేసుకునే వ్యక్తిని "ముస్లిం" అంటారు. (131వ ఆయతు)

| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' — అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| వారంతా, "మీ ఆరాధ్య దైవాన్ని, మీ పితామహులగు ఇబ్రాహీం, ఇస్మాయీలు, ఇస్హాఖ్‌ల ఆరాధ్య దైవం అయిన ఏకైక ఆరాధ్యుణ్ణి మాత్రమే ఆరాధిస్తాము,[36] ఆయనకే విధేయులమై ఉంటాము" అని జవాబు ఇచ్చారు. | ఇలాహ అబాఇక ఇబ్‌రాహీమ వ ఇస్మాఈల వ ఇస్హాఖ ఇలాహవ్ వాహిదవ్ వ నహ్ను లహూ ముస్‌లిమూన్ (133) | وَإِسْمٰعِيلَ وَإِسْحٰقَ إِلٰهًا وَّاحِدًا ۚ وَّنَحْنُ لَهٗ مُسْلِمُوْنَ ١٣٣ |
| **134** అది గతించిన ఒక సమూహం. వారు చేసుకున్నది వారికి చెందుతుంది. మీరు చేసేది మీకు చెందుతుంది. వారి కర్మల గురించి మీరు ప్రశ్నించబడరు. | తిల్‌క ఉమ్మతున్ ఖద్ ఖలత్ లహా మా కసబత్ వ లకుమ్ మా కసబ్‌తుమ్ వలా తుస్అలూన అమ్మా కానూ యఅ్‌మలూన్ (134) | تِلْكَ اُمَّةٌ قَدْ خَلَتْ ۚ لَهَا مَا كَسَبَتْ وَلَكُمْ مَّا كَسَبْتُمْ ۚ وَلَا تُسْئَلُوْنَ عَمَّا كَانُوْا يَعْمَلُوْنَ ١٣٤ |
| **135** మీరు యూదులుగానో, క్రైస్తవులుగానో మారిపోతే సన్మార్గం పొందగలరని వారు అంటారు. (ఓ ముహమ్మద్!)మీరు వారికి స్పష్టంగా చెప్పండి: "కాదు, ఇబ్రాహీము ధర్మాన్ని అనుసరించే వారే సన్మార్గం పై ఉన్నారు. ఇబ్రాహీం స్వచ్ఛమైన ఏకదైవారాధకుడు, అతను బహు దైవోపాసకుడు కాదు."[37] | వ ఖాలూ కూనూ హూదన్ ఔ నసారా తహ్‌తదూ. ఖుల్ బల్ మిల్లత ఇబ్‌రాహీమ హనీఫా. వమా కాన మినల్ ముష్‌రికీన్ (135) | وَقَالُوْا كُوْنُوْا هُوْدًا اَوْ نَصٰرٰى تَهْتَدُوْا ۗ قُلْ بَلْ مِلَّةَ اِبْرٰهٖمَ حَنِيْفًا ۗ وَمَا كَانَ مِنَ الْمُشْرِكِيْنَ ١٣٥ |
| **136** (ముస్లిములారా!) మీరు ఇలా ప్రకటించండి :"మేము అల్లాహ్‌ను విశ్వసించాము. మాపై అవతరింప జేయబడిన దానినీ, ఇబ్రాహీం, ఇస్మాయీల్, ఇస్హాఖ్, యాఖూబ్ మరియు వారి సంతతిపై అవత | ఖాలూ ఆమన్నా బిల్లాహి వమా ఉన్‌జిల ఇలైనా వమా ఉన్‌జిల ఇలా ఇబ్‌రాహీమ వ ఇస్మాఈల వ ఇస్హాఖ వ యఅ్‌ఖూబ వల్ అస్‌బాతి | قُوْلُوْٓا اٰمَنَّا بِاللّٰهِ وَمَآ اُنْزِلَ اِلَيْنَا وَمَآ اُنْزِلَ اِلٰٓى اِبْرٰهٖمَ وَاِسْمٰعِيْلَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ وَالْاَسْبَاطِ وَمَآ اُوْتِيَ مُوْسٰى وَعِيْسٰى وَمَآ |

36. ఆయనే అల్లాహ్. ఆయనను మాత్రమే ఆరాధిస్తాము. (133వ ఆయతు)

https://teluguislam.net/quran/
Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ / జే | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| రింపజేయబడిన దానినీ, మూసా, ఈసా ప్రవక్తలకు వారి ప్రభువు తరఫున వొసగబడిన దానిని కూడా మేము విశ్వసించాము. మేము వారిలో ఎవరి మధ్యకూడా ఎలాంటి విచక్షణ (వివక్ష)ను పాటించము. మేము ఆయనకే విధేయులము." | వమా ఊతియ మూసా వ ఈసా వమా ఊతియ న్నబియ్యూన మిర్రబ్బిహిమ్ లా నుఫర్రిఖు బైన అహదిమ్ మిన్‌హుమ్ వ నహ్‌ను లహూ ముస్‌లిమూన్ (136) | أُوتِيَ النَّبِيُّونَ مِن رَّبِّهِمْ ۚ لَا نُفَرِّقُ بَيْنَ أَحَدٍ مِّنْهُمْ وَنَحْنُ لَهُ مُسْلِمُونَ ﴿١٣٦﴾ |
| 137 ఒకవేళ వారు మీరు విశ్వసించినట్లే విశ్వసిస్తే, సన్మార్గం పొందగలరు. విముఖత గనక చూపితే వారు వైరభావానికి లోనై ఉన్నారన్నది సుస్పష్టం. వారి బారినుండి (రక్షించటానికి) నీకు అల్లాహ్ చాలు. ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. | ఫ ఇన్ ఆమనూ బి మిత్స్‌లి మా ఆమన్‌తుమ్ బిహీ ఫ ఖదిహ్‌తదౌ. వ ఇన్ తవల్లౌ ఫ ఇన్నమా హుమ్ ఫీ షిఖాఖ్ ఫస యక్ఫీకహుముల్లాహ్. వ హువస్ సమీఉల్ అలీమ్ (137) | فَإِنْ آمَنُوا بِمِثْلِ مَا آمَنتُم بِهِ فَقَدِ اهْتَدَوا ۖ وَّإِن تَوَلَّوْا فَإِنَّمَا هُمْ فِي شِقَاقٍ ۖ فَسَيَكْفِيكَهُمُ اللَّهُ ۚ وَهُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿١٣٧﴾ |
| 138 అల్లాహ్ రంగును స్వీకరించండి. అల్లాహ్ రంగుకన్నా మంచి రంగు ఎవరిది కాగలదు?[38] మేము మాత్రం ఆయన్నే ఆరాధిస్తాము. | స్విబ్‌గతల్లాహ్. వ మన్ అహ్‌సను మినల్లాహి స్విబ్‌గతవ్ వ నహ్‌ను లహూ ఆబిదూన్ (138) | صِبْغَةَ اللَّهِ ۖ وَمَنْ أَحْسَنُ مِنَ اللَّهِ صِبْغَةً ۖ وَنَحْنُ لَهُ عَابِدُونَ ﴿١٣٨﴾ |
| 139 వారితో చెప్పు: "ఏమిటీ, మాకూ ప్రభువు, మీకూ ప్రభువు అయిన అల్లాహ్ విషయంలో మీరు మాతో వాదులాడుతారా? మా ఆచరణలు మాకు, మీ ఆచరణలు మీకు. మేము ఆయనకే అంకితం అయ్యాము. | ఖుల్ అ తుహాజ్జూననా ఫిల్లాహి వ హువ రబ్బునా వ రబ్బుకుమ్ వ లనా అత్‌మాలునా వ లకుమ్ అత్‌మాలుకుమ్ వ నహ్‌ను లహూ ముఖ్‌లిస్వూన్ (139) | قُلْ أَتُحَاجُّونَنَا فِي اللَّهِ وَهُوَ رَبُّنَا وَرَبُّكُمْ وَلَنَا أَعْمَالُنَا وَلَكُمْ أَعْمَالُكُمْ وَنَحْنُ لَهُ مُخْلِصُونَ ﴿١٣٩﴾ |

37. దైవత్వంలో అల్లాహ్‌తోపాటు వేరొకరికి భాగం కల్పించేవారు కాదు. (135వ ఆయతు)
38. క్రైస్తవం (బాప్తిస్మం) పుచ్చుకోదలచిన వారందరికీ క్రైస్తవులు పసుపు పచ్చని నీరు ఇస్తారు. బాప్తిస్మం పుచ్చుకోని వారిని వారు పరిశుద్ధులుగా భావించరు. అల్లాహ్ వారి ఈ పోకడను ఖండిస్తూ, అసలు రంగు అల్లాహ్‌దేనని,

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౽...అగూ౽... అన్నట్లు; గటర్ గూ౽... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **140** "ఇబ్రాహీము, ఇస్మాయీలు, ఇస్హాఖు, యాకూబు మరియు వారి సంతానం యూదులుగానో, క్రైస్తవులుగానో ఉన్నారని మీరు అంటున్నారా? ఏమిటీ, మీకు ఎక్కువ తెలుసా లేక అల్లాహ్‌కు ఎక్కువ తెలుసా?" అని వారిని అడుగు. అల్లాహ్ అప్పగించిన సాక్ష్యాన్ని[39] దాచిపెట్టే వానికన్నా ఎక్కువ అన్యాయస్థుడు ఎవడు కాగలడు? మీ చేష్టల పట్ల అల్లాహ్ అజాగ్రత్తగా లేదు. | అమ్ తఖూలూన ఇన్న ఇబ్‌రాహీమ వ ఇస్మాఈల వ ఇస్హాఖ వ యఅ్‌ఖూబ వల్ అస్‌బాత్వ కానూ హూదన్ అవ్ నస్వారా. ఖుల్ అ అన్(తుమ్ అఅ్‌లము అమిల్లాహ్. వ మన్ అజ్‌లము మిమ్మన్ కతమ షహాదతన్ ఇన్‌దహూ మినల్లాహ్ వమల్లాహు బి గాఫిలిన్ అమ్మా తఅ్‌మలూన్ (140) | أَمْ تَقُولُونَ إِنَّ إِبْرٰهِمَ<br>وَإِسْمٰعِيلَ وَإِسْحٰقَ وَيَعْقُوبَ<br>وَالْأَسْبَاطَ كَانُوا هُودًا أَوْ<br>نَصٰرٰى ۗ قُلْ ءَأَنتُمْ أَعْلَمُ أَمِ<br>اللّٰهُ ۗ وَمَنْ أَظْلَمُ مِمَّن كَتَمَ<br>شَهٰدَةً عِندَهُۥ مِنَ اللّٰهِ ۗ وَمَا اللّٰهُ<br>بِغٰفِلٍ عَمَّا تَعْمَلُونَ ﴿١٤٠﴾ |
| **141** అది గతించిన ఓ సమాజం. వారు చేసుకున్నది వారికి చెందుతుంది. మీరు చేసుకున్నది మీకు లభిస్తుంది. వారి కర్మల గురించి మీరు ప్రశ్నించబడరు. | తిల్‌క ఉమ్మతున్( ఖద్ ఖలత్ లహా మా కసబత్ వలకుమ్ మ్మా కసబ్‌తుమ్ వలా తుస్అలూన అమ్మా కానూ యఅ్‌మలూన్ (141) | تِلْكَ أُمَّةٌ قَدْ خَلَتْ ۖ لَهَا مَا<br>كَسَبَتْ وَلَكُم مَّا كَسَبْتُمْ ۖ<br>وَلَا تُسْـَٔلُونَ عَمَّا كَانُوا يَعْمَلُونَ ﴿١٤١﴾ |
| **142** "వీరు ఏ ఖిబ్లా వైపుకు[40] అభిముఖులయ్యేవారో దాన్నుంచి మరలటానికి కారణం ఏమిటీ?" అని మూర్ఖజనులు అంటారు. (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: తూర్పు పడమరలు (అన్నీ) అల్లాహ్‌వే. తాను తలచిన వారికి ఆయన రుజుమార్గం చూపుతాడు.[41] | స యఖూలు స్సుఫహాఉ మిన న్నాసి మా వల్లాహుమ్ అన్ ఖిబ్‌లతిహిముల్లతీ కానూ అలైహా ఖుల్ లిల్లాహిల్ మష్‌రిఖు వల్ మగ్‌రిబ్. యహ్‌దీ మయ్( యషాఉ ఇలా స్విరాత్విమ్ ముస్తఖీమ్ (142) | سَيَقُولُ السُّفَهَاءُ مِنَ النَّاسِ<br>مَا وَلّٰىهُمْ عَن قِبْلَتِهِمُ الَّتِي<br>كَانُوا عَلَيْهَا ۚ قُل لِّلّٰهِ الْمَشْرِقُ<br>وَالْمَغْرِبُ ۚ يَهْدِي مَن يَشَاءُ إِلٰى<br>صِرٰطٍ مُّسْتَقِيمٍ ﴿١٤٢﴾ |

అల్లాహ్ రంగును మించినది వేరొకటి లేదని చెప్పాడు. అల్లాహ్ రంగు అంటే భావం సహజ ధర్మం. సహజ ధర్మం ఇస్లాం మాత్రమే. (138వ ఆయతు)

39. ఇస్లాం సత్య ధర్మమనీ, ముహమ్మద్(స) ఈలోకంలో ప్రవక్తగా రానున్నారని పూర్వపు గ్రంథాల్లో గల ధ్రువీకరణలు.
40. ఏ దిక్కుకు తిరిగి నమాజ్ చేసేవారో... (142వ ఆయతు)
41. 144వ వాక్యంలోని ఆజ్ఞ అవతరించక ముందు ప్రవక్త ముహమ్మద్ (స), ఆయన సహచరులు ఉత్తర దిక్కున

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

143 అదే విధంగా మేము మిమ్మల్ని ఒక "న్యాయశీల సమాజం"(ఉమ్మతె వసత్)గా చేశాము–మీరు ప్రజలపై సాక్షులుగా, ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) మీపై సాక్షిగా ఉండటం కోసం (మేమిలా చేశాము.) ప్రవక్తకు విధేయత చూపటంలో ఎవరు నిజాయితీపరులో, మరెవరు వెనుతిరిగి పోయేవారో తెలుసుకునే (పరీక్షించే) నిమిత్తమే మేము, పూర్వం నీవు అభిముఖుడవై ఉండిన దిశను మీ 'ఖిబ్లా'గా నిర్ధారించాము. ఇదెంతో కష్టమైన విషయమే అయినప్పటికీ అల్లాహ్ సన్మార్గం చూపిన వారికి (ఏ మాత్రం కష్టతరం కాదు). అల్లాహ్ మీ విశ్వాసాన్ని వృధా కానివ్వడు. నిశ్చయంగా అల్లాహ్ (తన దాసులైన) మానవుల యెడల అమితమైన వాత్సల్యం కలవాడు! పరమ కృపాశీలుడు.

వ కజాలిక జఅల్‌నాకుమ్ ఉమ్మతవ్ వసత్వ ల్లి తకూనూ షుహదాఅ అలన్నాసి వ యకూన ర్రసూలు అలైకుమ్ షహీదా వమా జఅల్‌నల్ కిబ్‌లతల్లతీ కున్‌త అలైహా ఇల్లా లినఅ్‌లమ మయ్ యత్తబిఉర్రసూల మిమ్మయ్ యన్‌కలిబు అలా అకిబైహ్. వ ఇన్ కానత్ ల కబీరతన్ ఇల్లా అలల్లజీన హదల్లాహ్. వమా కానల్లాహు లి యుదీఅ ఈమానకుమ్ ఇన్నల్లాహ బిన్నాసి ల రఊఫు ర్రహీమ్ (143)

وَكَذٰلِكَ جَعَلْنٰكُمْ اُمَّةً وَّسَطًا
لِّتَكُوْنُوْا شُهَدَآءَ عَلَى النَّاسِ
وَيَكُوْنَ الرَّسُوْلُ عَلَيْكُمْ
شَهِيْدًا ؕ وَمَا جَعَلْنَا الْقِبْلَةَ
الَّتِىْ كُنْتَ عَلَيْهَاۤ اِلَّا لِنَعْلَمَ مَنْ
يَّتَّبِعُ الرَّسُوْلَ مِمَّنْ يَّنْقَلِبُ عَلٰى
عَقِبَيْهِ ؕ وَاِنْ كَانَتْ لَكَبِيْرَةً اِلَّا
عَلَى الَّذِيْنَ هَدَى اللّٰهُ ؕ وَمَا كَانَ
اللّٰهُ لِيُضِيْعَ اِيْمَانَكُمْ ؕ اِنَّ اللّٰهَ
بِالنَّاسِ لَرَءُوْفٌ رَّحِيْمٌ ﴿۱۴۳﴾

144 (ఓ ప్రవక్తా!) నువ్వు నీ ముఖాన్ని మాటిమాటికీ ఆకాశం వైపుకు ఎత్తటం మేము గమనిస్తూనే ఉన్నాము. కాబట్టి ఇప్పుడు మేము, నువ్వు ఇష్టపడే ఆ దిశ వైపుకే నిన్ను త్రిప్పుతున్నాము. కనుక నువ్వు నీ ముఖాన్ని మస్జిదె హరామ్[42] వైపుకు

కద్ నరా తకల్లుబ వజ్‌హిక ఫిస్సమాఇ ఫల నువల్లియన్నక కిబ్‌లతన్ తర్‌ద్వాహా. ఫ వల్లి వజ్‌హక షత్వ్‌రల్ మస్‌జిదిల్ హరామ్ వ హైతు మా కున్‌తుమ్ ఫ వల్లూ వుజూహకుమ్

قَدْ نَرٰى تَقَلُّبَ وَجْهِكَ فِى
السَّمَآءِ ۚ فَلَنُوَلِّيَنَّكَ قِبْلَةً
تَرْضٰىهَا ۠ فَوَلِّ وَجْهَكَ شَطْرَ

వున్న జెరూసలేం వైపు తిరిగి నమాజ్ చేసేవారు. (142వ ఆయతు)

42. మక్కాలోని పవిత్రమైన మస్జిదు. దీని ప్రాంగణంలోనే కాబా గృహం నెలకొని వుంది. (144వ ఆయతు)

https://teluguislam.net/quran/



ح / హ – పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

ق / క – కోడిపుంజు చేసే శబ్దం 'క్వొ... కొ'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ / ఖ – 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ – ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౦... అగూ౦... అన్నట్లు; గటర్ గూ౦... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف / ఫ – Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| త్రిప్పుకో. మీరెక్కడున్నాసరే ఇక మీదట మీ ముఖాలను దాని వైపుకే త్రిప్పాలి. (ఖిబ్లా మార్పుకు సంబంధించిన) ఈ విషయం,తమ ప్రభువు తరపు నుండి వచ్చిన సత్యమేనని గ్రంథం ఇవ్వబడిన వారికి బాగా తెలుసు. అల్లాహ్ వారి కార్యకలాపాలపట్ల అజాగ్రత్తగా లేడు. | షత్రహ్. వ ఇన్నల్లజీన ఊతుల్ కితాబ లయఅ్లమూన అన్నహుల్ హఖ్ఖు మిర్రబ్బిహిమ్ వమల్లాహు బి గాఫిలిన్ అమ్మా యఅ్మలూన్ (144) | الْمَسْجِدِ الْحَرَامِ ۚ وَحَيْثُ مَا كُنتُمْ فَوَلُّوا وُجُوهَكُمْ شَطْرَهُ ۗ وَإِنَّ الَّذِينَ أُوتُوا الْكِتَابَ لَيَعْلَمُونَ أَنَّهُ الْحَقُّ مِن رَّبِّهِمْ ۗ وَمَا اللَّهُ بِغَافِلٍ عَمَّا يَعْمَلُونَ ﴿١٤٤﴾ |
| **145** ఒకవేళ నీవు గ్రంథవహులకు నిదర్శనాలన్నీ చూపినా, వారు నీ 'ఖిబ్లా'ను అనుసరించరు. వారి 'ఖిబ్లా'ను అంగీకరించటం అన్నది నీవల్ల కూడా కానిపని. వారిలో కూడా కొందరు మరికొందరి 'ఖిబ్లా'ను అనుసరించరు. ఒకవేళ నువ్వు–జ్ఞానం వచ్చేసిన తరువాత కూడా – వారి కోరికలను అనుసరించినట్లయితే నువ్వు కూడా దుర్మార్గులలో చేరిపోతావు సుమా! | వల ఇన్ అతైతల్లజీన ఊతుల్ కితాబ బి కుల్లి ఆయతిమ్ మ్మా తబిఊ ఖిబ్లతక్. వమా అన్త బితాబిఇన్ ఖిబ్లతహుమ్ వమా బఅ్దుహుమ్ బి తాబిఇన్ ఖిబ్లత బఅ్ద్. వల ఇని త్తబఅ్త అహ్వాఅహుమ్ మిమ్ బఅ్ది మా జాఅక మినల్ ఇల్మి ఇన్నక ఇజల్ల మిన జ్జాలిమీన్ (145) | وَلَئِنْ أَتَيْتَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ بِكُلِّ آيَةٍ مَّا تَبِعُوا قِبْلَتَكَ ۚ وَمَا أَنتَ بِتَابِعٍ قِبْلَتَهُمْ ۚ وَمَا بَعْضُهُم بِتَابِعٍ قِبْلَةَ بَعْضٍ ۚ وَلَئِنِ اتَّبَعْتَ أَهْوَاءَهُم مِّن بَعْدِ مَا جَاءَكَ مِنَ الْعِلْمِ ۙ إِنَّكَ إِذًا لَّمِنَ الظَّالِمِينَ ﴿١٤٥﴾ |
| **146** మేము ఎవరికి గ్రంథం వొసగామో వారు తమ కన్న కొడుకులను గుర్తుపట్టినట్లే అతన్ని (అనగా ముహమ్మద్-సఅసం-ను) గుర్తుపడతారు.వారిలోని ఒక సమూహం సత్యాన్ని గుర్తించి కూడా దాన్ని కప్పిపుచ్చుతుంది. | అల్లజీన ఆతైనాహుముల్ కితాబ యఅ్రిఫూనహూ కమా యఅ్రిఫూన అబ్నాఅహుమ్ వ ఇన్న ఫరీఖమ్ మిన్హుమ్ ల యక్తుమూనల్ హఖ్ఖ వ హుమ్ యఅ్లమూన్ (146) | الَّذِينَ آتَيْنَاهُمُ الْكِتَابَ يَعْرِفُونَهُ كَمَا يَعْرِفُونَ أَبْنَاءَهُمْ ۖ وَإِنَّ فَرِيقًا مِّنْهُمْ لَيَكْتُمُونَ الْحَقَّ وَهُمْ يَعْلَمُونَ ﴿١٤٦﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **147** అయితే ఇది నీ ప్రభువు తరఫు నుంచి వచ్చిన (స్పష్టమయిన) సత్యం. (జాగ్రత్త!) నీవు మాత్రం సంశయాల్లో ఊగిస లాడేవారి సరసన చేరకు. | అల్ హఖ్ఖు మిర్రబ్బిక ఫలా తకూనన్న మినల్ ముమ్‌తరీన్ (147) | اَلْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ﴿١٤٧﴾ |
| **148** ప్రతి ఒక్కడూ ఏదో ఒక దిక్కుకు తిరుగుతున్నాడు. కాబట్టి మీరు సత్కార్యాలలో మించిపోయేందుకు ప్రయత్నించండి. మీరు ఎక్కడ ఉన్నాసరే అల్లాహ్ మిమ్మల్ని సమీకరిస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రతి వస్తువుపై అధికారం కలవాడు. | వ లి కుల్లివ్ విజ్‌హతున్ హువ మువల్లీహా ఫస్తబిఖుల్ ఖైరాత్. ఐన మా తకూనూ యఅ్‌తి బికుముల్లాహు జమీఆ ఇన్నల్లాహ అలా కుల్లి షైఇన్ ఖదీర్ (148) | وَلِكُلٍّ وِّجْهَةٌ هُوَ مُوَلِّيْهَا فَاسْتَبِقُوا الْخَيْرٰتِ ۛ اَيْنَ مَا تَكُوْنُوْا يَاْتِ بِكُمُ اللّٰهُ جَمِيْعًا ۭ اِنَّ اللّٰهَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿١٤٨﴾ |
| **149** నీవు ఎక్కడి నుంచి బయలు దేరినా (నమాజు కోసం)నీ ముఖాన్ని మస్జిదె హరాం వైపునకు త్రిప్పు. ఇదే నీ ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యం. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలియకుండా లేదు. | వ మిన్ హైసు ఖరజ్‌త ఫవల్లి వజ్‌హక షత్వ్‌రల్ మస్‌జిదిల్ హరామ్. వ ఇన్నహూ లల్ హఖ్ఖు మిర్రబ్బిక్. వమల్లాహు బి గాఫిలిన్ అమ్మా తఅ్‌మలూన్ (149) | وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ۭ وَاِنَّهٗ لَلْحَقُّ مِنْ رَّبِّكَ ۭ وَمَا اللّٰهُ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿١٤٩﴾ |
| **150** ఏ స్థలం నుంచి నీవు వెడలినా నీ ముఖాన్ని మజ్జిదె హరాం వైపునకు త్రిప్పు. మీరు ఎక్కడ ఉన్నాసరే, మీ ముఖాలను దాని వైపునకే త్రిప్పండి – జనులు మీతో వాదులాటకు దిగకుండా ఉండటానికి (ఇలాగే చేయండి). వారిలోని దుర్మార్గులకు (వారు ఎలాగూ రాద్ధాంతం చేసేవారే. అంత మాత్రాన మీరు | వ మిన్ హైసు ఖరజ్‌త ఫ వల్లి వజ్‌హక షత్వ్‌రల్ మస్‌జిదిల్ హరామ్. వ హైసు మా కున్‌తుమ్ ఫవల్లూ వుజూహకుమ్ షత్వ్‌రహూ లిఅల్లా యకూన లిన్నాసి అలైకుమ్ హుజ్జతున్ ఇల్లల్లజీన జ్వలమూ మిన్‌హుమ్ ఫలా తఖ్‌షౌహుమ్ వఖ్‌షౌనీ | وَمِنْ حَيْثُ خَرَجْتَ فَوَلِّ وَجْهَكَ شَطْرَ الْمَسْجِدِ الْحَرَامِ ۭ وَحَيْثُ مَا كُنْتُمْ فَوَلُّوْا وُجُوْهَكُمْ شَطْرَهٗ ۙ لِئَلَّا يَكُوْنَ لِلنَّاسِ عَلَيْكُمْ حُجَّةٌ ۤ اِلَّا الَّذِيْنَ ظَلَمُوْا مِنْهُمْ ۤ فَلَا تَخْشَوْهُمْ |

https://teluguislam.net/quran/



ح (ఫ్హ) పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ్హ అంటాము కదా! అలాగా.

ق (క) కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ (ఖ) 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ (గ) ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూc...అగ్హూc... అన్నట్లు; గ్టర్ గ్హూc... అన్న పావురపు కూతలోని గ్ శబ్దం.

ف (ఫ) Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| వారికి) భయపడకండి. నాకు మాత్రమే భయపడండి – నేను నా అనుగ్రహాన్ని మీపై సంపూర్తి గావించటానికి, మీరు సన్మార్గగాములు అవటానికి. | వలి ఉతిమ్మ నిఅ్మతీ అలైకుమ్ వ లఅల్లకుమ్ తహ్తదూన్ (150) | وَاخْشَوْنِي وَلِأُتِمَّ نِعْمَتِي عَلَيْكُمْ وَلَعَلَّكُمْ تَهْتَدُونَ ﴿١٥٠﴾ |
| **151** అదే విధంగా మేము మీ వద్దకు స్వయంగా మీలో నుండే ఒక ప్రవక్తను (నియుక్తంచేసి) పంపాము. అతడు మీకు మా వాక్యాలను చదివి వినిపిస్తున్నాడు, మిమ్మల్ని పరిశుద్ధుల్ని చేస్తున్నాడు, మీకు గ్రంథజ్ఞానాన్నీ, వివేకవంతమైన విషయాలను[43] బోధిస్తున్నాడు, ఇంకా మీకు తెలియని విషయాలను నేర్పుతున్నాడు. | కమా అర్సల్నా ఫీకుమ్ రసూల మిన్కుమ్ యత్లూ అలైకుమ్ ఆయాతినా వ యుజక్కీకుమ్ వ యుఅల్లిముకుముల్ కితాబ వల్ హిక్మత వ యుఅల్లిముకుమ్ మా లమ్ తకూనూ తఅ్లమూన్ (151) | كَمَا أَرْسَلْنَا فِيكُمْ رَسُولًا مِّنكُمْ يَتْلُوا عَلَيْكُمْ آيَاتِنَا وَيُزَكِّيكُمْ وَيُعَلِّمُكُمُ الْكِتَابَ وَالْحِكْمَةَ وَيُعَلِّمُكُم مَّا لَمْ تَكُونُوا تَعْلَمُونَ ﴿١٥١﴾ |
| **152** అందుకే మీరు నన్ను స్మరించండి, నేను మిమ్మల్ని జ్ఞాపకముంచుకుంటాను. నాకు కృతజ్ఞులై ఉండండి. కృతఘ్నుతకు పాల్పడకండి. | ఫజ్కురూనీ అజ్కుర్ కుమ్ వష్కురూలీ వలా తక్ఫురూన్ (152) | فَاذْكُرُونِي أَذْكُرْكُمْ وَاشْكُرُوا لِي وَلَا تَكْفُرُونِ ﴿١٥٢﴾ |
| **153** ఓ విశ్వాసులారా! సహనం మరియు నమాజు ద్వారా సహాయం అర్థించండి. అల్లాహ్ సహనం పాటించేవారికి తోడుగా ఉంటాడు. | యా అయ్యుహల్లజీన ఆమను స్తఈనూ బిస్స్వబ్రి వస్స్వలాహ్. ఇన్నల్లాహ మఅ స్స్వాబిరీన్ (153) | يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اسْتَعِينُوا بِالصَّبْرِ وَالصَّلَاةِ ۚ إِنَّ اللَّهَ مَعَ الصَّابِرِينَ ﴿١٥٣﴾ |
| **154** అల్లాహ్ మార్గంలో చంపబడిన వారిని మృతులు అని అనకండి.[44] వారు బ్రతికే ఉన్నారు. కాని ఆ విషయం మీకు అర్థం కాదు. | వలా తఖూలూ లిమయ్ యుక్తలు ఫీ సబీలిల్లాహి అమ్వాత్. బల్ అహ్యాఉవ్ వలాకిల్లా తష్ఉరూన్ (154) | وَلَا تَقُولُوا لِمَن يُقْتَلُ فِي سَبِيلِ اللَّهِ أَمْوَاتٌ ۚ بَلْ أَحْيَاءٌ وَلَٰكِن لَّا تَشْعُرُونَ ﴿١٥٤﴾ |

43. ప్రవక్త ముహమ్మద్ (స) బోధించిన సున్నతులే ఆ వివేకవంతమైన విషయాలు (151వ ఆయతు)

44. ఎందుకంటే వారి గౌరవార్థం ఇలాంటి మాటలు అనరాదన్నమాట! ఈ సమాధి జీవితాన్ని "బర్జఖ్ జీవితం"

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ̣ — అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె — 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వేను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **155** మేము ఏదో ఒక విధంగా మిమ్మల్ని తప్పకుండా పరీక్షిస్తూ ఉంటాము – భయంతో, ఆకలిదప్పులతో, ధన ప్రాణాల నష్టంతో, పండ్ల కొరతతో(పరీక్షిస్తాము)! ఈ సహన మూర్తులకు శుభవార్త ఇవ్వండి. | వల నబ్‌లువన్నకుమ్ బిషైఇమ్ మినల్ ఖ̣ౌఫి వల్‌జూఇ̣ వ నక్స్̣ిమ్ మినల్ అమ్‌వాలి వల్ అన్(ఫుసి వత్సమరాత్. వ బష్షిరి స్సాబిరీన్ (155) | وَلَنَبۡلُوَنَّكُم بِشَيۡءٖ مِّنَ ٱلۡخَوۡفِ وَٱلۡجُوعِ وَنَقۡصٖ مِّنَ ٱلۡأَمۡوَٰلِ وَٱلۡأَنفُسِ وَٱلثَّمَرَٰتِۗ وَبَشِّرِ ٱلصَّٰبِرِينَ ١٥٥ |
| **156** వారికెప్పుడు ఏ ఆపద వచ్చి పడినా, "మేము ఖుద్దుగా అల్లాహ్‌కు చెందిన వారము, మేము మరలిపోవలసింది కూడా ఆయన వద్దకే కదా!"అని అంటారు. | అల్లజీన ఇజా అస్వాబత్‌హుమ్ ముస్వీబతున్( ఖ̣ాలూ ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊ̣న్ (156) | ٱلَّذِينَ إِذَآ أَصَٰبَتۡهُم مُّصِيبَةٞ قَالُوٓاْ إِنَّا لِلَّهِ وَإِنَّآ إِلَيۡهِ رَٰجِعُونَ ١٥٦ |
| **157** వారిపై వారి ప్రభువు దయానుగ్రహాలు, కారుణ్యం ఉన్నాయి. సన్మార్గాన్ని పొందినవారు కూడా వీరే. | ఉలాఇక అ̣లైహిమ్ స్వలవాతుమ్ మిర్రబ్బిహిమ్ వ ర్హ్̣మహ్. వ ఉలాఇక హుముల్ ముహ్‌తదూన్ (157) | أُوْلَٰٓئِكَ عَلَيۡهِمۡ صَلَوَٰتٞ مِّن رَّبِّهِمۡ وَرَحۡمَةٞۖ وَأُوْلَٰٓئِكَ هُمُ ٱلۡمُهۡتَدُونَ ١٥٧ |
| **158** నిస్సందేహంగా సఫామర్వాలు అల్లాహ్ చిహ్నాల[45]లోనివి. కనుక కాబా గృహాన్ని (సందర్శించి) హజ్ ఉమ్రాహ్‌లు చేసేవారు వాటి మధ్య ప్రదక్షిణ చేస్తే అందులో ఏ మాత్రం తప్పులేదు.[46] స్వచ్ఛందంగా ఎవరైనా ఏదైనా సత్కార్యం చేస్తే అల్లాహ్ ఆదరించేవాడు, తెలుసుకునేవాడు. | ఇన్న స్స్వఫా వల్ మర్‌వత మిన్( షఅ̣ఇరిల్లాహ్ ఫ మన్ హ్̣జ్జల్ బైత అవిఅ్̣తమర ఫలా జునాహ̣ అ̣లైహి అయ్( య్యత్త్వవ్వఫ బిహిమా వ మన్( తత్వవ్వఅ̣ ఖై̣రన్( ఫ ఇన్నల్లాహ షాకిరున్ అ̣లీమ్ (158) | إِنَّ ٱلصَّفَا وَٱلۡمَرۡوَةَ مِن شَعَآئِرِ ٱللَّهِۖ فَمَنۡ حَجَّ ٱلۡبَيۡتَ أَوِ ٱعۡتَمَرَ فَلَا جُنَاحَ عَلَيۡهِ أَن يَطَّوَّفَ بِهِمَاۚ وَمَن تَطَوَّعَ خَيۡرٗا فَإِنَّ ٱللَّهَ شَاكِرٌ عَلِيمٌ ١٥٨ |

అంటారు. దీన్ని మనం అర్థం చేసుకోలేము. (154వ ఆయతు)

45. హజ్, ఉమ్రా యాత్రలకు సంబంధించిన విధులు నిర్వర్తించే ప్రదేశాలు (158వ ఆయతు)

46. సఫా, మర్వా కొండల మధ్య పరుగులు తీయటం బహుదైవారాధక చర్య అవుతుందేమోనని ఇస్లాం ప్రారంభంలో కొంతమంది విశ్వాసులు సందేహించారు. అయితే సఫా, మర్వాల మధ్య పరుగులు తీయటం (సయీ చేయటం) తాను సమ్మతించి ఆమోదించిన ధర్మంలో భాగమేనని అల్లాహ్ ఇక్కడ చెబుతున్నాడు.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' — అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూా...అగూా... అన్నట్లు; గటర్ గూా... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | | ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **159** మేము అవతరింపజేసిన నిదర్శనాలను మరియు సన్మార్గాన్ని ప్రజల కొరకు గ్రంథంలో విశద పరచిన తరువాత కూడా వాటిని దాచిపెట్టే వారిని అల్లాహ్ శపిస్తాడు. ఇంకా, వేరే శపించే వారు కూడా వారిని శపిస్తారు. | ఇన్నల్లజీన యక్తుమూన మా అన్జల్నా మినల్ బయ్యినాతి వల్ హుదా మిమ్ బఅ్ది మా బయ్యన్నాహు లిన్నాసి ఫిల్ కితాబి ఉలాఇక యల్అను హుముల్లాహు వ యల్అను హుము ల్లాఇనూన్ (159) | إِنَّ ٱلَّذِينَ يَكْتُمُونَ مَآ أَنزَلْنَا مِنَ ٱلْبَيِّنَٰتِ وَٱلْهُدَىٰ مِنۢ بَعْدِ مَا بَيَّنَّٰهُ لِلنَّاسِ فِى ٱلْكِتَٰبِ ۙ أُو۟لَٰٓئِكَ يَلْعَنُهُمُ ٱللَّهُ وَيَلْعَنُهُمُ ٱللَّٰعِنُونَ ﴿١٥٩﴾ |
| **160** అయితే పశ్చాత్తాపం చెంది, తమ ప్రవర్తనను సంస్కరించుకుని, సత్యాన్ని బహిర్గతం చేసిన వారి పశ్చాత్తాపాన్ని నేను స్వీకరిస్తాను (వారి తప్పును మన్నిస్తాను). నేను పశ్చాత్తాపాన్ని స్వీకరించేవాణ్ణి, అపారంగా కనికరించేవాణ్ణి. | ఇల్లల్లజీన తాబూ వ అస్లహూ వ బయ్యనూ ఫ ఉలాఇక అతూబు అలైహిమ్ వ అన త్తవ్వాబు ర్రహీమ్ (160) | إِلَّا ٱلَّذِينَ تَابُوا۟ وَأَصْلَحُوا۟ وَبَيَّنُوا۟ فَأُو۟لَٰٓئِكَ أَتُوبُ عَلَيْهِمْ ۚ وَأَنَا ٱلتَّوَّابُ ٱلرَّحِيمُ ﴿١٦٠﴾ |
| **161** నిశ్చయంగా అవిశ్వాసానికి పాల్పడి, అవిశ్వాస స్థితిలోనే మరణించిన వారిపై అల్లాహ్ మరియు ఆయన దూతల, ఇంకా జనులందరి శాపం పడుతుంది. | ఇన్నల్లజీన కఫరూ వ మాతూ వ హుమ్ కుఫ్ఫారున్ ఉలాఇక అలైహిమ్ లఅ్నతుల్లాహి వల్ మలాఇకతి వన్నాసి అజ్మ ఈన్ (161) | إِنَّ ٱلَّذِينَ كَفَرُوا۟ وَمَاتُوا۟ وَهُمْ كُفَّارٌ أُو۟لَٰٓئِكَ عَلَيْهِمْ لَعْنَةُ ٱللَّهِ وَٱلْمَلَٰٓئِكَةِ وَٱلنَّاسِ أَجْمَعِينَ ﴿١٦١﴾ |
| **162** అందులోనే వారు ఎల్లకాలం ఉంటారు. వారి శిక్షను తగ్గించటం గానీ, వారికి కొంత విడుపు ఇవ్వటం గానీ జరగదు. | ఖాలిదీన ఫీహా లా యుఖఫ్ఫఫు అన్హుముల్ అజాబు వలా హుమ్ యున్జరూన్ (162) | خَٰلِدِينَ فِيهَا ۖ لَا يُخَفَّفُ عَنْهُمُ ٱلْعَذَابُ وَلَا هُمْ يُنظَرُونَ ﴿١٦٢﴾ |
| **163** మీ అందరి ఆరాధ్య దైవం ఒకే ఆరాధ్య దైవం. ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేనేలేడు. ఆయన అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడు. | వ ఇలాహుకుమ్ ఇలాహుఁ వాహిద్. లా ఇలాహ ఇల్లా హువ ర్రహ్మాను ర్రహీమ్ (163) | وَإِلَٰهُكُمْ إِلَٰهٌ وَٰحِدٌ ۖ لَّآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلرَّحْمَٰنُ ٱلرَّحِيمُ ﴿١٦٣﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع<br>అ | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث<br>త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز<br>జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ<br>జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ్ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [redacted] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **164** భూమ్యాకాశాల సృష్టిలో, రేయింబవళ్ళ(నిరంతర)మార్పిడిలో, ప్రజలకు లాభం చేకూర్చే వస్తువులను మోసుకుంటూ సముద్రాలలో నడిచే ఓడలలో, ఆకాశం నుంచి అల్లాహ్ వర్షపు నీటిని కురిపించి మృతభూమిని బ్రతికించటంలో, ఇంకా అందులో అన్ని రకాల ప్రాణులను వ్యాపింపజేయటంలో, వీచే పవనాల దిశలు మార్చటంలో, భూమ్యాకాశాల మధ్య (దేవుని) నియమ నిబంధనలకు కట్టుబడి మసలుకుంటున్న మేఘాలలో బుద్ధిమంతులకు (దేవుని శక్తి సామర్థ్యాలకు సంబంధించిన) ఎన్నో సూచనలున్నాయి. | ఇన్న ఫీ ఖ̣ల్‌కి̣ స్సమావాతి వల్ అర్ద్వి వఖ్̣తిలాఫిల్ లైలి వన్నహారి వల్ ఫుల్‌కిల్లతీ తజ్‌రీ ఫిల్ బహ్̣రి బిమా యన్‌(ఫఉ̣ న్నాస వమా అన్‌(జలల్లాహు మినస్సమాఇ మిమ్ మాఇన్‌( ఫ అహ్̣యా బిహిల్ అర్ద్వ బఅ̣ద మౌతిహా వ బత్స ఫీహా మిన్‌( కుల్లి దాబ్బతివ్‌( వతస్వ్రీ ఫిర్రియాహి̣ వ స్సహా̣బిల్ ముసఖ్ఖరి బైన స్సమాఇ వల్ అర్ద్వి లఆయాతి ల్లి ఖౌ̣మియ్‌( యఅ̣ఖి̣లూన్ (164) | إِنَّ فِي خَلْقِ السَّمٰوٰتِ وَالْأَرْضِ<br>وَاخْتِلَافِ الَّيْلِ وَالنَّهَارِ<br>وَالْفُلْكِ الَّتِي تَجْرِي فِي الْبَحْرِ بِمَا<br>يَنْفَعُ النَّاسَ وَمَا أَنْزَلَ اللّٰهُ مِنَ<br>السَّمَاءِ مِنْ مَّاءٍ فَأَحْيَا بِهِ<br>الْأَرْضَ بَعْدَ مَوْتِهَا وَبَثَّ فِيهَا<br>مِنْ كُلِّ دَابَّةٍ وَّتَصْرِيفِ الرِّيٰحِ<br>وَالسَّحَابِ الْمُسَخَّرِ بَيْنَ السَّمَاءِ<br>وَالْأَرْضِ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُونَ ﴿١٦٤﴾ |
| **165** కాని అల్లాహ్‌ను కాదని ఆయనకు సహవర్తులుగా ఇతరులను నిలబెట్టి, అల్లాహ్‌ను ప్రేమించవలసిన విధంగా వారిని ప్రేమించే వారు కూడా ప్రజలలో కొందరు ఉన్నారు. అయితే విశ్వసించినవారు అల్లాహ్‌ను అంతకంటే ప్రగాఢంగా (అధికంగా) ప్రేమిస్తారు. సర్వ శక్తులూ అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయనీ, అల్లాహ్ చాలా కఠినంగా శిక్షించేవాడన్న యదార్థాన్ని ముష్రిక్కులు, అల్లాహ్ విధించే శిక్షలను చూసిన తరువాత తెలుసుకునే బదులు, ఇప్పుడే తెలుసుకుంటే ఎంత బాగుంటుంది! (తెలుసుకుంటే వారుఈ షిర్క్ పాపానికి ఒడిగట్టరు). | వ మినన్నాసి మయ్‌( యత్తఖి̣జు మిన్‌( దూనిల్లాహి అన్‌(దాదయ్‌( యుహి̣బ్బూనహుమ్ క హు̣బ్బిల్లాహ్. వల్లజీన ఆమనూ అషద్దు హు̣బ్బల్లిల్లాహ్. వలౌ యరల్లజీన జ్వలమూ ఇజ్ యరౌనల్ అ̣జాబ అన్నల్ ఖు̣వ్వత లిల్లాహి జమీఅ̣వ్‌( వ అన్నల్లాహ షదీదుల్ అ̣జాబ్ (165) | وَمِنَ النَّاسِ مَنْ يَّتَّخِذُ مِنْ دُوْنِ<br>اللّٰهِ أَنْدَادًا يُّحِبُّوْنَهُمْ كَحُبِّ اللّٰهِ ط<br>وَالَّذِيْنَ اٰمَنُوْٓا أَشَدُّ حُبًّا لِّلّٰهِ ط<br>وَلَوْ يَرَى الَّذِيْنَ ظَلَمُوْٓا إِذْ يَرَوْنَ<br>الْعَذَابَ لا أَنَّ الْقُوَّةَ لِلّٰهِ جَمِيْعًا لا<br>وَّأَنَّ اللّٰهَ شَدِيْدُ الْعَذَابِ ﴿١٦٥﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్ఘూ...అగ్ఘూ... అన్నట్లు; గటర్ గ్ఘూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **166** ఆ సమయంలో, వీళ్ళచేత అనుసరించబడిన నాయకులు తమ అనుచరులతో తమకు ఏ మాత్రం సంబంధం లేనట్లుగా ప్రవర్తిస్తారు. ఇంకా వారు శిక్షను కళ్ళారా చూసుకుంటారు. వారిమధ్య ఉండే సంబంధ బాంధవ్యాలన్నీ తెగిపోతాయి. | ఇజ్ తబర్రఅల్లజీన త్తుబిఊ మినల్లజీన త్తబఊ వ రఅవుల్ అజాబ వ తకత్తఅత్ బిహిముల్ అస్బాబ్ (166) | إِذْ تَبَرَّأَ الَّذِينَ اتُّبِعُوا مِنَ الَّذِينَ اتَّبَعُوا وَرَأَوُا الْعَذَابَ وَتَقَطَّعَتْ بِهِمُ الْأَسْبَابُ ﴿١٦٦﴾ |
| **167** అప్పుడు (కనువిప్పు కలిగిన) అనుచరులు ఇలా అంటారు: "మేమే గనక మరోసారి ప్రాపంచిక జీవితం వైపుకు మరలించబడటమంటూ జరిగితే వీరు (ఈ అయ్యవార్లు) మా పట్ల ఇక్కడ విసుగును ప్రదర్శించినట్లే మేమూ వీరి పట్ల విసుగును ప్రదర్శించే వారం." ఈ విధంగా వారు సిగ్గుతో కుంచించుకుపోయే విధంగా అల్లాహ్ వారి కర్మలను వారికి చూపిస్తాడు. అయినాసరే వారు నరకం నుంచి బయట పడటమన్నది అసంభవం. | వ కాలల్లజీన త్తబఊ లౌ అన్న లనా కర్రతన్ ఫ నతబర్రఅ మిన్హుమ్ కమా తబర్రఊ మిన్నా కజాలిక యురీహిముల్లాహు అఅ్మాలహుమ్ హసరాతిన్ అలైహిమ్ వమా హుమ్ బి ఖారిజీన మినన్నార్ (167) | وَقَالَ الَّذِينَ اتَّبَعُوا لَوْ أَنَّ لَنَا كَرَّةً فَنَتَبَرَّأَ مِنْهُمْ كَمَا تَبَرَّءُوا مِنَّا ۗ كَذَٰلِكَ يُرِيهِمُ اللَّهُ أَعْمَالَهُمْ حَسَرَاتٍ عَلَيْهِمْ ۖ وَمَا هُمْ بِخَارِجِينَ مِنَ النَّارِ ﴿١٦٧﴾ |
| **168** ప్రజలారా! భూమిలోని ధర్మ సమ్మతమైన, పవిత్రమైన వస్తువులన్నింటినీ తినండి. కాని షైతాన్ అడుగుజాడలలో మాత్రం నడవకండి. వాడు మీకు బహిరంగ శత్రువు. | యా అయ్యుహన్నాసు కులూ మిమ్మా ఫిల్ అర్ద్వి హలాలన్ త్వయ్యిబవ్ వలా తత్తబిఊ ఖుతువాతిష్ షైత్వాన్ ఇన్నహూ లకుమ్ అదువ్వుమ్ ముబీన్ (168) | يَا أَيُّهَا النَّاسُ كُلُوا مِمَّا فِي الْأَرْضِ حَلَالًا طَيِّبًا وَلَا تَتَّبِعُوا خُطُوَاتِ الشَّيْطَانِ ۚ إِنَّهُ لَكُمْ عَدُوٌّ مُبِينٌ ﴿١٦٨﴾ |

https://teluguislam.net/quran/



ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث / త్స: 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز / జె: 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| **169** వాడు మిమ్మల్ని కేవలం చెడు వైపుకు, నీతి బాహ్యత వైపుకు పురి కొల్పుతాడు. ఏ విషయాల జ్ఞానం మీకు లేదో వాటిని అల్లాహ్ పేరుతో చెప్పమని మీకు ఆజ్ఞాపిస్తాడు. | ఇన్నమా యత్‌మురుకుమ్ బి స్సూఇ వల్ ఫహ్‌షాఇ వ అన్ తకూలూ అలల్లాహి మాలా తఅలమూన్ (169) | إِنَّمَا يَأْمُرُكُم بِالسُّوٓءِ وَالْفَحْشَآءِ وَأَن تَقُولُوا عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُونَ ١٦٩ |
| **170** "అల్లాహ్ అవతరింపజేసిన గ్రంథాన్ని అనుసరించండి" అని వారికి చెప్పినప్పుడల్లా, "మా తాతలు తండ్రులు అవలంబిస్తూ ఉండగా చూచినపద్ధతినే మేము పాటిస్తాము" అని వారు సమాధానమిస్తారు. వారి పూర్వీకులు ఒట్టి అవివేకులు, మార్గ విహీనులైనప్పటికీ (వీళ్లు వారినే అనుసరిస్తారన్నమాట!) | వ ఇజా కీల లహుము త్తబిఊ మా అన్‌జలల్లాహు కాలూ బల్ నత్తబిఉ మా అల్‌ఫైనా అలైహి ఆబాఅనా అవ లవ్ కాన ఆబాఉహుమ్ లా యఅకి లూన షైఅన్ వలా యహ్‌తదూన్ (170) | وَإِذَا قِيلَ لَهُمُ اتَّبِعُوا مَآ أَنزَلَ اللّٰهُ قَالُوا بَلْ نَتَّبِعُ مَآ أَلْفَيْنَا عَلَيْهِ ءَابَآءَنَآ ۗ أَوَلَوْ كَانَ ءَابَآؤُهُمْ لَا يَعْقِلُونَ شَيْـًٔا وَلَا يَهْتَدُونَ ١٧٠ |
| **171** సత్య తిరస్కారుల ఉపమానం పశువుల కాపరి యొక్క కేకను, అరుపును మాత్రమే వినే పశువుల వంటిది (ఆలోచన అన్నమాటే ఉండదు). వారు చెవిటివారు, మూగ వారు, గ్రుడ్డివారు. వారు అర్థం చేసుకోరు. | వ మత్సలుల్లజీన కఫరూ క మత్సలిల్లజీ యన్ఇకు బిమా లా యస్మఉ ఇల్లా దుఆఅన్ వ నిదాఅ. స్వుమ్మున్ బుక్‌మున్ ఉమ్‌యున్ ఫహుమ్ లా యఅకిలూన్ (171) | وَمَثَلُ الَّذِينَ كَفَرُوا كَمَثَلِ الَّذِى يَنْعِقُ بِمَا لَا يَسْمَعُ إِلَّا دُعَآءً وَنِدَآءً ۚ صُمٌّۢ بُكْمٌ عُمْىٌ فَهُمْ لَا يَعْقِلُونَ ١٧١ |
| **172** ఓ విశ్వసించినవారలారా! మీరు కేవలం అల్లాహ్‌ను ఆరాధిం చేవారే అయితే మేము మీకు ప్రసా దించిన పవిత్రమైన వస్తువులను తినండి, త్రాగండి, అల్లాహ్‌కు కృత జ్ఞతలు తెలుపండి. | యా అయ్యుహల్లజీన ఆమనూ కులూ మిన్ త్వయ్యిబాతి మా రజక్‌నాకుమ్ వష్కురూ లిల్లాహి ఇన్ కున్‌తుమ్ ఇయ్యాహు తఅబుదూన్ (172) | يَٰٓأَيُّهَا الَّذِينَ ءَامَنُوا كُلُوا مِن طَيِّبَٰتِ مَا رَزَقْنَٰكُمْ وَاشْكُرُوا لِلّٰهِ إِن كُنتُمْ إِيَّاهُ تَعْبُدُونَ ١٧٢ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | **Fan** (ఫ్యాన్)లోని **'F'** లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **173** అల్లాహ్ మీ కొరకు నిషేధించినవి ఇవే: చచ్చిన జంతువులు,[47] (ప్రవహించిన) రక్తం, పందిమాంసం, ఇంకా అల్లాహ్ తప్ప ఇతరుల పేరు ఉచ్చరించబడినది. ఎవరయినా ఉద్దేశపూర్వకంగా కాకుండా, హద్దులను అతిక్రమించకుండా– గత్యంతరంలేనిస్థితిలో–తింటే పాపంకాదు. నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడు, జాలి చూపేవాడు. | ఇన్నమా హ్రమ అలైకుముల్ మైతత వద్దమ వ లహ్మల్ ఖిన్ జీరి వమా ఉహిల్ల బిహీ లి గైరిల్లాహ్. ఫ మనిద్వ్తుర్ర గైర బాగివ్ఁ వలా ఆదిన్ఁ ఫలా ఇత్స్మ అలైహ్. ఇన్నల్లాహ గఫూరు ర్రహీమ్ (173) | إِنَّمَا حَرَّمَ عَلَيْكُمُ الْمَيْتَةَ<br>وَالدَّمَ وَلَحْمَ الْخِنْزِيرِ وَمَا أُهِلَّ<br>بِهِ لِغَيْرِ اللَّهِ ۖ فَمَنِ اضْطُرَّ غَيْرَ بَاغٍ<br>وَلَا عَادٍ فَلَا إِثْمَ عَلَيْهِ ۚ إِنَّ اللَّهَ<br>غَفُورٌ رَحِيمٌ ١٧٣ |
| **174** అల్లాహ్ తన గ్రంథంలో అవతరింపజేసిన విషయాలను దాచేవారు, వాటిని కొద్దిపాటి ధరకు అమ్ముకునే వారు వాస్తవానికి తమ పొట్టలను అగ్నితో నింపుకుంటున్నారు. ప్రళయ దినాన అల్లాహ్ వారితో అస్సలు మాట్లాడడు. వారిని పరిశుద్ధపరచడు. పైపెచ్చు వారికి బాధాకరమైన శిక్ష కలదు. | ఇన్నల్లజీన యక్తుమూన మా అన్ జలల్లాహు మినల్ కితాబి వ యష్తరూన బిహీ త్సమనన్ఁ కలీలన్ ఉలాఇక మా యత్కులూన ఫీ బుతూనిహిమ్ ఇల్లన్నార వలా యుకల్లిముహుముల్లాహు యౌమల్ కియామతి వలా యుజక్కీహిమ్ వ లహుమ్ అజాబున్ అలీమ్ (174) | إِنَّ الَّذِينَ يَكْتُمُونَ مَا أَنْزَلَ اللَّهُ<br>مِنَ الْكِتَابِ وَيَشْتَرُونَ بِهِ ثَمَنًا<br>قَلِيلًا ۙ أُولَٰئِكَ مَا يَأْكُلُونَ فِي<br>بُطُونِهِمْ إِلَّا النَّارَ وَلَا يُكَلِّمُهُمُ<br>اللَّهُ يَوْمَ الْقِيَامَةِ وَلَا يُزَكِّيهِمْ<br>وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ١٧٤ |
| **175** అపమార్గాన్ని సన్మార్గానికి బదులుగా, శిక్షను క్షమాభిక్షకు బదులుగా కొనుక్కున్నవారు వీరే. వారు నరకాగ్నిని ఎలా భరిస్తారో?! | ఉలాఇక ల్లజీనష్తరవు ద్దలాలత బిల్ హుదా వల్ అజాబ బిల్ మగ్ఫిరహ్. ఫమా అస్బరహుమ్ అలన్నార్ (175) | أُولَٰئِكَ الَّذِينَ اشْتَرَوُا الضَّلَالَةَ<br>بِالْهُدَىٰ وَالْعَذَابَ بِالْمَغْفِرَةِ ۚ<br>فَمَا أَصْبَرَهُمْ عَلَى النَّارِ ١٧٥ |
| **176** ఇలా ఎందుకు జరిగిందంటే, అల్లాహ్ సత్యంతో కూడుకున్న గ్రంథాన్ని అవతరింపజేయగా, ఈ గ్రంథంతో విభేదించే వారు, తమ | జాలిక బి అన్నల్లాహ నజ్జలల్ కితాబ బిల్ హఖ్ఖ్ వ ఇన్నల్లజీ నఖ్తలఫూ ఫిల్ కితాబి లఫీ | ذَٰلِكَ بِأَنَّ اللَّهَ نَزَّلَ الْكِتَابَ<br>بِالْحَقِّ ۗ وَإِنَّ الَّذِينَ اخْتَلَفُوا فِي |

47. జిబహ్ చేయబడకుండా (173వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్ఛారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| పెడసరి ధోరణిలో బహుదూరం వెళ్ళిపోయారు. | షిఖాఖిమ్ బఈద్ (176) | الْكِتٰبِ لَفِيْ شِقَاقٍۭ بَعِيْدٍ ﴿۱۷۶﴾ |
| **177** మీరు మీ ముఖాలను తూర్పు దిక్కుకో, పడమర దిక్కుకో తిప్పటమే సదాచరణ కాదు. సదాచరణ అంటే వాస్తవానికి అల్లాహ్‌ను, అంతిమ దినాన్నీ, దైవదూతలనూ, దైవగ్రంథాన్నీ, దైవ ప్రవక్తలనూ విశ్వసించటం. ధనప్రీతి ఉన్నప్పటికీ సమీప బంధువులకు, అనాధలకు, అగత్యపరులకు, బాటసారులకు, యాచించే వారికి (ధనాన్ని)ఇవ్వటం, బానిసలకు విముక్తి నొసగటం, నమాజును నెలకొల్పటం, జకాతును చెల్లిస్తూ ఉండటం, ఇచ్చిన మాటను నిలుపుకోవటం, లేమిలో కష్ట కాలంలో, యుద్ధ సమయాలలో సహన స్థయిర్యాలను కనబరచటం– ఇవన్నీ కలిగి వున్నవారే వాస్తవానికి సత్యమూర్తులు. భయభక్తులు కలవారు కూడా వీరే. | లైసల్ బిర్ర అన్‌ తువల్లూ వుజూహకుమ్ ఖిబలల్ మష్‌రిఖి వల్ మగ్‌రిబి వలాకిన్నల్ బిర్ర మన్ ఆమన బిల్లాహి వల్ యౌమిల్ ఆఖిరి వల్ మలాఇకతి వల్ కితాబి వన్నబియ్యీన వ ఆతల్ మాల అలా హుబ్బిహీ జవిల్ ఖుర్‌బా వల్ యతామా వల్ మసాకీన వబ్‌న స్సబీలి వస్సాఇలీన వ ఫిర్రిఖాబ్. వ అఖామ స్సలాత వ ఆతజ్జకాహ్. వల్ మూఫూన బి అహ్‌దిహిమ్ ఇజా ఆహదూ. వస్సాబిరీన ఫిల్ బత్‌సాఇ వద్దర్రాఇ వ హీనల్ బత్‌స్. ఉలాఇకల్లజీన స్వదఖూ వ ఉలాఇక హుముల్ ముత్తఖూన్ (177) | لَيْسَ الْبِرَّ اَنْ تُوَلُّوْا وُجُوْهَكُمْ<br>قِبَلَ الْمَشْرِقِ وَالْمَغْرِبِ وَلٰكِنَّ<br>الْبِرَّ مَنْ اٰمَنَ بِاللّٰهِ وَالْيَوْمِ<br>الْاٰخِرِ وَالْمَلٰٓئِكَةِ وَالْكِتٰبِ<br>وَالنَّبِيّٖنَ ۚ وَاٰتَى الْمَالَ عَلٰى حُبِّهٖ<br>ذَوِي الْقُرْبٰى وَالْيَتٰمٰى وَالْمَسٰكِيْنَ<br>وَابْنَ السَّبِيْلِ ۙ وَالسَّآئِلِيْنَ وَفِي<br>الرِّقَابِ ۚ وَاَقَامَ الصَّلٰوةَ وَاٰتَى<br>الزَّكٰوةَ ۚ وَالْمُوْفُوْنَ بِعَهْدِهِمْ<br>اِذَا عٰهَدُوْا ۚ وَالصّٰبِرِيْنَ فِي<br>الْبَاْسَآءِ وَالضَّرَّآءِ وَحِيْنَ<br>الْبَاْسِ ۗ اُولٰٓئِكَ الَّذِيْنَ صَدَقُوْا ۗ<br>وَاُولٰٓئِكَ هُمُ الْمُتَّقُوْنَ ﴿۱۷۷﴾ |
| **178** ఓ విశ్వాసులారా! హతుల విషయంలో ప్రతీకార న్యాయం (ఖిసాస్) మీ కొరకు విధిగా నిర్ణయించబడింది. స్వతంత్రునికి బదులుగా స్వతంత్రుణ్ణి, బానిసకు బదులుగా బానిసను, స్త్రీకి బదులుగా స్త్రీని (మాత్రమే) హతమార్చాలి.[48] ఒకవేళ | యా అయ్యుహల్లజీన ఆమనూ కుతిబ అలైకుముల్ ఖిస్సాస్సు ఫిల్ ఖత్‌లా. అల్ హుర్రు బిల్ హుర్రి వల్ అబ్‌దు బిల్ అబ్‌ది వల్ ఉన్‌త్సా బిల్ ఉన్‌త్సా ఫ మన్ ఉఫియ లహూ మిన్ | يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ<br>الْقِصَاصُ فِي الْقَتْلٰى ۗ اَلْحُرُّ بِالْحُرِّ<br>وَالْعَبْدُ بِالْعَبْدِ وَالْاُنْثٰى بِالْاُنْثٰى ۗ<br>فَمَنْ عُفِيَ لَهٗ مِنْ اَخِيْهِ شَيْءٌ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౦...అగూ౦... అన్నట్లు; గటర్ గూ౦... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| హతుని సోదరుడు హంతకుణ్ణి కనికరించదలిస్తే[49] అతను రక్తశుల్కాన్ని న్యాయసమ్మతంగా అడగాలి. హంతకుడు కూడా రక్తధనాన్ని ఉత్తమ రీతిలో అతనికి చెల్లించాలి. ఇది మీ ప్రభువు తరఫున ఇవ్వబడిన వెసులుబాటు, కారుణ్యం. ఆ తరువాత కూడా ఎవరయినా హద్దులు అతిక్రమిస్తే[50] అతనికి వ్యధాభరితమైన శిక్ష ఉంటుంది. | అఖీహి షైఉన్౦ ఫత్తిబాఉమ్౦ బిల్ మఅ్రూఫి వ అదాఉన్ ఇలైహి బి ఇహ్సాన్. జాలిక తఖ్ఫీఫుమ్ మ్మిర్రబ్బికుమ్ వ రహ్మహ్. ఫమనిఅ్తదా బఅ్ద జాలిక ఫ లహూ అజాబున్ అలీమ్ (178) | فَاتِّبَاعٌۢ بِالْمَعْرُوْفِ وَاَدَآءٌ اِلَيْهِ<br>بِاِحْسَانٍ ؕ ذٰلِكَ تَخْفِيْفٌ مِّنْ<br>رَّبِّكُمْ وَرَحْمَةٌ ؕ فَمَنِ اعْتَدٰى بَعْدَ<br>ذٰلِكَ فَلَهٗ عَذَابٌ اَلِيْمٌ ﴿١٧٨﴾ |
| **179** ఓ బుద్ధిమంతులారా! ఈ ప్రతీకార న్యాయంలోనే మీ జీవనం ఉంది–ఇలా ఉంటేనే మీరు (అమానుషాల నుండి) ఆగి ఉంటారు. | వ లకుమ్ ఫిల్ కిస్సాస్వి హయాతుయ్౦ య్యా ఉలిల్ అల్‌బాబి ల అల్లకుమ్ తత్తఖూన్ (179) | وَلَكُمْ فِى الْقِصَاصِ حَيٰوةٌ يّٰۤاُولِى<br>الْاَلْبَابِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿١٧٩﴾ |
| **180** మీలో ఎవరికయినా మరణ ఘడియలు సమీపించి, వారి వద్ద ఆస్తి పాస్తులున్నట్లయితే, వారు తమ తల్లిదండ్రుల, సమీప బంధువుల పేర ఉత్తమరీతిలో వీలునామా వ్రాసిపోవటం విధిగా చేయబడింది.[51] భయభక్తులు కలవారికి ఈ విధ్యుక్త ధర్మం మరింతగా వర్తిస్తుంది. | కుతిబ అలైకుమ్ ఇజా హద్వర అహదకుముల్ మౌతు ఇన్౦ తరక ఖైరనిల్ వస్వియ్యతు లిల్ వాలిదైని వల్ అక్రబీన బిల్ మఅ్రూఫ్. హక్కన్ అలల్ ముత్తకీన్ (180) | كُتِبَ عَلَيْكُمْ اِذَا حَضَرَ اَحَدَكُمُ<br>الْمَوْتُ اِنْ تَرَكَ خَيْرًا ۖۚ اِۨلْوَصِيَّةُ<br>لِلْوَالِدَيْنِ وَالْاَقْرَبِيْنَ بِالْمَعْرُوْفِ ۚ<br>حَقًّا عَلَى الْمُتَّقِيْنَ ﴿١٨٠﴾ |

48. హంతకునికి బదులుగా ఇతరులను శిక్షించరాదు. (178వ ఆయతు)
49. ప్రతీకార శిక్షకు బదులుగా పరిహారాన్ని అంగీకరించినట్లయితే... (178వ ఆయతు)
50. పరిహారం తీసుకున్న తరువాత కూడా... (178వ ఆయతు)
51. వీలునామాకు సంబంధించిన ఈ ఆజ్ఞ వారసత్వ పంపకాల ఆయతులు (4:11-12) అవతరించక ముందు వచ్చింది. అయితే ఇప్పుడు ఈ ఆజ్ఞ రద్దుపరచబడింది. అయితే వారసత్వ హక్కు లభించనటువంటి బంధువుల పేర వీలు వ్రాయవచ్చు. లేదా దైవమార్గంలో ఖర్చుపెట్టే ఉద్దేశంతో కూడా వీలు రాయవచ్చు. కాని ఆస్తిలో మూడో వంతుకు మించి వీలు వ్రాసేందుకు అనుమతి లేదు. (సహీహ్ బుఖారి–కితాబుల్ ఫరాయిజ్)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **181** వీలునామా (వసీయతు గురించి) విన్న తరువాత కూడా ఏ వ్యక్తయినా దాన్ని మార్చివేస్తే ఆ పాపమంతా ఆ మార్చిన వానిపైనే పడుతుంది. వాస్తవానికి అల్లాహ్ వినేవాడు, తెలిసినవాడూను. | ఫ మమ్ బద్దలహూ బ అ్̣‌ద మా సమిఅ̣హూ ఫ ఇన్నమా ఇత్స్‌ముహూ అ̣లల్లజీన యుబద్దిలూనహ్. ఇన్నల్లాహ సమీఉ̣న్ అ̣లీమ్ (181) | فَمَنْ بَدَّلَهٗ بَعْدَ مَا سَمِعَهٗ فَاِنَّمَآ اِثْمُهٗ عَلَى الَّذِيْنَ يُبَدِّلُوْنَهٗ ؕ اِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ﴿۱۸۱﴾ |
| **182** వీలునామా చేసేవాడు పొరబాటున పక్షపాత వైఖరిని అవలంబించాడనో లేక పాపంతో కూడుకున్న శాసనం చేశాడనో భయపడిన వారు సంబంధీకులందరినీ పిలిచి, వారందరి మధ్య రాజీ కుదిరిస్తే అందులో దోషం లేదు. అల్లాహ్ క్షమించేవాడు, కనికరించేవాడు కూడా. | ఫ మన్ ఖా̣ఫ మిమ్ మూస్విన్ జనఫన్ అవ్ ఇత్స్‌మన్ ఫ అస్వ్‌లహ బైనహుమ్ ఫలా ఇత్స్‌మ అ̣లైహ్. ఇన్నల్లాహ గ̣ఫూరు ర్రహీ̣మ్ (182) | فَمَنْ خَافَ مِنْ مُّوْصٍ جَنَفًا اَوْ اِثْمًا فَاَصْلَحَ بَيْنَهُمْ فَلَآ اِثْمَ عَلَيْهِ ؕ اِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿۱۸۲﴾ |
| **183** ఓ విశ్వసించినవారలారా! ఉపవాసాలుండటం మీపై విధిగా నిర్ణయించబడింది–మీ పూర్వీకులపై కూడా ఇదే విధంగా ఉపవాసం విధించబడింది. దీనివల్ల మీలో భయభక్తులు పెంపొందే అవకాశం ఉంది. | యా అయ్యుహల్లజీన ఆమనూ కుతిబ అ̣లైకుము స్సియాము కమా కుతిబ అ̣లల్లజీన మిన్ క̣బ్‌లికుమ్ లఅ̣ల్లకుమ్ తత్తకూ̣న్ (183) | يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِيْنَ مِنْ قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿۱۸۳﴾ |
| **184** అదీ లెక్కించదగిన కొన్ని రోజులు మాత్రమే. అయితే మీలో వ్యాధిగ్రస్తులుగానో, ప్రయాణీకులుగానో ఉన్నవారు ఆ ఉపవాసాల లెక్క ఇతర దినాలలో పూర్తి చేసుకోవాలి. స్థోమత ఉన్న వారు (ఉపవాసం పాటించక పోయినందుకు) పరిహా | అయ్యామమ్ మ అ్̣‌దూదాత్. ఫ మన్ కాన మిన్‌కుమ్ మరీద్వన్ అవ్ అలా స్వఫరిన్ ఫఇ̣ద్దతుమ్ మిన్ అయ్యామిన్ ఉ̣ఖ̣ర్. వ అ̣లల్లజీన యుత్వీకూ̣నహూ ఫిద్‌యతున్ త్వఆ̣ము మిస్‌కీన్ | اَيَّامًا مَّعْدُوْدٰتٍ ؕ فَمَنْ كَانَ مِنْكُمْ مَّرِيْضًا اَوْ عَلٰى سَفَرٍ فَعِدَّةٌ مِّنْ اَيَّامٍ اُخَرَ ؕ وَعَلَى الَّذِيْنَ يُطِيْقُوْنَهٗ فِدْيَةٌ طَعَامُ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| రంగా ఒక నిరుపేదకు అన్నం పెట్టాలి.[51అ] కాని ఎవరైనా స్వచ్ఛందంగా ఇంకా ఎక్కువ పుణ్యం చేస్తే, అది వారికే మేలు. మీరు గ్రహించ గలిగితే ఉపవాసం ఉండటమే మీ కొరకు శ్రేయస్కరం. | ఫ మన్ తత్వవ్వఅ ఖైరన్ ఫ హువ ఖైరుల్లహ్. వ అన్ తసూమూ ఖైరుల్లకుమ్ ఇన్ కున్తుమ్ తఅలమూన్ (184) | مِسْكِينٍ ۖ فَمَن تَطَوَّعَ خَيْرًا<br>فَهُوَ خَيْرٌ لَّهُ ۚ وَأَن تَصُومُوا خَيْرٌ<br>لَّكُمْ ۖ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿١٨٤﴾ |
| **185** రమజాను నెల - ఖుర్ఆన్ అవతరింపజేయబడిన నెల.[52] అది మానవులందరికీ మార్గదర్శకం. అందులో సన్మార్గంతోపాటు, సత్యాసత్యాలను వేరుపరచే స్పష్టమైన నిదర్శనాలు ఉన్నాయి. కనుక మీలో ఎవరు ఈ నెలను చూస్తారో వారు ఉపవాసాలుండాలి. అయితే రోగగ్రస్తునిగానో, ప్రయాణీకునిగానో ఉన్న వారు ఇతర దినాలలో ఈ లెక్కను పూర్తిచేయాలి. అల్లాహ్ మీకు సౌలభ్యాన్ని సమకూర్చదలుస్తున్నాడేగాని మిమ్మల్ని కష్టపెట్టదలచటంలేదు. మీరు (ఉపవాసాల) నిర్ణీత సంఖ్యను పూర్తిచేసుకోవాలన్నదీ, తాను అనుగ్రహించిన సన్మార్గ భాగ్యానికి ప్రతిగా ఆయన గొప్పతనాన్ని కీర్తించి, తగురీతిలో మీరు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకోవాలన్నది అల్లాహ్ అభిలాష! | షహ్రు రమద్వానల్లజీ ఉన్జిల ఫీహిల్ ఖుర్ఆను హుదల్లిన్నాసి వ బయ్యినాతిమ్ మినల్ హుదా వల్ ఫుర్ఖాన్. ఫ మన్ షహిద మిన్కుముష్ షహ్ర ఫల్ యసుమ్హు వ మన్ కాన మరీద్వన్ అవ్ అలా సఫరిన్ ఫ ఇద్దతుమ్ మిన్ అయ్యామిన్ ఉఖర్. యురీదుల్లాహు బికుముల్ యుస్ర వలా యురీదు బికుముల్ ఉస్ర వలి తుక్మిలుల్ ఇద్దత వ లితుకబ్బిరుల్లాహ అలా మా హదాకుమ్ వ లఅల్లకుమ్ తష్కురూన్ (185) | شَهْرُ رَمَضَانَ الَّذِي أُنزِلَ فِيهِ<br>الْقُرْآنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنَاتٍ<br>مِّنَ الْهُدَىٰ وَالْفُرْقَانِ ۚ فَمَن<br>شَهِدَ مِنكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ ۖ<br>وَمَن كَانَ مَرِيضًا أَوْ عَلَىٰ سَفَرٍ<br>فَعِدَّةٌ مِّنْ أَيَّامٍ أُخَرَ ۗ يُرِيدُ اللَّهُ<br>بِكُمُ الْيُسْرَ وَلَا يُرِيدُ بِكُمُ<br>الْعُسْرَ وَلِتُكْمِلُوا الْعِدَّةَ<br>وَلِتُكَبِّرُوا اللَّهَ عَلَىٰ مَا هَدَاكُمْ<br>وَلَعَلَّكُمْ تَشْكُرُونَ ﴿١٨٥﴾ |

*51అ. ప్రారంభ కాలంలో ఈ రాయితీ ఉండేది. అయితే 185వ ఆయతులోని "మీలోని ఈ నెలను చూసిన వారు ఉపవాసం పాటించాలి" అనే ఆయతు ద్వారా ఈ రాయితీ ఎత్తివేయబడింది - అంటే షరీఅత్ పరమైన అనివార్య కారణాలు లేకుండా శక్తి కలిగివున్న వారు ప్రతి ఒక్కరూ ఇకపై ఉపవాసం ఉండాల్సిందే.*

52. రమజాన్ నెలలో ఖుర్ఆన్ అవతరింపజేయబడిందంటే దాని అర్థం పూర్తిగా ఈ గ్రంథం ఈ ఒక్క మాసంలోనే అవతరించిందని కాదు. అసలు ఇది రమజాన్ నెలలోని ఘనమయిన రేయి (లైలతుల్ ఖద్ర్)లో భూమండలానికి

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| **122** కాగా; ఎవరు విశ్వసించి సత్కార్యాలు చేస్తారో వారిని మేము క్రింద కాలువలు ప్రవహించే (స్వర్గ) వనాలలోకి తీసుకుపోతాము. అందులో వారు కలకాలం, శాశ్వ తంగా ఉంటారు. ఈ అల్లాహ్ వాగ్దానం సత్యమైనది. అల్లాహ్ కంటే సత్యమైన మాట పలికేదెవరు? | వల్లజీన ఆమనూ వ అమిలు స్వాలిహాతి స నుద్ఖిలుహుమ్ జన్నాతిన్ తజ్రీ మిన్ తహ్తి హల్ అన్హారు ఖాలిదీన ఫీహా అబదా. వఅదల్లాహి హక్కా వ మన్ అస్దఖు మినల్లాహి ఖీలా (122) | وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدْخِلُهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ؕ وَعْدَ اللّٰهِ حَقًّا ؕ وَمَنْ اَصْدَقُ مِنَ اللّٰهِ قِيْلًا ﴿١٢٢﴾ |
| **123** నిజస్థితి (సాఫల్యం) మీ ఆకాం క్షల కనుగుణంగా గానీ, గ్రంథ వహుల ఆశలు, అభిలాషలపై ఆధారపడిగానీ లేదు. చెడుకు పాల్ప డినవాడు ఎవడైనా దాని ఫలితాన్ని అనుభవిస్తాడు. దైవ సమక్షంలో తనను సమర్థించే, తనను ఆదు కునే వారెవరినీ అతడు పొందలేడు. | లైస బి అమానియ్యికుమ్ వలా అమానియ్యి అహ్లిల్ కితాబ్. మయ్ యఅమల్ సూఅయ్ యుజ్జ బిహీ వలా యజిద్ లహూ మిన్ దూనిల్లాహి వలియ్యవ్ వలా నస్వీరా (123) | لَيْسَ بِاَمَانِيِّكُمْ وَلَآ اَمَانِيِّ اَهْلِ الْكِتٰبِ ؕ مَنْ يَّعْمَلْ سُوْٓءًا يُّجْزَ بِهٖ ۙ وَلَا يَجِدْ لَهٗ مِنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا وَّلَا نَصِيْرًا ﴿١٢٣﴾ |
| **124** సత్కార్యాలు చేసేవారు– వారు పురుషులైనా, స్త్రీలైనా– విశ్వ సించి ఉంటే, ఇలాంటివారు తప్ప కుండా స్వర్గంలో ప్రవేశిస్తారు. వారికి ఖర్జూరపు విత్తనంపై ఉండే గాటుకు సమానంగా కూడా అన్యాయం జరగదు. | వ మయ్ యఅమల్ మిన స్వాలిహాతి మిన్ జకరిన్ అవ్ ఉన్సా వ హువ ముఅమి నున్ ఫ ఉలాఇక యద్ఖులూ నల్ జన్నత వలా యుజ్లమూన నఖీరా (124) | وَمَنْ يَّعْمَلْ مِنَ الصّٰلِحٰتِ مِنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ فَاُولٰٓئِكَ يَدْخُلُوْنَ الْجَنَّةَ وَلَا يُظْلَمُوْنَ نَقِيْرًا ﴿١٢٤﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| | అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 125 ఒక వ్యక్తి అల్లాహ్ ముందు తల వంచి, సదాచార సంపన్నుడై ఉండి, ఏకాగ్రచిత్తుడైన ఇబ్రాహీము ధర్మాన్ని అనుసరిస్తే – ధర్మం రీత్యా అతని కంటే ఉత్తముడు మరెవడు కాగలడు? ఇబ్రాహీమ్ (అలైహిస్సలాం)ను అల్లాహ్ తన మిత్రునిగా చేసుకున్నాడు. | వ మన్ అహ్సను దీనమ్ మిమ్మన్ అస్లమ వజ్హహూ లిల్లాహి వ హువ ముహ్సినువ్ వత్తబఅ మిల్లత ఇబ్రాహీమ హనీఫా. వత్తఖజల్లాహు ఇబ్రాహీమ ఖలీలా (125) | وَمَنْ أَحْسَنُ دِينًا مِّمَّنْ أَسْلَمَ وَجْهَهُ لِلَّهِ وَهُوَ مُحْسِنٌ وَاتَّبَعَ مِلَّةَ إِبْرَاهِيمَ حَنِيفًا ۗ وَاتَّخَذَ اللَّهُ إِبْرَاهِيمَ خَلِيلًا ﴿١٢٥﴾ |
| 126 ఆకాశాలలో, భూమిలో ఉన్న సమస్తమూ అల్లాహ్‌దే. అల్లాహ్ అన్నింటినీ పరివేష్టించి ఉన్నాడు. | వ లిల్లాహి మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ద్వ్. వ కానల్లాహు బి కుల్లి షైఇమ్ ముహీతా (126) | وَلِلَّهِ مَا فِي السَّمَاوَاتِ وَمَا فِي الْأَرْضِ ۚ وَكَانَ اللَّهُ بِكُلِّ شَيْءٍ مُّحِيطًا ﴿١٢٦﴾ |
| 127 (ఓ ప్రవక్తా!) వారు నిన్ను స్త్రీల విషయమై ధర్మాదేశం ఏమిటని అడుగుతున్నారు. వారికి చెప్పు: "అల్లాహ్ స్వయంగా వారి విషయంలో మిమ్మల్ని ఆదేశిస్తున్నాడు. ఇంకా తండ్రిలేని ఆడ పిల్లలకు మీరు, వారికొరకు నిర్ధారించబడిన హక్కును వారికివ్వకుండా, వారిని వివాహమాడాలనే మీ కోరిక గురించీ, బలహీనులైన పిల్లల గురించీ మీకు వినిపించబడుతున్న ఖుర్ఆన్ ఆయతులు కూడా (మిమ్మల్ని ఆదేశిస్తున్నాయి). ఇంకా తండ్రిలేని బిడ్డల విషయంలో న్యాయంగా వ్యవహరించమని కూడా ఆయన మీకు ఆజ్ఞాపిస్తున్నాడు. మీరు ఏ మంచిపని చేసినా దాని గురించి అల్లాహ్‌కు పూర్తిగా తెలుసు. | వ యస్తఫ్తూనక ఫిన్నిసాత్. కులిల్లాహు యుఫ్తీకుమ్ ఫీహిన్న వమా యుత్‌లా అలైకుమ్ ఫిల్ కితాబి ఫీ యతామన్నిసాఇల్లాతీ లా తుఅ్తూనహున్న మా కుతిబ లహున్న వ తర్గబూన అన్ తన్కిహూహున్న వల్ ముస్తద్వ్అఫీన మినల్ విల్దాని వ అన్ తకూమూ లిల్ యతామా బిల్ కిస్త్. వమా తఫ్అలూ మిన్ ఖైరిన్ ఫ ఇన్నల్లాహ కాన బిహీ అలీమా (127) | وَيَسْتَفْتُونَكَ فِي النِّسَاءِ ۖ قُلِ اللَّهُ يُفْتِيكُمْ فِيهِنَّ وَمَا يُتْلَىٰ عَلَيْكُمْ فِي الْكِتَابِ فِي يَتَامَى النِّسَاءِ اللَّاتِي لَا تُؤْتُونَهُنَّ مَا كُتِبَ لَهُنَّ وَتَرْغَبُونَ أَن تَنكِحُوهُنَّ وَالْمُسْتَضْعَفِينَ مِنَ الْوِلْدَانِ وَأَن تَقُومُوا لِلْيَتَامَىٰ بِالْقِسْطِ ۚ وَمَا تَفْعَلُوا مِنْ خَيْرٍ فَإِنَّ اللَّهَ كَانَ بِهِ عَلِيمًا ﴿١٢٧﴾ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా.. కొ' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| **128** భర్త తనను ఈసడించుకుంటాడనో లేక తనను పట్టించుకోడనో స్త్రీకి భయమున్నప్పుడు వారిద్దరూ పరస్పరం సర్దుబాటు చేసుకుంటే అందులో వారిరువురిపై ఏమాత్రం దోషం లేదు. సర్దుబాటు అన్నింటి కన్నా మేలైనది. 'పేరాశ' అనేది ప్రతి ప్రాణిలోనూ పొందుపరచబడి ఉంది. ఒకవేళ మీరు ఔదార్యాన్ని చూపి, భయభక్తుల వైఖరిని అవలంబించినట్లయితే మీ వ్యవహార శైలి అల్లాహ్‌కు తెలుస్తుంది. | వ ఇనిమ్‌రఅతున్ ఖాఫత్ మిమ్ బఅ్‌లిహా నుషూజన్ అవ్ ఇఅ్‌రాద్వన్ ఫలా జునాహ అలైహిమా అయ్ యుస్లిహా బైనహుమా సుల్‌హా వస్సుల్‌హు ఖైర్. వ ఉహ్‌దిరతిల్ అన్‌ఫుసు షుహ్హ్ వ ఇన్ తుహ్‌సినూ వ తత్తఖూ ఫ ఇన్నల్లాహ కాన బిమా తఅ్‌మలూన ఖబీరా (128) | وَإِنِ امْرَأَةٌ خَافَتْ مِنْ بَعْلِهَا نُشُوزًا أَوْ إِعْرَاضًا فَلَا جُنَاحَ عَلَيْهِمَا أَنْ يُصْلِحَا بَيْنَهُمَا صُلْحًا ۚ وَالصُّلْحُ خَيْرٌ ۗ وَأُحْضِرَتِ الْأَنْفُسُ الشُّحَّ ۚ وَإِنْ تُحْسِنُوا وَتَتَّقُوا فَإِنَّ اللَّهَ كَانَ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ﴿١٢٨﴾ |
| **129** మీరు ఎంతగా ఆశించినప్పటికీ, శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ మీ భార్యలందరి మధ్య మీరు అన్ని విధాలా న్యాయం చెయ్యటమన్నది మీ వల్ల కాని పని. కాబట్టి మీరు పూర్తిగా ఒకామె వైపుకు మొగ్గిపోయి, రెండో ఆవిడను అనిశ్చిత స్థితిలో పడవెయ్యకండి.[31] ఒకవేళ మీరు మీ ధోరణిని సరిదిద్దుకుని, భయభక్తుల(తఖ్వా)తో మసలుకుంటే నిశ్చయంగా అల్లాహ్ క్షమించేవాడు, కనికరించేవాడు. | వ లన్ తస్‌తతీఊ అన్ తఅ్‌దిలూ బైనన్ నిసాఇ వలౌ హరస్‌తుమ్ ఫలా తమీలూ కుల్లల్ మైలి ఫ తజరుహా కల్ ముఅల్లఖహ్. వ ఇన్ తుస్లిహూ వ తత్తఖూ ఫ ఇన్నల్లాహ కాన గఫూర్ రహీమా (129) | وَلَنْ تَسْتَطِيعُوا أَنْ تَعْدِلُوا بَيْنَ النِّسَاءِ وَلَوْ حَرَصْتُمْ ۖ فَلَا تَمِيلُوا كُلَّ الْمَيْلِ فَتَذَرُوهَا كَالْمُعَلَّقَةِ ۚ وَإِنْ تُصْلِحُوا وَتَتَّقُوا فَإِنَّ اللَّهَ كَانَ غَفُورًا رَحِيمًا ﴿١٢٩﴾ |
| **130** ఒకవేళ వారిరువురూ విడిపోవటం జరిగితే, అప్పుడు అల్లాహ్ తన విస్తృతమైన అనుగ్రహంతో వారిరువురికీ – ఒకరి అవసరం | వ ఇయ్ యతఫర్రఖా యుగ్‌నిల్లాహు కుల్లమ్ మిన్ సఅతిహ్. వ కానల్లాహు వాసిఅన్ హకీమా (130) | وَإِنْ يَتَفَرَّقَا يُغْنِ اللَّهُ كُلًّا مِنْ سَعَتِهِ ۚ وَكَانَ اللَّهُ وَاسِعًا حَكِيمًا ﴿١٣٠﴾ |

*31. అంటే, వాళ్ళతో అటు సవ్యంగా కాపురమూ చేయరు, ఇటు వాళ్లకు విడాకులైనా ఇవ్వరు. (129వ ఆయు)*

| | |
|---|---|
| ع / అ̣ | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ̤ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్ఛరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| ఇంకొకరికి లేకుండా–తోడ్పడతాడు. అల్లాహ్ అపారమైన విస్తృతి కల వాడు, వివేక సంపన్నుడు. | | |
| **131** ఆకాశాలలో, భూమిలో వున్న సమస్తమూ అల్లాహ్‌దే. అల్లాహ్‌కు భయపడుతూ మెలగవలసిందిగా మేము మీకు పూర్వం గ్రంథం వొసగబడినవారికీ, మీకూ ఆజ్ఞా పించాము. ఒకవేళ మీరు తిరస్క రిస్తే, ఆకాశాలలో, భూమిలో ఉన్న దంతా అల్లాహ్‌దేననీ, అల్లాహ్ అక్కరలు లేనివాడనీ, స్తోత్రనీయు డనీ మరువకండి. | వ లిల్లాహి మా ఫి స్సమావాతి వమా ఫిల్ అర్ద్వ్. వ లక̣ద్ వస్సైనల్లజీన ఊతుల్ కితాబ మిన్‌ క̣బ్‌లికుమ్ వ ఇయ్యా కుమ్ అనిత్తక̣ుల్లాహ్. వ ఇన్‌ తక్‌ఫురూ ఫ ఇన్న లిల్లాహి మా ఫి స్సమావాతి వమా ఫిల్ అర్ద్వ్. వ కానల్లాహు గ̣నియ్యన్ హ̣మీదా (131) | وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَلَقَدْ وَصَّيْنَا الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ وَاِيَّاكُمْ اَنِ اتَّقُوا اللّٰهَ ؕ وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَكَانَ اللّٰهُ غَنِيًّا حَمِيْدًا ﴿١٣١﴾ |
| **132** ఆకాశాలలో, భూమిలో ఉన్న వస్తువులన్నీ అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి. కార్యనిర్వాహకారిగా అల్లాహ్ చాలు. | వ లిల్లాహి మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ద్వ్. వ కఫా బిల్లాహి వకీలా (132) | وَلِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿١٣٢﴾ |
| **133** అల్లాహ్‌యే గనక తలిస్తే ఓ ప్రజలారా! మిమ్మల్ని తొలగించి, మీ స్థానంలో ఇతరుల్ని తేగలడు. ఈ పని చేయగల పూర్తి శక్తి అల్లాహ్‌కు ఉంది. | ఇయ్‌ యషఅ్ యుజ్‌హిబ్‌కుమ్ అయ్యుహన్నాసు వ యఅ్తి బి ఆ ఖ̣రీన్. వ కానల్లాహు అ̣లా జాలిక క̣దీరా (133) | اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ اَيُّهَا النَّاسُ وَيَاْتِ بِاٰخَرِيْنَ ؕ وَكَانَ اللّٰهُ عَلٰى ذٰلِكَ قَدِيْرًا ﴿١٣٣﴾ |
| **134** ఎవరయితే ప్రాపంచిక ప్రతిఫలాన్ని కోరుకుంటున్నాడో (అతడు), అల్లాహ్ వద్ద ప్రాపంచిక ప్రతిఫలంతో పాటు పరలోక ప్రతి ఫలం కూడా ఉంది (అని తెలుసు కోవాలి). అల్లాహ్ అంతా వినేవాడు, అన్నింటినీ చూసేవాడు సుమా! | మన్‌ కాన యురీదు త్సవాబ ద్దున్‌యా. ఫ ఇ̣న్‌దల్లాహి త్సవాబుద్దున్‌యా వల్ ఆఖి̣రహ్. వ కానల్లాహు సమీఅ̣మ్‌ బస్వీరా (134) | مَنْ كَانَ يُرِيْدُ ثَوَابَ الدُّنْيَا فَعِنْدَ اللّٰهِ ثَوَابُ الدُّنْيَا وَالْاٰخِرَةِ ؕ وَكَانَ اللّٰهُ سَمِيْعًاۢ بَصِيْرًا ﴿١٣٤﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ్‌ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్‌ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్‌ూ...అగ్‌ూ... అన్నట్లు; గ్‌టర్ గ్‌ూ... అన్న పావురపు కూతలోని గ్‌ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

135 ఓ విశ్వసించినవారలారా! మీరు న్యాయం విషయంలో గట్టిగా నిలబడండి. అల్లాహ్ ప్రసన్నత నిమిత్తం (సత్యం మాత్రమే పలికే) సాక్షులుగా ఉండండి - అది మీ స్వయానికీ, మీ తల్లిదండ్రులకు, మీ బంధువులకు వ్యతిరేకంగా పరిణమించినా సరే! అతను ధనికుడయినా, పేదవాడైనా సరే. వారిపట్ల అల్లాహ్ (మీకన్నా) ఎక్కువ శ్రేయోభిలాషి. కాబట్టి మీరు మీ మనోవాంఛకు లొంగిపోయి న్యాయాన్ని వీడకండి. ఒకవేళ మీరు మీ సాక్ష్యాన్ని వక్రీకరించినా, సాక్ష్యం చెప్పటానికి విముఖత చూపినా మీరు చేసే పనులన్నీ అల్లాహ్‌కు తెలుసు సుమా!

యా అయ్యుహల్లజీన అమనూ కూనూ క్వ్వామీన బిల్ కిస్‌త్వి షుహదాఅ లిల్లాహి వలౌ అలా అన్‌(ఫుసికుమ్ అవిల్ వాలిదైని వల్ అక్‌రబీన్. ఇయ్‌( యకున్ గ్‌నియ్యన్ అవ్ ఫక్‌ీరన్‌( ఫల్లాహు అవ్‌లా బిహిమా. ఫలా తత్తబిఉల్ హవా అన్‌( తఅ్‌దిలూ. వ ఇన్‌( తల్‌వూ అవ్ తుఅ్‌రిద్వూ ఫ ఇన్నల్లాహ కాన బిమా తఅ్‌మలూన ఖబీరా (135)

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ كُونُوا۟ قَوَّٰمِينَ بِٱلْقِسْطِ شُهَدَآءَ لِلَّهِ وَلَوْ عَلَىٰٓ أَنفُسِكُمْ أَوِ ٱلْوَٰلِدَيْنِ وَٱلْأَقْرَبِينَ ۚ إِن يَكُنْ غَنِيًّا أَوْ فَقِيرًا فَٱللَّهُ أَوْلَىٰ بِهِمَا ۖ فَلَا تَتَّبِعُوا۟ ٱلْهَوَىٰٓ أَن تَعْدِلُوا۟ ۚ وَإِن تَلْوُۥٓا۟ أَوْ تُعْرِضُوا۟ فَإِنَّ ٱللَّهَ كَانَ بِمَا تَعْمَلُونَ خَبِيرًا ﴿١٣٥﴾

136 ఓ విశ్వాసులారా! అల్లాహ్‌ను, ఆయన ప్రవక్త (స)ను, ఆయన తన ప్రవక్త (స)పై అవతరింపజేసిన గ్రంథాన్నీ, అంతకు మునుపు ఆయన అవతరింపజేసిన గ్రంథాలన్నిటినీ విశ్వసించండి.[32] ఎవడు అల్లాహ్‌ను, ఆయన దూతలను, ఆయన గ్రంథాలను, ఆయన ప్రవక్తలను, అంతిమ దినాన్ని తిరస్కరించాడో వాడు మార్గం తప్పి చాలా దూరం వెళ్ళిపోయాడు.

యా అయ్యుహల్లజీన అమనూ ఆమినూ బిల్లాహి వ రసూలిహీ వల్ కితాబిల్లజీ నజ్జల అలా రసూలిహీ వల్ కితాబిల్లజీ అన్‌(జల మిన్‌( క్‌బ్‌ల్. వ మయ్‌( యక్‌ఫుర్ బిల్లాహి వ మలాఇకతిహీ వ కుతుబిహీ వ రుసులిహీ వల్ యౌమిల్ ఆఖిరి ఫక్‌ద్ ద్వల్ల ద్వలాలమ్‌( బఈదా (136)

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ ءَامِنُوا۟ بِٱللَّهِ وَرَسُولِهِۦ وَٱلْكِتَٰبِ ٱلَّذِى نَزَّلَ عَلَىٰ رَسُولِهِۦ وَٱلْكِتَٰبِ ٱلَّذِىٓ أَنزَلَ مِن قَبْلُ ۚ وَمَن يَكْفُرْ بِٱللَّهِ وَمَلَٰٓئِكَتِهِۦ وَكُتُبِهِۦ وَرُسُلِهِۦ وَٱلْيَوْمِ ٱلْءَاخِرِ فَقَدْ ضَلَّ ضَلَٰلًۢا بَعِيدًا ﴿١٣٦﴾

32. పరిపూర్ణంగా విశ్వసించాలి, విశ్వాసంలో స్థయిర్యంగా, నిలకడగా వుండాలి.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **137** ఎవరు విశ్వసించి మళ్ళీ తిరస్కారులయ్యారో, మళ్లీ విశ్వసించి మళ్లీ తిరస్కార వైఖరికి ఒడిగట్టారో, ఆపైన తమ తిరస్కార వైఖరిలో పెచ్చరిల్లిపోయారో అలాంటి వారిని అల్లాహ్ ససేమిరా క్షమించడు. అటువంటి వారికి సన్మార్గం కూడా చూపడు. | ఇన్నల్లజీన ఆమనూ త్సుమ్మ కఫరూ త్సుమ్మ ఆమనూ త్సుమ్మ కఫరూ త్సుమ్మజ్దాదూ కుఫ్‌రల్లమ్ యకునిల్లాహు లి యగ్ఫిర లహుమ్ వలా లి యహ్దియ హుమ్ సబీలా (137) | اِنَّ الَّذِيْنَ اٰمَنُوْا ثُمَّ كَفَرُوْا ثُمَّ اٰمَنُوْا ثُمَّ كَفَرُوْا ثُمَّ ازْدَادُوْا كُفْرًا لَّمْ يَكُنِ اللّٰهُ لِيَغْفِرَ لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ سَبِيْلًا ﴿١٣٧﴾ |
| **138** కపటులకు వ్యధాభరితమైన శిక్ష ఖాయం అన్న శుభవార్తను వారికి అందజెయ్యి. | బష్షిరిల్ మునాఫికీన బి అన్న లహుమ్ అజాబన్ అలీమా. (138) | بَشِّرِ الْمُنٰفِقِيْنَ بِاَنَّ لَهُمْ عَذَابًا اَلِيْمًا ﴿١٣٨﴾ |
| **139** వారు ఎలాంటివారంటే, విశ్వాసులను వదలి అవిశ్వాసులను తమ మిత్రులుగా చేసుకుంటున్నారు. ఏమిటీ? వారు గౌరవ ప్రతిష్ఠల కోసం వారి వద్దకు వెళుతున్నారా? యదార్థానికి గౌరవమంతా అల్లాహ్ అధీనంలో ఉంది (అని వారు తెలుసుకోవాలి). | అల్లజీన యత్త ఖిజూనల్ కాఫిరీన అవ్‌లియాఅ మిన్ దూనిల్ ముఅ్‌మినీన్. అ యబ్‌తగూన ఇన్‌దహుముల్ ఇజ్జత ఫ ఇన్నల్ ఇజ్జత లిల్లాహి జమీఆ (139) | الَّذِيْنَ يَتَّخِذُوْنَ الْكٰفِرِيْنَ اَوْلِيَآءَ مِنْ دُوْنِ الْمُؤْمِنِيْنَ ؕ اَيَبْتَغُوْنَ عِنْدَهُمُ الْعِزَّةَ فَاِنَّ الْعِزَّةَ لِلّٰهِ جَمِيْعًا ﴿١٣٩﴾ |
| **140** అల్లాహ్ తన గ్రంథంలో ఇదివరకే మీ వద్దకు ఈ ఆజ్ఞను అవతరింపజేశాడు: ఎవరైనా అల్లాహ్ వాక్యాలను తిరస్కరిస్తూ, పరిహాసమాడుతున్నట్లు మీరు విన్నట్లయితే, – వారు ఆ మాటలు విడిచి పెట్టి వేరే మాటలు మాట్లాడటం మొదలు పెట్టనంత వరకూ – ఆ సమూహంలోవారితో కలసి కూర్చోకండి. (అన్యధా) మీరు కూడా ఆ సమ | వ కద్ నజ్జల అలైకుమ్ ఫిల్ కితాబి అన్ ఇజా సమిఅ్‌తుమ్ ఆయాతిల్లాహి యుక్ఫరు బిహా వ యుస్‌తహ్‌జఉ బిహా ఫలా తక్ఉదూ మఅహుమ్ హత్తా యఖూద్యూ ఫీ హదీత్సిన్ గైరిహీ ఇన్నకుమ్ ఇజమ్ మిత్సులుహుమ్. ఇన్నల్లాహ | وَقَدْ نَزَّلَ عَلَيْكُمْ فِى الْكِتٰبِ اَنْ اِذَا سَمِعْتُمْ اٰيٰتِ اللّٰهِ يُكْفَرُ بِهَا وَيُسْتَهْزَاُ بِهَا فَلَا تَقْعُدُوْا مَعَهُمْ حَتّٰى يَخُوْضُوْا فِىْ حَدِيْثٍ غَيْرِهٖۤ ۖ اِنَّكُمْ اِذًا مِّثْلُهُمْ ؕ اِنَّ اللّٰهَ جَامِعُ |

| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫా అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... క్వా' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ... అగ్హూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| యంలో వారిలాంటి వారుగానే పరిగణించబడతారు. అల్లాహ్ నిశ్చయంగా కపటులను, అవిశ్వాసులందరినీ నరకంలో పోగుచేయనున్నాడు. | జామిఉల్ మునాఫికీన వల్ కాఫిరీన ఫీ జహన్నమ జమీఆ (140) | الْمُنٰفِقِيْنَ وَالْكٰفِرِيْنَ فِيْ جَهَنَّمَ جَمِيْعًا ﴿١٤٠﴾ |
| 141 ఈ కపటులు మీకు ఏ గతి పడుతుందోనని ఆసక్తితో ఎదురు చూస్తూ ఉంటారు. ఒకవేళ అల్లాహ్ తరఫు నుంచి మీకు విజయం చేకూరితే, "మేము మీతో లేమా?!" అని అంటారు. ఒకవేళ అవిశ్వాసులకు కాస్తంత ఆధిక్యత లభిస్తే, "మీకు వ్యతిరేకంగా పోరాడే శక్తి మాకు లేదా? (అయినాసరే) మేము ముస్లింల బారి నుంచి మిమ్మల్ని రక్షించలేదా?" అని (కపటులు) వారితో అంటారు. కాబట్టి ప్రళయ దినాన అల్లాహ్ స్వయంగా మీ మధ్య తీర్పు చేస్తాడు. అల్లాహ్ ఎన్నటికీ అవిశ్వాసులకు, విశ్వాసులపై (విజయ) మార్గం సుగమం చేయడు.[33] | అల్లజీన యతరబ్బసూన బికుమ్. ఫ ఇన్ కాన లకుమ్ ఫత్హుమ్ మినల్లాహి ఖాలూ అలమ్ నకుమ్ మఅకుమ్. వ ఇన్ కాన లిల్ కాఫిరీన నసీబున్ ఖాలూ అలమ్ నస్తహ్విజ్ అలైకుమ్ వ నమ్నఅ్ కుమ్ మినల్ ముఅ్మినీన్. ఫల్లాహు యహ్కుము బైనకుమ్ యౌమల్ ఖియామహ్. వలయ్ యజ్అలల్లాహు లిల్ కాఫిరీన అలల్ ముఅ్మినీన సబీలా (141) | الَّذِيْنَ يَتَرَبَّصُوْنَ بِكُمْ ۚ فَاِنْ كَانَ لَكُمْ فَتْحٌ مِّنَ اللّٰهِ قَالُوْٓا اَلَمْ نَكُنْ مَّعَكُمْ ۖ وَاِنْ كَانَ لِلْكٰفِرِيْنَ نَصِيْبٌ ۙ قَالُوْٓا اَلَمْ نَسْتَحْوِذْ عَلَيْكُمْ وَنَمْنَعْكُمْ مِّنَ الْمُؤْمِنِيْنَ ۭ فَاللّٰهُ يَحْكُمُ بَيْنَكُمْ يَوْمَ الْقِيٰمَةِ ۭ وَلَنْ يَّجْعَلَ اللّٰهُ لِلْكٰفِرِيْنَ عَلَى الْمُؤْمِنِيْنَ سَبِيْلًا ﴿١٤١﴾ |
| 142 నిశ్చయంగా కపటులు అల్లాహ్‌ను మోసం చేయ జూస్తున్నారు. అయితే అల్లాహ్ వారి మోసానికి శిక్ష విధించనున్నాడు. వారు నమాజు కోసం నిలబడి | ఇన్నల్ మునాఫికీన యుఖాదిఊ నల్లాహ వ హువ ఖాదిఉహుమ్. వ ఇజా ఖాము ఇల స్సలాతి ఖాము కుసాలా యురాఊన | اِنَّ الْمُنٰفِقِيْنَ يُخٰدِعُوْنَ اللّٰهَ وَهُوَ خَادِعُهُمْ ۚ وَاِذَا قَامُوْٓا اِلَى الصَّلٰوةِ قَامُوْا كُسَالٰى ۙ يُرَاۗءُوْنَ النَّاسَ |

33. ముస్లింలు తమ ధర్మావలంబనలో స్థిరంగా వున్నంతవరకూ, వారు అధర్మాన్ని అసహ్యించుకుంటూ, చెడులను అరికడుతూ వున్నంత వరకూ అవిశ్వాసులు వారిని లొంగదీసుకోలేరు. (141వ ఆయతు)

https://teluguislam.net/quran/
Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ‌ | అ‌ ఇ‌ ఈ‌ ఉ‌ ఊ‌ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز ذ జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| నప్పుడు ఎంతో బద్ధకంతో, కేవలం జనులకు చూపే ఉద్దేశంతో నిలబడ తారు. ఏదో నామ మాత్రంగా దైవాన్ని స్మరిస్తారు. | న్నాస వలా యజ్కురూనల్లాహ ఇల్లా ఖ‌లీలా (142) | وَلَا يَذْكُرُوْنَ اللّٰهَ اِلَّا قَلِيْلًا ﴿١٤٢﴾ |
| 143 వారు ఎటూ కాకుండా మధ్య లోనే ఊగిసలాడుతున్నారు. పూర్తిగా అటూ ఉండరు, సరిగ్గా ఇటూ ఉండరు. అల్లాహ్ ఎవరినయితే అపమార్గం పాల్జేస్తాడో వాని కోసం నీవు ఏ మార్గాన్నీ కనుగొనలేవు. | ముజబ్‌జబీన బైన జాలిక్. లా ఇలా హాఉలాఇ వలా ఇలా హాఉలాత్. వ మయ్ఁ యుద్వ్‌లి లిల్లాహు ఫ లన్ఁ తజిద లహూ సబీలా (143) | مُّذَبْذَبِيْنَ بَيْنَ ذٰلِكَ ۖ لَآ اِلٰى هٰٓؤُلَآءِ وَلَآ اِلٰى هٰٓؤُلَآءِ ؕ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَلَنْ تَجِدَ لَهٗ سَبِيْلًا ﴿١٤٣﴾ |
| 144 ఓ విశ్వసించినవారలారా! విశ్వాసులను వదలి అవిశ్వాసులను మిత్రులుగా చేసుకోకండి. ఏమిటీ, మీకు వ్యతిరేకంగా మీరే అల్లాహ్‌కు స్పష్టమైన ఆధారం సమకూర్చదలు స్తున్నారా? | యా అయ్యుహల్లజీన ఆమనూ లా తత్తఖిజుల్ కాఫిరీన ఔలియాఅ మిన్ఁ దూనిల్ ముఅ్‌మినీన్. అ తురీదూన అన్ఁ తజ్‌అ‌లూ లిల్లాహి అ‌లై కుమ్ సుల్త్వానమ్ ముబీనా (144) | يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تَتَّخِذُوا الْكٰفِرِيْنَ اَوْلِيَآءَ مِنْ دُوْنِ الْمُؤْمِنِيْنَ ؕ اَتُرِيْدُوْنَ اَنْ تَجْعَلُوْا لِلّٰهِ عَلَيْكُمْ سُلْطٰنًا مُّبِيْنًا ﴿١٤٤﴾ |
| 145 కపటులు నిశ్చయంగా నరకం లోని అధమాతి అధమ శ్రేణిలోకి పోతారు. వారికి సహాయపడే వారిని నీవు ఎన్నటికీ చూడలేవు. | ఇన్నల్ మునాఫిఖీన ఫిద్దర్‌కిల్ అస్ఫలి మిన న్నార్. వ లన్ఁ తజిద లహుమ్ నస్వీరా (145) | اِنَّ الْمُنٰفِقِيْنَ فِى الدَّرْكِ الْاَسْفَلِ مِنَ النَّارِ ۚ وَلَنْ تَجِدَ لَهُمْ نَصِيْرًا ﴿١٤٥﴾ |
| 146 అయితే పశ్చాత్తాపం చెంది, తమ ప్రవర్తనను చక్కదిద్దుకుని, అల్లాహ్‌ను గట్టిగా నమ్మి, తమ ధర్మాన్ని అల్లాహ్ కొరకే ప్రత్యేకించు కున్నట్లయితే అప్పుడు వీరు విశ్వా సులతోపాటు ఉంటారు. త్వరలోనే అల్లాహ్ విశ్వాసులకు గొప్ప ప్రతి ఫలాన్ని ప్రసాదిస్తాడు. | ఇల్లల్లజీన తాబూ వ అస్వ్‌లహూ వఅ‌్తస్వమూ బిల్లాహి వ అఖ్ లస్వూ దీనహుమ్ లిల్లాహి ఫ ఉలాఇక మఅ‌ల్ ముఅ్‌మినీన్. వ సౌఫ యుఅ్‌తిల్లాహుల్ ముఅ్‌మినీన అజ్‌రన్ అ‌జ్వీమా (146) | اِلَّا الَّذِيْنَ تَابُوْا وَاَصْلَحُوْا وَاعْتَصَمُوْا بِاللّٰهِ وَاَخْلَصُوْا دِيْنَهُمْ لِلّٰهِ فَاُولٰٓئِكَ مَعَ الْمُؤْمِنِيْنَ ؕ وَسَوْفَ يُؤْتِ اللّٰهُ الْمُؤْمِنِيْنَ اَجْرًا عَظِيْمًا ﴿١٤٦﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ... అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' — అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **147** మీరు కృతజ్ఞులుగా మసలుకుంటూ, విశ్వాసులుగా ఉన్నప్పుడు అల్లాహ్ మిమ్మల్ని శిక్షించి ఏం చేస్తాడు? అల్లాహ్ విలువనిచ్చేవాడూ, అన్నీ తెలిసినవాడు. | మా యఫ్అలుల్లాహు బి అజాబికుమ్ ఇన్ షకర్తుమ్ వ ఆమన్తుమ్. వ కానల్లాహు షాకిరన్ అలీమా (147) | مَا يَفْعَلُ اللَّهُ بِعَذَابِكُمْ إِن شَكَرْتُمْ وَآمَنتُمْ ۚ وَكَانَ اللَّهُ شَاكِرًا عَلِيمًا ﴿١٤٧﴾ |
| **148** అన్యాయానికి గురైనవాడు తప్ప, ఏ మనిషి అయినా చెడు మాటలు బిగ్గరగా పలకటాన్ని అల్లాహ్ ఇష్టపడడు. అల్లాహ్ అంతా వినేవాడూ, అన్నీ తెలిసినవాడు. | లా యుహిబ్బుల్లాహుల్ జహ్ర బిస్సూఇ మినల్ ఖౌలి ఇల్లా మన్ జ్వులిమ్. వ కానల్లాహు సమీఅన్ అలీమా (148) | لَّا يُحِبُّ اللَّهُ الْجَهْرَ بِالسُّوءِ مِنَ الْقَوْلِ إِلَّا مَن ظُلِمَ ۚ وَكَانَ اللَّهُ سَمِيعًا عَلِيمًا ﴿١٤٨﴾ |
| **149** మీరు ఏదన్నా మంచి పనిని బహిర్గతంగా చేసినా,గుట్టుగా చేసినా లేక ఏదైనా చెడుగును మన్నించి వదలి పెట్టినా అల్లాహ్ అమితంగా మన్నించేవాడు, సర్వశక్తుడూ (అని తెలుసుకోండి.) | ఇన్ తుబ్దూ ఖైరన్ అవ్ తుఖ్ఫూహు అవ్ తఅ్ఫూ అన్ సూఇన్ ఫ ఇన్నల్లాహ కాన అఫువ్వన్ ఖదీరా (149) | إِن تُبْدُوا خَيْرًا أَوْ تُخْفُوهُ أَوْ تَعْفُوا عَن سُوءٍ فَإِنَّ اللَّهَ كَانَ عَفُوًّا قَدِيرًا ﴿١٤٩﴾ |
| **150** ఎవరయితే అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలను తిరస్కరిస్తారో, అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తల మధ్య భేదభావం పాటించ దలుస్తున్నారో, ఇంకా "మేము కొంతమంది ప్రవక్తలను విశ్వసిస్తాం, మరి కొంత మందిని విశ్వసించం"అని చెబుతూ, రెంటికీ మధ్య ఓ(సరికొత్త) మార్గాన్ని తీయదలుస్తున్నారో- | ఇన్నల్లజీన యక్ఫురూన బిల్లాహి వ రుసులిహీ వ యురీదూన అయ్ యుఫర్రిఖూ బైనల్లాహి వ రుసులిహీ వ యఖూలూన నుఅ్మిను బి బఅ్జ్వివ్ వ నక్ఫురు బి బఅ్జ్వివ్ వ యురీదూన అయ్ యత్తఖిజూ బైన జాలిక సబీలా (150) | إِنَّ الَّذِينَ يَكْفُرُونَ بِاللَّهِ وَرُسُلِهِ وَيُرِيدُونَ أَن يُفَرِّقُوا بَيْنَ اللَّهِ وَرُسُلِهِ وَيَقُولُونَ نُؤْمِنُ بِبَعْضٍ وَنَكْفُرُ بِبَعْضٍ وَيُرِيدُونَ أَن يَتَّخِذُوا بَيْنَ ذَٰلِكَ سَبِيلًا ﴿١٥٠﴾ |
| **151** వీళ్ళే అసలైన అవిశ్వాసులు. ఇలాంటి అవిశ్వాసుల కొరకు మేము అవమానకరమైన శిక్షను సిద్ధం చేసి ఉంచాము. | ఉలాఇక హుముల్ కాఫిరూన హఖ్ఖా వ అఅ్తద్నా లిల్ కాఫిరీన అజాబమ్ ముహీనా (151) | أُولَٰئِكَ هُمُ الْكَافِرُونَ حَقًّا ۚ وَأَعْتَدْنَا لِلْكَافِرِينَ عَذَابًا مُّهِينًا ﴿١٥١﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **152** (దీనికి భిన్నంగా) ఎవరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలందరినీ విశ్వసించి, వారిలో ఎవరి మధ్యా తేడా చూపకుండా ఉంటారో వారికి అల్లాహ్ వారి పూర్తి పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాడు. అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, అమితంగా కరుణించేవాడు. | వల్లజీన ఆమనూ బిల్లాహి వ రుసులిహీ వలమ్ యుఫర్రిఖూ బైన అహదిమ్ మిన్‌హుమ్. ఉలాఇక సౌఫ యుఅ్‌తీహిమ్ ఉజూరహుమ్. వ కానల్లాహు గఫూరర్రహీమా (152) | وَالَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرُسُلِهِ وَلَمْ<br>يُفَرِّقُوا بَيْنَ أَحَدٍ مِّنْهُمْ أُولَٰئِكَ<br>سَوْفَ يُؤْتِيهِمْ أُجُورَهُمْ ۗ وَكَانَ<br>اللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿١٥٢﴾ |
| **153** (ఓ ప్రవక్తా!) నీవు ఆకాశం నుంచి ఏదైనా గ్రంథాన్ని తమపై అవతరింపజెయ్యవలసిందిగా ఈ గ్రంథవహులు నిన్ను అడుగుతున్నారు. వారు దీనికన్నా పెద్ద కోరికే మూసాను కోరి ఉన్నారు. "మాకు అల్లాహ్‌ను ప్రత్యక్షంగా చూపించు" అని వారు కోరారు. వారి ఈ దుర్మార్గ వైఖరి మూలంగా వారిపై పిడుగు విరుచుకుపడింది. ఆపైన వారి వద్దకు ఎన్నో స్పష్టమైన నిదర్శనాలు వచ్చిన తరువాత కూడా వారు ఆవు దూడను తమ ఆరాధ్యదైవంగా చేసుకున్నారు. అప్పటికీ మేము దాన్ని మన్నించాము. ఇంకా, మేము మూసాకు స్పష్టమైన ప్రాబల్యాన్ని (బహిరంగ నిదర్శనాన్నీ) వొసగాము. | యస్‌అలుక అహ్‌లుల్ కితాబి అన్‌ తునజ్జిల అలైహిమ్ కితాబమ్ మినస్సమాఇ ఫ ఖద్ సఅలూ మూసా అక్‌బర మిన్‌ జాలిక ఫ ఖాలూ అరినల్లాహ జహ్‌రతన్‌ ఫ అఖజత్‌హుముస్ స్వాఇఖతు బి జ్వుల్‌మిహిమ్ త్సుమ్మత్తఖజుల్ ఇజ్‌ల మిమ్‌ బఅ్‌ది మా జాఅత్‌హుముల్ బయ్యినాతు ఫ అఫౌనా అన్‌ జాలిక్. వ ఆతైనా మూసా సుల్‌త్వానమ్ ముబీనా (153) | يَسْأَلُكَ أَهْلُ الْكِتَابِ أَنْ تُنَزِّلَ<br>عَلَيْهِمْ كِتَابًا مِّنَ السَّمَاءِ فَقَدْ<br>سَأَلُوا مُوسَىٰ أَكْبَرَ مِنْ ذَٰلِكَ<br>فَقَالُوا أَرِنَا اللَّهَ جَهْرَةً فَأَخَذَتْهُمُ<br>الصَّاعِقَةُ بِظُلْمِهِمْ ۚ ثُمَّ اتَّخَذُوا<br>الْعِجْلَ مِنْ بَعْدِ مَا جَاءَتْهُمُ<br>الْبَيِّنَاتُ فَعَفَوْنَا عَنْ ذَٰلِكَ ۚ<br>وَآتَيْنَا مُوسَىٰ سُلْطَانًا مُّبِينًا ﴿١٥٣﴾ |
| **154** వారి నుంచి ప్రమాణం తీసుకోవటానికి మేము వారిపైకి తూరు పర్వతాన్ని ఎత్తాము. సజ్దా | వ రఫఅ్‌నా ఫౌఖహుము త్తూర బి మీత్సాఖిహిమ్ వ ఖుల్‌నా | وَرَفَعْنَا فَوْقَهُمُ الطُّورَ<br>بِمِيثَاقِهِمْ وَقُلْنَا لَهُمُ ادْخُلُوا |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ్ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అఘ్రాఁ...అఘ్రాఁ... అన్నట్లు; గ్రటర్ ఘ్రాఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| చేస్తూ (నగర) ద్వారంలోనికి ప్రవేశించమని వారిని ఆజ్ఞాపించాము. శనివారంనాడు హద్దు మీరి ప్రవర్తించవద్దని కూడా వారికి ఉపదేశించాము. ఈ విధంగా మేము వారి నుంచి చాలా గట్టి వాగ్దానం తీసుకున్నాము. | లహుము ద్ఖులుల్ బాబ సుజ్జదవ్ వ కుల్‌నా లహుమ్ లా తత్‌దూ ఫిస్సబ్‌తి వ అఖజ్‌నా మిన్‌హుమ్ మీసాకన్ గలీజ్వా (154) | الْبَابَ سُجَّدًا وَّقُلْنَا لَهُمْ لَا تَعْدُوْا فِي السَّبْتِ وَاَخَذْنَا مِنْهُمْ مِّيْثَاقًا غَلِيْظًا ﴿١٥٤﴾ |
| 155 వారు ప్రమాణ భంగం చేయటం వల్లనూ, దైవాజ్ఞల పట్ల తిరస్కార వైఖరికి ఒడిగట్టడం వల్లనూ, ప్రవక్తలను అన్యాయంగా హతమార్చటం వల్లనూ, "మా హృదయాలపై గలేబులున్నాయి" అని చెప్పటం వల్లనూ (వారికీ శాస్తి జరిగింది). వాస్తవానికి వారి తిరస్కారం కారణంగా అల్లాహ్ వారి హృదయాలకు సీలువేశాడు. అందువల్ల వారు చాలా తక్కువగా మాత్రమే విశ్వసిస్తారు. | ఫ బిమా నక్‌ద్విహిమ్ మీసాకహుమ్ వ కుఫ్‌రిహిమ్ బి ఆయాతిల్లాహి వ కత్‌లిహిముల్ అమ్‌బియాఅ బి గైరి హక్కివ్ వ కౌలిహిమ్ కులూబునా గుల్ఫ్. బల్ త్వబఅల్లాహు అలైహా బి కుఫ్‌రిహిమ్ ఫలా యుత్‌మినూన ఇల్లా కలీలా (155) | فَبِمَا نَقْضِهِمْ مِّيْثَاقَهُمْ وَكُفْرِهِمْ بِاٰيٰتِ اللّٰهِ وَقَتْلِهِمُ الْاَنْۢبِيَآءَ بِغَيْرِ حَقٍّ وَّقَوْلِهِمْ قُلُوْبُنَا غُلْفٌ ۗ بَلْ طَبَعَ اللّٰهُ عَلَيْهَا بِكُفْرِهِمْ فَلَا يُؤْمِنُوْنَ اِلَّا قَلِيْلًا ﴿١٥٥﴾ |
| 156 వారు తిరస్కారానికి పాల్పడటం వల్ల, మర్యమ్‌పై చాలా ఘోరమైన అపనిందను మోపటం వల్ల, | వ బి కుఫ్‌రిహిమ్ వ కౌలిహిమ్ అలా మర్‌యమ బుహ్‌తానన్ అజీమా (156) | وَّبِكُفْرِهِمْ وَقَوْلِهِمْ عَلٰى مَرْيَمَ بُهْتَانًا عَظِيْمًا ﴿١٥٦﴾ |
| 157 ఇంకా – "మర్యమ్ పుత్రుడగు దైవప్రవక్త ఈసాను మేము హతమార్చాము" అని అనటం వల్ల– (వారు శిక్షను చవిచూశారు). నిజానికి వారు ఆయన్ని చంపనూలేదు, శిలువ పైకి ఎక్కించనూ లేదు. నిజం ఏమిటంటే, వారి కొరకు ఆయన్ని | వ కౌలిహిమ్ ఇన్నా కతల్‌నల్ మసీహ ఈసబ్‌న మర్‌యమ రసూలల్లాహ్. వమా కతలూహు వమా స్వలబూహు వలాకిన్ షుబ్బిహ లహుమ్. వ ఇన్నల్లజీన ఖ్‌తలఫూ ఫీహి లఫీ షక్కిమ్ | وَّقَوْلِهِمْ اِنَّا قَتَلْنَا الْمَسِيْحَ عِيْسَى ابْنَ مَرْيَمَ رَسُوْلَ اللّٰهِ ۚ وَمَا قَتَلُوْهُ وَمَا صَلَبُوْهُ وَلٰكِنْ شُبِّهَ لَهُمْ ۗ وَاِنَّ الَّذِيْنَ اخْتَلَفُوْا |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వేను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| పోలిన వ్యక్తి రూపొందించబడ్డాడు. ఈసా విషయంలో విభేదించినవారు ఆయన వ్యవహారంలో సందేహానికి లోనయ్యారు. అంచనాలను అనుసరించటం తప్ప వారికి ఈ విషయమై ఖచ్చితంగా ఏమీ తెలియదు. అసలు వారు ఆయన్ని చంపలేదు, | మిన్హు. మా లహుమ్ బిహీ మిన్ ఇల్‌మిన్ ఇల్లత్తిబాఅ జ్జ్వన్న్. వమా కతలూహు యకీనా (157) | فِيهِ لَفِي شَكٍّ مِّنْهُ ۚ مَا لَهُم بِهِ مِنْ عِلْمٍ إِلَّا اتِّبَاعَ الظَّنِّ ۚ وَمَا قَتَلُوهُ يَقِينًا ۱۵۷ |
| **158** పైగా అల్లాహ్ ఆయన్ని తన వైపునకు ఎత్తుకున్నాడు. అల్లాహ్ సర్వాధిక్యుడు, మహావివేకి. | బర్రఫఅహుల్లాహు ఇలైహి. వ కానల్లాహు అజీజన్ హకీమా (158) | بَل رَّفَعَهُ اللَّهُ إِلَيْهِ ۚ وَكَانَ اللَّهُ عَزِيزًا حَكِيمًا ۱۵۸ |
| **159** గ్రంథవహులలో ఏ ఒక్కడూ ఈసాను, అతని (అంటే తన లేక ఆయన) మరణానికి మునుపు విశ్వసించకుండా మిగలడు. ప్రళయ దినాన ఆయన వారిపై సాక్షిగా ఉంటాడు. | వ ఇమ్ మిన్ అహ్లిల్ కితాబి ఇల్లా లయుఅ్‌మినన్న బిహీ ఖబ్‌ల మౌతిహి. వ యౌమల్ కియామతి యకూను అలైహిమ్ షహీదా (159) | وَإِن مِّنْ أَهْلِ الْكِتَابِ إِلَّا لَيُؤْمِنَنَّ بِهِ قَبْلَ مَوْتِهِ ۖ وَيَوْمَ الْقِيَامَةِ يَكُونُ عَلَيْهِمْ شَهِيدًا ۱۵۹ |
| **160** యూదుల దుర్మార్గం వల్ల వారికి ధర్మసమ్మతంగా ఉన్న అనేక పరిశుద్ధ వస్తువులను మేము వారి కోసం నిషేధించాము. వారు ఎంతో మందిని దైవమార్గం నుంచి అడుకోవటం వల్లనూ, | ఫ బి జ్వుల్‌మిమ్ మినల్లజీన హాదూ హర్రమ్‌నా అలైహిమ్ త్వయ్యిబాతిన్ ఉహిల్లత్ లహుమ్ వ బి స్వద్దిహిమ్ అన్ సబీలిల్లాహి కసీరా (160) | فَبِظُلْمٍ مِّنَ الَّذِينَ هَادُوا حَرَّمْنَا عَلَيْهِمْ طَيِّبَاتٍ أُحِلَّتْ لَهُمْ وَبِصَدِّهِمْ عَن سَبِيلِ اللَّهِ كَثِيرًا ۱۶۰ |
| **161** నిషేధించబడిన వడ్డీని పుచ్చుకోవటం వల్లనూ, జనుల సొమ్మును అన్యాయంగా స్వాహా చేయటం వల్లనూ (వారికీ దుర్గతి పట్టింది). వారిలో అవిశ్వాసులుగా ఉన్నవారి కోసం మేము బాధాకరమయిన శిక్షను సిద్ధంచేసి ఉంచాము. | వ అఖ్‌జిహిము ర్రిబా వ కద్ నుహూ అన్హు వ అక్‌లిహిమ్ అమ్వాల న్నాసి బిల్ బాత్విల్. వ అఅ్‌తద్‌నా లిల్ కాఫిరీన మిన్హుమ్ అజాబన్ అలీమా (161) | وَأَخْذِهِمُ الرِّبَا وَقَدْ نُهُوا عَنْهُ وَأَكْلِهِمْ أَمْوَالَ النَّاسِ بِالْبَاطِلِ ۚ وَأَعْتَدْنَا لِلْكَافِرِينَ مِنْهُمْ عَذَابًا أَلِيمًا ۱۶۱ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح ఁహ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఁహా అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఁడించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూc...అగూc... అన్నట్లు; గటర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 162 అయితే వారిలో పరిపూర్ణమైన, పరిపక్వతనొందిన జ్ఞానం గల వారూ, విశ్వసించినవారూ, నీపై అవతరింపజెయ్యబడినదానినీ, నీకు పూర్వం అవతరింపజెయ్యబడిన దానినీ విశ్వసించేవారూ, నమాజులను నెలకొల్పేవారూ, జకాతును చెల్లించేవారూ, అల్లాహ్ మరియు అంతిమ దినాన్ని విశ్వసించేవారూ – వీరందరికీ మేము గొప్ప పుణ్య ఫలాన్ని ప్రసాదిస్తాము. | లాకిని ర్రాసిఖూన ఫిల్ ఇల్మి మిన్హుమ్ వల్ ముఅ్మినూన యుఅ్మినూన బిమా ఉన్ఁజిల ఇలైక వమా ఉన్ఁజిల మిన్ఁ కబ్లిక వల్ ముకీమీన స్సలాత వల్ ముఅ్తూన జ్జకాత వల్ ముఅ్మినూన బిల్లాహి వల్ యౌమిల్ ఆఖిర్. ఉలాఇక స నుఅ్తీహిమ్ అజ్రన్ అజీమా (162) | لَٰكِنِ الرَّاسِخُونَ فِي الْعِلْمِ مِنْهُمْ وَالْمُؤْمِنُونَ يُؤْمِنُونَ بِمَا أُنزِلَ إِلَيْكَ وَمَا أُنزِلَ مِن قَبْلِكَ وَالْمُقِيمِينَ الصَّلَاةَ وَالْمُؤْتُونَ الزَّكَاةَ وَالْمُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ أُولَٰئِكَ سَنُؤْتِيهِمْ أَجْرًا عَظِيمًا ﴿١٦٢﴾ |
| 163 (ఓ ముహమ్మద్!) మేము నూహ్ వైపుకు, అతని తరువాత వచ్చిన ప్రవక్తల వైపుకు వహీ పంపినట్లే (వాణిని అవతరింప జేసినట్లే) నీ వైపుకూ వహీ పంపాము. ఇంకా మేము ఇబ్రాహీము, ఇస్మాయీలు, ఇస్హాఖు, యాకూబు మరియు అతని సంతతి వారికి, ఈసా, అయ్యూబు, యూనుసు, హారూను, సులైమానుల వైపుకు కూడా వహీ పంపాము. ఇంకా మేము దావూదుకు జబూరు (గ్రంథం) నొసగాము. | ఇన్నా అవ్హైనా ఇలైక కమా అవ్హైనా ఇలా నూహిఁవ్ వన్నబియ్యీన మిమ్ బఅ్దిహీ. వ అవ్హైనా ఇలా ఇబ్రాహీమ వ ఇస్మాఈల వ ఇస్హాక వ యఅ్కూబ వల్ అస్బాత్వి వ ఈసా వ అయ్యూబ వ యూనుస వ హారూన వ సులైమాన్. వ ఆతైనా దావూద జబూరా (163) | إِنَّا أَوْحَيْنَا إِلَيْكَ كَمَا أَوْحَيْنَا إِلَىٰ نُوحٍ وَالنَّبِيِّينَ مِن بَعْدِهِ وَأَوْحَيْنَا إِلَىٰ إِبْرَاهِيمَ وَإِسْمَاعِيلَ وَإِسْحَاقَ وَيَعْقُوبَ وَالْأَسْبَاطِ وَعِيسَىٰ وَأَيُّوبَ وَيُونُسَ وَهَارُونَ وَسُلَيْمَانَ وَآتَيْنَا دَاوُودَ زَبُورًا ﴿١٦٣﴾ |
| 164 నీకు పూర్వం గతించిన ఎంతో మంది ప్రవక్తల వృత్తాంతాలను మేము నీకు తెలియజేశాము. మరెంతో మంది ప్రవక్తల గాథలను తెలుపలేదు. మూసా (అలైహిస్సలాం) తోనైతే అల్లాహ్ నేరుగా మాట్లాడాడు. | వ రుసులన్ఁ కద్ కస్వస్వ్నా హుమ్ అలైక మిన్ఁ కబ్లు వ రుసులల్లమ్ నక్స్వుస్వ్హుమ్ అలైక్. వ కల్లమల్లాహు మూసా తక్లీమా (164) | وَرُسُلًا قَدْ قَصَصْنَاهُمْ عَلَيْكَ مِن قَبْلُ وَرُسُلًا لَّمْ نَقْصُصْهُمْ عَلَيْكَ وَكَلَّمَ اللَّهُ مُوسَىٰ تَكْلِيمًا ﴿١٦٤﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **165** మేము వారిని శుభవార్తలు వినిపించే, హెచ్చరించే ప్రవక్తలుగా చేసి పంపాము – ప్రవక్తలు వచ్చిన తరువాత అల్లాహ్‌కు వ్యతిరేకంగా వాదించటానికి ప్రజల వద్ద ఏ ఆధారమూ మిగలకూడదని (మేమిలా చేశాము). అల్లాహ్‌యే సర్వాధిక్యుడు, మహావివేకి. | రుసులమ్ ముబష్షిరీన వ మున్(జిరీన లిఅల్లా యకూన లిన్నాసి అలల్లాహి హుజ్జతుమ్( బఅ్‌ద్ రుసుల్. వ కానల్లాహు అజీజన్ హకీమా (165) | رُسُلًا مُّبَشِّرِيْنَ وَمُنْذِرِيْنَ لِئَلَّا يَكُوْنَ لِلنَّاسِ عَلَى اللّٰهِ حُجَّةٌۢ بَعْدَ الرُّسُلِ ؕ وَكَانَ اللّٰهُ عَزِيْزًا حَكِيْمًا ﴿۱۶۵﴾ |
| **166** (ఓ ప్రవక్తా!) నీపై అవతరింపజేసిన దానిని గురించి, దాన్ని తన జ్ఞానంతో అవతరింపజేశానని అల్లాహ్ స్వయంగా సాక్ష్య మిస్తున్నాడు. దూతలు సయితం దాని గురించి సాక్ష్యమిస్తున్నారు. అసలు సాక్షిగా అల్లాహ్‌యే చాలు. | లాకినిల్లాహు యష్‌హదు బిమా అన్(జల ఇలైక అన్(జలహూ బి ఇల్‌మిహీ. వల్ మలాఇకతు యష్‌హదూన్. వ కఫా బిల్లాహి షహీదా (166) | لٰكِنِ اللّٰهُ يَشْهَدُ بِمَاۤ اَنْزَلَ اِلَيْكَ اَنْزَلَهٗ بِعِلْمِهٖ ۚ وَالْمَلٰٓئِكَةُ يَشْهَدُوْنَ ؕ وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ﴿۱۶۶﴾ |
| **167** ఎవరయితే అవిశ్వాసానికి ఒడిగట్టి, అల్లాహ్ మార్గంలోకి రాకుండా ఇతరులను కూడా అడ్డుకున్నారో వారు నిస్సందేహంగా అపమార్గంలో చాలా దూరం వెళ్ళిపోయారు. | ఇన్నల్లజీన కఫరూ వ స్వద్దూ అన్( సబీలిల్లాహి కద్ ద్వల్లూ ద్వలాలమ్( బఈదా (167) | اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَصَدُّوْا عَنْ سَبِيْلِ اللّٰهِ قَدْ ضَلُّوْا ضَلٰلًاۢ بَعِيْدًا ﴿۱۶۷﴾ |
| **168** అవిశ్వాసులై, అన్యాయానికి పాల్పడిన వారిని అల్లాహ్ ఎట్టి పరిస్థితిలోనూ క్షమించటంగానీ, ఏదైనా మార్గం చూపటంగానీ చేయడు– | ఇన్నల్లజీన కఫరూ వ జ్వలమూ లమ్ యకునిల్లాహు లి యగ్‌ఫిర లహుమ్ వలా లి యహ్‌దియహుమ్ త్వరీకా (168) | اِنَّ الَّذِيْنَ كَفَرُوْا وَظَلَمُوْا لَمْ يَكُنِ اللّٰهُ لِيَغْفِرَ لَهُمْ وَلَا لِيَهْدِيَهُمْ طَرِيْقًا ﴿۱۶۸﴾ |
| **169** వారికి నరకమార్గం చూపటం తప్ప! వారందులో ఎల్లకాలం పడి ఉంటారు. ఇలా చేయటం అల్లాహ్‌కు బహు సులువు. | ఇల్లా త్వరీక జహన్నమ ఖాలిదీన ఫీహా అబదా. వ కాన జాలిక అలల్లాహి యసీరా (169) | اِلَّا طَرِيْقَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَاۤ اَبَدًا ؕ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ﴿۱۶۹﴾ |

https://teluguislam.net/qurán/



| | | | |
|---|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్షించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూూ...అగూూ... అన్నట్లు; గటర్ గూూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

يَاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمُ الرَّسُوْلُ بِالْحَقِّ مِنْ رَّبِّكُمْ فَاٰمِنُوْا خَيْرًا لَّكُمْ ؕ وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَكَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ﴿۱۷۰﴾

యా అయ్యుహన్నాసు ఖద్ జాఅకుము ర్రసూలు బిల్ హఖ్ఖి మిర్రబ్బికుమ్ ఫ ఆమినూ ఖైర ల్లకుమ్. వ ఇన్ తక్ఫురూ ఫ ఇన్నలిల్లాహి మా ఫిస్సమావాతి వల్ అర్ద్వ్. వ కానల్లాహు అలీమన్ హకీమా (170)

**170** ప్రజలారా! మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుంచి ప్రవక్త సత్యం తీసుకువచ్చాడు. కాబట్టి మీరు విశ్వసించండి. అది మీకే మేలు. ఒకవేళ మీరు గనక తిరస్కరిస్తే ఆకాశాలలో, భూమిలో ఉన్నదంతా అల్లాహ్‌దే (అని తెలుసుకోండి). అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, వివేకవంతుడూను.

يَاَهْلَ الْكِتٰبِ لَا تَغْلُوْا فِىْ دِيْنِكُمْ وَلَا تَقُوْلُوْا عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ ؕ اِنَّمَا الْمَسِيْحُ عِيْسَى ابْنُ مَرْيَمَ رَسُوْلُ اللّٰهِ وَكَلِمَتُهٗ ۚ اَلْقٰهَاۤ اِلٰى مَرْيَمَ وَرُوْحٌ مِّنْهُ ؗ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ ۚ وَلَا تَقُوْلُوْا ثَلٰثَةٌ ؕ اِنْتَهُوْا خَيْرًا لَّكُمْ ؕ اِنَّمَا اللّٰهُ اِلٰهٌ وَّاحِدٌ ؕ سُبْحٰنَهٗۤ اَنْ يَّكُوْنَ لَهٗ وَلَدٌ ۘ لَهٗ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿۱۷۱﴾

యా అహ్‌లల్ కితాబి లా తగ్‌లూ ఫీ దీనికుమ్ వలా తఖూలూ అలల్లాహి ఇల్లల్ హఖ్ఖ్ ఇన్నమల్ మసీహు ఈసబ్ను మర్‌యమ రసూలుల్లాహి వ కలిమతుహ్. అల్‌ఖాహా ఇలా మర్‌యమ వ రూహుమ్ మిన్‌హు ఫ ఆమినూ బిల్లాహి వ రుసులిహ్. వలా తఖూలూ త్సలాత్సహ్. ఇన్‌తహూ ఖైర ల్లకుమ్. ఇన్నమల్లాహు ఇలాహువ్ వాహిద్. సుబ్‌హానహూ అయ్ యకూన లహూ వలద్. లహూ మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ద్వ్. వ కఫా బిల్లాహి వకీలా (171)

**171** ఓ గ్రంథవహులారా! మీరు మీ ధర్మం విషయంలో అతిశయిల్లకండి. సత్యం తప్ప మరోమాట అల్లాహ్‌కు ఆపాదించకండి. మర్యమ్ కుమారుడైన ఈసా మసీహ్ కేవలం దైవప్రవక్త మరియు (అయిపో అన్న) దైవవాక్కు (ద్వారా పుట్టించబడిన వారు) మాత్రమే. దాన్ని ఆయన మర్యమ్ వైపు ప్రయోగించాడు. ఇంకా ఆయన(ఈసా), దేవుని దగ్గరి నుంచి వచ్చిన ఆత్మ మాత్రమే. కాబట్టి మీరు అల్లాహ్‌నూ, ఆయన పంపిన ప్రవక్తలందరినీ విశ్వసించండి. దేవుడు 'ముగ్గురు' అని అనకండి. ఈ (త్రిత్వం) వాదనను మానండి.[34] ఇందులోనే మీకు మేలుంది. ఆరాధ్యుడగు అల్లాహ్ ఒక్కడు మాత్రమే. ఆయనకు కుమారుడున్నాడనే విషయానికి ఆయన అతీతుడు, పరిశుద్ధుడు. ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్నదంతా ఆయనకు చెందినదే. కార్యనిర్వాహకారిగా అల్లాహ్ ఒక్కడే చాలు.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా స్పష్టంగా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 172 మసీహ్ (అలైహిస్సలాం) గానీ, అల్లాహ్ సామీప్యం పొందిన దూతలుగానీ తాము అల్లాహ్ దాసులు కావటాన్ని అగౌరవంగా, అవమానకరంగా ఎంత మాత్రం భావించరు. అల్లాహ్ దాస్యం చేయటాన్ని అవమానకరంగా, అగౌరవంగా భావించి, గర్వాతిశయంతో విర్రవీగే వారినందరినీ అల్లాహ్ తన వద్దకు ప్రోగుచేస్తాడు. | లయ్‌ఁ యస్‌తన్‌(కిఫల్ మసీహు అయ్‌ఁ యకూన అబ్‌ద ల్లిల్లాహి వలల్ మలాఇకతుల్ ముకర్రబూన్. వ మయ్‌ఁ యస్‌తన్‌(కిఫ్ అన్ ఇబాదతిహీ వ యస్‌తక్‌బిర్ ఫస యహ్‌షురుహుమ్ ఇలైహి జమీఅ (172) | لَنْ يَّسْتَنْكِفَ الْمَسِيْحُ اَنْ يَّكُوْنَ عَبْدًا لِّلّٰهِ وَلَا الْمَلٰٓئِكَةُ الْمُقَرَّبُوْنَ ؕ وَمَنْ يَّسْتَنْكِفْ عَنْ عِبَادَتِهٖ وَيَسْتَكْبِرْ فَسَيَحْشُرُهُمْ اِلَيْهِ جَمِيْعًا ﴿۱۷۲﴾ |
| 173 మరి ఎవరు విశ్వసించి, సత్కార్యాలు ఆచరించారో, వారికి వారి పూర్తి పుణ్య ఫలాన్ని వొసగటమేగాక, తన అనుగ్రహంతో మరింతగా ప్రసాదిస్తాడు. కాగా; (అల్లాహ్ దాస్యాన్ని) చిన్నతనంగా తలపోసి తలబిరుసులుగా ప్రవర్తించిన వారికి ఆయన బాధాకరమైన శిక్షను విధిస్తాడు. అల్లాహ్ తప్ప తమను ఆదుకునే రక్షకుణ్ణిగానీ, సహాయకుణ్ణి గానీ వారు పొందలేరు. | ఫ అమ్మల్లజీన ఆమనూ వ అమిలు స్సాలిహాతి ఫ యువఫ్ఫీహిమ్ ఉజూరహుమ్ వ యజీదుహుమ్ మిన్‌ఁ ఫద్‌లిహీ. వ అమ్మ ల్లజీన స్‌తన్‌(కఫూ వస్‌తక్‌బరూ ఫ యుఅజ్జిబుహుమ్ అజాబన్ అలీమా వలా యజిదూన లహుమ్ మిన్‌(దూనిల్లాహి వలియ్యవ్‌ఁ వలా నసీరా (173) | فَاَمَّا الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ اُجُوْرَهُمْ وَيَزِيْدُهُمْ مِّنْ فَضْلِهٖ ۚ وَاَمَّا الَّذِيْنَ اسْتَنْكَفُوْا وَاسْتَكْبَرُوْا فَيُعَذِّبُهُمْ عَذَابًا اَلِيْمًا ۙ وَّلَا يَجِدُوْنَ لَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا وَّلَا نَصِيْرًا ﴿۱۷۳﴾ |
| 174 ప్రజలారా! మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుంచీ స్పష్టమైన నిదర్శనం (బుర్హాన్) వచ్చేసింది. ఇంకా, మేము మీ వద్దకు స్పష్టమైన జ్యోతిని పంపాము. | యా అయ్యుహన్నాసు ఖద్ జాఅకుమ్ బుర్‌హానుమ్ మిర్రబ్బికుమ్ వ అన్‌(జల్‌నా ఇలైకుమ్ నూరమ్ ముబీనా (174) | يٰۤاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمْ بُرْهَانٌ مِّنْ رَّبِّكُمْ وَاَنْزَلْنَاۤ اِلَيْكُمْ نُوْرًا مُّبِيْنًا ﴿۱۷۴﴾ |

*34. క్రైస్తవుల్లో అనేక వర్గాలున్నాయి. వారిలో కొందరు ఈసా (ఏసు)ను దైవంగా, మరికొందరు దేవుని భాగస్వామిగా, ఇంకొందరు దేవుని కుమారునిగా నమ్ముతారు. యేసును దైవంగా విశ్వసించేవారే మళ్ళీ 'దేవుళ్ళు ముగ్గురు' అనీ, అందులో ఈసా ముగ్గురిలో ఒకరు (సాలిసు సలాసహ్) అని తలపోస్తారు. కాగా; 'దేవుళ్లు ముగ్గురు' అని అనటం మానెయ్యండి – వాస్తవానికి దేవుడు ఒక్కడే అని అల్లాహ్ ఈ వాక్యంలో స్పష్టం చేశాడు. (171వ ఆయతు)*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఛ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. | خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అఘూఁ...అఘూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

فَأَمَّا الَّذِينَ آمَنُوا بِاللَّهِ وَاعْتَصَمُوا بِهِ فَسَيُدْخِلُهُمْ فِي رَحْمَةٍ مِّنْهُ وَفَضْلٍ وَيَهْدِيهِمْ إِلَيْهِ صِرَاطًا مُّسْتَقِيمًا ﴿١٧٥﴾

ఫ అమ్మల్లజీన ఆమనూ బిల్లాహి వ ఉ్తసమూ బిహీ ఫస యుద్ ఖిలుహుమ్ ఫీ రహ్మతిమ్ మిన్హు వ ఫద్లివ్ వ యహ్ దీహిమ్ ఇలైహి స్విరాతమ్ ముస్తకీమా (175)

175 కాబట్టి, ఎవరు అల్లాహ్‌ను విశ్వసించి, ఆయనతో తమ సంబంధాన్ని పటిష్ఠం చేసుకుంటారో వారిని ఆయన తన కారుణ్యంలోకి, అనుగ్రహంలోకి తీసేసుకుంటాడు. వారికి తన వైపుకు తెచ్చే రుజుమార్గం చూపుతాడు.

يَسْتَفْتُونَكَ قُلِ اللَّهُ يُفْتِيكُمْ فِي الْكَلَالَةِ ۚ إِنِ امْرُؤٌا هَلَكَ لَيْسَ لَهُ وَلَدٌ وَلَهُ أُخْتٌ فَلَهَا نِصْفُ مَا تَرَكَ ۚ وَهُوَ يَرِثُهَا إِن لَّمْ يَكُن لَّهَا وَلَدٌ ۚ فَإِن كَانَتَا اثْنَتَيْنِ فَلَهُمَا الثُّلُثَانِ مِمَّا تَرَكَ ۚ وَإِن كَانُوا إِخْوَةً رِّجَالًا وَنِسَاءً فَلِلذَّكَرِ مِثْلُ حَظِّ الْأُنثَيَيْنِ ۗ يُبَيِّنُ اللَّهُ لَكُمْ أَن تَضِلُّوا ۗ وَاللَّهُ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ﴿١٧٦﴾

యస్తఫ్తూనక్. ఖులిల్లాహు యుఫ్తీకుమ్ ఫిల్ కలాలహ్. ఇనిమ్రువున్ హలక లైస లహూ వలదువ్ వ లహూ ఉఖ్తున్ ఫ లహా నిస్ఫు మా తరక్. వ హువ యరిసుహా ఇల్లమ్ యకుల్లహా వలద్. ఫ ఇన్ కానత స్నతైని ఫ లహుమ స్సులుసాని మిమ్మా తరక్. వ ఇన్ కానూ ఇఖ్వత ర్రిజాలవ్ వ నిసాఅన్ ఫ లి జ్జకరి మిస్లు హజ్జిల్ ఉన్సయైన్ యుబయ్యినుల్లాహు లకుమ్ అన్ తదిల్లూ. వల్లాహు బి కుల్లి షైఇన్ అలీమ్ (176)

176 (ఓ ప్రవక్తా!) వీరు నిన్ను ('కలాలా' గురించి) ధర్మాదేశం అడుగుతున్నారు. అల్లాహ్ (స్వయంగా) 'కలాలా' గురించి మీకు ఆదేశం ఇస్తున్నాడని నువ్వు వారికి చెప్పు. ఏ వ్యక్తయినా సంతానం లేకుండా చనిపోతే, అతనికి ఒక సోదరి మాత్రమే ఉంటే, అతను వదలి వెళ్ళిన ఆస్తిలో సగ భాగం ఆమెకు లభిస్తుంది. ఒకవేళ సోదరి– సంతానం లేకుండా మరణిస్తే ఆమె సోదరుడు ఆమె ఆస్తికి వారసుడౌతాడు. ఒకవేళ (మరణించిన వ్యక్తికి) ఇద్దరు సోదరీమణులుంటే, అతని మొత్తం ఆస్తిలో మూడింట రెండొంతుల భాగం వారిద్దరికీ దక్కుతుంది. ఒకవేళ సోదరీ సోదరులు అనేకమంది వారసులుగా ఉన్నప్పుడు, ఒక పురుషుని భాగం ఇద్దరు స్త్రీలకు ఇచ్చే భాగాలకు సమానంగా ఉంటుంది. మీరు పెడదారి పట్టకుండా ఉండేందుకుగాను అల్లాహ్ మీకు స్పష్టంగా విడమరచి చెబుతున్నాడు. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు.

| | |
|---|---|
| ع<br>అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث<br>త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ<br>జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ<br>జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 5. అల్ మాయిదా | 5. సూరతుల్ మాయిదా | سورة المائدة مدنية

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝ |
| 1 ఓ విశ్వాసులారా! ప్రమాణాలను, ఒప్పందాలను నెరవేర్చండి. మీకు చదివి వినిపించబడేవి తప్ప మిగిలిన చతుష్పాద పశువులన్నీ మీ కోసం ధర్మసమ్మతం (హలాల్) గావించబడ్డాయి. అయితే మీరు 'ఇహ్రామ్' స్థితిలో ఉన్నప్పుడు వేటను ధర్మసమ్మతంగా పరిగణించకండి. నిశ్చయంగా అల్లాహ్ తాను కోరినది ఆజ్ఞాపిస్తాడు. | యా అయ్యుహల్లజీన ఆమనూ అవ్ఫూ బిల్ ఉకూద్. ఉహిల్లత్ లకుమ్ బహీమతుల్ అన్ఆమి ఇల్లా మా యుత్‌లా అలైకుమ్ గైర ముహిల్లిస్ స్సైది వ అన్‌తుమ్ హురుమ్. ఇన్నల్లాహ యహ్కుము మా యురీద్ (1) | يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَوْفُوْا بِالْعُقُوْدِ ۬ اُحِلَّتْ لَكُمْ بَهِيْمَةُ الْاَنْعَامِ اِلَّا مَا يُتْلٰى عَلَيْكُمْ غَيْرَ مُحِلِّى الصَّيْدِ وَاَنْتُمْ حُرُمٌ ؕ اِنَّ اللّٰهَ يَحْكُمُ مَا يُرِيْدُ ① |
| 2 విశ్వసించిన ఓ ప్రజలారా! అల్లాహ్ చిహ్నాలనుగానీ, ఏ నిషిద్ధ మాసాన్నిగానీ[1] అగౌరవపరచకండి. ఖుర్బానీ నిమిత్తం కాబా గృహానికి గొనిపోబడుతున్న జంతువుల, మెడలో పట్టాలు కట్టబడి ఉన్న జంతువుల జోలికిపోకండి. అలాగే తమ ప్రభువు అనుగ్రహాన్ని, ప్రసన్నతను పొందే ఉద్దేశ్యంతో పవిత్ర గృహం (కాబా) వైపుకు వెళుతున్న వారికి అడ్డు తగలకండి అయితే మీరు ఇహ్రామ్ దీక్షను విరమించిన మీదట వేటాడవచ్చు. మస్జిదె హరామ్‌కు పోకుండా (ఒకప్పుడు) మిమ్మల్ని నిలువరించిన వారి పట్ల | యా అయ్యుహల్లజీన ఆమనూ లా తుహిల్లూ షఆఇరల్లాహి వలష్షహ్‌రల్ హరామ వలల్ హద్‌య వలల్ కలాఇద వలా ఆమ్మీనల్ బైతల్ హరామ యబ్‌తగూన ఫద్‌లమ్ మిర్రబ్బిహిమ్ వ రిద్‌వానా. వ ఇజా హలల్‌తుమ్ ఫస్‌తాదూ. వలా యజ్‌రిమన్నకుమ్ షనఆను కౌమిన్ అన్‌ స్వద్దూకుమ్ అనిల్ మస్‌జిదిల్ హరామి అన్‌ తఅ్‌తదూ. వ తఆవనూ అలల్ బిర్రి వత్తక్వా | يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُحِلُّوْا شَعَآئِرَ اللّٰهِ وَلَا الشَّهْرَ الْحَرَامَ وَلَا الْهَدْيَ وَلَا الْقَلَآئِدَ وَلَآ اٰمِّيْنَ الْبَيْتَ الْحَرَامَ يَبْتَغُوْنَ فَضْلًا مِّنْ رَّبِّهِمْ وَرِضْوَانًا ؕ وَاِذَا حَلَلْتُمْ فَاصْطَادُوْا ؕ وَلَا يَجْرِمَنَّكُمْ شَنَاٰنُ قَوْمٍ اَنْ صَدُّوْكُمْ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ اَنْ تَعْتَدُوْا ۘ وَتَعَاوَنُوْا عَلَى الْبِرِّ وَالتَّقْوٰى ۪ وَلَا تَعَاوَنُوْا عَلَى |

1. *నిషిద్ధ మాసాలు లేక గౌరవప్రదమైన మాసాలు అంటే రజబ్, జుల్‌ఖఅద, జిల్‌హజ్జ్, ముహర్రమ్. (2వ ఆయతు)*

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ... అగ్హూ... అన్నట్టు; గ్హటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ్హ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

الْإِثْمِ وَالْعُدْوَانِ ۚ وَاتَّقُوا اللَّهَ ۖ إِنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ ②

వలా తఆవనూ అలల్ ఇస్మి వల్ ఉద్వాన్. వత్తకుల్లాహ. ఇన్నల్లాహ షదీదుల్ ఇకాబ్ (2)

ద్వేషం మిమ్మల్ని హద్దుమీరిన వారుగా మార్చివేయరాదు. సత్కార్యాలలో, అల్లాహ్ భీతితో కూడిన విషయాలలో ఒండొకరికి తోడ్పడుతూ ఉండండి. పాపకార్యాలలో, దౌర్జన్యపు పనుల్లో ఎవరితోనూ సహకరించకండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నిస్సందేహంగా అల్లాహ్ చాలా కఠినంగా శిక్షించేవాడు.

حُرِّمَتْ عَلَيْكُمُ الْمَيْتَةُ وَالدَّمُ وَلَحْمُ الْخِنْزِيرِ وَمَا أُهِلَّ لِغَيْرِ اللَّهِ بِهِ وَالْمُنْخَنِقَةُ وَالْمَوْقُوذَةُ وَالْمُتَرَدِّيَةُ وَالنَّطِيحَةُ وَمَا أَكَلَ السَّبُعُ إِلَّا مَا ذَكَّيْتُمْ وَمَا ذُبِحَ عَلَى النُّصُبِ وَأَنْ تَسْتَقْسِمُوا بِالْأَزْلَامِ ۚ ذَٰلِكُمْ فِسْقٌ ۗ الْيَوْمَ يَئِسَ الَّذِينَ كَفَرُوا مِنْ دِينِكُمْ فَلَا تَخْشَوْهُمْ وَاخْشَوْنِ ۚ الْيَوْمَ أَكْمَلْتُ لَكُمْ دِينَكُمْ وَأَتْمَمْتُ

హుర్రిమత్ అలైకుముల్ మైతతు వద్దము వ లహ్ముల్ ఖిన్జీరి వమా ఉహిల్ల లి గైరిల్లాహి బిహీ వల్ మున్ఖనికతు వల్ మవ్కూజతు వల్ ముతరద్దియతు వన్నతీహతు వమా అకల స్సబుఉ ఇల్లా మా జక్కైతుమ్. వమా జుబిహ అల న్నుసుబి వ అన్ తస్తక్సిమూ బిల్ అజ్లామ్. జాలికుమ్ ఫిస్క్ అల్ యౌమ యఇస ల్లజీన కఫరూ మిన్ దీనికుమ్ ఫలా తఖ్షవ్హుమ్ వఖ్షౌన్. అల్ యౌమ అక్మల్తు లకుమ్ దీనకుమ్ వ అత్మమ్తు అలైకుమ్ నిఅ్మతీ వ రదీతు లకుముల్ ఇస్లామ

3 మీ కొరకు నిషేధించబడిన వస్తువులు ఇవి: మృత పశువు, రక్తం, పంది మాంసం, అల్లాహ్ పేరుగాక వేరితరుల పేరు ఉచ్చరించబడినది, గొంతు పిసకబడటం వల్ల చచ్చిన పశువు, దెబ్బ తగిలి చనిపోయిన పశువు, ఎత్తయిన స్థలం నుంచి క్రిందపడి చనిపోయినది లేక కొమ్ము తగలటం వల్ల చచ్చిపోయినది, క్రూరమృగాలు చీల్చి తినటంవల్ల చనిపోయిన పశువు (ఇవి మీ కొరకు హరామ్ గావించబడ్డాయి). కాని మీరు ఒకవేళ 'జిబహ్' చేస్తే అది మీ కొరకు నిషిద్ధం కాదు. అలాగే అస్థానాల వద్ద బలి ఇచ్చినవి కూడా నిషిద్ధమే. అదే విధంగా బాణాల ప్రయోగం ద్వారా అదృష్టాన్ని పరీక్షించుకోవటం కూడా నిషిద్ధమే. ఇవన్నీ అత్యంత నీచమైన పాప కార్యాలు.

| | |
|---|---|
| ع / అ | ఆ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| ఈ రోజు అవిశ్వాసులు మీ ధర్మం గురించి ఇక ఆశను వదులుకున్నారు. జాగ్రత్త! మీరు భయపడవలసింది వారికి కాదు, మీరు నాకు భయపడండి. ఈ రోజు మీ కొరకు మీ ధర్మాన్ని పరిపూర్ణం గావించాను. మీపై నా అనుగ్రహాన్ని పూర్తిచేశాను. ఇంకా, ఇస్లాంను మీ ధర్మంగా సమ్మతించి ఆమోదించాను. ఎవడయినా తీవ్రమయిన ఆకలి బాధతో అల్లాడిపోతూ– గత్యంతరం లేని పరిస్థితిలో పాపానికి పాల్పడే ఉద్దేశం లేకుండా ఉండి (పై వాటిలో దేన్నయినా తిన్నట్లయితే) నిస్సందేహంగా అల్లాహ్ క్షమించేవాడు, కనికరించేవాడూను. | దీనా. ఫ మనిద్వ్తుర్ర ఫీ మఖ్‌మస్వతిన్ గైర ముతజానిఫిల్ లి ఇత్స్‌మిన్, ఫ ఇన్నల్లాహ గఫూరు ర్రహీమ్ (3) | عَلَيْكُمْ نِعْمَتِي وَرَضِيتُ لَكُمُ الْإِسْلَامَ دِينًا ۚ فَمَنِ اضْطُرَّ فِي مَخْمَصَةٍ غَيْرَ مُتَجَانِفٍ لِإِثْمٍ ۙ فَإِنَّ اللَّهَ غَفُورٌ رَحِيمٌ ③ |
| 4 (ఓ ప్రవక్తా!) తమ కొరకు 'హలాల్' (అనగా ధర్మసమ్మతం) చేయబడిన వస్తువులేవి? అని ప్రజలు నిన్ను అడుగుతున్నారు. వారికి ఇలా చెప్పు: "పరిశుద్ధమైన వస్తువులన్నీ మీ కోసం హలాల్ చేయబడ్డాయి. అలాగే మీరు శిక్షణ ఇచ్చిన వేట జంతువులు మీ కోసం ఏదైనా వేటాడితే (ఆ వేటమాంసాన్ని మీరు తినండి). కాని, మీరు వాటిని అల్లాహ్ మీకు బోధించిన పద్ధతిలో తర్ఫీదు చేసి ఉండాలి సుమా! దానిపై అల్లాహ్ నామాన్ని స్మరిం | యస్అలూనక మాజా ఉహిల్ల లహుమ్. ఖుల్ ఉహిల్ల లకుముత్త్వయ్యిబాతు వమా అల్లమ్‌తుమ్ మినల్ జవారిహి ముకల్లిబీన తుఅల్లిమూనహున్న మిమ్మా అల్లమకుముల్లాహు ఫ కులూ మిమ్మా అమ్‌సక్‌న అలైకుమ్ వజ్‌కురుస్మల్లాహి అలైహి వత్తఖుల్లాహ్. ఇన్నల్లాహ సరీఉల్ హిసాబ్ (4) | يَسْـَٔلُونَكَ مَاذَآ أُحِلَّ لَهُمْ ۖ قُلْ أُحِلَّ لَكُمُ الطَّيِّبَاتُ ۙ وَمَا عَلَّمْتُمْ مِنَ الْجَوَارِحِ مُكَلِّبِينَ تُعَلِّمُونَهُنَّ مِمَّا عَلَّمَكُمُ اللَّهُ ۖ فَكُلُوا مِمَّآ أَمْسَكْنَ عَلَيْكُمْ وَاذْكُرُوا اسْمَ اللَّهِ عَلَيْهِ ۖ وَاتَّقُوا اللَّهَ ۚ إِنَّ اللَّهَ سَرِيعُ الْحِسَابِ ④ |

https://teluguislam.net/quran/
Shanti Margam Publications, Hyd .| Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

చండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. నిస్సందేహంగా అల్లాహ్ తొందరగా లెక్క తీసుకునేవాడు."

5 ఈ రోజు పరిశుద్ధమైన వస్తువులన్నీ మీ కోసం హలాల్ చేయబడ్డాయి. గ్రంథవహులు జిబహ్ చేసినది మీ కొరకు ధర్మ సమ్మతం. మీరు జిబహ్ చేసినది వారి కొరకు ధర్మసమ్మతం. సౌశీల్యవతులగు ముస్లిం స్త్రీలు, మీకు పూర్వం గ్రంథం వొసగబడినవారి సౌశీల్యవతులగు స్త్రీలు కూడా మీ కొరకు హలాల్ అవుతారు. అయితే మీరు వారికి చెల్లించవలసిన మహర్ సొమ్మును చెల్లించి, వారిని వివాహ బంధంలోకి తెచ్చుకోవాలి. అంతేగాని, బహిరంగంగా వ్యభిచారం చేయటం కోసం, చాటు మాటు ప్రేమకలాపాలు జరపటం కోసం వారు మీకు హలాల్ కారు. విశ్వాసాన్ని తిరస్కరించిన వారి కర్మలు వృథా అయిపోతాయి. పరలోకంలో వారు నష్టపోయిన వారిలో చేర్తారు.

అల్ యౌమ ఉహిల్ల లకుము త్త్వయ్యిబాత్. వ త్వఆముల్లజీన ఊతుల్ కితాబ హిల్లు ల్లకుమ్ వ త్వఆముకుమ్ హిల్లు ల్లహుమ్ వల్ ముహ్సనాతు మినల్ ముఅ్మినాతి వల్ ముహ్స్వనాతు మినల్లజీన ఊతుల్ కితాబ మిన్ కబ్లికుమ్ ఇజా ఆతైతుమూహున్న ఉజూరహున్న ముహ్స్వినీన గైర ముసాఫిహీన వలా ముత్తఖిజీ అఖ్‌దాన్. వ మయ్ యక్‌ఫుర్ బిల్ ఈమాని ఫకద్ హబిత్వ అమలుహూ వ హువ ఫిల్ ఆఖిరతి మినల్ ఖాసిరీన్ (5)

| **51** వారు ఇహలోకంలో మత ధర్మాన్ని ఆటగా, తమాషాగా తీసుకున్నారు. ఇహలోక జీవితం వారిని మోసానికి గురి చేసింది. కాబట్టి వారు ఈనాటి సమావేశాన్ని విస్మరించినట్లే, మా ఆయతులను త్రోసిపుచ్చినట్లే ఈ రోజు మేము (కూడా) వీళ్లను విస్మరిస్తాము. | అల్లజీన త్తఖజూ దీనహుమ్ లహ్‌వవ్ వ లఇబవ్ వ గ్గర్రత్‌హుముల్ హ్‌యాతు ద్దున్‌యా. ఫల్ యౌమ నన్‌సాహుమ్ కమా నసూ లికాఅ యౌమిహిమ్ హాజా వమా కానూ బి ఆయాతినా యజ్‌హదూన్ (51) | الَّذِينَ اتَّخَذُوا دِينَهُمْ لَهْوًا وَلَعِبًا وَغَرَّتْهُمُ الْحَيَاةُ الدُّنْيَا ۚ فَالْيَوْمَ نَنسَاهُمْ كَمَا نَسُوا لِقَاءَ يَوْمِهِمْ هَٰذَا وَمَا كَانُوا بِآيَاتِنَا يَجْحَدُونَ ﴿٥١﴾ |
| **52** మేము ఈ జనుల వద్దకు, మా సంపూర్ణ జ్ఞానంతో బహుస్పష్టంగా విశదీకరించిన గ్రంథాన్ని చేరవేశాము. విశ్వసించినవారికి అది మార్గదర్శక సాధనం మరియు కారుణ్యం. | వ లకద్ జిత్‌నాహుమ్ బి కితాబిన్ ఫస్సల్‌నాహు అలా ఇల్‌మిన్ హుదవ్ వ రహ్‌మతల్ లి కౌమియ్ యుఅ్‌మినూన్ (52) | وَلَقَدْ جِئْنَاهُم بِكِتَابٍ فَصَّلْنَاهُ عَلَىٰ عِلْمٍ هُدًى وَرَحْمَةً لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿٥٢﴾ |
| **53** ఈ గ్రంథంలో తెలియజేయబడిన తుది ఫలితం ఎప్పుడు వస్తుందా అని మాత్రమే తప్ప మరో దానికోసం వీరు నిరీక్షించటం లేదు. ఏ రోజున దీని తుది ఫలితం వచ్చేస్తుందో ఆ రోజు, ముందు నుంచీ దీనిని విస్మరిస్తూ వచ్చినవారే ఇలా అంటారు: "మా ప్రభువు (తరఫున్న నియుక్తులైన) ప్రవక్తలు నిజంగానే సత్యబద్ధమైన విషయాలు తెచ్చారు. ఇప్పుడు మాకోసం సిఫారసు చేసే సిఫారసుదారులెవరయినా మాకు లభిస్తారా? లేదా లోగడ మేము చేసిన (చెడు) కర్మలకు భిన్నమైన | హల్ యన్‌జ్వురూన ఇల్లా తఅ్‌వీలహ్. యౌమ యఅ్‌తీ తఅ్‌వీలుహు యకూలు ల్లజీన నసూహు మిన్ కబ్‌లు కద్ జాఅత్ రుసులు రబ్బినా బిల్ హక్కి ఫ హల్లనా మిన్ షుఫఆఅ ఫ యష్‌ఫఊ లనా అవ్ నురద్దు ఫ నఅ్‌మల గైరల్లజీ కున్నా నఅ్‌ | هَلْ يَنظُرُونَ إِلَّا تَأْوِيلَهُ ۚ يَوْمَ يَأْتِي تَأْوِيلُهُ يَقُولُ الَّذِينَ نَسُوهُ مِن قَبْلُ قَدْ جَاءَتْ رُسُلُ رَبِّنَا بِالْحَقِّ فَهَل لَّنَا مِن شُفَعَاءَ فَيَشْفَعُوا لَنَا أَوْ نُرَدُّ فَنَعْمَلَ غَيْرَ الَّذِي كُنَّا نَعْمَلُ ۚ قَدْ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| కర్మలు చేసేందుకు మళ్లీ మేము (ఇహలోకానికి) తిరిగి పంపబడతామా?" – నిస్సందేహంగా వీళ్లు తమ స్వయానికి నష్టం చేకూర్చుకున్నారు. వీళ్లు కల్పిస్తూ వచ్చిన విషయాలన్నీ వీళ్ల నుంచి మటుమాయం అయ్యాయి. | మల్. కద్ ఖసిరూ అన్ఫుసహుమ్ వ ద్వల్ల అన్హుమ్ మా కానూ యఫ్తరూన్ (53) | خَسِرُوٓا اَنْفُسَهُمْ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ ﴿٥٣﴾ |
| 54 నిస్సందేహంగా అల్లాహ్‌యే మీ ప్రభువు. ఆయన ఆకాశాలను, భూమిని ఆరు రోజులలో సృష్టించాడు. ఆ తరువాత సింహాసనంపై (అర్ష్‌పై) ఆసీనుడయ్యాడు.[3] ఆయన రాత్రిని పగటిపై కప్పివేస్తాడు. అది దాన్ని వేగంగా వెంబడిస్తూ వస్తుంది. ఇంకా ఆయన సూర్యచంద్రులను, నక్షత్రాలను తన ఆజ్ఞకు కట్టుబడి ఉండే విధంగా సృష్టించాడు. వినండి! సృష్టి ప్రక్రియ ఆయన స్వంతం. ఆజ్ఞాపన ఆయన సొత్తు. సకల లోకాల ప్రభువైన అల్లాహ్ అపారమైన శుభాలు కలవాడు. | ఇన్న రబ్బకుము ల్లాహుల్లజీ ఖలక స్సమావాతి వల్ అర్ద్వ ఫీ సిత్తతి అయ్యామిన్ సుమ్మ స్తవా అలల్ అర్ష్. యుగ్షిల్ లైల న్నహార యత్వ్లుబుహూ హతీసన్ వ షమ్స వల్ కమర వ న్నుజూమ ముసఖ్ఖరాతిమ్ బి అమ్రిహ్. అలా లహుల్ ఖల్కు వల్ అమ్ర్. తబారక ల్లాహు రబ్బుల్ ఆలమీన్ (54) | اِنَّ رَبَّكُمُ اللّٰهُ الَّذِىْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ فِىْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ يُغْشِى الَّيْلَ النَّهَارَ يَطْلُبُهٗ حَثِيْثًا وَّالشَّمْسَ وَالْقَمَرَ وَالنُّجُوْمَ مُسَخَّرٰتٍۢ بِاَمْرِهٖ اَلَا لَهُ الْخَلْقُ وَالْاَمْرُ تَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ﴿٥٤﴾ |
| 55 మీరు మీ ప్రభువును కడు దీనంగా వేడుకోండి. గోప్యంగా కూడా విన్నవించుకోండి. హద్దు మీరిపోయే వారిని ఆయన సుతరామూ ఇష్టపడడు. | ఉద్ఊ రబ్బకుమ్ తదర్రుఅన్ వఖుఫ్యహ్. ఇన్నహూ లా యుహిబ్బుల్ ముఅ్తదీన్ (55) | اُدْعُوْا رَبَّكُمْ تَضَرُّعًا وَّخُفْيَةً اِنَّهٗ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ ﴿٥٥﴾ |
| 56 సంస్కరణ జరిగిన తరువాత భూమిపై కల్లోలాన్ని సృష్టించకండి. | వలా తుఫ్సిదూ ఫిల్ అర్ద్వి బఅ్ద ఇస్వ్లాహిహా వద్ఊహు | وَلَا تُفْسِدُوْا فِى الْاَرْضِ بَعْدَ اِصْلَاحِهَا وَادْعُوْهُ خَوْفًا |

3. చూడండి 2:19 పాదవ్యాఖ్యానం.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| భయపడుతూ, ఆశపడుతూ అల్లాహ్‌ను ఆరాధించండి. నిస్సందేహంగా అల్లాహ్ కారుణ్యం సజ్జనులకు చాలా దగ్గరే ఉంది. | ఖౌఫవ్ వ త్వమఅ ఇన్న రహ్మతల్లాహి కరీబుమ్ మినల్ ముహ్సినీన్ (56) | وَّطَمَعًا ۭ اِنَّ رَحْمَتَ اللّٰهِ قَرِيْبٌ مِّنَ الْمُحْسِنِيْنَ ۝ |
| 57 తన కారుణ్య జల్లు కురిసే ముందు గాలులను శుభవార్త సూచకంగా పంపేది ఆయనే. ఆఖరికి అవి బరువైన మేఘాలను ఎత్తుకున్నప్పుడు, మేము ఆ మేఘాలను నిర్జీవంగా పడివున్న ఏదేని ప్రదేశం వైపుకు తరలిస్తాము. ఆపైన ఆ మేఘాల ద్వారా వర్షాన్ని కురిపిస్తాము. ఆ వర్షపు నీటి ద్వారా అన్ని రకాల పండ్లు ఫలాలను ఉత్పన్నం చేస్తాము. మృతులను కూడా మేము ఇలాగే లేపి నిలబెడతాము. మీరు (నీతిని) గ్రహించేటందుకు గాను (మేము ఇన్ని విధాలుగా విషయాన్ని విడమరచి చెబుతున్నాము సుమా!). | వ హువల్లజీ యుర్సిలు ర్రియాహ బుష్‌రమ్ బైన యదై రహ్మతిహ్. హత్తా ఇజా అకల్లత్ సహాబన్ త్సికాలన్ సుక్నాహు లి బలదిమ్ మయ్యితిన్ ఫ అన్‌జల్‌నా బిహిల్ మాఅ ఫ అఖ్‌రజ్‌నా బిహీ మిన్ కుల్లి త్సమరాత్. కజాలిక నుఖ్‌రిజుల్ మౌతా లఅల్లకుమ్ తజక్కరూన్ (57) | وَهُوَ الَّذِيْ يُرْسِلُ الرِّيٰحَ بُشْرًاۢ بَيْنَ يَدَيْ رَحْمَتِهٖ ۭ حَتّٰٓي اِذَآ اَقَلَّتْ سَحَابًا ثِقَالًا سُقْنٰهُ لِبَلَدٍ مَّيِّتٍ فَاَنْزَلْنَا بِهِ الْمَاۗءَ فَاَخْرَجْنَا بِهٖ مِنْ كُلِّ الثَّمَرٰتِ ۭ كَذٰلِكَ نُخْرِجُ الْمَوْتٰى لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۝ |
| 58 మంచి నేల తన ప్రభువు ఆదేశానుసారం పుష్కలమైన పంటనిస్తుంది. (దీనికి భిన్నంగా) చెడ్డ నేల చాలా తక్కువ ఉత్పత్తిని మాత్రమే ఇస్తుంది. ఈ విధంగా మేము కృతజ్ఞులై ఉండేవారి కోసం నిదర్శనాలను పలు విధాలుగా విశ్లేషించి చెబుతాము. | వల్ బలదు త్త్వయ్యిబు యఖ్‌రుజు నబాతుహూ బి ఇజ్‌ని రబ్బిహ్. వల్లజీ ఖబుత్స లా యఖ్‌రుజు ఇల్లా నకిదా. కజాలిక నుస్వర్రిఫుల్ ఆయాతి లి కౌమియ్ యష్కురూన్ (58) | وَالْبَلَدُ الطَّيِّبُ يَخْرُجُ نَبَاتُهٗ بِاِذْنِ رَبِّهٖ ۚ وَالَّذِيْ خَبُثَ لَا يَخْرُجُ اِلَّا نَكِدًا ۭ كَذٰلِكَ نُصَرِّفُ الْاٰيٰتِ لِقَوْمٍ يَّشْكُرُوْنَ ۝ |

| ح | హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
|---|---|---|
| خ | ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ | గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق | క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف | ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై వీడియో/ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 59 మేము నూహ్ (అలైహిస్సలాం)ను అతని జాతివద్దకు పంపాము. అప్పుడతను, "ఓ నా జాతి ప్రజలారా! మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప వేరెవరూ మీ ఆరాధనకు అర్హులు కారు. మీ విషయంలో ఒక మహా దినం నాటి శిక్ష గురించి నాకు భయంగా ఉంది" అన్నాడు. | లకద్ అర్‌సల్‌నా నూహన్ ఇలా కౌమిహీ ఫ కాల యా కౌమి ఉఃబు దుల్లాహ మా లకుమ్ మిన్ ఇలాహిన్ గైరుహ్. ఇన్నీ అఖాఫు అలైకుమ్ అజాబ యౌమిన్ అజీమ్ (59) | لَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ قَوْمِهِۦ فَقَالَ يَٰقَوْمِ ٱعْبُدُوا۟ ٱللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُۥٓ إِنِّىٓ أَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ عَظِيمٍ ﴿٥٩﴾ |
| 60 దానికి అతని జాతి పెద్దలు, "నువ్వు స్పష్టమైన అపమార్గానికి గురైనట్లు మాకు కనిపిస్తోంది" అన్నారు. | కాలల్ మలఉ మిన్ కౌమిహీ ఇన్నా ల నరాక ఫీ ద్వలాలిమ్ ముబీన్ (60) | قَالَ ٱلْمَلَأُ مِن قَوْمِهِۦٓ إِنَّا لَنَرَىٰكَ فِى ضَلَٰلٍ مُّبِينٍ ﴿٦٠﴾ |
| 61 "ఓ నా జాతివారలారా! నేనే మాత్రం దారి తప్పలేదు. నిజానికి నేను సర్వలోక ప్రభువు తరఫున పంపబడిన ప్రవక్తను. | కాల యా కౌమి లైస బీ ద్వలాలతువ్ వలాకిన్నీ రసూలుమ్ మిర్రబ్బిల్ ఆలమీన్ (61) | قَالَ يَٰقَوْمِ لَيْسَ بِى ضَلَٰلَةٌ وَلَٰكِنِّى رَسُولٌ مِّن رَّبِّ ٱلْعَٰلَمِينَ ﴿٦١﴾ |
| 62 "నా ప్రభువు సందేశాన్ని మీకు అందజేస్తున్నాను. నేను మీ మేలు కోరేవాడిని. మీకు తెలియని విషయాలు అల్లాహ్ తరఫు నుంచి నాకు తెలుసు. | ఉబల్లిగుకుమ్ రిసాలాతి రబ్బీ వ అన్‌స్వహు లకుమ్ వ అఉలము మినల్లాహి మాలా తఉలమూన్ (62) | أُبَلِّغُكُمْ رِسَٰلَٰتِ رَبِّى وَأَنصَحُ لَكُمْ وَأَعْلَمُ مِنَ ٱللَّهِ مَا لَا تَعْلَمُونَ ﴿٦٢﴾ |
| 63 "ఏమిటీ? మిమ్మల్ని హెచ్చరించటానికి, మీరు భయభక్తుల వైఖరిని అవలంబించి తద్వారా మీరు కరుణించబడేటందుకు మీ వద్దకు స్వయంగా మీ నుంచే ఒక వ్యక్తి ద్వారా మీ ప్రభువు తరఫు నుండి 'ఉపదేశం' అందటం మిమ్మల్ని | అవ అజిబ్‌తుమ్ అన్ జాఅకుమ్ జిక్‌రుమ్ మిర్రబ్బికుమ్ అలా రజులిమ్ మిన్‌కుమ్ లి యున్‌జిరకుమ్ వలి తత్తకూ వ లఅల్లకుమ్ తుర్‌హమూన్ (63) | أَوَعَجِبْتُمْ أَن جَآءَكُمْ ذِكْرٌ مِّن رَّبِّكُمْ عَلَىٰ رَجُلٍ مِّنكُمْ لِيُنذِرَكُمْ وَلِتَتَّقُوا۟ وَلَعَلَّكُمْ تُرْحَمُونَ ﴿٦٣﴾ |

https://teluguislam.net/quran/

https://teluguislam.net/quran/



ع అ – అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث త్స – 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز జ – 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ జ్వ – నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| ఆశ్చర్యంలో ముంచెత్తిందా?" అని (నూహ్) అన్నాడు. | | |
| 64 అయినప్పటికీ వాళ్లు ఆయన (మాట)ను అసత్యమని ధిక్కరించారు. మేము నూహును, నావలో అతని వెంట ఉన్న అతని సహచరులను రక్షించి, మా ఆయతులను ధిక్కరించిన వారందరినీ ముంచివేశాము. నిశ్చయంగా వారు మరీ గ్రుడ్డి జనులుగా వ్యవహరించారు.[4] | ఫ కజ్జబూహు ఫ అన్‌(జైనాహు వల్లజీన మఅహూ ఫిల్ ఫుల్‌కి వ అగ్‌రక్‌నల్లజీన కజ్జబూ బి ఆయాతినా. ఇన్నహుమ్ కానూ కౌమన్ అమీన్ (64) | فَكَذَّبُوهُ فَأَنجَيْنَاهُ وَالَّذِينَ مَعَهُ فِي الْفُلْكِ وَأَغْرَقْنَا الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا ۚ إِنَّهُمْ كَانُوا قَوْمًا عَمِينَ ﴿٦٤﴾ |
| 65 మేము ఆద్‌జాతి వద్దకు వారి సోదరుడైన హూద్‌ను పంపాము. "నా జాతి ప్రజలారా! మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్య దైవం లేదు. మరలాంటప్పుడు మీరు భయపడరా?" అని అతను చెప్పాడు. | వ ఇలా ఆదిన్ అఖాహుమ్ హూదా. ఖాల యా కౌమిఅ్‌బుదుల్లాహ మా లకుమ్ మిన్ ఇలాహిన్ గైరుహ్. అ ఫలా తత్తకూన్ (65) | وَإِلَىٰ عَادٍ أَخَاهُمْ هُودًا ۗ قَالَ يَا قَوْمِ اعْبُدُوا اللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُ ۚ أَفَلَا تَتَّقُونَ ﴿٦٥﴾ |
| 66 దానికి అతని జాతిలోని అవిశ్వాస సర్దారులు, "నువ్వు మాకు తెలివి తక్కువ వానిలా కనిపిస్తున్నావు. పైగా నువ్వు అబద్ధాలకోరువని మా అభిప్రాయం" అన్నారు. | కాలల్ మలఉల్లజీన కఫరూ మిన్‌( కౌమిహీ ఇన్నా ల నరాక ఫీ సఫాహతిన్‌( వ ఇన్నా ల నజున్నుక మినల్ కాజిబీన్ (66) | قَالَ الْمَلَأُ الَّذِينَ كَفَرُوا مِن قَوْمِهِ إِنَّا لَنَرَاكَ فِي سَفَاهَةٍ وَإِنَّا لَنَظُنُّكَ مِنَ الْكَاذِبِينَ ﴿٦٦﴾ |
| 67 "ఓ నా జాతివారలారా! నాలో ఏ మాత్రం తెలివితక్కువ తనం లేదు. నేను సకల లోకాల ప్రభువు తరఫున పంపబడిన ప్రవక్తను. | కాల యా కౌమి లైస బీ సఫాహతున్‌( వలాకిన్నీ రసూలుమ్ మిర్రబ్బిల్ ఆలమీన్ (67) | قَالَ يَا قَوْمِ لَيْسَ بِي سَفَاهَةٌ وَلَٰكِنِّي رَسُولٌ مِّن رَّبِّ الْعَالَمِينَ ﴿٦٧﴾ |
| 68 "నా ప్రభువు సందేశాలను మీకు చేరవేసేవాణ్ణి. మీరు నమ్మదగ్గ మీ శ్రేయోభిలాషిని. | ఉబల్లిగుకుమ్ రిసాలాతి రబ్బీ వ అన లకుమ్ నాస్విహున్ అమీన్ (68) | أُبَلِّغُكُمْ رِسَالَاتِ رَبِّي وَأَنَا لَكُمْ نَاصِحٌ أَمِينٌ ﴿٦٨﴾ |

4. మరిన్ని వివరాలకు చూడండి. *11:25-48.*

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూచ...అగూచ... అన్నట్టు; గటర్ గూచ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా.. కా' (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| 69 "ఏమిటీ, మిమ్మల్ని హెచ్చరించటానికి స్వయంగా మీనుండే ఒక వ్యక్తి ద్వారా , మీ ప్రభువు తరఫు నుండి మీ వద్దకు హితోపదేశం రావటం మీకు ఆశ్చర్యం కలిగించిందా? అల్లాహ్ మిమ్మల్ని నూహ్ జాతి అనంతరం వారసులుగా చేసి, మీకు ఎక్కువ శరీర సౌష్ఠవాన్ని ప్రసాదించిన సంగతిని గుర్తుంచుకోండి. అల్లాహ్ అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకుంటూ ఉండండి. తద్వారా మీరు సాఫల్యం పొందుతారు" అని హూద్ బోధపరచాడు. | అవ అజిబ్తుమ్ అన్ జాఅకుమ్ జిక్రుమ్ మిర్రబ్బికుమ్ అలా రజులిమ్ మిన్కుమ్ లియున్జిరకుమ్. వజ్కురూ ఇజ్ జఅలకుమ్ ఖులఫాఅ మిమ్ బఅ్ది ఖౌమి నూహివ్ వ జాదకుమ్ ఫిల్ ఖల్కి బస్త్వహ్. ఫజ్కురూ ఆలా అల్లాహి లఅల్లకుమ్ తుఫ్లిహూన్ (69) | أَوَعَجِبْتُمْ أَن جَاءَكُمْ ذِكْرٌ مِّن رَّبِّكُمْ عَلَىٰ رَجُلٍ مِّنكُمْ لِيُنذِرَكُمْ ۚ وَاذْكُرُوا إِذْ جَعَلَكُمْ خُلَفَاءَ مِن بَعْدِ قَوْمِ نُوحٍ وَزَادَكُمْ فِي الْخَلْقِ بَصْطَةً ۖ فَاذْكُرُوا آلَاءَ اللَّهِ لَعَلَّكُمْ تُفْلِحُونَ ﴿٦٩﴾ |
| 70 "మేము అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించాలనీ, మా తాత ముత్తాతలు పూజిస్తూ వచ్చిన వాటిని వదలివేయమని (చెప్పటానికేనా) నువ్వు మా వద్దకు వచ్చింది? ఒకవేళ నువ్వు సత్యవంతుడవే అయితే ఏ శిక్షను గురించి నువ్వు మమ్మల్ని బెదిరిస్తున్నావో దాన్ని మా వద్దకు రప్పించు చూద్దాం" అని వారు అన్నారు. | ఖాలూ అ జిఅ్తనా లి నఅ్బుదల్లాహ వహ్దహూ వ నజర మా కాన యఅ్బుదు ఆబాఉనా. ఫఅ్తినా బిమా తఇదునా ఇన్ కున్త మిన స్సాదిఖీన్ (70) | قَالُوا أَجِئْتَنَا لِنَعْبُدَ اللَّهَ وَحْدَهُ وَنَذَرَ مَا كَانَ يَعْبُدُ آبَاؤُنَا ۖ فَأْتِنَا بِمَا تَعِدُنَا إِن كُنتَ مِنَ الصَّادِقِينَ ﴿٧٠﴾ |
| 71 అప్పుడు హూద్ ఇలా అన్నాడు: "ఇక మీ ప్రభువు శిక్ష, ఆయన ఆగ్రహం మీపై విరుచుకుపడినట్లే. ఏమిటీ, మీరూ మీ తాతముత్తాతలూ కల్పించుకున్న పేర్ల విషయంలో నాతో గొడవపడుతున్నారా? వాటి గురించి (అవి ఆరాధ్య దైవాలని | ఖాల ఖద్ వఖఅ అలైకుమ్ మిర్రబ్బికుమ్ రిజ్సువ్ వ గదబ్. అ తుజాదిలూననీ ఫీ అస్మాఇన్ సమ్మైతుమూహా అన్తుమ్ వ ఆబాఉకుమ్ మా నజ్జలల్లాహు బిహా మిన్ | قَالَ قَدْ وَقَعَ عَلَيْكُم مِّن رَّبِّكُمْ رِجْسٌ وَغَضَبٌ ۖ أَتُجَادِلُونَنِي فِي أَسْمَاءٍ سَمَّيْتُمُوهَا أَنتُمْ وَآبَاؤُكُم مَّا نَزَّلَ اللَّهُ بِهَا مِن |

https://teluguislam.net/quran/



ع / అ఼ — అ఼ ఇ఼ ఈ఼ ఉ఼ ఊ఼ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز / జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث / త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ / జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| నిర్ధారించే) ఏ ప్రమాణాన్నీ అల్లాహ్ అవతరింపజెయ్యలేదు. కాబట్టి మీరూ నిరీక్షించండి, మీతోపాటు నేను కూడా నిరీక్షిస్తాను." | సుల్త్వాన్. ఫన్తజ్వెరూ ఇన్నీ మ఼అకుమ్ మినల్ మున్‌తజ్విరీన్ (71) | سُلْطٰنٍ ؕ فَانْتَظِرُوْۤا اِنِّیْ مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِیْنَ ۝ |
| 72 ఎట్టకేలకు మేము అతన్నీ, అతని సహచరులను మా కృపతో కాపాడాము. అయితే మా ఆయతులు అబద్ధాలంటూ కొట్టి పారేసినవారి వేరును త్రెంచివేశాము. వారు ఎట్టి పరిస్థితిలోనూ విశ్వసించేవారు కారు. | ఫ అన్‌జైనాహు వల్లజీన మ఼అహూ బి రహ్‌మతిమ్ మిన్నా వ కత్వ఼త్‌నా దాబిర ల్లజీన కజ్జబూ బి ఆయాతినా వమా కానూ ముఅ్‌మినీన్ (72) | فَاَنْجَیْنٰهُ وَالَّذِیْنَ مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَقَطَعْنَا دَابِرَ الَّذِیْنَ كَذَّبُوْا بِاٰیٰتِنَا وَمَا كَانُوْا مُؤْمِنِیْنَ ۝ |
| 73 ఇంకా మేము సమూదు జాతి వద్దకు వారి సోదరుడైన సాలిహ్ (అలైహిస్సలాం)ను పంపాము. అతడు (తన వారినుద్దేశించి), "ఓ నాజాతి ప్రజలారా! మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మరొకరెవరూ మీకు ఆరాధ్యులు కారు. మీ వద్దకు మీ ప్రభువు వద్ద నుంచి ఒక స్పష్టమైన నిదర్శనం వచ్చేసింది. ఇది అల్లాహ్ యొక్క ఆడ ఒంటె. ఇది మీ కోసం ఒక సూచనగా ఉంది. కాబట్టి దేవుని భూమిపై మేతమేస్తూ తిరగటానికి దాన్ని వదలిపెట్టండి. దురుద్దేశంతో దాన్ని తాకకండి. (ఒకవేళ మీరు గనక ఈ మాటను ఖాతరు చేయకపోతే) బాధాకరమైన శిక్ష ఒకటి మిమ్మల్ని పట్టుకుంటుంది. | వ ఇలా త్సమూద అఖాహుమ్ స్వాలిహా కా఼ల యా కౌ఼మిఅ్‌బుదుల్లాహ మా లకుమ్ మిన్ ఇలాహిన్ గైరుహ్. క఼ద్ జాఅత్‌కుమ్ బయ్యినతుమ్ మిర్రబ్బికుమ్. హాజిహీ నాక఼తుల్లాహి లకుమ్ ఆయతన్ ఫ జరూహా తఅ్‌కుల్ ఫీ అర్ద్విల్లాహి వలా తమస్సూహా బి సూఇన్ ఫ యఅ్‌ఖుజకుమ్ అ఼జాబున్ అలీమ్ (73) | وَاِلٰی ثَمُوْدَ اَخَاهُمْ صٰلِحًا ۘ قَالَ یٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَیْرُهٗ ؕ قَدْ جَآءَتْكُمْ بَیِّنَةٌ مِّنْ رَّبِّكُمْ ؕ هٰذِهٖ نَاقَةُ اللّٰهِ لَكُمْ اٰیَةً فَذَرُوْهَا تَاْكُلْ فِیْۤ اَرْضِ اللّٰهِ وَلَا تَمَسُّوْهَا بِسُوْٓءٍ فَیَاْخُذَكُمْ عَذَابٌ اَلِیْمٌ ۝ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ...అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 74 "మీరు (మీ గతాన్ని గురించి) కాస్త గుర్తుకు తెచ్చుకోండి - ఆదు జాతి అనంతరం అల్లాహ్ మిమ్మల్ని వారసులుగా చేశాడు. మీకు భూమిపై నివాసాన్ని ప్రసాదించగా, దాని మైదానంపై మీరు భవనాలు నిర్మిస్తున్నారు. కొండలను తొలచి వాటిలో గృహాలు నిర్మించుకుంటు న్నారు. కనుక మీరు అల్లాహ్ అనుగ్రహాలను జ్ఞాపకం చేసుకోండి. భువిపై సంక్షోభాన్ని సృష్టించకండి." | వజ్కురూ ఇజ్ జఅలకుమ్ ఖులఫాఅ మిమ్ బఅ్ది ఆదివ్ వ బవ్వఅకుమ్ ఫిల్ అర్ద్వి తత్తఖిజూన మిన్ సుహూలిహా కుసూరవ్ వ తన్హితూనల్ జిబాల బుయూతా. ఫజ్కురూ ఆలాఅల్లాహి వలా తఅ్సౌ ఫిల్ అర్ద్వి ముఫ్సిదీన్ (74) | وَاذْكُرُوْٓا اِذْ جَعَلَكُمْ خُلَفَآءَ مِنْۢ بَعْدِ عَادٍ وَّبَوَّاَكُمْ فِي الْاَرْضِ تَتَّخِذُوْنَ مِنْ سُهُوْلِهَا قُصُوْرًا وَّتَنْحِتُوْنَ الْجِبَالَ بُيُوْتًا ۚ فَاذْكُرُوْٓا اٰلَآءَ اللّٰهِ وَلَا تَعْثَوْا فِي الْاَرْضِ مُفْسِدِيْنَ ۝٧٤ |
| 75 జాతిలోని గర్విష్ఠులైన సర్దారులు విశ్వసించిన బలహీన వర్గాల వారిని, "సాలిహ్ తన ప్రభువు తర ఫున పంపబడిన ప్రవక్తేనన్న విషయం నిజంగానే మీకు తెలుసా?" అని అడిగారు. దానికి వారు,"నిస్సం దేహంగా! ఆయనకు ఇచ్చి పంప బడిన దానిపై మాకు పూర్తి నమ్మకం ఉంది" అని సమాధానమిచ్చారు. | కాలల్ మలఉల్లజీన స్తక్బరూ మిన్ కౌమిహీ లిల్లజీన స్తుద్విఇఫూ లిమన్ ఆమన మిన్హుమ్ అ తఅ్లమూన అన్న స్వాలిహమ్ ముర్సలుమ్ మిర్రబ్బిహీ. కాలూ ఇన్నా బిమా ఉర్సిల బిహీ ముఅ్మినూన్ (75) | قَالَ الْمَلَاُ الَّذِيْنَ اسْتَكْبَرُوْا مِنْ قَوْمِهٖ لِلَّذِيْنَ اسْتُضْعِفُوْا لِمَنْ اٰمَنَ مِنْهُمْ اَتَعْلَمُوْنَ اَنَّ صٰلِحًا مُّرْسَلٌ مِّنْ رَّبِّهٖ ۭ قَالُوْٓا اِنَّا بِمَآ اُرْسِلَ بِهٖ مُؤْمِنُوْنَ ۝٧٥ |
| 76 "అయితే మీరు నమ్మే విష యాన్ని మేము త్రోసిపుచ్చుతున్నాం" అని ఆ అహంకారులు అన్నారు. | కాలల్లజీన స్తక్బరూ ఇన్నా బిల్లజీ ఆమన్తుమ్ బిహీ కాఫిరూన్ (76) | قَالَ الَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا بِالَّذِيْٓ اٰمَنْتُمْ بِهٖ كٰفِرُوْنَ ۝٧٦ |
| 77 తరువాత, వారు ఆడ ఒంటెను చంపేశారు. తమ ప్రభువు ఆజ్ఞ పట్ల తలబిరుసుతనం ప్రదర్శించారు. "ఓ సాలిహ్! నిజంగానే నువ్వు దైవ ప్రవక్తవైతే, మమ్మల్ని బెదిరిస్తూ వచ్చిన దానిని మాపైకి తీసుకురా!" అని అన్నారు. | ఫ అకరు న్నాకత వ అతౌ అన్ అమ్రి రబ్బిహిమ్ వ కాలూ యా స్వాలిహు అ్తినా బిమా తఇదునా ఇన్ కున్త మినల్ ముర్సలీన్ (77) | فَعَقَرُوا النَّاقَةَ وَعَتَوْا عَنْ اَمْرِ رَبِّهِمْ وَقَالُوْا يٰصٰلِحُ ائْتِنَا بِمَا تَعِدُنَآ اِنْ كُنْتَ مِنَ الْمُرْسَلِيْنَ ۝٧٧ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 78 అంతే, భూకంపం వారిని పట్టుకుంది. వాళ్లు తమ ఇండ్లలో బోర్లా పడి, అలాగే ఉండిపోయారు. | ఫ అఖజత్‌హుముర్ రజ్‌ఫతు ఫ అస్బ్‌బహూ ఫీ దారిహిమ్ జాత్సిమీన్ (78) | فَأَخَذَتْهُمُ الرَّجْفَةُ فَأَصْبَحُوا فِي دَارِهِمْ جَاثِمِينَ ﴿٧٨﴾ |
| 79 అప్పుడు సాలిహ్ (అలైహిస్సలాం) వారి నుండి ముఖం త్రిప్పుకుని, "నా జాతి ప్రజలారా! నా ప్రభువు సందేశాన్ని నేను మీకు అందజేశాను. మీ శ్రేయాన్ని అభిలషించాను. కాని మీకు శ్రేయోభిలాషులంటే ఇష్టం లేకపోయింది." అని చెబుతూ వెళ్ళిపోయారు. | ఫ తవల్లా అన్‌హుమ్ వ కాల యా కౌమి లకద్ అబ్‌లగ్‌తుకుమ్ రిసాలత రబ్బీ వ నస్వహ్‌తు లకుమ్ వలాకిల్లా తుహిబ్బూనన్ నాస్విహీన్ (79) | فَتَوَلَّىٰ عَنْهُمْ وَقَالَ يَا قَوْمِ لَقَدْ أَبْلَغْتُكُمْ رِسَالَةَ رَبِّي وَنَصَحْتُ لَكُمْ وَلَٰكِن لَّا تُحِبُّونَ النَّاصِحِينَ ﴿٧٩﴾ |
| 80 మేము లూతు (అలైహిస్సలామ్)ను పంపాము. అతను తన జాతివారిని ఉద్దేశించి, "మీరు ఇంత సిగ్గుమాలిన చేష్టకు పాల్పడుతున్నారేమిటి? మీకు పూర్వం లోకంలో ఎవరూ ఇలాంటి పాడు పని చెయ్యలేదే! | వ లూత్వన్ ఇజ్ కాల లి కౌమిహీ అ తఅ్‌తూనల్ ఫాహిషత మా సబకకుమ్ బిహా మిన్ అహదిమ్ మినల్ ఆలమీన్ (80) | وَلُوطًا إِذْ قَالَ لِقَوْمِهِ أَتَأْتُونَ الْفَاحِشَةَ مَا سَبَقَكُم بِهَا مِنْ أَحَدٍ مِّنَ الْعَالَمِينَ ﴿٨٠﴾ |
| 81 "అయ్యో! మీరు స్త్రీలను వదలి, పురుషులతో కామవాంఛ తీర్చుకుంటున్నారా?! అసలు మీరు మరీ బరితెగించి వ్యవహరిస్తున్నారు" అని అన్నారు. | ఇన్నకుమ్ ల తఅ్‌తూన రిజాల షహ్‌వతమ్ మిన్ దూని న్నిసాఅ్ బల్ అన్‌తుమ్ కౌముమ్ ముస్‌రిఫూన్ (81) | إِنَّكُمْ لَتَأْتُونَ الرِّجَالَ شَهْوَةً مِّن دُونِ النِّسَاءِ ۚ بَلْ أَنتُمْ قَوْمٌ مُّسْرِفُونَ ﴿٨١﴾ |
| 82 దానికి అతని జాతి వారు ఇచ్చిన జవాబు ఇదే: "వీళ్లను మీ బస్తీ నుంచి వెళ్లగొట్టండి. మహా పవిత్రులట వీళ్ళు." | వమా కాన జవాబ కౌమిహీ ఇల్లా అన్ కాలూ అఖ్‌రిజూహుమ్ మిన్ కర్‌యతికుమ్. ఇన్నహుమ్ ఉనాసుయ్ యతత్వహ్హరూన్ (82) | وَمَا كَانَ جَوَابَ قَوْمِهِ إِلَّا أَن قَالُوا أَخْرِجُوهُم مِّن قَرْيَتِكُمْ ۖ إِنَّهُمْ أُنَاسٌ يَتَطَهَّرُونَ ﴿٨٢﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా. కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ... అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **83** అప్పుడు మేము లూత్ (అలైహిస్సలాం)ను, అతని ఇంటి వారిని కాపాడాము. అతని భార్యను తప్ప! ఆమె దైవశిక్షకు గురయినవారితో ఉండిపోయింది. | ఫ అన్జైనాహు వ అహ్లహూ ఇల్లమ్రఅతహూ కానత్ మినల్ గాబిరీన్ (83) | فَأَنجَيْنَٰهُ وَأَهْلَهُۥٓ إِلَّا ٱمْرَأَتَهُۥ كَانَتْ مِنَ ٱلْغَٰبِرِينَ ﴿٨٣﴾ |
| **84** మేము వారిపై ఒక ప్రత్యేకమైన వర్షాన్ని కురిపించాము. చూడు! ఆ అపరాధులకు పట్టిన గతేమిటో! | వ అమ్తర్నా అలైహిమ్ మత్వరా. ఫన్జుర్ కైఫ కాన ఆకిబతుల్ ముజ్రిమీన్ (84) | وَأَمْطَرْنَا عَلَيْهِم مَّطَرًا ۖ فَٱنظُرْ كَيْفَ كَانَ عَٰقِبَةُ ٱلْمُجْرِمِينَ ﴿٨٤﴾ |
| **85** ఇంకా మేము మద్యన్ (వైపుకు) వారి సోదరుడైన షుఐబ్ (అలైహిస్సలాం)ను పంపాము. అతను (తన జాతి వారి నుద్దేశించి), "నా జాతివారలారా! మీరు అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి. ఆయన తప్ప మీరు ఆరాధించదగిన వేరొక దైవం లేడు. మీ వద్దకు మీ ప్రభువు తరఫు నుంచి స్పష్టమయిన నిదర్శనం వచ్చేసింది. కాబట్టి మీరు కొలతలు, తూనికలలో ఖచ్చితంగా (పూర్తిగా) వ్యవహరించండి. ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. సంస్కరణ జరిగిన తరువాత భూమిలో అల్లకల్లోలాన్ని సృష్టించకండి. మీరు గనక నమ్మేవారే అయితే మీ మేలు ఇందులోనే ఉంది. | వ ఇలా మద్యన అఖాహుమ్ షుఐబా. కాల యా కౌమి అ్బుదుల్లాహ మా లకుమ్ మిన్ ఇలాహిన్ గైరుహూ. కద్ జాఅత్కుమ్ బయ్యినతుమ్ మిర్రబ్బికుమ్ ఫ ఔఫుల్ కైల వల్ మీజాన వలా తబ్ఖసు న్నాస అష్యాఅహుమ్ వలా తుఫ్సిదూ ఫిల్ అర్ది బఅ్ద ఇస్లాహిహా. జాలికుమ్ ఖైరుల్లకుమ్ ఇన్ కున్తుమ్ ముఅ్మినీన్ (85) | وَإِلَىٰ مَدْيَنَ أَخَاهُمْ شُعَيْبًا ۗ قَالَ يَٰقَوْمِ ٱعْبُدُوا۟ ٱللَّهَ مَا لَكُم مِّنْ إِلَٰهٍ غَيْرُهُۥ ۖ قَدْ جَآءَتْكُم بَيِّنَةٌ مِّن رَّبِّكُمْ ۖ فَأَوْفُوا۟ ٱلْكَيْلَ وَٱلْمِيزَانَ وَلَا تَبْخَسُوا۟ ٱلنَّاسَ أَشْيَآءَهُمْ وَلَا تُفْسِدُوا۟ فِى ٱلْأَرْضِ بَعْدَ إِصْلَٰحِهَا ۚ ذَٰلِكُمْ خَيْرٌ لَّكُمْ إِن كُنتُم مُّؤْمِنِينَ ﴿٨٥﴾ |
| **86** "అల్లాహ్‌ను విశ్వసించేవారిని బెదిరించే ఉద్దేశంతో, అల్లాహ్ మార్గం నుంచి అడ్డుకునే ఆలోచనతో, అందులో వక్రతలను వెతు | వలా తక్ఉదూ బి కుల్లి స్విరాతిన్ తూఇదూన వ తసుద్దూన అన్ సబీలిల్లాహి మన్ ఆమన | وَلَا تَقْعُدُوا۟ بِكُلِّ صِرَٰطٍ تُوعِدُونَ وَتَصُدُّونَ عَن سَبِيلِ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉధ్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| కుతూ రహదారుల్లో కూర్చోకండి. మీరు అల్పసంఖ్యలో ఉండగా అల్లాహ్ మీ జనసంఖ్యను అధికం చేసిన సంగతిని కాస్త గుర్తుచేసుకోండి. కల్లోలాన్ని రేకెత్తించే వారి కథ ఎలా ముగిసిందో కూడా చూడండి! | బిహీ వ తబ్‌గూనహా ఇవజా. వజ్‌కురూ ఇజ్ కున్‌తుమ్ ఖలీలన్ ఫ కత్సరకుమ్. వన్‌జ్వురూ కైఫ కాన ఆఖిబతుల్ ముఫ్‌సిదీన్ (86) | اللهِ مَنْ اٰمَنَ بِهٖ وَتَبْغُوْنَهَا عِوَجًا ۚ وَاذْكُرُوْٓا اِذْ كُنْتُمْ قَلِيْلًا فَكَثَّرَكُمْ ۪ وَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِيْنَ ﴿٨٦﴾ |
| 87 "అల్లాహ్ నాకిచ్చి పంపిన సందేశాన్ని మీలో కొందరు విశ్వసించగా, మరికొందరు విశ్వసించలేదు. కాబట్టి అల్లాహ్ మన మధ్య తీర్పుచేసే వరకూ ఓపిక పట్టండి. ఆయన అందరిలోకెల్లా అత్యుత్తమంగా తీర్పు చెప్పేవాడు." | వ ఇన్ కాన త్వాఇఫతుమ్ మిన్‌కుమ్ ఆమనూ బిల్లజీ ఉర్‌సిల్‌తు బిహీ వ త్వాఇఫతుల్లమ్ యుత్‌మినూ ఫస్బిరూ హత్తా యహ్‌కుమల్లాహు బైననా. వ హువ ఖైరుల్ హాకిమీన్ (87) | وَاِنْ كَانَ طَآئِفَةٌ مِّنْكُمْ اٰمَنُوْا بِالَّذِيْٓ اُرْسِلْتُ بِهٖ وَطَآئِفَةٌ لَّمْ يُؤْمِنُوْا فَاصْبِرُوْا حَتّٰى يَحْكُمَ اللهُ بَيْنَنَا ۚ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ﴿٨٧﴾ |
| 88 దురహంకారులైన అతని జాతి సర్దారులు (అతన్నుద్దేశించి), "ఓ షుఐబ్! మీరంతా మా మతంలోకి తిరిగి వచ్చేస్తే సరి! లేకపోతే నిన్నూ, నీతోపాటు విశ్వసించినవారిని మా పురము నుంచి వెళ్ళగొడతాం" అని హెచ్చరించారు. దీనికి సమాధానంగా షుఐబ్ ఇలా అన్నారు: "ఏమిటీ, ఆ మతం మాకే మాత్రం ఇష్టం లేకపోయినా మేమందులో కలసి పోవలసిందేనా?!" | కాలల్ మలఉల్లజీన స్తక్‌బరూ మిన్ ఖౌమిహీ ల నుఖ్‌రిజన్నక యా షుఐబు వల్లజీన ఆమనూ మఅక మిన్ కర్‌యతినా అవ్ ల తఊదున్న ఫీ మిల్లతినా. కాల అవ లౌ కున్నా కారిహీన్ (88) | قَالَ الْمَلَاُ الَّذِيْنَ اسْتَكْبَرُوْا مِنْ قَوْمِهٖ لَنُخْرِجَنَّكَ يٰشُعَيْبُ وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَكَ مِنْ قَرْيَتِنَآ اَوْ لَتَعُوْدُنَّ فِيْ مِلَّتِنَا ۭ قَالَ اَوَلَوْ كُنَّا كٰرِهِيْنَ ﴿٨٨﴾ |
| 89 "అల్లాహ్ మమ్మల్ని మీ ధర్మం నుంచి విముక్తి కలిగించిన తరువాత మళ్లీ మేము గనక అందులోకే వచ్చి కలసిపోతే, మేము అల్లాహ్‌కు పెద్ద అబద్ధాన్ని అంటగట్టిన వాళ్ళం | కదిఫ్‌తరైనా అలల్లాహి కజిబన్ ఇన్ ఉద్‌నా ఫీ మిల్లతికుమ్ బఅ్‌ద ఇజ్ నజ్జానల్లాహు మిన్‌హా. వమా యకూను లనా అన్ | قَدِ افْتَرَيْنَا عَلَى اللهِ كَذِبًا اِنْ عُدْنَا فِيْ مِلَّتِكُمْ بَعْدَ اِذْ نَجّٰىنَا اللهُ مِنْهَا ۭ وَمَا يَكُوْنُ لَنَآ اَنْ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| అవుతాము. మీ మతంలోకి మేము తిరిగి రావటమనేది జరగదు–మా ప్రభువైన అల్లాహ్ రాసిపెట్టినదయితే అది వేరే విషయం. మా ప్రభువు జ్ఞానం అన్నింటినీ ఆవరించి ఉంది. మేము అల్లాహ్‌నే నమ్ముకున్నాము. ఓ ప్రభూ! మాకూ– మా జాతివారికీ మధ్య న్యాయంగా తీర్పు చెయ్యి. నీవు అందరికన్నా ఉత్తమంగా తీర్పు చేసేవాడవు." | నఊద ఫీహా ఇల్లా అయ్ యషాఅల్లాహు రబ్బునా. వసిఅ రబ్బునా కుల్ల షైఇన్ ఇల్మా. అలల్లాహి తవక్కల్‌నా రబ్బనఫ్ తహ్ బైననా వ బైన కౌమినా బిల్ హక్కి వ అన్‌త ఖైరుల్ ఫాతిహీన్ (89) | نَّعُوْدَ فِيْهَآ اِلَّآ اَنْ يَّشَآءَ اللّٰهُ رَبُّنَا ؕ وَسِعَ رَبُّنَا كُلَّ شَيْءٍ عِلْمًا ؕ عَلَى اللّٰهِ تَوَكَّلْنَا ؕ رَبَّنَا افْتَحْ بَيْنَنَا وَبَيْنَ قَوْمِنَا بِالْحَقِّ وَاَنْتَ خَيْرُ الْفٰتِحِيْنَ ﴿٨٩﴾ |
| **90** అతని జాతిలోని అవిశ్వాస నాయకులు, "మీరు గనక షుఐబ్ మార్గంలో పోయారంటే తీవ్రంగా నష్టపోతారు!" అని హెచ్చరించారు. | వ కాలల్ మలఉ ల్లజీన కఫరూ మిన్ కౌమిహీ ల ఇని త్తబఅ్‌తుమ్ షుఐబన్ ఇన్నకుమ్ ఇజ ల్ల ఖాసిరూన్ (90) | وَقَالَ الْمَلَاُ الَّذِيْنَ كَفَرُوْا مِنْ قَوْمِهٖ لَئِنِ اتَّبَعْتُمْ شُعَيْبًا اِنَّكُمْ اِذًا لَّخٰسِرُوْنَ ﴿٩٠﴾ |
| **91** అంతే, భూకంపం వాళ్ళను కబళించింది. దాంతో వారు తమ ఇళ్ళల్లో బోర్లాపడినట్లే ఉండి పోయారు. | ఫ అఖజత్‌హుముర్ రజ్‌ఫతు ఫ అస్బహూ ఫీ దారిహిమ్ జాసిమీన్ (91) | فَاَخَذَتْهُمُ الرَّجْفَةُ فَاَصْبَحُوْا فِيْ دَارِهِمْ جٰثِمِيْنَ ﴿٩١﴾ |
| **92** షుఐబును ధిక్కరించినవారి పరిస్థితి ఆ ఇండ్లలో వారెప్పుడూ నివసించనే లేదన్నట్టుగా మారి పోయింది. షుఐబును ధిక్కరించినవారే నష్టపోయారు. | అల్లజీన కజ్జబూ షుఐబన్ క అల్లమ్ యగ్‌నవ్ ఫీహా. అల్లజీన కజ్జబూ షుఐబన్ కానూ హుముల్ ఖాసిరీన్ (92) | الَّذِيْنَ كَذَّبُوْا شُعَيْبًا كَاَنْ لَّمْ يَغْنَوْا فِيْهَا ۛ اَلَّذِيْنَ كَذَّبُوْا شُعَيْبًا كَانُوْا هُمُ الْخٰسِرِيْنَ ﴿٩٢﴾ |
| **93** అప్పుడు షుఐబ్ వాళ్లనుండి ముఖం తిప్పుకొని మరలిపోతూ, "ఓ నా జాతి జనులారా! నా ప్రభువు ఆదేశాలను నేను మీకు అందజేశాను. నిత్యం మీ బాగోగులను కోరుకున్నాను. అలాంటప్పుడు ఈ | ఫ తవల్లా అన్‌హుమ్ వ కాల యా కౌమి లకద్ అబ్‌లగ్‌తుకుమ్ రిసాలాతి రబ్బీ వ నస్వహ్‌తు లకుమ్. ఫ కైఫ ఆసా అలా కౌమిన్ కాఫిరీన్ (93) | فَتَوَلّٰى عَنْهُمْ وَقَالَ يٰقَوْمِ لَقَدْ اَبْلَغْتُكُمْ رِسٰلٰتِ رَبِّيْ وَنَصَحْتُ لَكُمْ ۚ فَكَيْفَ اٰسٰى عَلٰى قَوْمٍ كٰفِرِيْنَ ﴿٩٣﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع<br>అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث<br>త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز<br>జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ<br>జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| తిరస్కారుల (దుర్గతి)పై నేనెందుకు బాధపడాలి?" అని అన్నారు. | | |
| **94** మేము ఏ ప్రవక్తను ఏ బస్తీలో పంపినా అక్కడి జనులు అణకువతో మెలగాలన్న ఉద్దేశంతో వారిని అభాగ్యానికి, అనారోగ్య స్థితికీ లోను చేశాము. | వమా అర్‌సల్‌నా ఫీ ఖర్‌యతిమ్ మిన్ నబియ్యిన్ ఇల్లా అఖజ్‌నా అహ్‌లహా బిల్ బఅ్‌సాఇ వ ద్దర్రాఇ లఅల్లహుమ్ యద్దర్ర ఊన్ **(94)** | وَمَآ اَرْسَلْنَا فِىْ قَرْيَةٍ مِّنْ نَّبِيٍّ اِلَّآ اَخَذْنَآ اَهْلَهَا بِالْبَاْسَآءِ وَالضَّرَّآءِ لَعَلَّهُمْ يَضَّرَّعُوْنَ ۝٩٤ |
| **95** ఆ తరువాత వారి దురవస్థను మంచి స్థితిగా మార్చాము. వారు బాగా అభివృద్ధి చెందినప్పుడు, "(ఇదేమీ కొత్త విషయం కాదు) మా తాతముత్తాతలకు కూడా కష్ట సుఖాలు ఎదురయ్యాయి" అని అన్నారు. అప్పుడు మేము వారిని అకస్మాత్తుగా పట్టుకున్నాము. (తమకు ఆ పరిస్థితి ఎదురవుతుం దని) వాళ్లకు ఏమాత్రం తెలియదు. | త్సుమ్మ బద్దల్‌నా మకాన స్సయ్యిఅతిల్ హసనత హత్తా అఫౌ వ ఖాలూ ఖద్ మస్స ఆబాఅన ద్దర్రాఉ వ స్సర్రాఉ ఫ అఖజ్‌నాహుమ్ బగ్‌తతవ్ వ హుమ్ లా యష్‌ఉరూన్ **(95)** | ثُمَّ بَدَّلْنَا مَكَانَ السَّيِّئَةِ الْحَسَنَةَ حَتّٰى عَفَوْا وَّقَالُوْا قَدْ مَسَّ اٰبَآءَنَا الضَّرَّآءُ وَالسَّرَّآءُ فَاَخَذْنٰهُمْ بَغْتَةً وَّهُمْ لَا يَشْعُرُوْنَ ۝٩٥ |
| **96** ఈ బస్తీలో నివసించే వాళ్ళేగనక విశ్వసించి, భయభక్తులతో మెలగి ఉన్నట్లయితే మేము వాళ్లకోసం భూమ్యాకాశాల శుభాల(ద్వారాల)ను తెరచేవాళ్ళం. కాని వాళ్ళు ధిక్కారా నికి పాల్పడ్డారు. అందువల్ల వారి (చెడు) సంపాదనకు కారణంగా మేము వాళ్ళను పట్టుకున్నాము. | వ లౌ అన్న అహ్‌లల్ ఖురా ఆమనూ వ త్తఖౌ ల ఫతహ్‌నా అలైహిమ్ బరకాతిమ్ మిన స్సమాఇ వల్ అర్ద్వి వలాకిన్ కజ్జబూ ఫ అఖజ్‌నాహుమ్ బిమా కానూ యక్‌సిబూన్ **(96)** | وَلَوْ اَنَّ اَهْلَ الْقُرٰۤى اٰمَنُوْا وَاتَّقَوْا لَفَتَحْنَا عَلَيْهِمْ بَرَكٰتٍ مِّنَ السَّمَآءِ وَالْاَرْضِ وَلٰكِنْ كَذَّبُوْا فَاَخَذْنٰهُمْ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۝٩٦ |
| **97** అయినప్పటికీ ఈ బస్తీల వాళ్లు రాత్రివేళ నిద్రపోతున్నప్పుడు తమపై మా శిక్ష వచ్చిపడదని నిశ్చింతగా ఉన్నారా? | అఫ అమిన అహ్‌లుల్ ఖురా అయ్ యత్‌తియహుమ్ బఅ్‌సునా బయాతవ్ వ హుమ్ నాఇమూన్ **(97)** | اَفَاَمِنَ اَهْلُ الْقُرٰۤى اَنْ يَّاْتِيَهُمْ بَاْسُنَا بَيَاتًا وَّهُمْ نَآئِمُوْنَ ۝٩٧ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 98 ఏమిటీ, పొద్దెక్కుతుండగా తాము ఆటపాటల్లో నిమగ్నులై ఉన్నప్పుడు (హటాత్తుగా) మా ఆపద విరుచుకుపడుతుందన్న భయం ఈ బస్తీల వాళ్లకు బొత్తిగా లేదా? | అవ అమిన అహ్లుల్ ఖురా అయ్ యఅ్తియహుమ్ బఅ్సునా ద్దుహవ్ వ హుమ్ యల్అబూన్ (98) | أَوَأَمِنَ أَهْلُ الْقُرَىٰ أَن يَأْتِيَهُم بَأْسُنَا ضُحًى وَهُمْ يَلْعَبُونَ ﴿٩٨﴾ |
| 99 ఏమిటీ, వాళ్ళు దేవుని ఈ వ్యూహం గురించి నిశ్చింతగా ఉన్నారా? నష్టపోయే వారు తప్ప మరొకరెవరూ దేవుని వ్యూహం గురించి నిర్లక్ష్యంగా ఉండరు. | అఫ అమినూ మక్రల్లాహ్. ఫలా యఅ్మను మక్రల్లాహి ఇల్లల్ ఖౌముల్ ఖాసిరూన్ (99) | أَفَأَمِنُوا مَكْرَ اللَّهِ ۚ فَلَا يَأْمَنُ مَكْرَ اللَّهِ إِلَّا الْقَوْمُ الْخَاسِرُونَ ﴿٩٩﴾ |
| 100 ఏమిటీ, అక్కడి ప్రజల వినాశం తరువాత భూమికి వారసులు అయిన వాళ్లకి (ఆ సంఘటనలు) కనువిప్పు కలిగించలేదా? మేము గనక తలచుకుంటే వారిని వారి పాపాల మూలంగా నాశనం చేయగలమనీ? వారి హృదయాలపై (తిరస్కార) ముద్ర వేసేస్తే ఇక వారు ఏమీ వినలేరనీ?[5] | అవ లమ్ యహ్ది లిల్లజీన యరిసూనల్ అర్ద్వ మిమ్ బఅ్ది అహ్లిహా అల్లవ్ నషాఉ అస్వబ్నాహుమ్ బి జునూబిహిమ్. వ నత్వబఉ అలా ఖులూబిహిమ్ ఫ హుమ్ లా యస్మఊన్ (100) | أَوَلَمْ يَهْدِ لِلَّذِينَ يَرِثُونَ الْأَرْضَ مِن بَعْدِ أَهْلِهَا أَن لَّوْ نَشَاءُ أَصَبْنَاهُم بِذُنُوبِهِمْ ۚ وَنَطْبَعُ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَسْمَعُونَ ﴿١٠٠﴾ |
| 101 ఈ బస్తీల గాథలను స్థూలంగా మేము నీకు వివరిస్తున్నాము. వాళ్ళందరి వద్దకూ వారి ప్రవక్తలు స్పష్టమయిన మహిమలను తీసుకు వచ్చారు. అయితే మొదట్లో ఒకసారి వారు త్రోసిపుచ్చిన దానిని తరువాత విశ్వసించేవారు కాదు. ఈ విధంగా | తిల్కల్ ఖురా నఖుస్సు అలైక మిన్ అమ్బాఇహా. వ లఖద్ జాఅత్హుమ్ రుసులుహుమ్ బిల్ బయ్యినాత్. ఫమా కానూ లి యుఅ్మినూ బిమా కజ్జబూ మిన్ ఖబ్ల్. కజాలిక యత్బఉ | تِلْكَ الْقُرَىٰ نَقُصُّ عَلَيْكَ مِنْ أَنبَائِهَا ۚ وَلَقَدْ جَاءَتْهُمْ رُسُلُهُم بِالْبَيِّنَاتِ فَمَا كَانُوا لِيُؤْمِنُوا بِمَا كَذَّبُوا مِن قَبْلُ ۚ |

5. పాపాలకు ఫలితంగా దైవశిక్షే అవతరిస్తుందన్న నియమం లేదు. హృదయాలకు తాళాలు కూడా పడిపోవచ్చు. అదే గనక జరిగితే పెద్ద పెద్ద శిక్షలు, ప్రమాదాలు కూడా వారిని ఏమరుపాటు నుంచి జాగ్రుతం చేయలేవు.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ : అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స : 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ : 'Zoo' లోని 'Z'మాదిరి. (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ظ / జ్వ : నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| అల్లాహ్ తిరస్కారుల హృదయాలపై ముద్ర వేసేస్తాడు. | ఉల్లాహు అలా కులూబిల్ కాఫిరీన్ (101) | كَذَٰلِكَ يَطْبَعُ اللَّهُ عَلَىٰ قُلُوبِ الْكَافِرِينَ ﴿١٠١﴾ |
| 102 వారిలో చాలామందిని మేము మాట నిలుపుకునేవారుగా చూడ లేదు. వారిలో చాలా మందిని మేము అవిధేయులుగానే పొందాము. | వమా వజద్‌నా లి అక్‌త్సరిహిమ్ మిన్ అహ్‌ద్. వ ఇన్ వజద్‌నా అక్‌త్సరహుమ్ ల ఫాసికీన్ (102) | وَمَا وَجَدْنَا لِأَكْثَرِهِم مِّنْ عَهْدٍ ۖ وَإِن وَجَدْنَا أَكْثَرَهُمْ لَفَاسِقِينَ ﴿١٠٢﴾ |
| 103 వారి తర్వాత మేము మూసా (అలైహిస్సలాం)కు మా సూచనలిచ్చి ఫిరౌను వద్దకు, అతని అధికారుల వద్దకు పంపాము. కాని వారు మా సూచనల పట్ల చాలా ఘోరంగా ప్రవర్తించారు. అయితే చూడు! ఆ కల్లోల జనకులకు ఏ గతి పట్టిందో![6] | త్సుమ్మ బఅత్స్‌నా మిమ్ బఅ్‌ది హిమ్ మూసా బి ఆయాతినా ఇలా ఫిర్‌ఔన వ మలఇహీ ఫ జ్వలమూ బిహా. ఫన్‌జ్వుర్ కైఫ కాన ఆకిబతుల్ ముఫ్‌సిదీన్ (103) | ثُمَّ بَعَثْنَا مِن بَعْدِهِم مُّوسَىٰ بِآيَاتِنَا إِلَىٰ فِرْعَوْنَ وَمَلَئِهِ فَظَلَمُوا بِهَا ۖ فَانظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُفْسِدِينَ ﴿١٠٣﴾ |
| 104 మూసా (అలైహిస్సలాం) ఇలా అన్నాడు: "ఓ ఫిరౌన్! నేను సర్వలోక ప్రభువు తరఫున పంపబడిన ప్రవక్తను. | వ కాల మూసా యా ఫిర్‌ఔను ఇన్నీ రసూలుమ్ మిర్రబ్బిల్ ఆలమీన్ (104) | وَقَالَ مُوسَىٰ يَا فِرْعَوْنُ إِنِّي رَسُولٌ مِّن رَّبِّ الْعَالَمِينَ ﴿١٠٤﴾ |
| 105 అల్లాహ్ పేరుతో సత్యాన్ని తప్ప మరేమాట అయినా చెప్పటం నాకేమాత్రం శోభించదు. నేను మీ దగ్గరకు మీ ప్రభువు వద్ద నుంచి స్పష్టమైన సూచనను కూడా తీసుకు వచ్చాను. కాబట్టి ఇస్రాయీలు వంశీయులను[7] నాతో పంపు." | హకీకున్ అలా అల్లా అకూల అలల్లాహి ఇల్లల్ హక్క్ కద్ జిఅ్‌తుకుమ్ బి బయ్యినతిమ్ మిర్రబ్బికుమ్ ఫ అర్‌సిల్ మఇయ బనీ ఇస్‌రాఈల్ (105) | حَقِيقٌ عَلَىٰ أَن لَّا أَقُولَ عَلَى اللَّهِ إِلَّا الْحَقَّ ۚ قَدْ جِئْتُكُم بِبَيِّنَةٍ مِّن رَّبِّكُمْ فَأَرْسِلْ مَعِيَ بَنِي إِسْرَائِيلَ ﴿١٠٥﴾ |

*6. ధరణిలో చెలరేగిపోయిన ఈ అధికార మదాంధులు ఆఖరికి సముద్రంలో ముంచివేయబడ్డారు. (103వ ఆయతు)*

*7. ఇస్రాయీలు సంతతివారు వాస్తవానికి సిరియా ప్రాంతవాసులు. అయితే హజ్రత్ యూసుఫ్ (అలైహిస్సలాం) కాలంలో వీరు ఈజిప్టు వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. కాని ఫిరౌను రాజ వంశస్థులు వీరిని (ద్వితీయశ్రేణి పౌరులుగా*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **106** దానికి ఫిరౌను,"ఒకవేళ నువ్వు ఏదన్నా మహిమను తెచ్చివుంటే, నీ వాదనలో నువ్వు సత్యవంతుడవే అయితే, దాన్ని ప్రదర్శించు" అన్నాడు. | కాల ఇన్ కున్త జిత్త బి ఆయతిన్ ఫత్తి బిహా ఇన్ కున్త మిన స్సాదికీన్ (106) | قَالَ إِن كُنتَ جِئْتَ بِآيَةٍ فَأْتِ بِهَا إِن كُنتَ مِنَ الصَّادِقِينَ ﴿١٠٦﴾ |
| **107** అతను (మూసా) తన చేతి కర్రను పడవేశాడు. తక్షణం అది స్పష్టమైన సర్పంగా మారిపోయింది. | ఫ అల్కా అసాహు ఫ ఇజా హియ సుబానుమ్ మ్ముబీన్ (107) | فَأَلْقَىٰ عَصَاهُ فَإِذَا هِيَ ثُعْبَانٌ مُّبِينٌ ﴿١٠٧﴾ |
| **108** తర్వాత అతను తన చేతిని బయటికి తీయగానే, ప్రేక్షకులందరికీ అది ధగధగా మెరిసిపోతున్నట్టు కనిపించింది. | వ నజఅ యదహూ ఫ ఇజా హియ బైద్వాఉ లి న్నాజిరీన్ (108) | وَنَزَعَ يَدَهُ فَإِذَا هِيَ بَيْضَاءُ لِلنَّاظِرِينَ ﴿١٠٨﴾ |
| **109** (ఈ పరిస్థితిని గమనించిన) ఫిరౌను జాతి సర్దారులు, "నిజంగానే ఇతగాడు మహా నైపుణ్యంగల మాంత్రికుడే" అన్నారు. | కాలల్ మలఉ మిన్ కౌమి ఫిర్ఔన ఇన్న హాజా ల సాహిరున్ అలీమ్ (109) | قَالَ الْمَلَأُ مِن قَوْمِ فِرْعَوْنَ إِنَّ هَٰذَا لَسَاحِرٌ عَلِيمٌ ﴿١٠٩﴾ |
| **110** "మిమ్మల్ని మీ భూమి (దేశం) నుంచి వెళ్ళగొట్టాలని ఇతను కోరుతున్నాడు. ఇప్పుడేం చేయాలనుకుంటున్నారో మీరే చెప్పండి" (అని సంప్రతింపులు చేసుకున్నారు.) | యురీదు అయ్ యుఖ్రిజకుమ్ మిన్ అర్ద్వికుమ్. ఫ మాజా తఅ్మురూన్ (110) | يُرِيدُ أَن يُخْرِجَكُم مِّنْ أَرْضِكُمْ ۖ فَمَاذَا تَأْمُرُونَ ﴿١١٠﴾ |
| **111** వారిలా అన్నారు:"(ఓ ఫిరౌన్!) తమరు ఇతనికీ ఇతని సోదరునికీ | కాలూ అర్జిహ్ వ అఖాహు వ | قَالُوا أَرْجِهْ وَأَخَاهُ وَأَرْسِلْ فِي |

*పరిగణించి), బానిసల్ని చేసుకున్నారు. రకరకాలుగా వారిని వేధించసాగారు. (అల్ బఖరా సూరాలో ఈ వివరాలు వచ్చాయి. ముమ్ముందు కూడా మరిన్ని వివరాలు రానున్నాయి). ఇలాంటి పరిస్థితుల్లో విచ్చేసిన మూసా, తొలుత వారికి దైవ సందేశాన్ని అందజేశారు. ఈ సందేశాన్ని ఫిరౌను, అతని దర్బారు అధికారులు త్రోసిపుచ్చటంతో, కనీసం ఇస్రాయీలు సంతతి వారినైనా విడిచిపెడితే తమ పూర్వీకుల నివాసస్థలానికి (సిరియాకు) వెళ్ళి గౌరవప్రదంగా అల్లాహ్‌ను ఆరాధిస్తూ బ్రతకవచ్చని హజ్రత్ మూసా ఆశించారు. ఫిరౌను దర్బారులో ఆయన ఈ ప్రతిపాదనే చేశారు.(105వ ఆయతు)*

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్టుగా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| కొంత గడువు ఇవ్వండి. ఈ లోగా సమీకరించే భటులను వివిధ పట్టణాలలోకి పంపించండి. | అర్‌సిల్ ఫిల్ మదాఇని హాషిరీన్ (111) | الْمَدَآئِنِ حٰشِرِيْنَ ﴿١١١﴾ |
| 112 వారు నిపుణులైన మాంత్రికులందరిని తీసుకువస్తారు."[8] | యత్‌తూక బి కుల్లి సాహిరిన్ అలీమ్ (112) | يَأْتُوكَ بِكُلِّ سٰحِرٍ عَلِيْمٍ ﴿١١٢﴾ |
| 113 ఆ విధంగా మాంత్రికులు ఫిరౌను వద్దకు వచ్చారు, "మేము గనక గెలిస్తే మాకేదైనా పారితోషికం లభిస్తుందా?" అని విన్నవించుకున్నారు. | వ జాఅ స్సహరతు ఫిర్‌ఔన కాలూ ఇన్న లనా ల అజ్‌రన్ ఇన్‌ కున్నా నహ్నుల్ గాలిబీన్ (113) | وَجَآءَ السَّحَرَةُ فِرْعَوْنَ قَالُوْٓا اِنَّ لَنَا لَاَجْرًا اِنْ كُنَّا نَحْنُ الْغٰلِبِيْنَ ﴿١١٣﴾ |
| 114 "ఔను, అంతేకాదు, మీరు నా సన్నిహితుల్లో చేరుతారు" అని ఫిరౌను అన్నాడు. | కాల నఅమ్ వ ఇన్నకుమ్ ల మినల్ ముకర్రబీన్ (114) | قَالَ نَعَمْ وَاِنَّكُمْ لَمِنَ الْمُقَرَّبِيْنَ ﴿١١٤﴾ |
| 115 అప్పుడా మాంత్రికులు, "ఓ మూసా! నువ్వు పడవేస్తావా? లేక మమ్మల్నే పడవేయమంటావా?!" అని ప్రశ్నించారు. | కాలూ యా మూసా ఇమ్మా అన్‌ తుల్‌కియ వ ఇమ్మా అన్‌ నకూన నహ్నుల్ ముల్‌కీన్ (115) | قَالُوْا يٰمُوْسٰٓى اِمَّآ اَنْ تُلْقِيَ وَاِمَّآ اَنْ نَّكُوْنَ نَحْنُ الْمُلْقِيْنَ ﴿١١٥﴾ |
| 116 "మీరే పడవెయ్యండి" అని మూసా బదులిచ్చాడు. అప్పుడు ఆ మాంత్రికులు (తమ త్రాళ్ళను) పడవేసి ప్రజలకు కనికట్టు చేశారు. వారందరినీ భీతావహస్థితికి లోను చేసి ఓ పెద్ద మాయాజాలాన్ని ప్రదర్శించారు. | కాల అల్‌కూ ఫలమ్మా అల్‌కౌ సహరూ అత్‌యున న్నాసి వస్‌తర్‌హబూహుమ్ వ జాఊ బి సిహ్‌రిన్ అజీమ్ (116) | قَالَ اَلْقُوْا ۚ فَلَمَّآ اَلْقَوْا سَحَرُوْٓا اَعْيُنَ النَّاسِ وَاسْتَرْهَبُوْهُمْ وَجَآءُوْ بِسِحْرٍ عَظِيْمٍ ﴿١١٦﴾ |
| 117 అప్పుడు, "నీ చేతి కర్రను పడవెయ్యి" అని మేము మూసాను ఆదేశించాము. చేతిలోని కర్రను పడ | వ అవ్‌హైనా ఇలా మూసా అన్ అల్‌కి అస్వాక్. ఫ ఇజా హియ | وَاَوْحَيْنَآ اِلٰى مُوْسٰٓى اَنْ اَلْقِ عَصَاكَ ۚ فَاِذَا هِيَ تَلْقَفُ مَا |

8. *మూసా (అ) కాలంలో జాలవిద్య మంచి ఊపుమీద ఉండేది. అందుకే మూసా (అ) చూపిన మహిమలను కూడా వారు జాలవిద్య అనే అనుకున్నారు. (112వ ఆయతు)*

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ̣ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ̣ా అంటాము కదా! అలాగా. | خ ఖ̣ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్లు ఖ̣ అని ఉచ్చరించాలి. |
| | | غ గ̣ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ̣ూ౦...అగ̣ూ౦... అన్నట్లు; గ̣టర్ గ̣ూ౦... అన్న పావురపు కూతలోని గ̣ శబ్దం. |
| ق క̣ | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| వెయ్యగానే అది వారి (కనికట్టు) క్రీడా విన్యాసాలను మింగేయ సాగింది. | తల్కఫు మా యఁతఫికూన్ (117) | يَأْفِكُونَ ﴿١١٧﴾ |
| 118 ఈ విధంగా సత్యం తేటతెల్ల మయింది. వారు చేసినదంతా అస త్యంగా మిగిలిపోయింది. | ఫ వకఅల్ హక్కు వ బత్వల మా కానూ యఅ్మలూన్ (118) | فَوَقَعَ الْحَقُّ وَبَطَلَ مَا كَانُوا يَعْمَلُونَ ﴿١١٨﴾ |
| 119 వారు (ఫిరౌను,అతని తొత్తులు) ఓడిపోయి, పరాభవంపాలై వెనుతిరి గారు. | ఫ గులిబూ హునాలిక వన్(కలబూ స్వాగిరీన్ (119) | فَغُلِبُوا هُنَالِكَ وَانقَلَبُوا صَاغِرِينَ ﴿١١٩﴾ |
| 120 అయితే మాంత్రికులు మాత్రం సాష్టాంగపడిపోయారు. | వ ఉల్కియ స్సహరతు సాజిదీన్ (120) | وَأُلْقِيَ السَّحَرَةُ سَاجِدِينَ ﴿١٢٠﴾ |
| 121 "సర్వలోకాలకూ ప్రభువు అయిన వానిని విశ్వసించాము" అని పలికారు. | కాలూ అమన్నా బి రబ్బిల్ ఆలమీన్ (121) | قَالُوا آمَنَّا بِرَبِّ الْعَالَمِينَ ﴿١٢١﴾ |
| 122 అంటే, మూసా, హారూనుల ప్రభువును (విశ్వసించాము అన్నారు). | రబ్బి మూసా వ హారూన్ (122) | رَبِّ مُوسَىٰ وَهَارُونَ ﴿١٢٢﴾ |
| 123 "ఏమిటీ, నా అనుమతి పొంద కుండానే మీరితన్ని విశ్వసిస్తారా? ముమ్మాటికీ ఇదంతా ఈ నగరం నుంచి ప్రజలను వెళ్ళగొట్టేందుకు మీరందరూ కలిసి పన్నిన పన్నా గమే. అసలు సంగతి మీకు ఇప్పుడు తెలుస్తుంది. | కాల ఫిర్ఔను అమన్(తుమ్ బిహీ కబ్ల అన్ ఆజన లకుమ్. ఇన్న హాజా ల మక్రుమ్ మకర్తుమూహు ఫిల్ మదీనతి లి తుఖ్రిజూ మిన్హా అహ్లహా. ఫ సౌఫ తఅ్లమూన్ (123) | قَالَ فِرْعَوْنُ آمَنتُم بِهِ قَبْلَ أَنْ آذَنَ لَكُمْ ۖ إِنَّ هَٰذَا لَمَكْرٌ مَّكَرْتُمُوهُ فِي الْمَدِينَةِ لِتُخْرِجُوا مِنْهَا أَهْلَهَا ۖ فَسَوْفَ تَعْلَمُونَ ﴿١٢٣﴾ |
| 124 "నేను ఒక ప్రక్క నుంచి మీ చేతిని, మరో ప్రక్క నుంచి మీ కాలినీ నరుకుతాను. ఆ తరువాత మిమ్మ ల్నందరినీ ఉరి తీస్తాను" అని అన్నాడు ఫిరౌన్. | ల ఉకత్త్విఅన్న ఐదియకుమ్ వ అర్జులకుమ్ మిన్ ఖిలాఫిన్( త్సుమ్మ ల ఉస్వల్లిబన్నకుమ్ అజ్మఈన్ (124) | لَأُقَطِّعَنَّ أَيْدِيَكُمْ وَأَرْجُلَكُم مِّنْ خِلَافٍ ثُمَّ لَأُصَلِّبَنَّكُمْ أَجْمَعِينَ ﴿١٢٤﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع<br>అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث<br>త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز<br>జ | 'Zoo' లోని 'Z'మాదిరి.<br>అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ<br>జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **125** దానికి వారిలా అన్నారు: "మేము (చనిపోయి) ఎలాగూ మా ప్రభువు వద్దకు చేరుకోవలసిన వారమే. | ఖా॒లూ ఇన్నా ఇలా రబ్బినా మున్‌ఖ॒లిబూన్ (125) | قَالُوْٓا اِنَّآ اِلٰى رَبِّنَا مُنْقَلِبُوْنَ ﴿١٢٥﴾ |
| **126** "మా ప్రభువు సూచనలు మా వద్దకు వచ్చినప్పుడు, వాటిని విశ్వసించటం తప్ప మాలో నీకు కనిపించిన దోషం ఏమిటీ?[9] ఓ ప్రభూ! మాపై సహనాన్ని కురిపించు. నీకు విధేయులు (ముస్లింలు)గా ఉన్న స్థితిలోనే మరణాన్ని వొసగు!" | వమా తన్‌ఖి॒ము మిన్నా ఇల్లా అన్ ఆమన్నా బి ఆయాతి రబ్బినా లమ్మా జాఅత్‌నా. రబ్బనా అఫ్‌రిగ్॒ అ॒లైనా స్వబ్‌రవ్ వ తవఫ్ఫనా ముస్‌లిమీన్ (126) | وَمَا تَنْقِمُ مِنَّآ اِلَّآ اَنْ اٰمَنَّا بِاٰيٰتِ رَبِّنَا لَمَّا جَآءَتْنَا ؕ رَبَّنَآ اَفْرِغْ عَلَيْنَا صَبْرًا وَّتَوَفَّنَا مُسْلِمِيْنَ ﴿١٢٦﴾ |
| **127** ఫిరౌను జాతి సర్దారులు (తమ చక్రవర్తినుద్దేశించి), "ఏమిటీ, నువ్వు మూసా (అలైహిస్సలాం)ను, అతని జాతివారిని రాజ్యంలో కల్లోలం వ్యాపింపజేయటానికి, నిన్నూ, నీ ఆరాధ్య దైవాలను పరిత్యజించటానికి వదలి పెడతావా?" అన్నారు. దానికి ఫిరౌను, "మేము ఇప్పుడే వాళ్ల మగపిల్లలను చంపేయటం మొదలు పెడ్తాము. వారి ఆడవారిని మాత్రం బ్రతకనిస్తాము. వాళ్ళపై మాకు అన్ని విధాలా తిరుగులేని అధికారం ఉంది" అని బదులిచ్చాడు. | వ ఖా॒లల్ మలఉ మిన్ ఖౌ॒మి ఫిర్‌ఔ॒న అ తజ॒రు మూసా వ ఖౌ॒మహూ లి యుఫ్‌సిదూ ఫిల్ అర్‌ద్వి వ యజ॒రక వ ఆలిహతక్ ఖా॒ల స నుఖ॒త్తిలు అబ్‌నాఅ హుమ్ వ నస్‌తహ్॒యీ నిసాఅ హుమ్. వ ఇన్నా ఫౌఖ॒హుమ్ ఖా॒హిరూన్ (127) | وَقَالَ الْمَلَاُ مِنْ قَوْمِ فِرْعَوْنَ اَتَذَرُ مُوْسٰى وَقَوْمَهٗ لِيُفْسِدُوْا فِى الْاَرْضِ وَيَذَرَكَ وَاٰلِهَتَكَ ؕ قَالَ سَنُقَتِّلُ اَبْنَآءَهُمْ وَنَسْتَحْىٖ نِسَآءَهُمْ ۚ وَاِنَّا فَوْقَهُمْ قٰهِرُوْنَ ﴿١٢٧﴾ |
| **128** మూసా తన జాతి వారితో, "అల్లాహ్ సహాయాన్ని అర్థించండి, సహనం వహించండి. ఈ భూమి | ఖా॒ల మూసా లి ఖౌ॒మిహి స్‌తఈ॒నూ బిల్లాహి వస్‌్వబిరూ. ఇన్నల్ అర్‌ద్వ లిల్లాహ్ యూరిత్సుహా | قَالَ مُوْسٰى لِقَوْمِهِ اسْتَعِيْنُوْا بِاللّٰهِ وَاصْبِرُوْا ۚ اِنَّ الْاَرْضَ |

9. "సర్వోన్నత ప్రభువును విశ్వసించటమే నీ దృష్టిలో నేరమయిందా? అది చిత్రహింసలు పెట్టి చంపేంత నేరమా?"

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| అల్లాహ్‌ది. తన దాసులలో తాను కోరిన వారిని ఆయన దీనికి వారసులుగా చేస్తాడు. అల్లాహ్‌కు భయపడే వారికే ఎట్టకేలకు అంతిమ విజయం లభిస్తుంది" అన్నాడు. | మయ్ యషాఉ మిన్ ఇబాదిహ్ వల్ ఆకిబతు లిల్ ముత్తకీన్ (128) | لِلّٰهِ ۙ يُوْرِثُهَا مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ؕ وَالْعَاقِبَةُ لِلْمُتَّقِيْنَ ﴿۱۲۸﴾ |
| **129** అతని జాతివారు, "మేము సదా పీడించబడ్డాము – నీవు రాక ముందూ, నీవు వచ్చిన తరువాత కూడా (మేము పీడించబడుతు న్నాము)" అన్నారు. "త్వరలోనే అల్లాహ్ మీ శత్రువును తుద ముట్టించి, మిమ్మల్ని భూమికి ప్రతి నిధులుగా చేస్తాడు. ఆ తరువాత మీ ప్రవర్తన ఎలా ఉంటుందో చూస్తాడు" అని మూసా వారిని ఓదార్చాడు. | కాలూ ఊజీనా మిన్ కబ్‌లి అన్ తత్‌తియనా వ మిమ్ బత్‌ది మా జిత్‌తనా. కాల అసా రబ్బుకుమ్ అయ్ యుహ్‌లిక అదువ్వకుమ్ వ యస్‌తఖ్‌లిఫ కుమ్ ఫిల్ అర్‌ద్వి ఫ యన్ జ్వుర కైఫ తత్‌మలూన్ (129) | قَالُوْٓا اُوْذِيْنَا مِنْ قَبْلِ اَنْ تَاْتِيَنَا وَمِنْۢ بَعْدِ مَا جِئْتَنَا ؕ قَالَ عَسٰى رَبُّكُمْ اَنْ يُّهْلِكَ عَدُوَّكُمْ وَيَسْتَخْلِفَكُمْ فِى الْاَرْضِ فَيَنْظُرَ كَيْفَ تَعْمَلُوْنَ ﴿۱۲۹﴾ |
| **130** మేము ఫిరౌను జనులను – గుణపాఠంగ్రహిస్తారన్న ఉద్దేశంతో– దుర్భిక్షానికీ, పండ్లు ఫలాల ఉత్ప త్తుల కొరతకూ గురిచేసి పరీక్షిం చాము. | వ లకద్ అఖజ్‌నా ఆల ఫిర్‌ఔన బి స్సినీన వ నక్స్విమ్ మిన త్సమరాతి లఅల్లహుమ్ యజ్జక్కరూన్ (130) | وَلَقَدْ اَخَذْنَاۤ اٰلَ فِرْعَوْنَ بِالسِّنِيْنَ وَنَقْصٍ مِّنَ الثَّمَرٰتِ لَعَلَّهُمْ يَذَّكَّرُوْنَ ﴿۱۳۰﴾ |
| **131** (వారి గుణం ఎటువంటి దంటే) మేలు కలిగినపుడు 'ఇది మాకు తగినదే' అని అనేవారు. కీడు కలిగినప్పుడు దానిని, "మూసా మరియు అతని సహవాసుల మూలంగా కలిగిన దరిద్రం"గా చెప్పుకునేవారు వినండి! వారి దరిద్రం అల్లాహ్ వద్ద ఉంది. కాని వారిలోని అధికులకు ఆ సంగతి తెలియదు. | ఫ ఇజా జాఅత్‌హుముల్ హసనతు కాలూ లనా హాజిహీ. వ ఇన్ తుస్విబ్‌హుమ్ సయ్యిఅతుయ్ యత్త్వయ్యరూ బి మూసా వ మమ్ మఅహ్. అలా ఇన్నమా త్వాఇరు హుమ్ ఇన్‌దల్లాహి వలాకిన్న అక్‌సరహుమ్ లా యత్‌లమూన్ (131) | فَاِذَا جَآءَتْهُمُ الْحَسَنَةُ قَالُوْا لَنَا هٰذِهٖ ۚ وَاِنْ تُصِبْهُمْ سَيِّئَةٌ يَّطَّيَّرُوْا بِمُوْسٰى وَمَنْ مَّعَهٗ ؕ اَلَاۤ اِنَّمَا طٰٓئِرُهُمْ عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿۱۳۱﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **132** "నీవు మాపై మంత్ర ప్రయోగం చేయడానికి ఎటువంటి (అద్భుత) సూచనను తెచ్చినా మేము నీ మాటను నమ్మముగాక నమ్మము" అని వారు (మూసాకు) చెప్పేశారు. | వ ఖాలూ మహ్మా తఁతినా బిహీ మిన్ ఆయతి ల్లి తస్హర నా బిహా ఫమా నహ్ను లక బి ముఁమినీన్ (132) | وَقَالُوا مَهْمَا تَأْتِنَا بِهِ مِنْ آيَةٍ لِتَسْحَرَنَا بِهَا فَمَا نَحْنُ لَكَ بِمُؤْمِنِينَ ﴿١٣٢﴾ |
| **133** ఆ తరువాత మేము వారిపై తుఫానును, మిడతల దండును పంపాము. ధాన్యపు పురుగులను, కప్పల రక్తాన్నీ వదిలాము. వాస్తవానికి ఇవన్నీ స్పష్టమయిన మహిమలు. అయినప్పటికీ వారు అహంకారాన్ని చూపారు. అసలు విషయం ఏమిటంటే వారు అపరాధ జనులు. | ఫ అర్సల్నా అలైహిము త్తూఫాన వల్ జరాద వల్ ఖుమ్మల వ ద్దఫాదిఅ వ ద్దమ ఆయాతిమ్ ముఫస్సలాత్. ఫస్తక్బరూ వ కానూ ఖౌమమ్ ముజ్రిమీన్ (133) | فَأَرْسَلْنَا عَلَيْهِمُ الطُّوفَانَ وَالْجَرَادَ وَالْقُمَّلَ وَالضَّفَادِعَ وَالدَّمَ آيَاتٍ مُفَصَّلَاتٍ فَاسْتَكْبَرُوا وَكَانُوا قَوْمًا مُجْرِمِينَ ﴿١٣٣﴾ |
| **134** వారిపై ఏదన్నా ఆపద వచ్చి పడినప్పుడు, "ఓ మూసా! నీకు నీ ప్రభువు చేసిన వాగ్దానం గురించి మాకోసం నీ ప్రభువును ప్రార్థించు. ఈ ఆపదను గనక నువ్వు మానుంచి దూరం చేస్తే మేము నిన్ను తప్పకుండా విశ్వసిస్తాము. ఇస్రాయీలు సంతతి వారిని కూడా, (విడుదల చేసి) నీతో పంపిస్తాము" అని అనేవారు. | వ లమ్మా వకఅ అలైహిము ర్రిజ్జు. ఖాలూ యా మూస ద్ఉ లనా రబ్బక బిమా అహిద ఇన్ దక్. ల ఇన్ కషఫ్త అన్న ర్రిజ్జ ల నుఁమినన్న లక వల నుర్సిలన్న మఅక బనీ ఇస్రాఈల్ (134) | وَلَمَّا وَقَعَ عَلَيْهِمُ الرِّجْزُ قَالُوا يَا مُوسَى ادْعُ لَنَا رَبَّكَ بِمَا عَهِدَ عِنْدَكَ لَئِنْ كَشَفْتَ عَنَّا الرِّجْزَ لَنُؤْمِنَنَّ لَكَ وَلَنُرْسِلَنَّ مَعَكَ بَنِي إِسْرَائِيلَ ﴿١٣٤﴾ |
| **135** ఆ తరువాత మేము వారు చేరుకోవలసిన ఒక నిర్ణీత గడువు వరకూ ఆ ఆపదను వారి నుంచి తొలగించగానే ఆడిన మాటను తప్పేవారు. | ఫ లమ్మా కషఫ్నా అన్హుము ర్రిజ్జ ఇలా అజలిన్ హుమ్ బాలిగూహు ఇజా హుమ్ యన్ కుసూన్ (135) | فَلَمَّا كَشَفْنَا عَنْهُمُ الرِّجْزَ إِلَىٰ أَجَلٍ هُمْ بَالِغُوهُ إِذَا هُمْ يَنْكُثُونَ ﴿١٣٥﴾ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| **136** ఆ తర్వాత మేము వారికి ప్రతీకారం చేశాము. వారిని సముద్రంలో ముంచి వేశాము. ఎందుకంటే, వారు మా ఆయతులను అసత్యాలని ధిక్కరించేవారు, వాటి పట్ల బొత్తిగా నిర్లక్ష్యం వహించేవారు. | ఫన్(తకమ్‌నా మిన్(హుమ్ ఫ అగ్‌రక్‌నా హుమ్ ఫిల్ యమ్మి బి అన్నహుమ్ కజ్జబూ బి ఆయాతినా వ కానూ అన్‌హా గాఫిలీన్ (136) | فَانْتَقَمْنَا مِنْهُمْ فَأَغْرَقْنٰهُمْ فِي الْيَمِّ بِأَنَّهُمْ كَذَّبُوا بِاٰيٰتِنَا وَكَانُوا عَنْهَا غٰفِلِيْنَ ﴿١٣٦﴾ |
| **137** అత్యంత బలహీన వర్గంగా పరిగణించబడే జనులను[10] మేము ఆ భూభాగంలోని[11] తూర్పుపడమరలకు వారసులుగా చేశాము. అందులో శుభాలు నింపాము. ఈ విధంగా ఇస్రాయీలు సంతతి వారు పాటించిన సహనం మూలంగా, నీ ప్రభువు వారి విషయంలో చేసిన మంచి వాగ్దానం నెరవేరింది. ఇంకా ఫిరౌనూ, అతని జాతివారూ చేసిన నిర్మాణాలనూ, లేపిన భవనాలనూ మేము నేల మట్టం చేసేశాము.[12] | వ అవ్‌రత్నల్ కౌమ ల్లజీన కానూ యుస్తద్ఆఫూన మషారికల్ అర్ద్వి వ మగారిబ హల్లతీ బారక్‌నా ఫీహా. వ తమ్మత్ కలిమతు రబ్బికల్ హుస్నా అలా బనీ ఇస్రాఈల బిమా స్వబరూ. వ దమ్మర్‌నా మా కాన యస్వనఉ ఫిర్‌ఔను వ కౌముహూ వమా కానూ యఅ్‌రిషూన్ (137) | وَأَوْرَثْنَا الْقَوْمَ الَّذِيْنَ كَانُوا يُسْتَضْعَفُوْنَ مَشَارِقَ الْاَرْضِ وَمَغَارِبَهَا الَّتِيْ بٰرَكْنَا فِيْهَا ۖ وَتَمَّتْ كَلِمَتُ رَبِّكَ الْحُسْنٰى عَلٰى بَنِيْٓ اِسْرَآءِيْلَ ۙ بِمَا صَبَرُوْا ۖ وَدَمَّرْنَا مَا كَانَ يَصْنَعُ فِرْعَوْنُ وَقَوْمُهٗ وَمَا كَانُوْا يَعْرِشُوْنَ ﴿١٣٧﴾ |
| **138** మేము ఇస్రాయీలు సంతతి వారిని సముద్రం దాటించాము. వారు సాగిపోతున్న దారిలో, తమ విగ్రహాలను అంటి పెట్టుకుని ఉన్న ఒక జాతి ప్రజలు వారికి కనిపించారు. "ఓ మూసా! వీళ్లకు ఈ ఆరాధ్య దైవాలు ఉన్నట్లు మాక్కూడా | వ జావజ్‌నా బి బనీ ఇస్రాఈల ల్ బహ్‌ర ఫ అతవ్ అలా కౌమియ్( యఅ్‌కుఫూన అలా అస్వ్‌నామి ల్లహుమ్. కాలూ యా మూస జ్‌అల్ లనా ఇలాహన్( కమా లహుమ్ ఆలిహహ్. కాల | وَجٰوَزْنَا بِبَنِيْٓ اِسْرَآءِيْلَ الْبَحْرَ فَاَتَوْا عَلٰى قَوْمٍ يَّعْكُفُوْنَ عَلٰٓى اَصْنَامٍ لَّهُمْ ۚ قَالُوْا يٰمُوْسَى |

*10. బలహీన వర్గంగా పరిగణించబడే వారెవరంటే ఇస్రాయీల్ సంతతివారే. ఫిరౌన్ చక్రవర్తులు వారిని బానిసలుగా చేసుకున్నారు. (137వ ఆయతు)*

*11. 'భూభాగం' అంటే ఆనాటి సిరియా పరిధిలోని పాలస్తీనా ప్రాంతం.*

*12. ఇంకా చూడండి. 7:128–129 మరియు 28:5–6.*

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

ఆరబీ ఉచ్చారణకై వీడైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| ఒక దేముణ్ణి చేసిపెట్టవా?!" అని వారు కోరారు. దానికి మూసా, "నిజంగానే మీరు మూర్ఖజనులు" అన్నాడు. | ఇన్నకుమ్ కౌమున్ తజ్‌హలూన్ (138) | اجْعَل لَّنَا إِلَٰهًا كَمَا لَهُمْ آلِهَةٌ ۚ<br>قَالَ إِنَّكُمْ قَوْمٌ تَجْهَلُونَ (138) |
| 139 "వీళ్ళు ఏ పనిలో నిమగ్నులై ఉన్నారో అది నాశనం చేయబడుతుంది. వీళ్ళు చేస్తున్న ఈ పని ఒక మిథ్య" (అని అన్నాడు).[13] | ఇన్న హాఉలాఇ ముతబ్బరుమ్ మా హుమ్ ఫీహి వ బాత్విలుమ్ మా కానూ యత్‌మలూన్ (139) | إِنَّ هَٰؤُلَاءِ مُتَبَّرٌ مَّا هُمْ فِيهِ<br>وَبَاطِلٌ مَّا كَانُوا يَعْمَلُونَ (139) |
| 140 "ఏమిటీ, అల్లాహ్‌ను కాదని నేను మీ కోసం మరో ఆరాధ్య దైవాన్ని అన్వేషించాలా? మరి చూడబోతే ఆయన మీకు సమస్త లోకవాసులపై ప్రాధాన్యతను ఇచ్చి ఉన్నాడు" అని కూడా మూసా (అలైహిస్సలాం) అన్నాడు. | కాల అ గైరల్లాహి అబ్‌గీకుమ్ ఇలాహవ్ వ హువ ఫద్దలకుమ్ అలల్ ఆలమీన్ (140) | قَالَ أَغَيْرَ اللَّهِ أَبْغِيكُمْ إِلَٰهًا<br>وَهُوَ فَضَّلَكُمْ عَلَى الْعَالَمِينَ (140) |
| 141 మేము మిమ్మల్ని ఫిరౌనీయుల నుండి విముక్తి కల్పించిన సందర్భాన్ని కాస్త జ్ఞాపకం చేసుకోండి- వాళ్ళు మిమ్మల్ని విపరీతమైన యాతనలకు గురిచేసేవారు. మీ కుమారులను చంపేసి, మీ స్త్రీలను మాత్రం బ్రతకనిచ్చేవారు. అందులో మీకు మీ ప్రభువు ,తరఫున పెద్ద పరీక్ష ఉండింది. | వ ఇజ్ అన్‌జైనాకుమ్ మిన్ ఆలి ఫిర్‌ఔన యసూమూనకుమ్ సూఅల్ అజాబ్. యుకత్తిలూన అబ్‌నాఅకుమ్ వ యస్‌తహ్‌యూన నిసాఅకుమ్. వ ఫీ జాలికుమ్ బలాఉమ్ మిర్రబ్బికుమ్ అజీమ్ (141) | وَإِذْ أَنجَيْنَاكُم مِّنْ آلِ فِرْعَوْنَ<br>يَسُومُونَكُمْ سُوءَ الْعَذَابِ ۖ<br>يُقَتِّلُونَ أَبْنَاءَكُمْ وَيَسْتَحْيُونَ<br>نِسَاءَكُمْ ۚ وَفِي ذَٰلِكُم بَلَاءٌ مِّن<br>رَّبِّكُمْ عَظِيمٌ (141) |
| 142 మేము మూసా (అలైహిస్సలాం)కు ముప్ఫై రాత్రుల వాగ్దానం చేశాము. అదనంగా మరో | వ వాఅద్‌నా మూసా త్సలాత్సీన లైలతవ్ వ అత్‌మమ్‌నాహా బి | وَوَاعَدْنَا مُوسَىٰ ثَلَاثِينَ لَيْلَةً<br>وَأَتْمَمْنَاهَا بِعَشْرٍ فَتَمَّ مِيقَاتُ |

13. *అంటే ఆ విగ్రహారాధకుల్ని చూసి మీరు మోసపోకండి. వారిని చూసి, మేమూ అదే పని చేస్తామని అనటం వివేకం అనిపించుకోదు. వారి దుష్కర్మకు వారెలాగూ దుష్ఫలితం అనుభవిస్తారు. వారితోపాటు మీరు కూడా పాడై పోతారా?! అని మూసా (అలైహిస్సలాం) తన అనుయాయులను మందలించారు.(139వ ఆయతు)*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

رَبِّهٖۤ اَرْبَعِيْنَ لَيْلَةً ۚ وَقَالَ مُوْسٰى لِاَخِيْهِ هٰرُوْنَ اخْلُفْنِيْ فِيْ قَوْمِيْ وَاَصْلِحْ وَلَا تَتَّبِعْ سَبِيْلَ الْمُفْسِدِيْنَ ۝١٤٢

అష్రిన్ ఫ తమ్మ మీకాతు రబ్బిహీ అర్బఈన లైలహ్. వ కాల మూసా లి అఖీహి హారూన ఖ్లుఫ్నీ ఫీ కౌమి వ అస్లిహ్ వలా తత్తబిఅ్ సబీలల్ ముఫ్సిదీన్ (142)

పది రాత్రులతో వాటిని సంపూర్ణం చేశాము. ఆ విధంగా ప్రభువు నిర్ధారించిన పూర్తి గడువు నలభై రాత్రులు అయింది. అప్పుడు మూసా (అలైహిస్సలాం) తన సోదరుడైన హారూనునుద్దేశించి, "నేను వెళ్ళాక నా జాతి ప్రజలలో నీవు నాకు ప్రాతినిధ్యం వహించు. వీళ్ళను తీర్చిదిద్దుతూ ఉండు. విచ్ఛిన్నకారుల అభిప్రాయాలను అనుసరించకు" అని చెప్పారు.

وَلَمَّا جَآءَ مُوْسٰى لِمِيْقَاتِنَا وَكَلَّمَهٗ رَبُّهٗ ۙ قَالَ رَبِّ اَرِنِيْۤ اَنْظُرْ اِلَيْكَ ؕ قَالَ لَنْ تَرٰىنِيْ وَلٰكِنِ انْظُرْ اِلَى الْجَبَلِ فَاِنِ اسْتَقَرَّ مَكَانَهٗ فَسَوْفَ تَرٰىنِيْ ۚ فَلَمَّا تَجَلّٰى رَبُّهٗ لِلْجَبَلِ جَعَلَهٗ دَكًّا وَّخَرَّ مُوْسٰى صَعِقًا ۚ فَلَمَّاۤ اَفَاقَ قَالَ سُبْحٰنَكَ تُبْتُ اِلَيْكَ وَاَنَا اَوَّلُ الْمُؤْمِنِيْنَ ۝١٤٣

వ లమ్మా జాఅ మూసా లి మీకాతినా వ కల్లమహూ రబ్బుహూ కాల రబ్బి అరినీ అన్జుర్ ఇలైక్. కాల లన్ తరానీ వలాకిని న్జుర్ ఇలల్ జబలి ఫ ఇని స్తకర్ర మకానహూ ఫ సౌఫ తరానీ. ఫ లమ్మా తజల్లా రబ్బుహూ లిల్ జబలి జఅలహూ దక్కవ్ వ ఖర్ర మూసా స్వఇకా ఫ లమ్మా అఫాకా కాల సుబ్హానక తుబ్తు ఇలైక వ అన అవ్వలుల్ ముఅ్మినీన్ (143)

**143** మేము నిర్ధారించిన సమయానికి మూసా (అలైహిస్సలాం) వచ్చి, అతని ప్రభువు అతనితో సంభాషించిన తర్వాత అతను, "నా ప్రభూ! నాకు నీ దర్శనం కలిగించు. నేను ఓసారి నిన్ను చూస్తాను" అని విన్నవించుకోగా, "ఎట్టి పరిస్థితిలోనూ నువ్వు నన్ను చూడలేవు. అయితే అదిగో! ఆ కొండ వైపు దృష్టిని సారించు. అది గనక యథాస్థితిలో ఉండగలిగితే నువ్వు కూడా నన్ను చూడగలుగుతావు" అని ఆయన సెలవిచ్చాడు. ఆ తరువాత అతని ప్రభువు తేజస్సు ఆ కొండపై ప్రసరించగానే ఆ తేజస్సు దాన్ని తుత్తునియలు చేసేసింది. మూసా స్పృహ తప్పి పడి పోయాడు. స్పృహలోకి రాగానే, "(ప్రభూ!) నీవు పరమ పవిత్రుడవు. నేను నీ సన్నిధిలో

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖారీ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| పశ్చాత్తాప పడుతున్నాను. అందరి కన్నా ముందు నేనే నిన్ను విశ్వసిస్తున్నాను" అని మనవి చేసుకున్నాడు. | | |
| 144 "ఓ మూసా! నిన్ను ప్రవక్తగా ఎన్నుకుని, నీతో సంభాషించి జనులపై నీకు ప్రాధాన్యతనిచ్చాను. కాబట్టి నేను ఇచ్చిన దానిని పుచ్చుకో. కృతజ్ఞుడవై ఉండు" అని అల్లాహ్ సెలవిచ్చాడు.[14] | ఖాల యా మూసా ఇన్నిస్ త్వ ఫైతుక అలన్నాసి బి రిసాలాతీ వ బి కలామీ ఫ ఖుజ్ మా ఆతైతుక వ కుమ్ మిన ష్షాకిరీన్ (144) | قَالَ يٰمُوْسٰۤى اِنِّى اصْطَفَيْتُكَ عَلَى النَّاسِ بِرِسٰلٰتِىْ وَبِكَلَامِىْ ۖ فَخُذْ مَاۤ اٰتَيْتُكَ وَكُنْ مِّنَ الشّٰكِرِيْنَ ﴿١٤٤﴾ |
| 145 మరి మేము మూసాకు పలకలపై అన్ని రకాల ఉపదేశాలనూ, అన్ని విషయాలకు సంబంధించిన వివరాలను వ్రాసి ఇచ్చాము. అతనికి ఇలా ఉపదేశించాము: "ఇక నువ్వు వీటిని చాలా గట్టిగా పట్టుకో. వీటిలోని ఉత్తమ ఆదేశాలను పాలించమని నీ జాతి వారికి ఆజ్ఞాపించు. అతి త్వరలోనే దుర్మార్గుల స్థానాన్ని మీకు చూపిస్తాను. | వ కతబ్‌నా లహూ ఫిల్ అల్వాహి మిన్ కుల్లి షైఇమ్ మౌఇజ్వతవ్ వ తఫ్‌స్వీలల్ లి కుల్లి షైఇ. ఫ ఖుజ్‌హా బి కువ్వతివ్ వఅ్‌ముర్ ఖౌమక యఅ్ ఖుజూ బి అహ్‌సనిహా. స ఉరీకుమ్ దారల్ ఫాసిఖీన్ (145) | وَكَتَبْنَا لَهٗ فِى الْاَلْوَاحِ مِنْ كُلِّ شَىْءٍ مَّوْعِظَةً وَّتَفْصِيْلًا لِّكُلِّ شَىْءٍ ۚ فَخُذْهَا بِقُوَّةٍ وَّاْمُرْ قَوْمَكَ يَاْخُذُوْا بِاَحْسَنِهَا ؕ سَاُورِيْكُمْ دَارَ الْفٰسِقِيْنَ ﴿١٤٥﴾ |
| 146 ఏ హక్కూ లేకుండా భూమిపై గర్వాన్ని[15] ప్రదర్శించేవారిని నా ఆదేశాలనుంచి మరలిస్తాను. ఒక వేళ సూచనలన్నింటినీ తిలకించినా కూడా వారు వాటిని విశ్వసించరు. సరైన మార్గం వారికి కానవస్తే వారు దానిని తమ మార్గంగా చేసు | స అస్రిఫు అన్ ఆయాతియ ల్లజీన యతకబ్బరూన ఫిల్ అర్‌ద్వి బి గైరిల్ హఖ్ఖి వ ఇయ్ యరౌ కుల్ల ఆయతి ల్లా యుఅ్ మినూ బిహా. వ ఇయ్ యరౌ సబీల ర్రుష్‌ది లా యత్తఖిజూ | سَاَصْرِفُ عَنْ اٰيٰتِىَ الَّذِيْنَ يَتَكَبَّرُوْنَ فِى الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ ؕ وَاِنْ يَّرَوْا كُلَّ اٰيَةٍ لَّا يُؤْمِنُوْا بِهَا ۚ وَاِنْ يَّرَوْا سَبِيْلَ |

*14.* అల్లాహ్ తన ప్రవక్త మూసా (అలైహిస్సలాం)తో మలిసారి మాట్లాడిన సందర్భం ఇది. ఇంతకుముందు నిప్పు తీసుకోవటానికి వెళ్ళినప్పుడు తొలిసారి ఆయన మూసాతో మాట్లాడి, ప్రవక్తా పదవిని వొసగాడు.

*15.* ఇక్కడ గర్వం అంటే భావం దైవాదేశాల కన్నా, దైవ వచనాల కన్నా తమ వాదనే సరైందన్న భావాన్ని వ్యక్తపరచటం.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ... అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖురాన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| కోరు. పెడదారి కనిపిస్తే మాత్రం దాన్ని తమ మార్గంగా చేసుకుంటారు. మా ఆయతులను ధిక్కరించి, వాటిపట్ల నిర్లక్ష్య వైఖరిని కనబరచటం వల్ల వారికీ దురవస్థ పట్టింది. | హ సబీలా. వ ఇయ్ం యరౌ సబీలల్ గయ్యి యత్తఖిజూహ సబీలా. జాలిక బి అన్నహుమ్ కజ్జబూ బి ఆయాతినా వ కానూ అన్హా గాఫిలీన్ (146) | الرُّشْدِ لَا يَتَّخِذُوهُ سَبِيلًا ۚ وَإِن يَرَوْا سَبِيلَ الْغَيِّ يَتَّخِذُوهُ سَبِيلًا ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ كَذَّبُوا بِآيَاتِنَا وَكَانُوا عَنْهَا غَافِلِينَ ﴿١٤٦﴾ |
| **147** ఇంకా మా ఆయతులను, అంతిమ దినాన కలుసుకునే విషయాన్ని అసత్యాలని తిరస్కరించిన వారి కర్మలన్నీ వృథా అయిపోయాయి. వారికి వారు చేస్తూ ఉండినదాని(శిక్షే) ఇవ్వబడుతుంది." | వల్లజీన కజ్జబూ బి ఆయాతినా వ లికాఇల్ ఆఖిరతి హబిత్వత్ అఅ్మాలుహుమ్. హల్ యుజ్జౌన ఇల్లా మా కానూ యఅ్మలూన్ (147) | وَالَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا وَلِقَاءِ الْآخِرَةِ حَبِطَتْ أَعْمَالُهُمْ ۚ هَلْ يُجْزَوْنَ إِلَّا مَا كَانُوا يَعْمَلُونَ ﴿١٤٧﴾ |
| **148** మూసా జాతివారు అతను వెళ్ళిన తర్వాత తమ నగలతో ఆవు దూడ విగ్రహాన్ని తయారు చేసి, దానిని తమ ఆరాధ్య దైవంగా కొలవసాగారు. అందులో నుంచి ఒకలాంటి శబ్దం వచ్చేది. అది తమతో మాట్లాడలేదనీ, తమకు ఏ దారీ చూపదనీ వారు ఆలోచించ లేదా? అయినప్పటికీ వారు దాన్ని ఆరాధ్య దైవంగా ఖరారు చేసుకున్నారు. చాలా పెద్ద అన్యాయానికి పాల్పడ్డారు. | వత్తఖజ కౌము మూసా మిమ్ం బఅ్దిహీ మిన్ హులియ్యిహిమ్ ఇజ్లన్ం జసద ల్లహూ ఖువార్. అ లమ్ యరౌ అన్నహూ లా యుకల్లిముహుమ్ వలా యహ్దీహిమ్ సబీలా. ఇత్తఖజూహు వ కానూ జ్వాలిమీన్ (148) | وَاتَّخَذَ قَوْمُ مُوسَىٰ مِن بَعْدِهِ مِنْ حُلِيِّهِمْ عِجْلًا جَسَدًا لَّهُ خُوَارٌ ۚ أَلَمْ يَرَوْا أَنَّهُ لَا يُكَلِّمُهُمْ وَلَا يَهْدِيهِمْ سَبِيلًا ۘ اتَّخَذُوهُ وَكَانُوا ظَالِمِينَ ﴿١٤٨﴾ |
| **149** తమకు పశ్చాత్తాపం కలిగి, తాము నిజంగానే మార్గభ్రష్టతకు లోనయ్యామన్న సంగతి అర్థమయ్యాక వారు, సిగ్గుపడ్డారు. "మా | వ లమ్మా సుకిత్వ ఫీ ఐదీహిమ్ వ రఔ అన్నహుమ్ కద్ ద్వల్లూ కాలూ ల ఇల్లమ్ యర్హమ్‌నా రబ్బునా వ యగ్ఫిర్ లనా ల | وَلَمَّا سُقِطَ فِي أَيْدِيهِمْ وَرَأَوْا أَنَّهُمْ قَدْ ضَلُّوا قَالُوا لَئِن لَّمْ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై వీడైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోసలరు. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| ప్రభువే గనక మాపై దయజూపక పోతే, మా తప్పును మన్నించకపోతే మేము ఘోరంగా నష్టపోతాము" అని అన్నారు. | నకూనన్న మినల్ ఖాసిరీన్ (149) | يَرْحَمْنَا رَبُّنَا وَيَغْفِرْ لَنَا لَنَكُونَنَّ مِنَ الْخَسِرِينَ ﴿١٤٩﴾ |
| 150 మూసా (అలైహిస్సలాం) తన జాతి వారి వద్దకు కోపంతో, విచారంతో తిరిగివచ్చి, "నేను వెళ్ళగానే ఇంత చెడ్డ నిర్వాకానికి పాల్పడతారా? మీ ప్రభువు ఆజ్ఞలు అందకముందే మీరు తొందర పడ్డారా?" అని చెప్పి, (చేతిలోని) పలకలను విసురుగా ఓ ప్రక్కన పెట్టేసి, తన సోదరుని జుత్తు పట్టు కుని తన వైపుకు ఈడ్చ సాగాడు. అప్పుడు హారూను (అలైహిస్సలాం), "ఓ నా తల్లి పుత్రుడా![16] వీళ్ళు నన్ను ఏ మాత్రం లెక్క చేయలేదు. నన్ను చంపేయటానికి కూడా సిద్ధ మయ్యారు. కాబట్టి నా స్థితిపై శత్రువులు నవ్వుకునేలా చేయకు. నన్ను ఈ దుర్మార్గుల వర్గంలో జమ కట్టకు" అని సంజాయిషీ ఇచ్చారు. | వ లమ్మా రజఅ మూసా ఇలా ఖౌమిహీ గద్బాన అసిఫన్ ఖాల బిఁసమా ఖలఫ్తుమూనీ మిమ్ బఅదీ. అ అజిల్తుమ్ అమ్ర రబ్బికుమ్. వ అల్‌ఖల్ అల్‌వాహ వ అఖజ బి రఁసి అఖీహి యజుర్రుహూ ఇలైహ్. ఖాలబ్న ఉమ్మ ఇన్నల్ ఖౌమ స్తద్అఫూనీ వ కాదూ యఖ్ తులూననీ. ఫలా తుష్మిత్ బియల్ అఁదాఅ వలా తజ్ అల్నీ మఅల్ ఖౌమి జ్వాలిమీన్ (150) | وَلَمَّا رَجَعَ مُوسَىٰ إِلَىٰ قَوْمِهِ غَضْبَانَ أَسِفًا قَالَ بِئْسَمَا خَلَفْتُمُونِي مِنْ بَعْدِي أَعَجِلْتُمْ أَمْرَ رَبِّكُمْ وَأَلْقَى الْأَلْوَاحَ وَأَخَذَ بِرَأْسِ أَخِيهِ يَجُرُّهُ إِلَيْهِ قَالَ ابْنَ أُمَّ إِنَّ الْقَوْمَ اسْتَضْعَفُونِي وَكَادُوا يَقْتُلُونَنِي فَلَا تُشْمِتْ بِيَ الْأَعْدَاءَ وَلَا تَجْعَلْنِي مَعَ الْقَوْمِ الظَّلِمِينَ ﴿١٥٠﴾ |
| 151 అప్పుడు, "ఓ ప్రభూ! నన్నూ, నా సోదరుణ్ణి క్షమించు. మా ఇద్దరినీ నీ కారుణ్యంలో చేర్చుకో. నువ్వు కరుణించే వారందరిలో కెల్లా గొప్ప కరుణామయుడవు" అని (మూసా) వేడుకున్నాడు. | ఖాల రబ్బిగ్ఫిర్‌లీ వలిఅఖీ వ అద్ఖిల్‌నా ఫీ రహ్మతిక వ అన్‌త అర్హముర్ రాహిమీన్ (151) | قَالَ رَبِّ اغْفِرْ لِي وَلِأَخِي وَأَدْخِلْنَا فِي رَحْمَتِكَ وَأَنْتَ أَرْحَمُ الرَّحِمِينَ ﴿١٥١﴾ |

*16. హజ్రత్ మూసా (అలైహిస్సలాం), హజ్రత్ హారూన్ (అలైహిస్సలాం)లు స్వంత అన్నదమ్ములు. మరలాంటప్పుడు 'నా తల్లి పుత్రుడా!' అని పలకటంలోని ఆంతర్యం ఏమిటీ? అంటే ఈ సంబోధనా తీరులో ఆప్యాయత, మృదుత్వం ఇమిడి ఉన్నాయి.*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఢ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **152** అవు దూడను పూజించిన వారిపై అతి త్వరలోనే వారి ప్రభువు తరపు నుంచి ఆగ్రహం, అవమానం – ప్రాపంచిక జీవితంలోనే – పడుతుంది. అసత్యాలను అల్లేవారిని మేము ఈ విధంగానే శిక్షిస్తాము. | ఇన్నల్లజీన త్తఖజుల్ ఇజ్‌ల సయనాలుహుమ్ గద్బుమ్ మిర్రబ్బిహిమ్ వ జిల్లతున్ ఫిల్ హయాతి ద్దున్‌యా. వ కజాలిక నజ్‌జిల్ ముఫ్తరీన్ (152) | إِنَّ الَّذِينَ اتَّخَذُوا الْعِجْلَ سَيَنَالُهُمْ غَضَبٌ مِّن رَّبِّهِمْ وَذِلَّةٌ فِي الْحَيَوٰةِ الدُّنْيَا ۚ وَكَذَٰلِكَ نَجْزِي الْمُفْتَرِينَ ﴿١٥٢﴾ |
| **153** మరెవరయితే తప్పు చేసిన తరువాత పశ్చాత్తాపం చెంది, విశ్వసిస్తారో వారిని నీ ప్రభువు– ఈ పశ్చాత్తాపం తరువాత– క్షమిస్తాడు, కనికరిస్తాడు. | వల్లజీన అమిలు స్సయ్యిఆతి తుమ్మ తాబూ మిమ్ బఅ్‌దిహా వ ఆమనూ ఇన్న రబ్బక మిమ్ బఅ్‌దిహా ల గఫూరు ర్రహీమ్ (153) | وَالَّذِينَ عَمِلُوا السَّيِّـَٔاتِ ثُمَّ تَابُوا مِن بَعْدِهَا وَآمَنُوا إِنَّ رَبَّكَ مِن بَعْدِهَا لَغَفُورٌ رَّحِيمٌ ﴿١٥٣﴾ |
| **154** కోపం చల్లారిన తరువాత మూసా (అలైహిస్సలాం) పలకలను ఎత్తుకున్నాడు. వాటిపై రాయబడి ఉన్నదానిలో తమ ప్రభువుకు భయపడేవారి కొరకు సన్మార్గమూ, కారుణ్యమూ ఉండినవి. | వ లమ్మా సకత అమ్ మూసల్ గద్బు అఖజల్ అల్‌వాహ్. వ ఫీ నుస్‌ఖతిహా హుదవ్ వ రహ్మతుల్ లిల్లజీన హుమ్ లి రబ్బిహిమ్ యర్‌హబూన్ (154) | وَلَمَّا سَكَتَ عَن مُّوسَى الْغَضَبُ أَخَذَ الْأَلْوَاحَ ۖ وَفِي نُسْخَتِهَا هُدًى وَرَحْمَةٌ لِّلَّذِينَ هُمْ لِرَبِّهِمْ يَرْهَبُونَ ﴿١٥٤﴾ |
| **155** మేము నిర్ధారించిన సమయం కోసం మూసా (అలైహిస్సలాం) తన జాతికి చెందిన డెబ్భై మందిని ఎన్నుకున్నాడు. మరి వారిని భూకంపం కబళించినప్పుడు మూసా (అలైహిస్సలాం) ఇలా నివేదించుకున్నాడు: "నా ప్రభూ! నీవు గనక తలచుకుని ఉంటే ఇంతకు ముందే వీళ్ళనూ, నన్నూ తుదముట్టించి ఉండేవాడివి. ఏమిటీ (ప్రభూ!) మాలోని కొంతమంది అవివేకులు చేసిన పనికి మమ్మల్నందరినీ నాశనం చేస్తావా? ఈ సంఘ | వఖ్‌తార మూసా కౌమహూ సబ్‌ఈన రజులల్ లి మీకాతినా ఫ లమ్మా అఖజత్‌హుముర్ రజ్‌ఫతు కాల రబ్బి లౌ షిఅ్‌త అహ్‌లక్‌తహుమ్ మిన్ కబ్‌లు వ ఇయ్యాయ్. అ తుహ్‌లికునా బిమా ఫఅల స్సుఫహాఉ మిన్నా. ఇన్ హియ ఇల్లా ఫితనతుక్. తుద్విల్లు బిహా మన్ తషాఉ వ తహ్‌దీ మన్ తషాఅ్. అన్‌త | وَاخْتَارَ مُوسَىٰ قَوْمَهُ سَبْعِينَ رَجُلًا لِّمِيقَاتِنَا ۖ فَلَمَّا أَخَذَتْهُمُ الرَّجْفَةُ قَالَ رَبِّ لَوْ شِئْتَ أَهْلَكْتَهُم مِّن قَبْلُ وَإِيَّايَ ۖ أَتُهْلِكُنَا بِمَا فَعَلَ السُّفَهَاءُ مِنَّا ۖ إِنْ هِيَ إِلَّا فِتْنَتُكَ تُضِلُّ بِهَا مَن تَشَاءُ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| టన వాస్తవానికి నీ తరఫున పెట్టబడిన ఒక పరీక్ష. ఇలాంటి పరీక్షల ద్వారా నీవు కోరిన వారిని అపమార్గానికి గురిచేసి, నీవు కోరిన వారిని సన్మార్గంపై నిలపగలవు. నువ్వే మా సంరక్షకుడవు. కనుక మాకు క్షమాభిక్ష పెట్టు. మాపై దయజూపు. నీవు క్షమించే వారందరిలోకీ ఉత్తమ క్షమాశీలివి. | వలియ్యునా ఫగ్ఫిర్ లనా వర్ హమ్‌నా వ అన్‌త ఖైరుల్ గాఫిరీన్ (155) | وَتَهْدِي مَنْ تَشَآءُ ۖ أَنْتَ وَلِيُّنَا فَاغْفِرْ لَنَا وَارْحَمْنَا وَأَنْتَ خَيْرُ الْغٰفِرِيْنَ ﴿١٥٥﴾ |
| **156** మా కోసం ప్రపంచంలోనూ, పరలోకంలో కూడా మేలునువ్రాయి. మేము నీ వైపుకే మరలాము."[17] (సమాధానంగా అల్లాహ్ ఈ విధంగా) సెలవిచ్చాడు: "నేను కోరిన వారికి మాత్రమే శిక్ష విధిస్తాను. అయితే నా కారుణ్యం అన్ని వస్తువులనూ ఆవరించి ఉంది.[18] భయభక్తుల వైఖరిని అవలంబిస్తూ, జకాతును చెల్లిస్తూ, మా ఆయతులను విశ్వసించేవారి పేర ఈ కారుణ్యాన్ని తప్పకుండా వ్రాస్తాను." | వక్‌తుబ్ లనా ఫీ హాజిహి ద్దున్‌యా హసనతవ్ వ ఫిల్ ఆఖిరతి ఇన్నా హుద్‌నా ఇలైక్. కాల అజాబీ ఉస్వీబు బిహీ మన్ అషాఉ. వ రహ్మతీ వసిఅత్ కుల్ల షైఇ. ఫస అక్‌తుబుహా లిల్లజీన యత్తకూన వ యుఉతూన జ్జకాత వల్లజీనహుమ్ బి ఆయాతినా యుఉమినూన్ (156) | وَاكْتُبْ لَنَا فِيْ هٰذِهِ الدُّنْيَا حَسَنَةً وَّفِي الْاٰخِرَةِ اِنَّا هُدْنَآ اِلَيْكَ ۚ قَالَ عَذَابِيْٓ اُصِيْبُ بِهٖ مَنْ اَشَآءُ ۚ وَرَحْمَتِيْ وَسِعَتْ كُلَّ شَيْءٍ ۚ فَسَاَكْتُبُهَا لِلَّذِيْنَ يَتَّقُوْنَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَالَّذِيْنَ هُمْ بِاٰيٰتِنَا يُؤْمِنُوْنَ ﴿١٥٦﴾ |
| **157** ఈ సందేశహరుణ్ణి, నిరక్షరాసి అయిన ఈ ప్రవక్తను అనుస | అల్లజీన యత్తబిఊన ర్రసూలన్ న్నబియ్యల్ ఉమ్మియ్యల్లజీ | اَلَّذِيْنَ يَتَّبِعُوْنَ الرَّسُوْلَ النَّبِيَّ |

17. అంటే; పశ్చాత్తాపం చెందాము. (156వ ఆయతు)
18. అల్లాహ్ కారుణ్యంలో అంతటి విస్తృతి ఉండబట్టే లోకంలోని సజ్జనులూ – దుర్జనులూ, విశ్వాసులూ – అవిశ్వాసులు, అందరూ ఆ కారుణ్యం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. హదీసులో ఇలా ఉంది: "అల్లాహ్ కారుణ్యం 100 భాగాలుగా ఉంది. ఆయన కారుణ్యంలోని ఒక భాగం మూలంగానే ప్రాణులు ఒండొకరిపై దయాదాక్షిణ్యాలు కురిపిస్తున్నారు. క్రూరమృగాలు సయితం ఆ చలువవల్ల తమ పిల్లలపై వాత్సల్యాన్ని కనబరుస్తున్నాయి. కాగా; ఆ కారుణ్యం యొక్క 99 భాగాలను ఆయన తన వద్ద ఉంచుకున్నాడు" (సహీహ్ ముస్లిం–హదీసు నెంబరు : 2108; ఇబ్నెమాజ – హదీసు నెంబరు : 4293).

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ... అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

రించేవారు (కరుణించ బడతారు),[19] అతని ప్రస్తావన తమ వద్ద ఉన్న తౌరాతు, ఇంజీలు గ్రంథాలలో లిఖిత పూర్వకంగా లభిస్తుంది. ఆ ప్రవక్త మంచిని చెయ్యమని వారికి ఆదేశిస్తాడు. చెడుల నుంచి వారిస్తాడు. పరిశుద్ధమైన వస్తువులను ధర్మ సమ్మతంగా ప్రకటిస్తాడు. అశుద్ధమైన వాటిని నిషిద్ధంగా ఖరారు చేస్తాడు. వారిపై ఉన్న బరువులను దించుతాడు. వారికి వేయబడి వున్న సంకెళ్లను (విప్పుతాడు). కనుక ఎవరు ఈ ప్రవక్తను విశ్వసించి, అతనికి ఆదరువుగా నిలుస్తారో, తోడ్పాటునందిస్తారో, ఇంకా అతనితోపాటు పంపబడిన జ్యోతిని అనుసరిస్తారో వారే సాఫల్యం పొందే వారు.[20]

యజిదూనహూ మక్తూబన్ ఇన్‌దహుమ్ ఫి త్తవ్‌రాతి వల్ ఇన్‌జీలి. యఅ్‌మురుహుమ్ బిల్ మఅ్‌రూఫి వ యన్‌హాహుమ్ అనిల్ మున్‌కరి వ యుహిల్లు లహుము త్త్వయ్యిబాతి వ యుహర్రిము అలైహిముల్ ఖబాఇస వ యదవుఉ అన్‌హుమ్ ఇస్రహుమ్ వల్ అగ్‌లాల ల్లతీ కానత్ అలైహిమ్. ఫల్లజీన ఆమనూ బిహీ వ అజ్జరూహు వ నస్వరూహు వత్తబఉ న్నూర ల్లజీ ఉన్‌జిల మఅహూ ఉలాఇక హుముల్ ముఫ్‌లిహూన్ (157)

الْأُمِّيَّ الَّذِي يَجِدُونَهُ مَكْتُوبًا عِندَهُمْ فِي التَّوْرَاةِ وَالْإِنجِيلِ يَأْمُرُهُم بِالْمَعْرُوفِ وَيَنْهَاهُمْ عَنِ الْمُنكَرِ وَيُحِلُّ لَهُمُ الطَّيِّبَاتِ وَيُحَرِّمُ عَلَيْهِمُ الْخَبَائِثَ وَيَضَعُ عَنْهُمْ إِصْرَهُمْ وَالْأَغْلَالَ الَّتِي كَانَتْ عَلَيْهِمْ ۚ فَالَّذِينَ آمَنُوا بِهِ وَعَزَّرُوهُ وَنَصَرُوهُ وَاتَّبَعُوا النُّورَ الَّذِي أُنزِلَ مَعَهُ ۙ أُولَٰئِكَ هُمُ الْمُفْلِحُونَ ﴿١٥٧﴾

**158** (ఓ ముహమ్మద్!) వారికి చెప్పు: "ఓ ప్రజలారా! నేను భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి అయిన అల్లాహ్ తరఫున మీ అందరి వద్దకు పంపబడిన ప్రవక్తను. ఆయనతప్ప

ఖుల్ యా అయ్యుహ న్నాసు ఇన్నీ రసూలుల్లాహి ఇలైకుమ్ జమీఅ నిల్లజీ లహూ ముల్కు స్సమావాతి వల్ అర్ద్వ్. లా

قُلْ يَا أَيُّهَا النَّاسُ إِنِّي رَسُولُ اللَّهِ إِلَيْكُمْ جَمِيعًا الَّذِي لَهُ مُلْكُ

*19.* ఈ ఆయతు ద్వారా స్పష్టంగా బోధపడేదేమంటే మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) వారి దైవదౌత్యాన్ని (రిసాలత్‌ను) సత్యమని ధృవీకరించేవరకూ, దాన్ని మనసారా విశ్వసించేవరకూ పరలోక సాఫల్యం సిద్ధించదు. మనిషి దైవప్రవక్త వివరించిన విధంగా విశ్వసించినప్పుడే అతని 'విశ్వాసం' ఆమోదించబడుతుంది. ఈ ఆయతు ద్వారా కూడా "అన్ని మతాలూ ఒక్కటే" అని చెప్పేవారి పునాదులు కదిలిపోతాయి. (157వ ఆతయు)

*20.* ఈ చివరి వాక్యం ద్వారా బోధపడే ముఖ్యాంశం కూడా అదే – అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స)ను విశ్వసించి, ఆయన అడుగు జాడలలో నడుచుకునే వారే సాఫల్యభాగ్యం పొందుతారు. ఆయన (స) సందేశాన్ని విశ్వసించని వారు సాఫల్యం పొందరు. ఈ వాక్యం ద్వారానూ, అల్ మాయిదా సూరాలోని 15వ ఆయతు ద్వారానూ అర్థమయ్యేదేమిటంటే 'జ్యోతి' అంటే అర్థం దివ్య ఖుర్ఆన్.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ̣ | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| మరో ఆరాధ్యుడులేడు. ఆయనే బ్రతికించేవాడు, ఆయనే మరణాన్ని ఇచ్చేవాడు. కనుక అల్లాహ్‌ను విశ్వసించండి. సందేశహరుడు, నిరక్షరాసి అయిన ఆయన ప్రవక్తను కూడా విశ్వసించండి – ఆ ప్రవక్త అల్లాహ్‌ను మరియు ఆయన ఆదేశాలను విశ్వసిస్తాడు. అతన్ని అనుసరించండి. తద్వారా మీరు సన్మార్గం పొందుతారు."[21] | ఇలాహ ఇల్లా హువ యుహ్̣యీ వ యుమీతు ఫ ఆమినూ బిల్లాహి వ రసూలిహి న్నబియ్యి ల్ ఉమ్మియ్యి ల్లజీ యుఅ̣మిను బిల్లాహి వ కలిమాతిహీ వ త్తబిఊహు లఅ̣ల్లకుమ్ తహ్̣తదూన్ (158) | السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ يُحْيٖ وَيُمِيْتُ ۖ فَاٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهِ النَّبِيِّ الْاُمِّيِّ الَّذِيْ يُؤْمِنُ بِاللّٰهِ وَكَلِمٰتِهٖ وَاتَّبِعُوْهُ لَعَلَّكُمْ تَهْتَدُوْنَ ﴿١٥٨﴾ |
| **159** మూసా జాతి వారిలో సత్యం ప్రకారం మార్గదర్శకత్వం వహించే, సత్యాన్ననుసరించి న్యాయ నిర్ణయాలు గైకొనే వర్గం కూడా ఒకటుంది.[22] | వ మిన్ ̒ కౌ̣మి మూసా ఉమ్మతుయ్ ̒ యహ్̣దూన బిల్ హ̣క్కి వ బిహీ యఅ̣దిలూన్ (159) | وَمِنْ قَوْمِ مُوْسٰۤى اُمَّةٌ يَّهْدُوْنَ بِالْحَقِّ وَبِهٖ يَعْدِلُوْنَ ﴿١٥٩﴾ |
| **160** మేము (మూసా జాతి) వారిని పన్నెండు తెగలుగా విభజించి, వేర్వేరు సమూహాలుగా చేశాము. మూసా జాతి వారు అతన్ని నీళ్ళు అడిగినప్పుడు, "నీ చేతి కర్రను ఫలానా రాతిపై కొట్టు" అని మేము అతన్ని ఆదేశించాము. అంతే! (అతను కర్రతో కొట్టగానే) ఆ రాతి బండ నుంచి పన్నెండు ఊటలు చిమ్ముకు వచ్చాయి. ప్రతి తెగవారూ తాము | వ కత్̣త̣అ్̣నాహుము త్సనతై అ̣ష్రత అస్‌బాత̣న్ ఉమమా. వ అవ్ హ̣ైనా ఇలా మూసా ఇజి స్తస్‌కా̣హు కౌ̣ముహూ అనిద్విరిబ్ బి అ̣స్వాకల్ హ̣జర్. ఫమ్ ̒ బజసత్ మిన్‌హుత్సనతా అ̣ష్రత ఐ̣నా. క̣ద్ అ̣లిమ కుల్లు | وَقَطَّعْنٰهُمُ اثْنَتَيْ عَشْرَةَ اَسْبَاطًا اُمَمًا ۗ وَاَوْحَيْنَاۤ اِلٰى مُوْسٰۤى اِذِ اسْتَسْقٰىهُ قَوْمُهٗۤ اَنِ اضْرِبْ بِّعَصَاكَ الْحَجَرَ ۚ فَانْۢبَجَسَتْ مِنْهُ اثْنَتَا عَشْرَةَ عَيْنًا ۗ قَدْ عَلِمَ كُلُّ اُنَاسٍ |

21. ఈ ఆయతు కూడా అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (స)వారి దైవదౌత్యం (రిసాలత్) యావత్ ప్రపంచ మానవులందరికి వర్తిస్తుందన్న విషయాన్ని, దానిపై ఉంచవలసిన విశ్వాసాన్ని నొక్కి వక్కాణిస్తోంది.

22. అంటే యూద మతాన్ని వీడి ఇస్లాం స్వీకరించిన కొద్దిమంది. అబ్దుల్లాహ్ బిన్ సలాం తదితరులు. (అల్లాహ్ వారిపట్ల ప్రసన్నుడగుగాక!) (159వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూc...అగ్హూc... అన్నట్లు; గ్ఁటర్ గ్హూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| నీళ్లు తాగవలసిన చోటును తెలుసుకున్నారు. మేము వారిపై మబ్బుల ద్వారా నీడను కల్పించాము. వారిపై 'మన్న సల్వా'లను (ఆహారంగా) దించాము. "మేము మీకు ప్రసాదించిన పరిశుద్ధమైన పదార్థాలను తినండి" (అని వారికి చెప్పాము.) అయితే వారు (కృతఘ్నతకు పాల్పడి) మాకు చేకూర్చిన నష్టం ఏమీలేదు. వారు తమ స్వయానికే నష్టం చేకూర్చుకునేవారు. | ఉనాసిమ్ మష్రబహుమ్. వ జ్వల్లల్‌నా అలైహిముల్ గమామ వ అన్(జల్‌నా అలైహిముల్ మన్న వస్సల్‌వా. కులూ మిన్( త్వయ్యిబాతి మా రజక్‌నాకుమ్ వమా జ్వలమూనా వలాకిన్( కానూ అన్(ఫుసహుమ్ యజ్వ్యలి మూన్ (160) | مَّشْرَبَهُمْ ۚ وَظَلَّلْنَا عَلَيْهِمُ الْغَمَامَ وَأَنزَلْنَا عَلَيْهِمُ الْمَنَّ وَالسَّلْوَىٰ ۖ كُلُوا مِن طَيِّبَاتِ مَا رَزَقْنَاكُمْ ۚ وَمَا ظَلَمُونَا وَلَٰكِن كَانُوا أَنفُسَهُمْ يَظْلِمُونَ ﴿١٦٠﴾ |
| **161** "మీరు ఈ పట్నంలోకి పోయి నివసించండి, అక్కడ మీరు కోరిన చోటినుంచి తీసుకుని తినండి. 'హిత్తతున్' అని పలుకుతూ, సాష్టాంగపడుతూ ద్వారం గుండా ప్రవేశించండి. మేము మీ తప్పులను క్షమిస్తాము. సత్కార్యాలు చేసే వారికి మరింతగా అనుగ్రహిస్తాము" అని వారికి ఆజ్ఞాపించబడినప్పుడు, | వ ఇజ్ కీల లహుముస్‌కునూ హాజిహిల్ కర్‌యత వ కులూ మిన్‌హా హైసు షిఁతుమ్ వ కూలూ హిత్త్వతున్( వద్‌ఖులుల్ బాబ సుజ్జదన్ నగ్‌ఫిర్ లకుమ్ ఖతీఆతికుమ్. స నజీదుల్ ముహ్‌సినీన్ (161) | وَإِذْ قِيلَ لَهُمُ اسْكُنُوا هَٰذِهِ الْقَرْيَةَ وَكُلُوا مِنْهَا حَيْثُ شِئْتُمْ وَقُولُوا حِطَّةٌ وَادْخُلُوا الْبَابَ سُجَّدًا نَّغْفِرْ لَكُمْ خَطِيئَاتِكُمْ ۚ سَنَزِيدُ الْمُحْسِنِينَ ﴿١٦١﴾ |
| **162** వారిలోని దుర్మార్గులు తమకు ఇవ్వబడిన వాక్కును మరొక మాటతో మార్చివేశారు. అందువల్ల మేము వారిపై ఆకాశం నుంచి ఆపదను పంపాము. ఎందుకంటే వారు చాలా అన్యాయంగా ప్రవర్తించేవారు. | ఫ బద్దల ల్లజీన జ్వలమూ మిన్‌హుమ్ కౌలన్ గైరల్లజీ కీల లహుమ్ ఫ అర్‌సల్‌నా అలైహిమ్ రిజ్‌జమ్ మిన స్సమాఇ బిమా కానూ యజ్వ్యలిమూన్ (162) | فَبَدَّلَ الَّذِينَ ظَلَمُوا مِنْهُمْ قَوْلًا غَيْرَ الَّذِي قِيلَ لَهُمْ فَأَرْسَلْنَا عَلَيْهِمْ رِجْزًا مِّنَ السَّمَاءِ بِمَا كَانُوا يَظْلِمُونَ ﴿١٦٢﴾ |
| **163** (ఓ ప్రవక్తా!) సముద్ర తీరాన నివసించిన బస్తీ ప్రజల స్థితిగతులను గురించి వారిని (యూదులను) | వస్అల్‌హుమ్ అనిల్ కర్‌యతి ల్లతీ కానత్ హాద్విరతల్ బహ్ర్. | وَاسْأَلْهُمْ عَنِ الْقَرْيَةِ الَّتِي كَانَتْ حَاضِرَةَ الْبَحْرِ إِذْ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వేను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| అడుగు. వారు శనివారం నాటి విషయంలో హద్దుమీరి ప్రవర్తించేవారు. మరి ఆ శనివారం నాడే చేపలు పైపైకి తేలియాడుతూ వారి ముందుకు వచ్చేవి. శనివారం కాని దినాలలో అవి వారి ముందుకు వచ్చేవి కావు. వారి అవిధేయత మూలంగా మేము వారిని ఈ విధంగా పరీక్షకు గురి చేసేవారము. | ఇజ్ యఅ్దూన ఫిస్సబ్తి ఇజ్ తఅ్తీహిమ్ హీతానుహుమ్ యౌమ సబ్తిహిమ్ షుర్రఅవ్ వ యౌమ లా యస్బితూన లా తఅ్తీహిమ్. కజాలిక నబ్లూహుమ్ బిమా కానూ యఫ్సుకూన్ (163) | يَعْدُونَ فِي السَّبْتِ إِذْ تَأْتِيهِمْ حِيتَانُهُمْ يَوْمَ سَبْتِهِمْ شُرَّعًا وَيَوْمَ لَا يَسْبِتُونَ ۙ لَا تَأْتِيهِمْ ۚ كَذَٰلِكَ ۚ نَبْلُوهُم بِمَا كَانُوا يَفْسُقُونَ ﴿١٦٣﴾ |
| **164** ఇంకా వారిలో ఒక వర్గం (మంచిని ప్రబోధించే వారి నుద్దేశించి), "అల్లాహ్ నాశనం చేయబోయే లేక కఠినంగా శిక్షించబోయే వారికి ఎందుకు (అనవసరంగా) ఉపదేశిస్తారు?" అని చెప్పగా, "మీ ప్రభువు సమక్షంలో సంజాయిషీ ఇవ్వగలిగే స్థితిలో ఉండటానికి (ఈ పని చేస్తున్నాము). అలాగే బహుశా ఈ జనులు (దైవాగ్రహానికి) భయపడినా భయపడవచ్చు" అని వారు సమాధానమిచ్చారు. | వ ఇజ్ కాలత్ ఉమ్మతుమ్ మిన్హుమ్ లిమ తఇజూన కౌమనిల్లాహు ముహ్లికుహుమ్ అవ్ ముఅజ్జిబుహుమ్ అజాబన్ షదీదా. కాలూ మఅ్జిరతన్ ఇలా రబ్బికుమ్ వ లఅల్లహుమ్ యత్తకూన్ (164) | وَإِذْ قَالَتْ أُمَّةٌ مِّنْهُمْ لِمَ تَعِظُونَ قَوْمًا ۙ اللَّهُ مُهْلِكُهُمْ أَوْ مُعَذِّبُهُمْ عَذَابًا شَدِيدًا ۖ قَالُوا مَعْذِرَةً إِلَىٰ رَبِّكُمْ وَلَعَلَّهُمْ يَتَّقُونَ ﴿١٦٤﴾ |
| **165** మరి వారికి చేస్తూ వచ్చిన హితబోధను వారు విస్మరించినప్పుడు, ఆ చెడు పోకడ నుంచి వారిస్తూ వచ్చిన వారిని మేము రక్షించి, దుర్మార్గానికి పాల్పడిన వారందరినీ వారి అవిధేయతల కారణంగా ఒక కఠినమైన శిక్షతో పట్టుకున్నాము. | ఫ లమ్మా నసూ మా జుక్కిరూ బిహీ అన్జైనల్లజీన యన్హౌన అని స్సూఇ వ అఖజ్నల్లజీన జ్వలమూ బి అజాబిమ్ బఈసిమ్ బిమా కానూ యఫ్సుకూన్ (165) | فَلَمَّا نَسُوا مَا ذُكِّرُوا بِهِ أَنجَيْنَا الَّذِينَ يَنْهَوْنَ عَنِ السُّوءِ وَأَخَذْنَا الَّذِينَ ظَلَمُوا بِعَذَابٍ بَئِيسٍ بِمَا كَانُوا يَفْسُقُونَ ﴿١٦٥﴾ |

https://teluguislam.net/quran/

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' — అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **166** అనగా వారు, తమకు వారించబడిన విషయంపై బరి తెగించి పోయినప్పుడు, "ఇక మీరు నీచులైన కోతులుగా మారిపొండి" అని అన్నాము. | ఫ లమ్మా అతౌ అమ్మా నుహూ అన్హు కుల్నా లహుమ్ కూనూ కిరదతన్ ఖాసిఈన్ (166) | فَلَمَّا عَتَوْا عَنْ مَّا نُهُوْا عَنْهُ قُلْنَا لَهُمْ كُوْنُوْا قِرَدَةً خٰسِـِٕيْنَ ﴿١٦٦﴾ |
| **167** ప్రళయదినం వరకూ యూదులను తీవ్ర యాతనకు గురి చేస్తూ ఉండేవారిని వారిపై విధిస్తాను అని నీ ప్రభువు ప్రకటించిన విషయం స్మరించదగినది. నిస్సందేహంగా నీ ప్రభువు శిక్షించటంలో వడిగలవాడు. నిస్సందేహంగా ఆయన క్షమించేవాడు, కనికరించేవాడు కూడా.[23] | వ ఇజ్ తఅజ్జన రబ్బుక ల యబ్అసన్న అలైహిమ్ ఇలా యౌమిల్ కియామతి మయ్ఁ యసూముహుమ్ సూఅల్ అజాబ్. ఇన్న రబ్బక ల సరీఉల్ ఇకాబ్. వ ఇన్నహూ ల గఫూరుర్రహీమ్ (167) | وَاِذْ تَاَذَّنَ رَبُّكَ لَيَبْعَثَنَّ عَلَيْهِمْ اِلٰى يَوْمِ الْقِيٰمَةِ مَنْ يَّسُوْمُهُمْ سُوْٓءَ الْعَذَابِ ۭ اِنَّ رَبَّكَ لَسَرِيْعُ الْعِقَابِ ښ وَاِنَّهٗ لَغَفُوْرٌ رَّحِيْمٌ ﴿١٦٧﴾ |
| **168** మేము వారిని (యూదులను) భూమండలంపై అనేక వర్గాలుగా చీల్చి (చెల్లాచెదురుగా చేసి) ఉంచాము. వారిలో కొందరు సజ్జనులూ మరియు తద్భిన్నంగా ఉండేవారు కూడాఉన్నారు. బహుశా వారు మరలి వస్తారేమోనని మేము వారిని మంచి స్థితిలోనూ, దుస్థితిలోనూ పరీక్షించాము. | వ కత్త్వఅనాహుమ్ ఫిల్ అర్ద్వి ఉమమా. మిన్హుము స్వాలిహూన వ మిన్హుమ్ దూన జాలిక. వ బలౌనాహుమ్ బిల్ హసనాతి వ స్సయ్యిఆతి లఅల్లహుమ్ యర్జిఊన్ (168) | وَقَطَّعْنٰهُمْ فِي الْاَرْضِ اُمَمًا ۚ مِنْهُمُ الصّٰلِحُوْنَ وَمِنْهُمْ دُوْنَ ذٰلِكَ ۡ وَبَلَوْنٰهُمْ بِالْحَسَنٰتِ وَالسَّيِّاٰتِ لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ﴿١٦٨﴾ |
| **169** మరి వారి తరువాత వారికి వారసులైనవారు వారి నుంచి గ్రంథాన్ని పొందారు. వారు తుచ్ఛమైన ఐహిక సంపదను తీసుకుంటున్నారు. పైగా, "మేము తప్పకుండా | ఫ ఖలఫ మిమ్ఁ బఅదిహిమ్ ఖల్ఫువ్ఁ వరిసుల్ కితాబ యఅఖుజూన అరద్వ హాజల్ అద్నా వ యకూలూన స యుగ్ | فَخَلَفَ مِنْۢ بَعْدِهِمْ خَلْفٌ وَّرِثُوا الْكِتٰبَ يَاْخُذُوْنَ عَرَضَ هٰذَا الْاَدْنٰى وَيَقُوْلُوْنَ سَيُغْفَرُ لَنَا ۚ |

23. ఒకవేళ వీరిలో ఎవరయినా పశ్చాత్తాపం చెంది, ఇస్లాం స్వీకరించినట్లయితే ఈ పరాభవం నుంచి, పీడన నుంచి ముక్తి పొందే అవకాశం వుంది. *(167వ ఆయతు)*

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| క్షమించబడతాము" అని అంటు న్నారు. అలాంటి సొమ్మే మళ్లీ లభిస్తే మళ్లీ దాన్ని కూడా తీసేసుకుం టారు. అల్లాహ్ పేరుతో సత్యం తప్ప మరోమాట చెప్పకూడదని గ్రంథంలో ఉన్నటువంటి ప్రమాణం వారి నుండి తీసుకోబడలేదా? (మరి చూడబోతే) అందులో (గ్రంథంలో) ఉన్న దానిని వారు స్వయంగా చదివారు. భయభక్తులు కలిగి ఉండేవారి కోసం పరలోక నిలయం ఎంతో మేలైనది. మరి ఈ విషయాన్ని మీరు అర్థం చేసుకోరే మిటీ? | ఫరు లనా వ ఇయ్ యత్‌తి హిమ్ అరద్వుమ్ మిత్‌లుహూ యత్‌ఖుజూహ్. అ లమ్ యుత్ ఖజ్ అలైహిమ్ మీత్సాకుల్ కితాబి అల్లా యకూలూ అల ల్లాహి ఇల్లల్ హక్క వ దరసూ మా ఫీహ్. వద్దారుల్ ఆఖిరతు ఖైరుల్ లిల్లజీన యత్తకూన్. అ ఫలా తఅ్‌కిలూన్ (169) | وَاِنْ يَّاْتِهِمْ عَرَضٌ مِّثْلُهٗ يَاْخُذُوْهُ ؕ اَلَمْ يُؤْخَذْ عَلَيْهِمْ مِّيْثَاقُ الْكِتٰبِ اَنْ لَّا يَقُوْلُوْا عَلَى اللّٰهِ اِلَّا الْحَقَّ وَدَرَسُوْا مَا فِيْهِ ؕ وَالدَّارُ الْاٰخِرَةُ خَيْرٌ لِّلَّذِيْنَ يَتَّقُوْنَ ؕ اَفَلَا تَعْقِلُوْنَ ﴿١٦٩﴾ |
| **170** ఎవరు గ్రంథానికి కట్టుబడి ఉంటూ,నమాజులను నెలకొల్పుతూ ఉన్నారో అట్టి సంస్కర్తల పుణ్య ఫలాన్ని మేము వృథా చేయము.[24] | వల్లజీన యుమస్సికూన బిల్ కితాబి వ అకాము స్స్వలాహ్. ఇన్నా లా నుద్వీఉ అజ్‌రల్ ముస్స్వలిహీన్ (170) | وَالَّذِيْنَ يُمَسِّكُوْنَ بِالْكِتٰبِ وَاَقَامُوا الصَّلٰوةَ ؕ اِنَّا لَا نُضِيْعُ اَجْرَ الْمُصْلِحِيْنَ ﴿١٧٠﴾ |
| **171** మేము పర్వతాన్ని పైకెత్తి కప్పు మాదిరిగా వారిపై నిలిపిన సంఘ టన కూడా గుర్తుచేసుకోదగినదే. అది తమపైన పడటం ఖాయం అని వారంతా అనుకున్నారు. (ఆ సమయంలో మేము వారితో), | వ ఇజ్ నతక్‌నల్ జబల ఫౌక హుమ్ కఅన్నహూ జ్వుల్లతున్ వ జ్వన్నూ అన్నహూ వాకిఉమ్ బిహిమ్. ఖుజూ మా ఆతైనా కుమ్ బి కువ్వతిన్ వజ్‌కురూ | وَاِذْ نَتَقْنَا الْجَبَلَ فَوْقَهُمْ كَاَنَّهٗ ظُلَّةٌ وَّظَنُّوْا اَنَّهٗ وَاقِعٌ ۢ بِهِمْ ۚ خُذُوْا مَاۤ اٰتَيْنٰكُمْ بِقُوَّةٍ |

*24.* మరి వారిలో భయభక్తుల వైఖరిని అవలంబిస్తూ గ్రంథాన్ని తు.చ. తప్పకుండా అనుసరించేవారినీ, అంటే ప్రక్షిప్తాలకు, మార్పులకు లోనుకాని తౌరాతు గ్రంథాన్ని అనుసరిస్తూ – అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)ను విశ్వసించి, నమాజును నాగాలేకుండా చేసే సద్వర్తనుల పుణ్యఫలాన్ని మేము వృథా కానివ్వము. ఈ మాటలు యూదుల్లోని సద్వర్తనుల్ని దృష్టిలో పెట్టుకుని చెప్పబడ్డాయన్నది గమనార్హం. అంటే వారు ముస్లింలుగా మారి, ముహమ్మద్ (స) దైవదౌత్యాన్ని సత్యమని ధృవీకరించినట్లయితే అంతిమ దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ను విశ్వసించనంతవరకూ ఎవరికీ పరలోక సాఫల్యం ప్రాప్తించదు.

https://teluguislam.net/quran/



ح హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| "మేము మీకు వొసగిన దానిని (గ్రంథాన్ని) గట్టిగా పట్టుకోండి. ఇందలి ఆదేశాలను జ్ఞాపకముంచుకోండి. తద్వారా మీరు దైవభీతి పరులు (ముత్తఖీన్) అవుతారు" (అని చెప్పాము). | మా ఫీహి లఅల్లకుమ్ తత్తకూన్ (171) | وَّاذْكُرُوْا مَا فِيْهِ لَعَلَّكُمْ تَتَّقُوْنَ ﴿١٧١﴾ |
| 172 నీ ప్రభువు ఆదం సంతతి వీపులనుండి వారి సంతానాన్ని తీసి, స్వయంగా వారినే వారికి సాక్షులుగా పెట్టి, "నేను మీ ప్రభువును కానా?" అని అడిగినప్పుడు "ఎందుకు కావు? (నువ్వే మా ప్రభువువి). ఈ విషయానికి మేమంతా సాక్షులుగా ఉన్నాం" అని వారు చెప్పారు. 'దీని గురించి మాకేమీ తెలియదు' అని ప్రళయ దినాన మీరు అనకుండా ఉండటానికీ | వ ఇజ్ అఖజ రబ్బుక మిమ్ బనీ ఆదమ మిన్ జ్హుహూరిహిమ్ జుర్రియతహుమ్ వ అష్హదహుమ్ అలా అన్ఫుసిహిమ్. అలస్తు బి రబ్బికుమ్. కాలూ బలా షహిద్నా. అన్ తకూలూ యౌమల్ కియామతి ఇన్నా కున్నా అన్ హాజా గాఫిలీన్ (172) | وَاِذْ اَخَذَ رَبُّكَ مِنْۢ بَنِيْٓ اٰدَمَ مِنْ ظُهُوْرِهِمْ ذُرِّيَّتَهُمْ وَاَشْهَدَهُمْ عَلٰٓى اَنْفُسِهِمْ ۚ اَلَسْتُ بِرَبِّكُمْ ۗ قَالُوْا بَلٰى ۛ شَهِدْنَا ۛ اَنْ تَقُوْلُوْا يَوْمَ الْقِيٰمَةِ اِنَّا كُنَّا عَنْ هٰذَا غٰفِلِيْنَ ﴿١٧٢﴾ |
| 173 లేదా "మొదట్లో మా పూర్వీకులు షిర్కుకు పాల్పడ్డారు. మేము వారి తరువాతి వారి సంతతిలో పుట్టినవారము. ఆ దుర్జనులు చేసిన పాపానికి నువ్వు మమ్మల్ని వినాశానికి గురి చేస్తావా?!" అని మీరు అనకుండా ఉండటానికి గాను[25] (మేము ముందే మీ నుండి ఈ విధంగా ఖరారు చేయించాము.) | అవ్ తకూలూ ఇన్నమా అష్రక ఆబాఉనా మిన్ కబ్లు వ కున్నా జుర్రియ్యతమ్ మిమ్ బఅ్దిహిమ్. అఫ తుహ్లికునా బిమా ఫఅలల్ ముబ్త్విలూన్ (173) | اَوْ تَقُوْلُوْٓا اِنَّمَآ اَشْرَكَ اٰبَاۤؤُنَا مِنْ قَبْلُ وَكُنَّا ذُرِّيَّةً مِّنْۢ بَعْدِهِمْ ۚ اَفَتُهْلِكُنَا بِمَا فَعَلَ الْمُبْطِلُوْنَ ﴿١٧٣﴾ |

*25. రేపటిరోజున మీరు సాకులు చెప్పకుండా ఉండటానికీ, వేరొకరిపై తప్పును నెట్టివేసి చేతులు దులుపుకోకుండా ఉండటానికి గాను మేము ముందుగానే మీచేత ప్రమాణం చేయించాము, నీవే మా ప్రభువువి అని మీచేత చెప్పించామని అల్లాహ్ ఈ ఆయతులో గుర్తుచేస్తున్నాడు.(173వ ఆయతు)*

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉధ్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె: 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **174** వారు మరలివస్తారేమోనని మేము ఈ విధంగా ఆయతులను విడమరచి చెబుతున్నాము. | వ కజాలిక నుఫస్సిలుల్ ఆయాతి వ లఅల్లహుమ్ యర్జిఊన్ (174) | وَكَذٰلِكَ نُفَصِّلُ الْاٰيٰتِ وَلَعَلَّهُمْ يَرْجِعُوْنَ ﴿١٧٤﴾ |
| **175** (ఓ ప్రవక్తా!) మేము మా ఆయతులను ప్రసాదించగా, వాటి నుండి తిరిగిపోయిన వాని వృత్తాంతాన్ని వారికి చదివి వినిపించు. చివరకు షైతాను అతని వెంట పడగా, అతడు మార్గభ్రష్టులలో చేరిపోయాడు. | వత్లు అలైహిమ్ నబఅల్లజీ ఆతైనాహు ఆయాతినా ఫన్‌సలఖ మిన్‌హా ఫ అత్‌బఅహుష్ షైత్వాను ఫ కాన మినల్ గావీన్ (175) | وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ الَّذِيْٓ اٰتَيْنٰهُ اٰيٰتِنَا فَانْسَلَخَ مِنْهَا فَاَتْبَعَهُ الشَّيْطٰنُ فَكَانَ مِنَ الْغٰوِيْنَ ﴿١٧٥﴾ |
| **176** మేము గనక తలిస్తే ఈ ఆయతుల వల్ల అతనికి ఔన్నత్యాన్ని ప్రసాదించి ఉండేవారం. కాని అతనేమో ప్రపంచం వైపుకే మ్రొగ్గాడు. తన మనోవాంఛలనే అనుసరించసాగాడు. అందువల్ల అతని పరిస్థితి కుక్క పరిస్థితిలా తయారయింది. నువ్వు దాన్ని తరిమినా అది నాలుకను బయటపెట్టి రొప్పుతూ ఉంటుంది. దాన్ని దాని మానాన వదలి పెట్టినా (నాలుక తీసి) రొప్పుతూనే ఉంటుంది. మా ఆయతులను అసత్యాలని త్రోసిపుచ్చిన వారి పరిస్థితి కూడా ఇలాంటిదే. కాబట్టి నువ్వు వారికి ఈ గాథలను వినిపిస్తూ ఉండు. బహుశా అలాగైనా వారు యోచన చేస్తారేమో! | వలౌ షిత్‌నా ల రఫత్‌నాహు బిహా వలాకిన్నహూ అఖ్లద ఇలల్ అర్ద్వి వత్తబఅ హవాహ్. ఫ మత్సలుహూ క మత్సలిల్ కల్‌బ్. ఇన్ తహ్‌మిల్ అలైహి యల్‌హత్స్. అవ్ తత్‌రుక్‌హు యల్‌హత్స్. జాలిక మత్సలుల్ కౌమిల్లజీన కజ్జబూ బి ఆయాతినా. ఫక్సుస్విల్ కస్వస్వ లఅల్లహుమ్ యతఫక్కరూన్ (176) | وَلَوْ شِئْنَا لَرَفَعْنٰهُ بِهَا وَلٰكِنَّهٗٓ اَخْلَدَ اِلَى الْاَرْضِ وَاتَّبَعَ هَوٰىهُ ۚ فَمَثَلُهٗ كَمَثَلِ الْكَلْبِ ۚ اِنْ تَحْمِلْ عَلَيْهِ يَلْهَثْ اَوْ تَتْرُكْهُ يَلْهَثْ ۗ ذٰلِكَ مَثَلُ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۚ فَاقْصُصِ الْقَصَصَ لَعَلَّهُمْ يَتَفَكَّرُوْنَ ﴿١٧٦﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. | خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూఁ...అగ్గూఁ... అన్నట్లు; గటర్ గ్గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **177** మా ఆయతులను అసత్యాలని ధిక్కరిస్తూ, తమ స్వయానికి నష్టం చేకూర్చుకునే ప్రజల పరిస్థితి కూడా చాలా చెడ్డది. | సాఅ మత్సలనిల్ కౌముల్లజీన కజ్జబూ బి ఆయాతినా వ అన్ఁ ఫుసహుమ్ కానూ యజ్ల్వెలి మూన్ (177) | سَاۤءَ مَثَلًا الْقَوْمُ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا وَاَنْفُسَهُمْ كَانُوْا يَظْلِمُوْنَ ۝١٧٧ |
| **178** అల్లాహ్ ఎవడికి సన్మార్గం చూపుతాడో అతడే సన్మార్గం పొందినవాడవుతాడు. మరెవరిని ఆయన అపమార్గం పట్టిస్తాడో వారే నష్టపోయినవారవుతారు. | మయ్ఁ యహ్దిల్లాహు ఫ హువల్ ముహ్తదీ. వ మయ్ఁ యుద్వ్లిల్ ఫ ఉలాఇక హుముల్ ఖాసిరూన్ (178) | مَنْ يَّهْدِ اللّٰهُ فَهُوَ الْمُهْتَدِيْ ۚ وَمَنْ يُّضْلِلْ فَاُولٰۤىِٕكَ هُمُ الْخٰسِرُوْنَ ۝١٧٨ |
| **179** ఎంతో మంది జిన్నులను, మానవులను మేము నరకం కోసం పుట్టించాము.[26] వారికి హృదయాలున్నాయి. కాని వాటితో వారు ఆలోచించరు. వారికి కళ్లున్నాయి. కాని వాటితో వారు చూడరు. వారికి చెవులున్నాయి. కాని వాటితో వారు వినరు. వారు పశువుల్లాంటివారు. కాదు, వాటికన్నా ఎక్కువగానే దారి తప్పారు. పరధ్యానంలో పడిపోయిన వారంటే వీరే. | వలకద్ జరత్నా లి జహన్నమ కత్సీరమ్ మినల్ జిన్ని వల్ ఇన్ఁస్. లహుమ్ కులూబుల్ లా యఫ్కహూన బిహా. వ లహుమ్ అత్‌యునుల్ లా యుబ్స్విరూన బిహా. వలహుమ్ ఆజానుల్ లా యుస్మఊన బిహా. ఉలాఇక కల్ అన్ఆమి బల్ హుమ్ అద్వల్ల్. ఉలాఇక హుముల్ గాఫిలూన్ (179) | وَلَقَدْ ذَرَاْنَا لِجَهَنَّمَ كَثِيْرًا مِّنَ الْجِنِّ وَالْاِنْسِ ۖ لَهُمْ قُلُوْبٌ لَّا يَفْقَهُوْنَ بِهَا ۚ وَلَهُمْ اَعْيُنٌ لَّا يُبْصِرُوْنَ بِهَا ۚ وَلَهُمْ اٰذَانٌ لَّا يَسْمَعُوْنَ بِهَا ۗ اُولٰۤىِٕكَ كَالْاَنْعَامِ بَلْ هُمْ اَضَلُّ ۗ اُولٰۤىِٕكَ هُمُ الْغٰفِلُوْنَ ۝١٧٩ |
| **180** అల్లాహ్‌కు మంచి మంచి పేర్లున్నాయి. కాబట్టి మీరు ఆ పేర్లతో ఆయన్నే పిలవండి. ఆయన పేర్ల విషయంలో వక్రంగా వాదించే వారిని వదలి పెట్టండి. వారు చేస్తూ ఉండినదానికి వారు తప్పకుండా శిక్షించబడతారు. | వ లిల్లాహిల్ అస్మాఉల్ హుస్నా ఫద్ఊహు బిహా. వ జరుల్లజీన యుల్హిదూన ఫీ అస్మాఇహ్. స యుజ్జౌన మా కానూ యత్మలూన్ (180) | وَلِلّٰهِ الْاَسْمَاۤءُ الْحُسْنٰى فَادْعُوْهُ بِهَا ۖ وَذَرُوا الَّذِيْنَ يُلْحِدُوْنَ فِيْٓ اَسْمَاۤىِٕهٖ ۗ سَيُجْزَوْنَ مَا كَانُوْا يَعْمَلُوْنَ ۝١٨٠ |

*26. ఇది "విధివ్రాత" తో ముడిపడి ఉన్న వ్యవహారం. అంటే ప్రతి మనిషీ, ప్రతి జిన్నూ ప్రపంచంలోకి పోయాక అతడు మంచి పనులు చేస్తాడో, చెడు పనులు చేస్తాడో దైవానికి ముందు నుంచే తెలుసు. ఆ విధివ్రాతనే ఆయన వ్రాశాడు. ఈ ఆయతులో నరకాగ్నికి ఆహుతి కాబోయే వారి గురించి ఆయన ప్రస్తావించాడు. వారి లక్షణాలు*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్ప్రూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్ఛరించాలి. |

| | | |
|---|---|---|
| **181** మేము సృష్టించిన వారిలో సత్యాని కనుగుణంగా మార్గదర్శ కత్వం వహించే, సత్యాన్నను సరించి న్యాయంచేసే మానవ సముదాయం కూడా ఒకటుంది. | వ మిమ్మన్ ఖలక్‌నా ఉమ్మతు య్ యహ్‌దూన బిల్ హఖ్ఖి వ బిహీ యత్‌దిలూన్ (181) | وَمِمَّنْ خَلَقْنَآ أُمَّةٌ يَهْدُونَ بِالْحَقِّ وَبِهِۦ يَعْدِلُونَ ﴿١٨١﴾ |
| **182** మా ఆయతులను అసత్యాలని ధిక్కరించిన వారిని మేము– వారికి తెలియకుండానే – క్రమక్రమంగా (మా ఉచ్చులో) బిగిస్తూ పోతాము. | వల్లజీన కజ్జబూ బి ఆయాతినా స నస్‌తద్‌రిజుహుమ్ మిన్ హైత్సు లా యఅ్‌లమూన్ (182) | وَالَّذِينَ كَذَّبُوا بِـَٔايَٰتِنَا سَنَسْتَدْرِجُهُم مِّنْ حَيْثُ لَا يَعْلَمُونَ ﴿١٨٢﴾ |
| **183** వారికి కొంత గడువును ఇస్తున్నాను. నిశ్చయంగా నా వ్యూహం ఎంతో పకడ్బందీగా ఉంటుంది. | వ ఉమ్‌లీ లహుమ్ ఇన్న కైదీ మతీన్ (183) | وَأُمْلِى لَهُمْ ۚ إِنَّ كَيْدِى مَتِينٌ ﴿١٨٣﴾ |
| **184** ఏమిటీ, తమ సహవాసిపై ఏ మాత్రం ఉన్మాద ప్రభావం లేదన్న విషయాన్ని గురించి వారు ఆలోచించలేదా? అతను స్పష్టంగా హెచ్చరించేవాడు మాత్రమే (అతను ఎంతమాత్రం ఉన్మాది కాడు). | అవ లమ్ యతఫక్కరూ మా బి స్వాహిబిహిమ్ మిన్ జిన్నహ్. ఇన్ హువ ఇల్లా నజీరుమ్ ముబీన్ (184) | أَوَلَمْ يَتَفَكَّرُوا ۗ مَا بِصَاحِبِهِم مِّن جِنَّةٍ ۚ إِنْ هُوَ إِلَّا نَذِيرٌ مُّبِينٌ ﴿١٨٤﴾ |
| **185** ఏమిటి, ఆకాశాల మరియు భూమి యొక్క వ్యవస్థను, అల్లాహ్ సృష్టించిన ఇతర వస్తువులను వారు గమనించలేదా? వారికాలం దగ్గర పడి ఉండవచ్చు నన్న సంగతిని గురించి కూడా వారు ఆలోచించలేదా? మరి ఖుర్ఆనే తరువాత, వారు విశ్వసించే ఇంకొక వస్తువు[27] ఏముంటుంది? | అవ లమ్ యన్‌జ్వురూ ఫీ మలకూతి స్సమావాతి వల్ అర్ద్వి వమా ఖలకల్లాహు మిన్ షైఇన్ వ అన్ అసా అయ్ యకూన కదిక్‌తరబ అజలుహుమ్. ఫబి అయ్యి హదీత్సిమ్ బఅ్‌దహూ యుఅ్‌మినూన్ (185) | أَوَلَمْ يَنظُرُوا فِى مَلَكُوتِ السَّمَٰوَٰتِ وَالْأَرْضِ وَمَا خَلَقَ اللَّهُ مِن شَىْءٍ وَأَنْ عَسَىٰٓ أَن يَكُونَ قَدِ اقْتَرَبَ أَجَلُهُمْ ۖ فَبِأَىِّ حَدِيثٍۭ بَعْدَهُۥ يُؤْمِنُونَ ﴿١٨٥﴾ |

కొన్నింటిని తరువాతి వాక్యంలో పేర్కొనటం జరిగింది. అటువంటి లక్షణాలు ఎవరిలో పొడసూపినా, వారి పరిణామం దారుణంగా ఉండబోతుందని గ్రహించాలి.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **186** అల్లాహ్ అపమార్గాన వదలి పెట్టేసిన వారిని సన్మార్గం పైకి ఎవరూ తీసుకురాలేరు. వారు తమ తలబిరుసుతనంలోనే తచ్చాడుతూ ఉండేలా అల్లాహ్ వారిని వదలి వేస్తాడు. | మయ్ఁ యుద్వ్లి లిల్లాహు ఫలా హాదియ లహ్. వ యజరు హుమ్ ఫీ త్వుగ్యానిహిమ్ యఅ్మహూన్ (186) | مَنْ يُّضْلِلِ اللّٰهُ فَلَا هَادِيَ لَهٗ ؕ وَيَذَرُهُمْ فِيْ طُغْيَانِهِمْ يَعْمَهُوْنَ ﴿١٨٦﴾ |
| **187** "ఇంతకీ ఆ ఘడియ ఎప్పు డొస్తుందీ?' అని వారు నిన్ను ప్రళయం గురించి అడుగుతున్నారు కదూ! "ఆ జ్ఞానం మాత్రం నా ప్రభువు వద్దనే ఉంది. ఆ సమయం ఆసన్నమైనపుడు ఆయన మాత్రమే దాన్ని ప్రత్యక్షపరుస్తాడు. అది ఆకాశాలలోనూ, భూమిలోనూ మహా బరువైనది (విపత్కరమైన సంఘటన)గా ఉంటుంది. అది అకస్మాత్తుగానే మీపై వచ్చిపడుతుంది" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. నీవు దాని గురించి పరిశోధన చేసి కనుగొన్నట్లే వారు నిన్ను అడుగుతున్నారు. "దాని జ్ఞానం కేవలం అల్లాహ్ వద్ద మాత్రమే ఉంది. కాని చాలామంది ఈ విషయాన్ని తెలుసుకోరు" అని వారికి చెప్పు. | యస్అలూనక అని స్సాఅతి అయ్యాన ముర్సాహా. కుల్ ఇన్నమా ఇల్ముహా ఇన్ఁద రబ్బీ. లా యుజల్లీహా లి వక్తిహా ఇల్లా హువ. సకులత్ ఫి స్సమావాతి వల్ అర్ద్. లా తఅ్తీకుమ్ ఇల్లా బగ్తహ్. యస్అలూనక కఅన్నక హఫియ్యున్ అన్హా. కుల్ ఇన్నమా ఇల్ముహా ఇన్ఁదల్లాహి వలాకిన్న అక్సర న్నాసి లా యఅ్లమూన్ (187) | يَسْـَٔلُوْنَكَ عَنِ السَّاعَةِ اَيَّانَ مُرْسٰىهَا ؕ قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ رَبِّيْ ۚ لَا يُجَلِّيْهَا لِوَقْتِهَاۤ اِلَّا هُوَ ؔؕ ثَقُلَتْ فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ لَا تَاْتِيْكُمْ اِلَّا بَغْتَةً ؕ يَسْـَٔلُوْنَكَ كَاَنَّكَ حَفِيٌّ عَنْهَا ؕ قُلْ اِنَّمَا عِلْمُهَا عِنْدَ اللّٰهِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿١٨٧﴾ |
| **188** (ఓ ప్రవక్తా! వారికి) చెప్పు: "అల్లాహ్ తలచినంత మాత్రమే తప్ప నేను సయితం నా కోసం లాభం గానీ, నష్టంగానీ చేకూర్చుకునే | కుల్ లా అమ్లికు లి నఫ్సీ నఫ్అవఁ వలా ద్వర్రన్ ఇల్లా మాషాఅల్లాహ్. వలౌ కున్ఁతు | قُلْ لَّاۤ اَمْلِكُ لِنَفْسِيْ نَفْعًا وَّلَا ضَرًّا اِلَّا مَا شَآءَ اللّٰهُ ؕ وَلَوْ كُنْتُ |

*27.* ఆయతులో 'హదీసు' అనే పదం ప్రయోగించబడింది. ఇక్కడ హదీసు అంటే దివ్య ఖుర్ఆన్ అని భావం. అంటే అంతిమ దైవప్రవక్త (సఅసం) వారి సందేశాన్ని, ఖుర్ఆన్‌ను విన్న తరువాత కూడా వారు విశ్వసించకపోతే, ఇక వారిని ప్రభావితం చేసే మరో అద్భుత వస్తువు ఏముందనీ? (185వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ — ఆ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జె — 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| అధికారం నాకు లేదు. నాకే గనక అగోచర విషయాలు తెలిసివుంటే నేనెన్నో ప్రయోజనాలు పొంది ఉండేవాణ్ణి. ఏ నష్టమూ నాకు వాటిల్లేది కాదు. నిజానికి నేను విశ్వసించే వారికి హెచ్చరించేవాణ్ణి, శుభ వార్తలు అందజేసేవాణ్ణి మాత్రమే." | అ‌అ్‌లముల్ గ్గైబ లస్తక్‌త్సర్ తు మినల్ ఖైర్. వమా మస్సని య స్సూఅ్. ఇన్ అన ఇల్లా నజీరువ్‌ వ బషీరుల్ ల్లి కౌమియ్‌ యుఅ్‌మినూన్ (188) | اَعۡلَمُ الۡغَيۡبَ لَاسۡتَكۡثَرۡتُ مِنَ الۡخَيۡرِ ۖ وَمَا مَسَّنِىَ السُّوۡٓءُ ۚ اِنۡ اَنَا اِلَّا نَذِيۡرٌ وَّبَشِيۡرٌ لِّقَوۡمٍ يُّؤۡمِنُوۡنَ ﴿۱۸۸﴾ |
| **189** ఆ అల్లాహ్‌యే మిమ్మల్ని ఒకే ప్రాణి (వ్యక్తి) నుంచి పుట్టించాడు. మరి అతని నుండే అతని జంటను కూడా సృష్టించాడు – అతనా జంట ద్వారా ప్రశాంతతను పొందటానికి! ఆ తరువాత అతను తన సహధర్మచారిణితో సమాగమం జరపగా ఆమె ఒక తేలికైన భారం దాల్చింది (గర్భవతి అయింది). ఆమె ఆ భారాన్ని మోసుకుంటూ తిరిగేది. మరి భారం అధికమైనప్పుడు భార్యాభర్తలిరువురూ తమ ప్రభువైన అల్లాహ్‌ను, "నీవు గనక మాకు ఏ లోపమూ లేని బిడ్డను ప్రసాదిస్తే మేము నీకు తప్పకుండా కృతజ్ఞులమై ఉంటామ"ని ప్రార్థించసాగారు. | హువల్లజీ ఖలకకుమ్ మిన్‌ నఫ్సివ్‌ వాహిదతివ్‌ వ జఅల మిన్‌హా జౌజహా లి యస్కున ఇలైహా ఫ లమ్మా తగష్షాహా హమలత్ హమ్‌లన్ ఖఫీఫన్‌ ఫమర్రత్ బిహీ. ఫలమ్మా అత్స్ కలత్ దఅవల్లాహ రబ్బహుమా లఇన్ ఆతైతనా స్వాలిహ ల్లనకూనన్న మిన ష్షాకిరీన్ (189) | هُوَ الَّذِىۡ خَلَقَكُمۡ مِّنۡ نَّفۡسٍ وَّاحِدَةٍ وَّجَعَلَ مِنۡهَا زَوۡجَهَا لِيَسۡكُنَ اِلَيۡهَا ۚ فَلَمَّا تَغَشّٰٮهَا حَمَلَتۡ حَمۡلًا خَفِيۡفًا فَمَرَّتۡ بِهٖ ۚ فَلَمَّاۤ اَثۡقَلَتۡ دَّعَوَا اللّٰهَ رَبَّهُمَا لَـئِنۡ اٰتَيۡتَـنَا صَالِحًا لَّنَكُوۡنَنَّ مِنَ الشّٰكِرِيۡنَ ﴿۱۸۹﴾ |
| **190** మరి అల్లాహ్ వారికి (ఏ లోపమూ లేని) బిడ్డను ప్రసాదించగానే, ఆ 'ప్రసాదితం'లో వారిద్దరూ ఆయనకు భాగస్వాముల్ని కల్పించటం మొదలెట్టారు. వారు చేసే ఈ భాగస్వామ్య చేష్టలకు అల్లాహ్ అతీతుడు, ఉన్నతుడు. | ఫ లమ్మా ఆతాహుమా స్వాలిహన్‌ జఅలా లహూ షురకాఅ ఫీమా ఆతాహుమా. ఫ తఆల ల్లాహు అమ్మా యుష్‌రికూన్ (190) | فَلَمَّاۤ اٰتٰٮهُمَا صَالِحًا جَعَلَا لَهٗ شُرَكَآءَ فِيۡمَاۤ اٰتٰٮهُمَا ۚ فَتَعٰلَى اللّٰهُ عَمَّا يُشۡرِكُوۡنَ ﴿۱۹۰﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ...అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| **191** ఏమిటీ, ఏవస్తువునూ సృష్టించ లేని వారినీ, వారే స్వయంగా ఒకరి చేత సృష్టించబడిన వారిని వీళ్లు (అల్లాహ్‌కు) భాగస్వాములుగా నిలబెడుతున్నారా? | అ యుష్‌రికూన మాలా యఖ్ లుకు షైఅవ్ వ హుమ్ యుఖ్ లకూన్ (191) | اَیُشۡرِکُوۡنَ مَا لَا یَخۡلُقُ شَیۡـًٔا وَّهُمۡ یُخۡلَقُوۡنَ ۝١٩١ |
| **192** వారు వీళ్ళకు ఏ సహాయమూ చేయలేరు. కనీసం తమకు తాము కూడా సహాయం చేసుకోలేరు. | వలా యస్‌తతీఊన లహుమ్ నస్రౌ వలా అన్‌ఫుసహుమ్ యన్‌స్సురూన్ (192) | وَلَا یَسۡتَطِیۡعُوۡنَ لَهُمۡ نَصۡرًا وَّلَاۤ اَنۡفُسَهُمۡ یَنۡصُرُوۡنَ ۝١٩٢ |
| **193** ఒకవేళ మీరు వారిని సన్మార్గం వైపుకు పిలిస్తే వారు మీ మాట వినరు. మీరు వారిని పిలిచినా, మౌనం వహించినా ఒక్కటే. | వ ఇన్ తద్ఊ హుమ్ ఇలల్ హుదా లా యత్తబిఊకుమ్. సవాఉన్ అలై కుమ్ అ దఅవ్‌తుమూహుమ్ అమ్ అన్‌తుమ్ స్వామితూన్ (193) | وَاِنۡ تَدۡعُوۡهُمۡ اِلَی الۡهُدٰی لَا یَتَّبِعُوۡکُمۡ ؕ سَوَآءٌ عَلَیۡکُمۡ اَدَعَوۡتُمُوۡهُمۡ اَمۡ اَنۡتُمۡ صَامِتُوۡنَ ۝١٩٣ |
| **194** మీరు అల్లాహ్‌ను వదలి ఎవరెవరిని మొరపెట్టుకుంటున్నారో వారంతా మీలాంటి దాసులే. మీరు మొరపెట్టుకుంటూనే ఉండండి. (ఈ బహుదైవోపాసనలో) మీరు గనక సత్యవంతులయితే వారు మీ మొర లను ఆలకించి వాటికి సమాధానం ఇవ్వాలి. | ఇన్నల్లజీన తద్ఊన మిన్‌దూని ల్లాహి ఇబాదున్ అమ్‌సాలు కుమ్ ఫద్ఊహుమ్ ఫల్ యస్‌తజీబూ లకుమ్ ఇన్ కున్‌తుమ్ స్వాదికీన్ (194) | اِنَّ الَّذِیۡنَ تَدۡعُوۡنَ مِنۡ دُوۡنِ اللّٰهِ عِبَادٌ اَمۡثَالُکُمۡ فَادۡعُوۡهُمۡ فَلۡیَسۡتَجِیۡبُوۡا لَکُمۡ اِنۡ کُنۡتُمۡ صٰدِقِیۡنَ ۝١٩٤ |
| **195** ఏమిటి, వారు నడవగలగటా నికి వారికేమయినా కాళ్లున్నాయా? వారు దేనినయినా పట్టుకోవటానికి వారికి చేతులున్నాయా? చూడగలగ టానికి వారికి కళ్లున్నాయా? విన గలగటానికి వారికి చెవులున్నాయా? (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "మీరు మీ భాగస్వాములందర్నీ పిలుచు కోండి. మరి మీరంతా కలసి నాకు కీడు కలిగించే వ్యూహాన్నీ రచిం చండి. నాకు కొద్దిపాటి గడువు కూడా ఇవ్వకండి." | అ లహుమ్ అర్‌జులుయ్ యమ్‌షూన బిహా. అమ్ లహుమ్ ఐదియ్ యబ్‌త్విషూన బిహా. అమ్ లహుమ్ అఅ్‌యునుయ్ యుబ్‌స్విరూన బిహా. అమ్ లహుమ్ ఆజానుయ్ యస్‌మ ఊన బిహా. కులిద్ఊ షురకాఅ కుమ్ త్సుమ్మ కీదూని ఫలా తున్‌జ్విరూన్ (195) | اَلَهُمۡ اَرۡجُلٌ یَّمۡشُوۡنَ بِهَاۤ ۫ اَمۡ لَهُمۡ اَیۡدٍ یَّبۡطِشُوۡنَ بِهَاۤ ۫ اَمۡ لَهُمۡ اَعۡیُنٌ یُّبۡصِرُوۡنَ بِهَاۤ ۫ اَمۡ لَهُمۡ اٰذَانٌ یَّسۡمَعُوۡنَ بِهَا ؕ قُلِ ادۡعُوۡا شُرَکَآءَکُمۡ ثُمَّ کِیۡدُوۡنِ فَلَا تُنۡظِرُوۡنِ ۝١٩٥ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع<br>అ‌ | అ‌ ఇ‌ ఈ‌ ఉ‌ ఊ‌ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز<br>జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث<br>త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ<br>జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **196** "ఈ గ్రంథాన్ని అవతరింప జేసిన అల్లాహ్‌యే ముమ్మాటికీ నా సహాయకుడు. సజ్జనులైన దాసుల రక్షకుడు ఆయనే." | ఇన్న వలియ్యిల్లాహుల్లజీ నజ్జలల్ కితాబ్. వ హువ యతవల్ల స్సాలిహీన్ (196) | إِنَّ وَلِـِّۧيَ ٱللَّهُ ٱلَّذِي نَزَّلَ ٱلْكِتَٰبَۖ<br>وَهُوَ يَتَوَلَّى ٱلصَّٰلِحِينَ ١٩٦ |
| **197** "కాగా; మీరు అల్లాహ్‌ను వదలి ఎవరిని పిలుస్తున్నారో వారు మీకు సహాయపడలేరు. తమ స్వయానికి కూడా వారు సహాయం చేసుకోలేరు. | వల్లజీన తద్ఉ‌న మిన్‌దూనిహీ లా యస్తతీఉ‌న నస్రకుమ్ వలా అన్‌ఫుసహుమ్ యన్సురూన్ (197) | وَٱلَّذِينَ تَدْعُونَ مِن دُونِهِۦ لَا<br>يَسْتَطِيعُونَ نَصْرَكُمْ وَلَآ<br>أَنفُسَهُمْ يَنصُرُونَ ١٩٧ |
| **198** "ఒకవేళ మీరు వారికేదయినా చెప్పటానికి పిలిచినా వారు మీ మాటను వినలేరు. వారు నిన్ను చూస్తున్నట్లుగానే నీకు కనిపిస్తుంది. కాని వాస్తవానికి వారసలు ఏమీ చూడలేరు." | వ ఇన్ తద్ఉ‌హుమ్ ఇలల్ హుదా లా యస్మఉ‌. వ తరా హుమ్ యన్‌జ్వురూన ఇలైక వ హుమ్ లా యుబ్సిరూన్ (198) | وَإِن تَدْعُوهُمْ إِلَى ٱلْهُدَىٰ لَا<br>يَسْمَعُوا۟ۖ وَتَرَىٰهُمْ يَنظُرُونَ<br>إِلَيْكَ وَهُمْ لَا يُبْصِرُونَ ١٩٨ |
| **199** (ప్రవక్తా!) మన్నింపుల వైఖరిని అవలంబించు. మంచిని ప్రబోధిస్తూ ఉండు. మూర్ఖులను పట్టించుకోకు. | ఖుజిల్ అ‌ఫ్వ వత్‌మురు బిల్ ఉ‌ర్ఫి వ అ‌అ‌రిద్ అ‌నిల్ జాహిలీన్ (199) | خُذِ ٱلْعَفْوَ وَأْمُرْ بِٱلْعُرْفِ<br>وَأَعْرِضْ عَنِ ٱلْجَٰهِلِينَ ١٩٩ |
| **200** షైతాను తరఫునుంచి ఏదైనా దుష్ప్రేరణ కలిగినట్లయితే అల్లాహ్ శరణు వేడుకో. నిశ్చయంగా ఆయన బాగా వినే వాడు, తెలిసినవాడూను. | వ ఇమ్మా యన్‌జగన్నక మినష్ షైత్వాని నజ్‌గున్ ఫస్తఇజ్ బిల్లాహ్. ఇన్నహూ సమీఉ‌న్ అ‌లీమ్ (200) | وَإِمَّا يَنزَغَنَّكَ مِنَ ٱلشَّيْطَٰنِ<br>نَزْغٌ فَٱسْتَعِذْ بِٱللَّهِۚ إِنَّهُۥ سَمِيعٌ<br>عَلِيمٌ ٢٠٠ |
| **201** నిశ్చయంగా అల్లాహ్ భీతి పరులు (ముత్తఖీన్) తమకు ఎప్పుడైనా షైతాన్ తరఫు నుంచి చెడు ఆలోచన తట్టినప్పుడు వారు (తమ ప్రభువు యొక్క ఔన్నత్య) స్మరణలో నిమగ్నులై పోతారు. దాంతో వెంటనే వారికి కనువిప్పు కలుగుతుంది. | ఇన్నల్లజీన త్తఖౌ ఇజా మస్స హుమ్ తాఇఫుమ్ మినష్ షైత్వాని తజక్కరూ ఫ ఇజా హుమ్ ముబ్సిరూన్ (201) | إِنَّ ٱلَّذِينَ ٱتَّقَوْا۟ إِذَا مَسَّهُمْ<br>طَٰٓئِفٌ مِّنَ ٱلشَّيْطَٰنِ تَذَكَّرُوا۟<br>فَإِذَا هُم مُّبْصِرُونَ ٢٠١ |
| **202** ఇక షైతానుల సోదరులను వారు మార్గవిహీనత వైపుకు లాక్కు | వ ఇఖ్‌వానుహుమ్ యముద్దూన | وَإِخْوَٰنُهُمْ يَمُدُّونَهُمْ فِى ٱلْغَىِّ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| పోతుంటారు. (వారిని భ్రష్టు పట్టించ టంలో) ఏ లోటూ రానివ్వరు. | హుమ్ ఫిల్ గ్‌య్యి తుమ్మ లా యుఖ్‌స్విరూన్ (202) | ثُمَّ لَا يُقْصِرُوْنَ ﴿٢٠٢﴾ |
| 203 నీవు వారి ముందు ఏదైనా మహిమను ప్రదర్శించకపోతే, "నువ్వీ మహిమను ఎందుకు తేలేదు?" అని వారంటారు. "నా ప్రభువు తరఫు నుంచి నాకు పంప బడిన ఆదేశాన్ని మాత్రమే నేను అనుసరిస్తాను. విశ్వసించేవారికి ఇందులో (దివ్య ఖుర్‌ఆన్‌లో) మీ ప్రభువు తరఫు నుంచి ఎన్నో నిదర్శ నాలున్నాయి. ఇది మార్గదర్శకత్వం మరియు కారుణ్యం" అని ఓ ప్రవక్తా! వారికి తెలియజెయ్యి. | వ ఇజా లమ్ తత్‌తిహిమ్ బి ఆయతిన్ ఖాలూ లౌల జ్‌తబై తహా. ఖుల్ ఇన్నమా అత్తబిఉ మా యూహా ఇలయ్య మిర్రబ్బీ. హాజా బస్వాఇరు మిర్రబ్బికుమ్ వ హుదవ్ వ రహ్‌మతు ల్లి ఖౌమియ్ యుత్‌మినూన్ (203) | وَإِذَا لَمْ تَأْتِهِمْ بِاٰيَةٍ قَالُوْا لَوْلَا اجْتَبَيْتَهَا ۚ قُلْ إِنَّمَآ أَتَّبِعُ مَا يُوْحٰٓى إِلَيَّ مِنْ رَّبِّيْ ۚ هٰذَا بَصَآئِرُ مِنْ رَّبِّكُمْ وَهُدًى وَّرَحْمَةٌ لِّقَوْمٍ يُّؤْمِنُوْنَ ﴿٢٠٣﴾ |
| 204 దివ్య ఖుర్‌ఆన్ పారాయణం జరుగుతున్నప్పుడు దానిని శ్రద్ధగా వినండి, నిశ్శబ్దంగా ఉండండి. తద్వారా మీరు కరుణించబడ వచ్చు. | వ ఇజా ఖురిఅల్ ఖుర్‌ఆను ఫస్‌తమిఊ లహూ వ అన్‌స్విత్ూ లఅల్లకుమ్ తుర్‌హమూన్ (204) | وَإِذَا قُرِئَ الْقُرْاٰنُ فَاسْتَمِعُوْا لَهٗ وَأَنْصِتُوْا لَعَلَّكُمْ تُرْحَمُوْنَ ﴿٢٠٤﴾ |
| 205 నీవు నీ మనసులోనే – కడు వినమ్రతతో, భయంతో– నీ ప్రభు వును స్మరించు. ఉదయం, సాయంత్రం బిగ్గరగా కాకుండా మెల్లగా నోటితో కూడా (స్మరించు). విస్మరించే వారిలో చేరిపోకు. | వజ్‌కుర్ రబ్బక ఫీ నఫ్‌సిక తద్వర్రుఅవ్ వ ఖీఫతవ్ వ దూనల్ జహ్‌రి మినల్ ఖౌలి బిల్ గుదువ్వి వల్ ఆస్వాలి వలా తకుమ్ మినల్ గాఫిలీన్ (205) | وَاذْكُرْ رَّبَّكَ فِيْ نَفْسِكَ تَضَرُّعًا وَّخِيْفَةً وَّدُوْنَ الْجَهْرِ مِنَ الْقَوْلِ بِالْغُدُوِّ وَالْاٰصَالِ وَلَا تَكُنْ مِّنَ الْغٰفِلِيْنَ ﴿٢٠٥﴾ |
| 206 నీ ప్రభువుకు చేరువలో ఉన్నవారు ఆయన ఆరాధన పట్ల గర్వాతిశయంతో మెలగరు. పైగా వారు (అణకువతో) ఆయన పవిత్ర తను కొనియాడుతూ, ఆయన ముందు సాష్టాంగపడుతూ ఉంటారు. | ఇన్నల్లజీన ఇన్‌ద రబ్బిక లా యస్‌తక్‌బిరూన అన్ ఇబాదతిహీ వ యుసబ్బిహూనహూ వలహూ యస్‌జుదూన్ (206) (ఆయతె సజ్దహ్) | إِنَّ الَّذِيْنَ عِنْدَ رَبِّكَ لَا يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِهٖ وَيُسَبِّحُوْنَهٗ وَلَهٗ يَسْجُدُوْنَ ۩ ﴿٢٠٦﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ̤ | అ̤ ఇ̤ ఈ̤ ఉ̤ ఊ̤ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ్‌ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 8. అల్ అన్ఫాల్ — అన్‌(ఫా̤ల్ సూరా — 8 سُورَةُ الأَنفَال مَدَنِيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీ̤మ్ | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ |
| 1 వారు నిన్ను యుద్ధప్రాప్తి (అన్ఫాల్) గురించి అడుగుతున్నారు. (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "ఈ యుద్ధప్రాప్తి (అన్ఫాల్) అల్లాహ్‌కు, ప్రవక్తకు చెందినవి. కాబట్టి మీరు అల్లాహ్‌కు భయపడండి. మీ పరస్పర సంబంధాలను చక్కదిద్దుకోండి. మీరు విశ్వసించినవారే అయితే అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయత చూపండి." | యస్అలూనక అ̤నిల్ అన్ఫాల్. కు̤లిల్ అన్‌(ఫాలు లిల్లాహి వర్రసూల్. ఫత్తకు̤ల్లాహ వ అస్వ్లిహూ̤ జా̤త బైనికుమ్. వ అతీ̤ఉల్లాహ వ రసూలహూ ఇన్‌( కున్‌(తుమ్ ముఅ్మినీన్ (1) | يَسۡـَٔلُونَكَ عَنِ ٱلۡأَنفَالِۖ قُلِ ٱلۡأَنفَالُ لِلَّهِ وَٱلرَّسُولِۖ فَٱتَّقُواْ ٱللَّهَ وَأَصۡلِحُواْ ذَاتَ بَيۡنِكُمۡۖ وَأَطِيعُواْ ٱللَّهَ وَرَسُولَهُۥٓ إِن كُنتُم مُّؤۡمِنِينَ ١ |
| 2 నిజమైన విశ్వాసులు ఎటువంటి వారంటే–అల్లాహ్ ప్రస్తావన రాగానే వారి హృదయాలు భయంతో వణుకుతాయి. అల్లాహ్ ఆయతులు వారి ముందు పఠించబడినపుడు, అవి వారి విశ్వాసాన్ని మరింత వృద్ధి చేస్తాయి. వారు తమ ప్రభువునే నమ్ముకుంటారు.[1] | ఇన్నమల్ ముఅ్మినూనల్లజీ̄న ఇజా̄ జు̄కిరల్లాహు వజిలత్ కు̤లూబుహుమ్ వ ఇజా̄ తులియత్ అ̤లైహిమ్ ఆయాతుహూ జా̄దత్‌హుమ్ ఈమానవ్‌( వ అ̤లా రబ్బిహిమ్ యతవక్కలూన్ (2) | إِنَّمَا ٱلۡمُؤۡمِنُونَ ٱلَّذِينَ إِذَا ذُكِرَ ٱللَّهُ وَجِلَتۡ قُلُوبُهُمۡ وَإِذَا تُلِيَتۡ عَلَيۡهِمۡ ءَايَٰتُهُۥ زَادَتۡهُمۡ إِيمَٰنٗا وَعَلَىٰ رَبِّهِمۡ يَتَوَكَّلُونَ ٢ |
| 3 వారు నమాజును నెలకొల్పుతారు. మేము వారికి ప్రసాదించిన దానిలో నుంచి (మా మార్గంలో) ఖర్చుపెడతారు. | అల్లజీ̄న యుకీ̤మూన స్స్వలాత వ మిమ్మా రజ̄క్̤నాహుమ్ యున్‌(ఫికూ̤న్ (3) | ٱلَّذِينَ يُقِيمُونَ ٱلصَّلَوٰةَ وَمِمَّا رَزَقۡنَٰهُمۡ يُنفِقُونَ ٣ |

1. *బద్ర్ యుద్ధం నేపథ్యంలోనే ఈ ఆయతులు అవతరించాయి. చరిత్రగతిని మార్చిన ఈ చారిత్రక యుద్ధం హిజ్రీ 2వ సంవత్సరంలో జరిగింది. (2వ ఆయతు)*

https://teluguislam.net/quran/



ح హ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

ق క — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కొంచెం పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అఘూఁ...అఘూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| **4** నిజమైన విశ్వాసులంటే వీరే. వీరి కొరకు వీరి ప్రభువు వద్ద ఉన్నత స్థానాలు ఉన్నాయి. మన్నింపు ఉంది. గౌరవప్రదమైన ఆహారం ఉంది. | ఉలాఇక హుముల్ ముఅ్మినూ న హక్కా, లహుమ్ దరజాతున్ ఇన్‌ద రబ్బిహిమ్ వ మగ్ఫిర తున్ వ రిజ్కున్ కరీమ్ (4) | أُولَٰئِكَ هُمُ الْمُؤْمِنُونَ حَقًّا ۚ لَهُمْ دَرَجَاتٌ عِنْدَ رَبِّهِمْ وَمَغْفِرَةٌ وَرِزْقٌ كَرِيمٌ ④ |
| **5** (ఈ అన్ఫాల్ వ్యవహారంలో కూడా ఇదివరకు ఉత్పన్నమైన పరిస్థితి వంటిదే ఉత్పన్నమవు తోంది. అప్పుడు) నీ ప్రభువు నిన్ను సత్యంతో నీ గృహం నుంచి బయ టకు తీసుకువచ్చాడు. విశ్వసించిన వారిలోని ఒక వర్గం వారికి ఇది ఇష్టంలేదు. | కమా అఖ్‌రజక రబ్బుక మిమ్ బైతిక బిల్ హఖ్ఖి వ ఇన్న ఫరీ కమ్ మినల్ ముఅ్మినీన ల కారిహూన్ (5) | كَمَا أَخْرَجَكَ رَبُّكَ مِنْ بَيْتِكَ بِالْحَقِّ وَإِنَّ فَرِيقًا مِنَ الْمُؤْمِنِينَ لَكَارِهُونَ ⑤ |
| **6** వారు ఈ సత్యం గురించి – అది సత్యమని స్పష్టం అయిన తరువాత కూడా – తాము మృత్యువు వైపుకు తరుమబడుతున్నట్లు, దాన్ని తాము కళ్లారా చూస్తున్నట్లుగానే (భీతిల్లి) నీతో వాదులాటకు దిగారు. | యుజాదిలూనక ఫిల్ హఖ్ఖి బఅ్‌ద మా తబయ్యన క అన్న మా యుసాఖూన ఇలల్ మౌతి వ హుమ్ యన్‌జ్యురూన్ (6) | يُجَادِلُونَكَ فِي الْحَقِّ بَعْدَمَا تَبَيَّنَ كَأَنَّمَا يُسَاقُونَ إِلَى الْمَوْتِ وَهُمْ يَنْظُرُونَ ⑥ |
| **7** ఆ రెండు బృందాలలో ఏదో ఒక బృందం మీ చేతికి చిక్కుతుందని అల్లాహ్ మీకు వాగ్దానం చేసిన సమయాన్ని ఓసారి జ్ఞాపకం చేసు కోండి! అప్పుడు మీరు నిరాయుధు లైన బృందం చేజిక్కాలని ఉబలాట పడ్డారు. అదే సమయంలో అల్లాహ్ తన ఆదేశాల ద్వారా సత్యాన్ని సత్యంగా తేటతెల్లం చేసి, అవిశ్వాసు లను కూకటి వేళ్లతో పెకలించాలని సంకల్పించుకున్నాడు. | వ ఇజ్ యఇదుకుముల్లాహు ఇహ్‌దత్ త్వాఇఫతైని అన్నహా లకుమ్ వ తవద్దూన అన్న గైర జాతిష్ షౌకతి తకూను లకుమ్ వ యురీదుల్లాహు అయ్ యుహిఖ్ఖల్ హఖ్ఖ బి కలిమాతి హీ వ యఖ్‌త్వఅ దాబిరల్ కాఫిరీన్ (7) | وَإِذْ يَعِدُكُمُ اللَّهُ إِحْدَى الطَّائِفَتَيْنِ أَنَّهَا لَكُمْ وَتَوَدُّونَ أَنَّ غَيْرَ ذَاتِ الشَّوْكَةِ تَكُونُ لَكُمْ وَيُرِيدُ اللَّهُ أَنْ يُحِقَّ الْحَقَّ بِكَلِمَاتِهِ وَيَقْطَعَ دَابِرَ الْكَافِرِينَ ⑦ |

https://teluguislam.net/quran/



ع అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز జ: 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ జ్వ: నాలుకను స్ప్రూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| **8** అపరాధులకు ఎంతగా సహించ రానిదయినా సరే సత్యం సత్యంగా, అసత్యం అసత్యంగా నిగ్గుతేలా లన్నది (ఆయన అభిమతం). | లి యుహిక్కల్ హఖ్ఖ వ యుబ్త్విలల్ బాత్విల వ లవ్ కరిహల్ ముజ్‌రిమూన్ (8) | لِيُحِقَّ الْحَقَّ وَيُبْطِلَ الْبَاطِلَ وَلَوْ كَرِهَ الْمُجْرِمُونَ ﴿٨﴾ |
| **9** సహాయం కోసం మీరు మీ ప్రభువును మొరపెట్టుకున్న ఆ సందర్భాన్ని కూడా జ్ఞప్తికి తెచ్చు కోండి–మరి అల్లాహ్ మీ మొరను ఆలకించి, "నేను వెయ్యిమంది దూత లతో మీకు సహాయం చేస్తాను. వారు ఎడతెగకుండా– ఒకరి వెనుక ఒకరు – వస్తుంటారు" అని చెప్పాడు.[2] | ఇజ్ తస్‌తగీస్సూన రబ్బకుమ్ ఫస్‌తజాబ లకుమ్ అన్నీ ముమిద్దుకుమ్ బి అల్ఫిమ్ మినల్ మలాఇకతి ముర్‌దిఫీన్ (9) | إِذْ تَسْتَغِيثُونَ رَبَّكُمْ فَاسْتَجَابَ لَكُمْ أَنِّي مُمِدُّكُمْ بِأَلْفٍ مِّنَ الْمَلَائِكَةِ مُرْدِفِينَ ﴿٩﴾ |
| **10** మీకు శుభవార్తను అందించ టానికీ, తద్వారా మీ మనసులు కుదుటపడటానికి అల్లాహ్ ఈ విధంగా తోడ్పడ్డాడు. తోడ్పాటు అనేది కేవలం అల్లాహ్ వద్ద నుంచే లభిస్తుంది సుమా! నిస్సందేహంగా అల్లాహ్ శక్తిమంతుడు, వివేక సంపన్నుడు. | వమా జఅలహుల్లాహు ఇల్లా బుష్‌రా వలి తత్మఇన్న బిహీ కులూబుకుమ్. వమ న్నస్రు ఇల్లా మిన్ ఇన్‌దిల్లాహ్. ఇన్న ల్లాహ అజీజున్ హకీమ్ (10) | وَمَا جَعَلَهُ اللَّهُ إِلَّا بُشْرَىٰ وَلِتَطْمَئِنَّ بِهِ قُلُوبُكُمْ ۚ وَمَا النَّصْرُ إِلَّا مِنْ عِندِ اللَّهِ ۚ إِنَّ اللَّهَ عَزِيزٌ حَكِيمٌ ﴿١٠﴾ |

2. *ఈ యుద్ధంలో ముస్లిం యోధుల సంఖ్య 313 మాత్రమే. మరోవైపు అవిశ్వాసులు మూడింతలు అధికంగా ఉన్నారు. అంటే వారు దాదాపు 1000 మంది వరకూ ఉన్నారు. చూడబోతే ముస్లింల దగ్గర సరైన ఆయుధాలు కూడా లేవు. అదే సమయంలో అవిశ్వాసులు సాయుధులై వచ్చారు. ఇలాంటి పరిస్థితిలో ముస్లింలకు అల్లాహ్ అండదండలు తప్పితే మరో దిక్కులేదు. అందువల్ల వారు దీనాతిదీనంగా అల్లాహ్ సహాయాన్ని అర్థించసాగారు. మహాప్రవక్త (సఅసం) స్వయాన ఒక ప్రత్యేక శిబిరంలో ఎంతో ఆర్తంగా తన ప్రభువును మొరపెట్టుకోవటంలో నిమగ్నులై ఉన్నారు (సహీహ్ బుఖారీ : కితాబుల్ మగాజీ). అల్లాహ్ వారి ప్రార్థనలను ఆలకించి, ఆమోదముద్ర వేశాడు. వారి సహాయార్థం ఒకరి తరువాత ఒకరు చొప్పున వెయ్యిమంది దైవ దూతలను – ఎడతెగకుండా – పంపించాడు. (9వ ఆయతు)*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ్ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూం... అగ్హూం... అన్నట్లు; గ్టర్ గ్హూం... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **11** తన తరఫున మీకు నిశ్చింతను ప్రసాదించేందుకు అల్లాహ్ మీపై నిద్రమత్తును ఆవరింపజేసిన సందర్భాన్ని కూడా ఓసారి జ్ఞాపకం చేసుకోండి! మిమ్మల్ని పరిశుభ్రపరచటానికి, షైతాను ప్రేరణలను మీనుండి పారద్రోలటానికీ, మీకు గుండెదిటవును కలిగించటానికి, మీ కాళ్ళకు నిలకడను ప్రసాదించటానికి ఆయన (ఆ సందర్భంగా) మీపై ఆకాశంనుంచి వర్షం కురిపించాడు. | ఇజ్ యుగ్‌ష్షీకుమున్ నుఆస అమనతమ్ మిన్‌హు వ యునజ్జిలు అలైకుమ్ మిన స్సమాఇ మాఅల్ లి యుత్వహ్హిరకుమ్ బిహీ వ యుజ్‌హిబ అన్‌కుమ్ రిజ్‌జష్ షైత్వాని వలి యర్‌బిత్వ అలా కులూబికుమ్ వ యుసబ్బిత బిహిల్ అక్‌దామ్ (11) | إِذْ يُغَشِّيكُمُ النُّعَاسَ أَمَنَةً مِّنْهُ وَيُنَزِّلُ عَلَيْكُم مِّنَ السَّمَاءِ مَاءً لِّيُطَهِّرَكُم بِهِ وَيُذْهِبَ عَنكُمْ رِجْزَ الشَّيْطَانِ وَلِيَرْبِطَ عَلَىٰ قُلُوبِكُمْ وَيُثَبِّتَ بِهِ الْأَقْدَامَ ﴿١١﴾ |
| **12** (ఆ సందర్భాన్ని కూడా ఓ సారి జ్ఞాపకం చేసుకోండి) నీ ప్రభువు దూతలను ఈ విధంగా ఆదేశించాడు: "నేను మీ వెంటే ఉన్నాను. కాబట్టి మీరు విశ్వాసులకు ధైర్యాన్ని కలిగించండి. నేను ఇప్పుడే అవిశ్వాసుల గుండెల్లో దడ పుట్టిస్తాను. మీరు వారి మెడలపై కొట్టండి. వారి వ్రేళ్ల కణుపులపై కొట్టండి." | ఇజ్ యూహీ రబ్బుక ఇలల్ మలాఇకతి అన్నీ మఅకుమ్ ఫసబ్బితుల్లజీన ఆమనూ. స ఉల్‌కీ ఫీ కులూబిల్లజీన కఫరు ర్రుఅ్‌బ ఫద్‌రిబూ ఫౌకల్ అఅ్‌నాకి వద్‌రిబూ మిన్‌హుమ్ కుల్ల బనాన్ (12) | إِذْ يُوحِي رَبُّكَ إِلَى الْمَلَائِكَةِ أَنِّي مَعَكُمْ فَثَبِّتُوا الَّذِينَ آمَنُوا ۚ سَأُلْقِي فِي قُلُوبِ الَّذِينَ كَفَرُوا الرُّعْبَ فَاضْرِبُوا فَوْقَ الْأَعْنَاقِ وَاضْرِبُوا مِنْهُمْ كُلَّ بَنَانٍ ﴿١٢﴾ |
| **13** అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను ఎదిరించినందుకు వారికి శిక్ష ఇది. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను ఎదిరించినవారిని నిస్సందేహంగా అల్లాహ్ కఠినంగా శిక్షిస్తాడు. | జాలిక బి అన్నహుమ్ షాక్కుల్లాహ వ రసూలహ్. వ మయ్ యుషాకికిల్లాహ వ రసూలహూ ఫ ఇన్నల్లాహ షదీదుల్ ఇకాబ్ (13) | ذَٰلِكَ بِأَنَّهُمْ شَاقُّوا اللَّهَ وَرَسُولَهُ ۚ وَمَن يُشَاقِقِ اللَّهَ وَرَسُولَهُ فَإِنَّ اللَّهَ شَدِيدُ الْعِقَابِ ﴿١٣﴾ |
| **14** కనుక (ఇహలోకంలో) ఈ శిక్షను చవిచూడండి. తిరస్కారులకు ఇక నరకాగ్ని శిక్ష ఎలాగూ తప్పదు. | జాలికుమ్ ఫ జూకూహు వ అన్న లిల్ కాఫిరీన అజాబన్నార్ (14) | ذَٰلِكُمْ فَذُوقُوهُ وَأَنَّ لِلْكَافِرِينَ عَذَابَ النَّارِ ﴿١٤﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ॒ | అ॒ ఇ॒ ఈ॒ ఉ॒ ఊ॒ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **15** ఓ విశ్వసించినవారలారా! మీరు అవిశ్వాసులతో ముఖాముఖీ అయినప్పుడు వారికి వెన్నుచూపకండి. | యా అయ్యుహల్లజీన ఆమనూ ఇజా లకీతుము ల్లజీన కఫరూ జహ్ఫన్‌ ఫలా తువల్లూహుముల్ అద్‌బార్ (15) | يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا لَقِيْتُمُ الَّذِيْنَ كَفَرُوْا زَحْفًا فَلَا تُوَلُّوْهُمُ الْاَدْبَارَ ⑮ |
| **16** ఆ సమయంలో రణనీతిలో భాగంగా వెనక్కి తిరగటమో లేదా (తన) సైనిక దళంలో ఆశ్రయం పొందేందుకు తిరిగి రావటమో తప్పితే – (ఆ సమయంలో) శత్రువుకు వెన్నుచూపి పలాయనం చిత్తగించినవాడు దైవాగ్రహంలో చిక్కుకుంటాడు. నరకం అతని నివాసం అవుతుంది. అది అత్యంత చెడ్డ గమ్య స్థానం. | వ మయ్‌ యువల్లిహిమ్ యౌమ ఇజిన్‌ దుబురహూ ఇల్లా ముతహ॒ర్రిఫల్ లి కితాలిన్ అవ్ ముతహ॒య్యిజన్ ఇలా ఫిఅతిన్‌ ఫ కద్ బాఅ బి గ॒ద్బిమ్ మినల్లాహి వ మఅ్ వాహు జహన్నమ్. వ బిఅ్సల్ మసీర్ (16) | وَمَنْ يُّوَلِّهِمْ يَوْمَىِٕذٍ دُبُرَهٗٓ اِلَّا مُتَحَرِّفًا لِّقِتَالٍ اَوْ مُتَحَيِّزًا اِلٰى فِئَةٍ فَقَدْ بَآءَ بِغَضَبٍ مِّنَ اللّٰهِ وَمَاْوٰىهُ جَهَنَّمُ ۗ وَبِئْسَ الْمَصِيْرُ ⑯ |
| **17** వాళ్ళను మీరు చంపలేదు. కాని అల్లాహ్ వాళ్ళను చంపాడు. (గుప్పెడు మన్నును) నువ్వు విసిరినప్పుడు, దాన్ని విసిరింది నువ్వు కాదు. అల్లాహ్ దాన్ని విసిరాడు. విశ్వాసుల శ్రమకు తన తరఫున మంచి ప్రతిఫలం ఇచ్చేందుకు అల్లాహ్ ఇలా చేశాడు. నిశ్చయంగా అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. | ఫ లమ్ తక్‌తులూహుమ్ వలా కిన్నల్లాహ కతలహుమ్. వమా రమైత ఇజ్ రమైత వలాకిన్న ల్లాహ రమా. వలి యుబ్‌లియల్ ముఅ్మినీన మిన్‌హు బలాఅన్ హ॒సనా. ఇన్నల్లాహ సమీఉన్ అ॒లీమ్ (17) | فَلَمْ تَقْتُلُوْهُمْ وَلٰكِنَّ اللّٰهَ قَتَلَهُمْ ۪ وَمَا رَمَيْتَ اِذْ رَمَيْتَ وَلٰكِنَّ اللّٰهَ رَمٰى ۚ وَلِيُبْلِيَ الْمُؤْمِنِيْنَ مِنْهُ بَلَاۤءً حَسَنًا ۗ اِنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ⑰ |
| **18** (ఒకటైతే) ఇది జరిగిపోయింది. (రెండవదేమిటంటే) అల్లాహ్ అవిశ్వాసుల కుయుక్తులను బలహీన పరచదలచాడు. | జాలికుమ్ వ అన్నల్లాహ మూహిను కైదిల్ కాఫిరీన్ (18) | ذٰلِكُمْ وَاَنَّ اللّٰهَ مُوْهِنُ كَيْدِ الْكٰفِرِيْنَ ⑱ |
| **19** (ఓ సత్య తిరస్కారులారా!) మీరు తీర్పును కోరుతున్నట్లయితే, ఇదిగో, | ఇన్‌ తస్‌తఫ్‌తిహూ ఫ కద్ జాఅకుముల్ ఫత్‌హు వ ఇన్‌ | اِنْ تَسْتَفْتِحُوْا فَقَدْ جَآءَكُمُ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| ఆ తీర్పు మీ ముందుకు వచ్చేసింది. ఇకనయినా మీరు మానుకుంటే అది మీకెంతో మంచిది. ఒకవేళ మీరు మళ్లీ అవే చేష్టలకు పాల్పడితే మేము కూడా అదే విధంగా సమాధానం ఇవ్వవలసి వస్తుంది. మీ జన సమూహం ఎంత అధికంగా ఉన్నప్పటికీ అది మీకేవిధంగానూ పనికి రాదు – అల్లాహ్ విశ్వాసులకు తోడుగా ఉన్నాడు. | తన్‌(తహూ ఫ హువ ఖైరు ల్లకుమ్. వ ఇన్‌( తఊదూ నఉద్ వ లన్‌( తుగ్నియ అన్‌(కుమ్ ఫిఅతుకుమ్ షైఅవ్( వ లవ్ కత్సురత్ వ అన్నల్లాహ మఅల్ ముఅ్‌మినీన్ (19) | الْفَتْحُ ۚ وَإِنْ تَنْتَهُوا فَهُوَ خَيْرٌ لَّكُمْ ۖ وَإِنْ تَعُودُوا نَعُدْ ۚ وَلَنْ تُغْنِيَ عَنْكُمْ فِئَتُكُمْ شَيْئًا وَّلَوْ كَثُرَتْ ۙ وَأَنَّ اللَّهَ مَعَ الْمُؤْمِنِينَ ﴿١٩﴾ |
| 20 ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉండండి. అంతా వింటూనే అతని (విధేయత)పట్ల విముఖులు కాకండి. | యా అయ్యుహల్లజీన ఆమనూ అతీఉల్లాహ వ రసూలహూ వలా తవల్లవ్ అన్‌హు వ అన్‌( తుమ్ తస్‌మఊన్ (20) | يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَرَسُولَهُ وَلَا تَوَلَّوْا عَنْهُ وَأَنْتُمْ تَسْمَعُونَ ﴿٢٠﴾ |
| 21 వినకుండా (వినిపించుకో కుండా)నే "మేము విన్నాము" అని అనే వారిలా మీరు తయారవకండి. | వలా తకూనూ కల్లజీన కాలూ సమిఅ్‌నా వ హుమ్ లా యస్‌మ ఊన్ (21) | وَلَا تَكُونُوا كَالَّذِينَ قَالُوا سَمِعْنَا وَهُمْ لَا يَسْمَعُونَ ﴿٢١﴾ |
| 22 తమ బుద్ధిని ఉపయోగించని చెవిటివారు, మూగవారు మాత్రమే అల్లాహ్ దృష్టిలో అత్యంత నీచమైన జంతువులు. | ఇన్న షర్ర ద్దవాబ్బి ఇన్‌(దల్లా హిస్ స్సుమ్ముల్ బుక్‌ము ల్లజీన లా యఅ్‌కిలూన్ (22) | إِنَّ شَرَّ الدَّوَابِّ عِنْدَ اللَّهِ الصُّمُّ الْبُكْمُ الَّذِينَ لَا يَعْقِلُونَ ﴿٢٢﴾ |
| 23 ఒకవేళ వారిలో ఏకాస్త మంచి తనం ఉందనిపించినా అల్లాహ్ వారికి వినగలిగే భాగ్యం ప్రసాదించి ఉండేవాడు. ఇప్పుడు గనక వారికి వినిపిస్తే వారు నిర్లక్ష్యంగా ముఖం త్రిప్పుకుని వెళ్ళిపోతారు. | వలవ్ అలిమల్లాహు ఫీహిమ్ ఖైర ల్ల అస్‌మఅహుమ్. వలవ్ అస్‌మఅహుమ్ ల తవల్లవ్ వ హుమ్ ముఅ్‌రిద్వూన్ (23) | وَلَوْ عَلِمَ اللَّهُ فِيهِمْ خَيْرًا لَّأَسْمَعَهُمْ ۖ وَلَوْ أَسْمَعَهُمْ لَتَوَلَّوْا وَّهُمْ مُّعْرِضُونَ ﴿٢٣﴾ |
| 24 ఓ విశ్వాసులారా! మీకు జీవితాన్నిచ్చే వస్తువు వైపుకు ప్రవక్త | యా అయ్యుహల్లజీన ఆమను స్తజీబూ లిల్లాహి వలి ర్రసూలి | يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا اسْتَجِيبُوا |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| మిమ్మల్ని పిలిచినప్పుడు మీరు అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త పిలుపుకు అనుకూలంగా స్పందించండి. అల్లాహ్ మనిషికీ – అతని మనసుకూ మధ్య అడ్డుగా వస్తాడనీ, మీరంతా ఆయన వద్దకే సమీకరించబడతారన్న సంగతిని తెలుసుకోండి. | ఇజా దఆకుమ్ లిమా యుహ్ యీకుమ్. వఅ్‌లమూ అన్నల్లాహ యహూలు బైనల్ మర్ఇ వ కల్‌బిహీ వ అన్నహూ ఇలైహి తుహ్షరూన్ (24) | لِلّٰهِ وَلِلرَّسُوْلِ اِذَا دَعَاكُمْ لِمَا يُحْيِيْكُمْ ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يَحُوْلُ بَيْنَ الْمَرْءِ وَقَلْبِهٖ وَاَنَّهٗٓ اِلَيْهِ تُحْشَرُوْنَ ﴿٢٤﴾ |
| 25 ఏ ఉపద్రవమైతే మీలోని దుర్మార్గులకు మాత్రమే పరిమితం కాకుండా (సాధారణంగా సమాజంలోని వారినందరినీ) కబళిస్తుందో దాని బారి నుంచి మిమ్మల్ని మీరు కాపాడుకోండి. అల్లాహ్ చాలా కఠినంగా శిక్షించేవాడన్న సంగతిని తెలుసుకోండి! | వత్తకూ ఫిత్‌నతల్లా తుస్వీబన్నల్లజీన జ్వలమూ మిన్‌కుమ్ ఖాస్స్వహ్. వఅ్‌లమూ అన్నల్లాహ షదీదుల్ ఇకాబ్ (25) | وَاتَّقُوْا فِتْنَةً لَّا تُصِيْبَنَّ الَّذِيْنَ ظَلَمُوْا مِنْكُمْ خَآصَّةً ۚ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ ﴿٢٥﴾ |
| 26 ఒకప్పటి మీ పరిస్థితిని కాస్త జ్ఞప్తికి తెచ్చుకోండి – అప్పట్లో మీరు అవనిలో అల్ప సంఖ్యలో ఉండేవారు. మరీ బలహీనులుగా పరిగణించబడేవారు. ప్రజలు మిమ్మల్ని మట్టుబెడతారేమోనని మీరు భయంతో బిక్కుబిక్కుమంటూ ఉండేవారు. అలాంటి పరిస్థితిలో అల్లాహ్ మీకు ఆశ్రయమిచ్చి, తన సహాయంతో మీకు బలిమిని ఇచ్చాడు. మీకు పరిశుభ్రమైన, పరిశుద్ధమైన ఆహార వస్తువులను ప్రసాదించాడు – మీరు కృతజ్ఞులై ఉండేందుకు. | వజ్‌కురూ ఇజ్ అన్‌తుమ్ కలీలుమ్ ముస్‌తద్వ్అఫూన ఫిల్ అర్ద్వి తఖాఫూన అయ్ యతఖత్త్వఫకుమున్నాసు ఫ ఆవాకుమ్ వ అయ్యదకుమ్ బి నస్వ్‌రిహీ వ రజకకుమ్ మినత్త్వయ్యిబాతి లఅల్లకుమ్ తష్కురూన్ (26) | وَاذْكُرُوْٓا اِذْ اَنْتُمْ قَلِيْلٌ مُّسْتَضْعَفُوْنَ فِي الْاَرْضِ تَخَافُوْنَ اَنْ يَّتَخَطَّفَكُمُ النَّاسُ فَاٰوٰىكُمْ وَاَيَّدَكُمْ بِنَصْرِهٖ وَرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ لَعَلَّكُمْ تَشْكُرُوْنَ ﴿٢٦﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ్ఞ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ఞా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ... అగ్గూ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 27 ఓ విశ్వాసులారా! మీరు అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ (వారి హక్కుల విషయంలో) ఉద్దేశ్య పూర్వకంగా ద్రోహం తలపెట్టకండి. అప్పగింతల విషయంలో కూడా ద్రోహానికి పాల్పడకండి. | యా అయ్యుహల్లజీన ఆమనూ లా తఖూనుల్లాహ వర్రసూల వ తఖూనూ అమానాతికుమ్ వ అన్‌తుమ్ తఅ్‌లమూన్ (27) | يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تَخُونُوا۟ ٱللَّهَ وَٱلرَّسُولَ وَتَخُونُوٓا۟ أَمَٰنَٰتِكُمْ وَأَنتُمْ تَعْلَمُونَ ﴿٢٧﴾ |
| 28 మీ సిరిసంపదలు, మీ సంతానం మీ పాలిట ఒక పరీక్ష అన్న సంగతిని తెలుసుకోండి. అల్లాహ్ వద్ద గొప్ప పుణ్యఫలం ఉందన్న విషయాన్ని కూడా (విస్మరించకండి). | వఅ్‌లమూ అన్నమా అమ్‌వాలుకుమ్ వ అవ్‌లాదుకుమ్ ఫిత్నతువ్ వ అన్నల్లాహ ఇన్‌దహూ అజ్‌రున్ అజీమ్ (28) | وَٱعْلَمُوٓا۟ أَنَّمَآ أَمْوَٰلُكُمْ وَأَوْلَٰدُكُمْ فِتْنَةٌ وَأَنَّ ٱللَّهَ عِندَهُۥٓ أَجْرٌ عَظِيمٌ ﴿٢٨﴾ |
| 29 ఓ విశ్వాసులారా! మీరు గనక అల్లాహ్ యెడల భయభక్తులతో[3] మెలిగినట్లయితే ఆయన మీకు నిర్ణయాత్మకమైన ఒక వస్తువును (ఫుర్‌ఖాన్‌ను) ప్రసాదిస్తాడు. మీ పాపాలను మీ నుండి దూరం చేస్తాడు. మిమ్మల్ని క్షమిస్తాడు. ఆయన గొప్ప అనుగ్రహం కలవాడు | యా అయ్యుహల్లజీన ఆమనూ ఇన్ తత్తకుల్లాహ యజ్‌అల్లకుమ్ ఫుర్‌కానవ్ వ యుకఫ్ఫిర్ అన్‌కుమ్ సయ్యిఆతికుమ్ వ యగ్‌ఫిర్ లకుమ్. వల్లాహు జుల్ ఫద్‌లిల్ అజీమ్ (29) | يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِن تَتَّقُوا۟ ٱللَّهَ يَجْعَل لَّكُمْ فُرْقَانًا وَيُكَفِّرْ عَنكُمْ سَيِّـَٔاتِكُمْ وَيَغْفِرْ لَكُمْ ۗ وَٱللَّهُ ذُو ٱلْفَضْلِ ٱلْعَظِيمِ ﴿٢٩﴾ |
| 30 (ఓ ప్రవక్తా!) సత్య తిరస్కారులు నీకు వ్యతిరేకంగా వ్యూహ రచన చేసిన సంఘటనను కూడా గుర్తుకు తెచ్చుకో. నిన్ను బందీగా పట్టుకోవాలా? లేక నిన్ను హత్య చేయాలా? లేక నిన్ను దేశం నుంచి వెళ్ళగొట్టాలా? అని వారు తమ తరఫున ఎత్తులు వేస్తుండగా, అల్లాహ్ పైఎత్తులు వేస్తూ ఉన్నాడు. ఎత్తులు వేయడంలో అల్లాహ్ సాటిలేని మేటి. | వ ఇజ్ యమ్‌కురు బిక ల్లజీన కఫరూ లి యుత్‌బితూక అవ్ యక్‌తులూక అవ్ యుఖ్‌రిజూక్ వ యమ్‌కురూన వ యమ్‌కురుల్లాహ్. వల్లాహు ఖైరుల్ మాకిరీన్ (30) | وَإِذْ يَمْكُرُ بِكَ ٱلَّذِينَ كَفَرُوا۟ لِيُثْبِتُوكَ أَوْ يَقْتُلُوكَ أَوْ يُخْرِجُوكَ ۚ وَيَمْكُرُونَ وَيَمْكُرُ ٱللَّهُ ۖ وَٱللَّهُ خَيْرُ ٱلْمَٰكِرِينَ ﴿٣٠﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **31** వారి ముందు మా ఆయతులను చదివి వినిపించినపుడు, "మేం విన్నాంలే. మేము గనక తలచుకుంటే ఇలాంటి మాటల్ని మేమూ చెప్పగలం. ఇవి పూర్వీకుల నుంచి వస్తున్న కట్టుకథలు తప్ప మరేమీ కావు" అంటారు. | వ ఇజా తుత్‌లా అలైహిమ్ ఆయాతునా కాలూ కద్ సమిఅ్‌నా లౌ నషాఉ ల కుల్‌నా మిత్స్‌ల హాజా ఇన్ హాజా ఇల్లా అసాత్వీరుల్ అవ్వలీన్ **(31)** | وَإِذَا تُتْلَىٰ عَلَيْهِمْ آيَاتُنَا قَالُوا قَدْ سَمِعْنَا لَوْ نَشَاءُ لَقُلْنَا مِثْلَ هَٰذَا ۙ إِنْ هَٰذَا إِلَّا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٣١﴾ |
| **32** (అంతేకాదు), "ఓ అల్లాహ్! ఈ ఖుర్ఆన్ నిజంగా నీ తరఫు నుండే వచ్చి ఉంటే, మాపై ఆకాశం నుంచి రాళ్ళ వాన కురిపించు లేదా మాపై ఏదైనా వ్యధాభరితమైన శిక్షను తీసుకురా" అని కూడా అన్నారు. | వ ఇజ్ కాలుల్లాహుమ్మ ఇన్ కాన హాజా హువల్ హక్క మిన్ ఇన్‌దిక ఫ అమ్త్విర్ అలైనా హిజారతమ్ మిన స్సమాఇ అవిఅ్‌తినా బి అజాబిన్ అలీమ్ **(32)** | وَإِذْ قَالُوا اللَّهُمَّ إِنْ كَانَ هَٰذَا هُوَ الْحَقَّ مِنْ عِنْدِكَ فَأَمْطِرْ عَلَيْنَا حِجَارَةً مِنَ السَّمَاءِ أَوِ ائْتِنَا بِعَذَابٍ أَلِيمٍ ﴿٣٢﴾ |
| **33** (ఓ ప్రవక్తా!) వారి మధ్య నువ్వు ఉన్నంతకాలం అల్లాహ్ వారిపైకి శిక్షను తీసుకురాడు. వారు క్షమాపణకై వేడుకుంటూ ఉండగా కూడా అల్లాహ్ వారిని శిక్షించడు. | వమా కానల్లాహు లి యుఅజ్జిబహుమ్ వ అన్‌త ఫీహిమ్. వమా కానల్లాహు ముఅజ్జిబహుమ్ వ హుమ్ యస్‌తగ్‌ఫిరూన్ **(33)** | وَمَا كَانَ اللَّهُ لِيُعَذِّبَهُمْ وَأَنْتَ فِيهِمْ ۚ وَمَا كَانَ اللَّهُ مُعَذِّبَهُمْ وَهُمْ يَسْتَغْفِرُونَ ﴿٣٣﴾ |
| **34** అల్లాహ్ వారిని శిక్షించకుండా ఎందుకు వదలిపెట్టాలి? చూడబోతే వారు మస్జిదె హరామ్‌కు ధర్మకర్తలు (ముతవల్లీలు) కారు. అయినప్పటికీ (జనులను) మస్జిదె హరామ్‌కు రాకుండా అడ్డుకుంటున్నారు. అల్లాహ్ భీతిపరులు తప్ప మరొకరు దానికి ధర్మకర్తలు కాలేరు. కాని వారిలో చాలా మందికి ఈ సంగతి తెలీదు. | వమా లహుమ్ అల్లా యుఅజ్జిబహుముల్లాహు వ హుమ్ యసుద్దూన అనిల్ మస్‌జిదిల్ హరామి వమా కానూ అవ్‌లియాఅహ్. ఇన్ అవ్‌లియాఉహూ ఇల్లల్ ముత్తకూన వలాకిన్న అక్‌త్సరహుమ్ లా యఅ్‌లమూన్ **(34)** | وَمَا لَهُمْ أَلَّا يُعَذِّبَهُمُ اللَّهُ وَهُمْ يَصُدُّونَ عَنِ الْمَسْجِدِ الْحَرَامِ وَمَا كَانُوا أَوْلِيَاءَهُ ۚ إِنْ أَوْلِيَاؤُهُ إِلَّا الْمُتَّقُونَ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٣٤﴾ |

https://teluguislam.net/quran/



ح హ - పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ - 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ - ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క - కోడిపుంజు చేసే శబ్దం. 'క్వా... కా'

ف ఫ - Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **35** కాబా గృహం వద్ద వారు చేసే నమాజ్ ఈలలు వేయటం, చప్పట్లు చరచటం తప్ప మరొకటి కాదు. కనుక మీరు ఒడిగట్టిన తిరస్కార వైఖరికి ప్రతిఫలంగా ఈ శిక్షను చవి చూడండి. | వమా కాన స్వలాతుహుమ్ ఇన్‌దల్ బైతి ఇల్లా ముకాఅన్ వ తస్దియహ్. ఫ జూకుల్ అజాబ బిమా కున్‌తుమ్ తక్ఫురూన్ (35) | وَمَا كَانَ صَلَاتُهُمْ عِنْدَ الْبَيْتِ إِلَّا مُكَاءً وَّتَصْدِيَةً ۚ فَذُوقُوا الْعَذَابَ بِمَا كُنْتُمْ تَكْفُرُونَ ﴿٣٥﴾ |
| **36** నిశ్చయంగా ఈ సత్య తిరస్కారులు ప్రజలను అల్లాహ్ మార్గంలోకి రాకుండా అడ్డుకోవటానికి తమ సంపదలను ఖర్చు పెడుతున్నారు. వారు తమ సొమ్ములను ఇలా ఖర్చు పెడుతూనే ఉంటారు. అయితే ఆ సొమ్ములే వారి పాలిట దుఃఖదాయకంగా పరిణమిస్తాయి. ఆ తరువాత వారు ఓడిపోతారు. సత్యతిరస్కారులు నరకం వైపుకు ప్రోగు చేయబడతారు. | ఇన్నల్లజీన కఫరూ యున్‌ఫికూన అమ్‌వాలహుమ్ లి యస్సుద్దూ అన్ సబీలిల్లాహ్. ఫస యున్‌ఫికూనహా సుమ్మ తకూను అలైహిమ్ హస్‌రతన్ సుమ్మ యుగ్‌లబూన్. వల్లజీన కఫరూ ఇలా జహన్నమ యుహ్‌షరూన్ (36) | إِنَّ الَّذِينَ كَفَرُوا يُنْفِقُونَ أَمْوَالَهُمْ لِيَصُدُّوا عَنْ سَبِيلِ اللَّهِ ۚ فَسَيُنْفِقُونَهَا ثُمَّ تَكُونُ عَلَيْهِمْ حَسْرَةً ثُمَّ يُغْلَبُونَ ۗ وَالَّذِينَ كَفَرُوا إِلَىٰ جَهَنَّمَ يُحْشَرُونَ ﴿٣٦﴾ |
| **37** అల్లాహ్ అపవిత్రులను పవిత్రుల నుంచి వేరుపరచటానికీ, అపవిత్రులను పరస్పరం కలిపి, ఒకే గుంపుగా చేసి, ఆపైన వారందరినీ నరకంలో పడవెయ్యటానికి ఇలా చేస్తాడు. పూర్తిగా నష్టపోయేవారంటే వీరే. | లి యమీజల్లాహుల్ ఖబీస మిన త్త్వయ్యిబి వ యజ్అలల్ ఖబీస బఅ్‌దహూ అలా బఅ్‌ద్విన్ ఫ యర్‌కుమహూ జమీఅన్ ఫ యజ్అలహూ ఫీ జహన్నమ్. ఉలాఇక హుముల్ ఖాసిరూన్(37) | لِيَمِيزَ اللَّهُ الْخَبِيثَ مِنَ الطَّيِّبِ وَيَجْعَلَ الْخَبِيثَ بَعْضَهُ عَلَىٰ بَعْضٍ فَيَرْكُمَهُ جَمِيعًا فَيَجْعَلَهُ فِي جَهَنَّمَ ۚ أُولَٰئِكَ هُمُ الْخَاسِرُونَ ﴿٣٧﴾ |
| **38** (ఓ ప్రవక్తా!) ఈ అవిశ్వాసులకు చెప్పు: "వారు గనక మానుకుంటే గతంలోవారివల్ల జరిగిన పాపాలన్నీ క్షమించబడతాయి. ఒకవేళ వారు మళ్ళీ అదే వైఖరిని అవలంబిస్తే గత జాతులపై విధించబడిన ఉత్తర్వుల ఉపమానం ఉండనే ఉంది." | కుల్ లిల్లజీన కఫరూ ఇయ్ యన్‌తహూ యుగ్‌ఫర్ లహుమ్ మా కద్ సలఫ్. వ ఇయ్ యఊదూ ఫ కద్ మద్వత్ సున్నతుల్ అవ్వలీన్ (38) | قُلْ لِلَّذِينَ كَفَرُوا إِنْ يَنْتَهُوا يُغْفَرْ لَهُمْ مَا قَدْ سَلَفَ وَإِنْ يَعُودُوا فَقَدْ مَضَتْ سُنَّتُ الْأَوَّلِينَ ﴿٣٨﴾ |

https://teluguislam.net/quran/



ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| **39** ఫిత్నా (షిర్క్) సమసిపోనంత వరకూ, ధర్మం మొత్తం అల్లాహ్‌దే అయిపోనంత వరకూ వారితో పోరాడండి. ఒకవేళ వారు గనక తమ వైఖరిని మానుకుని దారికివస్తే అల్లాహ్ వారి కర్మలను చూస్తాడు. | వ ఖాతిలూహుమ్ హత్తా లా తకూన ఫిత్‌నతువ్ వ యకూన ద్దీను కుల్లుహూ లిల్లాహ్. ఫ ఇని న్‌తహవ్ ఫ ఇన్నల్లాహ బిమా యఅ్‌మలూన బసీర్ (39) | وَقَاتِلُوهُمْ حَتَّىٰ لَا تَكُونَ فِتْنَةٌ وَيَكُونَ الدِّينُ كُلُّهُ لِلَّهِ ۚ فَإِنِ انتَهَوْا فَإِنَّ اللَّهَ بِمَا يَعْمَلُونَ بَصِيرٌ ﴿٣٩﴾ |
| **40** ఒకవేళ వారు(దారికి రాకుండా) తిరిగిపోతే అల్లాహ్‌యే మీ రక్షకుడని నమ్మండి. ఆయన ఉత్తమ సంరక్షకుడు, ఉత్తమ సహాయకుడూను. | వ ఇన్ తవల్లవ్ ఫఅ్‌లమూ అన్నల్లాహ మౌలాకుమ్. నిఅ్‌మల్ మౌలా వ నిఅ్‌మ న్నసీర్ (40) | وَإِن تَوَلَّوْا فَاعْلَمُوا أَنَّ اللَّهَ مَوْلَاكُمْ ۚ نِعْمَ الْمَوْلَىٰ وَنِعْمَ النَّصِيرُ ﴿٤٠﴾ |
| **41** మీరు అల్లాహ్‌ను, సత్యాసత్యాలను వేరుపరిచే రోజున,[4] అనగా రెండు సైన్యాలు మార్కొనిన రోజున మేము మా దాసునిపై అవతరింపజేసిన దానిని విశ్వసించినట్లయితే– మీకు లభించిన ఎలాంటి యుద్ధప్రాప్తి అయినాసరే, అందులోని ఐదోవంతు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు, బంధువులకు, అనాథలకు, నిరుపేదలకు, బాటసారులకు చెందుతుందని తెలుసుకోండి. అల్లాహ్‌కు ప్రతి దానిపై అధికారం ఉంది. | వఅ్‌లమూ అన్నమా గనిమ్‌తుమ్ మిన్ షైఇన్ ఫ అన్న లిల్లాహి ఖుముసహూ వలి ర్రసూలి వలి జిల్ ఖుర్‌బా వల్ యతామా వల్ మసాకీని వబ్‌ని స్సబీలి ఇన్ కున్‌తుమ్ ఆమన్‌తుమ్ బిల్లాహి వమా అన్‌జల్‌నా అలా అబ్‌దినా యౌమల్ ఫుర్‌ఖాని యౌమ ల్‌తఖల్ జమ్‌ఆన్. వల్లాహు అలా కుల్లి షైఇన్ ఖదీర్ (41) | وَاعْلَمُوا أَنَّمَا غَنِمْتُم مِّن شَيْءٍ فَأَنَّ لِلَّهِ خُمُسَهُ وَلِلرَّسُولِ وَلِذِي الْقُرْبَىٰ وَالْيَتَامَىٰ وَالْمَسَاكِينِ وَابْنِ السَّبِيلِ إِن كُنتُمْ آمَنتُم بِاللَّهِ وَمَا أَنزَلْنَا عَلَىٰ عَبْدِنَا يَوْمَ الْفُرْقَانِ يَوْمَ الْتَقَى الْجَمْعَانِ ۗ وَاللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ﴿٤١﴾ |

*3. 'తఖ్వా' (భయభక్తులు) అంటే అసలేమిటీ? దేవుడు చేయమన్నదానిని ఖచ్చితంగా చేయటం! చేయకూడదు అన్న దాని జోలికి పోకుండా జాగ్రత్తపడటం!! 'ఫుర్ఖాన్' అంటే సత్యాసత్యాలను, ధర్మాధర్మాలను స్పష్టంగా వేరుపరచే గీటురాయి అని భావం. (29వ ఆయతు)*

*4. సత్యాసత్యాలను నిర్ణయించే రోజు అంటే బద్ర్ యుద్ధం జరిగిన రోజు అని భావం. బద్ర్ యుద్ధం హిజ్రీ శకం రెండవ సంవత్సరం, రమజాన్ నెల 17వ తేదీన జరిగింది. ఇది విశ్వాసులకు – అవిశ్వాసులకు మధ్య జరిగిన ప్రప్రథమ సంగ్రామం అవటం వల్లనూ, ఈ సంగ్రామంలో అల్లాహ్ ముస్లింలకు విజయాన్ని ప్రసాదించి ఇస్లాం సత్యమని స్పష్టంగా నిరూపించటం వల్లనూ ఈ దినాన్ని నిర్ణయాత్మక దినం (యౌముల్ ఫుర్ఖాన్)గా పేర్కొనటం జరిగింది. (41వ ఆయతు)*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ... అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| **42** ఆ సమయంలో మీరు దగ్గరలో ఉన్న అంచున[5] ఉన్నారు. వారు దూరాన ఉన్న అంచున ఉన్నారు. బిడారు మాత్రం మీకు దిగువన ఉంది.[6] ఒకవేళ మీరు గనక పరస్పరం తీర్మానం చేసుకుని ఉంటే నిర్ధారిత సమయానికి అక్కడ చేరుకునే విషయంలో మీరు విభేదించుకునే వారు. కాని అల్లాహ్, ముందే నిర్ణయించబడిన ఒక పనిని చేసి తీరటానికి – నాశనమయ్యే వాడు స్పష్టమైన ఆధారంపై నాశనమవడానికీ, బ్రతికివున్నవాడు కూడా స్పష్టమైన ప్రమాణంపై బ్రతికి ఉండడానికి గాను (ఈ విధంగా వ్యూహరచన చేశాడు). నిశ్చయంగా అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ తెలిసిన వాడు. | ఇజ్ అన్(తుమ్ బిల్ ఉద్వతి ద్దున్యా వ హుమ్ బిల్ ఉద్వతిల్ కుస్వా వర్రక్బు అస్ఫల మిన్(కుమ్. వలవ్ తవాఅత్తుమ్ లఖ్తలఫ్తుమ్ ఫిల్ మీఆది వలాకిల్ లి యక్ద్వియల్లాహు అమ్రన్( కాన మఫ్ఊలా ల్లి యహ్లిక మన్ హలక అమ్ బయ్యినతివ్( వ యహ్యా మన్ హయ్య అమ్ బయ్యినహ్. వ ఇన్నల్లాహ ల సమీఉన్ అలీమ్ (42) | إِذْ أَنتُم بِالْعُدْوَةِ الدُّنْيَا وَهُم بِالْعُدْوَةِ الْقُصْوَىٰ وَالرَّكْبُ أَسْفَلَ مِنكُمْ ۚ وَلَوْ تَوَاعَدتُّمْ لَاخْتَلَفْتُمْ فِي الْمِيعَادِ ۙ وَلَٰكِن لِّيَقْضِيَ اللَّهُ أَمْرًا كَانَ مَفْعُولًا لِّيَهْلِكَ مَنْ هَلَكَ عَن بَيِّنَةٍ وَيَحْيَىٰ مَنْ حَيَّ عَن بَيِّنَةٍ ۗ وَإِنَّ اللَّهَ لَسَمِيعٌ عَلِيمٌ ﴿٤٢﴾ |
| **43** (ఓ ప్రవక్తా! ఆ సమయంలో) అల్లాహ్ నీ కలలో వారి సంఖ్యను అల్పంగాచేసి చూపించాడు. వారిని అధిక సంఖ్యలో చూపి ఉంటే, మీరు జడుసుకుని, ఈ వ్యవహారంలో మీరు పరస్పరం గొడవపడి ఉండే వారు. అయితే అల్లాహ్ (మిమ్మల్ని) కాపాడాడు. నిశ్చయంగా ఆయన గుండెల్లోని గుట్టును (సయితం) బాగా ఎరిగినవాడు. | ఇజ్ యురీకహుముల్లాహు ఫీ మనామిక కలీలా. వలౌ అరాకహుమ్ కసీరల్ ల ఫషిల్తుమ్ వల తనాజఅ్తుమ్ ఫిల్ అమ్రి వలాకిన్నల్లాహ సల్లమ్. ఇన్నహూ అలీముమ్( బి జాతి స్సుదూర్ (43) | إِذْ يُرِيكَهُمُ اللَّهُ فِي مَنَامِكَ قَلِيلًا ۖ وَلَوْ أَرَاكَهُمْ كَثِيرًا لَّفَشِلْتُمْ وَلَتَنَازَعْتُمْ فِي الْأَمْرِ وَلَٰكِنَّ اللَّهَ سَلَّمَ ۗ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ﴿٤٣﴾ |

5. అంటే మదీనా నగరానికి చేరువలో ఉన్న అంచు. కాగా; అవిశ్వాసులు దీనికి దూరాన ఉన్న మరో అంచున ఉన్నారు. (42వ ఆయతు)

6. బిడారు అంటే అబూసుఫ్యాన్ సారథ్యంలో సిరియా నుంచి మక్కానగరం వైపుకు సాగిపోతున్న వర్తకబిడారు. అసలు ఆ వర్తక బిడారును అటకాయించే లక్ష్యంతోనే ముస్లింలు బయలుదేరారు. (42వ ఆయతు)

https://teluguislam.net/quran/



ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ز ذ జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| 44 నిర్ణయించబడిన కార్యాన్ని పూర్తి చేసేందుకు మీరు పరస్పరం మార్కొన్న సమయంలో అల్లాహ్, మీ కళ్లకు వారు (శత్రువులు) కొద్ది మందిగా కనిపించేలా చేశాడు. అదే సమయంలో వారి కళ్లకు కూడా మిమ్మల్ని కొద్దిమందిగానే చూపించాడు. సమస్త వ్యవహారాలూ అల్లాహ్ వైపుకే మళ్ళించబడతాయి. | వ ఇజ్ యురీకుమూహుమ్ ఇజి ల్తకైతుమ్ ఫీ అఅ్యుని కుమ్ కలీలవ్ వ యుకల్లిలు కుమ్ ఫీ అఅ్యునిహిమ్ లి యఖ్ద్వియల్లాహు అమ్‌రన్ కాన మఫ్ఊలా. వ ఇలల్లాహి తుర్‌జఉల్ ఉమూర్ (44) | وَاِذْ يُرِيْكُمُوْهُمْ اِذِ الْتَقَيْتُمْ فِيْٓ اَعْيُنِكُمْ قَلِيْلًا وَّيُقَلِّلُكُمْ فِيْٓ اَعْيُنِهِمْ لِيَقْضِيَ اللّٰهُ اَمْرًا كَانَ مَفْعُوْلًا ؕ وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ۝٤٤ |
| 45 ఓ విశ్వాసులారా! మీరు ఏ ప్రత్యర్థి సైన్యాన్ని అయినా ఎదుర్కోవలసి వచ్చినప్పుడు నిలకడ చూపండి. అత్యధికంగా అల్లాహ్‌ను స్మరించండి. తద్వారా మీకు విజయం ప్రాప్తించవచ్చు. | యా అయ్యుహల్లజీన ఆమనూ ఇజా లకీతుమ్ ఫిఅతన్ ఫత్సుబుతూ వజ్‌కురుల్లాహ కత్సీరల్ లఅల్లకుమ్ తుఫ్‌లిహూన్ (45) | يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اِذَا لَقِيْتُمْ فِئَةً فَاثْبُتُوْا وَاذْكُرُوا اللّٰهَ كَثِيْرًا لَّعَلَّكُمْ تُفْلِحُوْنَ ۝٤٥ |
| 46 ఇంకా మీరందరూ అల్లాహ్‌కూ, ఆయన ప్రవక్తకూ విధేయులై ఉండండి. పరస్పరం గొడవ పడకండి. అలాచేస్తే (గొడవపడ్డారంటే) మీరు పిరికివారై పోతారు. మీ శక్తి సన్నగిల్లిపోతుంది. అందుకే సహన స్థయిర్యాలను పాటించండి. స్థయిర్యం కనబరచే వారికి అల్లాహ్ తోడుగా ఉంటాడు. | వ అతీఉల్లాహ వ రసూలహూ వలా తనాజఊ ఫ తఫ్‌షలూ వ తజ్‌హబ రీహుకుమ్ వస్బిరూ. ఇన్నల్లాహ మఅ స్సాబిరీన్ (46) | وَاَطِيْعُوا اللّٰهَ وَرَسُوْلَهٗ وَلَا تَنَازَعُوْا فَتَفْشَلُوْا وَتَذْهَبَ رِيْحُكُمْ وَاصْبِرُوْا ؕ اِنَّ اللّٰهَ مَعَ الصّٰبِرِيْنَ ۝٤٦ |
| 47 అహంకారాన్ని ప్రదర్శిస్తూ, ప్రజల ముందు తమ బడాయిని చాటుకుంటూ తమ ఇండ్ల నుంచి బయలుదేరిన వారి మాదిరిగా, అల్లాహ్ మార్గం నుండి ప్రజలను ఆపే వారిలాగా మీరు తయారవ | వలా తకూనూ కల్లజీన ఖరజూ మిన్ దియారిహిమ్ బత్వరవ్ వ రిఆఅన్నాసి వ యసుద్దూన అన్ సబీలిల్లాహ్. వల్లాహు | وَلَا تَكُوْنُوْا كَالَّذِيْنَ خَرَجُوْا مِنْ دِيَارِهِمْ بَطَرًا وَّرِئَآءَ النَّاسِ وَيَصُدُّوْنَ عَنْ سَبِيْلِ اللّٰهِ ؕ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఘ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఘ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూం...అగ్గూం... అన్నట్లు; గటర్ గూం... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| కండి. వారి ఆగడాలపై అల్లాహ్ పట్టు బిగించనున్నాడు. | బిమా యఅ్మలూన ముహీత్వ్. (47) | وَاللّٰهُ بِمَا يَعْمَلُوْنَ مُحِيْطٌ ﴿٤٧﴾ |
| **48** ఆ సమయంలో షైతాను వారి కార్యకలాపాలను వారికి ఎంతో రమణీయమైనవిగా చేసి చూపాడు. "ఈ రోజు మిమ్మల్ని ఓడించేవాడు జనులలో ఎవడూలేడు. నేను సయితం మీకు అండగా ఉన్నాను!" అని చెప్పాడు. కాని తీరా ఆ ఇరుపక్షాలు పరస్పరం ఎదురు పడినప్పుడు వాడు తన మడమలపై వెనుతిరిగి పోయాడు. "ఈ వ్యవహారంలో మీతో నాకెలాంటి సంబంధంలేదు. మీరు చూడనిది నేను చూస్తున్నాను. నేను అల్లాహ్‌కు భయపడుతున్నాను. అల్లాహ్ చాలా కఠినంగా శిక్షించేవాడు" అని అన్నాడు. | వ ఇజ్ జయ్యన లహుముష్ షైత్వాను అఅ్మాలహుమ్ వ ఖాల లా గాలిబ లకుముల్ యౌమ మిన న్నాసి వ ఇన్నీ జారుల్ లకుమ్. ఫ లమ్మా తరాఅతిల్ ఫిఅతాని నకస్వ అలా అఖిబైహి వ ఖాల ఇన్నీ బరీఉమ్ మిన్కుమ్ ఇన్నీ అరా మాలా తరౌన ఇన్నీ అఖాఫుల్లాహ్. వల్లాహు షదీదుల్ ఇఖాబ్ (48) | وَاِذْ زَيَّنَ لَهُمُ الشَّيْطٰنُ اَعْمَالَهُمْ وَقَالَ لَا غَالِبَ لَكُمُ الْيَوْمَ مِنَ النَّاسِ وَاِنِّيْ جَارٌ لَّكُمْ ۚ فَلَمَّا تَرَآءَتِ الْفِئَتٰنِ نَكَصَ عَلٰى عَقِبَيْهِ وَقَالَ اِنِّيْ بَرِيْٓءٌ مِّنْكُمْ اِنِّيْٓ اَرٰى مَا لَا تَرَوْنَ اِنِّيْٓ اَخَافُ اللّٰهَ ۗ وَاللّٰهُ شَدِيْدُ الْعِقَابِ ﴿٤٨﴾ |
| **49** ఆ సందర్భంగా కపటులు, హృదయాలలో రోగం ఉన్నవారు కూడా ఇలా అన్నారు: "వీళ్ళ ధర్మం వీళ్ళని మోసంలో పడవేసింది." కాని ఎవరు అల్లాహ్‌ను నమ్ముకున్నారో నిశ్చయంగా అల్లాహ్ సర్వాధిక్యుడు, వివేకవంతుడు (అని తెలుసుకోవాలి). | ఇజ్ యఖూలుల్ మునాఫిఖూన వల్లజీన ఫీ ఖులూబిహిమ్ మరద్వున్ గర్ర హాఉలాఇ దీనుహుమ్ వ మయ్ యతవక్కల్ అలల్లాహి ఫ ఇన్నల్లాహ అజీజున్ హకీమ్ (49) | اِذْ يَقُوْلُ الْمُنٰفِقُوْنَ وَالَّذِيْنَ فِيْ قُلُوْبِهِمْ مَّرَضٌ غَرَّ هٰٓؤُلَآءِ دِيْنُهُمْ ۗ وَمَنْ يَّتَوَكَّلْ عَلَى اللّٰهِ فَاِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ﴿٤٩﴾ |
| **50** (ఓ ప్రవక్తా!) దూతలు సత్యతిరస్కారుల ప్రాణాలు తీస్తూ ఉన్నప్పటి దృశ్యాన్ని నువ్వు చూడగలిగితే ఎంత బావుండు! వారు వాళ్ల ముఖాలపై, పిరుదులపై కొడుతూ ఉంటారు. | వలవ్ తరా ఇజ్ యతవఫ్ఫల్లజీన కఫరుల్ మలాఇకతు యద్రిబూన వుజూహహుమ్ వ అద్‌బారహుమ్. వ జూఖూ | وَلَوْ تَرٰىٓ اِذْ يَتَوَفَّى الَّذِيْنَ كَفَرُوا ۙ الْمَلٰٓئِكَةُ يَضْرِبُوْنَ وُجُوْهَهُمْ وَاَدْبَارَهُمْ ۚ وَذُوْقُوْا |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా స్పష్టంగా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| ఇంకా ఇలా అంటూ ఉంటారు: "ఇదిగో, దహించివేసే శిక్షను చవి చూడండి. | అజాబల్ హరీక్ (50) | عَذَابَ الْحَرِيْقِ ۝٥٠ |
| 51 "ఇది మీ చేతులు ముందుగానే చేసి పంపుకున్న పాపానికి ప్రతిఫలం. అంతేగాని అల్లాహ్ తన దాసులకు అన్యాయం చేసేవాడు కాదు." | జాలిక బిమా కద్దమత్ ఐదీకుమ్ వ అన్నల్లాహ లైస బి జ్వల్లా మిల్ లిల్ అబీద్ (51) | ذٰلِكَ بِمَا قَدَّمَتْ اَيْدِيْكُمْ وَاَنَّ اللّٰهَ لَيْسَ بِظَلَّامٍ لِّلْعَبِيْدِ ۝٥١ |
| 52 (వీళ్ల ధోరణి) ఫిరౌను అనుయాయుల, వారి పూర్వీకుల ధోరణిని పోలి ఉన్నది. వారు అల్లాహ్ ఆయతులను తిరస్కరించగా, అల్లాహ్ వారి పాపాల కారణంగా వారిని పట్టుకున్నాడు. నిస్సందేహంగా అల్లాహ్ బలవంతుడు, కఠినంగా శిక్షించే వాడూను. | క దఅ్‌బి ఆలి ఫిర్‌ఔన వల్లజీన మిన్ కబ్‌లిహిమ్. కఫరూ బి ఆయాతిల్లాహి ఫ అఖజహుము ల్లాహు బి జునూబిహిమ్. ఇన్న ల్లాహ ఖవియ్యున్ షదీదుల్ ఇకాబ్ (52) | كَدَاْبِ اٰلِ فِرْعَوْنَ ۙ وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ فَاَخَذَهُمُ اللّٰهُ بِذُنُوْبِهِمْ ؕ اِنَّ اللّٰهَ قَوِيٌّ شَدِيْدُ الْعِقَابِ ۝٥٢ |
| 53 ఇలా ఎందుకు జరుగుతుందంటే, అల్లాహ్ ఏ జాతివారికైనా అనుగ్రహాన్ని ప్రసాదించిన తర్వాత వారు స్వయంగా తమకు తామై తమ స్థితిని మార్చుకుంటేనే తప్ప అల్లాహ్ తాను ప్రసాదించిన అనుగ్రహాన్ని మార్చడు. నిశ్చయంగా అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. | జాలిక బి అన్నల్లాహ లమ్ యకు ముగయ్యిరన్ న్నిఅ్‌మతన్ అన్‌అమహా అలా ఖౌమిన్ హత్తా యుగయ్యిరూ మా బి అన్‌ఫుసిహిమ్ వ అన్నల్లాహ సమీఉన్ అలీమ్ (53) | ذٰلِكَ بِاَنَّ اللّٰهَ لَمْ يَكُ مُغَيِّرًا نِّعْمَةً اَنْعَمَهَا عَلٰى قَوْمٍ حَتّٰى يُغَيِّرُوْا مَا بِاَنْفُسِهِمْ ۙ وَاَنَّ اللّٰهَ سَمِيْعٌ عَلِيْمٌ ۝٥٣ ۙ |
| 54 (వీళ్ళ పోకడ) ఫిరౌను అనుచరుల, వారి పూర్వీకుల పోకడను పోలి ఉన్నది – వారు తమ ప్రభువు నిదర్శనాలను ధిక్కరించారు. అప్పుడు | క దఅ్‌బి ఆలి ఫిర్‌ఔన వల్లజీన మిన్ కబ్‌లిహిమ్. కజ్జబూ బి ఆయాతి రబ్బిహిమ్ ఫ అహ్‌లక్ నాహుమ్ బి జునూబిహిమ్ వ | كَدَاْبِ اٰلِ فِرْعَوْنَ ۙ وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَذَّبُوْا بِاٰيٰتِ رَبِّهِمْ فَاَهْلَكْنٰهُمْ بِذُنُوْبِهِمْ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح ఫ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ...అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| మేము వారి పాపాల కారణంగా వారిని నాశనం చేశాము. ఫిరౌనీయులను ముంచివేశాము. వారంతా దుర్మార్గులే. | అగ్రక్నా ఆల ఫిర్ఔన్. వ కుల్లున్ కానూ జ్వాలిమీన్ (54) | وَاَغۡرَقۡنَاۤ اٰلَ فِرۡعَوۡنَ‌ۚ وَكُلٌّ كَانُوۡا ظٰلِمِيۡنَ ﴿٥٤﴾ |
| **55** సత్యాన్ని తిరస్కరించి, ఎన్నటికీ దానిని విశ్వసించకుండా ఉండేవారే అల్లాహ్ దృష్టిలో అత్యంత హీనమైన జంతువులు. | ఇన్న షర్ర ద్దవాబ్బి ఇన్దల్లాహి ల్లజీన కఫరూ ఫ హుమ్ లా యుఅ్మినూన్ (55) | اِنَّ شَرَّ الدَّوَآبِّ عِنۡدَ اللّٰهِ الَّذِيۡنَ كَفَرُوۡا فَهُمۡ لَا يُؤۡمِنُوۡنَ‌ ﴿٥٥﴾ |
| **56** నువ్వు వారితో ఒప్పందం చేసుకున్నావు. అయినా వారు తమ ఒప్పందాన్ని పదే పదే ఉల్లంఘిస్తున్నారు. పైపెచ్చు ఏమాత్రం భయపడటం లేదు. | అల్లజీన ఆహత్త మిన్హుమ్ త్సుమ్మ యన్కుదూన అహ్దహుమ్ ఫీ కుల్లి మర్రతివ్ వ హుమ్ లా యత్తకూన్ (56) | اَلَّذِيۡنَ عٰهَدتَّ مِنۡهُمۡ ثُمَّ يَنۡقُضُوۡنَ عَهۡدَهُمۡ فِىۡ كُلِّ مَرَّةٍ وَّهُمۡ لَا يَتَّقُوۡنَ ﴿٥٦﴾ |
| **57** కాబట్టి యుద్ధంలో నువ్వు ఎప్పుడైనా వారిపై ఆధిక్యం పొందితే వారి వెనుక ఉన్నవారు సయితం బెంబేలెత్తి పారిపోయేలా వారిని గట్టిగా వాయించు. ఆ విధంగా నయినా వారికి బుద్ధిరావచ్చు. | ఫ ఇమ్మా తత్స్కఫన్నహుమ్ ఫిల్ హర్బి ఫ షర్రిద్ బిహిమ్ మన్ ఖల్ఫహుమ్ లఅల్లహుమ్ యజ్జక్కరూన్ (57) | فَاِمَّا تَثۡقَفَنَّهُمۡ فِى الۡحَـرۡبِ فَشَرِّدۡ بِهِمۡ مَّنۡ خَلۡفَهُمۡ لَعَلَّهُمۡ يَذَّكَّرُوۡنَ ﴿٥٧﴾ |
| **58** ఒకవేళ ఏ జాతివారైనా నమ్మక ద్రోహానికి పాల్పడవచ్చునన్న భయం నీకు కలిగితే – సరిసమానంగా – వారి ఒప్పందాన్ని వారి ముందు విసిరివెయ్యి. నమ్మక ద్రోహం చేసే వారిని అల్లాహ్ ఎంతమాత్రం ఇష్టపడడు. | వ ఇమ్మా తఖాఫన్న మిన్ కౌమిన్ ఖియానతన్ ఫమ్బిజ్ ఇలైహిమ్ అలా సవాత్. ఇన్నల్లాహ లా యుహిబ్బుల్ ఖాఇనీన్ (58) | وَاِمَّا تَخَافَنَّ مِنۡ قَوۡمٍ خِيَانَةً فَانۡۢبِذۡ اِلَيۡهِمۡ عَلٰى سَوَآءٍ‌ ؕ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الۡخَـآٮِٕنِيۡنَ ﴿٥٨﴾ |
| **59** తాము (శిక్ష నుండి తప్పించుకుని)ముందుకు సాగిపోయామని అవిశ్వాసులు ఎన్నడూ తలపోయ | వలా యహ్సబన్న ల్లజీన కఫరూ సబకూ ఇన్నహుమ్ లా | وَلَا يَحۡسَبَنَّ الَّذِيۡنَ كَفَرُوۡا |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| రాదు. ఎట్టి పరిస్థితిలోనూ వారు మమ్మల్ని అశక్తుల్ని చేయలేరు. | యుఅ్‌జిజూన్ (59) | سَبَقُوْا ۭ اِنَّهُمْ لَا يُعْجِزُوْنَ ۝59 |
| **60** మీరు వాళ్లను ఎదుర్కోవటానికి శాయశక్తులా బలాన్ని కూడగట్టు కోవటం ద్వారా, కట్టి వుంచిన గుఱ్ఱాల ద్వారా సన్నద్ధులై ఉండండి. ఈ సన్నాహాల ద్వారా మీరు అల్లాహ్ విరోధులను, మీ విరోధులను, మీకు తెలియకుండా ఉన్న – కాని అల్లాహ్‌కు మాత్రం బాగా తెలిసిన– ఇతర శత్రువులను కూడా భయ కంపితుల్ని చేయవచ్చు. అల్లాహ్ మార్గంలో మీరు వెచ్చించేదంతా మీకు పూర్తిగా తిరిగి ఇవ్వబడు తుంది. మీకెలాంటి అన్యాయమూ జరగదు. | వ అఇద్దూ లహుమ్ మస్‌తత్వ అ్తుమ్ మిన్‌ కువ్వతివ్‌ వ మిర్రిబాత్విల్ ఖైలి తుర్‌హిబూన బిహీ అదువ్వల్లాహి వ అదువ్వ కుమ్ వ ఆఖరీన మిన్‌ దూని హిమ్ లా తఅ్‌లమూనహుమ్ అల్లాహు యఅ్‌లముహుమ్ వమా తున్‌ఫికూ మిన్‌ షైఇన్‌ ఫీ సబీలిల్లాహి యువఫ్ఫ ఇలైకుమ్ వ అన్‌తుమ్ లా తుజ్వ్‌లమూన్ (60) | وَاَعِدُّوْا لَهُمْ مَّا اسْتَطَعْتُمْ مِّنْ قُوَّةٍ وَّمِنْ رِّبَاطِ الْخَيْلِ تُرْهِبُوْنَ بِهٖ عَدُوَّ اللّٰهِ وَعَدُوَّكُمْ وَاٰخَرِيْنَ مِنْ دُوْنِهِمْ ۚ لَا تَعْلَمُوْنَهُمْ ۚ اَللّٰهُ يَعْلَمُهُمْ ۭ وَمَا تُنْفِقُوْا مِنْ شَيْءٍ فِيْ سَبِيْلِ اللّٰهِ يُوَفَّ اِلَيْكُمْ وَاَنْتُمْ لَا تُظْلَمُوْنَ ۝60 |
| **61** ఒకవేళ వారు సంధివైపు మొగ్గు చూపితే (ఓ ప్రవక్తా!) నువ్వు కూడా సంధి వైపుకు మొగ్గుచూపు. అల్లాహ్‌పై భారం మోపు. నిశ్చ యంగా ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసిన వాడు. | వ ఇన్‌ జనహూ లి స్సల్‌మి ఫజ్‌నహ్ లహా వతవక్కల్ అల ల్లాహ్. ఇన్నహూ హువ స్సమీఉల్ అలీమ్ (61) | وَاِنْ جَنَحُوْا لِلسَّلْمِ فَاجْنَحْ لَهَا وَتَوَكَّلْ عَلَى اللّٰهِ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ۝61 |
| **62** ఒకవేళ వారు నిన్ను మోసగిం చదలిస్తే, నీకు అల్లాహ్ చాలు. ఆయనే తన సహాయం ద్వారానూ, విశ్వాసుల ద్వారానూ నీకు తోడ్ప డ్డాడు. | వ ఇయ్‌ యురీదూ అయ్‌ యఖ్‌దఊక ఫ ఇన్న హస్‌బక ల్లాహ్. హువల్లజీ అయ్యదక బి నస్వ్‌రిహీ వ బిల్ ముఅ్‌మినీన్ (62) | وَاِنْ يُّرِيْدُوْٓا اَنْ يَّخْدَعُوْكَ فَاِنَّ حَسْبَكَ اللّٰهُ ۭ هُوَ الَّذِيْٓ اَيَّدَكَ بِنَصْرِهٖ وَبِالْمُؤْمِنِيْنَ ۝62 |
| **63** వారి హృదయాలలో పరస్పరం ప్రేమానురాగాలను పొందుపరచి నది కూడా ఆయనే. భూమిలో వున్న | వ అల్లఫ బైన కులూబిహిమ్. లౌ అన్‌ఫక్‌త మా ఫిల్ అర్ద్వి | وَاَلَّفَ بَيْنَ قُلُوْبِهِمْ ۭ لَوْ اَنْفَقْتَ مَا فِي الْاَرْضِ جَمِيْعًا مَّآ اَلَّفْتَ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఢ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూc...అగూc... అన్నట్లు; గటర్ గూc... 'అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| సమస్తాన్నీ ఖర్చుపెట్టినా నువ్వు పరస్పరం వారి హృదయాలను కలపలేక పోయేవాడవు. అల్లాహ్‌యే వారి మనసులను కలిపాడు. నిశ్చయంగా ఆయన సర్వాధిక్యుడు, వివేచనాశీలి. | జమీఅమ్ మా అల్లఫ్‌త బైన కులూబిహిమ్ వలాకిన్నల్లాహ అల్లఫ బైనహుమ్. ఇన్నహూ అజీజున్ హకీమ్ (63) | بَيْنَ قُلُوبِهِمْ وَلَٰكِنَّ اللَّهَ أَلَّفَ بَيْنَهُمْ ۚ إِنَّهُ عَزِيزٌ حَكِيمٌ ٦٣ |
| **64** ఓ ప్రవక్తా! నీకూ, నిన్ను అనుసరించే విశ్వాసులకూ అల్లాహ్‌యే చాలు. | యా అయ్యుహన్ నబియ్యు హస్బుకల్లాహు వ మనిత్తబఅక మినల్ ముత్‌మినీన్ (64) | يَا أَيُّهَا النَّبِيُّ حَسْبُكَ اللَّهُ وَمَنِ اتَّبَعَكَ مِنَ الْمُؤْمِنِينَ ٦٤ |
| **65** ఓ ప్రవక్తా! విశ్వాసులను యుద్ధానికై ప్రేరేపించు. మీలో గనక ధైర్య స్థయిర్యాలు గలవారు ఇరవైమంది ఉంటే, వారు రెండొందల మందిని జయిస్తారు. ఒకవేళ మీలో వంద మంది ఉంటే వారు వెయ్యిమంది అవిశ్వాసులను జయిస్తారు. ఎందుకంటే వారు (అవిశ్వాసులు) అవివేకులు. | యా అయ్యుహ న్నబియ్యు హర్రిద్విల్ ముత్‌మినీన అలల్ కితాల్. ఇయ్‌c యకుమ్ మిన్‌cకుమ్ ఇష్‌రూన స్వాబిరూన యగ్‌లిబూ మిఅతైన్. వ ఇయ్‌c యకుమ్ మిన్‌cకుమ్ మిఅతుయ్‌c యగ్‌లిబూ అల్‌ఫమ్ మినల్లజీన కఫరూ బి అన్నహుమ్ కౌముల్ ల్లా యఫ్‌కహూన్ (65) | يَا أَيُّهَا النَّبِيُّ حَرِّضِ الْمُؤْمِنِينَ عَلَى الْقِتَالِ ۚ إِن يَكُن مِّنكُمْ عِشْرُونَ صَابِرُونَ يَغْلِبُوا مِائَتَيْنِ ۚ وَإِن يَكُن مِّنكُم مِّائَةٌ يَغْلِبُوا أَلْفًا مِّنَ الَّذِينَ كَفَرُوا بِأَنَّهُمْ قَوْمٌ لَّا يَفْقَهُونَ ٦٥ |
| **66** సరే, అల్లాహ్ ఇప్పుడు మీ బరువును తగ్గిస్తున్నాడు. మీలో బలహీనత ఉన్న సంగతి ఆయనకు బాగా తెలుసు. కనుక మీలో వందమంది ధైర్యస్థయిర్యాలు గలవారుంటే వారు రెండొందల మందిని ఓడిస్తారు. ఒకవేళ మీలో గనక వెయ్యి మంది ఉంటే వారు దైవాజ్ఞానుసారం రెండువేల మందిని ఓడిస్తారు. అల్లాహ్ ధైర్యస్థయిర్యాలు గలవారికి తోడుగా ఉంటాడు. | అల్‌ఆన ఖఫ్ఫఫల్లాహు అన్‌కుమ్ వ అలిమ అన్న ఫీకుమ్ ద్వఅ్‌ఫా ఫ ఇయ్‌c యకుమ్ మిన్‌cకుమ్ మిఅతున్‌c స్వాబిరతుయ్‌c యగ్‌లిబూ మిఅతైన్. వ ఇయ్‌c యకుమ్ మిన్‌కుమ్ అల్‌ఫుయ్‌c యగ్‌లిబూ అల్‌ఫైని బి ఇజ్‌నిల్లాహ్. వల్లాహు మఅ స్వాబిరీన్ (66) | الْآنَ خَفَّفَ اللَّهُ عَنكُمْ وَعَلِمَ أَنَّ فِيكُمْ ضَعْفًا ۚ فَإِن يَكُن مِّنكُم مِّائَةٌ صَابِرَةٌ يَغْلِبُوا مِائَتَيْنِ ۚ وَإِن يَكُن مِّنكُمْ أَلْفٌ يَغْلِبُوا أَلْفَيْنِ بِإِذْنِ اللَّهِ ۗ وَاللَّهُ مَعَ الصَّابِرِينَ ٦٦ |

| **55** వారి సిరి సంపదలు, సంతానం నిన్ను ఆశ్చర్యానికి లోనుచేయకూడదు. వాటి ద్వారా ప్రాపంచిక జీవితంలోనే వారిని శిక్షించాలనీ, సత్యాన్ని తిరస్కరించిన స్థితిలోనే వారి ప్రాణాలు పోవాలని అల్లాహ్ కోరుతున్నాడు. | ఫలా తుఅ్జిబ్‌క అమ్‌వాలుహుమ్ వలా అవ్‌లాదుహుమ్. ఇన్నమా యురీదుల్లాహు లి యుఅజ్జిబహుమ్ బిహా ఫిల్‌హయాతి ద్దున్‌యా వ తజ్‌హక అన్‌ఫుసుహుమ్ వ హుమ్ కాఫిరూన్ (55) | فَلَا تُعْجِبْكَ اَمْوَالُهُمْ وَلَآ اَوْلَادُهُمْ ؕ اِنَّمَا يُرِيْدُ اللّٰهُ لِيُعَذِّبَهُمْ بِهَا فِى الْحَيٰوةِ الدُّنْيَا وَتَزْهَقَ اَنْفُسُهُمْ وَهُمْ كٰفِرُوْنَ ﴿٥٥﴾ |
| **56** "మేము మీతోనే ఉన్నాము" అని వారు అల్లాహ్ మీద ఒట్టేసి మరీ చెబుతున్నారు. వాస్తవానికి వారు మీ వారుకారు. వారసలు పిరికిపందలు. | వ యహ్లిఫూన బిల్లాహి ఇన్నహుమ్ ల మిన్‌కుమ్. వమా హుమ్ మిన్‌కుమ్ వలాకిన్నహుమ్ కౌముయ్‌ యఫ్‌రకూన్ (56) | وَيَحْلِفُوْنَ بِاللّٰهِ اِنَّهُمْ لَمِنْكُمْ ؕ وَمَا هُمْ مِّنْكُمْ وَلٰكِنَّهُمْ قَوْمٌ يَّفْرَقُوْنَ ﴿٥٦﴾ |
| **57** వారికి రక్షణా స్థలంగానీ, గుహలుగానీ, తలదూర్చే చిన్న బిలంగానీ – ఏది కనిపించినా వారు దాని వైపుకు పగ్గాలు త్రెంచుకుని పారిపోతారు. | లవ్ యజిదూన మల్‌జఅన్ అవ్ మగారాతిన్ అవ్ ముద్దఖలల్ లవల్లవ్ ఇలైహి వ హుమ్ యజ్‌మహూన్ (57) | لَوْ يَجِدُوْنَ مَلْجَاً اَوْ مَغٰرٰتٍ اَوْ مُدَّخَلًا لَّوَلَّوْا اِلَيْهِ وَهُمْ يَجْمَحُوْنَ ﴿٥٧﴾ |
| **58** దానాల పంపిణీ విషయంలో నిన్ను నిందించేవారు కూడా వారిలో ఉన్నారు. అందులో నుంచి వారికి | వ మిన్‌హుమ్ మయ్‌ యల్‌మిజుక ఫి స్స్వదకాత్. ఫ ఇన్ | وَمِنْهُمْ مَّنْ يَّلْمِزُكَ فِى الصَّدَقٰتِ ۚ فَاِنْ اُعْطُوْا مِنْهَا |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| లభిస్తే సంతోషిస్తారు. లభించక పోతే వెంటనే కోపాన్ని వెళ్ళగ్రక్కు తారు. | ఉత్‌త్వూ మిన్‌హా రదూ్వ వ ఇల్లమ్ యుత్‌త్వవ్ మిన్‌హా ఇజా హుమ్ యస్‌ఖత్వూన్ (58) | رَضُوْا وَاِنْ لَّمْ يُعْطَوْا مِنْهَآ اِذَا هُمْ يَسْخَطُوْنَ ﴿٥٨﴾ |
| **59** అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఇచ్చిన దానితో తృప్తి చెంది, "మాకు అల్లాహ్ చాలు. అల్లాహ్ తన కృపతో మాకు మరింత అనుగ్రహిస్తాడు. ఆయన ప్రవక్త కూడా మాకు వొసగు తాడు. మేము మాత్రం అల్లాహ్‌పైనే ఆశలు పెట్టుకున్నాము" అని వారు చెప్పి ఉంటే (ఎంత బావుండేది)! | వలవ్ అన్నహుమ్ రదూ్వ మా ఆతాహుముల్లాహు వ రసూలుహూ వ ఖాలూ హస్‌బునల్లాహు స యుత్‌తీనల్లాహు మిన్ ఫద్వ్‌లిహీ వ రసూలుహూ ఇన్నా ఇలల్లాహి రాగిబూన్ (59) | وَلَوْ اَنَّهُمْ رَضُوْا مَآ اٰتٰىهُمُ اللّٰهُ وَرَسُوْلُهٗ ۙ وَقَالُوْا حَسْبُنَا اللّٰهُ سَيُؤْتِيْنَا اللّٰهُ مِنْ فَضْلِهٖ وَرَسُوْلُهٗٓ ۙ اِنَّآ اِلَى اللّٰهِ رٰغِبُوْنَ ﴿٥٩﴾ |
| **60** దానాలను కేవలం నిరుపేదల కొరకూ, అభాగ్యజీవుల కొరకు, వాటి వసూళ్ల కోసం నియమితులైన వారి కొరకు, హృదయాలను ఆకట్టుకో వలసి ఉన్నవారి కొరకు, మెడలను విడిపించటానికీ, రుణగ్రస్తుల కొరకూ, దైవమార్గం కొరకూ, బాటసారుల కొరకూ వెచ్చించాలి. ఇది అల్లాహ్ తరఫున నిర్ణయించ బడిన ఒక విధి. అల్లాహ్ మహాజ్ఞాని, మహావివేకి. | ఇన్నమ స్స్వదకాతు లిల్ ఫుకరాఇ వల్ మసాకీని వల్ ఆమిలీన అలైహా వల్ ముఅల్ల ఫతి ఖులూబుహుమ్ వ ఫిర్రికాబి వల్ గారిమీన వ ఫీ సబీలిల్లాహి వబ్‌ని స్సబీల్. ఫరీద్వతమ్ మినల్లాహ్. వల్లాహు అలీమున్ హకీమ్ (60) | اِنَّمَا الصَّدَقٰتُ لِلْفُقَرَآءِ وَالْمَسٰكِيْنِ وَالْعٰمِلِيْنَ عَلَيْهَا وَالْمُؤَلَّفَةِ قُلُوْبُهُمْ وَفِى الرِّقَابِ وَالْغٰرِمِيْنَ وَفِيْ سَبِيْلِ اللّٰهِ وَابْنِ السَّبِيْلِ ؕ فَرِيْضَةً مِّنَ اللّٰهِ ؕ وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿٦٠﴾ |
| **61** ప్రవక్తను బాధించేవారు కూడా వారిలో కొందరున్నారు. "ఈయన చెప్పుడు మాటలు వినేవాడు" అని వారంటున్నారు. వారికి చెప్పు: "ఆ వినేవాడు మీ మేలును కోరేవాడే. అతడు అల్లాహ్‌ను విశ్వసిస్తాడు. ముస్లింల మాటల్ని నమ్ముతాడు. మీలో విశ్వసించిన వారి యెడల | వ మిన్‌హుముల్లజీన యుఅజూన న్నబియ్యా వ యఖూలూన హువ ఉజున్. ఖుల్ ఉజును ఖైరిల్లకుమ్ యుఅ్‌మిను బిల్లాహి వయుఅ్‌మిను లిల్ ముఅ్‌మినీన వ రహ్మతుల్ లిల్లజీన ఆమనూ మిన్‌కుమ్. వల్లజీన | وَمِنْهُمُ الَّذِيْنَ يُؤْذُوْنَ النَّبِيَّ وَيَقُوْلُوْنَ هُوَ اُذُنٌ ؕ قُلْ اُذُنُ خَيْرٍ لَّكُمْ يُؤْمِنُ بِاللّٰهِ وَيُؤْمِنُ لِلْمُؤْمِنِيْنَ وَرَحْمَةٌ لِّلَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ ؕ وَالَّذِيْنَ يُؤْذُوْنَ رَسُوْلَ |

| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంధ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూఁ...అగ్హూఁ... అన్నట్లు; గ్టర్ గ్హూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| అతడు కారుణ్యమూర్తి. దైవప్రవక్త (సఅసం)ను బాధించే వారికి బాధాకరమైన శిక్ష ఖాయం." | యుత్జూన రసూలల్లాహి లహుమ్ అజాబున్ అలీమ్ (61) | اللهِ لَهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٦١﴾ |
| **62** మిమ్మల్ని సంతోషపెట్టడానికి వారు మీముందు అల్లాహ్‌పై ప్రమాణాలు చేస్తూ పోతారు. వారు విశ్వాసులే గనక అయితే వారి ఈ సంతోషపెట్టే ధోరణికి అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త అందరికంటే ఎక్కువ హక్కుదారులు. | యహ్లిఫూన బిల్లాహి లకుమ్ లి యుర్దూకుమ్. వల్లాహు వ రసూలుహూ అహక్కు అయ్ఁ యుర్దూహు ఇన్ఁ కానూ ముత్మినీన్ (62) | يَحْلِفُوْنَ بِاللهِ لَكُمْ لِيُرْضُوْكُمْ ۚ وَاللهُ وَرَسُوْلُهٗٓ اَحَقُّ اَنْ يُّرْضُوْهُ اِنْ كَانُوْا مُؤْمِنِيْنَ ﴿٦٢﴾ |
| **63** ఎవడు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను ఎదిరిస్తాడో అతని కొరకు నరకాగ్ని (కాచుకొని) ఉంటుందనీ, అందులో అతను కలకాలం ఉండవలసి వస్తుందనీ, అది ఘోర పరాభవమనీ వారికి తెలియదా? | అ లమ్ యత్లమూ అన్నహూ మయ్ఁ యుహాదిదిల్లాహ వ రసూలహూ ఫ అన్న లహూ నార జహన్నమ ఖాలిదన్ఁ ఫీహా. జాలికల్ ఖిజ్‌యుల్ అజీమ్ (63) | اَلَمْ يَعْلَمُوْٓا اَنَّهٗ مَنْ يُّحَادِدِ اللهَ وَرَسُوْلَهٗ فَاَنَّ لَهٗ نَارَ جَهَنَّمَ خَالِدًا فِيْهَا ۭ ذٰلِكَ الْخِزْيُ الْعَظِيْمُ ﴿٦٣﴾ |
| **64** తమ గుండెల్లో దాగివున్న గుట్టును రట్టుచేసే సూరా ఏదైనా (ముస్లిములపై) అవతరిస్తుందేమోనన్న భయం ఈ కపటులను అనుక్షణం వెంటాడుతూ ఉంటుంది. (ప్రవక్తా!) వారికి చెప్పు: మీరు ఎగతాళి చేస్తూనే ఉండండి. దేని గురించి మీరు భయపడుతున్నారో దాన్ని అల్లాహ్ ఎలాగూ బయటపెట్టనున్నాడు. | యహ్జరుల్ మునాఫికూన అన్ఁ తునజ్జల అలైహిమ్ సూరతున్ఁ తునబ్బిఉహుమ్ బిమా ఫీ కులూబిహిమ్. కులిస్ తహ్జిఊ. ఇన్నల్లాహ ముఖ్రిజుమ్ మా తహ్జరూన్ (64) | يَحْذَرُ الْمُنٰفِقُوْنَ اَنْ تُنَزَّلَ عَلَيْهِمْ سُوْرَةٌ تُنَبِّئُهُمْ بِمَا فِيْ قُلُوْبِهِمْ ۭ قُلِ اسْتَهْزِءُوْا ۚ اِنَّ اللهَ مُخْرِجٌ مَّا تَحْذَرُوْنَ ﴿٦٤﴾ |
| **65** (మీరు చెప్పుకుంటూ ఉన్న విషయం ఏమిటి? అని) నువ్వు వారిని అడిగితే,"అబ్బే ఏమీలేదు. | వల ఇన్ఁ సఅల్తహుమ్ ల యకూలున్న ఇన్నమా కున్నా నఖూద్దు వ నల్అబ్. కుల్ అ | وَلَىِٕنْ سَاَلْتَهُمْ لَيَقُوْلُنَّ اِنَّمَا كُنَّا نَخُوْضُ وَنَلْعَبُ ۭ قُلْ اَبِاللهِ |


Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز ذ జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై [illegible] ఆడియో సహాయం [illegible]

| | | |
|---|---|---|
| ఏదో సరదాగా, నవ్వులాటకు ఇలా చెప్పుకుంటున్నాము" అని వారంటారు. "ఏమిటీ, మీరు అల్లాహ్‌తో, ఆయన ఆయతులతో, ఆయన ప్రవక్తలతో పరిహాసమాడుతున్నారా? అని అడుగు. | బిల్లాహి వ ఆయాతిహీ వ రసూలిహీ కున్‌తుమ్ తస్‌తహ్‌జిఊన్ (65) | وَاٰيٰتِهٖ وَرَسُوْلِهٖ كُنْتُمْ تَسْتَهْزِءُوْنَ ﴿٦٥﴾ |
| 66 "మీరింక సాకులు చెప్పకండి. మీరు విశ్వసించిన తరువాత అవిశ్వాసానికి ఒడిగట్టారు. ఒకవేళ మేము మీలో కొందరిని మన్నించినా, మరికొందరిని వారి నేరాలకుగాను కఠినంగా శిక్షిస్తాము" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. | లా తఅ్‌తజిరూ ఖద్ కఫర్‌తుమ్ బఅ్‌ద ఈమానికుమ్. ఇన్నఅ్‌ఫు అన్ త్వాఇఫతిమ్ మిన్‌కుమ్ నుఅజ్జిబ్ త్వాఇఫతమ్ బి అన్నహుమ్ కానూ ముజ్‌రిమీన్(66) | لَا تَعْتَذِرُوْا قَدْ كَفَرْتُمْ بَعْدَ اِيْمَانِكُمْ ۭ اِنْ نَّعْفُ عَنْ طَاۗىِٕفَةٍ مِّنْكُمْ نُعَذِّبْ طَاۗىِٕفَةًۢ بِاَنَّهُمْ كَانُوْا مُجْرِمِيْنَ ﴿٦٦﴾ |
| 67 కపటులైన పురుషులూ, స్త్రీలూ– వారంతా ఒక్కటే. వారు చెడు విషయాల గురించి ఆజ్ఞాపించి, మంచి విషయాల నుంచి ఆపుతారు. తమ గుప్పెళ్ళను మూసి ఉంచుతారు.[11] వారు అల్లాహ్‌ను విస్మరించారు. అందుకే అల్లాహ్ కూడా వారిని విస్మరించాడు. నిశ్చయంగా కపటులే పాపాత్ములు (అవిధేయులు). | అల్ మునాఫిఖూన వల్ మునాఫిఖాతు బఅ్‌దుహుమ్ మిమ్ బఅ్‌ద్. యఅ్‌మురూన బిల్ మున్‌కరి వ యన్‌హౌన అనిల్ మఅ్‌రూఫి వ యఖ్‌బిదూన ఐదియహుమ్. నసుల్లాహ ఫ నసియహుమ్. ఇన్నల్ మునాఫిఖీన హుముల్ ఫాసిఖూన్ (67) | اَلْمُنٰفِقُوْنَ وَالْمُنٰفِقٰتُ بَعْضُهُمْ مِّنْۢ بَعْضٍ ۘ يَاْمُرُوْنَ بِالْمُنْكَرِ وَيَنْهَوْنَ عَنِ الْمَعْرُوْفِ وَيَقْبِضُوْنَ اَيْدِيَهُمْ ۭ نَسُوا اللّٰهَ فَنَسِيَهُمْ ۭ اِنَّ الْمُنٰفِقِيْنَ هُمُ الْفٰسِقُوْنَ ﴿٦٧﴾ |
| 68 కపటులైన పురుషులకూ, స్త్రీలకూ, ఇంకా అవిశ్వాసులకూ అల్లాహ్ నరకాగ్ని గురించి వాగ్దానం చేసి వున్నాడు. అందులో వారు సదా పడిఉంటారు. వారికి తగినది కూడా | వఅదల్లాహుల్ మునాఫిఖీన వల్ మునాఫిఖాతి వల్ కుఫ్ఫార నార జహన్నమ ఖాలిదీన ఫీహా. హియ హస్‌బుహుమ్. వ లఅనహుము | وَعَدَ اللّٰهُ الْمُنٰفِقِيْنَ وَالْمُنٰفِقٰتِ وَالْكُفَّارَ نَارَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ۭ هِىَ حَسْبُهُمْ ۚ وَلَعَنَهُمُ |

11. *గుప్పెళ్ళను మూసిఉంచటమంటే భావం పిసినారితనం వహించటం. (67 ఆయతు)*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ़ా | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫా అంటాము కదా! అలాగా. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ... అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| అదేను. వారిపై అల్లాహ్ యొక్క శాపం పడింది. వారి కొరకు శాశ్విత మైన శిక్ష ఉంది. | ల్లాహ్. వ లహుమ్ అజాబుమ్ ముకీమ్ (68) | اللّٰهُ ۚ وَلَهُمۡ عَذَابٌ مُّقِيۡمٌ ﴿٦٨﴾ |
| 69 (కపటులారా! చూడబోతే మీ పరిస్థితి కూడా) మీ పూర్వీకుల మాదిరిగానే ఉంది. వారు మీకన్నా బలవంతులు. మీకన్నా ఎక్కువ సిరిసంపదలు, సంతానం కలవారు. వారు తమ వంతు భాగ్యాన్ని వాడు కున్నారు, మీరు కూడా మీ వంతు భాగ్యాన్ని జుర్రుకున్నారు,[12] మీ పూర్వీకులు తమవంతు భాగ్యాన్ని జుర్రుకున్నట్లు. వారి మాదిరిగానే మీరు కూడా వేళాకోళపు వాదనల్లో పడ్డారు. వారి కర్మలు ప్రపంచం లోనూ, పరలోకంలోనూ వృధా అయిపోయాయి. నష్టానికి గురైన వారంటే వీరే. | కల్లజీన మిన్ కబ్లికుమ్ కానూ అషద్ద మిన్కుమ్ కువ్వ తవ్ వ అక్సర అమ్వాలవ్ వ అవ్లాదా. ఫస్తమ్తఊ బి ఖలాకిహిమ్ ఫస్తమ్తఅ్తుమ్ బి ఖలాకికుమ్ కమ స్తమ్తఅ ల్లజీన మిన్ కబ్లికుమ్ బి ఖలాకిహిమ్ వ ఖుద్తుమ్ కల్లజీ ఖాదూ. ఉలాఇక హబితత్ అఅ్మాలుహుమ్ ఫి ద్దున్యా వల్ ఆఖిరహ్. వ ఉలాఇక హుముల్ ఖాసిరూన్ (69) | كَالَّذِيۡنَ مِنۡ قَبۡلِكُمۡ كَانُوۡۤا اَشَدَّ مِنۡكُمۡ قُوَّةً وَّاَكۡثَرَ اَمۡوَالًا وَّاَوۡلَادًا ؕ فَاسۡتَمۡتَعُوۡا بِخَلَاقِهِمۡ فَاسۡتَمۡتَعۡتُمۡ بِخَلَاقِكُمۡ كَمَا اسۡتَمۡتَعَ الَّذِيۡنَ مِنۡ قَبۡلِكُمۡ بِخَلَاقِهِمۡ وَخُضۡتُمۡ كَالَّذِىۡ خَاضُوۡا ؕ اُولٰٓـئِكَ حَبِطَتۡ اَعۡمَالُهُمۡ فِى الدُّنۡيَا وَالۡاٰخِرَةِ ۚ وَاُولٰٓـئِكَ هُمُ الۡخٰسِرُوۡنَ ﴿٦٩﴾ |
| 70 ఏమిటీ, వారికి తమ పూర్వీకు లైన నూహ్ జాతివారి, ఆద్ సమూద్ జాతివారి, ఇబ్రాహీమ్ జాతివారి, మద్యన్వారి, తలక్రిందులుగా చేయబడిన బస్తీలవారి సమాచారం అందలేదా? వారివద్దకు వారి ప్రవ క్తలు నిదర్శనాలను తీసుకువచ్చారు. అల్లాహ్ వారికెలాంటి అన్యాయం చేయలేదు. వారు తమ స్వయానికి తామే అన్యాయం చేసుకున్నారు. | అ లమ్ యఅ్తిహిమ్ నబఉల్లజీన మిన్ కబ్లిహిమ్ కౌమి నూహివ్ వ ఆదివ్ వ సమూద వ కౌమి ఇబ్రాహీమ వ అస్హాబి మద్యన వల్ ముఅ్తఫికాత్. అతత్హుమ్ రుసులుహుమ్ బిల్ బయ్యినాత్. ఫమా కానల్లాహు లి యజ్లిమ హుమ్ వలాకిన్ కానూ అన్ఫుసహుమ్ యజ్లిమూన్ (70) | اَلَمۡ يَاۡتِهِمۡ نَبَاُ الَّذِيۡنَ مِنۡ قَبۡلِهِمۡ قَوۡمِ نُوۡحٍ وَّعَادٍ وَّثَمُوۡدَ ۙ وَقَوۡمِ اِبۡرٰهِيۡمَ وَاَصۡحٰبِ مَدۡيَنَ وَالۡمُؤۡتَفِكٰتِ ؕ اَتَتۡهُمۡ رُسُلُهُمۡ بِالۡبَيِّنٰتِ ۚ فَمَا كَانَ اللّٰهُ لِيَظۡلِمَهُمۡ وَلٰـكِنۡ كَانُوۡۤا اَنۡفُسَهُمۡ يَظۡلِمُوۡنَ ﴿٧٠﴾ |

*12. పూర్వీకులు ప్రాపంచిక ప్రయోజనాలను కొంతకాలం పాటు జుర్రుకున్నట్లే మీరు కూడా మీ వంతు భోగభాగ్యాలను జుర్రుకోండి. ఎట్టకేలకు వారికి పట్టిన గతే మీకూ పట్టబోతోంది. (69వ ఆయతు)*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 71 విశ్వాసులైన పురుషులూ, విశ్వాసులైన స్త్రీలూ – వారంతా ఒండొకరికి మిత్రులుగా (సహాయకులుగా, చేదోడువాదోడుగా) ఉంటారు. వారు మంచిని గురించి ఆజ్ఞాపిస్తారు. చెడుల నుంచి వారిస్తారు. నమాజులను నెలకొల్పుతారు, జకాత్‌ను చెల్లిస్తారు. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయులై ఉంటారు. అల్లాహ్ అతి త్వరలో తన కారుణ్యాన్ని కురిపించేది వీరిపైనే. నిస్సందేహంగా అల్లాహ్ సర్వాధిక్యుడు, వివేచనాశీలి. | వల్ ముఅ్‌మినూన వల్ ముఅ్‌మినాతు బఅ్‌దుహుమ్ అవ్‌లియాఉ బఅ్‌ద్. యఅ్‌మురూన బిల్ మఅ్‌రూఫి వ యన్‌హౌన అనిల్ మున్‌కరి వ యుకీమూన స్సలాత వ యుఅ్‌తూన జ్జకాత వ యుతీఊనల్లాహ వ రసూలహ్. ఉలాఇక స యర్‌హము హుముల్లాహ్. ఇన్నల్లాహ అజీజున్ హకీమ్ (71) | وَالْمُؤْمِنُوْنَ وَالْمُؤْمِنٰتُ بَعْضُهُمْ اَوْلِيَآءُ بَعْضٍ ۘ يَاْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَيَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ وَيُقِيْمُوْنَ الصَّلٰوةَ وَيُؤْتُوْنَ الزَّكٰوةَ وَيُطِيْعُوْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ ؕ اُولٰٓئِكَ سَيَرْحَمُهُمُ اللّٰهُ ؕ اِنَّ اللّٰهَ عَزِيْزٌ حَكِيْمٌ ﴿۷۱﴾ |
| 72 విశ్వసించిన ఇలాంటి స్త్రీ పురుషులకు, క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలను ప్రసాదిస్తానని అల్లాహ్ వాగ్దానం చేశాడు. అక్కడ వారు కలకాలం ఉంటారు. శాశ్వతంగా ఉండే స్వర్గవనాలలో పరిశుభ్రమైన మేడలు వారి కొరకు ఉంటాయి. వీటన్నింటికన్నా గొప్పదైన అల్లాహ్ ప్రసన్నత వారికి లభిస్తుంది. గొప్ప సాఫల్యం అంటే ఇదే. | వఅదల్లాహుల్ ముఅ్‌మినీన వల్ ముఅ్‌మినాతి జన్నాతిన్ తజ్‌రీ మిన్ తహ్‌తిహల్ అన్‌హారు ఖాలిదీన ఫీహా వ మసాకిన త్వయ్యిబతన్ ఫీ జన్నాతి అద్‌న్. వ రిద్వానుమ్ మినల్లాహి అక్‌బర్. జాలిక హువల్ ఫౌజుల్ అజీమ్ (72) | وَعَدَ اللّٰهُ الْمُؤْمِنِيْنَ وَالْمُؤْمِنٰتِ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا وَمَسٰكِنَ طَيِّبَةً فِيْ جَنّٰتِ عَدْنٍ ؕ وَرِضْوَانٌ مِّنَ اللّٰهِ اَكْبَرُ ؕ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿۷۲﴾ |
| 73 ఓ ప్రవక్తా! అవిశ్వాసులతో, కపటులతో పోరాడుతూ ఉండు. వారి పాలిట కఠినంగా ప్రవర్తించు. వారి అసలు నివాసస్థలం నరకమే. అది అత్యంత చెడ్డ స్థలం. | యా అయ్యుహ న్నబియ్యు జాహిదిల్ కుఫ్ఫార వల్ మునాఫికీన వగ్‌లుజ్వ్ అలైహిమ్. వ మఅ్‌వా హుమ్ జహన్నమ్. వ బిఅ్‌సల్ మస్వీర్ (73) | يٰٓاَيُّهَا النَّبِيُّ جَاهِدِ الْكُفَّارَ وَالْمُنٰفِقِيْنَ وَاغْلُظْ عَلَيْهِمْ ؕ وَمَاْوٰىهُمْ جَهَنَّمُ ؕ وَبِئْسَ الْمَصِيْرُ ﴿۷۳﴾ |

https://teluguislam.net/quran/

ح హ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఢ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

ف ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

**74** "మేమలా చెప్పలేద"ని వారు ప్రమాణాలు చేసి చెబుతున్నారు. యదార్థానికి అవిశ్వాస వాక్కు వారి నోట వెలువడింది. ఇస్లాంను స్వీకరించిన తరువాత వారు కుఫ్రుకు (తిరస్కారానికి) ఒడిగట్టారు. వారు చేయలేకపోయిన దానిని గురించి కూడా నిశ్చయించుకున్నారు. అల్లాహ్, ఆయన ప్రవక్త (సఅసం) తమ చలువతో వారిని సంపన్నులుగా చేసినందుకే వారు ఈ విధంగా ప్రతీకారం తీర్చుకుంటున్నారు. వారు ఇప్పటికైనా పశ్చాత్తాపం చెందితే అది వారి కొరకు శ్రేయస్కరం అవుతుంది. ఒకవేళ వారు ముఖం త్రిప్పుకున్నట్లయితే ప్రపంచంలోనూ,పరలోకంలోనూ అల్లాహ్ వారికి వ్యధాభరితమైన శిక్షకు గురి చేస్తాడు. భూ మండలంలో వారిని సమర్థించేవాడు, సహాయపడే వాడెవడూ ఉండడు.

యహ్లిఫూన బిల్లాహి మా ఖాలూ వ లఖద్ ఖాలూ కలిమతల్ కుఫ్రి వ కఫరూ బఅ్ద ఇస్లామిహిమ్ వ హమ్మూ బిమా లమ్ యనాలూ. వమా నఖమూ ఇల్లా అన్ అగ్నాహుముల్లాహు వ రసూలుహూ మిన్ ఫద్విలిహ్. ఫ ఇయ్ యతూబూ యకు ఖైర ల్లహుమ్. వ ఇయ్ యతవల్లవ్ యుఅజ్జిబ్హుముల్లాహు అజాబన్ అలీమన్ ఫిద్దున్యా వల్ ఆఖిరహ్. వమా లహుమ్ ఫిల్ అర్ద్వి మిన్ వలియ్యివ్ వలా నస్వీర్ (74)

يَحْلِفُونَ بِاللَّهِ مَا قَالُوا وَلَقَدْ
قَالُوا كَلِمَةَ الْكُفْرِ وَكَفَرُوا بَعْدَ
إِسْلَامِهِمْ وَهَمُّوا بِمَا لَمْ
يَنَالُوا ۚ وَمَا نَقَمُوا إِلَّا أَنْ
أَغْنَاهُمُ اللَّهُ وَرَسُولُهُ مِنْ
فَضْلِهِ ۚ فَإِنْ يَتُوبُوا يَكُ خَيْرًا
لَهُمْ ۖ وَإِنْ يَتَوَلَّوْا يُعَذِّبْهُمُ اللَّهُ
عَذَابًا أَلِيمًا فِي الدُّنْيَا
وَالْآخِرَةِ ۚ وَمَا لَهُمْ فِي الْأَرْضِ
مِنْ وَلِيٍّ وَلَا نَصِيرٍ ﴿٧٤﴾

**75** "ఒకవేళ అల్లాహ్ తన కృపతో మాకు సంపదను వొసగినట్లయితే మేము తప్పకుండా దానధర్మాలు చేసి, సద్వర్తనుల్లో చేరతాము" అని అల్లాహ్‌తో వాగ్దానం చేసినవారు కూడా వారిలో ఉన్నారు.

వ మిన్హుమ్ మన్ ఆహదల్లాహ లఇన్ ఆతానా మిన్ ఫద్విలిహీ ల నస్సద్దఖన్న వల నకూనన్న మిన స్సాలిహీన్ (75)

وَمِنْهُمْ مَنْ عَاهَدَ اللَّهَ لَئِنْ آتَانَا
مِنْ فَضْلِهِ لَنَصَّدَّقَنَّ وَلَنَكُونَنَّ
مِنَ الصَّالِحِينَ ﴿٧٥﴾

**76** కాని అల్లాహ్ తన కృపతో వారికి కలిమిని ప్రసాదించగా, వారు అందులో పిసినారితనం ప్రదర్శించ

ఫ లమ్మా ఆతాహుమ్ మిన్ ఫద్విలిహీ బఖిలూ బిహీ వ

فَلَمَّا آتَاهُمْ مِنْ فَضْلِهِ بَخِلُوا بِهِ
وَتَوَلَّوْا وَهُمْ مُعْرِضُونَ ﴿٧٦﴾

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| సాగారు. మాటను దాట వేస్తూ, ముఖం చాటేశారు. | తవల్లవ్ వ హుమ్ ముఅ్‌రిద్వూన్ (76) | |
| 77 ఫలితం ఏమయిందంటే, అల్లాహ్‌తో చేసిన వాగ్దానానికి విరుద్ధంగా ప్రవర్తించిన కారణంగానూ, అబద్ధాలు చెబుతూ ఉన్నందుకుగానూ అల్లాహ్ వారి హృదయాలలో కాపట్యాన్ని ఉంచాడు. అల్లాహ్‌ను కలుసుకునే రోజు వరకూ అది వారిలో ఉంటుంది. | ఫ అఅ్‌ఖబహుమ్ నిఫాఖన్ ఫీ ఖులూబిహిమ్ ఇలా యౌమి యల్‌ఖౌనహూ బిమా అఖ్‌లఫుల్లాహ మా వఅదూహు వ బిమా కానూ యక్‌జిబూన్ (77) | فَأَعْقَبَهُمْ نِفَاقًا فِي قُلُوبِهِمْ إِلَىٰ يَوْمِ يَلْقَوْنَهُ بِمَا أَخْلَفُوا اللَّهَ مَا وَعَدُوهُ وَبِمَا كَانُوا يَكْذِبُونَ ﴿٧٧﴾ |
| 78 ఏమిటీ, తమ లోగుట్టు గురించి, తమ గుసగుసల గురించి అల్లాహ్‌కు అంతా తెలుసుననీ, అల్లాహ్ అగోచర విషయాలన్నింటినీ ఎరిగినవాడనీ వారికి తెలియదా? | అ లమ్ యఅ్‌లమూ అన్నల్లాహ యఅ్‌లము సిర్రహుమ్ వ నజ్‌వాహుమ్ వ అన్నల్లాహ అల్లాముల్ గుయూబ్ (78) | أَلَمْ يَعْلَمُوا أَنَّ اللَّهَ يَعْلَمُ سِرَّهُمْ وَنَجْوَاهُمْ وَأَنَّ اللَّهَ عَلَّامُ الْغُيُوبِ ﴿٧٨﴾ |
| 79 విశాల మనసుతో దానధర్మాలు చేసే విశ్వాసులను నిందించేవారిని, (అల్లాహ్ మార్గంలో ఇచ్చేందుకు) తాము చెమటోడ్చి సంపాదించినది తప్ప మరేదీ తమ వద్ద లేని వారిని అవహేళన చేస్తూ మాట్లాడేవారిని అల్లాహ్ కూడా ఆటపట్టిస్తాడు. వారి కోసం వ్యధాభరిత మైన శిక్ష ఉంది. | అల్లజీన యల్‌మిజూనల్ ముత్తవ్వి ఈన మినల్ ముఅ్‌మినీన ఫి స్సదఖాతి వల్లజీన లా యజిదూన ఇల్లా జుహ్‌దహుమ్ ఫ యస్‌ఖరూన మిన్‌హుమ్. సఖిరల్లాహు మిన్‌హుమ్. వ లహుమ్ అజాబున్ అలీమ్ (79) | الَّذِينَ يَلْمِزُونَ الْمُطَّوِّعِينَ مِنَ الْمُؤْمِنِينَ فِي الصَّدَقَاتِ وَالَّذِينَ لَا يَجِدُونَ إِلَّا جُهْدَهُمْ فَيَسْخَرُونَ مِنْهُمْ ۙ سَخِرَ اللَّهُ مِنْهُمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٧٩﴾ |
| 80 (ఓ ప్రవక్తా!) వారి మన్నింపు కోసం నీవు వేడుకున్నా, వేడుకోకపోయినా ఒక్కటే. ఒకవేళ నువ్వు డెబ్భైసార్లు వారి మన్నింపు కోసం వేడుకున్నాసరే అల్లాహ్ క్షమించడు గాక క్షమించడు. ఎందుకంటే, వారు | ఇస్‌తగ్‌ఫిర్ లహుమ్ అవ్ లా తస్‌తగ్‌ఫిర్ లహుమ్. ఇన్ తస్‌తగ్‌ఫిర్ లహుమ్ సబ్ ఈన మర్రతన్ ఫ లయ్ యగ్‌ఫిరల్లాహు లహుమ్. జాలిక బి అన్న | اسْتَغْفِرْ لَهُمْ أَوْ لَا تَسْتَغْفِرْ لَهُمْ ۚ إِنْ تَسْتَغْفِرْ لَهُمْ سَبْعِينَ مَرَّةً فَلَنْ يَغْفِرَ اللَّهُ لَهُمْ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ كَفَرُوا بِاللَّهِ |

Shanti Margam Publications, Hyd \| Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| అల్లాహ్ పట్లా, ఆయన ప్రవక్త పట్లా తిరస్కార వైఖరిని అవలంబించారు. ఇటువంటి అవిధేయులకు అల్లాహ్ సన్మార్గం చూపడు. | హుమ్ కఫరూ బిల్లాహి వ రసూలిహ్. వల్లాహు లా యహ్ దిల్ ఖౌమల్ ఫాసిఖీన్ (80) | وَرَسُوْلِهٖ ۭ وَاللّٰهُ لَا يَهْدِي الْقَوْمَ الْفٰسِقِيْنَ ۸۰ |
| 81 వెనుక ఉండిపోయినవారు, దైవ ప్రవక్త (సఅసం) వెళ్ళిన తరువాత, తాము ఆ విధంగా (ఇంట్లో) ఉండి పోయినందుకు సంబరపడ్డారు. దైవమార్గంలో తమ ధన ప్రాణాలొడ్డి పోరాడటం వారికి బొత్తిగా ఇష్టం లేదు. పైపెచ్చు "ఇంత తీవ్రమైన ఎండవేడిలో బయలుదేరకండి" అని అన్నారు. (ఓ ప్రవక్తా!) "నరకాగ్ని ఇంతకన్నా ఎక్కువ వేడిగా ఉంటుంది" అని వారికి చెప్పు. ఆ సంగతిని వారు గ్రహిస్తే ఎంత బావుండు! | ఫరిహల్ ముఖల్లఫూన బి మఖ్ అదిహిమ్ ఖిలాఫ రసూలిల్లాహి వ కరిహూ అయ్ఁ యుజాహిదూ బి అమ్వాలిహిమ్ వ అన్ఁఫుసి హిమ్ ఫీ సబీలిల్లాహి వ ఖాలూ లా తన్ఁఫిరూ ఫిల్ హర్ర్. ఖుల్ నారు జహన్నమ అషద్దు హర్రా. లౌ కానూ యఫ్ఖహూన్ (81) | فَرِحَ الْمُخَلَّفُوْنَ بِمَقْعَدِهِمْ خِلٰفَ رَسُوْلِ اللّٰهِ وَكَرِهُوْٓا اَنْ يُّجَاهِدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ فِيْ سَبِيْلِ اللّٰهِ وَقَالُوْا لَا تَنْفِرُوْا فِي الْحَرِّ ۭ قُلْ نَارُ جَهَنَّمَ اَشَدُّ حَرًّا ۭ لَوْ كَانُوْا يَفْقَهُوْنَ ۸۱ |
| 82 కాబట్టి ఇప్పుడు వారు తమ నిర్వాకానికి (లభించే) ప్రతిఫలంపై బహుకొద్దిగా నవ్వాలి, చాలా ఎక్కువగా ఏడ్వాలి. | ఫల్ యద్హకూ ఖలీలవ్ఁ వల్ యబ్కూ కసీరా. జజాఅమ్ఁ బిమా కానూ యక్సిబూన్ (82) | فَلْيَضْحَكُوْا قَلِيْلًا وَّلْيَبْكُوْا كَثِيْرًا ۚ جَزَاۗءًۢ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ۸۲ |
| 83 ఒకవేళ అల్లాహ్ నిన్ను వారిలోని ఏ వర్గం[13] వద్దకైనా తిరిగి తీసుకు వెళితే, అప్పుడు వారు నీ వద్దకు వచ్చి, యుద్ధ మైదానానికి రావటానికి నీ అనుమతి గనక అడిగితే, "ఇక మీరు ఎట్టి పరిస్థితుల్లోనూ నాతో కలసి రాలేరు. నాతో కలసి | ఫ ఇర్రజఅకల్లాహు ఇలా తాఇఫ తిమ్ మిన్హుమ్ ఫస్తఅజనూక లిల్ ఖురూజి ఫఖుల్లన్ఁ తఖ్రు జూ మఇయ అబదవ్ఁ వ లన్ఁ తుఖాతిలూ మఇయ అదువ్వా. ఇన్నకుమ్ రదీతుమ్ బిల్ | فَاِنْ رَّجَعَكَ اللّٰهُ اِلٰى طَاۗىِٕفَةٍ مِّنْهُمْ فَاسْتَاْذَنُوْكَ لِلْخُرُوْجِ فَقُلْ لَّنْ تَخْرُجُوْا مَعِيَ اَبَدًا وَّلَنْ تُقَاتِلُوْا مَعِيَ عَدُوًّا ۭ اِنَّكُمْ |

13. అంటే కపటుల వర్గం అని భావం. (83వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| శత్రువులతో పోరాడనూ లేరు. మీరు తొలిసారే కూర్చుని ఉండటానికి ఇష్టపడ్డారు. కాబట్టి మీరు ఇప్పుడు కూడా వెనుక ఉండిపోయే వారిలోనే కూర్చుని ఉండండి" అని చెప్పెయ్యి. | కుఊది అవ్వల మర్రతిన్ ఫక్ ఉదూ మఅల్ ఖాలిఫీన్ (83) | رَضِيْتُمْ بِالْقُعُوْدِ اَوَّلَ مَرَّةٍ فَاقْعُدُوْا مَعَ الْخٰلِفِيْنَ ۝٨٣ |
| 84 వారిలో ఎవడైనా చస్తే నువ్వు వాడి అంత్యక్రియల నమాజు కూడా ఎన్నటికీ చేయకు. వాడి సమాధివద్ద కూడా నిలబడకు. వారు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను తిరస్కరించిన వారు. వారు చచ్చేవరకూ దుష్టులుగా, అవిధేయులుగానే ఉన్నారు. | వలా తుస్వల్లి అలా అహదిమ్ మిన్‌హుమ్ మాత అబదవ్ వలా తకుమ్ అలా కబ్‌రిహ్. ఇన్నహుమ్ కఫరూ బిల్లాహి వ రసూలిహీ వ మాతూ వ హుమ్ ఫాసికూన్ (84) | وَلَا تُصَلِّ عَلٰٓى اَحَدٍ مِّنْهُمْ مَّاتَ اَبَدًا وَّلَا تَقُمْ عَلٰى قَبْرِهٖ ۭ اِنَّهُمْ كَفَرُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَمَاتُوْا وَهُمْ فٰسِقُوْنَ ۝٨٤ |
| 85 వారి ఆస్తిపాస్తులను, సంతానాన్ని చూసి నువ్వు ఆశ్చర్యపోకూడదు. వారిని ఈ వస్తువుల ద్వారా ఇహలోకంలోనే శిక్షించాలనీ, ప్రాణాలు పోయేదాకా వారు అవిశ్వాసులుగానే ఉండాలనీ అల్లాహ్ కోరుతున్నాడు. | వలా తుత్‌జిబ్‌క అమ్‌వాలుహుమ్ వ అవ్‌లాదుహుమ్. ఇన్నమా యురీదుల్లాహు అయ్ యుఅజ్జిబహుమ్ బిహా ఫిద్దున్‌యా వ తజ్‌హక అన్‌ఫుసుహుమ్ వ హుమ్ కాఫిరూన్ (85) | وَلَا تُعْجِبْكَ اَمْوَالُهُمْ وَاَوْلَادُهُمْ ۭ اِنَّمَا يُرِيْدُ اللّٰهُ اَنْ يُّعَذِّبَهُمْ بِهَا فِي الدُّنْيَا وَتَزْهَقَ اَنْفُسُهُمْ وَهُمْ كٰفِرُوْنَ ۝٨٥ |
| 86 "అల్లాహ్‌ను విశ్వసించండి, ఆయన ప్రవక్తతో కలసి పోరాడండి" అని ఆజ్ఞాపించే సూరా అవతరింపజేయబడినప్పుడు వారిలోని శ్రీమంతుల వర్గం ఒకటి, నీ దగ్గరకు వచ్చి, "మమ్మల్ని కూర్చుని ఉండే వారితోపాటే ఉండనివ్వండి" అంటూ అనుమతి కోరుతుంది.[14] | వ ఇజా ఉన్‌జిలత్ సూరతున్ అన్ ఆమినూ బిల్లాహి వ జాహిదూ మఅ రసూలిహి స్తఅ్‌జనక ఉలు త్త్వాలి మిన్‌హుమ్ వ కాలూ జర్‌నా నకుమ్ మఅల్ కాఇదీన్ (86) | وَاِذَآ اُنْزِلَتْ سُوْرَةٌ اَنْ اٰمِنُوْا بِاللّٰهِ وَجَاهِدُوْا مَعَ رَسُوْلِهِ اسْتَاْذَنَكَ اُولُوا الطَّوْلِ مِنْهُمْ وَقَالُوْا ذَرْنَا نَكُنْ مَّعَ الْقٰعِدِيْنَ ۝٨٦ |

*14. కుంటిసాకులు చెప్పి, వంటింటి కుందేళ్ళతో కలిసి కూర్చోదలచిన కపటుల గురించి చెప్పబడిన మాటలివి.*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح హ – పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

ق క – కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ ఖ – 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ – ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ – Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| **87** వారు ఇండ్లల్లో ఉండే ఆడవారి వెంట ఉండటానికే ఇష్టపడ్డారు. వారి హృదయాలపై ముద్ర వేయ బడింది. కాబట్టి ఇప్పుడు ఏ విష యమూ వారికి అర్థంకాదు. | రద్వూ బి అయ్ యకూనూ మఅల్ ఖవాలిఫి వ త్వుబిఅ అలా కులూబిహిమ్ ఫ హుమ్ లా యఫ్కహూన్ (87) | رَضُوا بِاَنْ يَّكُوْنُوْا مَعَ الْخَوَالِفِ وَطُبِعَ عَلٰى قُلُوْبِهِمْ فَهُمْ لَا يَفْقَهُوْنَ ﴿٨٧﴾ |
| **88** కాని స్వయంగా ప్రవక్తనూ, ఆయనతోపాటు విశ్వసించిన వారినీ చూడండి; వారు తమ ధనప్రాణా లతో దైవమార్గంలో పోరాడుతు న్నారు. కాబట్టి మేళ్లు గలవారు వీరే. సాఫల్యభాగ్యం పొందేవారు కూడా వీరే. | లాకిని ర్రసూలు వల్లజీన ఆమనూ మఅహూ జాహదూ బి అమ్వాలిహిమ్ వ అన్ఫుసి హిమ్. వ ఉలాఇక లహుముల్ ఖైరాతు వ ఉలాఇక హుముల్ ముఫ్లిహూన్ (88) | لٰكِنِ الرَّسُوْلُ وَالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ جٰهَدُوْا بِاَمْوَالِهِمْ وَاَنْفُسِهِمْ ؕ وَاُولٰٓئِكَ لَهُمُ الْخَيْرٰتُ ۚ وَاُولٰٓئِكَ هُمُ الْمُفْلِحُوْنَ ﴿٨٨﴾ |
| **89** వీరి కోసమే అల్లాహ్, క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనా లను సిద్ధం చేసి ఉంచాడు. వాటిలో వారు శాశ్వతంగా ఉంటారు. గొప్ప విజయ భాగ్యం అంటే ఇదే. | అఅద్దల్లాహు లహుమ్ జన్నాతిన్ తజ్రీ మిన్ తహ్ తిహల్ అన్హారు ఖాలిదీన ఫీహా జాలికల్ ఫౌజుల్ అజీమ్ (89) | اَعَدَّ اللّٰهُ لَهُمْ جَنّٰتٍ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا ؕ ذٰلِكَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿٨٩﴾ |
| **90** పల్లెవాసుల్లోని సాకులు చెప్పే వాళ్లు కూడా తమకు (యుద్ధం నుంచి) సెలవు ఇవ్వమని కోరుతూ వచ్చారు. అల్లాహ్‌తోనూ, ఆయన ప్రవక్తతోనూ అబద్ధాలాడినవారు ఎలాగూ కూర్చునే ఉండిపోయారు. వారిలో అవిశ్వాస పోకడను ప్రద ర్శించిన వారికి బాధాకరమైన శిక్ష తప్పదు. | వ జాఅల్ ముఅజ్జిరూన మినల్ అఅ్రాబి లి యుఅ్జన లహుమ్ వ కఅద ల్లజీన కజబుల్లాహ వ రసూలహ్. స యుస్వీబుల్లజీన కఫరూ మిన్హుమ్ అజాబున్ అలీమ్ (90) | وَجَآءَ الْمُعَذِّرُوْنَ مِنَ الْاَعْرَابِ لِيُؤْذَنَ لَهُمْ وَقَعَدَ الَّذِيْنَ كَذَبُوا اللّٰهَ وَرَسُوْلَهٗ ؕ سَيُصِيْبُ الَّذِيْنَ كَفَرُوْا مِنْهُمْ عَذَابٌ اَلِيْمٌ ﴿٩٠﴾ |
| **91** బలహీనులపై, రోగపీడితులపై, ఖర్చు పెట్టడానికి తమ వద్ద ఏమీలేని వారిపై– ఏ దోషమూ లేదు. అయితే | లైస అల ద్దుఅఫాఇ వలా అలల్ మర్దా వలా అలల్లజీన | لَيْسَ عَلَى الضُّعَفَآءِ وَلَا عَلَى الْمَرْضٰى وَلَا عَلَى الَّذِيْنَ لَا يَجِدُوْنَ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ॒ | అ॒ ఇ॒ ఈ॒ ఉ॒ ఊ॒ = మామూలు ‘అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ’ లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | ‘త’కు – ‘స’కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ॒ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

ఆరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| వారు అల్లాహ్‌పట్ల, ఆయన ప్రవక్త పట్ల శ్రేయోభిలాషులై ఉండాలి. అలాంటి సజ్జనులపై ఆరోపణలకు ఏ ఆస్కారమూ లేదు. అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, కరుణించేవాడూను. | లా యజిదూన మా యున్‌ఫికూన హరజున్ ఇజా నస్వహూ లిల్లాహి వ రసూలిహీ. మా అలల్ ముహ్‌సినీన మిన్ సబీల్. వల్లాహు గఫూరు ర్రహీమ్ (91) | مَا يُنْفِقُونَ حَرَجٌ إِذَا نَصَحُوا لِلَّهِ وَرَسُولِهِ ۚ مَا عَلَى الْمُحْسِنِينَ مِنْ سَبِيلٍ ۚ وَاللَّهُ غَفُورٌ رَحِيمٌ ﴿٩١﴾ |
| 92 నీ వద్దకు వచ్చి, తమకు వాహనాలు సమకూర్చమని విన్నవించుకునే వారిపై కూడా ఎలాంటి ఆక్షేపణలకు ఆస్కారం లేదు. “మీకు ఇవ్వటానికి నా వద్ద ఏ వాహనమూ లేదు” అని నువ్వు వారికి చెప్పినప్పుడు వారు దుఃఖవదనులౌతారు. వారి కళ్లల్లో నుంచి కన్నీరు ఉబికి వస్తుండగా (క్లిష్ట పరిస్థితిలో) ఖర్చు పెట్టడానికి తమ వద్ద ఏమీ లేనందుకు వారు విలపిస్తూ తిరిగి వెళ్ళిపోతారు. | వలా అలల్లజీన ఇజా మా అతౌక లి తహ్‌మిలహుమ్ ఖుల్‌త లా అజిదు మా అహ్‌మిలుకుమ్ అలైహి తవల్లవ్ వ అఅ్‌యునుహుమ్ తఫీద్వు మిన ద్దమ్ఇ హజనన్ అల్లా యజిదూ మా యున్‌ఫికూన్ (92) | وَلَا عَلَى الَّذِينَ إِذَا مَا أَتَوْكَ لِتَحْمِلَهُمْ قُلْتَ لَا أَجِدُ مَا أَحْمِلُكُمْ عَلَيْهِ تَوَلَّوْا وَأَعْيُنُهُمْ تَفِيضُ مِنَ الدَّمْعِ حَزَنًا أَلَّا يَجِدُوا مَا يُنْفِقُونَ ﴿٩٢﴾ |
| 93 స్థితిమంతులై ఉండి కూడా నీ నుండి అనుమతిని కోరేవారిపై మాత్రం దోషం ఉంది. వారు ఇంటి పట్టున ఉండే ఆడవారి వెంట ఉండటానికే ఇష్టపడ్డారు. వారి హృదయాలపై అల్లాహ్ ముద్ర వేశాడు. అందువల్ల వారు తెలుసుకోలేక పోతున్నారు. | ఇన్నమ స్సబీలు అలల్లజీన యస్‌తఅ్‌జినూనక వ హుమ్ అగ్‌నియాఉ. రద్వూ బి అయ్ యకూనూ మఅల్ ఖవాలిఫి వ త్వబఅల్లాహు అలా ఖులూబిహిమ్ ఫహుమ్ లా యఅ్‌లమూన్ (93) | إِنَّمَا السَّبِيلُ عَلَى الَّذِينَ يَسْتَأْذِنُونَكَ وَهُمْ أَغْنِيَاءُ ۚ رَضُوا بِأَنْ يَكُونُوا مَعَ الْخَوَالِفِ وَطَبَعَ اللَّهُ عَلَىٰ قُلُوبِهِمْ فَهُمْ لَا يَعْلَمُونَ ﴿٩٣﴾ |
| 94 మీరు వారివద్దకు తిరిగి వెళ్ళినప్పుడు, వారు మీ దగ్గరకు వచ్చి సాకులు చెబుతారు. (ఓ ప్రవక్తా!) వారితో ఇలా అను: “సాకులు చెప్పకండి. మీరు చెప్పే ఏ మాటనూ | యఅ్‌తజిరూన ఇలైకుమ్ ఇజా రజఅ్‌తుమ్ ఇలైహిమ్. ఖుల్లా తఅ్‌తజిరూ లన్ నుఅ్‌మిన లకుమ్ ఖద్ నబ్బఅనల్లాహు | يَعْتَذِرُونَ إِلَيْكُمْ إِذَا رَجَعْتُمْ إِلَيْهِمْ ۚ قُلْ لَا تَعْتَذِرُوا لَنْ نُؤْمِنَ لَكُمْ قَدْ نَبَّأَنَا اللَّهُ مِنْ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| మేము నమ్మబోము. మీ సమాచార మంతా అల్లాహ్ మాకు తెలియ జేశాడు. ఇకమీదట కూడా అల్లాహ్, ఆయన ప్రవక్త మీ కార్యకలాపా లను గమనిస్తూనే ఉంటారు. తరు వాత మీరంతా గోచరాగోచర విషయాలన్నీ తెలిసిన వానివైపుకు మరలింపబడతారు. మరి మీరు ఏమేమి చేస్తూ ఉండేవారో ఆయన మీకు తెలుపుతాడు." | మిన్ అఖ్బారికుమ్ వస యరల్లాహు అమలకుమ్ వ రసూలుహూ త్సుమ్మ తురద్దూన ఇలా ఆలిమిల్ గైబి వ షహా దతి ఫ యునబ్బిఉకుమ్ బిమా కున్‌తుమ్ తఅ్మలూన్ (94) | أَخْبَارِكُمْ ۚ وَسَيَرَى اللَّهُ عَمَلَكُمْ<br>وَرَسُولُهُ ثُمَّ تُرَدُّونَ إِلَىٰ عَالِمِ<br>الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ<br>بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٩٤﴾ |
| **95** మీరు వారి వద్దకు తిరిగి వెళ్ళి నప్పుడు, మీరు వారిని వారి మా నాన వదలిపెడతారన్న ఉద్దేశంతో, వారు మీ ముందు అల్లాహ్‌పై ప్రమాణాలు చేయటం మొదలెడ తారు. కాబట్టి మీరు వాళ్ళను వాళ్ళ మానాన వదలిపెట్టండి. వాళ్ళు పరమ అశుద్ధులు. వారు సంపా దించుకున్న దానికి ప్రతిఫలంగా వారి నివాస స్థానం నరకం అవు తుంది. | సయహ్‌లిఫూన బిల్లాహి లకుమ్ ఇజ న్‌కలబ్‌తుమ్ ఇలైహిమ్ లి తుఅ్‌రిద్యూ అన్‌హుమ్ ఫ అఅ్‌రిద్యూ అన్‌హుమ్. ఇన్న హుమ్ రిజ్‌సువ్ వ మఅ్వా హుమ్ జహన్నమ్. జజాఅమ్ బిమా కానూ యక్‌సిబూన్ (95) | سَيَحْلِفُونَ بِاللَّهِ لَكُمْ إِذَا<br>انقَلَبْتُمْ إِلَيْهِمْ لِتُعْرِضُوا<br>عَنْهُمْ ۖ فَأَعْرِضُوا عَنْهُمْ ۖ إِنَّهُمْ<br>رِجْسٌ ۖ وَمَأْوَاهُمْ جَهَنَّمُ<br>جَزَاءً بِمَا كَانُوا يَكْسِبُونَ ﴿٩٥﴾ |
| **96** మీరు వారిపట్ల ప్రసన్నులవుతా రన్న ఉద్దేశంతోనే వారు ప్రమాణాలు చేస్తారు. ఒకవేళ మీరు వారి పట్ల ప్రసన్నులైనా అల్లాహ్ మాత్రం ఆ అవిధేయులపట్ల ప్రసన్నుడు అవడు. | యహ్‌లిఫూన లకుమ్ లి తర్‌ద్వా అన్‌హుమ్. ఫ ఇన్ తర్‌ద్వా అన్ హుమ్ ఫ ఇన్నల్లాహ లా యర్‌ద్వా అనిల్ కౌమిల్ ఫాసి కీన్ (96) | يَحْلِفُونَ لَكُمْ لِتَرْضَوْا عَنْهُمْ ۖ<br>فَإِن تَرْضَوْا عَنْهُمْ فَإِنَّ اللَّهَ لَا<br>يَرْضَىٰ عَنِ الْقَوْمِ الْفَاسِقِينَ ﴿٩٦﴾ |
| **97** పల్లెటూరి బైతులు అవిశ్వాసం, కాపట్యంలో మరింత కరడుగట్టిన వారు. అల్లాహ్ తన ప్రవక్తపై అవత | అల్ అఅ్‌రాబు అషద్దు కుఫ్ రవ్ వ నిఫాకవ్ వ అజ్‌దరు | الْأَعْرَابُ أَشَدُّ كُفْرًا وَنِفَاقًا<br>وَأَجْدَرُ أَلَّا يَعْلَمُوا حُدُودَ مَا |

Shanti Margam Publications, Hyd \| Ph: 7730016040

https://teluguislam.net/quran/



ع అ̣ — అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز జ̱ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث త్̱స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| రింపజేసిన ఆదేశాల గురించి వారికి తెలియకుండా ఉండే అవకాశాలు ఎక్కువ. అల్లాహ్ మహాజ్ఞాని, గొప్ప వివేకవంతుడు. | అల్లా యఅ్̣లమూ హ̣ుదూద మా అన్‌జలల్లాహు అ̣లా రసూలిహ్. వల్లాహు అ̣లీమున్ హ̣కీమ్ (97) | أَنزَلَ اللَّهُ عَلَىٰ رَسُولِهِۦ ۗ وَاللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿٩٧﴾ |
| **98** తాము ఖర్చుపెట్టేదంతా ఒక విధంగా తమపై విధించబడిన జరిమానా అని భావించేవారు కూడా ఈ పల్లెవాసులలో కొందరు న్నారు. మీపై చెడ్డకాలం ఎప్పుడు వస్తుందా! అని వారు ఎదురు చూస్తున్నారు. చెడ్డ కాలం వాళ్లపైనే వచ్చి పడుతుంది. అల్లాహ్ అంతా వినేవాడు, అన్నీ ఎరిగినవాడు. | వ మినల్ అ̣అ్‌రాబి మయ్ యత్తఖిజు మా యున్‌ఫిఖు మగ్‌రమవ్ వ యతరబ్బస్సు బికుము ద్దవాఇర్. అ̣లైహిమ్ దాఇరతుస్సవ్‌త్. వల్లాహు సమీఉన్ అ̣లీమ్ (98) | وَمِنَ الْأَعْرَابِ مَن يَتَّخِذُ مَا يُنفِقُ مَغْرَمًا وَيَتَرَبَّصُ بِكُمُ الدَّوَائِرَ ۚ عَلَيْهِمْ دَائِرَةُ السَّوْءِ ۗ وَاللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٩٨﴾ |
| **99** మరి ఈ పల్లెజనులలోనే అల్లాహ్‌ను, అంతిమ దినాన్ని విశ్వసించేవారు కూడా ఉన్నారు. తాము ఖర్చుపెట్టే సొమ్మును దైవ సామీప్యం పొందే, దైవప్రవక్త వేడుకోలుకు (దుఆకు) సాధనంగా ఉపయోగపడే వస్తువుగా వారు తలపోస్తారు. తెలుసుకోండి! వారు చేసే ఈ ఖర్చు నిశ్చయంగా వారియెడల సామీప్య సాధనం అవుతుంది. అల్లాహ్ తప్పకుండా వారిని తన కారుణ్యంలో చేర్చుకుంటాడు. నిస్సందేహంగా అల్లాహ్ క్షమాశీలుడు, దయామయుడు. | వ మినల్ అ̣అ్‌రాబి మయ్ యుఅ్‌మిను బిల్లాహి వల్ యవ్‌మిల్ ఆఖిరి వ యత్తఖిజు మా యున్‌ఫిఖు ఖురుబాతిన్ ఇన్‌దల్లాహి వ స్వలావాతి ర్రసూల్. అలా ఇన్నహా ఖుర్‌బతు ల్లహుమ్. స యుద్‌ఖిలుహుముల్లాహు ఫీ రహ్̣మతిహ్ ఇన్నల్లాహ గ̱ఫూరు ర్రహీ̣మ్ (99) | وَمِنَ الْأَعْرَابِ مَن يُؤْمِنُ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ وَيَتَّخِذُ مَا يُنفِقُ قُرُبَاتٍ عِندَ اللَّهِ وَصَلَوَاتِ الرَّسُولِ ۚ أَلَا إِنَّهَا قُرْبَةٌ لَّهُمْ ۚ سَيُدْخِلُهُمُ اللَّهُ فِي رَحْمَتِهِۦ ۗ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿٩٩﴾ |
| **100** ముహాజిర్లలో, అన్సార్లలో ప్రప్రథమంగా ముందంజ వేసిన వారితోనూ, తరువాత చిత్తశుద్ధితో | వ స్సాబిఖూనల్ అవ్వలూన మినల్ ముహాజిరీన వల్ అన్ | وَالسَّابِقُونَ الْأَوَّلُونَ مِنَ الْمُهَاجِرِينَ وَالْأَنصَارِ وَالَّذِينَ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూఁ...అగ్హూఁ... అన్నట్లు; గటర్ గ్హూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| వారిని అనుసరించిన వారితోనూ అల్లాహ్ ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్‌పట్ల ప్రసన్నులయ్యారు. క్రింద కాలువలు ప్రవహించే స్వర్గ వనాలను అల్లాహ్ వారికోసం సిద్ధంచేసి ఉంచాడు. వాటిలో వారు కలకాలం ఉంటారు. గొప్ప సాఫల్యం అంటే ఇదే. | స్వారి వల్లజీన త్తబఊహుమ్ బి ఇహ్సానిర్ రద్వియల్లాహు అన్‌హుమ్ వ రద్వూ అన్‌హు వ అఅద్ద లహుమ్ జన్నాతిన్ తజ్‌రీ తహ్‌తహల్ అన్‌హారు ఖాలిదీన ఫీహా అబదా. జాలికల్ ఫౌజుల్ అజీమ్ (100) | اتَّبَعُوهُمْ بِإِحْسَانٍ رَّضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ وَأَعَدَّ لَهُمْ جَنَّاتٍ تَجْرِي تَحْتَهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا ۚ ذَٰلِكَ الْفَوْزُ الْعَظِيمُ ﴿١٠٠﴾ |
| **101** ఇకపోతే; మీ చుట్టుప్రక్కల ఉండే పల్లెవాసులలోనూ, మదీనాలో నివసించే వారిలోనూ కొందరు వంచకులు (మునాఫిక్‌లు) ఉన్నారు. వారు వంచనలో మహా మొండి వారు. (ఓ ప్రవక్తా!) నువ్వు వారిని ఎరుగవు. వారెవరో మాకు తెలుసు. మేము వారికి రెట్టింపు శిక్షను విధిస్తాము. అనంతరం వారు ఘోర మైన శిక్ష వైపుకు తరలించబడతారు. | వ మిమ్మన్ హౌలకుమ్ మినల్ అఅ్‌రాబి మునాఫిఖూన్. వ మిన్ అహ్‌లిల్ మదీనహ్. మరదూ అల న్నిఫాఖ్ లా తఅ్‌లముహుమ్ నహ్‌ను నఅ్‌లముహుమ్. స నుఅజ్జిబుహుమ్ మర్రతైని సుమ్మ యురద్దూన ఇలా అజాబిన్ అజీమ్ (101) | وَمِمَّنْ حَوْلَكُم مِّنَ الْأَعْرَابِ مُنَافِقُونَ ۖ وَمِنْ أَهْلِ الْمَدِينَةِ ۖ مَرَدُوا عَلَى النِّفَاقِ لَا تَعْلَمُهُمْ ۖ نَحْنُ نَعْلَمُهُمْ ۚ سَنُعَذِّبُهُم مَّرَّتَيْنِ ثُمَّ يُرَدُّونَ إِلَىٰ عَذَابٍ عَظِيمٍ ﴿١٠١﴾ |
| **102** తమ తప్పులను ఒప్పుకున్న వారు మరికొందరున్నారు. వారు మిశ్రమమైన కర్మలు చేశారు– కొన్ని సత్కార్యాలు,[15] కొన్ని దుష్కార్యాలు! అల్లాహ్ వారి పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడన్న ఆశఉంది.[16] నిశ్చయంగా అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, అమితంగా కరుణించేవాడు.[17] | వ ఆఖరూన అ్‌తరఫూ బి జునూబిహిమ్ ఖలతూ అమలన్ స్వాలిహవ్ వ ఆఖర సయ్యిఅ. అసల్లాహు అయ్ యతూబ అలైహిమ్. ఇన్నల్లాహ గఫూరు ర్రహీమ్ (102) | وَآخَرُونَ اعْتَرَفُوا بِذُنُوبِهِمْ خَلَطُوا عَمَلًا صَالِحًا وَآخَرَ سَيِّئًا عَسَى اللَّهُ أَن يَتُوبَ عَلَيْهِمْ ۚ إِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ﴿١٠٢﴾ |

*15.* *'సత్కార్యాలు' అంటే యుద్ధానికి ముందు వారు చేసుకున్న మంచిపనులు. 'దుష్కార్యాలు' అంటే తబూక్ యుద్ధానికి వారు సకాలంలో బయలుదేరకపోవటం.*

*16.* *అల్లాహ్ 'ఆశ ఉంది' అని అన్నాడంటే, ఇక అది తప్పకుండా జరుగుతుందనే అర్థం. నిజాయితీగా చెందిన పశ్చాత్తాపాన్ని ఆయన తప్పకుండా సమ్మతిస్తాడు. ఎట్టకేలకు జరిగింది కూడా అదే. అల్లాహ్ తన దయతో వారివైపుకు మరలి, వారి తప్పులను క్షమించాడు. (102 వ ఆయతు)*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్ఛారణకై వీలైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **103** (ఓ ప్రవక్తా!) నువ్వు వారిని పరిశుద్ధపరచటానికీ, వారిని తీర్చి దిద్దటానికీ వారి సంపదల నుంచి దానాలను తీసుకో. వారి బాగోగుల కోసం ప్రార్థించు. నిస్సందేహంగా నీ ప్రార్థన (దుఆ) వల్ల వారికి శాంతి లభిస్తుంది. అల్లాహ్ అంతా వినే వాడు, అన్నీ తెలిసినవాడు. | ఖుజ్ మిన్ అమ్‌వాలిహిమ్ స్వదకతన్ తుత్వహ్హి రుహుమ్ వ తుజక్కీహిమ్ బిహా వ స్వల్లి అలైహిమ్. ఇన్న స్వలాతక సకనుల్ లహుమ్. వల్లాహు సమీఉన్ అలీమ్ (103) | خُذْ مِنْ اَمْوَالِهِمْ صَدَقَةً تُطَهِّرُهُمْ وَتُزَكِّيْهِمْ بِهَا وَصَلِّ عَلَيْهِمْ ؕ اِنَّ صَلٰوتَكَ سَكَنٌ لَّهُمْ ؕ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿۱۰۳﴾ |
| **104** ఏమిటీ, అల్లాహ్‌యే తన దాసుల పశ్చాత్తాపాన్ని స్వీకరిస్తాడనీ, దానధర్మాలను ఆమోదిస్తాడనీ, పశ్చాత్తాపాన్ని అంగీకరించటం లోనూ, దయజూపటంలోనూ అల్లాహ్‌యే మేటి అనీ వారికి తెలియదా? | అ లమ్ యత్‌లమూ అన్నల్లాహ హువ యక్‌బలు త్తవ్‌బత అన్ ఇబాదిహీ వ యత్‌ఖుజు స్స్వద కాతి వ అన్నల్లాహ హువ త్తవ్వాబు ర్రహీమ్ (104) | اَلَمْ يَعْلَمُوْۤا اَنَّ اللّٰهَ هُوَيَقْبَلُ التَّوْبَةَ عَنْ عِبَادِهٖ وَيَاْخُذُ الصَّدَقٰتِ وَاَنَّ اللّٰهَ هُوَالتَّوَّابُ الرَّحِيْمُ ﴿۱۰۴﴾ |
| **105** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "మీ పనులు మీరు చేస్తూ పోండి. మీ పనులను అల్లాహ్ స్వయంగా చూస్తాడు. ఆయన ప్రవక్త మరియు విశ్వాసులు కూడా (చూస్తారు). గోప్యమైన వాటినీ, బహిరంగమైన వాటినీ ఎరిగిన వాని వద్దకు మీరు ఎలాగూ మరలక తప్పదు. మీరు చేస్తూ ఉన్న దాన్నంతటినీ ఆయన మీకు తెలియజేస్తాడు. | వ కులిత్‌మలూ ఫస యరల్లాహు అమలకుమ్ వ రసూలుహూ వల్ ముత్‌మినూన్. వస తురద్దూన ఇలా ఆలిమిల్ గైబి వ ష్షహాదతి ఫ యునబ్బిఉకుమ్ బిమా కున్‌తుమ్ తత్‌మలూన్ (105) | وَقُلِ اعْمَلُوْا فَسَيَرَى اللّٰهُ عَمَلَكُمْ وَرَسُوْلُهٗ وَالْمُؤْمِنُوْنَ ؕ وَسَتُرَدُّوْنَ اِلٰى عٰلِمِ الْغَيْبِ وَالشَّهَادَةِ فَيُنَبِّئُكُمْ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿۱۰۵﴾ |
| **106** ఇంకా కొందరున్నారు – వాళ్ల వ్యవహారం దైవాదేశం వచ్చే వరకూ వాయిదా వేయబడింది. అల్లాహ్ | వ ఆఖరూన ముర్‌జౌన లి అమ్ రిల్లాహి ఇమ్మా యుఅజ్జిబు | وَاٰخَرُوْنَ مُرْجَوْنَ لِاَمْرِ اللّٰهِ اِمَّا يُعَذِّبُهُمْ وَاِمَّا يَتُوْبُ عَلَيْهِمْ ؕ |

17. బలమైన కారణమేదీలేకుండా, కేవలం సోమరితనం మూలంగా తబూక్ పోరాటానికి వెళ్ళలేకపోయిన నికార్సయిన ముస్లింలనుద్దేశ్యించి ఈ విధంగా అనబడింది.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| వారిని శిక్షించనూవచ్చు లేదా క్షమించనూవచ్చు. అల్లాహ్ అన్నీ తెలిసిన వాడు, వివేకవంతుడు. | హుమ్ వ ఇమ్మా యతూబు అలైహిమ్. వల్లాహు అలీమున్ హకీమ్ (106) | وَاللّٰهُ عَلِيْمٌ حَكِيْمٌ ﴿١٠٦﴾ |
| **107** (కపటులలో) మరికొంత మంది కూడా ఉన్నారు– కీడు కలిగించే, అవిశ్వాసంతో కూడిన మాటలు చెప్పుకునే ఉద్దేశంతో, విశ్వాసుల మధ్య చీలికను తెచ్చే లక్ష్యంతో, అంతకు మునుపు అల్లాహ్‌ను, అయన ప్రవక్తను వ్యతిరేకించిన వ్యక్తికి అసరా ఇచ్చే ఆలోచనతో వారు ఒక మస్జిదును నిర్మించారు. (ఈ కట్టడాన్ని నిర్మించటంలో) తమ ఉద్దేశం మేలు చేయటం తప్ప మరొకటి కాదని వారు ప్రమాణాలు చేస్తారు. వారు అబద్ధాలకోరులన్న విషయానికి అల్లాహ్‌యే సాక్షి. | వల్లజీన త్తఖజూ మస్జిదన్ ద్విరారౌఁ వ కుఫ్‌రౌఁ వ తఫ్‌రీకమ్ఁ బైనల్ ముఅ్‌మినీన వ ఇర్‌స్వాద ల్లి మన్ హారబల్లాహ వ రసూలహూ మిన్ఁ కబ్‌ల్. వల యహ్‌లిఫున్న ఇన్ అరద్‌నా ఇల్లల్ హుస్‌నా. వల్లాహు యష్‌హదు ఇన్నహుమ్ ల కాజిబూన్ (107) | وَالَّذِيْنَ اتَّخَذُوْا مَسْجِدًا ضِرَارًا وَّكُفْرًا وَّتَفْرِيْقًا بَيْنَ الْمُؤْمِنِيْنَ وَاِرْصَادًا لِّمَنْ حَارَبَ اللّٰهَ وَرَسُوْلَهٗ مِنْ قَبْلُ ۭ وَلَيَحْلِفُنَّ اِنْ اَرَدْنَآ اِلَّا الْحُسْنٰى ۭ وَاللّٰهُ يَشْهَدُ اِنَّهُمْ لَكٰذِبُوْنَ ﴿١٠٧﴾ |
| **108** నువ్వు ఎన్నడూ అందులో నిలబడకు.[18] అయితే తొలినాటి నుంచే భయభక్తుల పునాదిపై నిర్మించబడిన మస్జిదు నువ్వు నిలబడటానికి అన్ని విధాలా తగినది. బాగా పరిశుద్ధతను పొందటాన్ని ఇష్టపడే వారు అందులో ఉన్నారు. బాగా పరిశుద్ధతను పాటించే వారిని అల్లాహ్ ప్రేమిస్తాడు. | లా తకుమ్ ఫీహి అబదా. ల మస్జిదున్ ఉస్సిస అలత్తక్వా మిన్ అవ్వలి యౌమిన్ అహక్కు అన్ఁ తకూమ ఫీహ్. ఫీహి రిజాలుయ్ఁ యుహిబ్బూన అయ్ఁ యతతహ్హరూ.వల్లాహు యుహిబ్బుల్ ముత్తహ్హిరీన్ (108) | لَا تَقُمْ فِيْهِ اَبَدًا ۭ لَمَسْجِدٌ اُسِّسَ عَلَى التَّقْوٰى مِنْ اَوَّلِ يَوْمٍ اَحَقُّ اَنْ تَقُوْمَ فِيْهِ ۭ فِيْهِ رِجَالٌ يُّحِبُّوْنَ اَنْ يَّتَطَهَّرُوْا ۭ وَاللّٰهُ يُحِبُّ الْمُطَّهِّرِيْنَ ﴿١٠٨﴾ |

18. అంటే – లోగడ నువ్వు చేసిన వాగ్దానాన్ననుసరించి ఆ మస్జిదుకు వెళ్ళకు అని అల్లాహ్ ఆదేశించాడు.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **109** తన కట్టడాన్ని దైవభీతి, దైవ ప్రసన్నతల పునాదిపై కట్టినవాడు ఉత్తముడా? లేక కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న ఏదైనా లోయ యొక్క డొల్ల అంచున తన కట్టడాన్ని కట్టిన వాడు ఉత్తముడా? అటుపిమ్మట అది అతనితోపాటే నరకాగ్నిలో పడిపోయింది. ఇలాంటి దుర్మార్గులకు అల్లాహ్ సన్మార్గం చూపడు. | అఫ మన్ అస్సస బున్‌యానహూ అలా తఖ్వా మినల్లాహి వ రిద్వానిన్ ఖైరున్ అమ్మన్ అస్సస బున్‌యానహూ అలా షఫా జురుఫిన్ హారిన్‌ ఫన్‌హార బిహీ ఫీ నారి జహన్నమ్. వల్లాహు లా యహ్‌దిల్ ఖౌమ జ్వాలిమీన్ (109) | أَفَمَنْ أَسَّسَ بُنْيَانَهُۥ عَلَىٰ تَقْوَىٰ مِنَ ٱللَّهِ وَرِضْوَٰنٍ خَيْرٌ أَم مَّنْ أَسَّسَ بُنْيَٰنَهُۥ عَلَىٰ شَفَا جُرُفٍ هَارٍ فَٱنْهَارَ بِهِۦ فِى نَارِ جَهَنَّمَ ۗ وَٱللَّهُ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ ﴿١٠٩﴾ |
| **10** (తమమనసుల్లోని) అనుమానం మూలంగా వారు కట్టిన ఆ కట్టడం నిత్యం వారి హృదయాలను (ముల్లు మాదిరిగా) కెలుకుతూనే ఉంటుంది. వారి హృదయాలు పగిలి తునాతున కలై పోతే అది వేరే విషయం. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, వివేక సంపన్నుడు. | లా యజాలు బున్‌యానుహుముల్లజీ బనవ్ రీబతన్‌ ఫీ ఖులూబిహిమ్ ఇల్లా అన్‌ తఖత్త్వఅ ఖులూబుహుమ్. వల్లాహు అలీమున్ హకీమ్ (110) | لَا يَزَالُ بُنْيَٰنُهُمُ ٱلَّذِى بَنَوْا۟ رِيبَةً فِى قُلُوبِهِمْ إِلَّآ أَن تَقَطَّعَ قُلُوبُهُمْ ۗ وَٱللَّهُ عَلِيمٌ حَكِيمٌ ﴿١١٠﴾ |
| **111** నిస్సందేహంగా అల్లాహ్ ముస్లింల నుండి, వారి ధన ప్రాణాలను స్వర్గానికి బదులుగా కొన్నాడు. వారు అల్లాహ్ మార్గంలో పోరాడుతారు; చంపుతారు, చంపబడతారు. దీనిపై తౌరాతులోనూ, ఇంజీలులోనూ, ఖుర్ఆన్‌లోనూ సత్యమైన వాగ్దానం చేయబడింది. వాగ్దానాన్ని నెరవేర్చటంలో అల్లాహ్‌ను మించిన వాడెవడుంటాడు? కాబట్టి మీరు ఖరారు చేసిన ఈ వర్తకానికిగాను సంబరపడండి. ఘనవిజయం అంటే ఇదే. | ఇన్నల్లాహష్‌తరా మినల్ ముఅ్‌మినీన అన్‌ఫుసహుమ్ వ అమ్‌వాలహుమ్ బి అన్న లహుముల్ జన్నహ్. యుఖాతిలూన ఫీ సబీలిల్లాహి ఫ యఖ్‌తులూన వ యుఖ్‌తలూన్. వఅ్‌దన్ అలైహి హఖ్ఖన్‌ ఫి త్తౌరాతి వల్ ఇన్‌జీలి వల్ ఖుర్ఆన్. వ మన్ ఔఫా బి అహ్‌దిహీ మినల్లాహి ఫస్తబ్‌షిరూ బి బైఇకుముల్లజీ బాయఅ్‌తుమ్ బిహ్. వ జాలిక హువల్ ఫౌజుల్ అజీమ్ (111) | إِنَّ ٱللَّهَ ٱشْتَرَىٰ مِنَ ٱلْمُؤْمِنِينَ أَنفُسَهُمْ وَأَمْوَٰلَهُم بِأَنَّ لَهُمُ ٱلْجَنَّةَ ۚ يُقَٰتِلُونَ فِى سَبِيلِ ٱللَّهِ فَيَقْتُلُونَ وَيُقْتَلُونَ ۖ وَعْدًا عَلَيْهِ حَقًّا فِى ٱلتَّوْرَىٰةِ وَٱلْإِنجِيلِ وَٱلْقُرْءَانِ ۚ وَمَنْ أَوْفَىٰ بِعَهْدِهِۦ مِنَ ٱللَّهِ ۚ فَٱسْتَبْشِرُوا۟ بِبَيْعِكُمُ ٱلَّذِى بَايَعْتُم بِهِۦ ۚ وَذَٰلِكَ هُوَ ٱلْفَوْزُ ٱلْعَظِيمُ ﴿١١١﴾ |

ح హ్హ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్హ అంటాము కదా! అలాగా.

ق క — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్ఛరించాలి.

غ గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూం...అగ్గూం... అన్నట్లు; గటర్ గూం... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

112 వారు ఎలాంటి వారంటే; (దైవ సన్నిధిలో) పశ్చాత్తాపం చెందుతూ, ఆరాధనలు చేస్తూఉంటారు, అల్లాహ్ స్తోత్రం చేస్తారు, ఉపవాసాలుంటారు (లేక అల్లాహ్ మార్గంలో భూమి మీద సంచారం చేస్తూ ఉంటారు), అల్లాహ్ సమక్షంలో వంగుతూ, సాష్టాంగపడుతూ ఉంటారు. మంచిపనుల గురించి ప్రబోధిస్తూ, చెడు విషయాల నుంచి నిరోధిస్తూ ఉంటారు. ఇంకా అల్లాహ్ నిర్థారించిన హద్దులను కాపాడుతారు. ఇలాంటి విశ్వాసులకు (ఓ ప్రవక్తా!) శుభవార్తను వినిపించు.

అత్తాఇబూనల్ ఆబిదూనల్ హామిదూన స్సాఇహూనర్ రాకిఊనస్ సాజిదూనల్ ఆమిరూన బిల్ మత్‌రూఫి వ న్నాహూన అనిల్ మున్‌కరి వల్ హాఫిజూన లి హుదూదిల్లాహ్. వ బష్షిరిల్ ముత్‌మినీన్ (112)

التَّائِبُونَ الْعَابِدُونَ الْحَامِدُونَ
السَّائِحُونَ الرَّاكِعُونَ السَّاجِدُونَ
الْآمِرُونَ بِالْمَعْرُوفِ وَالنَّاهُونَ
عَنِ الْمُنكَرِ وَالْحَافِظُونَ لِحُدُودِ
اللَّهِ ۗ وَبَشِّرِ الْمُؤْمِنِينَ ﴿١١٢﴾

113 ముష్రిక్కులు బంధువులైనాసరే, వారునరకవాసులని స్పష్టమైపోయిన తరువాత వారి మన్నింపు కోసం దైవాన్ని వేడుకోవటం ప్రవక్తకు గానీ, విశ్వాసులకు గానీ ఎంత మాత్రం తగదు.

మా కాన లిన్నబియ్యి వల్లజీన ఆమనూ అయ్ యస్తగ్ఫిరూ లిల్ ముష్రికీన వలౌ కానూ ఉలీ కుర్బా మిమ్ బత్‌ది మా తబయ్యన లహుమ్ అన్నహుమ్ అస్హాబుల్ జహీమ్ (113)

مَا كَانَ لِلنَّبِيِّ وَالَّذِينَ آمَنُوا أَن
يَسْتَغْفِرُوا لِلْمُشْرِكِينَ وَلَوْ
كَانُوا أُولِي قُرْبَىٰ مِن بَعْدِ مَا تَبَيَّنَ
لَهُمْ أَنَّهُمْ أَصْحَابُ الْجَحِيمِ ﴿١١٣﴾

114 మరి ఇబ్రాహీము (అలైహిస్సలాం) తన తండ్రి మన్నింపుకై ప్రార్థించాడంటే,అతను తండ్రికిచ్చిన మాట ప్రకారం అలా చేశాడు. అయితే అతని తండ్రి అల్లాహ్ విరోధి అని స్పష్టమవగానే అతని పట్ల విసిగిపోయాడు. నిశ్చయంగా ఇబ్రాహీము (అలైహిస్సలాం) మృదు మనస్కుడు, సహనశీలి.

వమా కాన స్తిగ్ఫారు ఇబ్‌రాహీమ లి అబీహి ఇల్లా అమ్ మౌఇదతివ్ వఅదహా ఇయ్యాహ్. ఫలమ్మా తబయ్యన లహూ అన్నహూ అదువ్వుల్ లిల్లాహి తబర్రఅ మిన్‌హ్. ఇన్న ఇబ్‌రాహీమ ల అవ్వాహున్ హలీమ్ (114)

وَمَا كَانَ اسْتِغْفَارُ إِبْرَاهِيمَ
لِأَبِيهِ إِلَّا عَن مَّوْعِدَةٍ وَعَدَهَا
إِيَّاهُ فَلَمَّا تَبَيَّنَ لَهُ أَنَّهُ عَدُوٌّ لِّلَّهِ
تَبَرَّأَ مِنْهُ ۚ إِنَّ إِبْرَاهِيمَ لَأَوَّاهٌ
حَلِيمٌ ﴿١١٤﴾

https://teluguislam.net/quran/

ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز జె — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث త్స — 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| **115** అల్లాహ్ ఏ జాతికైనా సన్మార్గం చూపిన తరువాత – ఆ జాతి ప్రజలు మానుకోవలసిన విషయాలను వారికి విడమరచి చెప్పనంత వరకూ – వారిని అపమార్గానికి లోనుచేయడు. నిశ్చయంగా అల్లాహ్‌కు ప్రతిదీ తెలుసు. | వమా కానల్లాహు లి యుద్విల్ల కౌమమ్‌ బఅ్‌ద ఇజ్ హదా హుమ్ హత్తా యుబయ్యిన లహుమ్ మా యత్తకూన్. ఇన్నల్లాహ బి కుల్లి షైఇన్ అలీమ్ (115) | وَمَا كَانَ اللّٰهُ لِيُضِلَّ قَوۡمًۢا بَعۡدَ اِذۡ هَدٰىهُمۡ حَتّٰى يُبَيِّنَ لَهُمۡ مَّا يَتَّقُوۡنَ ؕ اِنَّ اللّٰهَ بِكُلِّ شَىۡءٍ عَلِيۡمٌ ﴿۱۱۵﴾ |
| **116** నిస్సందేహంగా భూమ్యాకాశాల సామ్రాజ్యం అల్లాహ్‌దే. జీవింపజేసేదీ, మరణాన్ని ప్రసాదించేదీ ఆయనే. అల్లాహ్ తప్ప మీకు మరో సంరక్షకుడుగానీ, సహాయకుడుగానీ లేడు. | ఇన్నల్లాహ లహూ ముల్‌కు స్సమావాతి వల్ అర్ద్వ్. యుహ్యీ వ యుమీత్. వమా లకుమ్ మిన్‌దూనిల్లాహి మివ్‌ వలియ్యివ్‌ వలా నస్వీర్ (116) | اِنَّ اللّٰهَ لَهٗ مُلۡكُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ يُحۡىٖ وَيُمِيۡتُ ؕ وَمَا لَـكُمۡ مِّنۡ دُوۡنِ اللّٰهِ مِنۡ وَّلِىٍّ وَّلَا نَصِيۡرٍ ﴿۱۱۶﴾ |
| **117** ప్రవక్త వైపుకు, కష్టకాలంలో ప్రవక్తను వెన్నంటివున్న ముహాజిర్ల, అన్సార్ల వైపుకు అల్లాహ్ (దయాభావంతో) మరలాడు, వారిలో కొందరి హృదయాలు తడబాటుకు లోనైనప్పుడు, తర్వాత ఆయన వారి పొరపాటును మన్నించాడు. నిశ్చయంగా ఆయన వారి యెడల వాత్సల్యం కలవాడు, కరుణామయుడు. | లకత్తాబల్లాహు అలన్నబియ్యి వల్ ముహాజిరీన వల్ అన్స్వారి ల్లజీన త్తబఊహు ఫీ సాఅతిల్ ఉస్‌రతి మిమ్‌ బఅ్‌ది మా కాద యజీగు కులూబు ఫరీకిమ్ మిన్‌హుమ్. త్సుమ్మ తాబ అలైహిమ్. ఇన్నహూ బిహిమ్ రఊఫు ర్రహీమ్ (117) | لَقَدْ تَّابَ اللّٰهُ عَلَى النَّبِىِّ وَالۡمُهٰجِرِيۡنَ وَالۡاَنۡصَارِ الَّذِيۡنَ اتَّبَعُوۡهُ فِىۡ سَاعَةِ الۡعُسۡرَةِ مِنۡۢ بَعۡدِ مَا كَادَ يَزِيۡغُ قُلُوۡبُ فَرِيۡقٍ مِّنۡهُمۡ ثُمَّ تَابَ عَلَيۡهِمۡ ؕ اِنَّهٗ بِهِمۡ رَءُوۡفٌ رَّحِيۡمٌ ۙ﴿۱۱۷﴾ |
| **118** ఏ 'ముగ్గురి' వ్యవహారం వాయిదా వేయబడిందో వారివైపుకు కూడా (అల్లాహ్ దయతో మరలాడు).[19] భూమి విశాలంగా ఉండి | వ అలత్సలాత్సతి ల్లజీన ఖుల్లిఫూ. హత్తా ఇజా ద్వాకత్ అలైహిముల్ అర్ద్వు బిమా రహుబత్ వ ద్వాకత్ అలైహిమ్ | وَّعَلَى الثَّلٰثَةِ الَّذِيۡنَ خُلِّفُوۡا ؕ حَتّٰۤى اِذَا ضَاقَتۡ عَلَيۡهِمُ الۡاَرۡضُ بِمَا رَحُبَتۡ وَضَاقَتۡ عَلَيۡهِمۡ |

*19. యాభై రోజుల పాటు వారు ఒంటరివారుగా జీవించారు. ఆ తరువాత వారి పశ్చాత్తాపం స్వీకరించబడింది. ఆ ముగ్గురు సహాబీలు వీరు : 1. కాబ్ బిన్ మాలిక్ 2. మురారా బిన్ రబీ 3. హిలాల్ బిన్ ఉమయ్య.*

https://teluguislam.net/quran/

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح ఫ: | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ: అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౽...అగూ౽... అన్నట్టు; గటర్ గూ౽... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **64** ప్రాపంచిక జీవితంలోనూ, పరలోకంలోనూ వారికి శుభవార్త కలదు. అల్లాహ్ వాక్కుల్లో మార్పు ఉండదు. ఇదే గొప్ప విజయం. | లహుముల్ బుష్రా ఫిల్ హయాతి ద్దున్‌యా వ ఫిల్ ఆఖిరహ్. లా తబ్‌దీల లి కలిమాతిల్లాహ్. జాలిక హువల్ ఫౌజుల్ అజీమ్ (64) | لَهُمُ الْبُشْرَىٰ فِي الْحَيَاةِ الدُّنْيَا وَفِي الْآخِرَةِ ۚ لَا تَبْدِيلَ لِكَلِمَاتِ اللَّهِ ۚ ذَٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيمُ ﴿٦٤﴾ |
| **65** (ఓ ప్రవక్తా!) వారి మాటలు నిన్ను దుఃఖానికి లోను చేయ కూడదు. యదార్థానికి సర్వాధిపత్యం అల్లాహ్‌దే. ఆయన అంతా వినే వాడు, అన్నీ తెలిసినవాడు. | వలా యహ్జున్‌క కౌలుహుమ్. ఇన్నల్ ఇజ్జత లిల్లాహి జమీఅ హువ స్సమీఉల్ అలీమ్ (65) | وَلَا يَحْزُنكَ قَوْلُهُمْ ۘ إِنَّ الْعِزَّةَ لِلَّهِ جَمِيعًا ۚ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٦٥﴾ |
| **66** ఆకాశాలలో, భూమిలో ఉన్న వారందరూ అల్లాహ్‌వారేనన్న సంగ తిని బాగాతెలుసుకోండి. అల్లాహ్‌ను వదలి ఇతరత్రా భాగస్వాములను పూజించేవారు దేన్ని అనుసరిస్తు న్నట్లు?! వారు నిరాధారమైన ఊహ లను అనుసరిస్తున్నారు. అంచనా లపై ఆధారపడుతున్నారు. | అలా ఇన్న లిల్లాహి మన్ ఫి స్సమావాతి వ మన్ ఫిల్ అర్ద్వ్. వమా యత్తబిఉ ల్లజీన యద్ఊన మిన్ దూనిల్లాహి షురకాఅ్. ఇన్ యత్తబిఊన ఇల్ల జ్జన్న వ ఇన్ హుమ్ ఇల్లా యఖ్రుస్యూన్ (66) | أَلَا إِنَّ لِلَّهِ مَن فِي السَّمَاوَاتِ وَمَن فِي الْأَرْضِ ۗ وَمَا يَتَّبِعُ الَّذِينَ يَدْعُونَ مِن دُونِ اللَّهِ شُرَكَاءَ ۚ إِن يَتَّبِعُونَ إِلَّا الظَّنَّ وَإِنْ هُمْ إِلَّا يَخْرُصُونَ ﴿٦٦﴾ |

*6. దైవసామీప్యం పొందగోరేవారు నిష్కల్మషమైన విశ్వాసం కలిగి ఉండటంతోపాటు, భయభక్తులతో కూడుకున్న జీవితం గడపాలి. ప్రతి దైవభీతిపరుడూ అల్లాహ్‌కు ప్రియతముడే (వలీఅల్లాహ్‌యే). కాని జనులు మాత్రం దీన్ని ఒక ప్రహసనంగా మార్చారు. మహిమలు చూపేవారే దేవుని 'ప్రియతములు' కాగలుగుతారని భాష్యం చెప్పారు. తమ భాష్యాన్ని సమర్థించుకోవటానికి, తాము ఇష్టపడే 'వలీల'కు స్వకల్పిత మహిమలను ఆపాదించారు. దైవసామీప్యం పొందటానికీ – మహిమలు ప్రదర్శించటానికి అసలు సంబంధమే లేదు. ఒకవేళ ఎవరి ద్వారానయినా ఏదైనా మహిమ ప్రదర్శితమైతే అది దైవేచ్ఛ, దైవప్రణాళిక అనుకోవాలి. అంతేగాని, అది ఆ వలీ తరఫు నుంచి జరిగింది ఏమీకాదు. అలాగే ఒక ధర్మనిష్ఠాపరుని ద్వారా, ఒక విశ్వాసి ద్వారా ఏదన్నా మహిమ ప్రదర్శితం కాకపోయినంత మాత్రాన వారి భక్తితత్పరతను శంకించనవసరమూ లేదు. ఎవరి అంతర్యాల్లో ఎంత భక్తి ఉందో అల్లాహ్‌కే బాగా తెలుసు. (63వ ఆయతు)*

| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై వీలైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **67** మీరు విశ్రాంతి తీసుకునేటందుకు ఆయనే మీ కోసం రాత్రిని చేశాడు. పగటిని చూడగలగటానికి అనువుగా చేశాడు. నిశ్చయంగా ఇందులో వినేవారి కోసం నిదర్శనాలున్నాయి. | హువల్లజీ జఅల లకుముల్ లైల లి తస్కునూ ఫీహి వన్నహార ముబ్స్విరా. ఇన్న ఫీ జాలిక ల ఆయాతిల్ లి కౌమియ్ యస్మఊన్ (67) | هُوَ الَّذِيْ جَعَلَ لَكُمُ الَّيْلَ لِتَسْكُنُوْا فِيْهِ وَالنَّهَارَ مُبْصِرًا ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّسْمَعُوْنَ ﴿٦٧﴾ |
| **68** అల్లాహ్ సంతానం కలిగి ఉన్నాడని వారంటున్నారు. సుబ్‌హానల్లాహ్! (అల్లాహ్ పరమ పవిత్రుడు). ఆయన ఏ అవసరమూ లేనివాడు. ఆకాశాలలో, భూమిలో ఉన్నదంతా ఆయన సొత్తే. దీనికిగాను (మీరు ఆపాదించే అసత్యానికిగాను) మీవద్ద ఏ ఆధారమూ లేదు. అల్లాహ్‌ను గురించి మీకు తెలియని మాటలంటున్నారా? | కాలు త్తఖజల్లాహు వలదన్ సుబ్‌హానహ్. హువల్ గనియ్యు. లహూ మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ద్వ్. ఇన్ ఇన్‌దకుమ్ మిన్ సుల్త్వానిమ్ బి హాజా అ తకూలూన అలల్లాహి మాలా తఅ్‌లమూన్ (68) | قَالُوا اتَّخَذَ اللّٰهُ وَلَدًا سُبْحٰنَهٗ ؕ هُوَ الْغَنِيُّ ؕ لَهٗ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ اِنْ عِنْدَكُمْ مِّنْ سُلْطٰنٍۢ بِهٰذَا ؕ اَتَقُوْلُوْنَ عَلَى اللّٰهِ مَا لَا تَعْلَمُوْنَ ﴿٦٨﴾ |
| **69** అల్లాహ్‌కు అబద్ధాలను అంటగట్టే వారు ఎట్టి పరిస్థితిలోనూ సాఫల్యం పొందలేరని (ఓ ప్రవక్తా!) వారికి తెలుపు. | కుల్ ఇన్నల్లజీన యఫ్తరూన అలల్లాహిల్ కజిబ లా యుఫ్లిహూన్ (69) | قُلْ اِنَّ الَّذِيْنَ يَفْتَرُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ لَا يُفْلِحُوْنَ ﴿٦٩﴾ |
| **70** వారికి ఈ ప్రపంచంలో కొద్దిపాటి భోగముంది. ఆ తరువాత వారు మా వద్దకు రావలసి ఉంటుంది. ఆ పిదప మేము వారికి వారి తిరస్కారానికి బదులుగా కఠినమైన శిక్ష రుచి చూపిస్తాము. | మతాఉన్ ఫి ద్దున్‌యా త్సుమ్మ ఇలైనా మర్జిఉహుమ్. త్సుమ్మ నుజీకుహుముల్ అజాబ ష్షదీద బిమా కానూ యక్ఫురూన్ (70) | مَتَاعٌ فِي الدُّنْيَا ثُمَّ اِلَيْنَا مَرْجِعُهُمْ ثُمَّ نُذِيْقُهُمُ الْعَذَابَ الشَّدِيْدَ بِمَا كَانُوْا يَكْفُرُوْنَ ﴿٧٠﴾ |
| **71** నువ్వు వారికి నూహ్ (అ) గాథను వినిపించు. అప్పుడు అతను తన జాతివారితో, "ఓ నా జాతివారలారా! నేను మీ మధ్య ఉండటం, | వత్‌లు అలైహిమ్ నబఅ నూహ్ ఇజ్ కాల లి కౌమిహీ యా కౌమి ఇన్ కాన కబుర అలైకుమ్ | وَاتْلُ عَلَيْهِمْ نَبَاَ نُوْحٍ ۘ اِذْ قَالَ لِقَوْمِهٖ يٰقَوْمِ اِنْ كَانَ كَبُرَ |

https://teluguislam.net/quran/
Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౽...అగూ౽... అన్నట్లు; గటర్ గూ౽... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| దైవాజ్ఞలను ఉపదేశించటం మీకు సహింప శక్యం కాకపోతే (పోనివ్వండి), నేను మాత్రం అల్లాహ్‌నే నమ్ముకున్నాను. మీరు మీ భాగస్వాములతో కలసి మీ వ్యూహం విషయంలో గట్టినిర్ణయానికి రండి! ఆ పిదప మీ వ్యూహరచన మీలో ఎలాంటి శంకకు కారణం కాకూడదు. ఆపైన నా విషయంలో ఏం చేయాలనుకున్నారో చేయండి. నాకు గడువు ఇవ్వవలసిన అవసరం కూడా లేదు" అని అన్నాడు. | మకామీ వ తజ్‌కీరీ బి ఆయాతి ల్లాహి ఫ అలల్లాహి తవక్కల్‌తు ఫ అజ్‌మిఊ అమ్‌రకుమ్ వ షురకాఅకుమ్. సుమ్మ లా యకున్ అమ్‌రుకుమ్ అలైకుమ్ గుమ్మతన్౽ సుమ్మ క్‌దూ ఇలయ్య వలా తున్౽జిరూన్ (71) | عَلَيْكُمْ مَّقَامِي وَتَذْكِيرِي بِآيَاتِ اللَّهِ فَعَلَى اللَّهِ تَوَكَّلْتُ فَأَجْمِعُوا أَمْرَكُمْ وَشُرَكَاءَكُمْ ثُمَّ لَا يَكُنْ أَمْرُكُمْ عَلَيْكُمْ غُمَّةً ثُمَّ اقْضُوا إِلَيَّ وَلَا تُنظِرُونِ ﴿٧١﴾ |
| **72** అప్పటికీ మీరు విముఖత చూపితే, నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలం కోరలేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత కేవలం అల్లాహ్‌ది. ముస్లింగా ఉండాలని నాకు ఆదేశించబడింది.[7] | ఫ ఇన్౽ తవల్లైతుమ్ ఫమా సఅల్‌తుకుమ్ మిన్ అజ్‌ర్. ఇన్ అజ్‌రియ ఇల్లా అలల్లాహి వ ఉమిర్‌తు అన్ అకూన మినల్ ముస్‌లిమీన్ (72) | فَإِن تَوَلَّيْتُمْ فَمَا سَأَلْتُكُم مِّنْ أَجْرٍ ۖ إِنْ أَجْرِيَ إِلَّا عَلَى اللَّهِ ۖ وَأُمِرْتُ أَنْ أَكُونَ مِنَ الْمُسْلِمِينَ ﴿٧٢﴾ |
| **73** అయినా వారు అతన్ని ధిక్కరిస్తూనే ఉన్నారు. అందుచేత మేము అతన్నీ, అతనితోపాటు ఓడలో ఉన్నవారినీ కాపాడాము. వారిని వారసులుగా చేశాము. మా ఆయతు | ఫ కజ్జబూహు ఫ నజ్జైనాహు వ మమ్ మఅహూ ఫిల్ ఫుల్‌కి వ జఅల్‌నాహుమ్ ఖలాఇఫ వ అగ్‌రక్‌న ల్లజీన కజ్జబూ బి ఆయా | فَكَذَّبُوهُ فَنَجَّيْنَاهُ وَمَن مَّعَهُ فِي الْفُلْكِ وَجَعَلْنَاهُمْ خَلَائِفَ وَأَغْرَقْنَا الَّذِينَ كَذَّبُوا بِآيَاتِنَا ۖ |

7. *దైవప్రవక్త హజ్రత్ నూహ్ (అలైహిస్సలాం) గారి ఈ మాటల ద్వారా స్పష్టమయ్యే దేమిటంటే దైవప్రవక్తలందరూ అందజేసిన ధర్మం ఇస్లాం ధర్మమే. వారు ప్రవేశ పెట్టిన షరీయతులు, అవలంబించిన విధానాలు అనేకం ఉన్నప్పటికీ 'మూలధర్మం' మాత్రం ఒక్కటే – అదే ఇస్లాం! అల్ మాయిద సూరాలోని 48వ వచనం ద్వారా కూడా ఈ విషయం విదితమవుతోంది. (ఈ విషయాన్ని మరింత విపులంగా తెలుసుకునేందుకు దివ్య ఖుర్ఆన్‌లోని ఈ ఆయతులను కూడా అధ్యయనం చేయగలరు : అన్ నహ్ల్ సూరా 91వ ఆయతు, అల్ బఖరా సూరా–131, 132 ఆయతులు, యూసుఫ్ సూరా–101, యూనుస్ సూరా–84, అల్ ఆరాఫ్ సూరా–126, అన్ నహ్ల్ సూరా 44, అల్ మాయిద సూరా–44 మరియు 111 ఆయతులు, అల్ అన్ఆమ్ సూరా – 162, 163).*

https://teluguislam.net/quran/



ع / అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث / త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ز ذ / జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ / జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| లను అసత్యాలని త్రోసిపుచ్చిన వారిని ముంచివేశాము. చూడు! హెచ్చరించబడిన వారికి ఏ గతి పట్టిందో! | తినా ఫన్‌జ్వుర్ కైఫ కాన ఆకిబతుల్ మున్‌జరీన్ (73) | فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُنْذَرِينَ ۝٧٣ |
| **74** మరి నూహ్ (అలైహిస్సలాం) అనంతరం మేము అనేకమంది ప్రవక్తలను వారి జాతుల వద్దకు పంపాము. వారు తమ జనుల వద్దకు స్పష్టమైన నిదర్శనాలను తీసుకువచ్చారు. కాని వారు మొదట్లో ధిక్కరించిన విషయాన్ని మళ్లీ అంగీకరించటం అన్నది జరగనేలేదు. ఈ విధంగా మేము హద్దు మీరిపోయే వారి హృదయాలపై సీలువేసేస్తాము. | త్సుమ్మ బఅత్సనా మిమ్ బఅ్‌దిహీ రుసులన్ ఇలా కౌమిహిమ్ ఫ జాఊహుమ్ బిల్ బయ్యినాతి ఫమా కానూ లి యుఅ్‌మినూ బిమా కజ్జబూ బిహీ మిన్ కబ్‌ల్. కజాలిక నత్వ్‌బఉ అలా కులూబిల్ ముఅ్‌తదీన్ (74) | ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهِ رُسُلًا إِلَىٰ قَوْمِهِمْ فَجَاءُوهُمْ بِالْبَيِّنَاتِ فَمَا كَانُوا لِيُؤْمِنُوا بِمَا كَذَّبُوا بِهِ مِنْ قَبْلُ ۚ كَذَٰلِكَ نَطْبَعُ عَلَىٰ قُلُوبِ الْمُعْتَدِينَ ۝٧٤ |
| **75** మరి ఆ ప్రవక్తల తరువాత మేము మూసాను, హారూనును ఫిరౌను వద్దకు, అతని సర్దారుల వద్దకు మా సూచనలను[8] ఇచ్చి పంపాము. కాని వారు అహంకారం ప్రదర్శించారు. వారు అపరాధ జనులు. | త్సుమ్మ బఅత్సనా మిమ్ బఅ్‌దిహిమ్ మూసా వ హారూన ఇలా ఫిర్‌ఔన వ మలఇహీ బి ఆయాతినా ఫస్తక్‌బరూ వ కానూ కౌమమ్ ముజ్‌రిమీన్ (75) | ثُمَّ بَعَثْنَا مِنْ بَعْدِهِمْ مُوسَىٰ وَهَارُونَ إِلَىٰ فِرْعَوْنَ وَمَلَئِهِ بِآيَاتِنَا فَاسْتَكْبَرُوا وَكَانُوا قَوْمًا مُجْرِمِينَ ۝٧٥ |
| **76** అటు పిమ్మట మా వద్ద నుంచి వారికి సత్యబద్ధమైన నిదర్శనం చేరగా వారు "ఇది పచ్చి మంత్రజాలం" అని అన్నారు. | ఫలమ్మా జాఅహుముల్ హక్కు మిన్ ఇన్‌దినా కాలూ ఇన్న హాజా ల సిహ్‌రుమ్ ముబీన్ (76) | فَلَمَّا جَاءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوا إِنَّ هَٰذَا لَسِحْرٌ مُبِينٌ ۝٧٦ |
| **77** "ఏమిటీ, సత్యంతో కూడుకున్న నిదర్శనం మీవద్దకు వచ్చేసిన తరువాత దాని గురించి ఇలాంటి మాట | కాల మూసా అ తకూలూన లిల్ హక్కి లమ్మా జాఅకుమ్ అ సిహ్ | قَالَ مُوسَىٰ أَتَقُولُونَ لِلْحَقِّ لَمَّا جَاءَكُمْ ۖ أَسِحْرٌ هَٰذَا ۖ وَلَا يُفْلِحُ |

8. దైవప్రవక్త మూసా(అలైహిస్సలాం) తీసుకువచ్చిన ఈ మహిమలను, ముఖ్యంగా బనీ ఇస్రాయీల్ సూరా 101వ ఆయతులో ప్రస్తావించబడిన 9 స్పష్టమైన నిదర్శనాలను.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూఁ...అగ్హూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| లంటారా? ఇది మంత్రజాలమా? మంత్రజాలం చేసేవారు సఫలీ కృతులు కాలేరు" అని మూసా చెప్పాడు. | రున్ హాజా వలా యుఫ్లిహు స్సాహిరూన్ (77) | السّٰحِرُوْنَ﴿٧٧﴾ |
| **78** దానికి వారు, "మేము మా తాత ముత్తాతలను ఏ పద్ధతిపై చూశామో ఆ పద్ధతి నుంచి మమ్మల్ని తప్పించ టానికి నువ్వు మావద్దకు వచ్చావా?! ఇలా చేసి మీరిద్దరూ భూమిలో పెద్ద రికం పొందాలనుకుంటున్నారా? మేమెన్నటికీ మీ ఇద్దరినీ విశ్వసించ బోము" అని చెప్పారు. | ఖాలూ అ జిత్తనా లి తల్ఫితనా అమ్మా వజద్నా అలైహి ఆబా అనా వ తకూన లకుమల్ కిబ్రియాఉ ఫిల్ అర్ద్. వమా నహ్ను లకుమా బి ముఅ్మినీన్ (78) | قَالُوْٓا اَجِئْتَنَا لِتَلْفِتَنَا عَمَّا وَجَدْنَا عَلَيْهِ اٰبَآءَنَا وَتَكُوْنَ لَكُمَا الْكِبْرِيَآءُ فِي الْاَرْضِ ؕ وَمَا نَحْنُ لَكُمَا بِمُؤْمِنِيْنَ﴿٧٨﴾ |
| **79** "ఆరితేరిన మాంత్రికులందరినీ నా ముందు హాజరుపరచండి" అని ఫిర్ఔన్ ఆదేశించాడు. | వఖాల ఫిర్ఔను అ్తూనీ బి కుల్లి సాహిరిన్ అలీమ్ (79) | وَقَالَ فِرْعَوْنُ ائْتُوْنِيْ بِكُلِّ سٰحِرٍ عَلِيْمٍ﴿٧٩﴾ |
| **80** మాంత్రికులు వచ్చినప్పుడు, "మీరు పడవేయాలనుకున్న వాటిని పడవెయ్యండి" అని మూసా వారితో అన్నాడు. | ఫ లమ్మా జాఅ స్సహరతు ఖాల లహుమ్ మూసా అల్కూ మా అన్ తుమ్ ముల్కూన్ (80) | فَلَمَّا جَآءَ السَّحَرَةُ قَالَ لَهُمْ مُّوْسٰٓى اَلْقُوْا مَآ اَنْتُمْ مُّلْقُوْنَ﴿٨٠﴾ |
| **81** వారు పడవేయగానే మాంత్రికు లతో మూసా ఇలా అన్నాడు: "మీరు తెచ్చినది మంత్రజాలం. అల్లాహ్ ఇప్పుడే దానిని మిథ్యగా చేసి చూపి స్తాడు. అల్లాహ్ ఇలాంటి కల్లోల జనకుల పనిని చక్కబడనివ్వడు. | ఫ లమ్మా అల్ఖౌ ఖాల మూసా మా జిఅ్తుమ్ బిహి స్సిహ్ర్. ఇన్నల్లాహ స యుబ్త్విలుహ్. ఇన్నల్లాహ లా యుస్లిహు అమలల్ ముఫ్సిదీన్ (81) | فَلَمَّآ اَلْقَوْا قَالَ مُوْسٰى مَا جِئْتُمْ بِهِ ۙ السِّحْرُ ؕ اِنَّ اللّٰهَ سَيُبْطِلُهٗ ؕ اِنَّ اللّٰهَ لَا يُصْلِحُ عَمَلَ الْمُفْسِدِيْنَ﴿٨١﴾ |
| **82** అపరాధులకు మింగుడుపడక పోయినాసరే అల్లాహ్ తన ఆదేశాల ద్వారా సత్యాన్ని సత్యంగా నిరూ పిస్తాడు. | వ యుహిఖ్ఖుల్లాహుల్ హఖ్ఖ బి కలిమాతిహీ వలౌ కరిహల్ ముజ్రిమూన్ (82) | وَيُحِقُّ اللّٰهُ الْحَقَّ بِكَلِمٰتِهٖ وَلَوْ كَرِهَ الْمُجْرِمُوْنَ﴿٨٢﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **83** మూసా (అలైహిస్సలాం)ను అతని జాతికి చెందిన కొద్దిమంది మాత్రమే విశ్వసించారు. ఆ కొద్ది మంది కూడా, ఫిరౌనుకు, అతని సర్దారులకు – వారు తమను ఎక్కడ వేధిస్తారోనని భయపడుతూ ఉండే వారు. అవును మరి! ఆ రాజ్యంలో ఫిరౌన్ ప్రాబల్యం కలిగి ఉండేవాడు, దానికితోడు హద్దుమీరి పోయేవాడు. | ఫమా ఆమన లి మూసా ఇల్లా జుర్రియ్యతుమ్ మిన్ ఖౌమిహీ అలా ఖౌఫిమ్ మిన్ ఫిర్ఔన వ మలఇహిమ్ అయ్ యఫ్తిన హుమ్. వ ఇన్న ఫిర్ఔన ల ఆలిన్ ఫిల్ అర్ద్వి వ ఇన్నహూ ల మినల్ ముస్‌రిఫీన్ (83) | فَمَآ اٰمَنَ لِمُوْسٰٓى اِلَّا ذُرِّيَّةٌ مِّنْ قَوْمِهٖ عَلٰى خَوْفٍ مِّنْ فِرْعَوْنَ وَمَلَا۟ىِٕهِمْ اَنْ يَّفْتِنَهُمْ ؕ وَاِنَّ فِرْعَوْنَ لَعَالٍ فِى الْاَرْضِ ۚ وَاِنَّهٗ لَمِنَ الْمُسْرِفِيْنَ ۝٨٣ |
| **84** మూసా (అలైహిస్సలామ్) తన వారినుద్దేశించి, "నా జాతి ప్రజలారా! మీరు అల్లాహ్‌ను విశ్వసించే వారే అయితే, మీరు ముస్లిములే అయితే ఆయన్నే నమ్ముకోండి" అన్నాడు. | వ ఖాల మూసా యా ఖౌమి ఇన్ కున్‌తుమ్ ఆమన్‌తుమ్ బిల్లాహి ఫ అలైహి తవక్కలూ ఇన్ కున్‌తుమ్ ముస్‌లిమీన్ (84) | وَقَالَ مُوْسٰى يٰقَوْمِ اِنْ كُنْتُمْ اٰمَنْتُمْ بِاللّٰهِ فَعَلَيْهِ تَوَكَّلُوْۤا اِنْ كُنْتُمْ مُّسْلِمِيْنَ ۝٨٤ |
| **85** దానికి వారు, "మేము అల్లాహ్‌నే నమ్ముకున్నాము. మా ప్రభూ! మమ్మల్ని ఈ దుర్మార్గుల పరీక్షా సాధనంగా చేయకు." | ఫ ఖాలూ అలల్లాహి తవక్కల్‌నా రబ్బనా లా తజ్అల్‌నా ఫిత్‌నత ల్లిల్ ఖౌమి జ్వాలిమీన్ (85) | فَقَالُوْا عَلَى اللّٰهِ تَوَكَّلْنَا ۚ رَبَّنَا لَا تَجْعَلْنَا فِتْنَةً لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ۝٨٥ |
| **86** "నీ కృపతో మమ్మల్ని ఈ అవిశ్వాసుల చెరనుండి విడిపించు" అని వేడుకున్నారు. | వ నజ్జినా బి రహ్మతిక మినల్ ఖౌమిల్ కాఫిరీన్ (86) | وَنَجِّنَا بِرَحْمَتِكَ مِنَ الْقَوْمِ الْكٰفِرِيْنَ ۝٨٦ |
| **87** "మీరిద్దరూ మీ వాళ్ళకోసం ఈజిప్టులో నివాస గృహాలను ఏర్పాటు చేయండి. ఆ ఇళ్లు ఖిబ్లా దిశలో ఉండేట్లు చూసుకోండి. నమాజును నెలకొల్పండి. (మూసా!) నీవు విశ్వాసులకు శుభవార్తను అందజేయి" అని మేము మూసాకు, అతని సోదరునికీ వహీ పంపాము. | వ అవ్హైనా ఇలా మూసా వ అఖీహి అన్ తబవ్వఆ లి ఖౌమి కుమా బి మిస్వ్‌ర బుయూతవ్ వజ్అలూ బుయూతకుమ్ ఖిబ్‌ల తవ్ వ అఖీము స్సలాహ్. వ బష్షిరిల్ ముఅ్‌మినీన్ (87) | وَاَوْحَيْنَاۤ اِلٰى مُوْسٰى وَاَخِيْهِ اَنْ تَبَوَّاٰ لِقَوْمِكُمَا بِمِصْرَ بُيُوْتًا وَّاجْعَلُوْا بُيُوْتَكُمْ قِبْلَةً وَّاَقِيْمُوا الصَّلٰوةَ ؕ وَبَشِّرِ الْمُؤْمِنِيْنَ ۝٨٧ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **88** మూసా ఇలా విన్నవించుకున్నాడు: "మా ప్రభూ! నీవు ఫిరౌనుకు, అతని సర్దారులకు ప్రపంచ జీవితంలో అందమైన సాధనసంపత్తులను, ఐశ్వర్యాన్నీ ఇచ్చావు. వారు ప్రజలను నీ మార్గం నుంచి తప్పించటానికే ఇదంతా ఇచ్చావా ప్రభూ!? మా ప్రభూ! వారి సిరిసంపదలను సర్వనాశనం చెయ్యి! బాధాకరమైన శిక్షను చూసేవరకూ వారు విశ్వసించకుండా ఉండేలా వారి గుండెలను కఠినమైనవిగానే ఉంచు."[9] | వ కాల మూసా రబ్బనా ఇన్నక ఆతైత ఫిర్ఔన వ మలఅహూ జీనతవ్ వ అమ్వాలన్ ఫిల్ హయాతి ద్దున్యా రబ్బనా లి యుదిల్లూ అన్ సబీలిక్. రబ్బన త్మిస్ అలా అమ్వాలిహిమ్ వష్దుద్ అలా కులూబిహిమ్ ఫలా యుఅమినూ హత్తా యరవుల్ అజాబల్ అలీమ్ **(88)** | وَقَالَ مُوسَى رَبَّنَا إِنَّكَ آتَيْتَ فِرْعَوْنَ وَمَلَأَهُ زِينَةً وَأَمْوَالًا فِي الْحَيَاةِ الدُّنْيَا ۖ رَبَّنَا لِيُضِلُّوا عَنْ سَبِيلِكَ ۖ رَبَّنَا اطْمِسْ عَلَى أَمْوَالِهِمْ وَاشْدُدْ عَلَى قُلُوبِهِمْ فَلَا يُؤْمِنُوا حَتَّى يَرَوُا الْعَذَابَ الْأَلِيمَ ﴿٨٨﴾ |
| **89** "మీరిద్దరి విన్నపం ఆమోదించబడింది. కాబట్టి మీరు నిలకడగా ఉండండి. జ్ఞానంలేని వారి మార్గాన్ని అనుసరించకండి" అని అల్లాహ్ సెలవిచ్చాడు. | కాల కద్ ఉజీబ ద్దఅవతుకుమా ఫస్తకీమా వలా తత్తబిఅన్ని సబీల ల్లజీన లా యఅలమూన్ **(89)** | قَالَ قَدْ أُجِيبَتْ دَعْوَتُكُمَا فَاسْتَقِيمَا وَلَا تَتَّبِعَانِّ سَبِيلَ الَّذِينَ لَا يَعْلَمُونَ ﴿٨٩﴾ |
| **90** మేము ఇస్రాయీలు వంశీయులను సముద్రం దాటించాము. వారివెనుకే ఫిరౌను తన సైన్యాన్ని తీసుకుని దౌర్జన్యానికి, అతిక్రమణకు పాల్పడే ఉద్దేశంతో వెంబడించాడు. తీరా (సముద్రంలో) మునిగిపోతున్నప్పుడు; "బనీ ఇస్రాయీల్ విశ్వసించిన దేవుణ్ణి నేనూ విశ్వసిస్తున్నాను. ఆ దేవుడు తప్ప మరో ఆరాధ్యుడు లేడు. నేనూ ముస్లింలలోని వాడనే" అని ఫిరౌను పలికాడు. | వ జావజ్నా బిబనీ ఇస్రాఈలల్ బహ్ర ఫ అత్బఅహుమ్ ఫిర్ఔను వ జునూదుహూ బగ్యవ్ వ అద్వా. హత్తా ఇజా అద్రకహుల్ గరకు కాల ఆమన్తు అన్నహూ లా ఇలాహ ఇల్లల్లజీ ఆమనత్ బిహీ బనూ ఇస్రాఈల వ అన మినల్ ముస్లిమీన్ **(90)** | وَجَاوَزْنَا بِبَنِي إِسْرَائِيلَ الْبَحْرَ فَأَتْبَعَهُمْ فِرْعَوْنُ وَجُنُودُهُ بَغْيًا وَعَدْوًا ۖ حَتَّى إِذَا أَدْرَكَهُ الْغَرَقُ قَالَ آمَنْتُ أَنَّهُ لَا إِلَٰهَ إِلَّا الَّذِي آمَنَتْ بِهِ بَنُو إِسْرَائِيلَ وَأَنَا مِنَ الْمُسْلِمِينَ ﴿٩٠﴾ |

*9. ఒకవేళ వారు విశ్వసించినా నీ శిక్షను చవిచూసిన తరువాతే విశ్వసించేలా చూడు. అంటే వారి విశ్వాసం వారికి లాభదాయకం కాకుండా ఉండాలి. (88 వ ఆయతు)*

https://teluguislam.net/quran/



ع / అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز / జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث / త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ / జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| 91 ఇప్పుడా విశ్వసించేది?! ఇంతకు ముందు తలబిరుసుతనాన్ని ప్రదర్శిస్తూ, కల్లోల జనకులలో చేరి ఉండేవాడివి కదా! | ఆల్ ఆన వ కద్ అస్సైత కబ్‌లు వ కున్‌త మినల్ ముఫ్సిదీన్ (91) | آٰلْـٰٔنَ وَقَدْ عَصَيْتَ قَبْلُ وَكُنْتَ مِنَ الْمُفْسِدِيْنَ ۝٩١ |
| 92 కాబట్టి ఈ రోజు, నీవు నీ తర్వాతి తరాలకు గుణపాఠం అయ్యే నిమిత్తం నీ శవాన్ని మాత్రమే రక్షిస్తాము. యదార్థమేమిటంటే జనులలో చాలామంది మా సూచనలను నిర్లక్ష్యం చేస్తారు (అని సమాధానం ఇవ్వబడింది). | ఫల్ యౌమ నునజ్జీక బి బదనిక లి తకూన లి మన్ ఖల్‌ఫక ఆయహ్. వ ఇన్న కత్సీరమ్ మిన న్నాసి అన్ ఆయాతినా ల గ్షాఫిలూన్ (92) | فَالْيَوْمَ نُنَجِّيْكَ بِبَدَنِكَ لِتَكُوْنَ لِمَنْ خَلْفَكَ اٰيَةً ؕ وَاِنَّ كَثِيْرًا مِّنَ النَّاسِ عَنْ اٰيٰتِنَا لَغٰفِلُوْنَ ۝٩٢ |
| 93 మేము ఇస్రాయీలు సంతతి వారికి చాలా మంచి నివాస స్థలాన్ని, తినటానికి పరిశుద్ధమైన ఆహార పదార్థాలను ఇచ్చాము. వారివద్దకు (మంచీ చెడుల) జ్ఞానం వచ్చిన తరువాతే వారు విభేదించుకున్నారు! నిశ్చయంగా నీ ప్రభువు ప్రళయ దినాన వారు విభేదించుకుంటూ ఉన్న విషయాలపై వారి మధ్య తీర్పు చేస్తాడు. | వ లకద్ బవ్వత్‌నా బనీ ఇస్‌రాఈల ముబవ్వఅ స్విద్‌కిన్ వ రజక్‌నా హుమ్ మిన త్త్వయ్యిబాతి ఫ మఖ్‌తలఫూ హత్తా జాఅహుముల్ ఇల్‌మ్. ఇన్న రబ్బక యక్‌ద్వీ బైన హుమ్ యౌమల్ కియామతి ఫీమా కానూ ఫీహి యఖ్‌తలిఫూన్ (93) | وَلَقَدْ بَوَّاْنَا بَنِيْۤ اِسْرَآءِيْلَ مُبَوَّاَ صِدْقٍ وَّرَزَقْنٰهُمْ مِّنَ الطَّيِّبٰتِ ۚ فَمَا اخْتَلَفُوْا حَتّٰى جَآءَهُمُ الْعِلْمُ ؕ اِنَّ رَبَّكَ يَقْضِيْ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ۝٩٣ |
| 94 మరి మేము నీ వద్దకు పంపిన దానిపై ఏమాత్రం సందేహమున్నా నీకు పూర్వపు గ్రంథాన్ని పారాయణం చేస్తున్నవారిని అడిగిచూడు. నిశ్చయంగా నీ వద్దకు నీ ప్రభువు తరఫు నుంచి సత్యం(తో కూడిన గ్రంథం) వచ్చింది. కనుక నువ్వు ఎంత మాత్రం శంకించేవారిలో చేరకు. | ఫ ఇన్ కున్‌త ఫీ షక్కిమ్ మిమ్మా అన్‌జల్‌నా ఇలైక ఫస్అలి ల్లజీన యక్‌రఊనల్ కితాబ మిన్ కబ్‌లిక్. లకద్ జాఅకల్ హక్కు మిర్రబ్బిక ఫలా తకూనన్న మినల్ ముమ్‌తరీన్ (94) | فَاِنْ كُنْتَ فِيْ شَكٍّ مِّمَّاۤ اَنْزَلْنَاۤ اِلَيْكَ فَسْـَٔلِ الَّذِيْنَ يَقْرَءُوْنَ الْكِتٰبَ مِنْ قَبْلِكَ ۚ لَقَدْ جَآءَكَ الْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُوْنَنَّ مِنَ الْمُمْتَرِيْنَ ۝٩٤ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ... అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **95** అల్లాహ్ ఆయతులను అసత్యాలని ధిక్కరించిన వారిలో కూడా చేరకు. నువ్వు గనక అలా చేశావంటే నష్టపోయిన వారిలో చేరిపోతావు సుమా! | వలా తకూనన్న మినల్లజీన కజ్జబూ బి ఆయాతిల్లాహి ఫ తకూన మినల్ ఖాసిరీన్ (95) | وَلَا تَكُوْنَنَّ مِنَ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِ اللّٰهِ فَتَكُوْنَ مِنَ الْخٰسِرِيْنَ ﴿٩٥﴾ |
| **96** ఎవరి విషయంలో నీ ప్రభువు మాట నిజమని నిరూపితమయిందో వారు ఎన్నటికీ విశ్వసించరు. | ఇన్న ల్లజీన హక్కత్ అలైహిమ్ కలిమతు రబ్బిక లా యుత్మినూన్ (96) | اِنَّ الَّذِيْنَ حَقَّتْ عَلَيْهِمْ كَلِمَتُ رَبِّكَ لَا يُؤْمِنُوْنَ ﴿٩٦﴾ |
| **97** ఒకవేళ వారి వద్దకు నిదర్శనాలన్నీ చేరినా సరే-వ్యధాభరితమైన శిక్షను చూడనంతవరకూ (వారు విశ్వసించరు). | వలౌ జాఅత్‌హుమ్ కుల్లు ఆయతిన్ హత్తా యరవుల్ అజాబల్ అలీమ్ (97) | وَلَوْ جَآءَتْهُمْ كُلُّ اٰيَةٍ حَتّٰى يَرَوُا الْعَذَابَ الْاَلِيْمَ ﴿٩٧﴾ |
| **98** (ఈ విధంగా ఆపదకు చేరువయిన తరువాత) విశ్వాస ప్రకటన చేసేవారి విశ్వాసం- ఒక్క యూనుస్ జాతి వారికి తప్ప ఇతర బస్తీవాసులెవరికీ లాభదాయకం కాలేదు. వారు (యూనుస్ జాతిప్రజలు) విశ్వసించగానే ప్రపంచ జీవితంలో అవమానకరమైన శిక్షను వారి నుంచి తొలగించాము. ఒక నిర్ణీత సమయం వరకూ జీవనలాభం పొందే అవకాశం వారికి కల్పించాము. | ఫ లౌలా కానత్ కర్‌యతున్ ఆమనత్ ఫనఫఅహా ఈమానుహా ఇల్లా కౌమ యూనుస్. లమ్మా ఆమనూ కషఫ్‌నా అన్‌హుమ్ అజాబల్ ఖిజ్‌యి ఫిల్ హయాతిద్ దున్‌యా వ మత్తఅ్‌నాహుమ్ ఇలా హీన్ (98) | فَلَوْلَا كَانَتْ قَرْيَةٌ اٰمَنَتْ فَنَفَعَهَآ اِيْمَانُهَآ اِلَّا قَوْمَ يُوْنُسَ ؕ لَمَّآ اٰمَنُوْا كَشَفْنَا عَنْهُمْ عَذَابَ الْخِزْيِ فِي الْحَيٰوةِ الدُّنْيَا وَمَتَّعْنٰهُمْ اِلٰى حِيْنٍ ﴿٩٨﴾ |
| **99** నీ ప్రభువు గనక తలచుకుంటే భూమండలంలోని జనులంతా విశ్వసించి ఉండేవారే. అలాంటప్పుడు (ఓ ముహమ్మద్- స!) జనులు విశ్వసించాల్సిందేనని నువ్వు వారిపై బలవంతం చేస్తావా? | వలౌ షాఅ రబ్బుక ల ఆమన మన్‌ ఫిల్ అర్ద్‌ి కుల్లుహుమ్ జమీఅ అఫ అన్‌త తుక్‌రిహున్నాస హత్తా యకూనూ ముత్‌మినీన్ (99) | وَلَوْ شَآءَ رَبُّكَ لَاٰمَنَ مَنْ فِي الْاَرْضِ كُلُّهُمْ جَمِيْعًا ؕ اَفَاَنْتَ تُكْرِهُ النَّاسَ حَتّٰى يَكُوْنُوْا مُؤْمِنِيْنَ ﴿٩٩﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع<br>అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث<br>త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ<br>జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ<br>జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **100** వాస్తవానికి దైవాజ్ఞ కానంత వరకూ ఎవడూ విశ్వసించడు. బుద్ధిహీనులపై అల్లాహ్ అశుద్ధతను వేసేస్తాడు. | వమా కాన లి నఫ్సిన్ అన్‌ తుత్‌మిన ఇల్లా బి ఇజ్‌నిల్లాహ్. వ యజ్‌అలు ర్రిజ్‌స అలల్లజీన లా యత్‌కిలూన్ (100) | وَمَا كَانَ لِنَفْسٍ اَنْ تُؤْمِنَ اِلَّا بِاِذْنِ اللّٰهِ ؕ وَيَجْعَلُ الرِّجْسَ عَلَى الَّذِيْنَ لَا يَعْقِلُوْنَ ۝١٠٠ |
| **101** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "ఆకాశాలలో, భూమిలో ఏ వస్తువు లయితే ఉన్నాయో వాటిని కాస్త (నిశితదృష్టితో) చూడండి!" విశ్వసించని వారికి సూచనలుగానీ, హెచ్చరికలు గానీ లాభదాయకం కాజాలవు. | కులి న్‌జ్వురూ మాజా ఫి స్సమావాతి వల్ అర్‌ద్వ్. వమా తుగ్‌నిల్ ఆయాతు వ న్నుజురు అన్‌ కౌమిల్ లా యుత్‌మినూన్ (101) | قُلِ انْظُرُوْا مَاذَا فِى السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَمَا تُغْنِى الْاٰيٰتُ وَالنُّذُرُ عَنْ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ ۝١٠١ |
| **102** బహుశా వీళ్లు తమకు పూర్వం గతించినవారికి ఎదురయిన సంఘటనల లాంటి వాటి కోసం ఎదురు చూస్తున్నారేమో! "సరే. అలా అయితే మీరూ నిరీక్షించండి. మీతో పాటే నేనూ నిరీక్షిస్తాను" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. | ఫ హల్ యన్‌తజ్వ్యిరూన ఇల్లా మిత్స్‌ల అయ్యామి ల్లజీన ఖలవ్ మిన్‌ కబ్‌లిహిమ్. కుల్ ఫన్‌త జ్వ్యిరూ ఇన్నీ మఅకుమ్ మినల్ మున్‌తజ్వ్యిరీన్ (102) | فَهَلْ يَنْتَظِرُوْنَ اِلَّا مِثْلَ اَيَّامِ الَّذِيْنَ خَلَوْا مِنْ قَبْلِهِمْ ؕ قُلْ فَانْتَظِرُوْۤا اِنِّىْ مَعَكُمْ مِّنَ الْمُنْتَظِرِيْنَ ۝١٠٢ |
| **103** మరి మేము మా ప్రవక్తలను, విశ్వసించినవారిని కాపాడేవారము. అదే విధంగా విశ్వసించిన వారిని కాపాడటం మా విధి. | త్సుమ్మ నునజ్జీ రుసులనా వల్లజీన ఆమనూ కజాలిక్. హక్కన్ అలైనా నున్‌జిల్ ముత్‌మినీన్. (103) | ثُمَّ نُنَجِّىْ رُسُلَنَا وَالَّذِيْنَ اٰمَنُوْا كَذٰلِكَ ۚ حَقًّا عَلَيْنَا نُنْجِ الْمُؤْمِنِيْنَ ۝١٠٣ |
| **104** (ప్రవక్తా!) వారికి చెప్పు: "ప్రజలారా! నా ధర్మం పట్ల మీకు సందేహం ఉంటే (వినండి), అల్లాహ్‌ను వదలిపెట్టి మీరు పూజించే వారిని నేను పూజించను. అయితే మీ ప్రాణాలను స్వాధీనం చేసుకునే అల్లాహ్‌ను నేను ఆరాధిస్తున్నాను. విశ్వసించే వారిలో ఉండాలని నాకు ఆదేశించబడింది." | కుల్ యా అయ్యుహ న్నాసు ఇన్‌ కున్‌తుమ్ ఫీ షక్కిమ్ మిన్‌ దీనీ ఫలా అత్‌బుదుల్లజీన తత్‌బుదూన మిన్‌దూనిల్లాహి వలాకిన్ అత్‌బుదుల్లాహ ల్లజీ యతవఫ్ఫాకుమ్. వ ఉమిర్‌తు అన్ అకూన మినల్ ముత్‌మినీన్ (104) | قُلْ يٰۤاَيُّهَا النَّاسُ اِنْ كُنْتُمْ فِىْ شَكٍّ مِّنْ دِيْنِىْ فَلَاۤ اَعْبُدُ الَّذِيْنَ تَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ وَلٰكِنْ اَعْبُدُ اللّٰهَ الَّذِىْ يَتَوَفّٰىكُمْ ۖۚ وَاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ۝١٠٤ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| **105** “పూర్తి ఏకాగ్రతతో (ఈ) ధర్మం వైపుకు అభిముఖం కావాలనీ, షిర్క్ చేసేవారిలో చేరిపోరాద”ని కూడా నాకు చెప్పబడింది. | వ అన్ అకిమ్ వజ్హక లిద్దీని హనీఫా. వలా తకూనన్న మినల్ ముష్రికీన్ (105) | وَاَنْ اَقِمْ وَجْهَكَ لِلدِّيْنِ حَنِيْفًا ۚ وَلَا تَكُوْنَنَّ مِنَ الْمُشْرِكِيْنَ ﴿١٠٥﴾ |
| **106** “అల్లాహ్‌ను వదలిపెట్టి నీకు ఎలాంటి లాభాన్నిగానీ, కీడునుగానీ కలిగించలేని దానిని నువ్వు ఆరాధించకు. ఒకవేళ అలాంటి పని చేశావంటే నువ్వు కూడా దుర్మార్గుల్లో ఒకడివవుతావు” (అని హెచ్చరించబడింది). | వలా తద్ఉ మిన్(దూనిల్లాహి మాలా యన్(ఫఉక వలా యద్యుర్రుక్. ఫ ఇన్( ఫఅల్‌త ఫ ఇన్నక ఇజమ్ మిన జ్జ్వాలిమీన్ (106) | وَلَا تَدْعُ مِنْ دُوْنِ اللّٰهِ مَا لَا يَنْفَعُكَ وَلَا يَضُرُّكَ ۚ فَاِنْ فَعَلْتَ فَاِنَّكَ اِذًا مِّنَ الظّٰلِمِيْنَ ﴿١٠٦﴾ |
| **107** ఒకవేళ అల్లాహ్ నిన్ను ఏదైనా బాధకు గురిచేస్తే ఆయన తప్ప మరో కరెవరూ దానిని దూరం చేయలేడు. ఒకవేళ ఆయన నీకు ఏదైనా మేలు చెయ్యగోరితే ఆయన కృపను అడ్డుకునేవాడు కూడా ఎవడూలేడు. ఆయన తన కృపను తన దాసులలో తాను కోరిన వారిపై కురిపిస్తాడు. ఆయన అమితంగా క్షమించేవాడు, అపారంగా కనికరించేవాడు. | వ ఇయ్( యమ్‌సస్‌కల్లాహు బి ద్యుర్రిన్( ఫలా కాషిఫ లహూ ఇల్లా హూ. వ ఇన్ యురిద్‌క బి ఖైరిన్( ఫలా రాద్ద లి ఫద్విలిహ్. యుస్వీబు బిహీ మయ్( యషాఉ మిన్ ఇబాదిహ్. వ హువల్ గఫూరు ర్రహీమ్ (107) | وَاِنْ يَّمْسَسْكَ اللّٰهُ بِضُرٍّ فَلَا كَاشِفَ لَهٗٓ اِلَّا هُوَ ۚ وَاِنْ يُّرِدْكَ بِخَيْرٍ فَلَا رَآدَّ لِفَضْلِهٖ ؕ يُصِيْبُ بِهٖ مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖ ؕ وَهُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ﴿١٠٧﴾ |
| **108** (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: “ప్రజలారా! మీ వద్దకు మీ ప్రభువు తరపు నుంచి సత్యం వచ్చేసింది. కాబట్టి ఇప్పుడు ఎవడైనా సన్మార్గానికి వస్తే అతడు తన (మంచి) కోసమే సన్మార్గానికి వస్తాడు. మరెవడైనా అపమార్గానికి లోనైతే ఆ అపమార్గం అతనికే హానికరం అవుతుంది. నేను మీపై నియమించబడిన కావలివాణ్ణి మాత్రం కాను.” | కుల్ యా అయ్యుహ న్నాసు కద్ జాఅకుముల్ హక్కు మిర్రబ్బికుమ్ ఫమని హ్‌తదా ఫ ఇన్నమా యహ్‌తదీ లి నఫ్‌సిహ్. వ మన్( ద్వల్ల ఫ ఇన్నమా యద్విల్లు అలైహా. వమా అన అలైకుమ్ బి వకీల్ (108) | قُلْ يٰٓاَيُّهَا النَّاسُ قَدْ جَآءَكُمُ الْحَقُّ مِنْ رَّبِّكُمْ ۚ فَمَنِ اهْتَدٰى فَاِنَّمَا يَهْتَدِيْ لِنَفْسِهٖ ۚ وَمَنْ ضَلَّ فَاِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ وَمَآ اَنَا عَلَيْكُمْ بِوَكِيْلٍ ﴿١٠٨﴾ |
| **109** (ఓ ప్రవక్తా!) నువ్వు నీ వద్దకు పంపబడే వహీని అనుసరిస్తూ ఉండు. అల్లాహ్ తీర్పు చేసేవరకూ ఓపిక పట్టు. ఆయన తీర్పు చేసే వారిలో కెల్లా శ్రేష్ఠుడు. | వత్తబిఅ్ మా యూహా ఇలైక వస్బిర్ హత్తా యహ్‌కుమ ల్లాహు వ హువ ఖైరుల్ హాకిమీన్ (109) | وَاتَّبِعْ مَا يُوْحٰٓى اِلَيْكَ وَاصْبِرْ حَتّٰى يَحْكُمَ اللّٰهُ ۚ وَهُوَ خَيْرُ الْحٰكِمِيْنَ ﴿١٠٩﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| 11. హూద్ | 11. సూరె హూద్ | 11 سُورَةُ هُودٍ مَكِّيَّةٌ |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ |
| 1 అలిఫ్ – లామ్– రా. ఇది ఒక గ్రంథం. దీని వాక్యాలు నిర్దుష్టమైనవిగా చేయబడ్డాయి. అవి వివేచనాపరుడు, సర్వం ఎరిగిన వాని తరఫు నుండి స్పష్టంగా విశదీకరించబడ్డాయి. | అలిఫ్ లామ్ రా. కితాబున్ ఉహ్కిమత్ ఆయాతుహూ త్సుమ్మ ఫుస్సిలత్ మిల్లదున్ హకీమిన్ ఖబీర్ (1) | الٓرٰ ۚ كِتٰبٌ اُحۡكِمَتۡ اٰيٰتُهٗ ثُمَّ فُصِّلَتۡ مِنۡ لَّدُنۡ حَكِيۡمٍ خَبِيۡرٍۙ ① |
| 2 అల్లాహ్‌ను తప్ప వేరెవరినీ ఆరాధించరాదు (అని వాటిలో చెప్పబడింది). నేను ఆయన తరఫున మిమ్మల్ని భయపెట్టేవాడిని, మీకు శుభవార్తను వినిపించేవాడిని. | అల్లా తఅ్‌బుదూ ఇల్లల్లాహ్. ఇన్ననీ లకుమ్ మిన్‌హు నజీరువ్‌ వ బషీర్ (2) | اَلَّا تَعۡبُدُوۡۤا اِلَّا اللّٰهَ ؕ اِنَّنِىۡ لَـكُمۡ مِّنۡهُ نَذِيۡرٌ وَّبَشِيۡرٌ ۙ ② |
| 3 ఇంకా మీరు మీ తప్పుల మన్నింపు కోసం మీ ప్రభువును వేడుకోండి. తర్వాత (పశ్చాత్తాపంతో) ఆయన వైపుకే మరలండి. ఒక నిర్ధారిత కాలం వరకూ ఆయన మీకు మంచి (జీవన) సామగ్రిని సమకూరుస్తాడు. ఎక్కువగా ఆచరణ చేసే ప్రతి ఒక్కరికీ ఎక్కువ పుణ్యఫలం ప్రసాదిస్తాడు. ఒకవేళ మీరు గనక విముఖత ప్రదర్శించిన పక్షంలో ఒకానొక మహా దినాన (ప్రళయ దినాన) మిమ్మల్ని చుట్టుముట్టే శిక్ష గురించి నేను భయపడుతున్నాను. | వ అనిస్తగ్‌ఫిరూ రబ్బకుమ్ త్సుమ్మ తూబూ ఇలైహి యుమత్తిఅ్‌కుమ్ మతాఅన్ హసనన్ ఇలా అజలిమ్ ముసమ్మవ్‌ వ యుఅ్‌తి కుల్ల జీ ఫద్‌లిన్‌ ఫద్‌లహ్. వ ఇన్‌ తవల్లవ్ ఫ ఇన్నీ అఖాఫు అలైకుమ్ అజాబ యౌమిన్‌ కబీర్ (3) | وَّاَنِ اسۡتَغۡفِرُوۡا رَبَّكُمۡ ثُمَّ تُوۡبُوۡۤا اِلَيۡهِ يُمَتِّعۡكُمۡ مَّتَاعًا حَسَنًا اِلٰٓى اَجَلٍ مُّسَمًّى وَّيُؤۡتِ كُلَّ ذِىۡ فَضۡلٍ فَضۡلَهٗ ؕ وَاِنۡ تَوَلَّوۡا فَاِنِّىۡۤ اَخَافُ عَلَيۡكُمۡ عَذَابَ يَوۡمٍ كَبِيۡرٍ ③ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూఁ...అగ్హూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| 4 మీరు మరలిపోవలసింది అల్లాహ్ వద్దకే. ఆయన అన్నింటిపై అధికారం కలవాడు. | ఇలల్లాహి మర్జిఉకుమ్ వ హువ అలా కుల్లి షైఇన్ కదీర్ (4) | إِلَى اللَّهِ مَرْجِعُكُمْ ۖ وَهُوَ عَلَىٰ كُلِّ شَيْءٍ قَدِيرٌ ④ |
| 5 వారు తమ (గోప్య) విషయాలను (అల్లాహ్ నుండి) రహస్యంగా పెట్టడానికి తమ రొమ్ములను ముడుచుకుంటున్నారు. వినండి! వారు బట్టలతో తమను తాము కప్పుకున్నప్పుడు కూడా వారు దాచేదీ, బయల్పరచేదీ – అంతా ఆయన తెలుసుకుంటాడు. నిశ్చయంగా ఆయన గుండెల్లోని గుట్టును సయితం ఎరిగినవాడు. | అలా ఇన్నహుమ్ యస్నూన స్సుదూరహుమ్ లి యస్తఖ్ఫూ మిన్హు. అలా హీన యస్తగ్షూన సియాబహుమ్ యఅలము మా యుసిర్రూన వమా యుఅలినూన్. ఇన్నహూ అలీముమ్ బి జాతి స్సుదూర్ (5) | أَلَا إِنَّهُمْ يَثْنُونَ صُدُورَهُمْ لِيَسْتَخْفُوا مِنْهُ ۚ أَلَا حِينَ يَسْتَغْشُونَ ثِيَابَهُمْ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ ۚ إِنَّهُ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ⑤ |
| 6 భూమిలో సంచరించే ప్రాణులన్నిం టికీ ఆహారాన్ని సమకూర్చే బాధ్యత అల్లాహ్‌దే. అవి ఆగి ఉండే, అప్పగించబడే స్థానాలు[1] కూడా ఆయనకు తెలుసు. అవన్నీ స్పష్టమైన గ్రంథంలో నమోదై ఉన్నాయి. | వమా మిన్ దాబ్బతిన్ ఫిల్ అర్ద్వి ఇల్లా అలల్లాహి రిజ్కుహా వ యఅలము ముస్తకర్రహా వ ముస్తౌదఅహా. కుల్లున్ ఫీ కితాబిమ్ ముబీన్ (6) | وَمَا مِنْ دَابَّةٍ فِي الْأَرْضِ إِلَّا عَلَى اللَّهِ رِزْقُهَا وَيَعْلَمُ مُسْتَقَرَّهَا وَمُسْتَوْدَعَهَا ۚ كُلٌّ فِي كِتَابٍ مُبِينٍ ⑥ |
| 7 మీలో మంచి పనులు చేసే వారెవరో పరీక్షించే నిమిత్తం ఆయన ఆరు రోజులలో ఆకాశాలనూ, భూమినీ సృష్టించాడు. (అంతకు ముందు) ఆయన సింహాసనం (అర్ష్) నీటిపై ఉండేది. "మీరు చనిపోయిన తరువాత మళ్లీలేపబడతారు" అని నువ్వు వారికి చెప్పా | వ హువల్లజీ ఖలక స్సమావాతి వల్ అర్ద్వ ఫీ సిత్తతి అయ్యామివ్ వ కాన అర్షుహూ అలల్ మాఇ లి యబ్లువకుమ్ అయ్యుకుమ్ అహ్సను అమలా వల ఇన్ కుల్త ఇన్నకుమ్ మబ్ఊసూన మిమ్ బఅదిల్ మౌతి ల యకూలన్న ల్లజీన | وَهُوَ الَّذِي خَلَقَ السَّمَاوَاتِ وَالْأَرْضَ فِي سِتَّةِ أَيَّامٍ وَكَانَ عَرْشُهُ عَلَى الْمَاءِ لِيَبْلُوَكُمْ أَيُّكُمْ أَحْسَنُ عَمَلًا ۗ وَلَئِنْ قُلْتَ إِنَّكُمْ مَبْعُوثُونَ مِنْ بَعْدِ الْمَوْتِ لَيَقُولَنَّ الَّذِينَ |

1. అయితే ఇమామ్ షౌకానీ ఇలా అంటున్నారు: "మాతృగర్భం నివాస స్థానం, మరణానంతరం చేర్చబడే చోటు అప్పగించబడే స్థానం." ఇమామ్ హాకిమ్ గారి ఒక ఉల్లేఖనం ఆధారంగా ఈ అభిప్రాయమే పరిగణనలోకి తీసుకోదగ్గది.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



- ع / అ్ — అ్ ఇ్ ఈ్ ఉ్ ఊ్ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.
- ذ ز / జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

- ث / త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం: ఉదా: త్సునామీ, సంవత్సరం.
- ظ / జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| వంటే,"ఇది పచ్చి ఇంద్రజాలం తప్ప మరొకటికాదు" అని అవిశ్వాసులు తప్పకుండా సమాధానమిస్తారు. | కఫరూ ఇన్ హాజా ఇల్లా సిహ్ రుమ్ ముబీన్ (7) | كَفَرُوْٓا اِنْ هٰذَآ اِلَّا سِحْرٌ مُّبِيْنٌ ۞٧ |
| 8 ఒకవేళ మేము వారికి పడే శిక్షను కొంతవ్యవధి వరకు వాయిదా వేస్తే, "ఆశిక్ష పడకుండా అడ్డుకుంటున్న వస్తువుఏది?" అంటారు. వినండి! అది వచ్చిపడిన రోజు వారినుంచి అది తొలగిపోవటంఅనేది జరగదు. దేనిగురించి వారు పరిహసించేవారో అదే వారిని చుట్టుముడుతుంది. | వల ఇన్ అఖ్ఖర్‌నా అన్‌హుముల్ అజాబ ఇలా ఉమ్మతిమ్ మఅ్‌దూదతిల్ ల యఖూలున్న మా యహ్ బిసుహ్. అలా యౌమ యఅ్‌తీహిమ్ లైస మస్‌రూఫన్ అన్‌హుమ్ వ హాఖ బిహిమ్ మా కానూ బిహీ యస్‌తహ్‌జిఊన్ (8) | وَلَئِنْ اَخَّرْنَا عَنْهُمُ الْعَذَابَ اِلٰٓى اُمَّةٍ مَّعْدُوْدَةٍ لَّيَقُوْلُنَّ مَا يَحْبِسُهٗ ۗ اَلَا يَوْمَ يَاْتِيْهِمْ لَيْسَ مَصْرُوْفًا عَنْهُمْ وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۞٨ |
| 9 మేము మనిషికి ఏదైనా మా కారుణ్యం రుచిని చూపి, దాన్ని గనక అతన్నుంచి తిరిగి తీసేసుకుంటే అతను నిరాశ చెందుతాడు; కృతఘ్నుడుగా మారిపోతాడు. | వల ఇన్ అజఖ్‌నల్ ఇన్‌సాన మిన్నా రహ్‌మతన్ త్సుమ్మ నజఅ్‌నాహు మిన్‌హు. ఇన్నహూ ల యఊసున్ కఫూర్ (9) | وَلَئِنْ اَذَقْنَا الْاِنْسَانَ مِنَّا رَحْمَةً ثُمَّ نَزَعْنٰهَا مِنْهُ ۚ اِنَّهٗ لَيَـُٔوْسٌ كَفُوْرٌ ۞٩ |
| 10 అతనికి కలిగిన కష్టాల తరువాత మేము గనక అతనికేదైనా అనుగ్రహం రుచి చూపితే, "(హమ్మయ్య!) నా దురవస్థలన్నీ దూరమైపోయాయి" అని అంటాడు. నిశ్చయంగా అతడు ' మిడిసిపడతాడు. గొప్పలు చెప్పుకుంటాడు. | వల ఇన్ అజఖ్‌నాహు నఅ్‌మాఅ బఅ్‌ద ద్వర్రాఅ మస్సత్‌హు ల యఖూలన్న జహబ స్సయ్యిఆతు అన్నీ. ఇన్నహూ ల ఫరిహున్ ఫఖూర్ (10) | وَلَئِنْ اَذَقْنٰهُ نَعْمَآءَ بَعْدَ ضَرَّآءَ مَسَّتْهُ لَيَقُوْلَنَّ ذَهَبَ السَّيِّاٰتُ عَنِّيْ ۗ اِنَّهٗ لَفَرِحٌ فَخُوْرٌ ۞١٠ |
| 11 అయితే సహనం వహించి, మంచి పనులు చేసేవారు మాత్రం అటువంటి వారు కారు. ఇలాంటి వారి కోసమే మన్నింపూ, గొప్ప పుణ్యఫలమూ ఉన్నాయి. | ఇల్లల్లజీన స్వబరూ వ అమిలుస్ స్వాలిహాత్. ఉలాఇక లహుమ్ మగ్‌ఫిరతున్ వ అజ్‌రున్ కబీర్ (11) | اِلَّا الَّذِيْنَ صَبَرُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ ۗ اُولٰٓئِكَ لَهُمْ مَّغْفِرَةٌ وَّاَجْرٌ كَبِيْرٌ ۞١١ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూఁ...అగ్హూఁ... అన్నట్లు; గ్టర్ గ్హూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 12 (ఓ ప్రవక్తా!) బహుశా నీ వద్దకు పంపబడే వహీలో ఏదైనా భాగాన్ని వదలి వేస్తావేమో! "ఇతనిపై ధనాగారం ఎందుకు అవతరించలేదు? పోనీ, ఇతనితోపాటు దైవదూత అయినా ఎందుకు రాలేదు?" అని వారు చెప్పేమాటలు నీకు మన స్తాపం కలిగించినట్లున్నాయి. చూడు! నువ్వు భయపెట్టేవాడివి మాత్రమే. అన్ని విషయాలకు బాధ్యుడు అల్లాహ్. | ఫ లఅల్లక తారికుమ్ బఅ్ద్వ మా యూహా ఇలైక వ ద్వాఇఖుమ్ఁ బిహీ స్వద్‌రుక అయ్ఁ యఖూలూ లౌలా ఉన్ఁజిల అలైహి కన్ఁజున్ అవ్ జాఅ మఅహూ మలక్. ఇన్నమా అన్ఁత నజీర్. వల్లాహు అలా కుల్లి షైఇవ్ఁ వకీల్ (12) | فَلَعَلَّكَ تَارِكٌۢ بَعۡضَ مَا يُوۡحٰۤى اِلَيۡكَ وَضَآئِقٌۢ بِهٖ صَدۡرُكَ اَنۡ يَّقُوۡلُوۡا لَوۡلَاۤ اُنۡزِلَ عَلَيۡهِ كَنۡزٌ اَوۡ جَآءَ مَعَهٗ مَلَكٌ ؕ اِنَّمَاۤ اَنۡتَ نَذِيۡرٌ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَىۡءٍ وَّكِيۡلٌ ﴿۱۲﴾ |
| 13 ఏమిటీ, అతనే (ప్రవక్తే) ఈ ఖురానును కల్పించుకున్నాడని వాళ్ళంటున్నారా? "మరైతే మీరు కూడా ఇలాంటి పది సూరాలు కల్పించి తీసుకురండి. మీరు సత్య వంతులే అయితే, అల్లాహ్‌ను తప్ప మీరు పిలువగలిగితే దీని సహాయం కోసం ఎవరినైనా పిలుచుకోండి" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. | అమ్ యఖూలూన ఫ్‌తరాహ్. ఖుల్ ఫఅ్తూ బి అష్‌రి సువరిమ్ మిత్స్‌లిహీ ముఫ్‌తరయాతివ్ఁ వద్ఉఊ మని స్తతఅ్‌తుమ్ మిన్ఁ దూనిల్లాహి ఇన్ఁ కున్ఁతుమ్ స్వాదిఖీన్ (13) | اَمۡ يَقُوۡلُوۡنَ افۡتَرٰٮهُ ؕ قُلۡ فَاۡتُوۡا بِعَشۡرِ سُوَرٍ مِّثۡلِهٖ مُفۡتَرَيٰتٍ وَّادۡعُوۡا مَنِ اسۡتَطَعۡتُمۡ مِّنۡ دُوۡنِ اللّٰهِ اِنۡ كُنۡتُمۡ صٰدِقِيۡنَ ﴿۱۳﴾ |
| 14 మరి వారు గనక మీ సవాలును స్వీకరించకపోతే, ఈ ఖుర్ఆన్ దైవజ్ఞానంతో అవతరింపజేయబడిందనీ, ఆయన తప్ప మరో ఆరాధ్య దైవం లేనే లేదని తెలుసుకోండి. మరి ఇప్పుడైనా మీరు ముస్లింలవుతారా? | ఫ ఇల్లమ్ యస్‌తజీబూ లకుమ్ ఫఅ్‌లమూ అన్నమా ఉన్ఁజిల బి ఇల్‌మిల్లాహి వ అల్లా ఇలాహ ఇల్లా హువ. ఫ హల్ అన్ఁతుమ్ ముస్‌లిమూన్ (14) | فَاِلَّمۡ يَسۡتَجِيۡبُوۡا لَـكُمۡ فَاعۡلَمُوۡۤا اَنَّمَاۤ اُنۡزِلَ بِعِلۡمِ اللّٰهِ وَاَنۡ لَّاۤ اِلٰهَ اِلَّا هُوَ ۚ فَهَلۡ اَنۡتُمۡ مُّسۡلِمُوۡنَ ﴿۱۴﴾ |
| 15 ఎవరయితే ప్రాపంచిక జీవితం పట్ల, దాని అందచందాల పట్ల వ్యామోహితులవుతున్నారో అలాంటి | మన్ఁ కాన యురీదుల్ హయాత ద్దున్‌యా వ జీనతహా నువఫ్ఫి | مَنۡ كَانَ يُرِيۡدُ الۡحَيٰوةَ الدُّنۡيَا وَزِيۡنَتَهَا نُوَفِّ اِلَيۡهِمۡ اَعۡمَالَهُمۡ |

https://teluguislam.net/quran/



ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| వారికి వారి కర్మలను (వాటి ఫలితాన్ని) మేము ఇక్కడే పూర్తిగా ఇచ్చేస్తాము. ఇక్కడ (ప్రపంచంలో) వారికి ఏ లోటూ జరగదు. | ఇలైహిమ్ అత్‌మాలహుమ్ ఫీహా వ హుమ్ ఫీహా లా యుబ్‌ఖ సూన్ (15) | فِيهَا وَهُمْ فِيهَا لَا يُبْخَسُونَ ﴿١٥﴾ |
| 16 అయితే అలాంటి వారికి పరలోకంలో అగ్ని తప్ప మరేమీ లభించదు. ప్రపంచంలో వారు చేసుకున్నదంతా వృథా అయిపోతుంది. వారు చేసే పనులన్నీ మిథ్యగా మారిపోతాయి. | ఉలాఇక ల్లజీన లైస లహుమ్ ఫిల్ ఆఖిరతి ఇల్ల న్నారు వ హబిత్వ మా స్వనఊ ఫీహా వ బాత్విలుమ్ మా కానూ యఅ్‌మ లూన్ (16) | أُولَٰٓئِكَ الَّذِينَ لَيْسَ لَهُمْ فِي الْآخِرَةِ إِلَّا النَّارُ ۖ وَحَبِطَ مَا صَنَعُوا فِيهَا وَبَٰطِلٌ مَّا كَانُوا يَعْمَلُونَ ﴿١٦﴾ |
| 17 ఒక వ్యక్తి తన ప్రభువు తరఫు నుండి వచ్చిన నిదర్శనాన్ని కలిగి వున్నాడు, దాంతోపాటు అల్లాహ్ వద్ద నుంచి వచ్చిన దానిని సాక్షిగా కలిగి ఉన్నాడు, అంతకు మునుపు మార్గదర్శకంగా, కారుణ్యంగా ఉన్న మూసా గ్రంథాన్ని (కూడా సాక్షిగా) కలిగి ఉన్నాడు. అటువంటి వ్యక్తి (ఇతరులతో ఎలా సమానుడవుతాడు?) ఇలాంటివారే దానిని (ఖుర్ఆన్‌ను) విశ్వసిస్తారు. అన్ని వర్గాలలోనూ[2] ఎవరెవరు దానిని త్రోసిపుచ్చుతారో – వారికి వాగ్దానం | అఫ మన్‌ కాన అలా బయ్యిన తిమ్ మిర్రబ్బిహీ వ యత్‌లూహు షాహిదుమ్ మిన్‌హు వ మిన్‌ కబ్‌లిహీ కితాబు మూసా ఇమా మవ్‌ వ రహ్‌మహ్. ఉలాఇక యుఅ్‌మినూన బిహ్. వ మయ్‌ యక్‌ఫుర్ బిహీ మినల్ అహ్‌జాబి ఫన్నారు మౌఇదుహ్. ఫలా తకు ఫీ మిర్‌యతిమ్ మిన్‌హు ఇన్న | أَفَمَن كَانَ عَلَىٰ بَيِّنَةٍ مِّن رَّبِّهِۦ وَيَتْلُوهُ شَاهِدٌ مِّنْهُ وَمِن قَبْلِهِۦ كِتَٰبُ مُوسَىٰٓ إِمَامًا وَرَحْمَةً ۚ أُولَٰٓئِكَ يُؤْمِنُونَ بِهِۦ ۚ وَمَن يَكْفُرْ بِهِۦ مِنَ الْأَحْزَابِ فَالنَّارُ مَوْعِدُهُۥ ۚ فَلَا تَكُ فِي مِرْيَةٍ مِّنْهُ ۚ إِنَّهُ الْحَقُّ مِن رَّبِّكَ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُونَ ﴿١٧﴾ |

2. "అన్ని వర్గాలు" (అహ్‌జాబ్) అంటే భూమండలంపై నివసించిన అన్ని మతాలవారు అన్నమాట! వారిలో ఎవరు అంతిమ దైవప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను విశ్వసించకపోయినా వారి నివాస స్థానం నరకం అవుతుంది. ఆ మాటే హదీసులో ఈ విధంగా అనబడింది: మహనీయ ముహమ్మద్ (సఅసం) ఈ విధంగా ప్రవచించారు– "ఎవరి చేతిలో నా ప్రాణముందో ఆ శక్తిమంతుని సాక్షిగా! ఈ ఉమ్మత్ (సమాజంలోని) ఏ యూదుడు, మరే క్రైస్తవుడు అయినా నా దైవదౌత్యం గురించి విన్న మీదట కూడా విశ్వసించకపోతే అతడు నరకానికి ఆహుతి అవుతాడు" (సహీహ్ ముస్లిం–కితాబుల్ ఈమాన్). ఈ విషయం ఇంతకుముందు బఖరా సూరా 62వ ఆయతులోనూ, నిసా సూరా 150, 152 ఆయతులలోనూ వచ్చింది).

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح ఫ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా.

خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూఁ...అగ్గూఁ... అన్నట్లు; గటర్ గ్గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| చెయ్యబడిన– గమ్యస్థానం నరకం. కనుక (ఓ ప్రవక్తా!) దీని విషయంలో నువ్వు ఎలాంటి సందేహానికి లోనుకారాదు. నిస్సందేహంగా ఇది నీ ప్రభువు తరఫు నుంచి వచ్చిన సత్యం. కాని చాలామంది (ఈ సత్యాన్ని) విశ్వసించరు. | హుల్ హఖ్ఖు మిర్రబ్బిక వలాకిన్న అక్త్సర న్నాసి లా యుఅ్మి నూన్ (17) | |
| 18 అల్లాహ్‌కు అబద్ధాన్ని అంటగట్టే వాడికన్నా పరమదుర్మార్గుడు ఎవడుంటాడు? ఇలాంటి వారంతా తమ ప్రభువు సమక్షంలో హాజరు పరచబడతారు. "తమ ప్రభువుపై అసత్యాలను కల్పించిన వారు వీళ్ళే" అని సాక్షులు సాక్ష్యమిస్తారు. వినండి! (అలాంటి) దుర్మార్గులపై దేవుని శాపం పడుతుంది. | వ మన్ అజ్లేలము మిమ్మనిఫ్ తరా అలల్లాహి కజిబా. ఉలాఇక యుఅ్రద్వూన అలా రబ్బిహిమ్ వ యకూలుల్ అష్హాదు హాఉలాఇ ల్లజీన కజబూ అలా రబ్బిహిమ్. అలా లఅ్నతుల్లాహి అల జ్జ్వాలిమీన్ (18) | وَمَنْ أَظْلَمُ مِمَّنِ افْتَرَىٰ عَلَى اللَّهِ كَذِبًا ۚ أُولَٰئِكَ يُعْرَضُونَ عَلَىٰ رَبِّهِمْ وَيَقُولُ الْأَشْهَادُ هَٰؤُلَاءِ الَّذِينَ كَذَبُوا عَلَىٰ رَبِّهِمْ ۚ أَلَا لَعْنَةُ اللَّهِ عَلَى الظَّالِمِينَ ⑱ |
| 19 వారు దైవమార్గం నుంచి (జనులను) ఆపుతారు. అందులో వక్రతను వెతుకుతారు – వారే పరలోకాన్ని తిరస్కరించేవారు. | అల్లజీన యసుద్దూన అన్‌ సబీలిల్లాహి వ యబ్గూనహా ఇవజా. వ హుమ్ బిల్ ఆఖిరతి హుమ్ కాఫిరూన్ (19) | الَّذِينَ يَصُدُّونَ عَن سَبِيلِ اللَّهِ وَيَبْغُونَهَا عِوَجًا وَهُم بِالْآخِرَةِ هُمْ كَافِرُونَ ⑲ |
| 20 వారు భూమిపై (అల్లాహ్‌ను) నిస్సహాయునిగానూ చేయలేక పోయారు, అల్లాహ్‌కు వ్యతిరేకంగా వారిని సమర్థించేవారు కూడా లేకపోయారు. వారికి విధించబడే శిక్ష రెండింతలు చేయబడుతుంది. వారు వినగలిగే వారూ కాదు, చూడగలిగే వారూ కాదు. | ఉలాఇక లమ్ యకూనూ ముఅ్జిజీన ఫిల్ అర్ద్వి వమా కాన లహుమ్ మిన్‌దూనిల్లాహి మిన్ అవ్లియాఅ్. యుద్వాఅఫు లహుముల్ అజాబ్. మా కానూ యస్తతీఊన స్సమ్అ వమా కానూ యుబ్స్విరూన్ (20) | أُولَٰئِكَ لَمْ يَكُونُوا مُعْجِزِينَ فِي الْأَرْضِ وَمَا كَانَ لَهُم مِّن دُونِ اللَّهِ مِنْ أَوْلِيَاءَ ۘ يُضَاعَفُ لَهُمُ الْعَذَابُ ۚ مَا كَانُوا يَسْتَطِيعُونَ السَّمْعَ وَمَا كَانُوا يُبْصِرُونَ ⑳ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ: 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **21** తమను తాము స్వయంగా నష్టానికి గురిచేసుకున్నవారు వీరే. వారు కల్పించుకున్నదంతా వారి నుండి మటుమాయమై పోయింది. | ఉలాఇకల్లజీన ఖసిరూ అన్ఫుసహుమ్ వ ద్వల్ల అన్‌హుమ్ మా కానూ యఫ్తరూన్ (21) | أُولَٰئِكَ الَّذِينَ خَسِرُوا أَنفُسَهُمْ<br>وَضَلَّ عَنْهُم مَّا كَانُوا يَفْتَرُونَ ﴿٢١﴾ |
| **22** నిశ్చయంగా పరలోకంలో అందరికన్నా ఘోరంగా నష్టపోయే వారంటే వారే. | లా జరమ అన్నహుమ్ ఫిల్ ఆఖిరతి హుముల్ అఖ్సరూన్ (22) | لَا جَرَمَ أَنَّهُمْ فِي الْآخِرَةِ هُمُ<br>الْأَخْسَرُونَ ﴿٢٢﴾ |
| **23** ఇకపోతే విశ్వసించి మంచి పనులు చేసినవారూ, తమ ప్రభువు వైపుకు మొగ్గినవారూ– వారే స్వర్గవాసులు. అందులో వారు కలకాలం ఉంటారు. | ఇన్నల్లజీన ఆమనూ వ అమిలుస్స్వాలిహాతి వ అఖ్‌బతూ ఇలా రబ్బిహిమ్ ఉలాఇక అస్హాబుల్ జన్నహ్. హుమ్ ఫీహా ఖాలిదూన్ (23) | إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ<br>وَأَخْبَتُوا إِلَىٰ رَبِّهِمْ أُولَٰئِكَ<br>أَصْحَابُ الْجَنَّةِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢٣﴾ |
| **24** ఈ రెండు వర్గాల ఉదాహరణ ఇలా ఉంది: వారిలో ఒకడు గుడ్డివాడు, చెవిటివాడు. మరొకడు చూడగలిగే, వినగలిగే వాడు – వీరిద్దరూ పోలికలో సమానులవుతారా? అయినా మీరు గుణపాఠం గ్రహించరే?! | మత్సలుల్ ఫరీఖైని కల్ అఅ్‌మా వల్ అస్వమ్మి వల్ బస్వీరి వస్సమీఇ. హల్ యస్తవియాని మత్సలా. అఫలా తజక్కరూన్ (24) | مَثَلُ الْفَرِيقَيْنِ كَالْأَعْمَىٰ وَالْأَصَمِّ<br>وَالْبَصِيرِ وَالسَّمِيعِ ۚ هَلْ<br>يَسْتَوِيَانِ مَثَلًا ۚ أَفَلَا تَذَكَّرُونَ ﴿٢٤﴾ |
| **25** మేము నూహు(అలైహిస్సలాం)ను ప్రవక్తగా చేసి అతని జాతి వద్దకు పంపాము. "నేను మిమ్మల్ని స్పష్టంగా హెచ్చరించే వాడను. | వ లకద్ అర్‌సల్‌నా నూహన్ ఇలా కౌమిహీ ఇన్నీ లకుమ్ నజీరుమ్ ముబీన్ (25) | وَلَقَدْ أَرْسَلْنَا نُوحًا إِلَىٰ<br>قَوْمِهِ إِنِّي لَكُمْ نَذِيرٌ مُّبِينٌ ﴿٢٥﴾ |
| **26** "మీరు అల్లాహ్‌ను తప్ప మరొకరిని ఆరాధించకండి. మీరు బాధాకరమైన దినాన శిక్షించబడతారేమోనన్న భయం నాకుంది' (అని అతను చెప్పాడు.) | అల్లా తఅ్‌బుదూ ఇల్లల్లాహ్. ఇన్నీ అఖాఫు అలైకుమ్ అజాబ యౌమిన్ అలీమ్ (26) | أَن لَّا تَعْبُدُوا إِلَّا اللَّهَ ۖ إِنِّي أَخَافُ<br>عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ أَلِيمٍ ﴿٢٦﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గ్హటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 27 అప్పుడు అతని జాతికి చెందిన అవిశ్వాసుల సర్దారులు ఇలా సమాధాన మిచ్చారు: "మా దృష్టిలో నువ్వు మాలాంటి ఒక మానవ మాత్రుడివే తప్ప మరేమీ కావు. ఇంకా మేము గమనిస్తున్నాము, మాలోని అల్పులైనవారే ఆలోచించ కుండా, అర్థం చేసుకోకుండా నిన్ను అనుసరిస్తున్నారు. కనుక మాపై మీ కెలాంటి ప్రాధాన్యతగాని ఉన్నట్లు కాన రావటంలేదు. పైగా మేము మిమ్మల్ని అబద్ధాలకోరులుగా భావి స్తున్నాము." | ఫ కాలల్ మలఉ ల్లజీన కఫరూ మిన్ కౌమిహీ మా నరాక ఇల్లా బషరమ్ మిత్ఁలనా వమా నరాక త్తబఅక ఇల్లల్లజీన హుమ్ అరాజిలునా బాదియ ర్రఅయ్. వమా నరా లకుమ్ అలైనా మిన్ ఫద్ఁలిమ్ బల్ నజున్నుకుమ్ కాజిబీన్ (27) | فَقَالَ الْمَلَأُ الَّذِينَ كَفَرُوا مِنْ قَوْمِهِ مَا نَرَاكَ إِلَّا بَشَرًا مِثْلَنَا وَمَا نَرَاكَ اتَّبَعَكَ إِلَّا الَّذِينَ هُمْ أَرَاذِلُنَا بَادِيَ الرَّأْيِ ۚ وَمَا نَرَىٰ لَكُمْ عَلَيْنَا مِنْ فَضْلٍ بَلْ نَظُنُّكُمْ كَاذِبِينَ ﴿٢٧﴾ |
| 28 నూహ్ ఇలా అన్నాడు: "నా జాతివారలారా! ఒకవేళ నేను నా ప్రభువు తరపున వచ్చిన స్పష్టమైన నిదర్శనంపై ఉండి, ఆయన నాకు తన ప్రత్యేక కారుణ్యభాగాన్ని కూడా కలుగజేసి ఉండి,అది మీకు కనిపిం చకపోతే (నేనేం చేయను?!) మీ కిష్టం లేకపోయినా బలవంతంగా మేము దాన్ని మీ మీద ఎలా రుద్ద గలం? | కాల యా కౌమి అ రఐతుమ్ ఇన్ కున్తు అలా బయ్యిన తిమ్ మిర్రబ్బీ వ ఆతానీ రహ్మ తమ్ మిన్ ఇన్దిహీ ఫ ఉమ్మి యత్ అలైకుమ్. అ నుల్జిము కుమూహా వ అన్తుమ్ లహా కారిహూన్ (28) | قَالَ يَا قَوْمِ أَرَأَيْتُمْ إِنْ كُنْتُ عَلَىٰ بَيِّنَةٍ مِنْ رَبِّي وَآتَانِي رَحْمَةً مِنْ عِنْدِهِ فَعُمِّيَتْ عَلَيْكُمْ أَنُلْزِمُكُمُوهَا وَأَنْتُمْ لَهَا كَارِهُونَ ﴿٢٨﴾ |
| 29 "నాజాతి ప్రజలారా! ఈ కర్తవ్య నిర్వహణకుగాను నేను మీ నుంచి ఎలాంటి ధనాన్నీ కోరటంలేదు. నా ప్రతిఫలమైతే అల్లాహ్ వద్ద ఉంది. నేను విశ్వాసులను నా వద్ద నుంచి గెంటివేయలేను. వారెలాగూ తమ ప్రభువును కలుసుకోవలసిన వాళ్ళే. | వ యా కౌమి లా అస్అలుకుమ్ అలైహి మాలా. ఇన్ అజ్రియ ఇల్లా అలల్లాహి వమా అన బి త్వారిది ల్లజీన ఆమనూ. ఇన్న హుమ్ ములాకూ రబ్బిహిమ్ | وَيَا قَوْمِ لَا أَسْأَلُكُمْ عَلَيْهِ مَالًا ۖ إِنْ أَجْرِيَ إِلَّا عَلَى اللَّهِ ۚ وَمَا أَنَا بِطَارِدِ الَّذِينَ آمَنُوا ۚ إِنَّهُمْ مُلَاقُو رَبِّهِمْ وَلَٰكِنِّي أَرَاكُمْ |

Shanti Margam Publications, Hyd \| Ph: 7730016040

| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز ذ జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ఠ్గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| కాని మీరు మాత్రం నాకు అజ్ఞానంగా ప్రవర్తిస్తున్నట్లు కనిపిస్తున్నారు. | వలాకిన్నీ అరాకుమ్ కౌమన్‌ తజ్‌హలూన్ (29) | قَوْمًا تَجْهَلُوْنَ ﴿٢٩﴾ |
| 30 "నా జాతి జనులారా! ఒకవేళ నేను వారిని నా వద్ద నుంచి గెంటి వేసినట్లయితే, అల్లాహ్‌కు వ్యతిరేకంగా నాకు సహాయపడే వాడెవడుంటాడు? మీరు బొత్తిగా హిత బోధను గ్రహించరా? | వ యా కౌమి మయ్‌ యన్‌స్సురునీ మినల్లాహి ఇన్‌ త్వరత్తుహుమ్. అఫలా తజక్కరూన్ (30) | وَيٰقَوْمِ مَنْ يَّنْصُرُنِيْ مِنَ اللّٰهِ اِنْ طَرَدْتُّهُمْ ؕ اَفَلَا تَذَكَّرُوْنَ ﴿٣٠﴾ |
| 31 "నా దగ్గర అల్లాహ్ నిధులున్నాయని నేను మీతో అనటం లేదే! (వినండి!) నాదగ్గర అగోచర జ్ఞానం కూడా లేదు. నేను దైవదూతనని కూడా అనటంలేదు. మీరు చిన్న చూపు చూస్తున్నవారికి అల్లాహ్ ఏ మేలూ చెయ్యబోడని కూడా నేను చెప్పటం లేదు. వారి ఆంతర్యాలలో ఉన్న దానిని అల్లాహ్ బాగా ఎరిగినవాడు. ఒకవేళ నేను గనక అలాంటి మాట ఏదైనా అంటే నేనూ దుర్మార్గుల్లో ఒకడిగా పరిగణించబడతాను." | వలా అకూలు లకుమ్ ఇన్‌దీ ఖజాఇనుల్లాహి వలా అత్‌లముల్ గైబ వలా అకూలు ఇన్నీ మలకున్‌ వలా అకూలు లిల్లజీన తజ్‌దరీ అత్‌యునుకుమ్ లయ్‌ యుత్‌తియహుముల్లాహు ఖైరా. అల్లాహు అత్‌లము బిమా ఫీ అన్‌ఫుసిహిమ్. ఇన్నీ ఇజల్ ల మినజ్ జ్వాలిమీన్ (31) | وَلَاۤ اَقُوْلُ لَكُمْ عِنْدِيْ خَزَآئِنُ اللّٰهِ وَلَاۤ اَعْلَمُ الْغَيْبَ وَلَاۤ اَقُوْلُ اِنِّيْ مَلَكٌ وَّلَاۤ اَقُوْلُ لِلَّذِيْنَ تَزْدَرِيْۤ اَعْيُنُكُمْ لَنْ يُّؤْتِيَهُمُ اللّٰهُ خَيْرًا ؕ اَللّٰهُ اَعْلَمُ بِمَا فِيْۤ اَنْفُسِهِمْ ۖۚ اِنِّيْۤ اِذًا لَّمِنَ الظّٰلِمِيْنَ ﴿٣١﴾ |
| 32 "ఓ నూహ్! నువ్వు మాతో వాదించావు. మరీమరీ వాదించావు. మరి నువ్వు సత్యవంతుడవే అయితే మమ్మల్ని హెచ్చరించే దానిని (శిక్షను) తీసుకురా" అని అతని జాతివారు అన్నారు. | కాలూ యా నూహు కద్ జాదల్‌తనా ఫ అక్‌త్సర్‌త జిదాలనా ఫత్‌తినా బిమా తఇదునా ఇన్‌ కున్‌త మిన స్సాదికీన్ (32) | قَالُوْا يٰنُوْحُ قَدْ جٰدَلْتَنَا فَاَكْثَرْتَ جِدَالَنَا فَاْتِنَا بِمَا تَعِدُنَاۤ اِنْ كُنْتَ مِنَ الصّٰدِقِيْنَ ﴿٣٢﴾ |
| 33 "దానిని తెచ్చేవాడు కూడా అల్లాహ్‌యే– ఆయన గనక తలచుకుంటే (తెచ్చి తీరుతాడు). మీరు మాత్రం ఆయన్ని ఓడించలేరు. | కాల ఇన్నమా యత్‌తీకుమ్ బిహిల్లాహు ఇన్‌ షాఅ వమా అన్‌తుమ్ బి ముత్‌జిజీన్ (33) | قَالَ اِنَّمَا يَاْتِيْكُمْ بِهِ اللّٰهُ اِنْ شَآءَ وَمَاۤ اَنْتُمْ بِمُعْجِزِيْنَ ﴿٣٣﴾ |

https://teluguislam.net/quran/



ح ఘ - పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఘ అంటాము కదా! అలాగా.

خ ఖ - 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

ق క - కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'

غ గ - ఒట్టి 'గ' అని కాదు పసికందు అఘూc...అఘూc... అన్నట్లు; గ్టర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ - Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **34** "అల్లాహ్ మిమ్మల్ని అపమార్గాన వదిలేయదలచుకుంటే నేను మీ శ్రేయాన్ని ఎంతగా అభిలషించినా నా శ్రేయోభిలాష మీకే విధంగానూ ఉపకరించదు. ఆయనే మీ అందరి ప్రభువు. ఆయన వైపునకే మీరంతా మరలించబడతారు" అని (నూహు) సమాధానమిచ్చాడు. | వలా యన్(ఫఉకుమ్ నుస్వ్హీ ఇన్ అరత్తు అన్ అన్(స్వహ లకుమ్ ఇన్( కానల్లాహు యురీదు అయ్( యుగ్వియ కుమ్. హువ రబ్బుకుమ్. వ ఇలైహి తుర్‌జఊన్ (34) | وَلَا يَنْفَعُكُمْ نُصْحِيْٓ اِنْ اَرَدْتُّ اَنْ اَنْصَحَ لَكُمْ اِنْ كَانَ اللّٰهُ يُرِيْدُ اَنْ يُّغْوِيَكُمْ ؕ هُوَ رَبُّكُمْ ۫ وَاِلَيْهِ تُرْجَعُوْنَ ؕ﴿۳۴﴾ |
| **35** ఏమిటీ, అతను (ముహమ్మదు) స్వయంగా దీనిని (ఖుర్ఆన్‌ను) కల్పించుకున్నాడని వాళ్లంటున్నారా? (ఓ ముహమ్మద్!) వారికి చెప్పు: "ఒకవేళ నేనే గనక దాన్ని కల్పించుకుని ఉంటే నా నేరం నాపై పడుతుంది. మీరు చేస్తున్న నేరానికి మాత్రం నేను బాధ్యుణ్ణి కాను." | అమ్ యకూలూన ఫ్తరాహ్. కుల్ ఇని ఫ్తరైతుహూ ఫ అలయ్య ఇజ్‌రామీ వ అన బరీఉమ్ మిమ్మా తుజ్‌రిమూన్ (35) | اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ؕ قُلْ اِنِ افْتَرَيْتُهٗ فَعَلَيَّ اِجْرَامِيْ وَاَنَا بَرِيْٓءٌ مِّمَّا تُجْرِمُوْنَ ﴿۳۵﴾ |
| **36** "నీ జాతివారిలో (ఇంతవరకూ) విశ్వసించినవారు తప్ప, ఇక మీదట ఎవరూ విశ్వసించబోరు. కాబట్టి నువ్వు వారి చేష్టలపై దుఃఖించకు" అని నూహు వద్దకు వహీ పంపబడింది. | వ ఊహియ ఇలా నూహిన్ అన్నహూ లై( యుఅ్‌మిన మిన్( కౌమిక ఇల్లా మన్( కద్ ఆమన ఫలా తబ్‌తఇస్ బిమా కానూ యఫ్‌అలూన్ (36) | وَاُوْحِيَ اِلٰى نُوْحٍ اَنَّهٗ لَنْ يُّؤْمِنَ مِنْ قَوْمِكَ اِلَّا مَنْ قَدْ اٰمَنَ فَلَا تَبْتَىِٕسْ بِمَا كَانُوْا يَفْعَلُوْنَ ۚۖ﴿۳۶﴾ |
| **37** "మా కళ్ల ముందరే, మా వహీ అనుసారం ఒక ఓడను తయారు చెయ్యి. మా ముందు దుర్మార్గుల ఊసు ఎత్తకు. వారంతా ఎలాగూ ముంచివేయబడేవారే"(అని అల్లాహ్ సెలవిచ్చాడు). | వస్నఇల్ ఫుల్‌క బి అఅ్‌యునినా వ వహ్యినా వలా తుఖా త్విబ్‌నీ ఫిల్లజీన జ్వలమూ. ఇన్నహుమ్ ముగ్‌రకూన్ (37) | وَاصْنَعِ الْفُلْكَ بِاَعْيُنِنَا وَوَحْيِنَا وَلَا تُخَاطِبْنِيْ فِي الَّذِيْنَ ظَلَمُوْا ۚ اِنَّهُمْ مُّغْرَقُوْنَ ﴿۳۷﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | ఆ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వేను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 38 అతను (నూహు)ఓడ నిర్మాణంలో నిమగ్నుడయ్యాడు. అతని జాతి నాయకులలో అతని వద్ద నుంచి సాగిపోయేవారంతా అతన్ని ఎగతాళి చేసేవారు. "మీరు మా స్థితిపై నవ్వి పోతున్నారా? మీరు మా స్థితిపై నవ్వి పోతున్నట్లే మేము కూడా ఒకనాడు మీ స్థితిపై నవ్వు తాము. | వ యస్నవుల్ ఫుల్క్. వ కుల్ల మా మర్ర అలైహి మలఉమ్ మిన్‌ క్వౌమిహీ సఖిరూ మిన్‌హు. క్వాల ఇన్‌ తస్‌ఖరూ మిన్నా ఫ ఇన్నా నస్‌ఖరు మిన్‌కుమ్ కమా తస్‌ఖరూన్ (38) | وَيَصۡنَعُ ٱلۡفُلۡكَ وَكُلَّمَا مَرَّ عَلَيۡهِ مَلَأٞ مِّن قَوۡمِهِۦ سَخِرُواْ مِنۡهُۚ قَالَ إِن تَسۡخَرُواْ مِنَّا فَإِنَّا نَسۡخَرُ مِنكُمۡ كَمَا تَسۡخَرُونَ ﴿٣٨﴾ |
| 39 "పరాభవానికి గురిచేసే శిక్ష, శాశ్వతంగా ఉండే శిక్ష ఎవరిపై వచ్చిపడుతుందో అతి త్వరలోనే మీకు తెలిసిపోతుంది" అని నూహు పలికాడు. | ఫ సౌఫ తఅ్‌లమూన మయ్‌ యఅ్‌తీహి అజాబుయ్‌ యుఖ్‌జీహి వ యహిల్లు అలైహి అజాబుమ్ ముకీమ్ (39) | فَسَوۡفَ تَعۡلَمُونَ مَن يَأۡتِيهِ عَذَابٞ يُخۡزِيهِ وَيَحِلُّ عَلَيۡهِ عَذَابٞ مُّقِيمٌ ﴿٣٩﴾ |
| 40 తుదకు మా ఆదేశం వచ్చి, పొయ్యి పొంగినప్పుడు,[3] "ఈ ఓడలోకి ప్రతి(జీవ) రాసి నుంచి రెండేసి (ఒకటి ఆడ, ఇంకొకటి మగ జంతువు) చొప్పున ఎక్కించుకో. నీ ఇంటివారలను కూడా తీసుకో. ఎవరి విషయంలోనయితే ముందుగానే మాట ఖరారయిందో వారిని వదిలేయి. ఇంకా విశ్వాసులందరినీ కూడా ఎక్కించుకో" అని మేము (అతనికి) చెప్పాము. అయితే అతనితోబాటు విశ్వసించినవారు బహు కొద్దిమంది మాత్రమే. | హత్తా ఇజా జాఅ అమ్‌రునా వ ఫార త్తన్నూరు కుల్‌నహ్‌మిల్ ఫీహా మిన్‌ కుల్లిన్‌ జౌజైనిత్‌నైని వ అహ్‌లక ఇల్లా మన్‌ సబక అలైహిల్ క్వౌలు వ మన్ ఆమన్. వమా ఆమన మఅహూ ఇల్లా కలీల్ (40) | حَتَّىٰٓ إِذَا جَآءَ أَمۡرُنَا وَفَارَ ٱلتَّنُّورُ قُلۡنَا ٱحۡمِلۡ فِيهَا مِن كُلٍّ زَوۡجَيۡنِ ٱثۡنَيۡنِ وَأَهۡلَكَ إِلَّا مَن سَبَقَ عَلَيۡهِ ٱلۡقَوۡلُ وَمَنۡ ءَامَنَۚ وَمَآ ءَامَنَ مَعَهُۥٓ إِلَّا قَلِيلٞ ﴿٤٠﴾ |
| 41 "మీరు ఈ ఓడలో కూర్చోండి– అల్లాహ్ పేరుతోనే – దీని గమనం, దీని ఆగటం. నిశ్చయంగా నా | వ కాల ర్‌కబూ ఫీహా బిస్మిల్లాహి మజ్‌రేహా వ ముర్‌సాహా. ఇన్న | وَقَالَ ٱرۡكَبُواْ فِيهَا بِسۡمِ ٱللَّهِ مَجۡرٜىٰهَا وَمُرۡسَىٰهَآۚ إِنَّ رَبِّي |

3. పొయ్యి అంటే భూమి ఉపరితలం (40వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూఁ...అగ్హూఁ... అన్నట్లు; గ్టర్ గ్హూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| ప్రభువు అపారంగా క్షమించేవాడు, అమితంగా కరుణించేవాడు" అని (నూహు) అన్నాడు. | రబ్బీ ల గఫూరు ర్రహీమ్ (41) | لَغَفُوْرٌ رَّحِيْمٌ ﴿٤١﴾ |
| 42 ఆ ఓడ వారిని పర్వతాల్లాంటి అలల్లో నుంచి తీసుకుపోసాగింది. నూహ్ (అలైహిస్సలాం) ఒడ్డున ఉన్న తన కుమారుణ్ణి ఉద్దేశించి, "ఒరేయ్ నాయనా! మాతోపాటే వచ్చి కూర్చోరా. అవిశ్వాసులతో వెళ్ళకురా" అని బిగ్గరగా పిలిచాడు. | వ హియ తజ్‌రీ బిహిమ్ ఫీ మౌజిన్‌ కల్ జిబాల్. వ నాదా నూహునిబ్‌నహూ వ కాన ఫీ మఅ్‌జిలిన్‌ యా బునయ్యి ర్కబ్ మఅనా వలా తకుమ్ మఅల్ కాఫిరీన్ (42) | وَهِيَ تَجْرِيْ بِهِمْ فِيْ مَوْجٍ كَالْجِبَالِ ۗ وَنَادٰى نُوْحُ ابْنَهٗ وَكَانَ فِيْ مَعْزِلٍ يّٰبُنَيَّ ارْكَبْ مَّعَنَا وَلَا تَكُنْ مَّعَ الْكٰفِرِيْنَ ﴿٤٢﴾ |
| 43 దానికి వాడు, "(నాన్నా!) నేను ఏదయినా ఒక పెద్ద పర్వతాన్ని ఆశ్రయిస్తాను. అది నన్ను ఈ నీళ్ళనుంచి కాపాడుతుంది" అని జవాబిచ్చాడు. "అల్లాహ్ ఉత్తర్వు నుండి ఈ రోజు కాపాడేవాడెవడూ లేడురా! అల్లాహ్ తాను దయదలచిన వారిని మాత్రమే కాపాడతాడు" అని నూహ్ చెప్పాడు. అంతలోనే వారిద్దరి మధ్యా ఒక అల అడ్డుగా వచ్చింది. అంతే! వాడు కూడా ముంపుకు గురైనవారిలో చేరిపోయాడు. | కాల స ఆవీ ఇలా జబలియ్‌ యఅ్‌స్విమునీ మినల్ మాఅ్. కాల లా ఆస్విమల్ యౌమ మిన్ అమ్‌రిల్లాహి ఇల్లా మర్రహిమ్. వహాల బైనహుమల్ మౌజు ఫ కాన మినల్ ముగ్‌రకీన్ (43) | قَالَ سَاٰوِيْٓ اِلٰى جَبَلٍ يَّعْصِمُنِيْ مِنَ الْمَآءِ ۗ قَالَ لَا عَاصِمَ الْيَوْمَ مِنْ اَمْرِ اللّٰهِ اِلَّا مَنْ رَّحِمَ ۚ وَحَالَ بَيْنَهُمَا الْمَوْجُ فَكَانَ مِنَ الْمُغْرَقِيْنَ ﴿٤٣﴾ |
| 44 "ఓ భూమీ! నీ నీళ్ళంతటినీ మ్రింగెయ్యి. ఓ ఆకాశమా! ఇక ఆగిపో (కురిసింది చాలు)!" అని సెలవీయబడింది. అప్పటికప్పుడే నీరంతా ఇంకిపోయింది. కావలసిన పని పూర్తయింది. ఓడ 'జూదీ' పర్వతంపై నిలిచింది. "దుర్మార్గులు (దేవుని) అభిశాపానికి గురవుదురుగాక!" అని సెలవీయబడింది. | వ కీల యా అర్‌ద్బుబ్‌లఈ మాఅకి వ యా సమాఉ అక్‌లిఈ వ గీద్వల్ మాఉ వ కుద్వియల్ అమ్‌రు వస్‌తవత్ అలల్ జూదియ్యి వ కీల బుఅ్‌ద ల్లిల్ కౌమి జ్జాలిమీన్ (44) | وَقِيْلَ يٰٓاَرْضُ ابْلَعِيْ مَآءَكِ وَيٰسَمَآءُ اَقْلِعِيْ وَغِيْضَ الْمَآءُ وَقُضِيَ الْاَمْرُ وَاسْتَوَتْ عَلَى الْجُوْدِيِّ وَقِيْلَ بُعْدًا لِّلْقَوْمِ الظّٰلِمِيْنَ ﴿٤٤﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع<br>అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث<br>త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز<br>జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ<br>జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్ఛరించాలి. |

| | | |
|---|---|---|
| **45** నూహ్ (అలైహిస్సలాం) తన ప్రభువును పిలుస్తూ, "నా ప్రభూ! నా కుమారుడు కూడా నా కుటుంబీకుడే కదా! నిశ్చయంగా నీ వాగ్దానం సత్యమైనది. నీవు పాలకుల్లోకెల్లా గొప్ప పాలకుడవు" అని విన్నవించుకున్నాడు. | వ నాదా నూహు ర్రబ్బహూ ఫ కాల రబ్బి ఇన్నబ్‌నీ మిన్ అహ్‌లీ వ ఇన్న వఅ్‌దకల్ హక్కు వ అన్‌(త అహ్‌కముల్ హాకిమీన్ **(45)** | وَنَادٰى نُوْحٌ رَّبَّهٗ فَقَالَ رَبِّ اِنَّ<br>ابْنِيْ مِنْ اَهْلِيْ وَاِنَّ وَعْدَكَ الْحَقُّ<br>وَاَنْتَ اَحْكَمُ الْحٰكِمِيْنَ ﴿٤٥﴾ |
| **46** దీనికి సమాధానంగా, "ఓ నూహు! ముమ్మాటికీ వాడు నీ కుటుంబీకుడు కాడు. వాడి పనులు ఏమాత్రం మంచివి కావు. నీకు తెలియని వాటి గురించి నన్ను అడగకు. (ఈ విధంగా అడిగి) నువ్వు అజ్ఞానులలో ఒకడివి కారాదని నేను నీకు ఉపదేశిస్తున్నాను" అని అల్లాహ్ అన్నాడు. | కాల యా నూహు ఇన్నహూ లైస మిన్ అహ్‌లిక్. ఇన్నహూ అమలున్ గైరు స్వాలిహ్. ఫలా తస్‌అల్‌ని మా లైస లక బిహీ ఇల్‌మ్. ఇన్నీ అఇజ్వుక అన్‌( తకూన మినల్ జాహిలీన్ **(46)** | قَالَ يٰنُوْحُ اِنَّهٗ لَيْسَ مِنْ اَهْلِكَ ۚ<br>اِنَّهٗ عَمَلٌ غَيْرُ صَالِحٍ ۖ فَلَا تَسْـَٔلْنِ<br>مَا لَيْسَ لَكَ بِهٖ عِلْمٌ ؕ اِنِّيْۤ اَعِظُكَ<br>اَنْ تَكُوْنَ مِنَ الْجٰهِلِيْنَ ﴿٤٦﴾ |
| **47** "నా ప్రభూ! నాకు తెలియని దాని గురించి నిన్ను అర్థించటం నుండి నీ శరణు వేడుతున్నాను. నీవు గనక నన్ను క్షమించి దయ దలచకపోతే నేను నష్టపోయేవారిలో చేరిపోతాను" అని నూహు అభ్యర్థించాడు. | కాల రబ్బి ఇన్నీ అఊజు బిక అన్ అస్‌అలక మా లైస లీ బిహీ ఇల్‌మ్. వ ఇల్లా తగ్‌ఫిర్‌లీ వ తర్‌హమ్‌నీ అకుమ్ మినల్ ఖాసిరీన్ **(47)** | قَالَ رَبِّ اِنِّيْۤ اَعُوْذُ بِكَ اَنْ<br>اَسْـَٔلَكَ مَا لَيْسَ لِيْ بِهٖ عِلْمٌ ؕ<br>وَاِلَّا تَغْفِرْ لِيْ وَتَرْحَمْنِيْۤ اَكُنْ مِّنَ<br>الْخٰسِرِيْنَ ﴿٤٧﴾ |
| **48** అప్పుడు ఈ విధంగా సెలవీయబడింది: "ఓ నూహు! మా తరఫు నుండి ప్రశాంతంగా దిగు. నీపైన, నీ తోటివారిపైన శుభాలు కలుగుతాయి. ఇంకా అనేక సమూహాలకు కూడా మేము తప్పకుండా లాభం చేకూర్చుతాము. కాని తర్వాత | కీల యా నూహుహ్‌బిత్వ్ బి సలామిమ్ మిన్నా వ బరకాతిన్ అలైక వ అలా ఉమమిమ్ మిమ్ మమ్ మఅక్. వ ఉమమున్‌( స నుమత్తిఉహుమ్ త్సుమ్మ యమస్సుహుమ్ మిన్నా | قِيْلَ يٰنُوْحُ اهْبِطْ بِسَلٰمٍ مِّنَّا<br>وَبَرَكٰتٍ عَلَيْكَ وَعَلٰۤى اُمَمٍ مِّمَّنْ<br>مَّعَكَ ؕ وَاُمَمٌ سَنُمَتِّعُهُمْ ثُمَّ<br>يَمَسُّهُمْ مِّنَّا عَذَابٌ اَلِيْمٌ ﴿٤٨﴾ |

https://teluguislam.net/quran/



ح ఫ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా.

خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్షించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూచ...అగూచ... అన్నట్లు; గటర్ గూచ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖురఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| వారికి మా తరపున బాధాకరమైన శిక్ష కూడా పడుతుంది." | అజాబున్ అలీమ్ (48) | |
| 49 (ఓ ముహమ్మద్!) ఇవి అగోచర సమాచారాలు. వీటిని మేము నీకు వహీ ద్వారా తెలియజేస్తున్నాము. ఇంతకు మునుపు నీకు గానీ, నీ జాతివారికిగానీ వీటి గురించి ఏమీ తెలియదు. కనుక నీవు ఓర్పు వహిస్తూ ఉండు, నిస్సందేహంగా సత్ఫలితం భయభక్తులు గల వారికే లభిస్తుంది. | తిల్క మిన్ అమ్‌బాఇల్ గైబి నూహీహా ఇలైక్. మా కున్‌త తఅ్‌లముహా అన్‌త వలా కౌముక మిన్ కబ్‌లి హాజా ఫస్బిర్. ఇన్నల్ ఆకిబత లిల్ ముత్తకీన్ (49) | تِلْكَ مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهَآ اِلَيْكَ ۚ مَا كُنْتَ تَعْلَمُهَآ اَنْتَ وَلَا قَوْمُكَ مِنْ قَبْلِ هٰذَا ۛ فَاصْبِرْ ۛ اِنَّ الْعَاقِبَةَ لِلْمُتَّقِيْنَ ﴿٤٩﴾ |
| 50 మరి మేము ఆద్ జాతి వైపుకు వారి సోదరుడైన హూద్‌ను పంపాము. అతను (తన వారినుద్దేశించి) ఇలా అన్నాడు: "ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్‌నే ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్యుడు లేడు. మీరు కల్పించేవన్నీ అబద్ధాలు తప్ప మరేమీ కావు." | వ ఇలా ఆదిన్ అఖాహుమ్ హూదా. కాల యా కౌమి అ్‌బుదుల్లాహ మా లకుమ్ మిన్ ఇలాహిన్ గైరుహ్. ఇన్ అన్‌తుమ్ ఇల్లా ముఫ్తరూన్ (50) | وَاِلٰى عَادٍ اَخَاهُمْ هُوْدًا ۗ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ۗ اِنْ اَنْتُمْ اِلَّا مُفْتَرُوْنَ ﴿٥٠﴾ |
| 51 "ఓ నా జాతి ప్రజలారా! ఈ పనికై నేను మీ నుండి ఎలాంటి ప్రతిఫలాన్నీ అడగటం లేదు. నాకు ప్రతిఫలం ఇచ్చే బాధ్యత నన్ను సృష్టించినవానిదే. అయినప్పటికీ మీరు వివేకవంతులుగా వ్యవహరించరే?!" | యా కౌమి లా అస్‌అలుకుమ్ అలైహి అజ్‌రా. ఇన్ అజ్‌రియ ఇల్లా అలల్లజీ ఫతరని అఫలా తఅ్‌కిలూన్ (51) | يٰقَوْمِ لَآ اَسْـَٔلُكُمْ عَلَيْهِ اَجْرًا ۗ اِنْ اَجْرِيَ اِلَّا عَلَى الَّذِيْ فَطَرَنِيْ ۗ اَفَلَا تَعْقِلُوْنَ ﴿٥١﴾ |
| 52 "ఓ నా జాతివారలారా! మీ పోషకుని (అంటే అల్లాహ్) సమక్షంలో మీ తప్పుల మన్నింపుకై ప్రార్థిం | వ యా కౌమి స్తగ్ఫిరూ రబ్బకుమ్ తుమ్మ తూబూ ఇలైహి | وَيٰقَوْمِ اسْتَغْفِرُوْا رَبَّكُمْ ثُمَّ تُوْبُوْٓا اِلَيْهِ يُرْسِلِ السَّمَآءَ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| చండి. ఆయన సన్నిధిలో పశ్చాత్తాపం చెందండి. ఆయన మీపై (ఆకాశం నుండి) ధారాపాతంగా వర్షం కురిపిస్తాడు. మీకున్న బలిమికి మరింత శక్తినీ, బలాన్నీ చేకూరుస్తాడు. మీరు మాత్రం అపరాధులుగా తిరిగిపోకండి." | యుర్‌సిలి స్సమాఅ అలైకుమ్ మిద్‌రారవ్ వ యజిద్‌కుమ్ కువ్వతన్ ఇలా కువ్వతికుమ్ వలా తతవల్లవ్ ముజ్‌రిమీన్ (52) | عَلَيْكُمْ مِّدْرَارًا وَّيَزِدْكُمْ قُوَّةً إِلَىٰ قُوَّتِكُمْ وَلَا تَتَوَلَّوْا مُجْرِمِينَ ﴿٥٢﴾ |
| 53 దానికి వారు, "ఓ హూద్! నువ్వు మా వద్దకు ఏ నిదర్శనాన్నీ తేలేదు. నువ్వు (నోటితో)చెప్పినంత మాత్రాన మేము మా ఆరాధ్య దైవాలను వదలి పెట్టలేము. నిన్ను మేము విశ్వసించబోవటం లేదు. | ఖాలూ యా హూదు మా జిఅ్‌తనా బి బయ్యినతివ్ వమా నహ్‌ను బి తారికీ ఆలిహతినా అన్ ఖౌలిక వమా నహ్‌ను లక బి ముఅ్‌మినీన్ (53) | قَالُوا يَا هُودُ مَا جِئْتَنَا بِبَيِّنَةٍ وَّمَا نَحْنُ بِتَارِكِي آلِهَتِنَا عَنْ قَوْلِكَ وَمَا نَحْنُ لَكَ بِمُؤْمِنِينَ ﴿٥٣﴾ |
| 54 పైగా మా ఆరాధ్యదైవాలలో ఎవరో నిన్ను ఏదైనా వ్యాధికి గురి చేసి ఉంటారని మేము అనుకుంటున్నాము" అని పలికారు. అప్పుడు హూద్ ఇలా సమాధానమిచ్చాడు: "అల్లాహ్ తప్ప మీరు భాగస్వాములుగా నిలబెట్టే వారందరితో నేను విసుగెత్తిపోయాను. (వారితో నాకెలాంటి సంబంధం లేదు). నేను ఈ విషయానికి అల్లాహ్‌ను సాక్షిగా పెడుతున్నాను – మీరు కూడా దీనికి సాక్షులుగా ఉండండి." | ఇన్ న్నఖూలు ఇల్ల అ్‌తరాక బఅ్‌ద్వు ఆలిహతినా బి సూఅ్. ఖాల ఇన్నీ ఉష్‌హిదుల్లాహ వష్‌హదూ అన్నీ బరీఉమ్ మిమ్మా తుష్‌రికూన్ (54) | إِنْ نَّقُولُ إِلَّا اعْتَرَاكَ بَعْضُ آلِهَتِنَا بِسُوءٍ ۗ قَالَ إِنِّي أُشْهِدُ اللَّهَ وَاشْهَدُوا أَنِّي بَرِيءٌ مِّمَّا تُشْرِكُونَ ﴿٥٤﴾ |
| 55 "సరే. మీరంతా కలసి నాకు వ్యతిరేకంగా కుట్రలు పన్నండి. నాకు ఏ మాత్రం కూడా గడువు ఇవ్వకండి. | మిన్ దూనిహీ ఫ కీదూనీ జమీఅన్ త్సుమ్మ లా తున్‌జ్విరూన్ (55) | مِنْ دُونِهِ فَكِيدُونِي جَمِيعًا ثُمَّ لَا تُنْظِرُونِ ﴿٥٥﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 56 "నేను కేవలం అల్లాహ్‌నే నమ్ముకున్నాను. ఆయన నాకూ ప్రభువే. మీ అందరికీ ప్రభువే. ప్రతి ప్రాణి యొక్క జుట్టు ఆయన చేతి లోనే ఉంది. నిశ్చయంగా నా ప్రభువు సన్మార్గాన ఉన్నాడు.[4] | ఇన్నీ తవక్కల్‌తు అలల్లాహి రబ్బీ వ రబ్బికుమ్ మా మిన్‌ దాబ్బతిన్ ఇల్లా హువ ఆఖిజుమ్ బి నాస్వియతిహా ఇన్న రబ్బీ అలా స్విరాతిమ్ ముస్తకీమ్ (56) | إِنِّي تَوَكَّلْتُ عَلَى اللَّهِ رَبِّي وَرَبِّكُمْ ۚ مَا مِنْ دَابَّةٍ إِلَّا هُوَ آخِذٌ بِنَاصِيَتِهَا ۚ إِنَّ رَبِّي عَلَىٰ صِرَاطٍ مُسْتَقِيمٍ ﴿٥٦﴾ |
| 57 ఒకవేళ మీరు మరలిపోదలిస్తే (పొండి), నేను మాత్రం నాకిచ్చి పంపబడిన సందేశాన్ని మీకు అందజేశాను. నా ప్రభువు మీ స్థానంలో ఇంకొకరిని తీసుకువస్తాడు. మీరు ఆయనకు ఏ విధమైన కీడూ కలిగించలేరు. నిస్సందేహంగా నా ప్రభువు అన్నింటినీ పర్యవేక్షిస్తున్నాడు." | ఫ ఇన్‌ తవల్లవ్ ఫ కద్ అబ్‌లగ్‌తుకుమ్ మా ఉర్‌సిల్‌తు బిహీ ఇలైకుమ్. వ యస్తఖ్‌లిఫు రబ్బీ కౌమన్ గైరకుమ్. వలా తదుర్రూనహూ షైఅ. ఇన్న రబ్బీ అలా కుల్లి షైఇన్ హఫీజ్ (57) | فَإِنْ تَوَلَّوْا فَقَدْ أَبْلَغْتُكُمْ مَا أُرْسِلْتُ بِهِ إِلَيْكُمْ ۚ وَيَسْتَخْلِفُ رَبِّي قَوْمًا غَيْرَكُمْ وَلَا تَضُرُّونَهُ شَيْئًا ۚ إِنَّ رَبِّي عَلَىٰ كُلِّ شَيْءٍ حَفِيظٌ ﴿٥٧﴾ |
| 58 మరి మా ఆజ్ఞ(అమల్లోకి) వచ్చినప్పుడు మేము హూద్‌నూ, అతనితోపాటు విశ్వసించిన అతని సహచరులనూ మా ప్రత్యేక కృపతో కాపాడాము. ఘోరమైన శిక్ష నుంచి వారిని రక్షించాము. | వ లమ్మా జాఅ అమ్‌రునా నజ్జైనా హూదవ్‌ వల్లజీన ఆమనూ మఅహూ బి రహ్మతిమ్ మిన్నా వ నజ్జైనాహుమ్ మిన్ అజాబిన్ గలీజ్ (58) | وَلَمَّا جَاءَ أَمْرُنَا نَجَّيْنَا هُودًا وَالَّذِينَ آمَنُوا مَعَهُ بِرَحْمَةٍ مِنَّا وَنَجَّيْنَاهُمْ مِنْ عَذَابٍ غَلِيظٍ ﴿٥٨﴾ |
| 59 ఇదీ ఆద్ జాతి (వృత్తాంతం). వీరు తమ ప్రభువు ఆయతులను త్రోసిపుచ్చారు. ఆయన ప్రవక్తల పట్ల అవిధేయతకు పాల్పడ్డారు. ఇంకా అహంకారి, అవిధేయీ అయిన ప్రతి వ్యక్తినీ వారు అనుసరించారు. | వ తిల్‌క ఆదున్ జహదూ బి ఆయాతి రబ్బిహిమ్ వ అస్వవ్ రుసులహూ వత్తబఊ అమ్‌ర కుల్లి జబ్బారిన్ అనీద్ (59) | وَتِلْكَ عَادٌ ۖ جَحَدُوا بِآيَاتِ رَبِّهِمْ وَعَصَوْا رُسُلَهُ وَاتَّبَعُوا أَمْرَ كُلِّ جَبَّارٍ عَنِيدٍ ﴿٥٩﴾ |

4. అంటే ఆయన తౌహీద్ (ఏకదైవారాధనా) మార్గం వైపుకు పిలుస్తున్నాడు. ఈ తౌహీద్ మార్గమే రుజుమార్గం. ఆయన పిలిచే మార్గంపై నడిచినప్పుడే మీరు సాఫల్యం పొందగలరు. ఈ మార్గం పట్ల వైముఖ్యం ప్రదర్శించారంటే మీకు వినాశం తప్పదు.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ్ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **60** ప్రపంచంలోనూ వారికి శాపం అంటగట్టబడింది. ప్రళయదినాన కూడా అది (వారిని) వెన్నంటి ఉంటుంది. చూడండి! ఆద్ జాతి వారు తమ ప్రభువును తిరస్కరించారు. హూద్ జాతి వారైన ఆదు జనులు (దైవ కారుణ్యానికి) దూరం చెయ్యబడ్డారు. | వ ఉత్‌బిఊ ఫీ హాజిహి ద్దున్‌యా లఅ్‌నతవ్ వ యౌమల్ ఖియామహ్. అలా ఇన్న ఆదన్ కఫరూ రబ్బహుమ్. అలా బుఅ్‌దల్ లి ఆదిన్ ఖౌమి హూద్. **(60)** | وَاُتْبِعُوْا فِيْ هٰذِهِ الدُّنْيَا لَعْنَةً وَّيَوْمَ الْقِيٰمَةِ ؕ اَلَآ اِنَّ عَادًا كَفَرُوْا رَبَّهُمْ ؕ اَلَا بُعْدًا لِّعَادٍ قَوْمِ هُوْدٍ ۟ ﴿٦٠﴾ |
| **61** మరి సమూద్ జాతివైపుకు వారి సోదరుడైన సాలిహ్‌ను పంపాము. అతను (వారినుద్దేశించి), "ఓ నా జాతి వారలారా! మీరు అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీకు మరో ఆరాధ్య దైవం లేదు. ఆయనే మిమ్మల్ని భూమి నుండి పుట్టించి, అందులో మిమ్మల్ని వసింప జేశాడు. కాబట్టి మీరు మన్నింపు కోసం ఆయన్నే వేడుకోండి, ఆయన వైపుకే మరలండి (పశ్చాత్తాపం చెందండి). నిశ్చయంగా నా ప్రభువు చాలా సమీపంలో ఉన్నాడు. ఆయన ప్రార్థనలను ఆలకించి ఆమోదిస్తాడు" అని చెప్పాడు. | వ ఇలా త్సమూద అఖాహుమ్ స్వాలిహా ఖాల యా ఖౌమి అ్‌బుదుల్లాహ మా లకుమ్ మిన్ ఇలాహిన్ గైరుహ్. హువ అన్‌షఅకుమ్ మినల్ అర్‌ద్వి వస్‌తఅ్‌మరకుమ్ ఫీహా ఫస్‌తగ్‌ఫిరూహు త్సుమ్మ తూబూ ఇలైహ్. ఇన్న రబ్బీ ఖరీబుమ్ ముజీబ్ **(61)** | وَاِلٰى ثَمُوْدَ اَخَاهُمْ صٰلِحًا ۘ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ هُوَ اَنْشَاَكُمْ مِّنَ الْاَرْضِ وَاسْتَعْمَرَكُمْ فِيْهَا فَاسْتَغْفِرُوْهُ ثُمَّ تُوْبُوْٓا اِلَيْهِ ؕ اِنَّ رَبِّيْ قَرِيْبٌ مُّجِيْبٌ ﴿٦١﴾ |
| **62** (దానికి సమాధానంగా వారు) ఇలా అన్నారు: "ఓ సాలిహ్! ఇంతకు మునుపు వరకూ మేము నీపై ఎన్నో ఆశలు పెట్టుకున్నాము. ఏమిటీ, మా తాతముత్తాతలు పూజిస్తూ వచ్చిన వారిని పూజించకుండా నువ్వు మమ్మల్ని ఆపుతున్నావా?! నువ్వు | ఖాలూ యా స్వాలిహు ఖద్ కున్‌త ఫీనా మర్‌జువ్వన్ ఖబ్‌ల హాజా అ తన్‌హానా అన్ నఅ్‌బుద మా యఅ్‌బుదు ఆబాఉనా వ ఇన్ననా లఫీ షక్కిమ్ | قَالُوْا يٰصٰلِحُ قَدْ كُنْتَ فِيْنَا مَرْجُوًّا قَبْلَ هٰذَآ اَتَنْهٰنَآ اَنْ نَّعْبُدَ مَا يَعْبُدُ اٰبَآؤُنَا وَاِنَّنَا لَفِيْ شَكٍّ مِّمَّا تَدْعُوْنَآ اِلَيْهِ مُرِيْبٍ ﴿٦٢﴾ |

https://teluguislam.net/quran/



ح హ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి.

غ గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ... అగ్గూ... అన్నట్లు; గ్టర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ف ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| మమ్మల్ని ఏ ధర్మం వైపుకు పిలుస్తున్నావో దానిపై మాకు తీవ్రమయిన సందేహం ఉంది." | మిమ్మా తద్ఊనా ఇలైహి మురీబ్ (62) | |
| **63** "ఓ నా జాతి ప్రజలారా! మీరే చెప్పండి, నేను నా ప్రభువు తరపున ఒక బలమైన నిదర్శనాన్ని పొంది ఉండి, ఆయన నాకు తన కారుణ్యాన్ని కూడా ప్రసాదించి ఉండగా, నేను ఆయన పట్ల అవిధేయతను కనబరిస్తే ఆయనకు వ్యతిరేకంగా నన్ను ఆదుకోగలవాడెవడు? మీరు నాకు మరింత నష్టాన్ని కలిగించటం తప్ప ఏమీ చెయ్యలేరు." | కాల యా కౌమి అ రఐతుమ్ ఇన్ కున్తు అలా బయ్యినతిమ్ మిర్రబ్బీ వ ఆతానీ మిన్హు రహ్మతన్ ఫ మయ్ యన్స్వురునీ మినల్లాహి ఇన్ అస్వైతుహూ ఫమా తజీదూననీ గైర తఖ్సీర్ (63) | قَالَ يٰقَوۡمِ اَرَءَيۡتُمۡ اِنۡ كُنۡتُ عَلٰى بَيِّنَةٍ مِّنۡ رَّبِّىۡ وَاٰتٰٮنِىۡ مِنۡهُ رَحۡمَةً فَمَنۡ يَّنۡصُرُنِىۡ مِنَ اللّٰهِ اِنۡ عَصَيۡتُهٗ فَمَا تَزِيۡدُوۡنَنِىۡ غَيۡرَ تَخۡسِيۡرٍ ۝63 |
| **64** "ఓ నా జాతివారలారా! అల్లాహ్ మీ కోసం ఒక సూచనగా పంపిన ఆడ ఒంటె ఇది. మీరు ఈ ఒంటెను అల్లాహ్ భూమిపై స్వేచ్ఛగా మేస్తూ తిరిగేలా వదిలిపెట్టండి. దానికి ఎలాంటి కీడూ తలపెట్టకండి. మీరు గనక దాని జోలికి పోయారంటే తొందరగానే శిక్ష మీపై విరుచుకుపడుతుంది" అని సాలిహ్ వారికి చెప్పాడు. | వ యా కౌమి హాజిహీ నాకతుల్లాహి లకుమ్ ఆయతన్ ఫ జరూహా తఅ్కుల్ ఫీ అర్ద్విల్లాహి వలా తమస్సూహా బి సూఇన్ ఫ యఅ్ఖుజకుమ్ అజాబున్ కరీబ్ (64) | وَيٰقَوۡمِ هٰذِهٖ نَاقَةُ اللّٰهِ لَـكُمۡ اٰيَةً فَذَرُوۡهَا تَاۡكُلۡ فِىۡۤ اَرۡضِ اللّٰهِ وَلَا تَمَسُّوۡهَا بِسُوۡٓءٍ فَيَاۡخُذَكُمۡ عَذَابٌ قَرِيۡبٌ ۝64 |
| **65** అయినాసరే వారు ఆ ఒంటె కాళ్ళను - నరికేశారు. అప్పుడు సాలిహ్ "మీరు మీ ఇళ్ళల్లో మూడు రోజుల పాటు ఉండి జీవితాన్ని అనుభవించండి. ఈ వాగ్దానం (నిర్ధారిత గడువు) అబద్ధం కానేరదు" అని చెప్పాడు. | ఫ అకరూహా ఫ కాల తమత్తఊ ఫీ దారికుమ్ స్సలాస్సత అయ్యామ్. జాలిక వఅ్దున్ గైరు మక్జూబ్ (65) | فَعَقَرُوۡهَا فَقَالَ تَمَتَّعُوۡا فِىۡ دَارِكُمۡ ثَلٰثَةَ اَيَّامٍ‌ ؕ ذٰ لِكَ وَعۡدٌ غَيۡرُ مَكۡذُوۡبٍ ۝65 |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **66** మరి మా ఉత్తర్వు (అమలు పరచబడే సమయం) ఆసన్నమైనప్పుడు మేము సాలిహ్‌ను, అతనితోపాటు విశ్వాసులను మా కారుణ్యంతో కాపాడాము. ఆ దినపు అవమానం నుంచి కూడా వారిని రక్షించాము. నిస్సందేహంగా నీ ప్రభువు బలవంతుడు, ఆధిక్యత గలవాడు. | ఫ లమ్మా జాఅ అమ్‌రునా నజ్జైనా స్వాలిహవ్ వల్లజీన ఆమనూ మఅహూ బి రహ్‌మతిమ్ మిన్నా వ మిన్ ఖిజ్‌యి యౌమిఇజ్ ఇన్న రబ్బక హువల్ ఖవియ్యుల్ అజీజ్ (66) | فَلَمَّا جَآءَ اَمْرُنَا نَجَّيْنَا صٰلِحًا وَّالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا وَمِنْ خِزْيِ يَوْمِىِٕذٍ ؕ اِنَّ رَبَّكَ هُوَ الْقَوِيُّ الْعَزِيْزُ ﴿۶۶﴾ |
| **67** ఇకపోతే దుర్మార్గులను భయంకరమైన అరుపుఒకటి కబళించింది. దాంతో వారు తమ ఇళ్ళల్లోనే సాగిలపడి (చచ్చి) పోయారు – | వ అఖజ ల్లజీన జ్వలముస్ స్వైహతు ఫ అస్బహూ ఫీ దియారిహిమ్ జాత్సిమీన్ (67) | وَاَخَذَ الَّذِيْنَ ظَلَمُوا الصَّيْحَةُ فَاَصْبَحُوْا فِيْ دِيَارِهِمْ جٰثِمِيْنَ ﴿۶۷﴾ |
| **68** – అసలు వారెప్పుడూ అక్కడ నివసించనే లేదన్నట్లుగా! తెలుసుకోండి! సమూద్ జాతివారు తమ ప్రభువును తిరస్కరించారు. తెలుసుకోండి! సమూద్ జాతివారు (దైవ కారుణ్యానికి) దూరం చేయబడ్డారు. | కఅల్లమ్ యగ్‌నవ్ ఫీహా. అలా ఇన్న త్సమూద కఫరూ రబ్బహుమ్. అలా బుఅదల్ లి త్సమూద్ (68) | كَاَنْ لَّمْ يَغْنَوْا فِيْهَا ؕ اَلَاۤ اِنَّ ثَمُوْدَا۟ كَفَرُوْا رَبَّهُمْ ؕ اَلَا بُعْدًا لِّثَمُوْدَ ﴿۶۸﴾ |
| **69** మా ద్వారా పంపబడిన దూతలు శుభవార్తను మోసుకుని ఇబ్రాహీము దగ్గరకు వెళ్ళారు. అతనికి 'సలామ్' చేశారు. అతను కూడా 'ప్రతిసలాం' చేశాడు. మరి అతను ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వేపిన ఆవు దూడను తెచ్చాడు. | వ లకద్ జాఅత్ రుసులునా ఇబ్‌రాహీమ బిల్ బుష్‌రా ఖాలూ సలామా. ఖాల సలామున్ ఫమా లబిత్స అన్ జాఅ బి ఇజ్‌లిన్ హనీజ్ (69) | وَلَقَدْ جَآءَتْ رُسُلُنَاۤ اِبْرٰهِيْمَ بِالْبُشْرٰى قَالُوْا سَلٰمًا ؕ قَالَ سَلٰمٌ فَمَا لَبِثَ اَنْ جَآءَ بِعِجْلٍ حَنِيْذٍ ﴿۶۹﴾ |
| **70** అయితే వారి చేతులు దాని వైపుకు చేరకపోవటం చూసి అతను వారిని శంకించాడు. లోలోపలే | ఫ లమ్మా రఆ ఐదియహుమ్ లా తస్విలు ఇలైహి నకిరహుమ్ వ అవ్‌జస మిన్‌హుమ్ ఖీఫహ్. | فَلَمَّا رَاٰۤ اَيْدِيَهُمْ لَا تَصِلُ اِلَيْهِ نَكِرَهُمْ وَاَوْجَسَ مِنْهُمْ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| భయపడసాగాడు. అప్పుడు వారు, "భయపడకు. మేము లూత్ జాతి వైపుకు పంపబడ్డాము" అన్నారు. | ఖాలూ లా తఖఫ్ ఇన్నా ఉర్సిల్‌నా ఇలా ఖౌమి లూత్. (70) | خِيفَةً ۚ قَالُوا لَا تَخَفْ إِنَّا أُرْسِلْنَا إِلَىٰ قَوْمِ لُوطٍ ﴿٧٠﴾ |
| 71 అక్కడ నిలబడి ఉన్న అతని భార్య నవ్వేసింది. ఆ సమయంలో మేము ఆమెకు ఇస్‌హాఖ్ గురించి, ఇస్‌హాఖు తరువాత యాఖూబు గురించిన శుభవార్తను వినిపించాము. | వమ్‌రఅతుహూ ఖాఇమతున్ ఫ ద్వహికత్ ఫ బష్షర్‌నాహా బి ఇస్‌హాఖ వ మిన్ వరాఇ ఇస్‌హాఖ యఅ్‌ఖూబ్ (71) | وَامْرَأَتُهُ قَائِمَةٌ فَضَحِكَتْ فَبَشَّرْنَاهَا بِإِسْحَاقَ وَمِن وَرَاءِ إِسْحَاقَ يَعْقُوبَ ﴿٧١﴾ |
| 72 "అయ్యో! నా దౌర్భాగ్యం! నేను ముసలిదాన్ని. నా భర్త కూడా వృద్ధుడే. అయినా నాకు సంతానం కలుగుతుందా? ఇదేదో వింతగా ఉందే!" అని ఆమె అన్నది. | ఖాలత్ యా వైలతా అ అలిదు వ అన అజూజువ్ వ హాజా బఅ్‌లీ షైఖా. ఇన్న హాజా ల షైఉన్ అజీబ్ (72) | قَالَتْ يَا وَيْلَتَىٰ أَأَلِدُ وَأَنَا عَجُوزٌ وَهَٰذَا بَعْلِي شَيْخًا ۖ إِنَّ هَٰذَا لَشَيْءٌ عَجِيبٌ ﴿٧٢﴾ |
| 73 దానికి దైవదూతలు, "నువ్వు దైవ శక్తిపట్ల ఆశ్చర్యపడుతున్నావా?! (ఇబ్రాహీము) ఇంటివారలారా! మీపై అల్లాహ్ కారుణ్యం, ఆయన శుభాలు కురియుగాక! నిశ్చయంగా ఆయన స్తుతించదగినవాడు, మహా ఘనత కలవాడు" అని చెప్పారు. | ఖాలూ అ తఅ్‌జబీన మిన్ అమ్‌రిల్లాహి రహ్మతుల్లాహి వ బరకాతుహూ అలైకుమ్ అహ్‌లల్ బైత్. ఇన్నహూ హమీదుమ్ మజీద్ (73) | قَالُوا أَتَعْجَبِينَ مِنْ أَمْرِ اللَّهِ ۖ رَحْمَتُ اللَّهِ وَبَرَكَاتُهُ عَلَيْكُمْ أَهْلَ الْبَيْتِ ۚ إِنَّهُ حَمِيدٌ مَّجِيدٌ ﴿٧٣﴾ |
| 74 ఇబ్రాహీము భయాందోళనలు తొలగిపోయి, శుభవార్త కూడా అతనికి అందిన మీదట, అతను లూత్ జాతివారి విషయంలో మాతో వాదించసాగాడు. | ఫ లమ్మా జహబ అన్ ఇబ్‌రాహీమ ర్రవ్‌ఉ వ జాఅత్‌హుల్ బుష్‌రా యుజాదిలునా ఫీ ఖౌమి లూత్ (74) | فَلَمَّا ذَهَبَ عَنْ إِبْرَاهِيمَ الرَّوْعُ وَجَاءَتْهُ الْبُشْرَىٰ يُجَادِلُنَا فِي قَوْمِ لُوطٍ ﴿٧٤﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 75 నిశ్చయంగా ఇబ్రాహీం ఎంతో సహనశీలి. మృదు మనస్కుడు. నమ్రతతో అల్లాహ్ వైపుకు మరలేవాడు. | ఇన్న ఇబ్‌రాహీమ ల హలీమున్ అవ్వాహుమ్ మునీబ్ (75) | إِنَّ إِبْرَٰهِيمَ لَحَلِيمٌ أَوَّٰهٌ مُّنِيبٌ ﴿٧٥﴾ |
| 76 "ఓ ఇబ్రాహీం! ఈ ఆలోచనను వదలి పెట్టు. నీ ప్రభువు ఉత్తర్వు వచ్చేసింది. ఎవరూ తప్పించ లేని శిక్ష వారిపై వచ్చి పడటం తథ్యం" (అని దైవదూతలు పలికారు). | యా ఇబ్‌రాహీము అఅ్‌రిద్ అన్ హాజా ఇన్నహూ కద్ జాఅ అమ్రు రబ్బిక్. వ ఇన్నహుమ్ ఆతీహిమ్ అజాబున్ గైరు మర్‌దూద్ (76) | يَٰٓإِبْرَٰهِيمُ أَعْرِضْ عَنْ هَٰذَآ ۖ إِنَّهُۥ قَدْ جَآءَ أَمْرُ رَبِّكَ ۖ وَإِنَّهُمْ ءَاتِيهِمْ عَذَابٌ غَيْرُ مَرْدُودٍ ﴿٧٦﴾ |
| 77 మేము పంపిన దూతలు లూత్ వద్దకు చేరుకున్నప్పుడు వారి రాకపై అతను దుఃఖ వదనుడయ్యాడు. లోలోపలే కుంచించుకుపోతూ, "ఇది చాలా గడ్డురోజు"అనిఅన్నాడు. | వ లమ్మా జాఅత్ రుసులునా లూత్వన్‌ సీఅ బిహిమ్ వ ద్వాక బిహిమ్ జర్‌అవ్‌ వ కాల హాజా యౌమున్ అసీబ్ (77) | وَلَمَّا جَآءَتْ رُسُلُنَا لُوطًا سِيٓءَ بِهِمْ وَضَاقَ بِهِمْ ذَرْعًا وَقَالَ هَٰذَا يَوْمٌ عَصِيبٌ ﴿٧٧﴾ |
| 78 (మరో వైపు నుంచి) అతని జాతి వారు పరుగులు తీస్తూ అతని వద్దకు వచ్చారు. వారు మొదటి నుంచే ఇటువంటి నీచపు పనులు చేస్తుండే వారు. "నా జాతి ప్రజలారా! ఇదిగో, నా కూతుళ్ళు ఉన్నారు. మీ కొరకు వీరు పరిశుద్ధులు. మీరు అల్లాహ్‌కు భయపడండి. నా అతిథుల విషయంలో నన్ను నవ్వులపాలు చెయ్యకండి. ఏమిటీ, మీలో ఒక్కడైనా మంచి వాడు లేడా?" అని లూతు నచ్చజెప్పాడు. | వ జాఅహూ ఖౌముహూ యుహ్‌రఊన ఇలైహ్. వ మిన్‌ కబ్‌లు కానూ యఅ్‌మలూనస్ సయ్యిఆత్. కాల యా ఖౌమి హాఉలాఇ బనాతీ హున్న అత్వహరు లకుమ్ ఫత్తకుల్లాహ వలా తుఖ్‌జూని ఫీ ద్వైఫీ. అ లైస మిన్‌కుమ్ రజులు ర్రషీద్ (78) | وَجَآءَهُۥ قَوْمُهُۥ يُهْرَعُونَ إِلَيْهِ وَمِن قَبْلُ كَانُوا۟ يَعْمَلُونَ ٱلسَّيِّـَٔاتِ ۚ قَالَ يَٰقَوْمِ هَٰٓؤُلَآءِ بَنَاتِى هُنَّ أَطْهَرُ لَكُمْ ۖ فَٱتَّقُوا۟ ٱللَّهَ وَلَا تُخْزُونِ فِى ضَيْفِىٓ ۖ أَلَيْسَ مِنكُمْ رَجُلٌ رَّشِيدٌ ﴿٧٨﴾ |
| 79 "నీ కూతుళ్ళపై మాకెలాంటి హక్కు లేదన్న సంగతి నీకు బాగా తెలుసు. మాకిష్టమైనది ఏదో కూడా నీకు తెలుసు కదా!" అని వారు సమాధానమిచ్చారు. | కాలూ లకద్ అలిమ్‌త మా లనా ఫీ బనాతిక మిన్ హక్క్ వ ఇన్నక ల తఅ్‌లము మా నురీద్ (79) | قَالُوا۟ لَقَدْ عَلِمْتَ مَا لَنَا فِى بَنَاتِكَ مِنْ حَقٍّ وَإِنَّكَ لَتَعْلَمُ مَا نُرِيدُ ﴿٧٩﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| 80 "(అయ్యో!) మిమ్మల్ని ప్రతిఘటించే బలం నాకుంటే ఎంత బావుండేది! లేదా నేను ఆశ్రయం పొందటానికి ఏదైనా దృఢమైన ఆధారం ఉంటే ఎంత బావుండేది!" అని లూత్ అన్నాడు. | కాల లౌ అన్న లీ బికుమ్ కువ్వతన్ అవ్ ఆవీ ఇలా రుక్నిన్‌ షదీద్ (80) | قَالَ لَوْ اَنَّ لِىْ بِكُمْ قُوَّةً اَوْ اٰوِىْۤ اِلٰى رُكْنٍ شَدِيْدٍ۝٨٠ |
| 81 అప్పుడు దైవదూతలు "ఓ లూత్! మేము నీ ప్రభువు తరఫున పంపబడినవారము. వారు నీ దాకా రాలేరు. కాబట్టి నువ్వు నీ ఇంటి వారిని తీసుకుని కొంత రాత్రి ఉండగానే బయలుదేరు. మీలో ఎవరూ వెనుతిరిగి చూడకూడదు. అయితే నీ భార్య; వారందరికీ పట్టే గతే అవిడకూ పట్టనున్నది. వారి కోసం ఉదయ సమయం నిశ్చయించబడింది. ఏమిటీ, ఉదయ సమయం దగ్గరలో లేదా?" అని పలికారు. | కాలూ యా లూత్వు ఇన్నా రుసులు రబ్బిక లయ్‌ యస్విలూ ఇలైక ఫ అస్‌రి బి అహ్‌లిక బి కిత్‌ఇమ్ మినల్ లైలి వలా యల్‌తఫిత్ మిన్‌కుమ్ అహదున్ ఇల్లమ్‌రఅతక్. ఇన్నహూ ముస్వీబుహా మా అస్వాబహుమ్ ఇన్న మవ్‌ఇదహుము స్సుబ్హ్ అ లైసస్ సుబ్‌హు బి కరీబ్ (81) | قَالُوْا يٰلُوْطُ اِنَّا رُسُلُ رَبِّكَ لَنْ يَّصِلُوْۤا اِلَيْكَ فَاَسْرِ بِاَهْلِكَ بِقِطْعٍ مِّنَ الَّيْلِ وَلَا يَلْتَفِتْ مِنْكُمْ اَحَدٌ اِلَّا امْرَاَتَكَ ؕ اِنَّهٗ مُصِيْبُهَا مَاۤ اَصَابَهُمْ ؕ اِنَّ مَوْعِدَهُمُ الصُّبْحُ ؕ اَلَيْسَ الصُّبْحُ بِقَرِيْبٍ۝٨١ |
| 82 మరి మా ఉత్తర్వు(ను అమలుపరచే సమయం) రాగానే ఆ బస్తీని తలక్రిందులుగా చేసేసి, వారిపై నిరాఘాటంగా గులక రాళ్ళను కురిపించాము. | ఫ లమ్మా జాఅ అమ్‌రునా జఅల్‌నా ఆలియహా సాఫిలహా వ అమ్‌త్వర్‌నా అలైహా హిజారతమ్ మిన్‌ సిజ్జీలిమ్ మన్‌దూద్ (82) | فَلَمَّا جَآءَ اَمْرُنَا جَعَلْنَا عَالِيَهَا سَافِلَهَا وَاَمْطَرْنَا عَلَيْهَا حِجَارَةً مِّنْ سِجِّيْلٍ ۙ مَّنْضُوْدٍ۝٨٢ |
| 83 అవి నీ ప్రభువు తరఫున గుర్తువేయబడినవి. అవి ఈ దుర్మార్గులకు ఎంతో దూరాన లేవు. | ముసవ్వమతన్ ఇన్‌ద రబ్బిక్. వమా హియ మిన జ్జాలిమీన బి బఈద్ (83) | مُّسَوَّمَةً عِنْدَ رَبِّكَ ؕ وَمَا هِىَ مِنَ الظّٰلِمِيْنَ بِبَعِيْدٍ۝٨٣ |
| 84 ఇంకా మేము మద్‌యన్ వారి వైపుకు వారి సోదరుడగు షుఐబ్‌ను పంపాము. అతనిలా ప్రబోధిం | వ ఇలా మద్‌యన అఖాహుమ్ షుఐబా. కాల యా కౌమిఅ్‌బుదుల్లాహ మా లకుమ్‌ మిన్ | وَاِلٰى مَدْيَنَ اَخَاهُمْ شُعَيْبًا ؕ قَالَ يٰقَوْمِ اعْبُدُوا اللّٰهَ مَا لَكُمْ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| مِّنْ اِلٰهٍ غَيْرُهٗ ؕ وَلَا تَنْقُصُوا الْمِكْيَالَ وَالْمِيْزَانَ اِنِّیْۤ اَرٰىكُمْ بِخَيْرٍ وَّاِنِّیْۤ اَخَافُ عَلَيْكُمْ عَذَابَ يَوْمٍ مُّحِيْطٍ ﴿٨٤﴾ | ఇలాహిన్ గైరుహ్. వలా తన్‌ఖుసుల్ మిక్‌యాల వల్ మీజాన ఇన్నీ అరాకుమ్ బి ఖైరివ్ వ ఇన్నీ అఖాఫు అలైకుమ్ అజాబ యౌమిమ్ ముహీత్వ్ (84) | చాడు: "ఓ నా జాతి ప్రజలారా! అల్లాహ్‌ను ఆరాధించండి. ఆయన తప్ప మీ ఆరాధ్య దేవుడెవడూ లేడు. కొలతలు తూనికలలో తగ్గించి ఇవ్వకండి. మీరు ఆర్థికంగా మంచి స్థితిలో ఉన్నట్టు చూస్తున్నాను. మీ విషయంలో చుట్టుముట్టే దినపు శిక్ష గురించి నేను భయపడుతున్నాను. |
| وَيٰقَوْمِ اَوْفُوا الْمِكْيَالَ وَالْمِيْزَانَ بِالْقِسْطِ وَلَا تَبْخَسُوا النَّاسَ اَشْيَآءَهُمْ وَلَا تَعْثَوْا فِی الْاَرْضِ مُفْسِدِيْنَ ﴿٨٥﴾ | వ యా ఖౌమి అవ్‌ఫుల్ మిక్‌యాల వల్ మీజాన బిల్ ఖిస్‌త్వి వలా తబ్‌ఖసు న్నాస అష్‌యాఅహుమ్ వలా తఅ్‌త్సవ్ ఫిల్ అర్‌ద్వి ముఫ్‌సిదీన్ (85) | 85 "ఓ నా జాతివారలారా! కొలతలు, తూనికలలో పూర్తిగా, న్యాయంగా వ్యవహరించండి (పూర్తిగా ఇవ్వండి). ప్రజలకు వారి వస్తువులను తగ్గించి ఇవ్వకండి. భూమిలో సంక్షోభాన్ని సృష్టించకండి. |
| بَقِيَّتُ اللّٰهِ خَيْرٌ لَّكُمْ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۚ وَمَاۤ اَنَا عَلَيْكُمْ بِحَفِيْظٍ ﴿٨٦﴾ | బఖియ్యతుల్లాహి ఖైరు ల్లకుమ్ ఇన్ కున్‌తుమ్ ముఅ్‌మినీన్. వమా అన అలైకుమ్ బి హఫీజ్వ్ (86) | 86 "మీరు విశ్వాసులే అయితే- అల్లాహ్ ధర్మసమ్మతం గావించిన మిగులు మాత్రమే మీ కొరకు శ్రేయస్కరమైనది. నేను మీపై కావలివాణ్ణి మాత్రం కాను." |
| قَالُوْا يٰشُعَيْبُ اَصَلٰوتُكَ تَاْمُرُكَ اَنْ نَّتْرُكَ مَا يَعْبُدُ اٰبَآؤُنَاۤ اَوْ اَنْ نَّفْعَلَ فِیْۤ اَمْوَالِنَا مَا نَشٰٓؤُا ؕ اِنَّكَ لَاَنْتَ الْحَلِيْمُ الرَّشِيْدُ ﴿٨٧﴾ | ఖాలూ యా షుఐబు అ స్వలాతుక తఅ్మురుక అన్ నత్‌రుక మా యఅ్‌బుదు ఆబాఉనా అవ్ అన్ నఫ్‌అల ఫీ అమ్‌వాలినా మా నషాఅ్. ఇన్నక ల అన్‌తల్ హలీము ర్రషీద్ (87) | 87 వారిలా అన్నారు: "ఓ షుఐబ్! మేము మా తాతముత్తాతలు పూజిస్తూ వస్తున్న దైవాలను వదలిపెట్టాలనీ, మా సొమ్ములను మా ఇష్టప్రకారం ఖర్చుపెట్టడం మానుకోవాలని నీ నమాజు నీకు ఆజ్ఞాపిస్తోందా? నువ్వు మరీ ఉదాత్త హృదయునిలా, రుజువర్తనునిలా ఉన్నావే?!" |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ़ా | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ़ా అంటాము కదా! అలాగా. |
| ق క़ | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| خ ఖ़ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ़ అని ఉచ్చరించాలి. |
| غ గ़ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్ఘూ...అగ్ఘూ... అన్నట్లు; గ़టర్ గ़ూ... అన్న పావురపు కూతలోని గ़ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **88** దానికి షుఐబు ఇలా సమాధాన మిచ్చాడు: "ఓ నా జాతి సోదరు లారా! చూడండి, నేను నా ప్రభువు వద్ద నుంచి ఒక స్పష్టమైన నిదర్శ నాన్ని పొంది ఉన్నాను. ఆయన నాకు తనవద్ద నుండి అత్యుత్తమమైన ఉపాధిని ప్రసాదించాడు. (అలాం టప్పుడు నేను అక్రమార్జనకు పాల్పడగలనా?) ఏ విషయాలను మానుకోమని మిమ్మల్ని గట్టిగా చెబు తున్నానో వాటి వైపుకు నేను స్వయంగా మొగ్గిపోయే ఉద్దేశం నాకు లేనేలేదు. శాయశక్తులా దిద్దుబాటు చేయాలన్నదే నా ఉద్దేశం. నా ఈ సద్వర్తన అంతా దైవసహాయంపైనే ఆధారపడి ఉంది. నేను ఆయన్నే నమ్ముకున్నాను. ఆయన వైపుకే మరలుతున్నాను. | క़ాల యా క़ౌమి అ రఐతుమ్ ఇన్ కున్‌తు అలా బయ్యిన తిమ్ మిర్రబ్బీ వ రజ క़నీ మిన్‌హు రిజ్ క़న్ హ़సనా. వమా ఉరీదు అన్ ఉఖ़ాలిఫకుమ్ ఇలా మా అన్‌హాకుమ్ అన్‌హు. ఇన్ ఉరీదు ఇల్లల్ ఇస్వ్‌లాహ़ మస్తతఅ్‌తు. వమా తౌఫీకీ ఇల్లా బిల్లాహ్. అలైహి తవక్కల్‌తు వ ఇలైహి ఉనీబ్ (88) | قَالَ يٰقَوۡمِ اَرَءَيۡتُمۡ اِنۡ كُنۡتُ عَلٰى بَيِّنَةٍ مِّنۡ رَّبِّىۡ وَرَزَقَنِىۡ مِنۡهُ رِزۡقًا حَسَنًا ؕ وَمَاۤ اُرِيۡدُ اَنۡ اُخَالِفَكُمۡ اِلٰى مَاۤ اَنۡهٰٮكُمۡ عَنۡهُ ؕ اِنۡ اُرِيۡدُ اِلَّا الۡاِصۡلَاحَ مَا اسۡتَطَعۡتُ ؕ وَمَا تَوۡفِيۡقِىۡۤ اِلَّا بِاللّٰهِ ؕ عَلَيۡهِ تَوَكَّلۡتُ وَاِلَيۡهِ اُنِيۡبُ ﴿۸۸﴾ |
| **89** "ఓ నా జాతివారలారా! నాకు వ్యతిరేకంగా అవలంబిస్తున్న మీ మొండివైఖరి నూహ్ జాతిపై, హూద్ జాతిపై, సాలెహ్ జాతిపై వచ్చిపడిన శిక్షల్లాంటి శిక్షలకే మిమ్మల్ని కూడా పాత్రులుగా చేస్తుందేమో (జాగ్రత్త!) ఇక లూతు జాతివారైతే మీకు ఎంతో దూరాన కూడా లేరు. | వ యా క़ౌమి లా యజ్‌రిమన్న కుమ్ షిక़ాక़ీ అయ్ యుస్వీబ కుమ్ మిస్లు మా అస్వాబ క़ౌమ నూహిన్ అవ్ క़ౌమ హూదిన్ అవ్ క़ౌమ స్వాలిహ్. వమా క़ౌము లూత్విమ్ మిన్‌కుమ్ బి బఈద్ (89) | وَيٰقَوۡمِ لَا يَجۡرِمَنَّكُمۡ شِقَاقِىۡۤ اَنۡ يُّصِيۡبَكُمۡ مِّثۡلُ مَاۤ اَصَابَ قَوۡمَ نُوۡحٍ اَوۡ قَوۡمَ هُوۡدٍ اَوۡ قَوۡمَ صٰلِحٍ ؕ وَمَا قَوۡمُ لُوۡطٍ مِّنۡكُمۡ بِبَعِيۡدٍ ﴿۸۹﴾ |
| **90** "మీరు క్షమాపణ కోసం మీ ప్రభువును వేడుకోండి. మరి ఆయన వైపుకే మరలండి. నిశ్చయంగా నా ప్రభువు అమిత దయామయుడు, అపార ప్రేమమయుడు." | వస్తగ్‌ఫిరూ రబ్బకుమ్ త్సుమ్మ తూబూ ఇలైహ్. ఇన్న రబ్బీ రహీముఁవ్ వదూద్ (90) | وَاسۡتَغۡفِرُوۡا رَبَّكُمۡ ثُمَّ تُوۡبُوۡۤا اِلَيۡهِ ؕ اِنَّ رَبِّىۡ رَحِيۡمٌ وَّدُوۡدٌ ﴿۹۰﴾ |

https://teluguislam.net/quran/



ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉధ్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| **91** "ఓ షుఐబ్! నువ్వు చెప్పేవాటిలో చాలా విషయాలు మాకు అర్థం కావటంలేదు. మేము నిన్ను మా మధ్య ఎంతో బలహీనునిగా చూస్తున్నాము. నీ వంశస్థులే లేకపోతే ఈ పాటికి నీపై రాళ్ళు రువ్వి ఉండేవాళ్ళం. మా దృష్టిలో నువ్వు ఘనాపాటివి ఏమీ కావు" అని వాళ్ళు చెప్పారు. | ఖాలూ యా షుఐబు మా నఫ్ ఖహు కథీరమ్ మిమ్మా తఖూలు వ ఇన్నా ల నరాక ఫీనా ద్వఈఫా వ లౌలా రహ్తుక ల రజమ్ నాక వమా అన్‌త అలైనా బి అజీజ్ (91) | قَالُوْا يٰشُعَيْبُ مَا نَفْقَهُ كَثِيْرًا مِّمَّا تَقُوْلُ وَاِنَّا لَنَرٰىكَ فِيْنَا ضَعِيْفًا ۚ وَلَوْلَا رَهْطُكَ لَرَجَمْنٰكَ ۫ وَمَآ اَنْتَ عَلَيْنَا بِعَزِيْزٍ ﴿٩١﴾ |
| **92** దానికి అతను ఇలా అన్నాడు: "ఓ నా జాతి వారలారా! మీ దృష్టిలో నా వంశస్థులు అల్లాహ్ కన్నా ఎక్కువ గౌరవనీయులా?! తత్కారణంగానే మీరు ఆయన్ని వెనక్కి నెట్టేశారా? నిశ్చయంగా నా ప్రభువు మీ కార్యకలాపాలన్నింటినీ పరివేష్ఠించి ఉన్నాడు." | ఖాల యా ఖౌమి అ రహ్తీ అఅజ్జు అలైకుమ్ మినల్లాహ్. వత్తఖజ్ తుమూహు వరాఅకుమ్ జ్విహ్రియ్యా. ఇన్న రబ్బీ బిమా తఅ్మలూన ముహీత్వ్ (92) | قَالَ يٰقَوْمِ اَرَهْطِيْٓ اَعَزُّ عَلَيْكُمْ مِّنَ اللّٰهِ ۗ وَاتَّخَذْتُمُوْهُ وَرَآءَكُمْ ظِهْرِيًّا ۗ اِنَّ رَبِّيْ بِمَا تَعْمَلُوْنَ مُحِيْطٌ ﴿٩٢﴾ |
| **93** (షుఐబ్ ఇంకా ఇలా అన్నాడు:) "ఓ నా జాతి సోదరులారా! మీరు మీ స్థానాలలో మీ పనులు చేస్తూ ఉండండి. నేనూ నా పని చేసుకుంటాను. పరాభవానికి లోను చేసే శిక్ష ఎవరికి పడుతుందో, అసత్యవాది ఎవరో అతి త్వరలోనే మీకు తెలిసిపోతుంది. మీరూ ఎదురు చూడండి, మీతో పాటు నేనూ ఎదురు చూస్తాను." | వ యా ఖౌమి అ్మలూ అలా మకానతికుమ్ ఇన్నీ ఆమిల్. సౌఫ తఅ్లమూన మయ్ం యతీహి అజాబుయ్ం యుఖ్ జీహి వ మన్ హువ కాజిబ్. వర్తఖిబూ ఇన్నీ మఅకుమ్ రఖీబ్ (93) | وَيٰقَوْمِ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ اِنِّيْ عَامِلٌ ۗ سَوْفَ تَعْلَمُوْنَ ۙ مَنْ يَّاْتِيْهِ عَذَابٌ يُّخْزِيْهِ وَمَنْ هُوَ كَاذِبٌ ۗ وَارْتَقِبُوْٓا اِنِّيْ مَعَكُمْ رَقِيْبٌ ﴿٩٣﴾ |
| **94** మరి మా ఉత్తర్వు (శిక్ష) వచ్చేసినప్పుడు, మేము షుఐబును, అతని వెంటనున్న విశ్వాసులను మా | వ లమ్మా జాఅ అమ్రునా నజ్జైనా షుఐబవ్ం వల్లజీన | وَلَمَّا جَآءَ اَمْرُنَا نَجَّيْنَا شُعَيْبًا وَّالَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ بِرَحْمَةٍ مِّنَّا |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్ూఁ...అగ్ూఁ... అన్నట్లు; గ్టర్ గ్ూఁ... అన్న పావురపు కూతలోని గ్ శబ్దం. | |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| ప్రత్యేక కటాక్షంతో కాపాడాము. దుర్మార్గానికి ఒడిగట్టినవారిని మాత్రం భయంకరమైన శబ్దం కబళించింది. దాంతో వారు తమ ఇళ్లల్లో బోర్లాపడి పడినట్లే ఉండి పోయారు – | ఆమనూ మఅహూ బి రహ్మతిమ్ మిన్నా వ అఖజ్ తిల్లజీన జ్వలముస్ స్వైహతు ఫ అస్బ్వహూ ఫీ దియారిహిమ్ జాత్సిమీన్ (94) | وَاَخَذَتِ الَّذِیْنَ ظَلَمُوا الصَّیْحَةُ فَاَصْبَحُوْا فِیْ دِیَارِهِمْ جٰثِمِیْنَ۝۹۴ |
| **95** – అసలు వారక్కడ ఎప్పుడూ నివసించనే లేదన్నట్లుగా పరిస్థితి మారిపోయింది. వినండి! సమూదు వారు దూరం చేయబడినట్లే మద్‌యను వారు కూడా (దైవకారుణ్యానికి) దూరం అవుదురుగాక! | కఅల్లమ్ యగ్నవ్ ఫీహా. అలా బుఅ్దల్ లి మద్‌యన కమా బఇదత్ త్సమూద్ (95) | كَاَنْ لَّمْ یَغْنَوْا فِیْهَا ؕ اَلَا بُعْدًا لِّمَدْیَنَ كَمَا بَعِدَتْ ثَمُوْدُ۝۹۵ |
| **96** ఇంకా – మేము మూసాకు మా సూచనలను, స్పష్టమైన నిదర్శనాలను ఇచ్చి పంపాము. | వ లకద్ అర్‌సల్‌నా మూసా బి ఆయాతినా వ సుల్‌త్వానిమ్ ముబీన్ (96) | وَلَقَدْ اَرْسَلْنَا مُوْسٰی بِاٰیٰتِنَا وَسُلْطٰنٍ مُّبِیْنٍ۝۹۶ |
| **97** ఫిరౌను వద్దకు, అతని సర్దారుల వద్దకు పంపాము. అయినప్పటికీ వారు ఫిరౌను ఆదేశాలనే అనుసరించారు. మరి (చూడబోతే) ఫిరౌను ఆదేశాలలో ఏ ఒక్కటీ సరియైనది కాదు. | ఇలా ఫిర్‌ఔన వ మలఇహీ ఫత్తబఊ అమ్‌ర ఫిర్‌ఔన్. వ మా అమ్‌రు ఫిర్‌ఔన బిరషీద్ (97) | اِلٰی فِرْعَوْنَ وَمَلَا۟ئِهٖ فَاتَّبَعُوْۤا اَمْرَ فِرْعَوْنَ ۚ وَمَاۤ اَمْرُ فِرْعَوْنَ بِرَشِیْدٍ۝۹۷ |
| **98** వాడు ప్రళయదినాన తన జాతికి సారథ్యం వహిస్తూ వస్తాడు. వారందరినీ నరకంలోకి తీసుకుపోయి నిలబెడతాడు. వారు నిలబెట్టబడే ఆ చోటు అత్యంత చెడ్డది. | యక్‌దుము కౌమహూ యౌమల్ కియామతి ఫ అవ్‌రదహుము న్నార్. వ బిఅ్‌సల్ విర్‌దుల్ మవ్‌రూద్ (98) | یَقْدُمُ قَوْمَهٗ یَوْمَ الْقِیٰمَةِ فَاَوْرَدَهُمُ النَّارَ ؕ وَبِئْسَ الْوِرْدُ الْمَوْرُوْدُ۝۹۸ |
| **99** ఇహలోకంలోనూ వారికి శాపం అంటగట్టబడింది. ప్రళయ దినాన కూడా అది వారిని వెంబడిస్తుంది. | వ ఉత్‌బిఊ ఫీ హాజిహీ లఅ్‌నతవ్ వ యౌమల్ కియామహ్. | وَاُتْبِعُوْا فِیْ هٰذِهٖ لَعْنَةً وَّیَوْمَ الْقِیٰمَةِ ؕ بِئْسَ الرِّفْدُ الْمَرْفُوْدُ۝۹۹ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| వారికి ఇవ్వబడిన బహుమతి బహుచెడ్డది. | బిఅ్‌స ర్రిఫ్‌దుల్ మర్‌ఫూద్ (99) | |
| **100** ఇవి (తుదముట్టించబడిన) బస్తీలకు సంబంధించిన కొన్ని సమాచారాలు. వీటిని మేము నీకు వివరిస్తున్నాము. వాటిలో కొన్ని నిలిచి ఉన్నాయి. మరికొన్ని సమూలంగా తుడిచిపెట్టబడ్డాయి. | జాలిక మిన్ అమ్‌బాఇల్ కురా నకుస్సుహూ అలైక మిన్‌హా కాఇముఙ్ వ హస్వీద్ (100) | ذٰلِكَ مِنْ اَنْۢبَآءِ الْقُرٰى نَقُصُّهٗ عَلَيْكَ مِنْهَا قَآىِٕمٌ وَّحَصِيْدٌ ۝١٠٠ |
| **101** మేము వారికి ఏమాత్రం అన్యాయం చేయలేదు. కాని వారే తమ స్వయానికి అన్యాయం చేసుకున్నారు. నీ ప్రభువు ఉత్తర్వు వచ్చినప్పుడు, అల్లాహ్‌ను వదలి వారు పూజించే వారి ఆరాధ్య దైవాలు వారికెలాంటి ప్రయోజనమూ చేకూర్చలేదు. పైగా వారి నష్టాన్ని మరింత అధికం చేశారు. | వమా జ్వలమ్‌నాహుమ్ వలాకిన్ జ్వలమూ అన్‌ఫుసహుమ్ ఫమా అగ్‌నత్ అన్‌హుమ్ ఆలిహతుహుముల్లతీ యద్‌ఊన మిన్ దూనిల్లాహి మిన్ షైఇల్లమ్మా జాఅ అమ్‌రు రబ్బిక్. వమా జాదూహుమ్ గైర తత్‌బీబ్(101) | وَمَا ظَلَمْنٰهُمْ وَلٰكِنْ ظَلَمُوْٓا اَنْفُسَهُمْ فَمَآ اَغْنَتْ عَنْهُمْ اٰلِهَتُهُمُ الَّتِيْ يَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مِنْ شَيْءٍ لَّمَّا جَآءَ اَمْرُ رَبِّكَ ۗ وَمَا زَادُوْهُمْ غَيْرَ تَتْبِيْبٍ ۝١٠١ |
| **102** బస్తీలలో నివసించే దుర్మార్గులను పట్టదలచుకున్నప్పుడు నీ ప్రభువు పట్టుకునే తీరు ఇలాగే ఉంటుంది. నిశ్చయంగా ఆయన పట్టు బాధాకరంగానూ, కఠినంగానూ ఉంటుంది. | వ కజాలిక అఖ్‌జు రబ్బిక ఇజా అఖజల్ కురా వ హియ జ్వాలిమహ్. ఇన్న అఖ్‌జహూ అలీమున్ షదీద్ (102) | وَكَذٰلِكَ اَخْذُ رَبِّكَ اِذَآ اَخَذَ الْقُرٰى وَهِيَ ظَالِمَةٌ ۗ اِنَّ اَخْذَهٗٓ اَلِيْمٌ شَدِيْدٌ ۝١٠٢ |
| **103** నిశ్చయంగా పరలోక శిక్షకు భయపడేవారికి ఇందులో గుణపాఠపు సూచన ఉంది. అది జనులంతా సమీకరించబడే రోజు. ఇంకా అది అందరూ హాజరు పరచబడే రోజు. | ఇన్న ఫీ జాలిక ల ఆయతల్లి మన్ ఖాఫ అజాబల్ ఆఖిరహ్. జాలిక యౌముమ్ మజ్‌మూఉల్ లహున్నాసు వ జాలిక యౌముమ్ మష్‌హూద్ (103) | اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّمَنْ خَافَ عَذَابَ الْاٰخِرَةِ ۗ ذٰلِكَ يَوْمٌ مَّجْمُوْعٌ ۙ لَّهُ النَّاسُ وَذٰلِكَ يَوْمٌ مَّشْهُوْدٌ ۝١٠٣ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ̣ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ̣ అంటాము కదా! అలాగా. |
| ق క̣ | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| | అరబీ ఉచ్చారణకై వీడైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| خ ఖ̣ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ̣ అని ఉచ్చరించాలి. |
| غ గ̣ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ̣ూం... అగ̣ూం... అన్నట్లు; గ̣టర్ గ̣ూం... అన్న పావురపు కూతలోని గ̣ శబ్దం. |
| ف ఫ̣ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| 104 వేము దానిని (తీర్పుదిన మును) ఒక నియమిత గడువు వరకు మాత్రమే వాయిదా వేస్తాము. | వమా నుఅఖ్ఖి̣రుహూ ఇల్లా లి అజలిమ్ మఅ్దూద్ (104) | وَمَا نُؤَخِّرُهٗۤ اِلَّا لِاَجَلٍ مَّعۡدُوۡدٍ ﴿۱۰۴﴾ |
| 105 అది వచ్చేసిన రోజు ఆయన అనుమతి లేకుండా పల్లెత్తు మాట అనే ధైర్యం ఎవరికీ ఉండదు. వారిలో కొందరు దౌర్భాగ్యులూ ఉంటారు, కొందరు సౌభాగ్యవం తులూ ఉంటారు. | యౌమ యఅ్తి లా తకల్లము నఫ్సున్ ఇల్లా బి ఇజ్ నిహీ. ఫ మిన్హుమ్ షకియ్యున్ వ సఈద్ (105) | يَوۡمَ يَاۡتِ لَا تَكَلَّمُ نَفۡسٌ اِلَّا بِاِذۡنِهٖ‌ۚ فَمِنۡهُمۡ شَقِىٌّ وَّسَعِيۡدٌ ﴿۱۰۵﴾ |
| 106 అయితే దౌర్భాగ్యులు నర కంలో ఉంటారు. అక్కడ వారు అరుస్తూ, పెడబొబ్బలు పెడుతూ ఉంటారు. | ఫ అమ్మల్లజీన షకూ ఫ ఫిన్నారి లహుమ్ ఫీహా జఫీరున్ వ షహీఖ్ (106) | فَاَمَّا الَّذِيۡنَ شَقُوۡا فَفِى النَّارِ لَهُمۡ فِيۡهَا زَفِيۡرٌ وَّشَهِيۡقٌ ۙ‏ ﴿۱۰۶﴾ |
| 107 నీ ప్రభువు వేరొకటి తలిస్తే తప్ప భూమ్యాకాశాలున్నంత[5] వరకూ వారు అందులోనే శాశ్వ తంగా ఉంటారు. నిశ్చయంగా నీ ప్రభువు తాను కోరిందల్లా చేసి తీరుతాడు. | ఖాలిదీన ఫీహా మా దామతి స్సమావాతు వల్ అర్దు ఇల్లా మా షాఅ రబ్బుక్. ఇన్న రబ్బక ఫఅ్ఆలు ల్లి మా యురీద్ (107) | خٰلِدِيۡنَ فِيۡهَا مَا دَامَتِ السَّمٰوٰتُ وَالۡاَرۡضُ اِلَّا مَا شَآءَ رَبُّكَ‌ ؕ اِنَّ رَبَّكَ فَعَّالٌ لِّمَا يُرِيۡدُ‏ ﴿۱۰۷﴾ |

5. "భూమ్యాకాశాలున్నంత వరకూ" అనే పదాన్ని చదివి కొంతమంది పొరబడే అవకాశముంది. అవిశ్వాసులకు విధించబడే శిక్ష శాశ్వతమైంది కాదనీ, భూమ్యాకాశాల ఉనికి ఉన్నంత కాలమే ఉంటుందని వారనుకోవచ్చు. కాని ఇది సరైనది కాదు. ఖుర్ఆన్ అరబీ భాషలో అవతరించింది. అరబ్బుల నానుడిని కూడా అది దృష్టిలో పెట్టుకుంది. ఆనాడు అరబ్బులు ఏదైనా వస్తువుకు శాశ్వతస్థితిని కల్పించటానికి "భూమ్యాకాశాలున్నంత వరకూ ఇది ఉంటుంది" అని అనేవారు. ఈ విధంగానే ఖుర్ఆన్, అవిశ్వాసులు, ముష్రిక్కులు శాశ్వతంగా నరకంలో ఉంటారని చెప్పటానికి భూమ్యాకాశాల ప్రస్తావన తెచ్చింది.

దీనికి మరో భావం ఇది – భూమ్యాకాశాలంటే ప్రపంచంలో ఉన్న భూమ్యాకాశాలు కావు. ప్రళయం తరువాత ఈ భూమ్యాకాశాలు నశిస్తాయి. పరలోకపు భూమ్యా కాశాలు వేరుగా ఉంటాయి. "ఆ రోజు ఈ భూమి మరో భూమిగా మార్చబడుతుంది. ఆకాశాలు కూడా (మార్చివేయబడతాయి)" అని ఖుర్ఆన్‌లో మరోచోట చెప్పబడింది. (ఇబ్రాహీమ్–48). పరలోకపు ఈ భూమ్యా కాశాలు స్వర్గం – నరకం మాదిరిగా ఎల్లకాలం ఉంటాయి. అవి నశించవు (ఇబ్నె కసీర్).(107వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| **108** ఇక సౌభాగ్యవంతులుగా చేయబడినవారు– నీ ప్రభువు కోరితే తప్ప, వారు భూమ్యాకాశాలున్నంత వరకూ స్వర్గంలోనే - కలకాలం - ఉంటారు. ఇది అనంతమైన వరం. | వ అమ్మల్లజీన సుఇదూ ఫ ఫిల్ జన్నతి ఖాలిదీన ఫీహా మా దామతి స్సమావాతు వల్ అర్‌ద్యు ఇల్లా మాషాఅ రబ్బుక్. అత్వాఅన్ గైర మజ్‌జూజ్ (108) | وَاَمَّا الَّذِيْنَ سُعِدُوْا فَفِي الْجَنَّةِ خٰلِدِيْنَ فِيْهَا مَا دَامَتِ السَّمٰوٰتُ وَالْاَرْضُ اِلَّا مَا شَآءَ رَبُّكَ ؕ عَطَآءً غَيْرَ مَجْذُوْذٍ ۝١٠٨ |
| **109** కనుక (ఓ ముహమ్మద్!) వారు పూజించేవాటి విషయంలో నువ్వు సందేహాలకు లోను కారాదు. ఇంతకు మునుపు వారి తాత ముత్తాతలు పూజించినట్లుగానే వీళ్ళూ పూజిస్తున్నారు. మేము వాళ్ళందరికీ వారి వారి భాగాన్ని పూర్తిగా– ఏ మాత్రం తగ్గించకుండా – ఇస్తాము. | ఫలా తకు ఫీ మిర్‌యతిమ్ మిమ్మా యఅ్‌బుదు హాఉలాఇ మా యఅ్‌బుదూన ఇల్లా కమా యఅ్‌బుదు ఆబాఉహుమ్ మిన్ ఖబ్ల్. వ ఇన్నా ల మువఫ్ఫూహుమ్ నసీబహుమ్ గైర మన్‌ఖూస్వ్ (109) | فَلَا تَكُ فِيْ مِرْيَةٍ مِّمَّا يَعْبُدُ هٰٓؤُلَآءِ ؕ مَا يَعْبُدُوْنَ اِلَّا كَمَا يَعْبُدُ اٰبَآؤُهُمْ مِّنْ قَبْلُ ؕ وَاِنَّا لَمُوَفُّوْهُمْ نَصِيْبَهُمْ غَيْرَ مَنْقُوْصٍ ۝١٠٩ |
| **110** నిశ్చయంగా మేము మూసా (అలైహిస్సలాం)కు గ్రంథాన్ని ఇచ్చాము. మరి అందులో విభేదించు కోవటం జరిగింది. ఒకవేళ ముందుగానే నీ ప్రభువు తరఫున మాట ఖరారు కాకుండా ఉన్నట్లయితే, వారి మధ్య తీర్పు జరిగి ఉండేది. ఈ విషయంలో వారికి తీవ్రమయిన సందేహం ఉంది. | వ లఖద్ ఆతైనా మూసల్ కితాబ ఫఖ్‌తులిఫ ఫీహి. వ లౌలా కలిమతున్ సబఖత్ మిర్రబ్బిక ల ఖుద్యియ బైన హుమ్. వ ఇన్నహుమ్ ల ఫీ షక్కిమ్ మిన్‌హు మురీబ్ (110) | وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ فَاخْتُلِفَ فِيْهِ ؕ وَلَوْ لَا كَلِمَةٌ سَبَقَتْ مِنْ رَّبِّكَ لَقُضِيَ بَيْنَهُمْ ؕ وَاِنَّهُمْ لَفِيْ شَكٍّ مِّنْهُ مُرِيْبٍ ۝١١٠ |
| **111** వారిలో ప్రతి ఒక్కరికీ నీ ప్రభువు వారి కర్మల యొక్క పూర్తి ప్రతిఫలం ఇస్తాడు. నిశ్చయంగా ఆయనకు వారు చేస్తున్న పనులన్నీ తెలుసు. | వ ఇన్న కుల్లల్లమ్మా ల యువఫ్ఫి యన్నహుమ్ రబ్బుక అఅ్‌మాల హుమ్. ఇన్నహూ బిమా యఅ్ మలూన ఖబీర్ (111) | وَاِنَّ كُلًّا لَّمَّا لَيُوَفِّيَنَّهُمْ رَبُّكَ اَعْمَالَهُمْ ؕ اِنَّهٗ بِمَا يَعْمَلُوْنَ خَبِيْرٌ ۝١١١ |
| **112** కనుక (ఓ ముహమ్మద్!) నీకు ఆజ్ఞాపించబడినట్లుగా నువ్వూ, నీతోపాటు (పశ్చాత్తాప భావంతో) మరలి వచ్చినవారూ గట్టిగా నిలబడి ఉండండి. హద్దు మీరకండి. నిస్సం | ఫస్‌తఖిమ్ కమా ఉమిర్‌త వ మన్ తాబ మఅక వలా తత్వ గవ్. ఇన్నహూ బిమా తఅ్‌మలూన బస్వీర్ (112) | فَاسْتَقِمْ كَمَآ اُمِرْتَ وَمَنْ تَابَ مَعَكَ وَلَا تَطْغَوْا ؕ اِنَّهٗ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ۝١١٢ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| దేహంగా అల్లాహ్ మీ కర్మలన్నిం టినీ చూస్తున్నాడు. | | |
| **113** చూడండి! ఎట్టి పరిస్థితిలోనూ దుర్మార్గుల పక్షాన మొగ్గకండి. మొగ్గారో మీక్కూడా నిప్పు(నరకాగ్ని) అంటుకుంటుంది. మరి అల్లాహ్ తప్ప మిమ్మల్ని ఆదుకునే వాడెవడూ ఉండడు. మీకు సహాయమూ అందదు. | వలా తర్కనూ ఇలల్లజీన జ్వలమూ ఫ తమస్సకుము న్నారు వమా లకుమ్ మిన్ దూనిల్లాహి మిన్ ఔలియాఅ త్సుమ్మ లా తున్స్వరూన్ (113) | وَلَا تَرْكَنُوْٓا اِلَى الَّذِيْنَ ظَلَمُوْا فَتَمَسَّكُمُ النَّارُ ۙ وَمَا لَكُمْ مِّنْ دُوْنِ اللّٰهِ مِنْ اَوْلِيَآءَ ثُمَّ لَا تُنْصَرُوْنَ ﴿١١٣﴾ |
| **114** దినము యొక్క రెండు అంచు లలోనూ నమాజును స్థాపించు-రాత్రి ఘడియలలో కూడా! నిశ్చ యంగా పుణ్య కార్యాలు పాపకార్యా లను దూరం చేస్తాయి. హితబోధను గ్రహించగలిగే వారికి ఇదొక హితోప దేశం. | వ అఖిమి స్స్వలాత త్వరఫఇ న్నహారి వ జులఫమ్ మినల్ లైల్. ఇన్నల్ హసనాతి యుజ్ హిబ్న స్సయ్యిఆత్. జాలిక జిక్రా లి జ్జాకిరీన్ (114) | وَاَقِمِ الصَّلٰوةَ طَرَفَيِ النَّهَارِ وَزُلَفًا مِّنَ الَّيْلِ ؕ اِنَّ الْحَسَنٰتِ يُذْهِبْنَ السَّيِّاٰتِ ؕ ذٰلِكَ ذِكْرٰى لِلذّٰكِرِيْنَ ﴿١١٤﴾ |
| **115** నువ్వు సహనంతో మసలుకో. నిశ్చయంగా సద్వర్తనుల పుణ్య ఫలాన్ని అల్లాహ్ వృథా కానివ్వడు. | వస్బిర్ ఫ ఇన్నల్లాహ లా యుదీఉ అజ్రల్ ముహ్సినీన్ (115) | وَاصْبِرْ فَاِنَّ اللّٰهَ لَا يُضِيْعُ اَجْرَ الْمُحْسِنِيْنَ ﴿١١٥﴾ |
| **116** మీకు పూర్వం గతించిన కాలాల వారిలో భూమిలో కల్లోలాన్ని వ్యాపింపజేయకుండా అడ్డుకునే మంచివారు ఎందుకు లేరు? ఉన్నా బహుకొద్దిమంది మాత్రమే ఉండే వారు. వారిని మేము రక్షించాము. కాగా; దుర్మార్గులైనవారు తమకు ప్రసాదించబడిన సుఖసౌఖ్యాల వెంటపడ్డారు. వారు అపరాధులు. | ఫ లౌలా కాన మినల్ ఖురూని మిన్ ఖబ్లికుమ్ ఉలూ బఖి య్యతియ్ యన్హవ్న అనిల్ ఫసాది ఫిల్ అర్ది ఇల్లా ఖలీలమ్ మిమ్మన్ అన్జైనా మిన్హుమ్. వత్తబఅల్లజీన జ్వలమూ మా ఉత్రిఫూ ఫీహి వ కానూ ముజ్రిమీన్(116) | فَلَوْلَا كَانَ مِنَ الْقُرُوْنِ مِنْ قَبْلِكُمْ اُولُوْا بَقِيَّةٍ يَّنْهَوْنَ عَنِ الْفَسَادِ فِي الْاَرْضِ اِلَّا قَلِيْلًا مِّمَّنْ اَنْجَيْنَا مِنْهُمْ ۚ وَاتَّبَعَ الَّذِيْنَ ظَلَمُوْا مَآ اُتْرِفُوْا فِيْهِ وَكَانُوْا مُجْرِمِيْنَ ﴿١١٦﴾ |
| **117** పురములలో నివసించేవారు మంచి పనులు చేస్తున్నప్పుడు నీ ప్రభువు అలాంటి పురములను అన్యాయంగా తుదముట్టించడు. | వమా కాన రబ్బుక లి యుహ్లి కల్ ఖురా బి జుల్మివ్ వ అహ్లుహా ముస్లిహూన్ (117) | وَمَا كَانَ رَبُّكَ لِيُهْلِكَ الْقُرٰى بِظُلْمٍ وَّاَهْلُهَا مُصْلِحُوْنَ ﴿١١٧﴾ |
| **118** నీ ప్రభువు గనక తలచుకుంటే మనుషులందరినీ ఒకే సమూహంగా | వ లవ్ షాఅ రబ్బుక ల జఅల | وَلَوْ شَآءَ رَبُّكَ لَجَعَلَ النَّاسَ اُمَّةً |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| చేసి ఉంచేవాడు. కాని వారు మాత్రం విభేదించుకునే వారుగానే ఉంటారు. | న్నాస ఉమ్మతవ్ వాహిదతవ్ వలా యజాలూన ముఖ్తలిఫీన్ (118) | وَّاحِدَةً وَّلَا يَزَالُوْنَ مُخْتَلِفِيْنَ ﴿١١٨﴾ |
| **119** కాని నీ ప్రభువు దయచూపిన వారు మాత్రం అలా చేయరు. ఆయన వారిని పుట్టించిందే అందు కోసం. "నేను నరకాన్ని జిన్నాతులు, మనుషులు – అందరితోనూ నింపు తాను" అని నీ ప్రభువు అన్నమాట నెరవేరింది. | ఇల్లా మర్రహిమ రబ్బుక్. వలి జాలిక ఖలకహుమ్ వ తమ్మత్ కలిమతు రబ్బిక ల అమ్లఅన్న జహన్నమ మినల్ జిన్నతి వ న్నాసి అజ్మఈన్ (119) | اِلَّا مَنْ رَّحِمَ رَبُّكَ ؕ وَلِذٰلِكَ خَلَقَهُمْ ؕ وَتَمَّتْ كَلِمَةُ رَبِّكَ لَاَمْلَئَنَّ جَهَنَّمَ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ اَجْمَعِيْنَ ﴿١١٩﴾ |
| **120** (ఓ ప్రవక్తా!) ప్రవక్తల ఈ సమాచారాలన్నింటినీ మేము నీ మనోనిబ్బరం కోసం నీకు తెలియ పరుస్తున్నాము. ఈ సూరాలో కూడా నీకు సత్యం లభించింది. విశ్వాసు లకు ఇది హితోపదేశం మరియు జ్ఞాపిక. | వ కుల్లన్ న్నకుస్సు అలైక మిన్ అమ్బాఇర్ రుసులి మా నుత్సబ్బితు బిహీ ఫుఆదక్. వ జాఅక ఫీ హాజిహిల్ హక్కు వ మౌఇజ్వతువ్ వ జిక్రా లిల్ ముత్మినీన్ (120) | وَكُلًّا نَّقُصُّ عَلَيْكَ مِنْ اَنْۢبَآءِ الرُّسُلِ مَا نُثَبِّتُ بِهٖ فُؤَادَكَ ۚ وَجَآءَكَ فِيْ هٰذِهِ الْحَقُّ وَمَوْعِظَةٌ وَّذِكْرٰى لِلْمُؤْمِنِيْنَ ﴿١٢٠﴾ |
| **121** విశ్వసించనివారితో, "మీరు మీ పద్ధతి ప్రకారం పనులు చేస్తూ ఉండండి, మా పనులు మేము చేస్తూ ఉంటాము. | వ కుల్ లిల్లజీన లా యుత్మి నూన త్మలూ అలా మకానతి కుమ్ ఇన్నా ఆమిలూన్ (121) | وَقُلْ لِّلَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ ؕ اِنَّا عٰمِلُوْنَ ﴿١٢١﴾ |
| **122** మీరూ నిరీక్షించండి, మేమూ నిరీక్షిస్తూ ఉంటాము" అని (ఓ ప్రవక్తా!) చెప్పు. | వన్తజ్విరూ ఇన్నా మున్తజ్విరూన్ (122) | وَانْتَظِرُوْا ۚ اِنَّا مُنْتَظِرُوْنَ ﴿١٢٢﴾ |
| **123** భూమ్యాకాశాల రహస్య జ్ఞానం అల్లాహ్ వద్దనే ఉంది. సమస్త వ్యవ హారాలూ ఆయన వైపుకే మరలించ బడతాయి. కాబట్టి (ఓ ప్రవక్తా!) నువ్వు ఆయన్నే ఆరాధించాలి. ఆయన్నే నమ్ముకోవాలి. మీరు చేసే పనులు అల్లాహ్కు తెలియకుండా లేవు. | వ లిల్లాహి గైబు స్సమావాతి వల్ అర్ద్వి వ ఇలైహి యుర్జ ఉల్ అమ్రు కుల్లుహూ ఫత్బు ద్హు వ తవక్కల్ అలైహ్. వమా రబ్బుక బి గాఫిలిన్ అమ్మా తత్మలూన్ (123) | وَلِلّٰهِ غَيْبُ السَّمٰوٰتِ وَالْاَرْضِ وَاِلَيْهِ يُرْجَعُ الْاَمْرُ كُلُّهٗ فَاعْبُدْهُ وَتَوَكَّلْ عَلَيْهِ ؕ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿١٢٣﴾ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح<br>హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ<br>ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ<br>గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق<br>క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف<br>ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

## 12. యూసుఫ్ — 12. సూరె యూసుఫ్ — 12 سُوْرَةُ يُوْسُفَ مَكِّيَّةٌ

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ |
| 1 అలిఫ్–లామ్– రా. ఇవి స్పష్టమైన గ్రంథ వాక్యాలు. | అలిఫ్ లామ్ రా. తిల్‌క అయా తుల్ కితాబిల్ ముబీన్ (1) | الٓرٰ ۚ تِلْكَ اٰيٰتُ الْكِتٰبِ الْمُبِيْنِ ① |
| 2 మీరు అర్థం చేసుకునేటందుకు మేము దీనిని అరబీ ఖుర్‌ఆనుగా అవతరింపజేశాము. | ఇన్నా అన్‌జల్‌నాహు కుర్‌ఆనన్ అరబియ్యల్ లఅల్ల కుమ్ తఅ్‌కిలూన్ (2) | اِنَّآ اَنْزَلْنٰهُ قُرْءٰنًا عَرَبِيًّا لَّعَلَّكُمْ تَعْقِلُوْنَ ② |
| 3 (ఓ ప్రవక్తా!) మేము నీ వద్దకు 'వహీ' ద్వారా ఈ ఖుర్‌ఆన్‌ను పంపి, (దీనిద్వారా) అత్యుత్తమమైన గాథలను నీకు చెబుతున్నాము. నిశ్చయంగా ఇంతకు మునుపు నీకు దీని (ఈ గాథల) గురించి ఏమీ తెలియదు. | నహ్ను నకుస్సు అలైక అహ్‌సనల్ కసస్సి బి మా అవ్ హైనా ఇలైక హాజల్ కుర్‌ఆన వ ఇన్ కున్‌త మిన్ కబ్‌లిహీ ల మినల్ గాఫిలీన్ (3) | نَحْنُ نَقُصُّ عَلَيْكَ اَحْسَنَ الْقَصَصِ بِمَآ اَوْحَيْنَآ اِلَيْكَ هٰذَا الْقُرْاٰنَ ۖ وَاِنْ كُنْتَ مِنْ قَبْلِهٖ لَمِنَ الْغٰفِلِيْنَ ③ |
| 4 యూసుఫ్ తన తండ్రితో, "నాన్నా! నేను (కలగన్నాను. ఆ కలలో) పద కొండు నక్షత్రాలను,[1] సూర్యచంద్రులను చూశాను.- అవి నాకు సాష్టాంగ ప్రణామం చేస్తున్నట్లు కనిపించాయి" అని చెప్పినప్పుడు, | ఇజ్ కాల యూసుఫు లి అబీహి యా అబతి ఇన్నీ రఐతు అహద అషర కవ్‌కబవ్ వ ష్షమ్‌స వల్ కమర రఐతుహుమ్ లీ సాజిదీన్ (4) | اِذْ قَالَ يُوْسُفُ لِاَبِيْهِ يٰٓاَبَتِ اِنِّيْ رَاَيْتُ اَحَدَ عَشَرَ كَوْكَبًا وَّالشَّمْسَ وَالْقَمَرَ رَاَيْتُهُمْ لِيْ سٰجِدِيْنَ ④ |
| 5 "నా ముద్దుల బాబూ! నువ్వు కన్న కలను గురించి నీ సోదరులకు మాత్రం చెప్పకురా. బహుశా వారు | కాల యా బునయ్య లా తక్‌సుస్ రుఅ్‌యాక అలా ఇఖ్‌వతిక ఫ యకీదూ లక కైదా. ఇన్నష్ | قَالَ يٰبُنَيَّ لَا تَقْصُصْ رُءْيَاكَ عَلٰٓى اِخْوَتِكَ فَيَكِيْدُوْا لَكَ |

1. కొంతమంది ఖుర్‌ఆన్ వ్యాఖ్యాతల అభిప్రాయం ప్రకారం పదకొండు నక్షత్రాలంటే యూసుఫ్ (అలైహిస్సలాం) గారి పదకొండుమంది సోదరులు, సూర్యచంద్రులంటే ఆయన తల్లిదండ్రులని భావం. ఈ స్వప్నంలోని నిగూఢార్థం 40 లేక 80 సంవత్సరాల తర్వాత ఈ పదకొండు మంది సోదరులు తమ తల్లిదండ్రుల సమేతంగా ఈజిప్టు వెళ్ళి యూసుఫ్ (అలైహిస్సలాం) ముందు ప్రణమిల్లినప్పుడు స్పష్టమయింది. ఈ సూరా చివరి భాగంలో ఈ సంఘటన రానున్నది.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| నీకు వ్యతిరేకంగా కుట్ర పన్న వచ్చురా. నిశ్చయంగా షైతాన్ మనిషికి బద్ధవిరోధి. | షైత్వాన లిల్ ఇన్సాని అదువ్వుమ్ ముబీన్ (5) | كَيْدًا ۖ إِنَّ الشَّيْطٰنَ لِلْإِنسَانِ عَدُوٌّ مُّبِينٌ ⑤ |
| 6 "అలాగే (నువ్వు కలగన్నట్లుగానే) జరుగుతుంది. నీ ప్రభువు నిన్ను (తన కార్యం కొరకు) ఎన్నుకుంటాడు. నీకు విషయాల లోతును అందుకునే విద్యను (లేక స్వప్నాల సారాంశాన్ని గ్రహించే జ్ఞానాన్ని) కూడా నేర్పుతాడు. తన అనుగ్రహాన్ని నీపై పరిపూర్ణం గావిస్తాడు. - యాఖూబు సంతానాన్ని కూడా (అనుగ్రహిస్తాడు). ఆయన లోగడ నీ తాత ముత్తాతలైన ఇబ్రాహీము, ఇస్హాఖులకు తన అనుగ్రహాన్ని సంపూర్ణంగా ప్రసాదించి నట్లు. నిశ్చయంగా నీ ప్రభువు మహాజ్ఞాని, గొప్ప వివేకవంతుడు" అని అతని తండ్రి (యాఖూబ్) ఉపదేశించాడు. | వ కజాలిక యజ్‌తబీక రబ్బుక వ యుఅల్లిముక మిన్ తఅ్వీలిల్ అహాదీత్సి వ యుతిమ్ము నిఅ్మతహూ అలైక వ అలా ఆలి యఅ్కూబ కమా అతమ్మహా అలా అబవైక మిన్ కబ్‌లు ఇబ్‌రాహీమ వ ఇస్‌హాక్ ఇన్న రబ్బక అలీమున్ హకీమ్ (6) | وَكَذٰلِكَ يَجْتَبِيكَ رَبُّكَ وَيُعَلِّمُكَ مِن تَأْوِيلِ الْأَحَادِيثِ وَيُتِمُّ نِعْمَتَهُ عَلَيْكَ وَعَلٰى اٰلِ يَعْقُوبَ كَمَا أَتَمَّهَا عَلٰى أَبَوَيْكَ مِن قَبْلُ إِبْرٰهِيمَ وَإِسْحٰقَ ۚ إِنَّ رَبَّكَ عَلِيمٌ حَكِيمٌ ⑥ |
| 7 నిశ్చయంగా యూసుఫ్ మరియు అతని సోదరుల గాథలో అడిగేవారి కోసం (గొప్ప) సూచనలున్నాయి. | లకద్ కాన ఫీ యూసుఫ వ ఇఖ్వతిహీ ఆయాతు ల్లిస్సాఇలీన్ (7) | لَقَدْ كَانَ فِي يُوسُفَ وَإِخْوَتِهِ اٰيٰتٌ لِّلسَّائِلِينَ ⑦ |
| 8 అప్పుడు వారిలా చెప్పుకున్నారు: "మనం ఒక (బలమైన) జట్టుగా ఉన్నప్పటికీ మన తండ్రి మన కన్నా యూసుఫును, అతని సోదరుణ్ణే ఎక్కువగా ఇష్టపడుతున్నారు. ఈ విషయంలో మా తండ్రి స్పష్టమైన తప్పు చేస్తున్నారు అనేది మాత్రం ముమ్మాటికీ నిజం. | ఇజ్ కాలూ ల యూసుఫు వ అఖూహు అహబ్బు ఇలా అబీనా మిన్నా వ నహ్‌ను ఉస్బతున్. ఇన్న అబానా ల ఫీ ద్వలాలిమ్ ముబీన్ (8) | إِذْ قَالُوا لَيُوسُفُ وَأَخُوهُ أَحَبُّ إِلٰى أَبِينَا مِنَّا وَنَحْنُ عُصْبَةٌ ۚ إِنَّ أَبَانَا لَفِي ضَلٰلٍ مُّبِينٍ ⑧ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూఁ...అగ్హూఁ... అన్నట్లు; గటర్ గ్హూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| 9 "(అందుకే) యూసుఫ్‌ను చంపేయండి లేదా అతన్ని ఏదైనా (తెలియని) చోట పారేయండి. అప్పుడైనా మీ తండ్రి శ్రద్ధాసక్తులు మీ వైపుకు మళ్ళవచ్చు. ఆ తరువాత మీరు మంచి వారుగా మారాలి." | ఉక్‌తులూ యూసుఫ అవిత్‌రహూహు అర్‌ద్వయ్ఁ యఖ్‌లు లకుమ్ వజ్‌హు అబీకుమ్ వ తకూనూ మిమ్ఁ బఅ్‌దిహీ కౌమన్ఁ స్వాలిహీన్ (9) | اقْتُلُوا يُوسُفَ أَوِ اطْرَحُوهُ أَرْضًا يَخْلُ لَكُمْ وَجْهُ أَبِيكُمْ وَتَكُونُوا مِن بَعْدِهِ قَوْمًا صَالِحِينَ ﴿٩﴾ |
| 10 అప్పుడు వారిలో ఒకడు, "యూసుఫ్‌ను చంపకండి. (ఒకవేళ ఏదైనా చేయాలనే అనుకుంటే) అతన్ని ఏదైనా లోతైన బావిలో పడవెయ్యండి - వచ్చేపోయే బాటసారుల బృందం ఏదైనా అతన్ని ఎత్తుకుపోతుంది" అని అన్నాడు. | కాల కాఇలుమ్ మిన్‌హుమ్ లా తక్‌తులూ యూసుఫ వ అల్‌ఖూహు ఫీ గయాబతిల్ జుబ్బి యల్‌తకిత్‌హు బఅ్‌దుస్సయ్యారతి ఇన్ఁ కున్‌తుమ్ ఫాఇలీన్ (10) | قَالَ قَائِلٌ مِّنْهُمْ لَا تَقْتُلُوا يُوسُفَ وَأَلْقُوهُ فِي غَيَابَتِ الْجُبِّ يَلْتَقِطْهُ بَعْضُ السَّيَّارَةِ إِن كُنتُمْ فَاعِلِينَ ﴿١٠﴾ |
| 11 వారంతా అన్నారు: "నాన్నగారూ! తమరు యూసుఫ్ విషయంలో మమ్మల్ని బొత్తిగా నమ్మరేమిటీ? మేము అతని బాగోగులను కోరేవారమే కదా! | కాలూ యా అబానా మా లక లా తఅ్‌మన్నా అలా యూసుఫ వ ఇన్నా లహూ ల నాస్విహూన్ (11) | قَالُوا يَا أَبَانَا مَا لَكَ لَا تَأْمَنَّا عَلَىٰ يُوسُفَ وَإِنَّا لَهُ لَنَاصِحُونَ ﴿١١﴾ |
| 12 "రేపు మీరతన్ని ఎలాగైనాసరే మాతో పంపండి. అక్కడ తను బాగా తిని, ఆడుకుంటాడు. అతన్ని కాపాడే బాధ్యత మాది కదా?" | అర్‌సిల్‌హు మఅనా గదయ్ఁ యర్‌తఅ్ వ యల్‌అబ్ వ ఇన్నా లహూ ల హాఫిజూన్ (12) | أَرْسِلْهُ مَعَنَا غَدًا يَرْتَعْ وَيَلْعَبْ وَإِنَّا لَهُ لَحَافِظُونَ ﴿١٢﴾ |
| 13 (యాఖూబు- అలైహిస్సలాం) ఇలా సమాధానమిచ్చారు: "మీరతన్ని తీసుకువెళ్ళటం నన్ను వ్యాకుల పరుస్తోంది. మీరు పరధ్యానంలో ఉండగా ఎక్కడ తోడేలు వచ్చి అతన్ని తినేస్తుందోనన్న భయం కూడా నన్ను వెంటాడుతోంది." | కాల ఇన్నీ ల యహ్‌జునునీ అన్ఁ తజ్‌హబూ బిహీ వ అఖాఫు అయ్ఁ యఅ్‌కులహుజ్జిఅ్‌బు వ అన్‌తుమ్ అన్‌హు గాఫిలూన్ (13) | قَالَ إِنِّي لَيَحْزُنُنِي أَن تَذْهَبُوا بِهِ وَأَخَافُ أَن يَأْكُلَهُ الذِّئْبُ وَأَنتُمْ عَنْهُ غَافِلُونَ ﴿١٣﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

| | | |
|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వేను చాలా సాఫ్టుగా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 14 దానికి వారు, "(నాన్నా!) మాలాంటి (బలిష్టమైన) జట్టు ఉండగా తోడేలు వచ్చి ఇతన్ని తినేస్తే మేము ఏమాత్రంచేతకాని చవటలం అవుతాము" అని చెప్పారు. | ఖాలూ ల ఇన్ అకలహు జ్జి'త్‌బు వ నహ్ను ఉస్బతున్ ఇన్నా ఇజ' ల్ల ఖాసిరూన్ (14) | قَالُوا لَئِنْ أَكَلَهُ الذِّئْبُ وَنَحْنُ عُصْبَةٌ إِنَّا إِذًا لَّخَاسِرُونَ ﴿١٤﴾ |
| 15 ఆ విధంగా వాళ్ళు అతన్ని తీసుకుపోయి, లోతైన బావిలో పడవేయాలని నిశ్చయించుకున్నారు. అప్పుడు మేము యూసుఫ్‌కు 'వహీ' పంపుతూ, "నువ్వు (ఒకానొక రోజు) తప్పకుండా వారికి ఈ వ్యవహారాన్ని తెలియజేస్తావు. కాని అప్పుడు వారు (నిన్ను) గుర్తుపట్టే స్థితిలో ఉండరు" అని తెలిపాము. | ఫ లమ్మా జహబూ బిహీ వ అజ్‌మఊ అయ్ యజ్‌అలూ హు ఫీ గయాబతిల్ జుబ్బ్. వ అవ్ హైనా ఇలైహి ల తునబ్బి అన్నహుమ్ బి అమ్‌రిహిమ్ హాజా వ హుమ్ లా యష్‌ఉ రూన్ (15) | فَلَمَّا ذَهَبُوا بِهِ وَأَجْمَعُوا أَن يَجْعَلُوهُ فِي غَيَابَتِ الْجُبِّ ۚ وَأَوْحَيْنَا إِلَيْهِ لَتُنَبِّئَنَّهُم بِأَمْرِهِمْ هَٰذَا وَهُمْ لَا يَشْعُرُونَ ﴿١٥﴾ |
| 16 రాత్రయ్యేసరికి వారంతా లబో దిబో మంటూ తమ తండ్రి వద్దకు వచ్చారు. | వ జాఊ అబాహుమ్ ఇషాఅయ్ యబ్‌కూన్ (16) | وَجَاءُوا أَبَاهُمْ عِشَاءً يَبْكُونَ ﴿١٦﴾ |
| 17 "ఓ నాన్నా! మేము యూసుఫ్‌ను సామాను వద్ద వదలిపెట్టి పరుగు పందెంలో మునిగిపోయాము. అంతలోనే తోడేలు వచ్చి అతన్ని తినేసింది. మేము నిజం చెప్పినా మీరు మా మాటను నమ్మరు" అన్నారు. | ఖాలూ యా అబానా ఇన్నా జహబ్‌నా నస్‌తబిఖు వ తరక్‌నా యూసుఫ ఇన్‌ద మతాఇనా ఫ అకలహు జ్జి'త్‌బు వమా అన్‌త బి ముత్‌మినిల్లనా వ లౌ కున్నా స్వాదిఖీన్ (17) | قَالُوا يَا أَبَانَا إِنَّا ذَهَبْنَا نَسْتَبِقُ وَتَرَكْنَا يُوسُفَ عِندَ مَتَاعِنَا فَأَكَلَهُ الذِّئْبُ ۖ وَمَا أَنتَ بِمُؤْمِنٍ لَّنَا وَلَوْ كُنَّا صَادِقِينَ ﴿١٧﴾ |
| 18 అతని (యూసుఫ్) చొక్కాను బూటకపు (నకిలీ) రక్తంతో రంగ రించి తెచ్చారు. "(ఇది నిజం కాదు). ఇది మీ మనో కల్పితమైన మాట మాత్రమే. సరే. ఇక ఓర్పు వహిం | వ జాఊ అలా ఖమీస్విహీ బి దమిన్ కజిబ్. ఖాల బల్ సవ్వలత్ లకుమ్ అన్‌ఫుసు కుమ్ అమ్‌రా. ఫ స్వబ్‌రున్ | وَجَاءُوا عَلَىٰ قَمِيصِهِ بِدَمٍ كَذِبٍ ۚ قَالَ بَلْ سَوَّلَتْ لَكُمْ أَنفُسُكُمْ أَمْرًا ۖ فَصَبْرٌ جَمِيلٌ ۖ |

https://teluguislam.net/quran/



ح హ – పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ – 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ – ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూం...అగ్గూం... అన్నట్లు; గటర్ గూం... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క – కోడిపుంజు చేసే శబ్దం 'క్వొ... కొ'

ف ఫ – Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| చటమే ఉత్తమం. మీరు కల్పించే మాటలపై నేను అల్లాహ్ సహాయాన్నే అర్థిస్తున్నాను" అని ఆయన (యాఖూబు) పలికారు. | జమీల్. వల్లాహుల్ ముస్తఆను అలా మా తస్ఫిపూన్ (18) | وَاللّٰهُ الْمُسْتَعَانُ عَلٰى مَا تَصِفُوْنَ﴿۱۸﴾ |
| **19** ఒక ప్రయాణీకుల బృందం అటువైపు వచ్చింది. వారు నీళ్ళు తెచ్చే తమ మనిషిని నీళ్ళ కొరకు పంపగా, అతడు తన బొక్కెనను బావిలో వేశాడు – (యూసుఫ్‌ను చూడగానే) "శుభం శుభం, ఇదిగో ఇక్కడ ఒక బాలుడున్నాడ"ని అన్నాడు. వారు అతన్ని వర్తక సామగ్రిగా పరిగణించి దాచి పెట్టారు. అయితే వారు చేస్తున్నదంతా అల్లాహ్‌కు తెలుసు! | వ జాఅత్ సయ్యారతున్ ఫ అర్‌సలూ వారిదహుమ్ ఫ అద్‌లా దల్‌వహ్. ఖాల యా బుష్‌రా హాజా గులామ్. వ అసర్రూహు బిదాఅహ్. వల్లాహు అలీముమ్ బిమా యఅ్‌మలూన్ (19) | وَجَآءَتْ سَيَّارَةٌ فَاَرْسَلُوْا وَارِدَهُمْ فَاَدْلٰى دَلْوَهٗ ؕ قَالَ يٰبُشْرٰى هٰذَا غُلٰمٌ ؕ وَاَسَرُّوْهُ بِضَاعَةً ؕ وَاللّٰهُ عَلِيْمٌۢ بِمَا يَعْمَلُوْنَ﴿۱۹﴾ |
| **20** వాళ్ళు అతన్ని అతి తక్కువ ధరకు, అనగా కొన్ని దిర్హములకే అమ్మేశారు. ఎందుకంటే యూసుఫ్ వ్యవహారంలో వారికి అంతగా ఆసక్తి లేదు. | వ షరవ్‌హు బి సమనిమ్ బఖ్‌సిన్ దరాహిమ మఅ్‌దూదహ్ వ కానూ ఫీహి మినజ్ జాహిదీన్ (20) | وَشَرَوْهُ بِثَمَنٍۭ بَخْسٍ دَرَاهِمَ مَعْدُوْدَةٍ ۚ وَكَانُوْا فِيْهِ مِنَ الزّٰهِدِيْنَ﴿۲۰﴾ |
| **21** ఈజిప్టువారిలో యూసుఫును కొన్న వ్యక్తి తన భార్యతో, "ఇతన్ని గౌరవాదరణలతో ఉంచు. బహుశా ఇతని వల్ల మనకు లాభం కలగవచ్చు. లేదా ఇతన్ని మనం మన కొడుకుగానయినా చేసుకోవచ్చు" అన్నాడు. ఈ విధంగా మేము, స్వప్నాల సారాన్ని గ్రహించే విద్యను నేర్పడానికి ఈజిప్టు భూ భాగం పై | వ ఖాల ల్లజిష్‌తరాహు మిమ్ మిస్‌ర లిమ్‌రఅతిహీ అక్‌రిమీ మస్‌వాహు అసా అయ్ యన్‌ఫఅనా అవ్ నత్తఖిజహూ వలదా. వ కజాలిక మక్కన్నా లి యూసుఫ ఫిల్ అర్‌ద్వి వ లి నుఅల్లిమహూ మిన్ తఅ్‌వీలిల్ | وَقَالَ الَّذِى اشْتَرٰىهُ مِنْ مِّصْرَ لِامْرَاَتِهٖۤ اَكْرِمِىْ مَثْوٰىهُ عَسٰۤى اَنْ يَّنْفَعَنَاۤ اَوْ نَتَّخِذَهٗ وَلَدًا ؕ وَكَذٰلِكَ مَكَّنَّا لِيُوْسُفَ فِى الْاَرْضِ ۘ وَلِنُعَلِّمَهٗ مِنْ تَاْوِيْلِ |

| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| యూసుఫ్‌కు నిలదొక్కుకునే అవకాశం కల్పించాము. అల్లాహ్ తన నిర్ణయాన్ని అమలు పరచి తీరుతాడు. కాని ప్రజలలో చాలా మందికి ఈ విషయం తెలియదు. | అహాదీత్స్. వల్లాహు గాలిబున్ అలా అమ్‌రిహీ వలాకిన్న అక్‌త్సరన్నాసి లా యఅ్‌లమూన్ (21) | الْأَحَادِيثِ ۚ وَاللَّهُ غَالِبٌ عَلَىٰ أَمْرِهِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٢١﴾ |
| 22 మరి అతను (యూసుఫ్) నిండు యౌవన దశకు చేరుకున్నప్పుడు మేమతనికి నిర్ణయం గైకొనే శక్తినీ, జ్ఞానాన్నీ ప్రసాదించాము. సదాచార సంపన్నులకు మేము ఈ విధంగానే ప్రతిఫలాన్ని అనుగ్రహిస్తాము. | వ లమ్మా బలగ అషుద్దహూ ఆతైనాహు హుక్‌మవ్ వ ఇల్‌మా. వ కజాలిక నజ్‌జిల్ ముహ్‌సినీన్ (22) | وَلَمَّا بَلَغَ أَشُدَّهُ آتَيْنَاهُ حُكْمًا وَعِلْمًا ۚ وَكَذَٰلِكَ نَجْزِي الْمُحْسِنِينَ ﴿٢٢﴾ |
| 23 అతను (యూసుఫ్) ఉంటున్న ఇంటి స్త్రీ అతని మానసిక ఏకాగ్రతను దెబ్బతీస్తూ కవ్వించటం మొదలెట్టింది. (ఒకసారి) తలుపులు మూసేసి, 'రా....రా!' అని అంది. "అల్లాహ్ శరణు! ఆయన నా ప్రభువు. ఆయన నన్ను చాలా మంచి స్థితిలో ఉంచాడు. అన్యాయం చేసేవారు ఎన్నటికీ బాగుపడరు" అని యూసుఫ్ అన్నాడు. | వ రావదత్‌హు ల్లతీ హువ ఫీ బైతిహా అన్నఫ్‌సిహీ వ గల్లకతిల్ అబ్‌వాబ వ కాలత్ హైత లక్. కాల మఆజ ల్లాహి ఇన్నహూ రబ్బీ అహ్‌సన మత్స్‌వాయ్. ఇన్నహూ లా యుఫ్‌లిహు జ్వాలిమూన్ (23) | وَرَاوَدَتْهُ الَّتِي هُوَ فِي بَيْتِهَا عَن نَّفْسِهِ وَغَلَّقَتِ الْأَبْوَابَ وَقَالَتْ هَيْتَ لَكَ ۚ قَالَ مَعَاذَ اللَّهِ ۖ إِنَّهُ رَبِّي أَحْسَنَ مَثْوَايَ ۖ إِنَّهُ لَا يُفْلِحُ الظَّالِمُونَ ﴿٢٣﴾ |
| 24 ఆమె అతన్ని (యూసుఫ్‌ను) ఆశించింది. ఒకవేళ అతను గనక తన ప్రభువు నిదర్శనాన్ని చూసి ఉండక పోతే అతను కూడా ఆమెను ఆశించి ఉండేవాడే. (కాని అలా జరగలేదు). ఎందుకంటే మేము అతన్నుంచి చెడును, నీతిబాహ్యతను దూరంచేశాము. నిశ్చయంగా అతను మా ప్రత్యేక దాసులలో ఒకడు. | వ లకద్ హమ్మత్ బిహీ వ హమ్మ బిహా. లవ్‌లా అర్రఆ బుర్‌హాన రబ్బిహ్. కజాలిక లి నస్‌రిఫ అన్‌హు స్సూఅ వల్ ఫహ్‌షాత్. ఇన్నహూ మిన్ ఇబాదినల్ ముఖ్‌లస్వీన్ (24) | وَلَقَدْ هَمَّتْ بِهِ ۖ وَهَمَّ بِهَا لَوْلَا أَن رَّأَىٰ بُرْهَانَ رَبِّهِ ۚ كَذَٰلِكَ لِنَصْرِفَ عَنْهُ السُّوءَ وَالْفَحْشَاءَ ۚ إِنَّهُ مِنْ عِبَادِنَا الْمُخْلَصِينَ ﴿٢٤﴾ |

https://teluguislam.net/quran/

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౯...అగూ౯... అన్నట్లు; గటర్ గూ౯... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| **25** వారిద్దరూ తలుపువైపు పరుగెత్తారు.[2] ఆ స్త్రీ యూసుఫ్ చొక్కాను వెనుక వైపునుంచి లాగి చింపేసింది. తలుపువద్దనే ఆమె భర్త వారిద్దరికీ ఎదురు పడ్డాడు. "నీ ఇల్లాలి పట్ల దురుద్దేశం కలవాడికి కారాగార శిక్ష విధించటమో లేక మరేదైనా కఠిన శిక్ష విధించటమో తప్ప వేరే శిక్ష ఏముంటుంది?" అని ఆమె (భర్తను) ప్రశ్నించింది.[3] | వస్‌తబకల్ బాబ వ కద్దత్ కమీస్వహూ మిన్‌౯ దుబురివ్‌౯ వ అల్‌ఫయా సయ్యిదహా లదల్ బాబ్. కాలత్ మా జజా ఉ మన్ అరాద బి అహ్‌లిక సూఅన్ ఇల్లా అయ్‌౯ యుస్‌జన అవ్ అజాబున్ అలీమ్ (25) | وَاسْتَبَقَا الْبَابَ وَقَدَّتْ قَمِيصَهُ مِن دُبُرٍ وَأَلْفَيَا سَيِّدَهَا لَدَا الْبَابِ ۚ قَالَتْ مَا جَزَاءُ مَنْ أَرَادَ بِأَهْلِكَ سُوءًا إِلَّا أَن يُسْجَنَ أَوْ عَذَابٌ أَلِيمٌ ﴿٢٥﴾ |
| **26** "ఈమెగారే నన్ను వలలో వేసుకోవటానికి ప్రయత్నించింది" అని యూసుఫ్ చెప్పాడు. ఆమె వంశానికే చెందిన ఒకవ్యక్తి సాక్ష్యమిస్తూ, "ఇతని చొక్కా గనక ముందు వైపు నుంచి చినిగి ఉంటే స్త్రీ చెప్పేది నిజం. ఇతను చెప్పేది అబద్ధం. | కాల హియ రావదత్‌నీ అన్ నఫ్‌సీ వ షహిద షాహిదుమ్ మిన్ అహ్‌లిహా. ఇన్‌౯ కాన కమీస్వుహూ కుద్ద మిన్‌౯ కుబులిన్‌౯ ఫ స్వదకత్ వ హువ మినల్ కాజిబీన్ (26) | قَالَ هِيَ رَاوَدَتْنِي عَن نَّفْسِي ۚ وَشَهِدَ شَاهِدٌ مِّنْ أَهْلِهَا إِن كَانَ قَمِيصُهُ قُدَّ مِن قُبُلٍ فَصَدَقَتْ وَهُوَ مِنَ الْكَاذِبِينَ ﴿٢٦﴾ |
| **27** ఒకవేళ ఇతని చొక్కా గనక వెనుక వైపు నుంచి చినిగి ఉంటే స్త్రీ చెప్పేది అబద్ధం. ఇతను చెప్పేది నిజం" అన్నాడు. | వ ఇన్‌౯ కాన కమీస్వుహూ కుద్ద మిన్‌౯ దుబురిన్ ఫ కజబత్ వ హువ మిన స్సాదికీన్ (27) | وَإِن كَانَ قَمِيصُهُ قُدَّ مِن دُبُرٍ فَكَذَبَتْ وَهُوَ مِنَ الصَّادِقِينَ ﴿٢٧﴾ |
| **28** యూసుఫ్ చొక్కా వెనుక వైపు నుంచి చినిగి ఉండటం గమనించిన ఆమె భర్త ఇలా అన్నాడు: "ఇవి మీ ఆడవాళ్ల మాయోపాయాలు. నిశ్చయంగా మీ మాయోపాయాలు మహా ఘోరంగా ఉంటాయి! | ఫ లమ్మా రఆ కమీస్వహూ కుద్ద మిన్‌౯ దుబురిన్‌౯ కాల ఇన్నహూ మిన్‌౯ కైదికున్న్. ఇన్న కైద కున్న అజీ్యమ్ (28) | فَلَمَّا رَأَىٰ قَمِيصَهُ قُدَّ مِن دُبُرٍ قَالَ إِنَّهُ مِن كَيْدِكُنَّ ۖ إِنَّ كَيْدَكُنَّ عَظِيمٌ ﴿٢٨﴾ |

2. అమె ఉద్దేశం బాగా లేదని గ్రహించగానే యూసుఫ్ (అలైహిస్సలాం) బయట పడేందుకు తలుపు వైపుకు పరుగెత్తారు. ఆయన్ని పట్టుకోవటానికి ఆ స్త్రీ కూడా వెంబడించింది. ఆ విధంగా వారిద్దరూ తలుపు వైపుకు పరుగెత్తారు.
3. భర్తను చూడగానే ఆమె టక్కున ప్లేటు ఫిరాయించింది. క్షణాల్లో కథను అల్లేసింది. తన తప్పు బయటపడే సమయం రాగానే ఏ పాపం ఎరుగని యూసుఫ్ (అలైహి స్సలాం)ను దోషిగా నిలబెట్టింది. (25వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్ఛరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 29 "యూసుఫ్! ఈ విషయాన్ని ఇంతటితో వదిలెయ్యి. (ఏమే!) నువ్వు మాత్రం నీ తప్పుకు (అల్లాహ్‌ను) క్షమాపణ వేడుకో. ముమ్మాటికీ తప్పు నీదే" (అన్నాడు). | యూసుఫు అఌ్‌రిద్వ్ అన్ హాజా వస్‌తగ్‌ఫిరీ లి జమ్‌బిక్. ఇన్నకి కున్‌తి మినల్ ఖాత్విఈన్ (29) | يُوسُفُ اَعۡرِضۡ عَنۡ هٰذَا ٚ وَاسۡتَغۡفِرِىۡ لِذَنۡۢبِكِ ۖۚ اِنَّكِ كُنۡتِ مِنَ الۡخٰطِـئِيۡنَ ﴿۲۹﴾ |
| 30 నగర స్త్రీలలో గుసగుసలు మొదలయ్యాయి– "అజీజ్ భార్య తన వద్దనున్న (యువ) బానిసపై (మోజుపడి), తన ఉద్దేశాన్ని నెరవేర్చుకోవటానికి వల పన్నుతోంది. ఆమె మనసులో అతని పట్ల ప్రేమ గూడు కట్టుకుంది. (ఎంతయినా) మా దృష్టిలో ఆమె చేసేది ఘోరమైన తప్పే" అని వారు చెప్పుకోసాగారు. | వ కాల నిస్‌వతున్ ఫిల్ మదీనతి మ్‌రఅతుల్ అజీజి తురావిదు ఫతాహా అన్నఫ్‌సిహీ. కద్ షగఫహా హుబ్బా. ఇన్నా ల నరాహా ఫీ ద్వలాలిమ్ ముబీన్ (30) | وَقَالَ نِسۡوَةٌ فِى الۡمَدِيۡنَةِ امۡرَاَتُ الۡعَزِيۡزِ تُرَاوِدُ فَتٰٮهَا عَنۡ نَّفۡسِهٖ ۚ قَدۡ شَغَفَهَا حُبًّا ؕ اِنَّا لَنَرٰٮهَا فِىۡ ضَلٰلٍ مُّبِيۡنٍ ﴿۳۰﴾ |
| 31 వారి మోసపు మాటల గురించి విని ఆమె వాళ్ళను పిలిపించింది. వారి కోసం ఒక సదనాన్ని ఏర్పాటు చేసింది. వారిలో ఒక్కొక్కరికి ఒక్కో కత్తి ఇచ్చి, (వారంతా ఆసీనులైన తరువాత) "వీళ్ల ముందుకు రా!" అని (యూసుఫ్‌ను) ఆదేశించింది. ఆ స్త్రీలు అతన్ని చూడగానే దిగ్భ్రమతో (మైమరచి) తమ చేతులనే కోసుకున్నారు. "హాషా లిల్లాహ్! (దైవ మహిమ!) ఇతను మానవ మాత్రుడు కాదు. నిశ్చయంగా ఇతను (దివి నుంచి భువికి దిగి వచ్చిన) గొప్ప దైవదూతే!" అన్న మాటలు వారి నోట (అప్రయత్నంగా) వెలువడ్డాయి. | ఫ లమ్మా సమిఅత్ బి మక్‌రిహిన్న అర్‌సలత్ ఇలైహిన్న వ అఌ్‌తదత్ లహున్న ముత్తకఅన్ వ ఆతత్ కుల్ల వాహిదతిమ్ మిన్‌హున్న సిక్కీనవ్ వ కాలతి ఖ్‌రుజ్ అలైహిన్న్. ఫలమ్మా రఐనహూ అక్‌బర్‌నహూ వ కత్త్వఅ్‌న ఐదియహున్న వ కుల్‌న హాష లిల్లాహి మా హాజా బషరా. ఇన్ హాజా ఇల్లా మలకున్ కరీమ్ (31) | فَلَمَّا سَمِعَتۡ بِمَكۡرِهِنَّ اَرۡسَلَتۡ اِلَيۡهِنَّ وَاَعۡتَدَتۡ لَهُنَّ مُتَّكَاً وَّاٰتَتۡ كُلَّ وَاحِدَةٍ مِّنۡهُنَّ سِكِّيۡنًا وَّقَالَتِ اخۡرُجۡ عَلَيۡهِنَّ ۚ فَلَمَّا رَاَيۡنَهٗۤ اَكۡبَرۡنَهٗ وَقَطَّعۡنَ اَيۡدِيَهُنَّ ۖ وَقُلۡنَ حَاشَ لِلّٰهِ مَا هٰذَا بَشَرًا ؕ اِنۡ هٰذَاۤ اِلَّا مَلَكٌ كَرِيۡمٌ ﴿۳۱﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఁహ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఁహా అంటాము కదా! అలాగా. |
| ق క̣ | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| خ ఖ̣ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఁడించి పలికినట్టు ఖ̣ అని ఉచ్చరించాలి. |
| غ గ̣ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ̣ూఁ...అగ̣ూఁ... అన్నట్లు; గ̣టర్ గ̣ూఁ... అన్న పావురపు కూతలోని గ̣ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **32** అప్పుడు ఆమె (అజీజ్ భార్య) ఇలా అన్నది: "ఎవరి విషయంలో మీరంతా నన్ను నిందిస్తున్నారో ఆ వ్యక్తి ఇతనే. నేను ఇతన్ని వల్లో వేసుకోవాలని ప్రయత్నించాను. కాని ఇతను తప్పించుకున్నాడు. నేను ఆజ్ఞాపించిన పనిని ఇతను చేయకపోతే చెరసాల పాలై, తీవ్రమైన అవమానానికి గురవుతాడు." | క̣ాలత్ ఫ జ̣ాలికు న్నల్లజీ లుమ్‌తున్ననీ ఫీహ్. వ లక̣ద్ రావత్తుహూ అ̣న్నఫ్సిహీ ఫస్తఅ్̣స్వమ్. వల ఇల్లమ్ యఫ్అ̣ల్ మా ఆమురుహూ లయుస్‌జనన్న వల యకూనమ్ మిన స్సాగి̣రీన్ (32) | قَالَتْ فَذَٰلِكُنَّ الَّذِي لُمْتُنَّنِي فِيهِ ۖ وَلَقَدْ رَاوَدتُّهُ عَن نَّفْسِهِ فَاسْتَعْصَمَ ۖ وَلَئِن لَّمْ يَفْعَلْ مَا آمُرُهُ لَيُسْجَنَنَّ وَلَيَكُونًا مِّنَ الصَّاغِرِينَ ﴿٣٢﴾ |
| **33** అప్పుడు యూసుఫ్, "ప్రభూ! ఈ స్త్రీలు దేనికోసం నన్ను పిలుస్తున్నారో దానికన్నా కారాగారమే నాకు ప్రీతికరమైనది. నీవు గనక వీళ్ల జిత్తులను నానుండి దూరం చేయకపోతే, నేను వీళ్ల వలలో పడిపోయి, అవివేకులలో చేరిపోతాను!" అని మొరపెట్టుకున్నాడు. | క̣ాల రబ్బిస్సిజ్‌ను అఁహబ్బు ఇలయ్య మిమ్మా యద్ఉ̣ూననీ ఇలైహ్. వ ఇల్లా తస్రిఫ్ అ̣న్నీ కైదహున్న అస్బు ఇలైహిన్న వ అకుమ్ మినల్ జాహిలీన్ (33) | قَالَ رَبِّ السِّجْنُ أَحَبُّ إِلَيَّ مِمَّا يَدْعُونَنِي إِلَيْهِ ۖ وَإِلَّا تَصْرِفْ عَنِّي كَيْدَهُنَّ أَصْبُ إِلَيْهِنَّ وَأَكُن مِّنَ الْجَاهِلِينَ ﴿٣٣﴾ |
| **34** అతని ప్రభువు అతని ప్రార్థనను ఆమోదించాడు. ఆ మగువల మాయోపాయాలను అతన్నుంచి తొలగించాడు. నిశ్చయంగా ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. | ఫస్తజాబ లహూ రబ్బుహూ ఫ స్వరఫ అ̣న్హు కైదహున్న్. ఇన్నహూ హువ స్సమీఉ̣ల్ అ̣లీమ్ (34) | فَاسْتَجَابَ لَهُ رَبُّهُ فَصَرَفَ عَنْهُ كَيْدَهُنَّ ۚ إِنَّهُ هُوَ السَّمِيعُ الْعَلِيمُ ﴿٣٤﴾ |
| **35** నిదర్శనాలన్నిటిని చూసిన తరువాత కూడా యూసుఫ్‌ను కొంత కాలంపాటు కారాగారంలో ఉంచటమే ఉచితమని వారు భావించారు. | సుమ్మ బదా లహుమ్ మిమ్ బఅ్̣ది మా రఅవుల్ ఆయాతి ల యస్‌జునున్నహూ ఁహత్తా ఁహీన్ (35) | ثُمَّ بَدَا لَهُم مِّن بَعْدِ مَا رَأَوُا الْآيَاتِ لَيَسْجُنُنَّهُ حَتَّىٰ حِينٍ ﴿٣٥﴾ |
| **36** అతనితోపాటు మరో ఇద్దరు యువకులు కూడా కారాగారానికి వచ్చారు. వారిలో ఒకడు, "నేను సారాయి పిండుతున్నట్లు కలగ | వ దఖ̣ల మఅ̣హు స్సిజ్‌న ఫతయాన్ క̣ాల అఁహదుహుమా ఇన్నీ అరానీ అ̣అ్̣స్విరు ఖ̣మ్‌రా. | وَدَخَلَ مَعَهُ السِّجْنَ فَتَيَانِ ۖ قَالَ أَحَدُهُمَا إِنِّي أَرَانِي أَعْصِرُ |

Shanti Margam Publications, Hyd \| Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| న్నాన"ని అన్నాడు. రెండో అతను, "నేను (కలలో) నా తలపై రొట్టెలు ఎత్తుకొని ఉన్నాను. వాటిని పక్షులు తింటున్నాయ"ని చెప్పాడు. "దీని మర్మం ఏమిటో కాస్త మాకు చెప్పండి. చూస్తుంటే, మీరు మాకు మంచివారుగా కనిపిస్తున్నారు" అని వారిద్దరూ విన్నవించుకున్నారు. | వ కాలల్ ఆఖరు ఇన్నీ అరానీ అహ్మిలు ఫౌక రత్సీ ఖుబ్జన్ తత్కులుత్ త్వైరు మిన్హు. నబ్బిత్నా బి తత్వీలిహీ ఇన్నా నరాక మినల్ ముహ్సినీన్ (36) | خَمْرًا ۚ وَقَالَ الْاٰخَرُ اِنِّيْٓ اَرٰىنِيْٓ اَحْمِلُ فَوْقَ رَاْسِيْ خُبْزًا تَاْكُلُ الطَّيْرُ مِنْهُ ؕ نَبِّئْنَا بِتَاْوِيْلِهٖ ۚ اِنَّا نَرٰىكَ مِنَ الْمُحْسِنِيْنَ ۟ |
| 37 అప్పుడు యూసుఫ్ ఇలా అన్నాడు : "ఇక్కడ మీకు ఇవ్వబడే భోజనం మీవద్దకు రాకముందే నేను మీకు వాటి భావార్థాన్ని వివరిస్తాను. ఇదంతా నా ప్రభువు నాకు నేర్పిన విద్యయే. (అసలు విషయం ఏమిటంటే) అల్లాహ్‌ను నమ్మనివారి, పరలోకాన్ని తిరస్కరించేవారి మతాన్ని నేను వదలిపెట్టాను. | కాల లా యత్తీకుమా త్వఆమున్ తుర్జకానిహీ ఇల్లా నబ్బత్తుకుమా బి తత్వీలిహీ కబ్ల అయ్ యత్తియకుమా. జాలికుమా మిమ్మా అల్లమనీ రబ్బీ. ఇన్నీ తకర్తు మిల్లత కౌమిల్లా యుత్మినూన బిల్లాహి వ హుమ్ బిల్ ఆఖిరతి హుమ్ కాఫిరూన్ (37) | قَالَ لَا يَاْتِيْكُمَا طَعَامٌ تُرْزَقٰنِهٖٓ اِلَّا نَبَّاْتُكُمَا بِتَاْوِيْلِهٖ قَبْلَ اَنْ يَّاْتِيَكُمَا ؕ ذٰلِكُمَا مِمَّا عَلَّمَنِيْ رَبِّيْ ؕ اِنِّيْ تَرَكْتُ مِلَّةَ قَوْمٍ لَّا يُؤْمِنُوْنَ بِاللّٰهِ وَهُمْ بِالْاٰخِرَةِ هُمْ كٰفِرُوْنَ ۟ |
| 38 "నేను నా తాత తండ్రులైన ఇబ్రాహీం, ఇస్హాఖ్, యాఖూబ్‌ల ధర్మానికి కట్టుబడి ఉన్నాను. అల్లాహ్‌కు భాగస్వామిగా వేరితరులను కల్పించటం మాకు ఎంత మాత్రం తగదు. మాపైన, సమస్త జనులపైన గల దేవుని అనుగ్రహం ఇది. కాని ప్రజల్లో చాలా మంది కృతజ్ఞతాపూర్వకంగా మెలగరు. | వత్తబత్తు మిల్లత ఆబాఈ ఇబ్రాహీమ వ ఇస్హాక వ యత్కూబ్. మా కాన లనా అన్ నుష్రిక బిల్లాహి మిన్ షైత్. జాలిక మిన్ ఫద్విలిల్లాహి అలైనా వ అలన్నాసి వలాకిన్న అక్సరన్నాసి లా యష్కురూన్ (38) | وَاتَّبَعْتُ مِلَّةَ اٰبَآءِيْٓ اِبْرٰهِيْمَ وَاِسْحٰقَ وَيَعْقُوْبَ ؕ مَا كَانَ لَنَآ اَنْ نُّشْرِكَ بِاللّٰهِ مِنْ شَيْءٍ ؕ ذٰلِكَ مِنْ فَضْلِ اللّٰهِ عَلَيْنَا وَعَلَى النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُوْنَ ۟ |
| 39 "ఓ కారాగార సహచరులారా! అనేకమంది విభిన్న ప్రభువులు మేలా? లేక సర్వాధిక్యుడైన ఒక్క అల్లాహ్ మేలా? (మీరే చెప్పండి!) | యా స్వాహిబయి స్సిజ్ని అ అర్బాబుమ్ ముతఫర్రికూన ఖైరున్ అమిల్లాహుల్ వాహిదుల్ కహ్హార్ (39) | يٰصَاحِبَيِ السِّجْنِ ءَاَرْبَابٌ مُّتَفَرِّقُوْنَ خَيْرٌ اَمِ اللّٰهُ الْوَاحِدُ الْقَهَّارُ ۟ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ అంటాము కదా! అలాగా. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాం(డ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ... అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **40** "ఆయనను వదలి మీరు పూజిస్తున్నవి మీరూ, మీ తాతముత్తాతలూ స్వయంగా కల్పించుకున్న కొన్ని పేర్లు తప్ప మరేమీ కావు. వాటికి సంబంధించి అల్లాహ్ ఏ ప్రమాణాన్నీ అవతరింపజెయ్యలేదు. పరిపాలనాధికారం అల్లాహ్‌కు తప్ప వేరొకరికి లేదు. మీరంతా ఆయన దాస్యాన్ని తప్ప ఇంకొకరి దాస్యం చేయరాదన్నదే ఆయన ఆజ్ఞ. ఇదే సరైన–స్థిరమైన– ధర్మం. కాని చాలా మంది ఈ విషయాన్ని తెలుసుకోరు. | మా తఅ్‌బుదూన మిన్(దూనిహీ ఇల్లా అస్మాఅన్( సమ్మైతుమూహా అన్(తుమ్ వ ఆబాఉకుమ్ మా అన్(జలల్లాహు బిహా మిన్( సుల్‌త్వాన్. ఇనిల్ హుక్‌ము ఇల్లా లిల్లాహ్. అమర అల్లా తఅ్‌బుదూ ఇల్లా ఇయ్యాహ్ జాలిక ద్దీనుల్ కయ్యిము వలాకిన్న అక్‌తరన్నాసి లా యఅ్‌లమూన్ (40) | مَا تَعۡبُدُونَ مِن دُونِهِۦٓ إِلَّآ أَسۡمَآءٗ سَمَّيۡتُمُوهَآ أَنتُمۡ وَءَابَآؤُكُم مَّآ أَنزَلَ ٱللَّهُ بِهَا مِن سُلۡطَٰنٍۚ إِنِ ٱلۡحُكۡمُ إِلَّا لِلَّهِۚ أَمَرَ أَلَّا تَعۡبُدُوٓاْ إِلَّآ إِيَّاهُۚ ذَٰلِكَ ٱلدِّينُ ٱلۡقَيِّمُ وَلَٰكِنَّ أَكۡثَرَ ٱلنَّاسِ لَا يَعۡلَمُونَ ٤٠ |
| **41** "చెరసాల జీవితం గడుపుతున్న నా సహవాసులారా! మీరిద్దరిలో ఒకడు తన చక్రవర్తికి మధువును పోయడానికి నియమించబడతాడు. మరొకతను శిలువ వేయబడతాడు. పక్షులు అతని తలను పొడిచి తింటాయి. మీరిద్దరూ ఏ విషయం గురించి వాకబు చేశారో దాని నిర్ణయం జరిగిపోయింది."[4] | యా స్వాహిబయి ఇస్సిజ్‌ని అమ్మా అహదుకుమా ఫ యస్‌కీ రబ్బహూ ఖమ్‌రా. వ అమ్మల్ ఆఖరు ఫ యుస్వ్‌లబు ఫ తఅ్ కులుత్ త్త్వైరు మిర్రఅ్‌సిహ్. కుద్వియల్ అమ్‌రుల్లజీ ఫీహి తస్‌తఫ్‌తియాన్ (41) | يَٰصَٰحِبَيِ ٱلسِّجۡنِ أَمَّآ أَحَدُكُمَا فَيَسۡقِي رَبَّهُۥ خَمۡرٗاۖ وَأَمَّا ٱلۡأٓخَرُ فَيُصۡلَبُ فَتَأۡكُلُ ٱلطَّيۡرُ مِن رَّأۡسِهِۦۚ قُضِيَ ٱلۡأَمۡرُ ٱلَّذِي فِيهِ تَسۡتَفۡتِيَانِ ٤١ |
| **42** వారిద్దరిలో విడుదల చేయబడతాడని భావించిన వానితో యూసుఫ్, "నీ చక్రవర్తి ముందు నా గురించి కాస్త ప్రస్తావించు" అన్నాడు. కాని చక్రవర్తి ముందు ప్రస్తావన తీసుకురాకుండా షైతాన్ అతన్ని మరుపుకు లోనుచేశాడు. | వ కాల లిల్లజీ జ్వన్న అన్నహూ నాజిమ్ మిన్‌హుమ జ్‌కుర్‌నీ ఇన్(ద రబ్బిక్ ఫ అన్(సాహుష్ షైత్వాను జిక్‌ర రబ్బిహీ ఫ లబిత ఫి స్సిజ్‌ని బిద్వ్అ సినీన్ (42) | وَقَالَ لِلَّذِي ظَنَّ أَنَّهُۥ نَاجٖ مِّنۡهُمَا ٱذۡكُرۡنِي عِندَ رَبِّكَ فَأَنسَىٰهُ ٱلشَّيۡطَٰنُ ذِكۡرَ رَبِّهِۦ فَلَبِثَ فِي ٱلسِّجۡنِ بِضۡعَ سِنِينَ ٤٢ |

4. 'దేవుడు ఒక్కడే' అన్న తౌహీద్ సందేశం వైపుకు వారిని పిలిచిన తరువాత యూసుఫ్ (అ) వారిద్దరి కలల భావాన్ని తెలియజేశారు. (41వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| సంవత్సరాల తరబడి యూసుఫ్ కారాగారంలోనే ఉండిపోయాడు. | | |
| **43** (ఒక రోజు) చక్రవర్తి (సభాసదులను ఉద్దేశించి) "బాగా బలిసిన ఏడు ఆవులను బక్కచిక్కిన ఏడు ఆవులు తినేస్తున్నట్లు, ఏడు ధాన్యపు వెన్నులు పచ్చగా ఉండగా మరో ఏడు వెన్నులు ఎండిపోయి ఉన్నట్లు నేను కలగన్నాను. ఓ సభాసదులారా! మీరు గనక కలల భావార్థం చెప్పగలిగితే నేను కన్న ఈ కలకు భావం ఏమిటో చెప్పండి" అన్నాడు. | వ క़ాలల్ మలికు ఇన్నీ అరా సబ్అ బక़రాతిన్‌ సిమానియ్‌ యఅ్‌కులుహున్న సబ్ఉన్ ఇజాఫున్‌ వ సబ్అ సుమ్‌బులాతిన్ ఖు़ద్‌రివ్‌ వ ఉఖ़ర యాబిసాత్. యా అయ్యుహల్ మలఉ అఫ్‌తూనీ ఫీ రుఅ్‌యాయ ఇన్‌ కున్‌తుమ్ లిర్రుఅ్‌యా తఅ్‌బురూన్ (43) | وَقَالَ الْمَلِكُ اِنِّيْۤ اَرٰى سَبْعَ بَقَرٰتٍ سِمَانٍ يَّاْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَّسَبْعَ سُنْۢبُلٰتٍ خُضْرٍ وَّاُخَرَ يٰبِسٰتٍؕ يٰۤاَيُّهَا الْمَلَاُ اَفْتُوْنِيْ فِيْ رُءْيَايَ اِنْ كُنْتُمْ لِلرُّءْيَا تَعْبُرُوْنَ۝۴۳ |
| **44** దానికి వారు, "ఇవి పీడ కలకు సంబంధించిన విషయాలు. ఇలాంటి పీడ కలల భావం మాకు తెలియదు" అని సమాధాన మిచ్చారు. | క़ాలూ అద్‌గ़ాసు అహ్‌లామ్. వమా నహ్‌ను బి తఅ్‌వీలిల్ అహ్‌లామి బి ఆలిమీన్ (44) | قَالُوْۤا اَضْغَاثُ اَحْلَامٍۚ وَمَا نَحْنُ بِتَاْوِيْلِ الْاَحْلَامِ بِعٰلِمِيْنَ۝۴۴ |
| **45** ఆ ఇద్దరు ఖైదీలలో విడుదల అయిన వ్యక్తికి చాలా కాలం తరువాత (యూసుఫ్ సంగతి) జ్ఞాపకం వచ్చింది. "దీని భావం నేను వివరిస్తాను. బయటికెళ్ళేందుకు నాకు అనుమతి ఇవ్వండి" అని కోరాడతను. | వ క़ాలల్లజీ నజా మిన్‌హుమా వద్దకర బఅ్‌ద ఉమ్మతిన్ అన ఉనబ్బిఉకుమ్ బి తఅ్‌వీలిహీ ఫ అర్‌సిలూన్ (45) | وَقَالَ الَّذِيْ نَجَا مِنْهُمَا وَادَّكَرَ بَعْدَ اُمَّةٍ اَنَا اُنَبِّئُكُمْ بِتَاْوِيْلِهٖ فَاَرْسِلُوْنِ۝۴۵ |
| **46** "సత్యవంతుడవైన ఓ యూసుఫ్! ఈ కలకు భావం ఏమిటో కాస్త మాకు చెప్పండి – బలిసిన ఏడు ఆవులను బక్క చిక్కిన ఏడు ఆవులు భక్షిస్తున్నాయి. పచ్చగా కళకళలాడే ఏడు ధాన్యపు వెన్నులుండగా, మరో ఏడు వెన్నులు ఎండిపోయిఉన్నాయి. | యూసుఫు అయ్యుహస్ సిద్దీక़ు అఫ్‌తినా ఫీ సబ్ఇ బక़రాతిన్‌ సిమానియ్‌ యఅ్‌కులుహున్న సబ్ఉన్ ఇజాఫున్‌ వ సబ్ఇ సున్‌బులాతిన్ ఖు़ద్‌రిన్ వ ఉఖ़ర యాబిసాతి ల్లఅల్లీ అర్‌జిఉ | يُوْسُفُ اَيُّهَا الصِّدِّيْقُ اَفْتِنَا فِيْ سَبْعِ بَقَرٰتٍ سِمَانٍ يَّاْكُلُهُنَّ سَبْعٌ عِجَافٌ وَّسَبْعِ سُنْۢبُلٰتٍ خُضْرٍ وَّاُخَرَ يٰبِسٰتٍۙ لَّعَلِّيْۤ اَرْجِعُ اِلَى |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ... అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| (మీరు గనక దీని గూఢార్థం చెబితే) నేను తిరిగి వెళ్ళి, వారికి దీనిగురించి చెబుతాను. వారు విషయం తెలుసు కుంటారు" (అని ఆ వ్యక్తి అభ్యర్థిం చాడు). | ఇలన్నాసి లఅల్లహుమ్ యఅ్‌ల మూన్ (46) | النَّاسِ لَعَلَّهُمْ يَعْلَمُونَ ﴿٤٦﴾ |
| 47 (యూసుఫ్) ఇలా వివరించాడు: "మీరు ఏడు సంవత్సరాల పాటు నిరాఘాటంగా - ఆనవాయితీ ప్రకారం - సేద్యం చేయాలి. కోతలు కోసిన తరువాత మీరు తినటానికి కొంత భాగాన్ని తీసుకుని మిగిలిన ధాన్యాన్ని కంకుల సమేతంగా ఉంచే యండి. | కాల తజ్‌రఊన సబ్అ సినీన దఅబా. ఫమా హసత్తుమ్ ఫ జరూహు ఫీ సుమ్‌బులిహీ ఇల్లా కలీలమ్ మిమ్మా తఅ్‌కులూన్ (47) | قَالَ تَزْرَعُونَ سَبْعَ سِنِينَ دَأَبًا فَمَا حَصَدتُّمْ فَذَرُوهُ فِي سُنبُلِهِ إِلَّا قَلِيلًا مِّمَّا تَأْكُلُونَ ﴿٤٧﴾ |
| 48 "ఆ తరువాత తీవ్రమైన (దుర్భిక్షంతో కూడుకున్న) ఏడు సంవత్సరాలు వస్తాయి. మీరు ముందుగా వాటికోసం నిలువ చేసిఉంచిన దానిని అవి హరిస్తాయి. ఒకవేళ కొద్దిగా ఏమైనా మిగిలితే అది మీరు దాచిపెట్టి ఉంచుకున్నదే. | సుమ్మ యఅ్‌తీ మిమ్ బఅ్‌ది జాలిక సబ్ఉన్ షిదాదుయ్ యఅ్‌కుల్‌న మా కద్దమ్‌తుమ్ లహున్న ఇల్లా కలీలమ్ మిమ్మా తుహ్‌సినూన్ (48) | ثُمَّ يَأْتِي مِن بَعْدِ ذَٰلِكَ سَبْعٌ شِدَادٌ يَأْكُلْنَ مَا قَدَّمْتُمْ لَهُنَّ إِلَّا قَلِيلًا مِّمَّا تُحْصِنُونَ ﴿٤٨﴾ |
| 49 "ఆ తరువాత వచ్చే సంవత్స రంలో ప్రజలపై పుష్కలంగా వర్షాలు కురుస్తాయి. అందులో వారు (ద్రాక్ష) రసాన్ని కూడా దండిగా తీస్తారు. | సుమ్మ యఅ్‌తీ మిమ్ బఅ్‌ది జాలిక ఆమున్ ఫీహి యుగాసున్నాసు వ ఫీహి యఅ్‌సిరూన్ (49) | ثُمَّ يَأْتِي مِن بَعْدِ ذَٰلِكَ عَامٌ فِيهِ يُغَاثُ النَّاسُ وَفِيهِ يَعْصِرُونَ ﴿٤٩﴾ |
| 50 "అతన్ని నా దగ్గరకు తీసుకు రండి" అని రాజు ఆజ్ఞాపించాడు. (రాజ) దూత యూసుఫ్ వద్దకు చేరు కున్నప్పుడు, "నువ్వు నీ రాజు వద్దకు తిరిగివెళ్ళి, తమ చేతులను కోసు కున్న మహిళామణుల వ్యవహారం | వ కాలల్ మలికు అ్‌తూనీ బిహీ. ఫలమ్మా జాఅహు ర్రసూలు కాల ర్జిఅ్ ఇలా రబ్బిక ఫస్అల్‌హు మా బాలు న్నిస్వతి ల్లాతీ కత్త | وَقَالَ الْمَلِكُ ائْتُونِي بِهِ ۖ فَلَمَّا جَاءَهُ الرَّسُولُ قَالَ ارْجِعْ إِلَىٰ رَبِّكَ فَاسْأَلْهُ مَا بَالُ النِّسْوَةِ اللَّاتِي |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖురాన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| లోని నిజానిజాలేమిటో తేల్చమని అతన్ని అడుగు. నిశ్చయంగా వారి జిత్తుల గురించి నా ప్రభువుకు అంతా తెలుసు"అన్నాడు యూసుఫ్. | త్న ఐదియ హున్న్. ఇన్న రబ్బీ బి కైదిహిన్న అలీమ్ (50) | قَطَّعْنَ أَيْدِيَهُنَّ ۚ إِنَّ رَبِّي بِكَيْدِهِنَّ عَلِيمٌ ﴿٥٠﴾ |
| **51** అప్పుడు రాజు (సంబంధిత స్త్రీలను పిలిపించి), "ఓ నారీమణులారా! మీరంతా వల పన్ని, యూసుఫ్ మనసును చలింపజేయటానికి ప్రయత్నించినప్పుడు అసలేం జరిగింది?" అని అడిగాడు. దానికి వారు, "హాషలిల్లాహ్! (అల్లాహ్ మమ్మల్ని రక్షించు గాక!) మేము యూసుఫ్‌లో ఏ దోషాన్నీ చూడలేదు" అని జవాబిచ్చారు. తర్వాత అజీజ్ భార్య కూడా ఈ విధంగా చెప్పింది: "ఇప్పుడు నిజం బయటపడింది. అతని మనసును కవ్వించినది నేనే. అతను మాత్రం సత్యవంతుడు." | ఖాల మా ఖత్బుకున్న ఇజ్ రావత్తున్న యూసుఫ అన్ నఫ్సిహ్. ఖుల్‌న హాష లిల్లాహి మా అలిమ్‌నా అలైహి మిన్ సూఅ్. ఖాలతి మ్రఅతుల్ అజీజిల్ అన హస్వ్‌హస్వల్ హఖ్ఖు అన రావత్తుహూ అన్నఫ్సిహీ వ ఇన్నహూ ల మిన స్వాదిఖీన్ (51) | قَالَ مَا خَطْبُكُنَّ إِذْ رَاوَدتُّنَّ يُوسُفَ عَن نَّفْسِهِ ۚ قُلْنَ حَاشَ لِلَّهِ مَا عَلِمْنَا عَلَيْهِ مِن سُوءٍ ۚ قَالَتِ امْرَأَتُ الْعَزِيزِ الْآنَ حَصْحَصَ الْحَقُّ أَنَا رَاوَدتُّهُ عَن نَّفْسِهِ وَإِنَّهُ لَمِنَ الصَّادِقِينَ ﴿٥١﴾ |
| **52** నేను అతని (అజీజు) పరోక్షంలో అతనికెలాంటి ద్రోహం చేయలేదనీ, ద్రోహబుద్ధి గల వారి టక్కరి జిత్తులను అల్లాహ్ పారనివ్వడని (అజీజ్) తెలుసుకోవటానికి నేనిలా చేశాను (అన్నాడు యూసుఫ్). | జాలిక లి యఅ్‌లమ అన్నీ లమ్ అఖున్‌హు బిల్ గైబి వ అన్నల్లాహ లా యహ్దీ కైదల్ ఖాఇనీన్ (52) | ذَٰلِكَ لِيَعْلَمَ أَنِّي لَمْ أَخُنْهُ بِالْغَيْبِ وَأَنَّ اللَّهَ لَا يَهْدِي كَيْدَ الْخَائِنِينَ ﴿٥٢﴾ |
| **53** నేను నా మనసు పవిత్రతను గురించి చాటుకోవటం లేదు. నిశ్చయంగా మనసైతే చెడు వైపుకే పురికొల్పుతుంది. అయితే నా ప్రభువు దయదలచిన వారి | వమా ఉబర్రిఉ నఫ్సీ ఇన్నన్ నఫ్స ల అమ్మారతుమ్ బిస్సూఇ ఇల్లా మా రహిమ రబ్బీ. ఇన్న రబ్బీ గఫూరు ర్రహీమ్ (53) | وَمَا أُبَرِّئُ نَفْسِي ۚ إِنَّ النَّفْسَ لَأَمَّارَةٌ بِالسُّوءِ إِلَّا مَا رَحِمَ رَبِّي ۚ إِنَّ رَبِّي غَفُورٌ رَّحِيمٌ ﴿٥٣﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| విషయంలో మటుకు అలా జరగదు. నిస్సందేహంగా నా ప్రభువు అపారంగా క్షమించేవాడు, అమితంగా దయదలిచేవాడు. | | |
| 54 "అతన్ని నా వద్దకు పిలుచుకు రండి. నేనతన్ని నా ఆంతరంగిక కార్యదర్శిగా నియమించుకుంటాను" అని రాజు చెప్పాడు. అతనితో మాట్లాడిన తరువాత, "ఈ రోజునుంచి మీరు మా దగ్గర గౌరవనీయులు, నమ్మకస్థులు" అని రాజు పలికాడు. | వ కాలల్ మలికు తూనీ బిహీ అస్తఖ్లిస్హు లి నఫ్సీ. ఫ లమ్మా కల్లమహూ కాల ఇన్నకల్ యౌమ లదైనా మకీనున్ అమీన్ (54) | وَقَالَ الْمَلِكُ ائْتُونِي بِهِ أَسْتَخْلِصْهُ لِنَفْسِي ۖ فَلَمَّا كَلَّمَهُ قَالَ إِنَّكَ الْيَوْمَ لَدَيْنَا مَكِينٌ أَمِينٌ ﴿٥٤﴾ |
| 55 అప్పుడు (యూసుఫ్) ఇలా అన్నాడు: "రాజ్యంలోని ఖజానాలపై నన్ను (పర్యవేక్షకునిగా) నియమించండి. నేను వాటిని కాపాడతాను. ఆ పరిజ్ఞానం నాకున్నది." | కాల జ్అల్నీ అలా ఖజాఇనిల్ అర్ద్. ఇన్నీ హఫీజున్ అలీమ్ (55) | قَالَ اجْعَلْنِي عَلَىٰ خَزَائِنِ الْأَرْضِ ۖ إِنِّي حَفِيظٌ عَلِيمٌ ﴿٥٥﴾ |
| 56 ఈ విధంగా మేము యూసుఫ్‌కు (ఈజిప్టు రాజ్య) భూ భాగంలో అధికారాన్ని ప్రసాదించాము. అక్కడ తాను కోరినచోట నివసించే సౌలభ్యం అతనికి ఇచ్చాము. మేము కోరిన వారికి (ఇలాగే) మా కారుణ్య భాగ్యాన్ని ప్రసాదిస్తాము. సజ్జనుల పుణ్య ఫలాన్ని మేము వృథా కానివ్వము. | వ కజాలిక మక్కన్నా లి యూసుఫ ఫిల్ అర్ద్. యతబవ్వఉ మిన్హా హైసు యషాఉ. నుస్వీబు బి రహ్మతినా మన్ నషాఉ వలా నుదీఉ అజ్రల్ ముహ్సినీన్ (56) | وَكَذَٰلِكَ مَكَّنَّا لِيُوسُفَ فِي الْأَرْضِ يَتَبَوَّأُ مِنْهَا حَيْثُ يَشَاءُ ۚ نُصِيبُ بِرَحْمَتِنَا مَنْ نَشَاءُ ۖ وَلَا نُضِيعُ أَجْرَ الْمُحْسِنِينَ ﴿٥٦﴾ |
| 57 విశ్వసించి, భయభక్తుల వైఖరిని అవలంబించిన వారి (కి లభించే) పరలోక పుణ్యఫలం చాలా శ్రేష్ఠమైనది. | వల అజ్రుల్ ఆఖిరతి ఖైరుల్ లిల్లజీన ఆమనూ వ కానూ యత్తకూన్ (57) | وَلَأَجْرُ الْآخِرَةِ خَيْرٌ لِلَّذِينَ آمَنُوا وَكَانُوا يَتَّقُونَ ﴿٥٧﴾ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. | |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. | అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. | |

| | | |
|---|---|---|
| 58 యూసుఫ్ సోదరులు వచ్చి, అతని సమక్షంలో హాజరయ్యారు. అతను వాళ్ళను గుర్తు పట్టాడుగాని వాళ్ళు మాత్రం అతన్ని గుర్తుపట్ట లేదు. | వ జాఅ ఇఖ్వతు యూసుఫ ఫ దఖలూ అలైహి ఫ అరఫహుమ్ వ హుమ్ లహూ మున్‌కిరూన్ (58) | وَجَآءَ اِخْوَةُ يُوْسُفَ فَدَخَلُوْا عَلَيْهِ فَعَرَفَهُمْ وَهُمْ لَهٗ مُنْكِرُوْنَ﴿۵۸﴾ |
| 59 వారి సామానును సిద్ధం చేయించిన తరువాత, "(మరోసారి మీరు నావద్దకు వచ్చినప్పుడు), మీ తండ్రికి జన్మించిన మీ (సవతి) సోదరుణ్ణి కూడా తీసుకురండి. నేనెలా పూర్తిగా కొలిచి ఇస్తున్నానో, ఎంత చక్కగా అతిథి మర్యాద చేస్తున్నానో మీరు చూడటం లేదా!" అని అన్నాడు. | వ లమ్మా జహ్హజహుమ్ బి జహాజిహిమ్ ఖాల అతూనీ బి అఖిల్లకుమ్ మిన్ అబీకుమ్. అలా తరౌన అన్నీ ఊఫిల్ కైల వ అన ఖైరుల్ మున్‌జిలీన్ (59) | وَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ قَالَ ائْتُوْنِيْ بِاَخٍ لَّكُمْ مِّنْ اَبِيْكُمْ ۚ اَلَا تَرَوْنَ اَنِّيْۤ اُوْفِي الْكَيْلَ وَاَنَا خَيْرُ الْمُنْزِلِيْنَ﴿۵۹﴾ |
| 60 "మీరు గనక అతన్ని తీసుకు రాని పక్షంలో నా తరఫున మీకు (ధాన్యం) కొలిచి ఇవ్వటం జరగదు. అసలు మీరు నా దరిదాపులకు కూడా రాకూడదు" (అని వారికి చెప్పాడు). | ఫ ఇల్లమ్ తత్‌తూనీ బిహీ ఫలా కైల లకుమ్ ఇన్‌దీ వలా తఖ్రబూన్ (60) | فَاِنْ لَّمْ تَاْتُوْنِيْ بِهٖ فَلَا كَيْلَ لَكُمْ عِنْدِيْ وَلَا تَقْرَبُوْنِ﴿۶۰﴾ |
| 61 "సరే! అతని తండ్రి అతనిని పంపటానికి సమ్మతించేలా మేము ప్రయత్నం చేస్తాము. మేము అలా తప్పకుండా చేస్తాము" అని వారు సమాధానమిచ్చారు. | ఖాలూ స నురావిదు అన్‌హు అబాహు వ ఇన్నా ల ఫాఇలూన్ (61) | قَالُوْا سَنُرَاوِدُ عَنْهُ اَبَاهُ وَاِنَّا لَفٰعِلُوْنَ﴿۶۱﴾ |
| 62 "వారి మూలధనాన్ని (డబ్బును) వారి మూటలలోనే ఉంచండి. వారు తమ ఇంటివారల వద్దకు పోయి నప్పుడు, తమ మూలధనాన్ని గుర్తించి బహుశా తిరిగి వస్తారు" | వ ఖాల లి ఫిత్‌యానిహి జ్అలూ బిద్వాఅతహుమ్ ఫీ రిహాలిహిమ్ లఅల్లహుమ్ యత్‌రిఫూనహా | وَقَالَ لِفِتْيٰنِهِ اجْعَلُوْا بِضَاعَتَهُمْ فِيْ رِحَالِهِمْ لَعَلَّهُمْ يَعْرِفُوْنَهَاۤ اِذَا انْقَلَبُوْۤا اِلٰۤى |

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ... అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| అని యూసుఫ్ తన సేవకులకు ఆజ్ఞాపిస్తూ చెప్పాడు. | ఇజన్‌కలబూ ఇలా అహ్‌లిహిమ్ లఅల్లహుమ్ యర్‌జిఊన్ (62) | اَهۡلِهِمۡ لَعَلَّهُمۡ يَرۡجِعُوۡنَ ﴿۶۲﴾ |
| 63 వారు తిరిగి తమ తండ్రి వద్దకు వచ్చినప్పుడు, "నాన్నా! ఇక మీదట మనకు ధాన్యం కొలవటంపై ఆంక్ష విధించబడింది. కాబట్టి మేము కొలపాత్ర నిండా ధాన్యం తీసుకు రావటానికి మీరు మా తమ్ముణ్ణి మావెంట పంపండి.[5] అతన్ని రక్షించే బాధ్యత మాది" అని విన్నవించుకున్నారు. | ఫలమ్మా రజఊ ఇలా అబీహిమ్ కాలూ యా అబానా మునిఅ మిన్నల్ కైలు ఫ అర్‌సిల్ మఅనా అఖానా నక్‌తల్ వ ఇన్నా లహూ ల హాఫిజూన్ (63) | فَلَمَّا رَجَعُوۡۤا اِلٰۤى اَبِيۡهِمۡ قَالُوۡا يٰۤاَبَانَا مُنِعَ مِنَّا الۡكَيۡلُ فَاَرۡسِلۡ مَعَنَاۤ اَخَانَا نَكۡتَلۡ وَاِنَّا لَهٗ لَحٰفِظُوۡنَ ﴿۶۳﴾ |
| 64 "లోగడ ఇతని సోదరుని విషయంలో నేను మిమ్మల్ని నమ్మినట్లుగానే ఇతని విషయంలో కూడా నమ్మమంటున్నారు కదూ! అల్లాహ్‌యే అత్యుత్తమ రక్షకుడు. ఆయనే కరుణించే వారందరిలోకీ గొప్ప కరుణాకరుడు" అని (యాఖూబ్) పలికాడు. | కాల హల్ ఆమనుకుమ్ అలైహి ఇల్లా కమా అమిన్‌తుకుమ్ అలా అఖీహి మిన్ కబ్ల్. ఫల్లాహు ఖైరున్ హాఫిజ్వన్ వ హువ అర్‌హముర్ రాహిమీన్ (64) | قَالَ هَلۡ اٰمَنُكُمۡ عَلَيۡهِ اِلَّا كَمَاۤ اَمِنۡتُكُمۡ عَلٰٓى اَخِيۡهِ مِنۡ قَبۡلُ ؕ فَاللّٰهُ خَيۡرٌ حٰفِظًا ۖ وَّهُوَ اَرۡحَمُ الرّٰحِمِيۡنَ ﴿۶۴﴾ |
| 65 వారు తమ సామాను విప్పినప్పుడు, తమ సొమ్ము తమకు వాపసు చేయబడిన సంగతి తెలుసుకున్నారు. "నాన్నగారూ! మనకు ఇంకేం కావాలి?! చూడండి, మన సొమ్ము కూడా మనకు వాపసు చేయ | వ లమ్మా ఫతహూ మతాఅహుమ్ వజదూ బిదాఅతహుమ్ రుద్దత్ ఇలైహిమ్. కాలూ యా అబానా మా నబ్‌గీ. హాజిహి బిదాఅతునా | وَلَمَّا فَتَحُوۡا مَتَاعَهُمۡ وَجَدُوۡا بِضَاعَتَهُمۡ رُدَّتۡ اِلَيۡهِمۡ ؕ قَالُوۡا يٰۤاَبَانَا مَا نَبۡغِىۡ ؕ هٰذِهٖ بِضَاعَتُنَا رُدَّتۡ اِلَيۡنَا ۚ وَنَمِيۡرُ اَهۡلَنَا |

5. దీని భావం ఏమిటంటే ఇకనుంచి బిన్‌యామీన్ వస్తేగాని మాకు ధాన్యం లభించదు. కాబట్టి అతన్ని మా వెంట తప్పకుండా పంపండి. ఇదివరకు యూసుఫ్ (అలైహి స్సలాం) విషయంలో అలసత్వం కనబరిచామన్న ఉద్దేశంతో మీరు బిన్‌యామీన్‌ను పంపరేమో! ఒకవేళ అతన్ని గనక మావెంట పంపకపోతే మనమంతా ఇక్కట్లపాలు కావలసి వస్తుంది. మీరు నిశ్చింతగా ఉండండి. మేము మా సోదరుణ్ణి జాగ్రత్తగా చూసుకుంటాం. (63వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై పెద్దల, ఖుర్ఆన్ ఆలిముల సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| బడింది. మళ్లీ వెళ్ళి మన కుటుంబం కోసం అహార పదార్థాలను తెచ్చుకుంటాం. మా తమ్ముణ్ణి కూడా జాగ్రత్తగా కనిపెట్టుకుని ఉంటాం. ఒక ఒంటె మోయగలిగేంత ధాన్యాన్ని[6] అదనంగా తెచ్చుకుంటాం. ఈ పాటి కొలత (అదనపు ధాన్యప్రాప్తి) చాలా తేలిక" అని ప్రాధేయపడ్డారు. | రుద్దత్ ఇలైనా. వనమీరు అహ్లనా వ నహ్ఫజు అఖానా వ నజ్ దాదు కైల బఈర్. జాలిక కైలుయ్ యసీర్ (65) | وَنَحْفَظُ اَخَانَا وَنَزْدَادُ كَيْلَ بَعِيْرٍ ؕ ذٰلِكَ كَيْلٌ يَّسِيْرٌ ۝٦٥ |
| **66** "మీరతన్ని తిరిగి నా దగ్గరకు చేరుస్తామని దేవుని సాక్షిగా మాటిస్తే తప్ప, నేనతన్ని మీ వెంట పంపించను. ఒకవేళ మీరంతా నిర్బంధించబడితే అది వేరే విషయం" అని యాఖూబ్ (అలైహిస్సలాం) పలికాడు.[7] అప్పుడు వారంతా ఆ మేరకు అతనికి మాటిచ్చారు. "మనం ఆడిన మాటలను అల్లాహ్ గమనిస్తూనే ఉన్నాడ"ని యాఖూబ్ అన్నాడు. | కాల లన్ ఉర్సిలహూ మఅకుమ్ హత్తా తుఅ్తూని మవ్త్సికమ్ మినల్లాహి ల తఅ్తున్ననీ బిహీ ఇల్లా అయ్ యుహాత్వ బికుమ్ ఫలమ్మా ఆతౌహు మవ్త్సిక హుమ్ కాలల్లాహు అలా మా నకూలు వకీల్ (66) | قَالَ لَنْ اُرْسِلَهٗ مَعَكُمْ حَتّٰى تُؤْتُوْنِ مَوْثِقًا مِّنَ اللّٰهِ لَتَاْتُنَّنِيْ بِهٖۤ اِلَّاۤ اَنْ يُّحَاطَ بِكُمْ ۚ فَلَمَّاۤ اٰتَوْهُ مَوْثِقَهُمْ قَالَ اللّٰهُ عَلٰى مَا نَقُوْلُ وَكِيْلٌ ۝٦٦ |
| **67** ఇంకా (యాఖూబ్) ఇలా ఉపదేశించాడు: "నా కుమారులారా! మీరంతా ఒకే ద్వారం గుండా (నగరంలోనికి) ప్రవేశించకండి. వేర్వేరు ద్వారాల గుండా వెళ్ళండి. అల్లాహ్ తరపున మీపై విధించబడే ఏ విషయం నుంచి కూడా నేను | వ కాల యా బనియ్య లా తద్ ఖులూ మిమ్ బాబివ్ వాహిదివ్ వద్ఖులూ మిన్ అబ్వాబిమ్ ముతఫర్రికహ్. వమా ఉగ్నీ అన్కుమ్ మినల్లాహి మిన్ షైఅ్. ఇనిల్ హుక్ము ఇల్లా | وَقَالَ يٰبَنِيَّ لَا تَدْخُلُوْا مِنْۢ بَابٍ وَّاحِدٍ وَّادْخُلُوْا مِنْ اَبْوَابٍ مُّتَفَرِّقَةٍ ؕ وَمَاۤ اُغْنِيْ عَنْكُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ ؕ اِنِ الْحُكْمُ اِلَّا |

6. ఒక ఒంటె మోయగలిగినంత ధాన్యం ఇవ్వటం రాజుకు కష్టమేమీ కాదు అన్నది దీని భావం. (65వ ఆయతు)

7. మీరేదైనా సామూహిక ఆపదలో చిక్కుకోవటమో లేక పట్టుబడటమో లేక హత్యకు గురికావటమో జరిగితే తప్ప బిన్‌యామీన్ విషయంలో మాట తప్పకూడదు అని గట్టిగా తాకీదు చేశారు. ఆ మేరకు వారిచేత ప్రమాణం కూడా చేయించుకున్నారు.

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| మిమ్మల్ని తప్పించలేను. ఆయన ఆజ్ఞ మాత్రమే చెల్లుబాటవుతుంది. నేను పూర్తిగా ఆయన్నే నమ్ముకున్నాను. నమ్ముకునే వారంతా ఆయన్నే నమ్ముకోవాలి." | లిల్లాహ్. అలైహి తవక్కల్తు వ అలైహి ఫల్ యతవక్కలిల్ ముతవక్కిలూన్ (67) | لِلّٰهِ ۚ عَلَيْهِ تَوَكَّلْتُ ۚ وَعَلَيْهِ فَلْيَتَوَكَّلِ الْمُتَوَكِّلُوْنَ ﴿٦٧﴾ |
| **68** తమ తండ్రి ఆజ్ఞాపించిన మార్గాల ద్వారానే వారు (నగరం లోకి) ప్రవేశించారు. అల్లాహ్ నిర్ధారించిన దానినుండి యాఖూబ్ సుతరామూ వారిని తప్పించలేడు. కాకపోతే మనసులో జనించిన ఒక విషయాన్ని వెలిబుచ్చాడంతే. నిస్సందేహంగా అతను మేము నేర్పిన విద్యవల్ల జ్ఞాని అయినవాడు. కాని చాలా మందికి తెలియదు. | వలమ్మా దఖలూ మిన్ హైసు అమరహుమ్ అబూహుమ్. మా కాన యుగ్నీ అన్హుమ్ మినల్లాహి మిన్ షైఇన్ ఇల్లా హాజతన్ ఫీ నఫ్సి యఖూబ ఖద్వాహా. వ ఇన్నహూ ల జూ ఇల్మి ల్లిమా అల్లమ్నాహు వలాకిన్న అక్సరన్నాసి లా యఅలమూన్ (68) | وَلَمَّا دَخَلُوْا مِنْ حَيْثُ اَمَرَهُمْ اَبُوْهُمْ ۚ مَا كَانَ يُغْنِيْ عَنْهُمْ مِّنَ اللّٰهِ مِنْ شَيْءٍ اِلَّا حَاجَةً فِيْ نَفْسِ يَعْقُوْبَ قَضٰىهَا ۚ وَاِنَّهٗ لَذُوْ عِلْمٍ لِّمَا عَلَّمْنٰهُ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿٦٨﴾ |
| **69** వారంతా యూసుఫ్ వద్దకు వెళ్ళినప్పుడు, అతను తన సోదరుణ్ణి (వేరుగా) తన దగ్గర కూర్చోబెట్టుకుని, "నేను నీ అన్నను (యూసుఫ్‌ను). కాబట్టి వీళ్ళ దుశ్చేష్టలపై నువ్వు బాధ పడకు" అని ఓదార్చాడు. | వలమ్మా దఖలూ అలా యూసుఫ ఆవా ఇలైహి అఖాహు ఖాల ఇన్నీ అన అఖూక ఫలా తబ్తఇస్ బిమా కానూ యఅమలూన్ (69) | وَلَمَّا دَخَلُوْا عَلٰى يُوْسُفَ اٰوٰۤى اِلَيْهِ اَخَاهُ قَالَ اِنِّيْۤ اَنَا اَخُوْكَ فَلَا تَبْتَىِٕسْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٦٩﴾ |
| **70** ఆ తరువాత వారి సామగ్రిని వారికిచ్చే ఏర్పాటుచేసి, తన(సొంత) సోదరుని సామానులో మాత్రం మంచి నీరు త్రాగే ఒక గిన్నెను ఉంచాడు. తరువాత పిలుపు ఇచ్చేవాడొకడు, "ఓ బిడారు జనులారా! మీరే ఈ దొంగతనం చేశారు" అని ఎలుగెత్తి మరీ చెప్పాడు. | ఫలమ్మా జహ్హజహుమ్ బి జహాజిహిమ్ జఅలస్సికాయత ఫీ రహ్లి అఖీహి సుమ్మ అజ్జన ముఅజ్జినున్ అయ్యతుహల్ ఈరు ఇన్నకుమ్ ల సారిఖూన్ (70) | فَلَمَّا جَهَّزَهُمْ بِجَهَازِهِمْ جَعَلَ السِّقَايَةَ فِيْ رَحْلِ اَخِيْهِ ثُمَّ اَذَّنَ مُؤَذِّنٌ اَيَّتُهَا الْعِيْرُ اِنَّكُمْ لَسٰرِقُوْنَ ﴿٧٠﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 71 వాళ్ళు వారి వైపుకు తిరిగి, "మీదే వస్తువు పోయిందీ?" అని అడిగారు. | కాలూ వ అక్‌బలూ అలైహిమ్ మాజా తఫ్‌కిదూన్ (71) | قَالُوْا وَاَقْبَلُوْا عَلَيْهِمْ مَّاذَا تَفْقِدُوْنَ ۝٧١ |
| 72 "రాజు గారి గిన్నెపోయింది. దాన్ని తెచ్చిన వారికి ఒక ఒంటె బరువు ధాన్యం లభిస్తుంది. ఆ బాధ్యత నాది" అని చెప్పాడు. | కాలూ నఫ్‌కిదు స్వువాఅల్ మలికి వ లి మన్‌ జాఅ బిహీ హిమ్‌లు బఈరివ్‌ వ అన బిహీ జఈమ్ (72) | قَالُوْا نَفْقِدُ صُوَاعَ الْمَلِكِ وَلِمَنْ جَآءَ بِهٖ حِمْلُ بَعِيْرٍ وَّاَنَا بِهٖ زَعِيْمٌ ۝٧٢ |
| 73 "అల్లాహ్ తోడు! మేము రాజ్యంలో అరాచకాన్ని సృష్టించటానికి రాలేదు, మేము దొంగలం అంతకన్నా కాము. ఈ సంగతి మీకూ బాగా తెలుసు" అని వారు సమాధానమిచ్చారు. | కాలూ తల్లాహి లకద్ అలిమ్‌తుమ్ మా జిఅ్‌నా లి నుఫ్‌సిద ఫిల్ అర్‌ద్వి వమా కున్నా సారికీన్ (73) | قَالُوْا تَاللّٰهِ لَقَدْ عَلِمْتُمْ مَّا جِئْنَا لِنُفْسِدَ فِي الْاَرْضِ وَمَا كُنَّا سٰرِقِيْنَ ۝٧٣ |
| 74 "అలాగా. మరి మీ మాట అబద్ధమని తేలితే (దొంగిలించిన) అతనికి ఏ శిక్ష విధించాలి?" అని వారు (రాజభటులు) ప్రశ్నించారు. | కాలూ ఫమా జజాఉహూ ఇన్‌ కున్‌తుమ్ కాజిబీన్ (74) | قَالُوْا فَمَا جَزَآؤُهٗٓ اِنْ كُنْتُمْ كٰذِبِيْنَ ۝٧٤ |
| 75 "ఎవరి సామానులో అది దొరుకుతుందో శిక్షగా అతనే (బానిసగా) ఉంచుకోబడాలి. మేము అలాంటి దుర్మార్గులకు విధించే శిక్ష ఇదే" అని వారు బదులిచ్చారు. | కాలూ జజాఉహూ మన్ వుజిద ఫీ రహ్‌లిహీ ఫహువ జజాఉహ్. కజాలిక నజ్‌జి జ్వాలిమీన్ (75) | قَالُوْا جَزَآؤُهٗ مَنْ وُّجِدَ فِيْ رَحْلِهٖ فَهُوَ جَزَآؤُهٗ ؕ كَذٰلِكَ نَجْزِى الظّٰلِمِيْنَ ۝٧٥ |
| 76 అప్పుడు యూసుఫ్ తన తమ్ముని సామానును సోదా చేసే ముందు వాళ్ళ సామానును సోదా చేశాడు. ఆ తరువాత ఆ పాత్రను తన తమ్ముని సంచిలో నుంచి తీశాడు. ఈ విధంగా మేము యూసుఫ్ కోసం ఉపాయం సూచించాము. ఎందుకంటే అల్లాహ్ తలిస్తే | ఫ బదఅ బి అవ్‌ఇయతిహిమ్ కబ్‌ల విఆఇ అఖీహి త్సుమ్మస్ తఖ్‌రజహా మివ్‌ విఆఇ అఖీహ్ కజాలిక కిద్‌నా లి యూసుఫ్. మా కాన లి యఅ్‌ఖుజ అఖాహు ఫీ దీనిల్ మలికి ఇల్లా అయ్‌ యషాఅల్లాహ్ నర్‌ఫఉ దరజాతి | فَبَدَاَ بِاَوْعِيَتِهِمْ قَبْلَ وِعَآءِ اَخِيْهِ ثُمَّ اسْتَخْرَجَهَا مِنْ وِّعَآءِ اَخِيْهِ ؕ كَذٰلِكَ كِدْنَا لِيُوْسُفَ ؕ مَا كَانَ لِيَاْخُذَ اَخَاهُ فِيْ دِيْنِ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వొ... కొ' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౦...అగూ౦... అన్నట్లు; గుటర్ గూ౦... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 38 "ఆ నిర్ధారిత సమయం వచ్చే రోజు వరకూ" (అన్నాడు). | ఇలా యౌమిల్ వక్తిల్ మఅలూమ్ (38) | اِلٰى يَوْمِ الْوَقْتِ الْمَعْلُوْمِ ۝٣٨ |
| 39 "ఓ ప్రభూ! నీవు నన్ను అపమార్గం పట్టించినందు వల్ల, నేను వారికి (మానవులకు) భూమండలంలో పాపాన్ని అందంగా కనిపించేలా చేస్తాను. వారినందరినీ పెడత్రోవ పట్టిస్తాను" అని ఇబ్లీసు చెప్పాడు. | ఖాల రబ్బి బిమా అగ్వైతనీ ల ఉజయ్యినన్న లహుమ్ ఫిల్ అర్ద్వి వల ఉగ్వియన్నహుమ్ అజ్మఈన్ (39) | قَالَ رَبِّ بِمَآ اَغْوَيْتَنِيْ لَاُزَيِّنَنَّ لَهُمْ فِي الْاَرْضِ وَلَاُغْوِيَنَّهُمْ اَجْمَعِيْنَ ۝٣٩ |
| 40 "నీ ద్వారా ఎన్నుకోబడిన ప్రత్యేక దాసులను తప్ప" (అన్నాడు). | ఇల్లా ఇబాదక మిన్హుముల్ ముఖ్లస్వీన్ (40) | اِلَّا عِبَادَكَ مِنْهُمُ الْمُخْلَصِيْنَ ۝٤٠ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై వీడైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్ఛరించాలి. |

| | | |
|---|---|---|
| 41 (అల్లాహ్) ఇలా సెలవిచ్చాడు: "నన్ను చేరే రుజుమార్గం మాత్రం ఇది. | ఖాల హాజా స్వీరాతున్ అలయ్య ముస్తఖీమ్ (41) | قَالَ هٰذَا صِرَاطٌ عَلَيَّ مُسْتَقِيْمٌ ﴿٤١﴾ |
| 42 "నా దాసులపై నీ అధికారం సాగదు. నీ అధికారం నిన్ను అనుసరించే భ్రష్టులపై మాత్రమే సాగుతుంది." | ఇన్న ఇబాదీ లైస లక అలైహిమ్ సుల్త్వానున్ ఇల్లా మనిత్తబఅక మినల్ గావీన్ (42) | اِنَّ عِبَادِيْ لَيْسَ لَكَ عَلَيْهِمْ سُلْطٰنٌ اِلَّا مَنِ اتَّبَعَكَ مِنَ الْغٰوِيْنَ ﴿٤٢﴾ |
| 43 (అలాంటి) వారందరి కోసం వాగ్దానం చేయబడిన చోటు నరకం. | వ ఇన్న జహన్నమ ల మవ్ఇదు హుమ్ అజ్మఈన్ (43) | وَاِنَّ جَهَنَّمَ لَمَوْعِدُهُمْ اَجْمَعِيْنَ ﴿٤٣﴾ |
| 44 దానికి ఏడు ద్వారాలు ఉంటాయి. ఒక్కో ద్వారం వారిలోని ఒక్కోవర్గం కోసం కేటాయించబడింది. | లహా సబ్అతు అబ్వాబ్. లి కుల్లి బాబిమ్ మిన్‌హుమ్ జుజ్ఉమ్ మఖ్సూమ్ (44) | لَهَا سَبْعَةُ اَبْوَابٍ ؕ لِكُلِّ بَابٍ مِّنْهُمْ جُزْءٌ مَّقْسُوْمٌ ﴿٤٤﴾ |
| 45 నిశ్చయంగా దైవభక్తిగలవారు ఉద్యానవనాల, సెలయేరుల మధ్యన ఉంటారు. | ఇన్నల్ ముత్తఖీన ఫీ జన్నాతివ్ వ ఉయూన్ (45) | اِنَّ الْمُتَّقِيْنَ فِيْ جَنّٰتٍ وَّعُيُوْنٍ ﴿٤٥﴾ |
| 46 ప్రశాంతంగా, నిశ్చింతగా అందులోనికి ప్రవేశించండి (అని వారితో అనబడుతుంది). | ఉద్ఖులూహా బి సలామిన్ ఆమినీన్ (46) | اُدْخُلُوْهَا بِسَلٰمٍ اٰمِنِيْنَ ﴿٤٦﴾ |
| 47 వారి హృదయాలలో ఏ కాస్త కోపం, ద్వేషం మిగిలివున్నా దాన్ని మేము తొలగిస్తాము. వారంతా అన్నదమ్ములై ఎదురెదురుగా ఆసనాలపై కూర్చుని ఉంటారు. | వ నజఅ్నా మా ఫీ స్వుదూరిహిమ్ మిన్ గిల్లిన్ ఇఖ్వానన్ అలా సురురిమ్ ముతఖాబిలీన్ (47) | وَنَزَعْنَا مَا فِيْ صُدُوْرِهِمْ مِّنْ غِلٍّ اِخْوَانًا عَلٰى سُرُرٍ مُّتَقٰبِلِيْنَ ﴿٤٧﴾ |
| 48 అక్కడ వారికి ఏ బాధా అంటుకోదు. అక్కణ్ణుంచి వారిని ఎన్నటికీ వెళ్ళగొట్టడం కూడా జరగదు. | లా యమస్సుహుమ్ ఫీహా నస్వబున్ వమా హుమ్ మిన్‌హా బి ముఖ్రజీన్ (48) | لَا يَمَسُّهُمْ فِيْهَا نَصَبٌ وَّمَا هُمْ مِّنْهَا بِمُخْرَجِيْنَ ﴿٤٨﴾ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పనికందు అగ్గూఁ... అగ్గూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| 49 (ఓ ప్రవక్తా!) నేను అమితంగా క్షమించేవాడిననీ, అపారంగా కరుణించేవాడిననీ, నా దాసులకు తెలియజేయి. | నబ్బిత్ ఇబాదీ అన్నీ అనల్ గఫూరుర్ రహీమ్ (49) | نَبِّئْ عِبَادِيٓ أَنِّيٓ أَنَا الْغَفُورُ الرَّحِيمُ ﴿٤٩﴾ |
| 50 అలాగే నా శిక్ష కూడా అత్యంత బాధాకరమైన శిక్షేనని (చెప్పు). | వ అన్న అజాబీ హువల్ అజా బుల్ అలీమ్ (50) | وَأَنَّ عَذَابِي هُوَ الْعَذَابُ الْأَلِيمُ ﴿٥٠﴾ |
| 51 వారికి ఇబ్రాహీమ్ అతిథుల గురించి (కూడా) వినిపించు. | వ నబ్బిత్హుమ్ అన్ జైఫి ఇబ్రాహీమ్ (51) | وَنَبِّئْهُمْ عَن ضَيْفِ إِبْرَاهِيمَ ﴿٥١﴾ |
| 52 వారు అతని దగ్గరకు వచ్చి 'సలామ్' చెప్పినప్పుడు "మిమ్మల్ని చూస్తే మాకెందుకో భయమేస్తున్నది" అని అతను అన్నాడు. | ఇజ్ దఖలూ అలైహి ఫ కాలూ సలామా. కాల ఇన్నా మిన్ కుమ్ వజిలూన్ (52) | إِذْ دَخَلُوا عَلَيْهِ فَقَالُوا سَلَامًا قَالَ إِنَّا مِنكُمْ وَجِلُونَ ﴿٥٢﴾ |
| 53 "భయపడకు. మేము నీకు జ్ఞాన సంపన్నుడైన కుమారుడు పుడతా డన్న శుభవార్తను అందజేస్తు న్నాము" అని వారన్నారు. | కాలూ లా తవ్జల్ ఇన్నా నుబష్షిరుక బి గులామిన్ అలీమ్ (53) | قَالُوا لَا تَوْجَلْ إِنَّا نُبَشِّرُكَ بِغُلَامٍ عَلِيمٍ ﴿٥٣﴾ |
| 54 "ఏమిటీ, వృద్ధాప్యం వచ్చేసిన తరువాత మీరు నాకు ఈ శుభవార్త వినిపిస్తున్నారా? ఈ శుభవార్తను అసలు మీరు ఎలా వినిపిస్తు న్నారు?" అని అతను అన్నాడు. | కాల అబష్షర్తుమూనీ అలా అమ్ మస్సనియల్ కిబరు ఫ బిమ తుబష్షిరూన్ (54) | قَالَ أَبَشَّرْتُمُونِي عَلَىٰ أَن مَّسَّنِيَ الْكِبَرُ فَبِمَ تُبَشِّرُونَ ﴿٥٤﴾ |
| 55 దానికి వారు, "మేము నిజమైన శుభవార్తనే నీకు అందజేస్తున్నాము. కాబట్టి నువ్వు నిరాశచెందిన వారిలో చేరకు" అని సమాధానమిచ్చారు. | కాలూ బష్షర్నాక బిల్ హక్కి ఫలా తకుమ్ మినల్ కానితీన్ (55) | قَالُوا بَشَّرْنَاكَ بِالْحَقِّ فَلَا تَكُن مِّنَ الْقَانِطِينَ ﴿٥٥﴾ |
| 56 "మార్గభ్రష్టులు మాత్రమే తమ ప్రభువు కారుణ్యం పట్ల నిరాశ చెందుతారు" అని అతను (ఇబ్రా హీము) అన్నాడు. | కాల వ మయ్ యక్నతు మిర్రహ్మతి రబ్బిహీ ఇల్లజ్జా ల్లూన్ (56) | قَالَ وَمَن يَقْنَطُ مِن رَّحْمَةِ رَبِّهِ إِلَّا الضَّالُّونَ ﴿٥٦﴾ |

https://teluguislam.net/quran/



ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| 57 (ఆ తరువాత ఇబ్రాహీం వారి నుద్దేశించి) "ఓ అల్లాహ్ తరఫున పంపబడినవారలారా! ఇంతకీ మీరు వచ్చిన పనేమిటి? అని ప్రశ్నించాడు. | ఖాల ఫమా ఖత్బుకుమ్ అయ్యుహల్ ముర్‌సలూన్ (57) | قَالَ فَمَا خَطْبُكُمْ اَيُّهَا الْمُرْسَلُوْنَ ۝٥٧ |
| 58 వారు ఇలా సమాధాన మిచ్చారు: "మేమొక నేరస్థుల మూక వైపు పంపబడ్డాము. | ఖాలూ ఇన్నా ఉర్‌సిల్‌నా ఇలా ఖౌమిమ్ ముజ్‌రిమీన్ (58) | قَالُوْٓا اِنَّآ اُرْسِلْنَآ اِلٰى قَوْمٍ مُّجْرِمِيْنَ ۝٥٨ |
| 59 "అయితే లూత్ కుటుంబీకులం దరినీ మేము కాపాడుతాము– | ఇల్లా ఆల లూత్వ్. ఇన్నా ల మున జ్జూహుమ్ అజ్‌మఈన్ (59) | اِلَّآ اٰلَ لُوْطٍ ۭ اِنَّا لَمُنَجُّوْهُمْ اَجْمَعِيْنَ ۝٥٩ |
| 60 "ఒక్క అతని (లూత్) భార్యను తప్ప! ఆమె (కూడా) వెనుక ఉండి పోయేవారిలో చేరిపోతుందని మేము నిర్ధారించాము." | ఇల్లమ్‌రఅతహూ ఖద్దర్‌నా ఇన్నహా ల మినల్ గ్‌ాబిరీన్ (60) | اِلَّا امْرَاَتَهٗ قَدَّرْنَآ ۙ اِنَّهَا لَمِنَ الْغٰبِرِيْنَ ۝٦٠ |
| 61 పంపబడిన దూతలు లూత్ ఇంటివారల వద్దకు వచ్చినప్పుడు, | ఫ లమ్మా జాఅ ఆల లూత్వినిల్ ముర్‌సలూన్ (61) | فَلَمَّا جَاۗءَ اٰلَ لُوْطِۨ الْمُرْسَلُوْنَ ۝٦١ |
| 62 "మీరు అపరిచిత వ్యక్తుల్లా ఉన్నారే!" అని అతను (లూత్) అన్నాడు. | ఖాల ఇన్నకుమ్ ఖౌముమ్ మున్‌కరూన్ (62) | قَالَ اِنَّكُمْ قَوْمٌ مُّنْكَرُوْنَ ۝٦٢ |
| 63 "కాదు కాని వీళ్లు ఏ విషయంలో అనుమానానికి లోనై ఉన్నారో దాన్ని మేము నీ దగ్గరకు తీసుకువచ్చాము. | ఖాలూ బల్ జిఁఅ్‌నాక బిమా కానూ ఫీహి యమ్‌తరూన్ (63) | قَالُوْا بَلْ جِئْنٰكَ بِمَا كَانُوْا فِيْهِ يَمْتَرُوْنَ ۝٦٣ |
| 64 "మేము నీ వద్దకు (స్పష్టమైన) సత్యాన్ని తెచ్చాము. మేము చెప్పేది నిజం. | వ అతైనాక బిల్ హఖ్ఖి వ ఇన్నా ల సాద్విఖూన్ (64) | وَاَتَيْنٰكَ بِالْحَقِّ وَاِنَّا لَصٰدِقُوْنَ ۝٦٤ |
| 65 "నువ్వు నీ కుటుంబ సమేతంగా ఈరాత్రికి రాత్రే ఇక్కణ్ణుంచి వెళ్ళిపో. నువ్వు మాత్రం వీళ్ళ వెనుక ఉండాలి. (జాగ్రత్త!) మీలో ఎవరూ | ఫ అస్‌రి బి అహ్‌లిక బి ఖిత్‌ఇమ్ మినల్ లైలి వత్తబిఅ్ అద్‌బార | فَاَسْرِ بِاَهْلِكَ بِقِطْعٍ مِّنَ الَّيْلِ وَاتَّبِعْ اَدْبَارَهُمْ وَلَا يَلْتَفِتْ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| వెనుతిరిగి కూడా చూడకూడదు. మీకు ఆదేశించబడిన వైపుకు వెళ్ళి పోండి" అని వారు చెప్పారు. | హుమ్ వలా యల్‌తఫిత్ మిన్‌కుమ్ అహదువ్ వమ్‌దూ హైత్సు తు'మరూన్ (65) | مِنْكُمْ اَحَدٌ وَّامْضُوْا حَيْثُ تُؤْمَرُوْنَ ﴿٦٥﴾ |
| **66** (ఈ విధంగా) తెలతెలవారుతుండగా వారు సమూలంగా త్రుంచి వేయబడతారన్న మా నిర్ణయాన్ని మేము అతనికి తెలియజేశాము. | వ కద్హైనా ఇలైహి జాలికల్ అమ్‌ర అన్న దాబిర హాఉలాఇ మక్‌తూఉమ్ ముస్బిహీన్ (66) | وَقَضَيْنَآ اِلَيْهِ ذٰلِكَ الْاَمْرَ اَنَّ دَابِرَ هٰٓؤُلَآءِ مَقْطُوْعٌ مُّصْبِحِيْنَ ﴿٦٦﴾ |
| **67** నగరవాసులు మహా సంబరపడుతూ (లూత్ ఇంటికి) వచ్చారు. | వ జాఅ అహ్లుల్ మదీనతి యస్‌తబ్‌షిరూన్ (67) | وَجَآءَ اَهْلُ الْمَدِيْنَةِ يَسْتَبْشِرُوْنَ ﴿٦٧﴾ |
| **68** "వీళ్ళు నా అతిథులు. మీరు (వీళ్ళ ముందు) నా పరువు తీయకండి" అని (లూత్) అన్నాడు. | కాల ఇన్న హాఉలాఇ జైఫీ ఫలా తఫ్‌దహూన్ (68) | قَالَ اِنَّ هٰٓؤُلَآءِ ضَيْفِىْ فَلَا تَفْضَحُوْنِ ﴿٦٨﴾ |
| **69** "అల్లాహ్‌కు భయపడండి. నన్ను అవమానపరచకండి" (అని అన్నాడు). | వత్తకుల్లాహ వలా తుఖ్‌జూన్ (69) | وَاتَّقُوا اللّٰهَ وَلَا تُخْزُوْنِ ﴿٦٩﴾ |
| **70** "ఏమిటీ, లోకంలోని జనులందరినీ వెనకేసుకు రావద్దని మేము నిన్ను వారించలేదా?"అని వారంతా అన్నారు. | కాలూ అవ లమ్ నన్‌హక అనిల్ ఆలమీన్ (70) | قَالُوْٓا اَوَلَمْ نَنْهَكَ عَنِ الْعٰلَمِيْنَ ﴿٧٠﴾ |
| **71** "మీకు అంతగా కావాలనుకుంటే, ఇదిగో నా ఈ కూతుళ్ళు ఉన్నారు" అని (లూత్) ప్రాధేయపడ్డాడు.[2] | కాల హాఉలాఇ బనాతీ ఇన్‌కున్‌తుమ్ ఫాఇలీన్ (71) | قَالَ هٰٓؤُلَآءِ بَنٰتِىْٓ اِنْ كُنْتُمْ فٰعِلِيْنَ ﴿٧١﴾ |

2. *అంటే ఆయన తన జాతికి చెందిన ఆడపిల్లలను దృష్టిలో పెట్టుకుని 'నా కూతుళ్ళు ఉన్నారు' అని చెప్పారు. మీరు వారిని వివాహం చేసుకుని, ధర్మసమ్మతమైన రీతిలో – సహజ పద్ధతిలో – మీ లైంగిక వాంఛల్ని తీర్చుకోండి. ఇలాంటి పాడు పనులను మానుకోండి అన్నది ఆయన మాటల్లోని అంతర్యం. (71వ ఆయతు)*

https://teluguislam.net/quran/



ع అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز జ: 'Zoo' లోని 'Z'మాదిరి.

ث త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **72** (ఓ ముహమ్మద్!) నీ ఆయుష్షు సాక్షిగా! వారు తమ (ముదనష్టపు) కైపులో గుడ్డివారయి పోయారు. | ల అమ్‌రుక ఇన్నహుమ్ ల ఫీ సక్‌రతిహిమ్ యత్‌మహూన్ (72) | لَعَمۡرُكَ إِنَّهُمۡ لَفِي سَكۡرَتِهِمۡ يَعۡمَهُونَ ۝٧٢ |
| **73** సూర్యోదయం అవుతున్న సమయంలో ఒక భయంకరమైన ప్రేలుడు వారిని ముట్టడించింది. | ఫ అఖజత్‌హుముస్ స్సైహతు ముష్‌రిఖీన్ (73) | فَأَخَذَتۡهُمُ ٱلصَّيۡحَةُ مُشۡرِقِينَ ۝٧٣ |
| **74** చివరికి మేము ఆ నగరాన్ని తల క్రిందులుగా చేసివేశాము. వారిపై కంకర రాళ్ల వర్షం కురిపించాము. | ఫ జఅల్‌నా ఆలియహా సాఫిలహా వ అమ్‌త్వర్‌నా అలైహిమ్ హిజారతమ్ మిన్‌ సిజ్జీల్ (74) | فَجَعَلۡنَا عَٰلِيَهَا سَافِلَهَا وَأَمۡطَرۡنَا عَلَيۡهِمۡ حِجَارَةٗ مِّن سِجِّيلٍ ۝٧٤ |
| **75** నిస్సందేహంగా యోచన చేసే వారి కొరకు ఇందులో ఎన్నో సూచనలున్నాయి. | ఇన్న ఫీ జాలిక ల ఆయాతిల్ లిల్ ముతవస్సిమీన్ (75) | إِنَّ فِي ذَٰلِكَ لَأٓيَٰتٖ لِّلۡمُتَوَسِّمِينَ ۝٧٥ |
| **76** ఈ పట్టణం (జనులు) వచ్చే పోయే రహదారిపైనే ఉంది. | వ ఇన్నహా లబి సబీలిమ్ ముఖీమ్ (76) | وَإِنَّهَا لَبِسَبِيلٖ مُّقِيمٍ ۝٧٦ |
| **77** విశ్వసించిన వారి కోసం ఇందులో గొప్ప సూచన ఉంది. | ఇన్న ఫీ జాలిక ల ఆయతల్ లిల్ ముఅ్‌మినీన్ (77) | إِنَّ فِي ذَٰلِكَ لَأٓيَةٗ لِّلۡمُؤۡمِنِينَ ۝٧٧ |
| **78** అయ్‌కా వారు (అడవి జనులు) కూడా దుర్మార్గులే. | వ ఇన్‌ కాన అస్హాబుల్ ఐకతి ల జ్వాలిమీన్ (78) | وَإِن كَانَ أَصۡحَٰبُ ٱلۡأَيۡكَةِ لَظَٰلِمِينَ ۝٧٨ |
| **79** (ఆఖరికి) వారికి కూడా మేము ప్రతీకారం చేశాం. ఈ రెండు పట్టణాలు కూడా ప్రధాన రహదారి మీదే ఉన్నాయి.[3] | ఫన్‌తఖమ్‌నా మిన్‌హుమ్. వ ఇన్నహుమా లబి ఇమామిమ్ ముబీన్ (79) | فَٱنتَقَمۡنَا مِنۡهُمۡ وَإِنَّهُمَا لَبِإِمَامٖ مُّبِينٖ ۝٧٩ |
| **80** హిజ్ర్ వారు కూడా, ప్రవక్తలను ధిక్కరించారు.[4] | వ లకద్ కజ్జబ అస్హాబుల్ హిజ్‌రిల్ ముర్‌సలీన్ (80) | وَلَقَدۡ كَذَّبَ أَصۡحَٰبُ ٱلۡحِجۡرِ ٱلۡمُرۡسَلِينَ ۝٨٠ |

3. *"రెండు పట్టణాలు కూడా" అంటే లూత్ జాతి ప్రజలు నివసించిన పట్టణం, షుఐబ్ జాతి ప్రజలు నివసించిన మద్‌యన్ పట్టణం అని అర్థం. (79వ ఆయతు)*

4. *హజ్రత్ సాలెహ్ (అలైహిస్సలాం) జాతివారు (సమూద్ జాతివారు) నివసించిన బస్తీల పేరు హిజ్ర్. వారు 'హిజ్ర్ వాసులు' (అస్హాబుల్ హిజ్ర్)గా పిలువబడ్డారు.*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 81 (మరి చూడబోతే) మేము వారికి మా సూచనలనుకూడా వొసగాము. అయినప్పటికీ వారు వాటిపట్ల విముఖతే చూపుతూ వచ్చారు. | వ అతైనాహుమ్ ఆయాతినా ఫ కానూ అన్‌హా ముఅ్‌రిద్వీన్ (81) | وَاٰتَيْنٰهُمْ اٰيٰتِنَا فَكَانُوْا عَنْهَا مُعْرِضِيْنَ ۝٨١ |
| 82 వారు నిర్భయంగా పర్వతాలను తొలచి ఇండ్లు నిర్మించేవారు. | వ కానూ యన్‌హితూన మినల్ జిబాలి బుయూతన్ ఆమినీన్. | وَكَانُوْا يَنْحِتُوْنَ مِنَ الْجِبَالِ بُيُوْتًا اٰمِنِيْنَ ۝٨٢ |
| 83 ఆఖరికి వారిపై కూడా తెల తెల వారుతుండగా ఒక కేక విరుచుకు పడింది. | ఫఅఖజత్‌హుముస్ స్సైహతు ముస్బిహీన్ (83) | فَاَخَذَتْهُمُ الصَّيْحَةُ مُصْبِحِيْنَ ۝٨٣ |
| 84 అంతే! వారి సంపాదన వారికి ఏ మాత్రం పనికిరాకుండా పోయింది. | ఫమా అగ్‌నా అన్‌హుమ్ మా కానూ యక్‌సిబూన్ (84) | فَمَآ اَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ۝٨٤ |
| 85 మేము ఆకాశాలనూ, భూమినీ, వాటి మధ్యనున్న సమస్త వస్తువులనూ సత్యబద్ధంగానే సృష్టించాము. ప్రళయ ఘడియ రావటం తథ్యం. కనుక (ఓ ప్రవక్తా!) నువ్వు హుందాగా (వారిని) మన్నిస్తూ ఉండు. | వమా ఖలక్‌నస్ సమావాతి వల్ అర్ద్వ వమా బైనహుమా ఇల్లా బిల్ హఖ్ఖ్ వ ఇన్నస్ సాఅత లఆతియతున్‌ ఫస్వఫహిస్ స్వఫ్‌హల్ జమీల్ (85) | وَمَا خَلَقْنَا السَّمٰوٰتِ وَالْاَرْضَ وَمَا بَيْنَهُمَآ اِلَّا بِالْحَقِّ ؕ وَاِنَّ السَّاعَةَ لَاٰتِيَةٌ فَاصْفَحِ الصَّفْحَ الْجَمِيْلَ ۝٨٥ |
| 86 నిశ్చయంగా నీ ప్రభువే(సర్వాన్నీ) సృష్టించినవాడు,(సర్వమూ) తెలిసినవాడు. | ఇన్న రబ్బక హువల్ ఖల్లాకుల్ అలీమ్ (86) | اِنَّ رَبَّكَ هُوَ الْخَلّٰقُ الْعَلِيْمُ ۝٨٦ |
| 87 మేము నీకు ఏడు ఆయతులను ఇచ్చి ఉన్నాము. అవి పదేపదే పునరావృతం అవుతుంటాయి. ఇంకా మహోన్నతమైన ఖుర్‌ఆన్‌ను నీకు ప్రసాదించాము. | వ లకద్ ఆతైనాక సబ్అమ్ మినల్ మత్సానీ వల్ ఖుర్‌ఆనల్ అజీమ్ (87) | وَلَقَدْ اٰتَيْنٰكَ سَبْعًا مِّنَ الْمَثَانِيْ وَالْقُرْاٰنَ الْعَظِيْمَ ۝٨٧ |
| 88 వారిలోని పలు వర్గాల వారికి మేము ఇచ్చిన ప్రాపంచిక సంపద వైపుకు నువ్వు ఆబగా చూడకు. వారి స్థితిపై దిగులు చెందకు. విశ్వాసుల కోసం నీ (వాత్సల్య భరిత) రెక్కలను వంచిపెట్టు. | లా తముద్దన్న ఐనైక ఇలా మా మత్తఅ్‌నా బిహీ అజ్‌వాజమ్ మిన్‌హుమ్ వలా తహ్‌జన్ అలైహిమ్ వఖ్‌ఫిద్వ్ జనాహక లిల్ ముఅ్‌మినీన్ (88) | لَا تَمُدَّنَّ عَيْنَيْكَ اِلٰى مَا مَتَّعْنَا بِهٖٓ اَزْوَاجًا مِّنْهُمْ وَلَا تَحْزَنْ عَلَيْهِمْ وَاخْفِضْ جَنَاحَكَ لِلْمُؤْمِنِيْنَ ۝٨٨ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 89 "నేను స్పష్టంగా హెచ్చరించే వాణ్ణి మాత్రమే" అని వారికి చెప్పు. | వ కుల్ ఇన్నీ అనన్ నజీరుల్ ముబీన్ (89) | وَقُلۡ إِنِّيٓ أَنَا ٱلنَّذِيرُ ٱلۡمُبِينُ ٨٩ |
| 90 ఆ విభజనకారులపై మేము పంపినటువంటిదే (ఇది). | కమా అన్‌జల్‌నా అలల్ ముక్తసిమీన్ (90) | كَمَآ أَنزَلۡنَا عَلَى ٱلۡمُقۡتَسِمِينَ ٩٠ |
| 91 – వారు ఈ దైవగ్రంథాన్ని ముక్క చెక్కలుగా చేశారు. | అల్లజీన జఅలుల్ ఖుర్‌ఆన ఇదీన్ (91) | ٱلَّذِينَ جَعَلُواْ ٱلۡقُرۡءَانَ عِضِينَ ٩١ |
| 92 నీ ప్రభువు సాక్షిగా! మేము వారందరినీ తప్పకుండా నిలదీసి అడుగుతాము, | ఫవ రబ్బిక ల నస్అలన్నహుమ్ అజ్మఈన్ (92) | فَوَرَبِّكَ لَنَسۡـَٔلَنَّهُمۡ أَجۡمَعِينَ ٩٢ |
| 93 వారు చేస్తూ ఉండిన పనుల గురించి. | అమ్మా కానూ యఅ్‌మలూన్ (93) | عَمَّا كَانُواْ يَعۡمَلُونَ ٩٣ |
| 94 కాబట్టి (ఓ ప్రవక్తా!) నీకు ఆదేశించబడినదానిని వారికి విడమరచి చెప్పు. బహుదైవారాధకులను (ముష్రిక్కులను) పట్టించుకోకు. | ఫస్‌దఅ్ బిమా తుఅ్‌మరు వ అఅ్‌రిద్ అనిల్ ముష్‌రికీన్ (94) | فَٱصۡدَعۡ بِمَا تُؤۡمَرُ وَأَعۡرِضۡ عَنِ ٱلۡمُشۡرِكِينَ ٩٤ |
| 95 నిన్ను పరిహసించే వారి సంగతి చూసుకోవటానికి మేము చాలు. | ఇన్నా కఫైనాకల్ ముస్తహ్‌జిఈన్ (95) | إِنَّا كَفَيۡنَٰكَ ٱلۡمُسۡتَهۡزِءِينَ ٩٥ |
| 96 వారు అల్లాహ్‌తోపాటు వేరే ఆరాధ్యుడిని నిలబెడుతున్నారు. త్వరలోనే (యదార్థం) వారికి తెలిసిపోతుంది. | అల్లజీన యజ్అలూన మఅల్లాహి ఇలాహన్ ఆఖర ఫ సౌఫ యఅ్‌లమూన్ (96) | ٱلَّذِينَ يَجۡعَلُونَ مَعَ ٱللَّهِ إِلَٰهًا ءَاخَرَۚ فَسَوۡفَ يَعۡلَمُونَ ٩٦ |
| 97 వారి మాటల వల్ల నీకు మనస్తాపం కలుగుతుందన్న సంగతి మాకు బాగా తెలుసు. | వ లకద్ నఅ్‌లము అన్నక యదీకు స్వద్‌రుక బిమా యకులూన్ (97) | وَلَقَدۡ نَعۡلَمُ أَنَّكَ يَضِيقُ صَدۡرُكَ بِمَا يَقُولُونَ ٩٧ |
| 98 అందుకే నీ ప్రభువు పవిత్రతను కొనియాడు. ఆయన్ని స్తుతిస్తూ ఉండు. సాష్టాంగ పడే వారిలో చేరిపో. | ఫ సబ్బిహ్ బి హమ్‌ది రబ్బిక వ కుమ్ మిన స్సాజిదీన్ (98) | فَسَبِّحۡ بِحَمۡدِ رَبِّكَ وَكُن مِّنَ ٱلسَّٰجِدِينَ ٩٨ |
| 99 నిశ్చయమైనది (అనగా మరణం) వచ్చేవరకూ నీ ప్రభువును ఆరాధిస్తూ ఉండు. | వఅ్‌బుద్ రబ్బక హత్తా యఅ్‌తియకల్ యకీన్ (99) | وَٱعۡبُدۡ رَبَّكَ حَتَّىٰ يَأۡتِيَكَ ٱلۡيَقِينُ ٩٩ |

https://teluguislam.net/quran/



ح / హ — పచ్చి మిరపకాయ  తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

ق / క — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ / ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف / ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

## 16. అన్ నహ్ల్ | 16. అన్ నహ్ల్ సూరా | 16 سورة النحل مكية

| 16. అన్ నహ్ల్ | 16. అన్ నహ్ల్ సూరా | 16 سورة النحل مكية |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ۝ |
| 1 అల్లాహ్ ఆజ్ఞ వచ్చేసింది. కనుక దానికోసం తొందరపెట్టకండి. ఆయన పరమ పవిత్రుడు. వీరు కల్పించే భాగస్వామ్యాల నుండి ఆయన పవిత్రుడు, ఉన్నతుడు. | అతా అమ్రుల్లాహి ఫలా తస్తఅ్ జిలూహ్. సుబ్హానహూ వ తఆలా అమ్మా యుష్రికూన్ (1) | اَتٰۤى اَمْرُ اللّٰهِ فَلَا تَسْتَعْجِلُوْهُ ؕ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝١ |
| 2 "నేను తప్ప వేరే ఆరాధ్య దైవం లేడు. కనుక మీరు నాకు భయపడండి" అని ప్రజలను హెచ్చరించటానికి, ఆయనే దూతలకు తన 'వహీ'ని[1] ఇచ్చి, తన ఆదేశానుసారం దాన్ని తన దాసులలో తాను కోరినవారిపై[2] అవతరింపజేస్తాడు- | యునజ్జిలుల్ మలాఇకత బిర్రూహి మిన్ అమ్రిహీ అలా మయ్ఁ యషాఉ మిన్ ఇబాదిహీ అన్ అన్జిరూ అన్నహూ లా ఇలాహ ఇల్లా అన ఫత్తకూన్ (2) | يُنَزِّلُ الْمَلٰٓئِكَةَ بِالرُّوْحِ مِنْ اَمْرِهٖ عَلٰى مَنْ يَّشَآءُ مِنْ عِبَادِهٖۤ اَنْ اَنْذِرُوْۤا اَنَّهٗ لَاۤ اِلٰهَ اِلَّاۤ اَنَا فَاتَّقُوْنِ ۝٢ |
| 3 ఆయన ఆకాశాలను, భూమిని సత్యబద్ధంగా సృష్టించాడు. వారు కల్పించే భాగస్వామ్యాలకు (షిర్కుకు) ఆయన అతీతుడు, ఉన్నతుడు. | ఖలకస్ సమావాతి వల్ అర్ద్వ బిల్ హక్కి తఆలా అమ్మా యుష్రికూన్ (3) | خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ بِالْحَقِّ ؕ تَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ۝٣ |
| 4 ఆయన మనిషిని వీర్యపు బొట్టుతో సృష్టించాడు. కాని వాడు పచ్చి తగవులమారిగా తయారయ్యాడు. | ఖలకల్ ఇన్ఁసాన మిన్ నుత్ఫతిన్ ఫ ఇజా హువ ఖసీముమ్ ముబీన్ (4) | خَلَقَ الْاِنْسَانَ مِنْ نُّطْفَةٍ فَاِذَا هُوَ خَصِيْمٌ مُّبِيْنٌ ۝٤ |

1. *ఈ ఆయతులో 'రూహ్' అంటే వహీ (దైవ వాణి) అని భావం. ఉదాహరణకు మరో ఆయతును కూడా చూడండి: "(ఓ ప్రవక్తా!) ఇదే విధంగా మేము నీ వైపు మా ఆజ్ఞతో సందేశాన్ని పంపాము. ఇంతకు ముందు నీకు గ్రంథం అంటే ఏమిటో, విశ్వాసం అంటే ఏమిటో తెలీదు." (షూరా – 52) (2వ ఆయతు)*
2. *'తాను కోరిన దాసులు' అంటే ప్రవక్తలన్నమాట. "తన సందేశాన్ని ఎవరికి పంపాలో అల్లాహ్‌కు బాగా తెలుసు" (అల్ అన్ఆమ్-124). "ఆయన తన దాసులలో తాను కోరిన వారిపై తన ఆదేశానుసారం వహీని అవతరింపజేస్తాడు" (మోమిన్-15).*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **5** ఆయనే పశువులను సృష్టించాడు. వాటిలో మీ కొరకు వేడినిచ్చే దుస్తులు, ఇతరత్రా ఎన్నో ప్రయోజనాలున్నాయి. మరికొన్ని (పశువులు) మీకు ఆహారంగా కూడా ఉపయోగపడతాయి. | వల్ అన్ఆమ ఖలకహా లకుమ్ ఫీహా దిఫ్ఉవ్ వ మనాఫిఉ వ మిన్హా తఅ్కులూన్ (5) | وَالْاَنْعَامَ خَلَقَهَا ۚ لَكُمْ فِيْهَا دِفْءٌ وَّمَنَافِعُ وَمِنْهَا تَاْكُلُوْنَ ﴿٥﴾ |
| **6** మీరు వాటిని మేపుకుని రావటంలోనూ, మేపటానికి తోలుకుపోవటంలోనూ అందం (కళ) ఉట్టిపడుతూ ఉంటుంది. | వ లకుమ్ ఫీహా జమాలున్ హీన తురీహూన వ హీన తస్రహూన్ (6) | وَلَكُمْ فِيْهَا جَمَالٌ حِيْنَ تُرِيْحُوْنَ وَحِيْنَ تَسْرَحُوْنَ ﴿٦﴾ |
| **7** మీరెంతో ప్రయాసపడితేగాని చేరుకోలేని ప్రదేశాలకు అవి మీ బరువులను మోసుకునిపోతాయి. నిశ్చయంగా మీ ప్రభువు వాత్సల్యం కలవాడు, దయామయుడు. | వ తహ్మిలు అత్సకాలకుమ్ ఇలా బలదిల్ లమ్ తకూనూ బాలిగీహి ఇల్లా బి షిక్కిల్ అన్ఫుస్. ఇన్న రబ్బకుమ్ ల రఊఫుర్ రహీమ్ (7) | وَتَحْمِلُ اَثْقَالَكُمْ اِلٰى بَلَدٍ لَّمْ تَكُوْنُوْا بٰلِغِيْهِ اِلَّا بِشِقِّ الْاَنْفُسِ ۗ اِنَّ رَبَّكُمْ لَرَءُوْفٌ رَّحِيْمٌ ﴿٧﴾ |
| **8** మీరు స్వారీ చేయటానికీ, మీకు శోభాయమానంగా ఉండటానికి ఆయన గుర్రాలనూ, కంచర గాడిదలనూ, గాడిదలనూ సృష్టించాడు. మీకు తెలియని ఇంకా ఎన్నో వస్తువులను[3] ఆయన సృష్టిస్తూ ఉంటాడు. | వల్ ఖైల వల్ బిగాల వల్ హమీర లి తర్కబూహా వ జీనహ్. వ యఖ్లుకు మాలా తఅ్లమూన్ (8) | وَّالْخَيْلَ وَالْبِغَالَ وَالْحَمِيْرَ لِتَرْكَبُوْهَا وَزِيْنَةً ۗ وَيَخْلُقُ مَا لَا تَعْلَمُوْنَ ﴿٨﴾ |
| **9** సన్మార్గంచూపే బాధ్యత అల్లాహ్‌పై ఉంది. కొన్ని వక్ర మార్గాలు కూడా ఉన్నాయి. ఆయన గనక తలచుకుంటే మీ అందరినీ, సన్మార్గాన నడిపించేవాడే. | వ అలల్లాహి కస్వ్దుస్ సబీలి వ మిన్హా జాఇర్. వలవ్ షాఅ ల హదాకుమ్ అజ్మఈన్ (9) | وَعَلَى اللّٰهِ قَصْدُ السَّبِيْلِ وَمِنْهَا جَآئِرٌ ۗ وَلَوْ شَآءَ لَهَدٰىكُمْ اَجْمَعِيْنَ ﴿٩﴾ |

3. భూమి లోపలి భాగంలోనూ, సముద్రాలలోనూ, కటిక ఎడారి ప్రదేశాలలోనూ, కారడవులలోనూ అల్లాహ్ ఎన్నో ప్రాణులను సృష్టిస్తూ ఉంటాడు. వాటి జ్ఞానం అల్లాహ్‌కు తప్ప వేరెవరికీ తెలీదు. దైవప్రసాదితమైన తెలివితేటలను, మేధను ఉపయోగించి మనిషి చేసే కొంగ్రొత్త ఆవిష్కరణలు కూడా ఇందులోకి వస్తాయి. ఉదాహరణకు : బస్సు, రైలుబండి, ఓడ, విమానం, రాకెట్టు మొదలగునవి. భవిష్యత్తులో ఆవిష్కరించబడే వస్తువులు కూడా ఇందులో భాగమే.

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ్ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అఘూc...అఘూc... అన్నట్లు; గటర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **10** ఆయనే మీ కోసం ఆకాశం నుంచి నీళ్ళను కురిపిస్తున్నాడు. దాన్ని మీరూ త్రాగుతారు. దాని వల్ల మొలకెత్తిన పచ్చికను (వృక్షాలను) మీ పశువులకు కూడా మేపుతారు. | హువల్లజీ అన్(జల మిన స్సమాఇ మాఅ ల్లకుమ్ మిన్హు షరాబువ్ వ మిన్హు షజరున్( ఫీహి తుసీమూన్ (10) | هُوَ الَّذِيْٓ اَنْزَلَ مِنَ السَّمَآءِ مَآءً لَّكُمْ مِّنْهُ شَرَابٌ وَّمِنْهُ شَجَرٌ فِيْهِ تُسِيْمُوْنَ ⑩ |
| **11** దాంతోనే (ఆ నీటితోనే) ఆయన మీ కోసం పొలాలను పండిస్తాడు. జైతూను (ఆలివ్), ఖర్జూరం, ద్రాక్ష మరియు అన్ని రకాల పండ్లను పండిస్తాడు. నిశ్చయంగా చింతన చేసేవారి కోసం ఇందులో గొప్ప సూచన ఉంది. | యుమ్బితు లకుమ్ బిహి జ్జర్అ వజ్జైతూన వన్నఖీల వల్ అఅ్నాబ వ మిన్( కుల్లి స్సమరాత్. ఇన్న ఫీ జాలిక ల ఆయతల్ లి కౌమి( యతఫక్కరూన్ (11) | يُنْۢبِتُ لَكُمْ بِهِ الزَّرْعَ وَالزَّيْتُوْنَ وَالنَّخِيْلَ وَالْاَعْنَابَ وَمِنْ كُلِّ الثَّمَرٰتِ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ⑪ |
| **12** ఆయనే మీ కోసం రేయింబవళ్ళనూ, సూర్యచంద్రులను నియంత్రణలో పెట్టాడు. నక్షత్రాలు కూడా ఆయన ఆజ్ఞకు కట్టుబడిఉన్నాయి. బుద్ధిమంతుల కోసం ఇందులో ఎన్నో నిదర్శనాలున్నాయి. | వ సఖ్ఖర లకుముల్ లైల వ న్నహార వష్షమ్స వల్ కమర వ న్నుజూము ముసఖ్ఖరాతుమ్ బి అమ్రిహీ ఇన్న ఫీ జాలిక ల ఆయాతిల్ లి కవ్మియ్( యఅ్కిలూన్ (12) | وَسَخَّرَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ ۙ وَالشَّمْسَ وَالْقَمَرَ ؕ وَالنُّجُوْمُ مُسَخَّرٰتٌۢ بِاَمْرِهٖ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّعْقِلُوْنَ ۙ⑫ |
| **13** ఇంకా రంగురంగుల వస్తువులెన్నింటినో ఆయన మీకోసం భూమిలో సృష్టించాడు. నిస్సందేహంగా గుణపాఠం గ్రహించే వారి కోసం ఇందులో చాలా పెద్ద సూచన ఉంది. | వ మా జరఅ లకుమ్ ఫిల్ అర్ద్వి ముఖ్తలిఫన్ అల్వానుహూ. ఇన్న ఫీ జాలిక ల ఆయతల్ లి కౌమియ్( యజ్జక్కరూన్ (13) | وَمَا ذَرَاَ لَكُمْ فِي الْاَرْضِ مُخْتَلِفًا اَلْوَانُهٗ ؕ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيَةً لِّقَوْمٍ يَّذَّكَّرُوْنَ ⑬ |
| **14** ఆయనే సముద్రాన్ని మీకు వశపరిచాడు – మీరు అందులో నుంచి (తీయబడిన) తాజా మాంసాన్ని తినటానికీ, మీరు తొడిగే ఆభరణా | వ హువల్లజీ సఖ్ఖరల్ బహ్ర లి తఅ్కులూ మిన్హు లహ్మన్( త్వరియ్యవ్ వ తస్తఖ్రిజూ | وَهُوَ الَّذِيْ سَخَّرَ الْبَحْرَ لِتَاْكُلُوْا مِنْهُ لَحْمًا طَرِيًّا وَّتَسْتَخْرِجُوْا مِنْهُ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా స్పష్టంగా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| లను అందులో నుంచి వెలికితీయటానికీ. నీవు చూస్తావు! ఓడలు అందులో నీటిని చీల్చుకుంటూ పోతుంటాయి. మీరు ఆయన అనుగ్రహాన్ని అన్వేషించటానికి, కృతజ్ఞతాపూర్వకంగా మసలుకోవటానికి (ఈ ఏర్పాటు చేయబడింది). | మిన్‌హు హిల్‌యతన్ తల్‌బసూనహా. వ తరల్ ఫుల్‌క మవాఖిర ఫీహి వలి తబ్‌తగూ మిన్ ఫద్లిహీ వ లఅల్లకుమ్ తష్కురూన్ (14) | حِلْيَةً تَلْبَسُونَهَا ۚ وَتَرَى الْفُلْكَ مَوَاخِرَ فِيهِ وَلِتَبْتَغُوا مِنْ فَضْلِهِ وَلَعَلَّكُمْ تَشْكُرُونَ ⑭ |
| 15 భూమి మిమ్మల్ని తీసుకుని కంపించకుండా ఉండటానికి ఆయన పర్వతాలను అందులో పాతిపెట్టాడు. మీరు మీ గమ్యాలను చేరుకోవటానికి ఆయన నదులను, త్రోవలను కూడా సృష్టించాడు. | వ అల్‌కా ఫిల్ అర్ద్వి రవాసియ అన్ తమీద బికుమ్ వ అన్‌హారన్ వ సుబులల్ లఅల్లకుమ్ తహ్‌తదూన్ (15) | وَأَلْقَىٰ فِي الْأَرْضِ رَوَاسِيَ أَنْ تَمِيدَ بِكُمْ وَأَنْهَارًا وَسُبُلًا لَعَلَّكُمْ تَهْتَدُونَ ⑮ |
| 16 ఇంకా ఎన్నో సూచనలను నిర్ణయించి పెట్టాడు. నక్షత్రాల ద్వారా కూడా జనులు మార్గాలను కనుగొంటారు. | వ అలామాత్. వబి న్నజ్‌మి హుమ్ యహ్‌తదూన్ (16) | وَعَلَامَاتٍ ۚ وَبِالنَّجْمِ هُمْ يَهْتَدُونَ ⑯ |
| 17 ఏమిటీ, (సర్వాన్నీ) సృష్టించేవాడూ – ఏమీ సృష్టించలేనివాడు ఇద్దరూ ఒకటేనా? మీరు బొత్తిగా ఆలోచించరా? | అఫ మయ్ యఖ్‌లుకు కమల్లా యఖ్‌లుక్ అఫలా తజ క్కరూన్ (17) | أَفَمَنْ يَخْلُقُ كَمَنْ لَا يَخْلُقُ ۗ أَفَلَا تَذَكَّرُونَ ⑰ |
| 18 ఒకవేళ మీరు అల్లాహ్ అనుగ్రహాలను లెక్కించదలిస్తే లెక్కించలేరు. నిశ్చయంగా అల్లాహ్ అమితంగా క్షమించేవాడు, అపారంగా కనికరించేవాడు. | వ ఇన్ తఉద్దూ నిఅ్‌మతల్లాహి లా తుహ్‌స్వూహా. ఇన్నల్లాహ లగఫూరుర్ రహీమ్ (18) | وَإِنْ تَعُدُّوا نِعْمَةَ اللَّهِ لَا تُحْصُوهَا ۗ إِنَّ اللَّهَ لَغَفُورٌ رَحِيمٌ ⑱ |
| 19 మీరు గోప్యంగా ఉంచేదీ, బహిర్గతం చేసేదీ – అంతా అల్లాహ్‌కు తెలుసు. | వల్లాహు యఅ్‌లము మా తుసిర్రూన వమా తుఅ్‌లినూన్ (19) | وَاللَّهُ يَعْلَمُ مَا تُسِرُّونَ وَمَا تُعْلِنُونَ ⑲ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **20** అల్లాహ్‌ను వదలి వాళ్లు పిలుస్తున్నవారు ఏ వస్తువునూ సృష్టించలేరు. పైగా వారు స్వయంగా సృష్టించబడినవారు. | వల్లజీన యద్ఊన మిన్‌దూనిల్లాహి లా యఖ్‌లుకూన షైఅవ్ వ హుమ్ యుఖ్‌లకూన్ (20) | وَالَّذِينَ يَدْعُونَ مِن دُونِ اللَّهِ لَا يَخْلُقُونَ شَيْئًا وَهُمْ يُخْلَقُونَ ﴿٢٠﴾ |
| **21** వారు నిర్జీవులేగాని సజీవులు కారు. తాము ఎప్పుడు (బ్రతికించి) లేపబడతారో కూడా వారికి తెలీదు. | అమ్‌వాతున్ గైరు అహ్‌యాఇన్ వమా యష్ఉరూన అయ్యాన యుబ్అసూన్(21) | أَمْوَاتٌ غَيْرُ أَحْيَاءٍ ۖ وَمَا يَشْعُرُونَ أَيَّانَ يُبْعَثُونَ ﴿٢١﴾ |
| **22** మీరందరి ఆరాధ్య దైవం అల్లాహ్ ఒక్కడే. అయితే పరలోకం పట్ల నమ్మకం లేనివారి హృదయాలు ఈ విషయాన్ని తిరస్కరిస్తున్నాయి. వారు స్వయంగా అహంకారంతో విర్రవీగుతున్నారు. | ఇలాహుకుమ్ ఇలాహువ్ వాహిదున్ ఫల్లజీన లా యుఅమినూన బిల్ ఆఖిరతి ఖులూబుహుమ్ మున్‌కిరతువ్ వహుమ్ ముస్తక్‌బిరూన్ (22) | إِلَٰهُكُمْ إِلَٰهٌ وَاحِدٌ ۚ فَالَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ قُلُوبُهُم مُّنكِرَةٌ وَهُم مُّسْتَكْبِرُونَ ﴿٢٢﴾ |
| **23** నిశ్చయంగా అల్లాహ్‌కు వారు దాచేది, బహిర్గతం చేసేది – అంతా తెలుసు. గర్విష్టులను ఆయన ఏ మాత్రం ఇష్టపడడు. | లా జరమ అన్నల్లాహ యఅలము మా యుసిర్రూన వమా యుఅలినూన్. ఇన్నహూ లా యుహిబ్బుల్ ముస్తక్‌బిరీన్ (23) | لَا جَرَمَ أَنَّ اللَّهَ يَعْلَمُ مَا يُسِرُّونَ وَمَا يُعْلِنُونَ ۚ إِنَّهُ لَا يُحِبُّ الْمُسْتَكْبِرِينَ ﴿٢٣﴾ |
| **24** "ఇంతకీ మీ ప్రభువు ఏం అవతరింపజేశాడ"ని వారిని అడిగినప్పుడు, "పాతకాలపు కట్టుకథలు" అని చెబుతారు. | వ ఇజా కీల లహుమ్ మాజా అన్‌జల రబ్బుకుమ్. ఖాలూ అసాతీరుల్ అవ్వలీన్ (24) | وَإِذَا قِيلَ لَهُم مَّاذَا أَنزَلَ رَبُّكُمْ ۙ قَالُوا أَسَاطِيرُ الْأَوَّلِينَ ﴿٢٤﴾ |
| **25** పర్యవసానంగా ప్రళయదినాన వారు తమ (పాప) భారమంతటినీ మోయటంతోపాటు, అజ్ఞానంతో తాము పెడదారి పట్టించిన వారి బరువును మోయటంలో కూడా భాగస్థులవుతారు. చూడండి! ఎంత చెడ్డ బరువును వారు తమ నెత్తిపై వేసుకుంటున్నారో! | లి యహ్‌మిలూ అవ్‌జారహుమ్ కామిలతయ్ యౌమల్ ఖియామతి వ మిన్ అవ్‌జారి ల్లజీన యుదిల్లూనహుమ్ బి గైరి ఇల్‌మిన్ అలా సాఅ మా యజిరూన్ (25) | لِيَحْمِلُوا أَوْزَارَهُمْ كَامِلَةً يَوْمَ الْقِيَامَةِ ۙ وَمِنْ أَوْزَارِ الَّذِينَ يُضِلُّونَهُم بِغَيْرِ عِلْمٍ ۗ أَلَا سَاءَ مَا يَزِرُونَ ﴿٢٥﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను 'స్పూన్'లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 26 వీరి పూర్వీకులు కూడా కుట్రలు పన్నారు. (చివరికి) అల్లాహ్ వారి (కుట్రల) కట్టడాలను కూకటి వ్రేళ్లతో పెకలించివేశాడు. వారి (కట్టడాల) కప్పులు వారి (నెత్తి) మీదే పడ్డాయి. వారు ఊహించనైనాలేని చోటు నుంచి వారిపై శిక్ష వచ్చి పడింది. | ఖద్ మకరల్లజీన మిన్ ఖబ్‌లి హిమ్ ఫ అతల్లాహు బున్‌యాన హుమ్ మినల్ ఖవాఇది ఫ ఖర్ర అలైహిముస్ సఖ్ఫు మిన్ ఫవ్‌ఖి హిమ్ వ అతాహుముల్ అజాబు మిన్ హైత్సు లా యష్‌ఉరూన్ (26) | قَدْ مَكَرَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ فَاَتَى اللّٰهُ بُنْيَانَهُمْ مِّنَ الْقَوَاعِدِ فَخَرَّ عَلَيْهِمُ السَّقْفُ مِنْ فَوْقِهِمْ وَاَتٰىهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا يَشْعُرُوْنَ ۝٢٦ |
| 27 మళ్ళీ ప్రళయదినాన కూడా అల్లాహ్ వారిని పరాభవానికి లోను చేస్తాడు. "నా భాగస్వాములు ఏరి? వారి గురించి మీరు జగడమాడే వారు కదా?!" అని వారిని ప్రశ్నిస్తాడు. అప్పుడు జ్ఞానమొసగబడిన వారు చెబుతారు – "ఈ రోజు పరాభవం, కీడు పడేది అవిశ్వాసుల పైనే" అని! | త్సుమ్మ యౌమల్ ఖియామతి యుఖ్‌జీహిమ్ వ యఖూలు ఐన షురకాఇయల్లజీన కున్‌తుమ్ తుషాఖ్ఖూన ఫీహిమ్. ఖాల ల్లజీన ఊతుల్ ఇల్‌మ ఇన్నల్ ఖిజ్‌యల్ యౌమ వ స్సూఅ అలల్ కాఫిరీన్ (27) | ثُمَّ يَوْمَ الْقِيٰمَةِ يُخْزِيْهِمْ وَيَقُوْلُ اَيْنَ شُرَكَآءِيَ الَّذِيْنَ كُنْتُمْ تُشَآقُّوْنَ فِيْهِمْ ؕ قَالَ الَّذِيْنَ اُوْتُوا الْعِلْمَ اِنَّ الْخِزْيَ الْيَوْمَ وَالسُّوْٓءَ عَلَى الْكٰفِرِيْنَ ۝٢٧ |
| 28 వారు తమ ఆత్మలకు తాము అన్యాయం చేసుకుంటూ ఉండగా దైవ దూతలు వారి ప్రాణాలు తీసుకుంటున్నప్పుడు, వెంటనే పూర్తిగా లొంగిపోయి వారు, "మేము ఏ పాపం ఎరుగం" అని అంటారు. "ఎందుకెరుగరు? మీరు ఏమేం చేసేవారో అల్లాహ్‌కు బాగా తెలుసు. | అల్లజీన తతవఫ్ఫాహుముల్ మలాఇకతు జ్వాలిమీ అన్‌ఫుసి హిమ్ ఫ అల్‌ఖవుస్ సలమ మా కున్నా నఅ్‌మలు మిన్ సూఅ్. బలా ఇన్నల్లాహ అలీముమ్ బిమా కున్‌తుమ్ తఅ్‌మలూన్ (28) | الَّذِيْنَ تَتَوَفّٰىهُمُ الْمَلٰٓئِكَةُ ظَالِمِيْٓ اَنْفُسِهِمْ ۠ فَاَلْقَوُا السَّلَمَ مَا كُنَّا نَعْمَلُ مِنْ سُوْٓءٍ ؕ بَلٰٓى اِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِمَا كُنْتُمْ تَعْمَلُوْنَ ۝٢٨ |
| 29 "ఇక మీరు కలకాలం ఉండేందుకు గాను నరకద్వారాలలో ప్రవేశించండి" అని వారితో అనబడుతుంది. గర్విష్ఠుల నివాస స్థానం ఎంత చెడ్డది!?"[4] | ఫద్‌ఖులూ అబ్‌వాబ జహన్నమ ఖాలిదీన ఫీహా. ఫల బిఅ్‌స మత్స్‌వల్ ముతకబ్బిరీన్ (29) | فَادْخُلُوْٓا اَبْوَابَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ؕ فَلَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِيْنَ ۝٢٩ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూc...అగూc... అన్నట్లు; గటర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| 30 "మీ ప్రభువు ఏం అవతరింపజేశాడు?" అని దైవభీతిపరులను అడిగినప్పుడు "మేలైన దాన్నే (అవతరింపజేశాడు)" అని వారు చెబుతారు. మేలు చేసిన వారికి ఈ ప్రపంచంలో మేలు చేకూరుతుంది. ఇక పరలోక నిలయమైతే మరింత మేలైనది. దైవభీతిపరులకు లభించే ఈ నిలయం ఎంత చక్కనిది! | వ కీల లిల్లజీన త్తకవ్ మాజా అన్‌జల రబ్బుకుమ్. కాలూ ఖైరా. లిల్లజీన అహ్‌సనూ ఫీ హాజిహి ద్దున్‌యా హసనహ్. వ ల దారుల్ ఆఖిరతి ఖైరున్ వల నిఅ్‌మ దారుల్ ముత్తకీన్ (30) | وَقِيلَ لِلَّذِينَ اتَّقَوْا مَاذَا أَنزَلَ رَبُّكُمْ ۚ قَالُوا خَيْرًا ۗ لِّلَّذِينَ أَحْسَنُوا فِي هَٰذِهِ الدُّنْيَا حَسَنَةٌ ۚ وَلَدَارُ الْآخِرَةِ خَيْرٌ ۚ وَلَنِعْمَ دَارُ الْمُتَّقِينَ ﴿٣٠﴾ |
| 31 కలకాలం ఉండే స్వర్గవనాలలో వారు ప్రవేశిస్తారు. వాటిక్రింద సెలయేళ్లు ప్రవహిస్తూ ఉంటాయి. అక్కడవారు కోరినదల్లా వారికోసం ఉంటుంది. భయభక్తులు కలవారికి అల్లాహ్ ఇలాంటి ప్రతిఫలాన్నే ప్రసాదిస్తాడు మరి. | జన్నాతు అద్నియ్ఁ యద్‌ఖులూనహా తజ్‌రీ మిన్ఁ తహ్‌తిహల్ అన్‌హారు లహుమ్ ఫీహా మా యషాఊన్. కజాలిక యజ్‌జి ల్లాహుల్ ముత్తకీన్ (31) | جَنَّاتُ عَدْنٍ يَدْخُلُونَهَا تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ ۖ لَهُمْ فِيهَا مَا يَشَاءُونَ ۚ كَذَٰلِكَ يَجْزِي اللَّهُ الْمُتَّقِينَ ﴿٣١﴾ |
| 32 వారు పవిత్రులుగా ఉన్న స్థితిలో దైవదూతలు వారి ప్రాణాలు స్వాధీనం చేసుకుంటూ, "మీకు శాంతి కల్గుగాక! మీరు చేసుకున్న సత్కర్మల ఫలితంగా స్వర్గంలో ప్రవేశించండి" అని అంటారు. | అల్లజీన తతవప్ఫాహుముల్ మలాఇకతు త్వయ్యిబీన యకూలూన సలామున్ అలైకుముద్ ఖులుల్ జన్నత బిమా కున్ఁతుమ్ తఅ్‌మలూన్ (32) | الَّذِينَ تَتَوَفَّاهُمُ الْمَلَائِكَةُ طَيِّبِينَ ۙ يَقُولُونَ سَلَامٌ عَلَيْكُمُ ۙ ادْخُلُوا الْجَنَّةَ بِمَا كُنتُمْ تَعْمَلُونَ ﴿٣٢﴾ |
| 33 ఏమిటీ, తమ వద్దకు దైవదూతలు రావాలనో లేక నీ ప్రభువు ఉత్తర్వు రావాలనో వీళ్ళు ఎదురు | హల్ యన్ఁజ్యురూన ఇల్లా అన్ఁ తఅ్‌తియహుముల్ మలాఇకతు అవ్ యఅ్‌తియ | هَلْ يَنظُرُونَ إِلَّا أَن تَأْتِيَهُمُ الْمَلَائِكَةُ أَوْ يَأْتِيَ أَمْرُ رَبِّكَ ۚ |

4. ఇమామ్ ఇబ్నె కసీర్ (రహ్మ.లై) ఇలా అంటున్నారు: *"వారు మరణించిన తక్షణమే వారి ఆత్మలు నరకానికి వెళ్ళిపోతాయి. వారి దేహాలు మాత్రం సమాధుల్లో ఉంటాయి. అల్లాహ్ తన సంపూర్ణ శక్తితో వారి శరీరాలకూ-ఆత్మలకూ మధ్య ఒకింత సంబంధాన్ని సృష్టించి వారిని సమాధి శిక్షకు లోనుచేస్తూ ఉంటాడు (ఉదయం, సాయంత్రం వారికి అగ్ని సమర్పించబడుతుంది) ప్రళయం సంభవించగానే వారి ఆత్మలు వారి శరీరాల్లోకి వచ్చి చేర్తాయి. అప్పుడు వారు శాశ్వత ప్రాతిపదికపై నరకంలోకి ప్రవేశింపజేయబడతారు. (29వ ఆయతు)*

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| చూస్తున్నారా? వీరి పూర్వీకులు కూడా అలాగే చేశారు. అల్లాహ్ వారికి ఎలాంటి అన్యాయమూ చేయలేదు. వారంతట వారే తమ స్వయానికిఅన్యాయం చేసుకున్నారు. | అమ్‌రు రబ్బిక్. కజాలిక ఫఅలల్లజీన మిన్ కబ్‌లిహిమ్. వమా జ్వలమహుముల్లాహు వలాకిన్ కానూ అన్‌ఫుసహుమ్ యజ్వ్‌లిమూన్ (33) | كَذٰلِكَ فَعَلَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۭ وَمَا ظَلَمَهُمُ اللّٰهُ وَلٰكِنْ كَانُوْٓا اَنْفُسَهُمْ يَظْلِمُوْنَ ۝٣٣ |
| 34 కాబట్టి వారి దుష్కర్మల ఫలితాలు వారికి లభించాయి. దేని గురించి వారు నవ్విపోయే వారో అదే వారిని చుట్టుముట్టింది. | ఫ అస్వాబహుమ్ సయ్యిఆతు మా అమిలూ వ హాక బిహిమ్ మాకానూ బిహీ యస్‌తహ్‌జిఊన్ (34) | فَاَصَابَهُمْ سَيِّاٰتُ مَا عَمِلُوْا وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ۝٣٤ |
| 35 ముష్రిక్కులు ఇలా అన్నారు: "అల్లాహ్ గనక తలచుకుని ఉంటే మేమూ, మా తాత ముత్తాతలూ ఆయన్ని తప్ప ఇంకొకరెవరినీ ఆరాధించేవాళ్ళం కాము. ఆయన ఉత్తర్వు లేకుండా ఏ వస్తువునూ నిషేధించే వాళ్ళంకాము." వీరి పూర్వీకులు చేసింది కూడా అదే. కనుక ప్రవక్తల బాధ్యత సందేశాన్ని స్పష్టంగా అందజేయటం తప్ప మరొకటి కాదు. | వ కాలల్ ల్లజీన అష్‌రకూ లవ్‌షా అల్లాహు మా అబద్‌నా మిన్‌దూనిహీ మిన్‌షైఇన్ నహ్ను వలా ఆబాఉనా వలా హర్రమ్‌నా మిన్‌దూనిహీ మిన్‌షైత్. కజాలిక ఫఅలల్లజీన మిన్ కబ్‌లిహిమ్. ఫ హల్ అలర్రుసులి ఇల్లల్ బలాగుల్ ముబీన్ (35) | وَقَالَ الَّذِيْنَ اَشْرَكُوْا لَوْ شَاۗءَ اللّٰهُ مَا عَبَدْنَا مِنْ دُوْنِهٖ مِنْ شَيْءٍ نَّحْنُ وَلَآ اٰبَاۗؤُنَا وَلَا حَرَّمْنَا مِنْ دُوْنِهٖ مِنْ شَيْءٍ ۭ كَذٰلِكَ فَعَلَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۚ فَهَلْ عَلَي الرُّسُلِ اِلَّا الْبَلٰغُ الْمُبِيْنُ ۝٣٥ |
| 36 మేము ప్రతి సముదాయం లోనూ ప్రవక్తను ప్రభవింపజేశాము. అతని ద్వారా (ప్రజలారా!) "అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించండి. ఆయనతప్ప ఇతరత్రా మిథ్యా దైవాలకు దూరంగా ఉండండి" అని బోధపరచాము. ఆ తరువాత అల్లాహ్ కొందరికి సన్మార్గం చూపాడు. మరికొందరిపై అపమార్గం రూఢీ అయిపోయింది. ధిక్కరించినవారికి | వ లకద్ బఅత్‌నా ఫీ కుల్లి ఉమ్మతిర్ రసూలన్ అనిఅ్‌బుదుల్లాహ వజ్‌తనిబుత్ త్వాగూత్ ఫ మిన్‌హుమ్ మన్ హదల్లాహు వ మిన్‌హుమ్ మన్ హక్కత్ అలైహి ద్దలాలహ్. ఫ సీరూ ఫిల్ అర్‌ద్వి ఫన్‌జ్వురూ కైఫ | وَلَقَدْ بَعَثْنَا فِيْ كُلِّ اُمَّةٍ رَّسُوْلًا اَنِ اعْبُدُوا اللّٰهَ وَاجْتَنِبُوا الطَّاغُوْتَ ۚ فَمِنْهُمْ مَّنْ هَدَى اللّٰهُ وَمِنْهُمْ مَّنْ حَقَّتْ عَلَيْهِ الضَّلٰلَةُ ۭ فَسِيْرُوْا فِي الْاَرْضِ فَانْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الْمُكَذِّبِيْنَ ۝٣٦ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ ఖ 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఢ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ గ ఒట్టి 'గ' అని కాదు. పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| పట్టిన గతేమిటో మీరు స్వయంగా భువిలో తిరిగి చూడండి. | కాన ఆకిబతుల్ ముకజ్జిబీన్ (36) | |
| 37 (ఓ ప్రవక్తా!) నువ్వు వారిని సన్మార్గానికి తీసుకురావాలని తీవ్రంగా కోరుకున్నప్పటికీ, అల్లాహ్ తాను అపమార్గాన వదిలేసిన వారికి సన్మార్గం చూపడు. వారిని ఆదుకునే వారు కూడా ఎవరూ ఉండరు. | ఇన్ తహ్రిస్ అలా హుదాహుమ్ ఫ ఇన్నల్లాహ లా యహ్దీ మయ్ యుద్విల్లు వమా లహుమ్ మిన్ నాస్విరీన్ (37) | إِن تَحْرِصْ عَلَىٰ هُدَاهُمْ فَإِنَّ اللَّهَ لَا يَهْدِي مَن يُضِلُّ ۖ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ﴿٣٧﴾ |
| 38 "చనిపోయిన వారిని అల్లాహ్ తిరిగి లేపడు" అని వారు అల్లాహ్‌పై గట్టిగా ప్రమాణాలు చేసి మరీ చెబుతారు. ఎందుకు లేపడు? (తప్పకుండా మళ్లీ బ్రతికించి లేపుతాడు) ఇది ఆయన వాగ్దానం – దాన్ని నెరవేర్చటాన్ని ఆయన విధిగా చేసుకున్నాడు. కాని చాలామందికి ఈ విషయం తెలియదు. | వ అక్సమూ బిల్లాహి జహ్ద ఐమానిహిమ్ లా యబ్అసు ల్లాహు మయ్ యమూత్. బలా వఅ్దన్ అలైహి హఖ్ఖవ్ వలాకిన్న అక్సరన్నాసి లా యఅ్లమూన్ (38) | وَأَقْسَمُوا بِاللَّهِ جَهْدَ أَيْمَانِهِمْ ۙ لَا يَبْعَثُ اللَّهُ مَن يَمُوتُ ۚ بَلَىٰ وَعْدًا عَلَيْهِ حَقًّا وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٣٨﴾ |
| 39 వారు విభేదించుకునే విషయాన్ని అల్లాహ్ వారికి స్పష్టంగా తెలియజేయటానికి, తాము అబద్ధాలకోరులం అని అవిశ్వాసులు స్వయంగా తెలుసుకోవటానికి (వారిని తిరిగి బ్రతికించటం జరుగుతుంది). | లి యుబయ్యిన లహుముల్లజీ యఖ్తలిఫూన ఫీహి వలి యఅ్ లమల్లజీన కఫరూ అన్నహుమ్ కానూ కాజిబీన్ (39) | لِيُبَيِّنَ لَهُمُ الَّذِي يَخْتَلِفُونَ فِيهِ وَلِيَعْلَمَ الَّذِينَ كَفَرُوا أَنَّهُمْ كَانُوا كَاذِبِينَ ﴿٣٩﴾ |
| 40 మేము దేన్నయినా చేయాలని సంకల్పించుకున్నప్పుడు 'అయిపో' అని అంటే చాలు, అది అయిపోతుంది. | ఇన్నమా ఖౌలునా లి షైఇన్ ఇజా అరద్నాహు అన్ నఖూల లహూ కున్ ఫ యకూన్ (40) | إِنَّمَا قَوْلُنَا لِشَيْءٍ إِذَا أَرَدْنَاهُ أَن نَّقُولَ لَهُ كُن فَيَكُونُ ﴿٤٠﴾ |

https://teluguislam.net/quran/



| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
|---|---|---|---|
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **41** దౌర్జన్యానికి గురైన తరువాత దైవమార్గంలో (ఇల్లూ వాకిలిని వదలి) వలసపోయిన వారికి మేము ప్రపంచంలోనూ ఉత్తమ నివాసాన్ని కల్పిస్తాము. ఇక పరలోకంలో లభించే పుణ్యఫలమైతే మరింత గొప్పది. ఈ విషయాన్ని జనులు తెలుసుకుంటే ఎంత బావుండు! | **వల్లజీన హాజరూ ఫిల్లాహి మిమ్ బత్ది మా జ్వులిమూ ల నుబవ్విఅన్నహుమ్ ఫిద్దున్యా హసనహ్. వల అజ్‌రుల్ ఆఖిరతి అక్‌బర్. లవ్ కానూ యత్‌లమూన్ (41)** | وَالَّذِيۡنَ هَاجَرُوۡا فِى اللّٰهِ مِنۡۢ بَعۡدِ مَا ظُلِمُوۡا لَـنُبَوِّئَنَّهُمۡ فِى الدُّنۡيَا حَسَنَةً‌ ؕ وَلَاَجۡرُ الۡاٰخِرَةِ اَكۡبَرُ‌ۘ لَوۡ كَانُوۡا يَعۡلَمُوۡنَۙ ﴿٤١﴾ |
| **42** వారు సహన స్థయిర్యాలను ప్రదర్శిస్తూ, (సతతం) తమ పరిపోషకుణ్ణే నమ్ముకుని ఉండేవారు. | **అల్లజీన స్వబరూ వ అలా రబ్బిహిమ్ యతవక్కలూన్ (42)** | الَّذِيۡنَ صَبَرُوۡا وَعَلٰى رَبِّهِمۡ يَتَوَكَّلُوۡنَ ﴿٤٢﴾ |
| **43** (ఓ ప్రవక్తా!) నీకు పూర్వం కూడా మేము పురుషులనే (ప్రవక్తలుగా నియమించి) పంపాము. వారి వద్దకు మా వహీని పంపేవారము. ఒకవేళ మీకు తెలియకపోతే (గ్రంథ) జ్ఞానం గల వారిని అడిగి తెలుసుకోండి. | **వమా అర్‌సల్‌నా మిన్ కబ్లిక ఇల్లా రిజాలన్ నూహీ ఇలైహిమ్ ఫస్అలూ అహ్లజ్జిక్‌రి ఇన్ కున్‌తుమ్ లా తత్‌లమూన్ (43)** | وَمَاۤ اَرۡسَلۡنَا مِنۡ قَبۡلِكَ اِلَّا رِجَالًا نُّوۡحِىۡۤ اِلَيۡهِمۡ‌ فَسۡـَٔلُوۡۤا اَهۡلَ الذِّكۡرِ اِنۡ كُنۡتُمۡ لَا تَعۡلَمُوۡنَۙ ﴿٤٣﴾ |
| **44** (మేము వారిని) స్పష్టమైన నిదర్శనాలతోనూ, గ్రంథాలతోనూ (పంపి ఉన్నాము. అలాగే) ప్రజల వద్దకు పంపబడిన దానిని నువ్వు వారికి స్పష్టంగా విడమరచి చెప్పేందుకు, తద్వారా వారు యోచన చేసేందుకుగాను మేము నీపై ఈ జ్ఞాపిక (గ్రంథము)ను అవతరింపజేశాము. | **బిల్ బయ్యినాతి వ జ్జుబుర్. వ అన్‌జల్‌నా ఇలైక జ్జిక్‌ర లితుబయ్యిన లిన్నాసి మా నుజ్జిల ఇలైహిమ్ వ లఅల్లహుమ్ యతఫక్కరూన్ (44)** | بِالۡبَيِّنٰتِ وَالزُّبُرِ‌ؕ وَاَنۡزَلۡنَاۤ اِلَيۡكَ الذِّكۡرَ لِتُبَيِّنَ لِلنَّاسِ مَا نُزِّلَ اِلَيۡهِمۡ وَلَعَلَّهُمۡ يَتَفَكَّرُوۡنَ ﴿٤٤﴾ |
| **45** ఏమిటి నీచాతినీచమైన కుట్రలు పన్నేవారు, అల్లాహ్ తమను | **అఫ అమినల్లజీన మకరుస్ సయ్యిఆతి అయ్ యఖ్సిఫల్లా** | اَفَاَمِنَ الَّذِيۡنَ مَكَرُوا السَّيِّاٰتِ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| నేలలో కూరుకుపోయేలా చేస్తాడని గానీ లేక తాము ఊహించనైనా లేని చోటు నుంచి తమ వైపుకు శిక్ష వచ్చి పడుతుందని గానీ భయపడటం లేదా? | హ బిహిముల్ అర్ద్వ అవ్ యతితియహుముల్ అజాబు మిన్ హైసు లా యష్ఉరూన్ (45) | اَنْ يَّخْسِفَ اللّٰهُ بِهِمُ الْاَرْضَ اَوْ يَاْتِيَهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا يَشْعُرُوْنَ ﴿٤٥﴾ |
| 46 లేదా తాము విహరిస్తుండగా తమను పట్టుకుంటాడనిగానీ– అలా అయితే వారు ఎట్టి పరిస్థితిలోనూ (అల్లాహ్‌ను) నిస్సహాయుణ్ణి చేయ లేరు సుమా! | అవ్ యఅ్ఖుజహుమ్ ఫీ తఖల్లుబిహిమ్ ఫమా హుమ్ బి ముఅ్జిజీన్ (46) | اَوْ يَاْخُذَهُمْ فِيْ تَقَلُّبِهِمْ فَمَا هُمْ بِمُعْجِزِيْنَ ﴿٤٦﴾ |
| 47 లేదా తమను భయాందోళనలకు లోనుచేసి పట్టుకుంటాడని గానీ వారు భయపడటం లేదా? నిశ్చయంగా నీ ప్రభువు అసామాన్య వాత్సల్యం కలవాడు, అనంత కరుణామయుడు. | అవ్ యఅ్ఖుజహుమ్ అలా తఖవ్వుఫ్. ఫ ఇన్న రబ్బకుమ్ ల రఊఫుర్ రహీమ్ (47) | اَوْ يَاْخُذَهُمْ عَلٰى تَخَوُّفٍ ؕ فَاِنَّ رَبَّكُمْ لَرَءُوْفٌ رَّحِيْمٌ ﴿٤٧﴾ |
| 48 ఏమిటీ, వారు అల్లాహ్ సృష్టించిన వాటిలో ఏ వస్తువును కూడా (నిశిత దృష్టితో) చూడలేదా? వాటి నీడలు కుడివైపు, ఎడమ వైపు వాలుతూ, అల్లాహ్ సన్నిధిలో సాష్టాంగపడుతుంటాయి. తమ వినమ్రతను చాటుకుంటూ ఉంటాయి. (దీన్ని వారు గమనించటం లేదా?). | అవ లమ్ యరవ్ ఇలా మా ఖలఖల్లాహు మిన్ షైఇయ్ యతఫయ్యఉ జిలాలుహూ అనిల్ యమీని వ షమాఇలి సుజ్జదల్ లిల్లాహి వ హుమ్ దాఖిరూన్ (48) | اَوَلَمْ يَرَوْا اِلٰى مَا خَلَقَ اللّٰهُ مِنْ شَيْءٍ يَّتَفَيَّؤُا ظِلٰلُهٗ عَنِ الْيَمِيْنِ وَالشَّمَآئِلِ سُجَّدًا لِّلّٰهِ وَهُمْ دٰخِرُوْنَ ﴿٤٨﴾ |
| 49 నిశ్చయంగా ఆకాశాలలోనూ, భూమిలోనూఉన్న సమస్త ప్రాణులు, దూతలు - అందరూ అల్లాహ్ సన్నిధిలో సాష్టాంగపడుతున్నారు - ఏమాత్రం అహంకారం చూపటం లేదు. | వ లిల్లాహి యస్జుదు మా ఫిస్సమావాతి వమా ఫిల్ అర్ద్వి. మిన్ దాబ్బతివ్ వల్ మలాఇకతు వ హుమ్ లా యస్తక్బిరూన్ (49) | وَلِلّٰهِ يَسْجُدُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ مِنْ دَآبَّةٍ وَّالْمَلٰٓئِكَةُ وَهُمْ لَا يَسْتَكْبِرُوْنَ ﴿٤٩﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ: 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ‌ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **50** తమపైనున్న ప్రభువు పట్ల వారు భయంతో వణికిపోతున్నారు. తమకు ఆజ్ఞాపించబడిన దానినల్లా పాటిస్తున్నారు. | యఖాఫూన రబ్బహుమ్ మిన్ ఫౌకిహిమ్ వ యఫ్అలూన మా యుఅ్మరూన్ (50) (ఆయతె సజ్దహ్) | يَخَافُونَ رَبَّهُم مِّن فَوْقِهِمْ وَيَفْعَلُونَ مَا يُؤْمَرُونَ۩ ۝٥٠ |
| **51** అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు: "ఇద్దరు ఆరాధ్య దైవాలను కల్పించుకోకండి. ఆరాధ్య దైవం మటుకు ఆయన ఒక్కడే. కాబట్టి మీరంతా కేవలం నాకే భయపడండి." | వ కాలల్లాహు లా తత్తఖిజూ ఇలాహైని త్స్‌నైని ఇన్నమా హువ ఇలాహువ్ వాహిదున్ ఫ ఇయ్యాయ ఫర్‌హబూన్ (51) | وَقَالَ اللَّهُ لَا تَتَّخِذُوا إِلَٰهَيْنِ اثْنَيْنِ ۖ إِنَّمَا هُوَ إِلَٰهٌ وَاحِدٌ ۖ فَإِيَّايَ فَارْهَبُونِ ۝٥١ |
| **52** ఆకాశాలలో, భూమిలో ఉన్న సమస్తమూ ఆయనదే. ఆయన్ని ఆరాధించటం సదా అవశ్యం. మరలాంటప్పుడు మీరు అల్లాహ్‌కు గాక ఇతరులకు భయపడతారా? | వ లహూ మా ఫి స్సమావాతి వల్ అర్ద్వి వలహు ద్దీను వాస్విబా. అఫ గైరల్లాహి తత్తకూన్ (52) | وَلَهُ مَا فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ وَلَهُ الدِّينُ وَاصِبًا ۚ أَفَغَيْرَ اللَّهِ تَتَّقُونَ ۝٥٢ |
| **53** మీ దగ్గరున్న భాగ్యాలన్నీ అల్లాహ్ ప్రసాదించినవే. ఇప్పటికీ మీకేదైనా కష్టంవస్తే మీరు ఆయనకే మొరపెట్టుకుంటారు. | వమా బికుమ్ మిన్ నిఅ్‌మతిన్ ఫమినల్లాహి త్సుమ్మ ఇజా మస్సకుము ద్దుర్రు ఫ ఇలైహి తజ్అరూన్ (53) | وَمَا بِكُم مِّن نِّعْمَةٍ فَمِنَ اللَّهِ ۖ ثُمَّ إِذَا مَسَّكُمُ الضُّرُّ فَإِلَيْهِ تَجْأَرُونَ ۝٥٣ |
| **54** మరి ఆయన ఆ కష్టాన్ని మీ నుండి తొలగించినప్పుడు మీలోని కొందరు తమ ప్రభువుకు సహవర్తుల్ని కల్పించటం మొదలెడతారు. | త్సుమ్మ ఇజా కషఫ ద్దుర్ర అన్‌కుమ్ ఇజా ఫరీకుమ్ మిన్‌కుమ్ బిరబ్బిహిమ్ యుష్‌రికూన్ (54) | ثُمَّ إِذَا كَشَفَ الضُّرَّ عَنكُمْ إِذَا فَرِيقٌ مِّنكُم بِرَبِّهِمْ يُشْرِكُونَ ۝٥٤ |
| **55** మా ప్రసాదితాల పట్ల కృతఘ్నతా వైఖరిని అవలంబించటానికే వారలా చేస్తారు! సరే. కొంత లబ్ధిని పొందండి. చివరకు (దాని పర్యవసానం ఏమిటో) మీకే తెలుస్తుంది. | లి యక్ఫురూ బిమా ఆతైనాహుమ్ ఫ తమత్తఊ ఫ సవ్ఫ తఅ్‌లమూన్ (55) | لِيَكْفُرُوا بِمَا آتَيْنَاهُمْ ۚ فَتَمَتَّعُوا ۖ فَسَوْفَ تَعْلَمُونَ ۝٥٥ |

https://teluguislam.net/quran/



ح హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| **56** మేము ప్రసాదించిన ఉపాధిలో నుంచి ఒక భాగాన్ని వారు తమకు ఏమాత్రం తెలియని వారి కోసం కేటాయిస్తున్నారు. అల్లాహ్ సాక్షి! మీరు అంటగడుతున్న ఈ అబద్ధం గురించి మిమ్మల్ని తప్పకుండా ప్రశ్నించటం జరుగుతుంది. | వ యజ్అలూన లిమా లా యఅ్లమూన నసీబమ్ మిమ్మా రజక్నాహుమ్. తల్లాహి లతుస్అలున్న అమ్మా కున్తుమ్ తఫ్తరూన్ **(56)** | وَيَجْعَلُونَ لِمَا لَا يَعْلَمُونَ نَصِيبًا مِّمَّا رَزَقْنَٰهُمْ ۗ تَٱللَّهِ لَتُسْـَٔلُنَّ عَمَّا كُنتُمْ تَفْتَرُونَ ﴿٥٦﴾ |
| **57** వారు పరమ పవిత్రుడైన అల్లాహ్ కోసం కూతుళ్ళను నిర్ణయించి, తమ కోసమేమో తమ మనసు కోరిన దాన్ని నిర్ధారించుకుంటున్నారు. | వ యజ్అలూన లిల్లాహిల్ బనాతి సుబ్హానహూ వల హుమ్ మా యష్తహూన్ **(57)** | وَيَجْعَلُونَ لِلَّهِ ٱلْبَنَٰتِ سُبْحَٰنَهُۥ ۙ وَلَهُم مَّا يَشْتَهُونَ ﴿٥٧﴾ |
| **58** వారిలో ఎవరికైనా కూతురు పుట్టిందన్న శుభవార్తను వినిపిస్తే, వాడి మొహం నల్లగా మారిపోతుంది. లోలోపలే కుత కుతలాడిపోతాడు. | వ ఇజా బుష్షిర అహదుహుమ్ బిల్ ఉన్సా ద్వల్ల వజ్హుహూ ముస్వద్దవ్ వ హువ కజ్వీమ్ **(58)** | وَإِذَا بُشِّرَ أَحَدُهُم بِٱلْأُنثَىٰ ظَلَّ وَجْهُهُۥ مُسْوَدًّا وَهُوَ كَظِيمٌ ﴿٥٨﴾ |
| **59** ఈ దుర్వార్త విన్న తరువాత (ఇక లోకులకు ముఖం ఎలా చూపేది? అని) అతడు నక్కి నక్కి తిరుగుతుంటాడు. ఈ అవమానాన్ని ఇలాగే భరిస్తూ బిడ్డను అట్టిపెట్టు కోవాలా? లేక దానిని మట్టిలో పూడ్చిపెట్టాలా? అని (పరిపరి విధాలుగా) ఆలోచిస్తాడు. చూడు! ఎంతటి జుగుప్సాకరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు వీరు!? | యతవారా మినల్ ఖౌమి మిన్ సూఇ మా బుష్షిర బిహీ. అ యుమ్సికుహూ అలా హూనిన్ అమ్ యదుస్సుహూ ఫిత్తురాబ్. అలా సాఅ మా యహ్కుమూన్ **(59)** | يَتَوَٰرَىٰ مِنَ ٱلْقَوْمِ مِن سُوٓءِ مَا بُشِّرَ بِهِۦٓ ۚ أَيُمْسِكُهُۥ عَلَىٰ هُونٍ أَمْ يَدُسُّهُۥ فِى ٱلتُّرَابِ ۗ أَلَا سَآءَ مَا يَحْكُمُونَ ﴿٥٩﴾ |
| **60** పరలోకాన్ని విశ్వసించనివారి ఉపమానం మాత్రమే చెడ్డది. | లిల్లజీన లా యుఅ్మినూన బిల్ ఆఖిరతి మత్సలు స్సవ్ఇ. | لِلَّذِينَ لَا يُؤْمِنُونَ بِٱلْـَٔاخِرَةِ مَثَلُ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| అల్లాహ్ అత్యున్నతమైన గుణగణాల దర్పం కలవాడు. ఆయన సర్వాధిక్యుడు, వివేక సంపన్నుడు కూడా. | వ లిల్లాహిల్ మత్సలుల్ అత్‌లా. వ హువల్ అజీజుల్ హకీమ్ (60) | السَّوْءِ ۚ وَلِلَّهِ الْمَثَلُ الْأَعْلَىٰ ۚ وَهُوَ الْعَزِيزُ الْحَكِيمُ ﴿٦٠﴾ |
| **61** అల్లాహ్‌యే గనక ప్రజలు పాల్పడే (ఒక్కో) అఘాయిత్యంపై వారిని నిలదీసినట్లయితే భూమండలంపై ఒక్క ప్రాణి కూడా మిగిలి ఉండదు. కాని ఆయన వారికి ఒక నిర్ణీత కాలం వరకు విడుపునిస్తున్నాడు. మరి వారి కోసం నిర్ణయించబడిన ఆ సమయం వచ్చేసిందంటే వారు ఒక్క ఘడియ వెనక్కిగానీ, ముందుకుగానీ జరగలేరు. | వ లవ్ యుఆఖిజుల్లాహన్ నాస బి జ్వుల్‌మిహిమ్ మా తరక అలైహా మిన్‹ దాబ్బతివ్‹ వలాకియ్‹ యుఅఖ్ఖిరుహుమ్ ఇలా అజలిమ్ ముసమ్మా. ఫ ఇజా జాఅ అజలుహుమ్ లా యస్‌తత్‌ఖిరూన సాఅతవ్‹ వలా యస్తక్‌దిమూన్ (61) | وَلَوْ يُؤَاخِذُ اللَّهُ النَّاسَ بِظُلْمِهِم مَّا تَرَكَ عَلَيْهَا مِن دَابَّةٍ وَلَٰكِن يُؤَخِّرُهُمْ إِلَىٰ أَجَلٍ مُّسَمًّى ۖ فَإِذَا جَاءَ أَجَلُهُمْ لَا يَسْتَأْخِرُونَ سَاعَةً ۖ وَلَا يَسْتَقْدِمُونَ ﴿٦١﴾ |
| **62** వారు తమ కోసం ఇష్టపడని దానిని అల్లాహ్‌కు కేటాయిస్తున్నారు. తమకు మంచే జరుగుతుందని వారి నోళ్లు అబద్ధాలు ప్రేలుతున్నాయి. అసంభవం. వారి కోసం ఉన్నది నరకాగ్ని మాత్రమే. అందరికన్నా ముందు అందులోకి పోయేది వాళ్ళే. | వ యజ్‌అలూన లిల్లాహి మా యక్‌రహూన వ తస్విఫు అల్‌సినతుహుముల్ కజిబ అన్న లహుముల్ హుస్‌నా. లా జరమ అన్న లహుమున్ న్నార వ అన్నహుమ్ ముఫ్‌రతూన్ (62) | وَيَجْعَلُونَ لِلَّهِ مَا يَكْرَهُونَ وَتَصِفُ أَلْسِنَتُهُمُ الْكَذِبَ أَنَّ لَهُمُ الْحُسْنَىٰ ۖ لَا جَرَمَ أَنَّ لَهُمُ النَّارَ وَأَنَّهُم مُّفْرَطُونَ ﴿٦٢﴾ |
| **63** అల్లాహ్ సాక్షి! (ఓ ప్రవక్తా!) మేము నీకు పూర్వం గతించిన సమాజాల వద్దకు కూడా మా ప్రవక్తలను పంపి ఉన్నాము. కాని షైతాన్ వారి దుష్కర్మలను వారికి అందమైనవిగా చేసి చూపాడు. నేటికీ ఆ షైతాను వారి నేస్తంగా ఉన్నాడు. వారి కోసం వ్యధాభరితమైన శిక్ష ఉంది. | తల్లాహి లకద్ అర్‌సల్‌నా ఇలా ఉమమిన్ మిన్ కబ్‌లిక ఫ జయ్యన లహుముష్ షైత్వాను అత్‌మాలహుమ్ ఫ హువ వలియ్యుహుముల్ యౌమ వ లహుమ్ అజాబున్ అలీమ్ (63) | تَاللَّهِ لَقَدْ أَرْسَلْنَا إِلَىٰ أُمَمٍ مِّن قَبْلِكَ فَزَيَّنَ لَهُمُ الشَّيْطَانُ أَعْمَالَهُمْ فَهُوَ وَلِيُّهُمُ الْيَوْمَ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ ﴿٦٣﴾ |

Shanti Margam Publications, Hyd \| Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح ఫ़ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ़ా అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంధ్రించి పలికినట్టు ఖ़ అని ఉచ్చరించాలి. |
| | | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ़ూఁ...అగ़ూఁ... అన్నట్లు; గ़టర్ గ़ూఁ... అన్న పావురపు కూతలోని గ़ శబ్దం. |
| **112** ఇక సత్కార్యాలు చేసినవాడు; అతను విశ్వాసి కూడా అయివుంటే– అతనికి అన్యాయం జరుగుతుందన్న జంకుగానీ, తన హక్కు కాజేయబడుతుందన్న భీతిగానీ ఉండదు. | వ మయ్ యఅ్మల్ మిన స్స్వాలిహాతి వ హువ ముఅ్మినున్ ఫలా యఖాఫు జుల్మవ్ వలా హద్మా (112) | وَمَنْ يَّعْمَلْ مِنَ الصّٰلِحٰتِ وَهُوَ مُؤْمِنٌ فَلَا يَخٰفُ ظُلْمًا وَّلَا هَضْمًا ﴿١١٢﴾ |
| **113** ఇదే విధంగా (ఓ ప్రవక్తా!) మేము దీనిని నీపై అరబ్బీ ఖుర్ఆన్‌గా అవతరింపజేశాము. ప్రజలు భయభక్తులు కలిగి ఉండగలందులకు, లేదా వారిలో ధర్మ చింతన రేకెత్తేందుకు పలు విధాలుగా ఇందులో భయబోధ చేశాము. | వ కజాలిక అన్జల్‌నాహు ఖుర్ఆనన్ అరబియ్యవ్ వ స్వర్రఫ్‌నా ఫీహి మినల్ వఈది లఅల్లహుమ్ యత్తఖూన అవ్ యుహ్దిసు లహుమ్ జిక్రా (113) | وَكَذٰلِكَ اَنْزَلْنٰهُ قُرْاٰنًا عَرَبِيًّا وَّصَرَّفْنَا فِيْهِ مِنَ الْوَعِيْدِ لَعَلَّهُمْ يَتَّقُوْنَ اَوْ يُحْدِثُ لَهُمْ ذِكْرًا ﴿١١٣﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా స్పష్టంగా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 114 కనుక నిజ సామ్రాట్టు అయిన అల్లాహ్‌యే సర్వోన్నతుడు. నీ వద్దకు పంపబడే 'వహీ' (దైవవాణి) పూర్తి కానంత వరకూ నువ్వు ఖుర్‌ఆన్ పఠించటంలో తొందరపడకు. అయితే "(ప్రభూ! నా జ్ఞానాన్ని పెంచు" అని మాత్రం వేడుకో. | ఫ తఆలల్లాహుల్ మలికుల్ హఖ్ఖు, వలా తఅ్‌జల్ బిల్ కుర్‌ఆని మిన్ కబ్‌లి అయ్ యుఖ్‌ద్వా ఇలైక వహ్‌యుహూ వ ఖుర్రబ్బి జిద్‌నీ ఇల్‌మా (114) | فَتَعٰلَى اللّٰهُ الْمَلِكُ الْحَقُّ ۚ وَلَا تَعْجَلْ بِالْقُرْاٰنِ مِنْ قَبْلِ اَنْ يُّقْضٰٓى اِلَيْكَ وَحْيُهٗ ۫ وَقُلْ رَّبِّ زِدْنِيْ عِلْمًا ﴿١١٤﴾ |
| 115 మేము ఆదమ్‌కు ముందే గట్టిగా తాకీదు చేశాము. కాని అతను మరచిపోయాడు. మాకు అతనిలో సంకల్పబలం కనిపించలేదు. | వ లకద్ అహిద్‌నా ఇలా ఆదమ మిన్ కబ్‌లు ఫ నసియ వ లమ్ నజిద్ లహూ అజ్‌మా (115) | وَلَقَدْ عَهِدْنَآ اِلٰٓى اٰدَمَ مِنْ قَبْلُ فَنَسِيَ وَلَمْ نَجِدْ لَهٗ عَزْمًا ﴿١١٥﴾ |
| 116 "ఆదమ్‌కు సాష్టాంగపడండి" అని మేము దైవదూతలతో అన్నప్పుడు ఇబ్లీసు తప్ప అందరూ సాష్టాంగపడ్డారు. వాడు మాత్రం స్పష్టంగా నిరాకరించాడు. | వ ఇజ్ కుల్‌నా లిల్ మలాఇకతి స్‌జుదూ లి ఆదమ ఫ సజదూ ఇల్లా ఇబ్‌లీస్. అబా (116) | وَاِذْ قُلْنَا لِلْمَلٰٓئِكَةِ اسْجُدُوْا لِاٰدَمَ فَسَجَدُوْٓا اِلَّآ اِبْلِيْسَ ۗ اَبٰى ﴿١١٦﴾ |
| 117 అప్పుడు మేము ఇలా అన్నాము : "ఓ ఆదమ్! వీడు నీకూ, నీ భార్యకూ బద్ధ విరోధి. (జాగ్రత్త!) వాడు మీరిద్దరినీ స్వర్గం నుంచి వెళ్లగొట్టే స్థితి రాకూడదు సుమా! ఒకవేళ అదేగనక జరిగితే నువ్వు కష్టాల్లో పడాల్సివస్తుంది. | ఫ కుల్‌నా యా ఆదము ఇన్న హాజా అదువ్వు ల్లక వలి జౌజిక ఫలా యుఖ్‌రిజన్నకుమా మినల్ జన్నతి ఫ తష్‌కా (117) | فَقُلْنَا يٰٓاٰدَمُ اِنَّ هٰذَا عَدُوٌّ لَّكَ وَلِزَوْجِكَ فَلَا يُخْرِجَنَّكُمَا مِنَ الْجَنَّةِ فَتَشْقٰى ﴿١١٧﴾ |
| 118 "(ఇక్కడ నువ్వు ఎంతో హాయిగా ఉన్నావు). ఇక్కడ నీకు ఆకలీ ఉండదు, నువ్వు నగ్నంగానూ ఉండవు." | ఇన్న లక అల్లా తజూఅ ఫీహా వలా తఅ్‌రా (118) | اِنَّ لَكَ اَلَّا تَجُوْعَ فِيْهَا وَلَا تَعْرٰى ﴿١١٨﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంధ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 119 "నీకు దప్పికగానీ, ఎండ బాధ గానీ ఉండదు." | వ అన్నక లా తజ్మ్యవుఉ ఫీహా వలా తద్హా (119) | وَأَنَّكَ لَا تَظْمَؤُا فِيهَا وَلَا تَضْحَىٰ ١١٩ |
| 120 మరి షైతాను అతన్ని కవ్వించాడు. "ఓ ఆదమ్! నేను నీకు శాశ్వత జీవితాన్ని ప్రసాదించే వృక్షాన్ని, ఎన్నటికీ పాతబడని సామ్రాజ్యాన్ని చూపించనా?!" అన్నాడు. | ఫ వస్వస ఇలైహిష్ షైత్వాను కాల యాఆదము హల్ అదుల్లుక అలా షజరతిల్ ఖుల్ది వ ముల్ కిల్ లా యబ్‌లా (120) | فَوَسْوَسَ إِلَيْهِ الشَّيْطَانُ قَالَ يَا آدَمُ هَلْ أَدُلُّكَ عَلَىٰ شَجَرَةِ الْخُلْدِ وَمُلْكٍ لَّا يَبْلَىٰ ١٢٠ |
| 121 ఆ విధంగా వారిద్దరూ ఆ వృక్షం నుండి (ఫలం) తినగానే వారి మర్మస్థానాలు బహిర్గతమైపోయాయి. వారిద్దరూ స్వర్గంలోని ఆకులతో వాటిని కప్పుకోసాగారు. ఆదమ్ తన ప్రభువు మాటను జవదాటి, దారి తప్పాడు. | ఫ అకలా మిన్‌హా ఫ బదత్ లహుమా సవ్ఆతుహుమా వ త్వఫికా యఖ్‌స్వఫాని అలైహిమా మివ్ఁ వరకిల్ జన్నతి వ అస్వా ఆదము రబ్బహూ ఫ గవా (121) | فَأَكَلَا مِنْهَا فَبَدَتْ لَهُمَا سَوْآتُهُمَا وَطَفِقَا يَخْصِفَانِ عَلَيْهِمَا مِن وَرَقِ الْجَنَّةِ ۚ وَعَصَىٰ آدَمُ رَبَّهُ فَغَوَىٰ ١٢١ |
| 122 దరిమిలా అతని ప్రభువు అతన్ని ఎన్నుకున్నాడు. అతని పశ్చాత్తాపాన్ని స్వీకరించాడు. అతనికి మార్గం చూపాడు. | త్సుమ్మజ్‌తబాహు రబ్బుహూ ఫ తాబ అలైహి వ హదా (122) | ثُمَّ اجْتَبَاهُ رَبُّهُ فَتَابَ عَلَيْهِ وَهَدَىٰ ١٢٢ |
| 123 (అల్లాహ్) ఇలా సెలవిచ్చాడు: "మీరిద్దరూ ఇక్కణ్ణుంచి దిగి పొండి. మీరు ఒండొకరికి శత్రువులు. ఇక మీదట మీ వద్దకు నా నుండి మార్గదర్శకత్వం గనక వస్తే, నా మార్గాన్ని అవలంబించేవాడు దారి తప్పటం గానీ, ప్రయాసకు లోనవటంగానీ జరగదు. | కాల హ్‌బిత్వా మిన్‌హా జమీఅమ్ బఅ్‌దుకుమ్ లి బఅ్‌ద్విన్ అదువ్వున్ ఫ ఇమ్మా యఅ్‌తియన్నకుమ్ మిన్నీ హుదన్ఁ ఫ మనిత్తబఅ హుదాయ ఫలా యద్విల్లు వలా యష్కా (123) | قَالَ اهْبِطَا مِنْهَا جَمِيعًا ۖ بَعْضُكُمْ لِبَعْضٍ عَدُوٌّ ۖ فَإِمَّا يَأْتِيَنَّكُم مِّنِّي هُدًى فَمَنِ اتَّبَعَ هُدَايَ فَلَا يَضِلُّ وَلَا يَشْقَىٰ ١٢٣ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 124 అయితే నా ధ్యానం పట్ల విముఖత చూపినవాడి బ్రతుకు దుర్భరమై పోతుంది. ప్రళయదినాన మేమతన్ని గుడ్డివానిగా చేసి లేపుతాము." | వ మన్ అఅ్‌రద్వ అన్‌ జిక్‌రీ ఫ ఇన్న లహూ మఈషతన్‌ ద్వన్‌కవ్‌ వ నహ్‌షురుహూ యౌమల్ ఖియామతి అఅ్‌మా (124) | وَمَنْ اَعْرَضَ عَنْ ذِكْرِىْ فَاِنَّ لَهٗ مَعِيْشَةً ضَنْكًا وَّنَحْشُرُهٗ يَوْمَ الْقِيٰمَةِ اَعْمٰى ﴿١٢٤﴾ |
| 125 "ప్రభూ! నన్ను గుడ్డివానిగా చేసి లేపారేమిటీ? నాకు చూపు ఉండేదికదా!"అని అతనుఅంటాడు. | ఖాల రబ్బి లిమ హషర్‌తనీ అఅ్‌మా వ ఖద్ కున్‌తు బసీ్వరా (125) | قَالَ رَبِّ لِمَ حَشَرْتَنِىْۤ اَعْمٰى وَقَدْ كُنْتُ بَصِيْرًا ﴿١٢٥﴾ |
| 126 "జరగవలసిన విధంగానే జరిగింది. (ఒకప్పుడు) నీ వద్దకు వచ్చిన మా ఆయతులను (వచనాలను, సూచనలను, మహిమలను) నువ్వు విస్మరించావు. అందుకే ఈనాడు నువ్వు కూడా విస్మరించబడుతున్నావు" అని అనబడుతుంది. | ఖాల కజాలిక అతత్‌క ఆయాతునా ఫ నసీతహా. వ కజాలికల్ యౌమ తున్‌సా (126) | قَالَ كَذٰلِكَ اَتَتْكَ اٰيٰتُنَا فَنَسِيْتَهَا ۚ وَكَذٰلِكَ الْيَوْمَ تُنْسٰى ﴿١٢٦﴾ |
| 127 హద్దుమీరి పోయి, తన ప్రభువు ఆయతులను విశ్వసించేందుకు నిరాకరించిన ప్రతి ఒక్కరికీ మేము ఇటువంటి ప్రతిఫలాన్నే ఇస్తాము. నిశ్చయంగా పరలోక శిక్ష ఇంతకన్నా కఠినమైనది, ఎప్పటికీ ఉండేది. | వ కజాలిక నజ్‌జీ మన్ అస్‌రఫ వ లమ్ యుఅ్‌మిమ్ బి ఆయాతి రబ్బిహీ. వల అజాబుల్ ఆఖిరతి అషద్దు వ అబ్‌ఖా (127) | وَكَذٰلِكَ نَجْزِىْ مَنْ اَسْرَفَ وَلَمْ يُؤْمِنْۢ بِاٰيٰتِ رَبِّهٖ ؕ وَلَعَذَابُ الْاٰخِرَةِ اَشَدُّ وَاَبْقٰى ﴿١٢٧﴾ |
| 128 వీరికి పూర్వం ఎన్నో సమూహాలను మేము తుదముట్టించాము. వారి నివాస స్థలాలలో (ప్రస్తుతం) వీళ్లు తిరుగుతున్నారు. ఈ విషయం కూడా వారికి సన్మార్గం చూపటం లేదా? నిశ్చయంగా ఇందులో వివేచన గల వారి కొరకు ఎన్నో సూచనలున్నాయి. | అఫ లమ్ యహ్‌ది లహుమ్ కమ్ అహ్‌లక్‌నా ఖబ్‌లహుమ్ మినల్ ఖురూని యమ్‌షూన ఫీ మసాకినిహిమ్. ఇన్న ఫీ జాలిక ల ఆయాతి ల్లి ఉలి న్నుహా (128) | اَفَلَمْ يَهْدِ لَهُمْ كَمْ اَهْلَكْنَا قَبْلَهُمْ مِّنَ الْقُرُوْنِ يَمْشُوْنَ فِىْ مَسٰكِنِهِمْ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّاُولِى النُّهٰى ﴿١٢٨﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ... అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **129** నీ ప్రభువు తరపునుంచి మాట ముందే ఖరారు కాకుండా, గడువు ముందుగానే నిర్ధారించబడకుండా ఉన్నట్లయితే ఇప్పటికిప్పుడే వీళ్లకు, శిక్ష అంటుకొని ఉండేది. | వ లవ్‌లా కలిమతున్‌ సబకత్ మిర్రబ్బిక ల కాన లిజామవ్‌ వ అజలుమ్ ముసమ్మా (129) | وَلَوْلَا كَلِمَةٌ سَبَقَتْ مِنْ رَّبِّكَ لَكَانَ لِزَامًا وَّاَجَلٌ مُّسَمًّى ﴿١٢٩﴾ |
| **130** కనుక (ఓ ముహమ్మద్!) వారు కల్పించే మాటలపై ఓర్పు వహించు. నీ ప్రభువు స్తోత్రంతోపాటు, ఆయన పవిత్రతను కొనియాడు. సూర్యోదయం కాకముందు, సూర్యాస్తమయానికి ముందు, రాత్రి వేళల్లోనూ, వగటి అంచుల్లోనూ ప్రభువును ధ్యానిస్తూ ఉండు. తద్వారా నువ్వు సంతృప్తి చెందే అవకాశం ఉంది. | ఫస్బిర్ అలా మా యకూలూన వ సబ్బిహ్ బి హమ్‌ది రబ్బిక కబ్‌ల త్వులూఇష్ షమ్‌సి వ కబ్‌ల గురూబిహా. వ మిన్ ఆనాఇల్ లైలి ఫ సబ్బిహ్ వ అత్వ్‌రాఫన్ న్నహారి లఅల్లక తర్‌ద్వా (130) | فَاصْبِرْ عَلٰى مَا يَقُوْلُوْنَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ قَبْلَ طُلُوْعِ الشَّمْسِ وَقَبْلَ غُرُوْبِهَا ۚ وَمِنْ اٰنَآئِ الَّيْلِ فَسَبِّحْ وَاَطْرَافَ النَّهَارِ لَعَلَّكَ تَرْضٰى ﴿١٣٠﴾ |
| **131** వారిలోని పలు రకాల జనులకు మేము ఇచ్చిన ప్రాపంచిక జీవిత వైభవాలవైపు ఆశగా చూడకు. వాటి ద్వారా వాళ్లను పరీక్షించటానికే మేము ఆ వస్తువులను వారికి ఇచ్చాము. వాస్తవానికి నీ ప్రభువు ప్రసాదించిన ఉపాధి మాత్రమే మేలైనది, మిగిలి ఉండేదీను. | వలా తముద్దన్న ఐనైక ఇలా మా మత్త‌అ్‌నా బిహీ అజ్‌వాజమ్ మిన్‌హుమ్ జహ్‌రతల్ హయాతి ద్దున్‌యా లి నఫ్‌తినహుమ్ ఫీహి. వ రిజ్‌కు రబ్బిక ఖైరువ్‌ వ అబ్‌కా (131) | وَلَا تَمُدَّنَّ عَيْنَيْكَ اِلٰى مَا مَتَّعْنَا بِهٖۤ اَزْوَاجًا مِّنْهُمْ زَهْرَةَ الْحَيٰوةِ الدُّنْيَا ۙ لِنَفْتِنَهُمْ فِيْهِ ؕ وَرِزْقُ رَبِّكَ خَيْرٌ وَّاَبْقٰى ﴿١٣١﴾ |
| **132** నీ కుటుంబీకులకు నమాజు గురించి తాకీదు చెయ్యి. నువ్వు సయితం దానిపై స్థిరంగా ఉండు. మేము నీ నుంచి ఉపాధిని అడగటం లేదు. పైగా మేమే నీకు ఉపాధిని ఇస్తున్నాము. చివరికి మంచి జరిగేది భయభక్తులకే. | వత్‌ముర్ అహ్‌లక బి స్సలాతి వస్‌త్వబిర్ అలైహా. లా నస్‌అలుక రిజ్‌కా. నహ్‌ను నర్‌జుకుక్. వల్ ఆకిబతు లి త్తక్‌వా (132) | وَاْمُرْ اَهْلَكَ بِالصَّلٰوةِ وَاصْطَبِرْ عَلَيْهَا ؕ لَا نَسْـَٔلُكَ رِزْقًا ؕ نَحْنُ نَرْزُقُكَ ؕ وَالْعَاقِبَةُ لِلتَّقْوٰى ﴿١٣٢﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 133 "ఈయనగారు తన ప్రభువు తరపు నుంచి మా దగ్గరకు ఏదన్నా నిదర్శనాన్ని ఎందుకు తీసుకు రాడు?" అని వారు అంటున్నారు. ఏమిటీ, పూర్వ గ్రంథాల స్పష్టమైన నిదర్శనం వారి వద్దకు చేరలేదా?[12] | వ ఖాలూ లౌలా యఅ్తీనా బి ఆయతిమ్ మిర్రబ్బిహీ. అవ లమ్ తఅ్తిహిమ్ బయ్యినతు మాఫి స్సుహుఫిల్ ఊలా (133) | وَقَالُوْا لَوْلَا يَأْتِيْنَا بِاٰيَةٍ مِّنْ رَّبِّهٖ ؕ اَوَلَمْ تَاْتِهِمْ بَيِّنَةُ مَا فِي الصُّحُفِ الْاُوْلٰى ﴿١٣٣﴾ |
| 134 ఒకవేళ మేము ఇతని (రాక)కి ముందే, ఏదైనా శిక్ష ద్వారా వాళ్ళను అంతమొందించి ఉంటే, "మా ప్రభూ! నువ్వు మావద్దకు ప్రవక్తను[13] ఎందుకు పంపలేదు? పంపి ఉంటే మేము పరాభవానికి, అవమానానికి లోనవకముందే నీ సూచనలను అనుసరించి ఉండేవాళ్ళం కదా!" అని తప్పకుండా అని ఉండేవారు. | వలౌ అన్నా అహ్లక్నాహుమ్ బి అజాబిమ్ మిన్ క్ఖబ్లిహీ ల ఖాలూ రబ్బనా లౌలా అర్సల్త ఇలైనా రసూలన్ ఫ నత్తబిఅ ఆయాతిక మిన్ క్ఖబ్లి అన్ నజిల్ల వ నఖ్జా (134) | وَلَوْ اَنَّاۤ اَهْلَكْنٰهُمْ بِعَذَابٍ مِّنْ قَبْلِهٖ لَقَالُوْا رَبَّنَا لَوْلَاۤ اَرْسَلْتَ اِلَيْنَا رَسُوْلًا فَنَتَّبِعَ اٰيٰتِكَ مِنْ قَبْلِ اَنْ نَّذِلَّ وَنَخْزٰى ﴿١٣٤﴾ |
| 135 (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "ప్రతి ఒక్కడూ (ఫలితం కోసం) నిరీక్షిస్తున్నాడు. కాబట్టి మీరు కూడా నిరీక్షించండి. సన్మార్గాన ఉన్న దెవరో, మార్గదర్శకత్వం ఎవరు పొందారో త్వరలోనే మీరు తెలుసు కుంటారు. | ఖుల్ కుల్లుమ్ ముతరబ్బిస్సున్ ఫ తరబ్బస్సూ. ఫస తఅ్లమూన మన్ అస్హాబుస్ స్సిరాతి స్సవియ్యి వ మనిహ్తదా (135) | قُلْ كُلٌّ مُّتَرَبِّصٌ فَتَرَبَّصُوْا ۚ فَسَتَعْلَمُوْنَ مَنْ اَصْحٰبُ الصِّرَاطِ السَّوِيِّ وَمَنِ اهْتَدٰى ﴿١٣٥﴾ |

12. అంటే – తౌరాత్, బైబిల్, జబూర్ వంటి గ్రంథాలు వారివద్దకు వచ్చాయి కదా! ఆ గ్రంథాలలో అంతిమ దైవ ప్రవక్త(స) గుణగణాల గురించి చెప్పబడలేదా? అంతిమ దైవప్రవక్త (స)ను విశ్వసించడానికి అది చాలదా? వెనుకటి జాతుల వారు కోరినట్లుగా వారికి మహిమలు చూపినప్పటికీ వారు విశ్వసించలేదు. ఆ కారణంగా వారు నాశనం చేయబడ్డారు. ఆ సంగతి వీరికి తెలీదా? వీళ్లు కూడా ఏరికోరి వినాశాన్ని కొనితెచ్చుకోవాలను కుంటున్నారా? (133వ ఆయతు)

13. అంటే అంతిమ దైవప్రవక్త (సఅసం) అని భావం. (134వ ఆయతు)

https://teluguislam.net/quran/



ح హ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా.

ق క — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

خ ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ...అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

## 21. అల్ అంబియా 21. సూరతుల్ అంబియా 21 سُورَةُ الأَنبِيَاءِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ① |
| 1 ప్రజల లెక్కల ఘడియ సమీపించింది.[1] అయినప్పటికీ వారు పరధ్యానంలో పడి, విముఖత చూపుతున్నారు. | ఇక్తరబ లిన్నాసి హిసాబుహుమ్ వ హుమ్ ఫీ గఫ్లతిమ్ ముఅ్రిదూన్ (1) | ٱقۡتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمۡ وَهُمۡ فِي غَفۡلَةٖ مُّعۡرِضُونَ ① |
| 2 వారి వద్దకు వారి ప్రభువు తరఫు నుంచి క్రొత్తగా ఏ ఉపదేశం వచ్చినా దాన్ని వారు ఆడుకుంటూ వింటారు. (అషామాషీగా తీసుకుంటారు). | మా యఅ్తీహిమ్ మిన్ జిక్రిమ్ మిర్రబ్బిహిమ్ ముహ్దసిన్ ఇల్లస్తమఊహు వ హుమ్ యల్అబూన్ (2) | مَا يَأۡتِيهِم مِّن ذِكۡرٖ مِّن رَّبِّهِم مُّحۡدَثٍ إِلَّا ٱسۡتَمَعُوهُ وَهُمۡ يَلۡعَبُونَ ② |
| 3 అసలు వారి హృదయాలు ప్రమత్తతలో పడి ఉన్నాయి. "ఇతనూ మీలాంటి మానవ మాత్రుడే కదా! మరలాంటప్పుడు మీరు చూస్తూ చూస్తూ ఇతని మాయాజాలంలో ఎందుకు పడి పోతున్నారు?" అంటూ ఈ దుర్మార్గులు రహస్య మంతనాలు సాగించారు. | లాహియతన్ కులూబుహుమ్. వ అసర్రున్ నజ్వల్లజీన జ్వలమూ హల్ హాజా ఇల్లా బషరుమ్ మిత్లుకుమ్. అఫ తఅ్తూనస్ సిహ్ర వ అన్ తుమ్ తుబ్స్విరూన్ (3) | لَاهِيَةٗ قُلُوبُهُمۡۗ وَأَسَرُّواْ ٱلنَّجۡوَى ٱلَّذِينَ ظَلَمُواْ هَلۡ هَٰذَآ إِلَّا بَشَرٞ مِّثۡلُكُمۡۖ أَفَتَأۡتُونَ ٱلسِّحۡرَ وَأَنتُمۡ تُبۡصِرُونَ ③ |
| 4 "నా ప్రభువు భూమ్యాకాశాలలోని ప్రతి మాటనూ ఎరిగిన వాడు. ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు" అని ప్రవక్త అన్నాడు. | కాల రబ్బీ యఅ్లముల్ కౌల ఫి స్సమాఇ వల్ అర్ద్వి వ హువ స్సమీఉల్ అలీమ్ (4) | قَالَ رَبِّي يَعۡلَمُ ٱلۡقَوۡلَ فِي ٱلسَّمَآءِ وَٱلۡأَرۡضِۖ وَهُوَ ٱلسَّمِيعُ ٱلۡعَلِيمُ ④ |

1. లెక్కల ఘడియ అంటే ప్రళయదినం అని భావం. ఆ సమయం క్షణం క్షణం దగ్గర పడుతోంది. రాబోయే ప్రతి సమయం దగ్గరలో ఉన్నట్టే లెక్క. ఆ మాటకొస్తే మృత్యువు కూడా ప్రతి వ్యక్తి పాలిట ఒక 'ప్రళయం' లాంటిదే. అదలా ఉంచితే గడిచిపోయిన కాలం దృష్ట్యా ప్రళయ ఘడియ దగ్గరపడుతోంది. మిగిలి ఉన్న కాలం గడిచిన కాలంకన్నా చాలా తక్కువ. (1వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 5 అంతేకాదు, "ఈ ఖుర్‌ఆన్ పీడ కలల పుట్ట. పైగా ఇతను స్వయంగా దీన్ని కల్పించాడు. అదికాదు, అసలితను ఒక కవి. అదే కాకపోతే వెనుకటి ప్రవక్తలు ఇచ్చిపంపబడినట్లుగా ఇతగాడు కూడా మా వద్దకు ఏదైనా సూచనను ఎందుకు తీసుకు రాడు?!" అని వారంటున్నారు. | బల్ కాలూ అద్వ్‌గాత్సు అహ్‌లామిమ్‌( బలిఫ్‌తరాహు బల్ హువ షాఇర్. ఫల్ యత్‌తినా బి ఆయతిన్‌( కమా ఉర్‌సిలల్ అవ్వలూన్ (5) | بَلْ قَالُوْٓا اَضْغَاثُ اَحْلَامٍۭ بَلِ افْتَرٰىهُ بَلْ هُوَ شَاعِرٌ ۚ فَلْيَأْتِنَا بِاٰيَةٍ كَمَآ اُرْسِلَ الْاَوَّلُوْنَ ﴿٥﴾ |
| 6 వీరికి మునుపు మేము నాశనం చేసిన ఏ జనవాసం కూడా విశ్వసించలేదు. ఇప్పుడు వీళ్లు మాత్రం విశ్వసిస్తారా?! | మా ఆమనత్ కబ్‌లహుమ్ మిన్‌( కర్‌యతిన్ అహ్‌లక్‌నాహా అఫ హుమ్ యుత్‌మినూన్ (6) | مَآ اٰمَنَتْ قَبْلَهُمْ مِّنْ قَرْيَةٍ اَهْلَكْنٰهَا ۚ اَفَهُمْ يُؤْمِنُوْنَ ﴿٦﴾ |
| 7 (ఓ ముహమ్మద్–సఅసం!) నీకు పూర్వం మేము ప్రవక్తలుగా పంపిన వారంతా పురుషులే. వారి వద్దకు మేము మా సందేశాన్ని (వహీని) పంపేవాళ్ళం. ఈ సంగతి మీకు తెలియకపోతే జ్ఞానులను (గ్రంథవహులను) అడిగి తెలుసుకోండి. | వమా అర్‌సల్‌నా కబ్‌లక ఇల్లా రిజాలన్ నూహీ ఇలైహిమ్ ఫస్‌అలూ అహ్‌లజ్జిక్‌రి ఇన్‌( కున్‌(తుమ్ లా తత్‌లమూన్ (7) | وَمَآ اَرْسَلْنَا قَبْلَكَ اِلَّا رِجَالًا نُّوْحِيْٓ اِلَيْهِمْ فَسْـَٔلُوْٓا اَهْلَ الذِّكْرِ اِنْ كُنْتُمْ لَا تَعْلَمُوْنَ ﴿٧﴾ |
| 8 మేము వారి శరీరాన్ని వారు అన్నం తినకుండా ఉండగలిగేలా నిర్మించలేదు. వారు ఎల్లకాలం ఉండేవారు కూడా కాదు. | వమా జఅల్‌నాహుమ్ జసదల్ లా యత్‌కులూన త్త్వఆమ వమా కానూ ఖాలిదీన్ (8) | وَمَا جَعَلْنٰهُمْ جَسَدًا لَّا يَاْكُلُوْنَ الطَّعَامَ وَمَا كَانُوْا خٰلِدِيْنَ ﴿٨﴾ |
| 9 ఆ తరువాత మేము వారికి చేసిన వాగ్దానాలన్నింటినీ సత్యమైనవిగా నిరూపించాము. వారినీ, ఇంకా మేము కోరిన వాళ్ళనూ కాపాడాము. హద్దుమీరిపోయిన వారిని మాత్రం అంతమొందించాము. | త్సుమ్మ స్వదక్‌నాహుముల్ వత్‌ద ఫ అన్‌(జైనాహుమ్ వ మన్ నషాఉ వ అహ్‌లక్‌నల్ ముస్‌రిఫీన్ (9) | ثُمَّ صَدَقْنٰهُمُ الْوَعْدَ فَاَنْجَيْنٰهُمْ وَمَنْ نَّشَاۤءُ وَاَهْلَكْنَا الْمُسْرِفِيْنَ ﴿٩﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ : పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ / ఖ : 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క : కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ / గ : ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూc...అగూc... అన్నట్లు; గటర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ : Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **10** నిశ్చయంగా మేము మీ వద్దకు (ఖుర్ఆన్) గ్రంథాన్ని పంపాము. అందులో మీ కొరకు హితబోధ ఉంది. అయినా మీరు గ్రహించరా? | లకద్ అన్‌(జల్‌నా ఇలైకుమ్ కితాబన్‌( ఫీహి జిక్‌రుకుమ్. అఫ లా తఅ్‌కిలూన్ (10) | لَقَدْ أَنْزَلْنَآ إِلَيْكُمْ كِتٰبًا فِيْهِ ذِكْرُكُمْ ۚ أَفَلَا تَعْقِلُوْنَ ﴿١٠﴾ |
| **11** దురాగతాలకు ఒడిగట్టే ఎన్నో జనవాసాలను మేము చెరిగేశాము. వారి తరువాత (వారి స్థానంలో) మేము మరో జాతిని ప్రభవింప జేశాము. | వ కమ్ కస్వమ్‌నా మిన్‌( కర్‌యతిన్ కానత్ జ్వాలిమతవ్‌( వ అన్‌(షఅ్‌నా బఅ్‌దహా కౌమన్ ఆఖరీన్ (11) | وَكَمْ قَصَمْنَا مِنْ قَرْيَةٍ كَانَتْ ظَالِمَةً وَّأَنْشَأْنَا بَعْدَهَا قَوْمًا اٰخَرِيْنَ ﴿١١﴾ |
| **12** వారు మా శిక్షను పసిగట్ట గానే పలాయనం చిత్తగించారు. | ఫ లమ్మా అహస్సూ బఅ్‌సనా ఇజా హుమ్ మిన్‌హా యర్‌కుదూన్ (12) | فَلَمَّآ أَحَسُّوْا بَأْسَنَآ إِذَا هُمْ مِّنْهَا يَرْكُضُوْنَ ﴿١٢﴾ |
| **13** "పారిపోకండి. మీకు సుఖ సౌఖ్యాలు ఇవ్వబడిన చోటికే, మీ విశ్రాంతి నిలయాల వైపే మరలి పోండి – బహుశా మీరు దానిని గురించి ప్రశ్నించబడతారేమో!" (అని వారితో అనబడింది). | లా తర్‌కుదూ వర్‌జిఊ ఇలా మా ఉత్‌రిఫ్‌తుమ్ ఫీహి వ మసాకినికుమ్ లఅల్లకుమ్ తుస్‌అలూన్ (13) | لَا تَرْكُضُوْا وَارْجِعُوْٓا إِلٰى مَآ أُتْرِفْتُمْ فِيْهِ وَمَسٰكِنِكُمْ لَعَلَّكُمْ تُسْـَٔلُوْنَ ﴿١٣﴾ |
| **14** (దానికి వారు) "మా పాడు గాను! నిశ్చయంగా మేమే దుర్మార్గులం" అని అనసాగారు. | కాలూ యా వైలనా ఇన్నా కున్నా జ్వాలిమీన్ (14) | قَالُوْا يٰوَيْلَنَآ إِنَّا كُنَّا ظٰلِمِيْنَ ﴿١٤﴾ |
| **15** చివరకు మేము వారిని కోత కోసిన చేనులా, చల్లారిపోయిన అగ్నిలా చేసి వేసేంతవరకూ వారు ఆ విధంగా మొత్తుకుంటూనే ఉండి పోయారు. | ఫమా జాలత్ తిల్‌క దఅ్‌వాహుమ్ హత్తా జఅల్‌నాహుమ్ హసీదన్ ఖామిదీన్ (15) | فَمَا زَالَتْ تِّلْكَ دَعْوٰىهُمْ حَتّٰى جَعَلْنٰهُمْ حَصِيْدًا خٰمِدِيْنَ ﴿١٥﴾ |
| **16** మేము ఆకాశాన్నీ భూమినీ, వాటి మధ్యనున్న సమస్తాన్నీ ఏదో ఆటగా సృష్టించలేదు. | వమా ఖలక్‌నస్ సమాఅ వల్ అర్‌ద్వ వమా బైనహుమా లాఇబీన్ (16) | وَمَا خَلَقْنَا السَّمَآءَ وَالْأَرْضَ وَمَا بَيْنَهُمَا لٰعِبِيْنَ ﴿١٦﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 17 ఏదో కాలక్షేపం చేసుకోవాలన్న ఉద్దేశమే మాకుంటే, నిజంగానే, మా వద్దనున్న దానితోనే చేసుకుని ఉండే వారము. | లౌ అరద్‌నా అన్ నత్తఖిజ లహ్‌వల్ లత్తఖజ్‌నాహు మిల్లదున్నా ఇన్‌ కున్నా ఫాఇలీన్ (17) | لَوْ أَرَدْنَآ أَن نَّتَّخِذَ لَهْوًا لَّٱتَّخَذْنَٰهُ مِن لَّدُنَّآ إِن كُنَّا فَٰعِلِينَ ﴿١٧﴾ |
| 18 అది కాదు. మేము సత్యాన్ని అసత్యంపై విసరికొడతాము. అది అసత్యం మాడు బద్దలుగొడుతుంది. దాంతో అది (అసత్యం) అంతమయి పోతుంది. మీరు కల్పించే మాటలన్నీ మీ పాలిట వినాశకరంగా పరిణమిస్తాయి సుమా! | బల్ నఖ్‌జిఫు బిల్ హఖ్ఖి అలల్ బాత్విలి ఫయద్‌మగుహూ ఫ ఇజా హువ జాహిఖ్. వ లకుముల్ వైలు మిమ్మా తస్విఫూన్ (18) | بَلْ نَقْذِفُ بِٱلْحَقِّ عَلَى ٱلْبَٰطِلِ فَيَدْمَغُهُۥ فَإِذَا هُوَ زَاهِقٌ ۚ وَلَكُمُ ٱلْوَيْلُ مِمَّا تَصِفُونَ ﴿١٨﴾ |
| 19 భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ ఆయనదే. ఆయనవద్ద ఉన్న వారు ఆయన్ని ఆరాధించటం పట్ల గర్వం ప్రదర్శించరు. (ఆయన దాస్యం చేస్తూ) అలసిపోరు. | వ లహూ మన్‌ ఫి స్సమావాతి వల్ అర్ద్వి వ వ ఎన్ ఇన్‌దహూ లా యస్‌తక్‌బిరూన అన్ ఇబాద తిహీ వలా యస్‌త హ్‌సిరూన్ (19) | وَلَهُۥ مَن فِى ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضِ ۚ وَمَنْ عِندَهُۥ لَا يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِهِۦ وَلَا يَسْتَحْسِرُونَ ﴿١٩﴾ |
| 20 వారు రేయింబవళ్లు ఆయన పవిత్రతను కొనియాడుతూఉంటారు. ఏమాత్రం బద్ధకం కూడా చూపరు. | యుసబ్బిహూనల్ లైల వ న్నహార లా యఫ్‌తురూన్ (20) | يُسَبِّحُونَ ٱلَّيْلَ وَٱلنَّهَارَ لَا يَفْتُرُونَ ﴿٢٠﴾ |
| 21 ఏమిటీ, వీరు భువిలో దేవుళ్ళుగా కల్పించుకున్నవారు వీరిని సజీవులుగా చేసి నిలబెడతారా? | అమిత్తఖజూ ఆలిహతమ్ మినల్ అర్ద్వి హుమ్ యున్‌షిరూన్ (21) | أَمِ ٱتَّخَذُوٓا۟ ءَالِهَةً مِّنَ ٱلْأَرْضِ هُمْ يُنشِرُونَ ﴿٢١﴾ |
| 22 ఒకవేళ భూమ్యాకాశాలలో అల్లాహ్ గాక ఇతర దేవుళ్ళు కూడా ఉండి ఉంటే ఈ రెండింటిలో అరాచకం ఏర్పడేది. కాబట్టి సింహాసనానికి (అర్ష్‌కు) అధిపతి అయిన అల్లాహ్ వారు కల్పించే భాగస్వామ్య (షిర్క్) విషయాలన్నింటికీ అతీతుడు, పవిత్రుడు. | లౌ కాన ఫీహిమా ఆలిహతున్ ఇల్లల్లాహు ల ఫసదతా. ఫ సుబ్‌హానల్లాహి రబ్బిల్ అర్షి అమ్మా యస్విఫూన్ (22) | لَوْ كَانَ فِيهِمَآ ءَالِهَةٌ إِلَّا ٱللَّهُ لَفَسَدَتَا ۚ فَسُبْحَٰنَ ٱللَّهِ رَبِّ ٱلْعَرْشِ عَمَّا يَصِفُونَ ﴿٢٢﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఘ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **23** ఆయన తాను చేసే పనులకు (ఎవరికీ) జవాబుదారు కాడు. అయితే అందరూ (ఆయన ముందు) జవాబుదారులే. | లా యుస్అలు అమ్మా యఫ్అలు వ హుమ్ యుస్అలూన్ (23) | لَا يُسْـَٔلُ عَمَّا يَفْعَلُ وَهُمْ يُسْـَٔلُوْنَ ﴿٢٣﴾ |
| **24** ఏమిటీ, వారు అల్లాహ్‌ను కాకుండా ఇతర దేవుళ్ళను కూడా కల్పించుకున్నారా? ఒకవేళ వారలా చేస్తే, "మీరు మీ ప్రమాణాన్ని సమర్పించండి. ఇది నా సహచరుల గ్రంథం. నా పూర్వీకుల నిదర్శనం" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. అసలు విషయం ఏమిటంటే వారిలో చాలామందికి యదార్థం తెలియదు. అందుకే వారు విముఖులై ఉన్నారు. | అమిత్తఖజూ మిన్ దూనిహీ ఆలిహహ్. కుల్ హాతూ బుర్హానకుమ్. హాజా జిక్రు మమ్మఇయ వ జిక్రు మన్ కబ్లీ. బల్ అక్సరుహుమ్ లా యఅ్లమూనల్ హక్క ఫహుమ్ ముఅ్రిదూన్ (24) | اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِهٖۤ اٰلِهَةً ؕ قُلْ هَاتُوْا بُرْهَانَكُمْ ۚ هٰذَا ذِكْرُ مَنْ مَّعِيَ وَذِكْرُ مَنْ قَبْلِيْ ؕ بَلْ اَكْثَرُهُمْ لَا يَعْلَمُوْنَ ۙ الْحَقَّ فَهُمْ مُّعْرِضُوْنَ ﴿٢٤﴾ |
| **25** నీకు పూర్వం మేము ఏ ప్రవక్తను పంపినా, "నేను తప్ప మరో ఆరాధ్యుడు లేడు, కనుక మీరు నన్నే ఆరాధించండి" అనే సందేశాన్ని (వహీని) అతనికి పంపాము. | వమా అర్సల్నా మిన్ కబ్లిక మిర్రసూలిన్ ఇల్లా నూహీ ఇలైహి అన్నహూ లా ఇలాహ ఇల్లా అన ఫఅ్బుదూన్ (25) | وَمَاۤ اَرْسَلْنَا مِنْ قَبْلِكَ مِنْ رَّسُوْلٍ اِلَّا نُوْحِيْۤ اِلَيْهِ اَنَّهٗ لَاۤ اِلٰهَ اِلَّاۤ اَنَا فَاعْبُدُوْنِ ﴿٢٥﴾ |
| **26** కరుణామయునికి సంతానం ఉందని వారు (ముష్రిక్కులు) చెబుతున్నారు. (ఇది నిజం కాదు) ఆయన పవిత్రుడు. పైగా వారంతా (దైవదూతలంతా) గౌరవించబడిన ఆయన దాసులు. | వ కాలు త్తఖజర్ రహ్మాను వలదన్ సుబ్హానహ్. బల్ ఇబాదుమ్ ముక్రమూన్ (26) | وَقَالُوا اتَّخَذَ الرَّحْمٰنُ وَلَدًا سُبْحٰنَهٗ ؕ بَلْ عِبَادٌ مُّكْرَمُوْنَ ﴿٢٦﴾ |
| **27** ఏ విషయంలోనూ వారు ఆయనకంటే ముందు మాట్లాడరు. పైగా ఆయన ఆజ్ఞను ఖచ్చితంగా పాటిస్తారు. | లా యస్బికూనహూ బిల్ కౌలి వ హుమ్ బి అమ్రిహీ యఅ్మలూన్ (27) | لَا يَسْبِقُوْنَهٗ بِالْقَوْلِ وَهُمْ بِاَمْرِهٖ يَعْمَلُوْنَ ﴿٢٧﴾ |

| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు. మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **28** వారికి ముందున్నవాటి గురించి, వెనుక ఉన్న వాటి గురించి కూడా ఆయనకు తెలుసు. సిఫారసు వినటానికి అల్లాహ్ ఇష్టపడినవారి విషయంలో తప్ప వారు ఎవరి గురించి కూడా సిఫారసు చేయ జాలరు. వారు స్వయంగా అల్లాహ్ రౌద్రానికి భీతిల్లుతూ ఉంటారు. | యఅ్‌లము మా బైన ఐదీహిమ్ వమా ఖల్‌ఫహుమ్ వలా యష్‌ఫఊన ఇల్లా లిమనిర్‌తద్వా వ హుమ్ మిన్ ఖష్‌యతిహీ ముష్‌ఫికూన్ (28) | يَعۡلَمُ مَا بَيۡنَ اَيۡدِيۡهِمۡ وَمَا خَلۡفَهُمۡ وَلَا يَشۡفَعُوۡنَ ۙ اِلَّا لِمَنِ ارۡتَضٰى وَهُمۡ مِّنۡ خَشۡيَتِهٖ مُشۡفِقُوۡنَ ﴿۲۸﴾ |
| **29** వారిలో ఎవరయినా "అల్లాహ్ తోపాటు నేనూ పూజ్యుడినే" అని అంటే మేమతన్ని నరక యాతనకు గురిచేస్తాము. మేము దుర్మార్గులకు వొసగే ప్రతిఫలం ఇదే. | వ మయ్ యకుల్ మిన్‌హుమ్ ఇన్నీ ఇలాహుమ్ మిన్ దూనిహీ ఫ జాలిక నజ్‌జీహి జహన్నమ్. కజాలిక నజ్‌జిజ్ జ్వాలిమీన్ (29) | وَمَنۡ يَّقُلۡ مِنۡهُمۡ اِنِّىۡۤ اِلٰهٌ مِّنۡ دُوۡنِهٖ فَذٰلِكَ نَجۡزِيۡهِ جَهَنَّمَ ؕ كَذٰلِكَ نَجۡزِى الظّٰلِمِيۡنَ ﴿۲۹﴾ |
| **30** భూమ్యాకాశాలు కలిసి వుండగా, మేము వాటిని విడదీసిన వైనాన్ని తిరస్కారులు చూడలేదా? ఇంకా, ప్రాణమున్న ప్రతి దానినీ మేము నీటితోనే చేశాము. అయి నప్పటికీ వీళ్లు విశ్వసించరా? | అవ లమ్ యరల్లజీన కఫరూ అన్న స్సమావాతి వల్ అర్‌ద్వ కానతా రత్‌కన్ ఫ ఫతక్‌నాహుమా. వ జఅల్‌నా మినల్ మాఇ కుల్ల షైఇన్ హయ్యి. అఫలా యుఅ్‌మినూన్ (30) | اَوَلَمۡ يَرَ الَّذِيۡنَ كَفَرُوۡۤا اَنَّ السَّمٰوٰتِ وَالۡاَرۡضَ كَانَتَا رَتۡقًا فَفَتَقۡنٰهُمَا ؕ وَجَعَلۡنَا مِنَ الۡمَآءِ كُلَّ شَىۡءٍ حَىٍّ ؕ اَفَلَا يُؤۡمِنُوۡنَ ﴿۳۰﴾ |
| **31** భూమి వారిని కుదిపివేయ కుండా ఉండటానికని మేము అందులో పర్వతాలను చేశాము. వారు తమ మార్గాలను పొందటానికి అందులో సువిశాలమైన రహదార్లను ఏర్పరచాము. | వ జఅల్‌నా ఫిల్ అర్‌ద్వి రవాసియ అన్ తమీద బిహిమ్. వ జఅల్‌నా ఫీహా ఫిజాజన్ సుబులల్ లఅల్లహుమ్ యహ్‌తదూన్ (31) | وَجَعَلۡنَا فِى الۡاَرۡضِ رَوَاسِىَ اَنۡ تَمِيۡدَ بِهِمۡ ۖ وَجَعَلۡنَا فِيۡهَا فِجَاجًا سُبُلًا لَّعَلَّهُمۡ يَهۡتَدُوۡنَ ﴿۳۱﴾ |
| **32** మరి ఆకాశాన్ని సురక్షితమైన కప్పుగా చేసినది కూడా మేమే. కాని ప్రజలు దాని సూచనలపై (పని తనంపై, సృష్టి ప్రక్రియపై) బొత్తిగా ధ్యాస కనబరచరు. | వ జఅల్‌న స్సమాఅ సక్‌ఫమ్ మహ్‌ఫూజ్వా. వ హుమ్ అన్ ఆయాతిహా ముఅ్‌రిద్వూన్ (32) | وَجَعَلۡنَا السَّمَآءَ سَقۡفًا مَّحۡفُوۡظًا ۖۚ وَّهُمۡ عَنۡ اٰيٰتِهَا مُعۡرِضُوۡنَ ﴿۳۲﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౦...అగూ౦... అన్నట్లు; గటర్ గూ౦... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **33** రేయింబవళ్లనూ, సూర్యచంద్రులనూ సృష్టించినవాడు కూడా ఆయనే. వాటిలో ప్రతిదీ తన తన కక్ష్యలో తేలియాడుతూ ఉంది. | వ హువల్లజీ ఖలకల్ లైల వన్నహార వష్షమ్స వల్ కమర్. కుల్లున్ ఫీ ఫలకియ్ యస్బహూన్ (33) | وَهُوَالَّذِيْ خَلَقَ الَّيْلَ وَالنَّهَارَ وَالشَّمْسَ وَالْقَمَرَ ۭ كُلٌّ فِيْ فَلَكٍ يَّسْبَحُوْنَ ۝ |
| **34** (ఓ ప్రవక్తా!)నీకు పూర్వం కూడా మేము ఏ మానవుణ్ణీ శాశ్వతంగా జీవించి ఉండేట్లుగా చేయలేదు. ఒకవేళ నువ్వు చనిపోతే, వాళ్లు మాత్రం శాశ్వతంగా బ్రతికిఉంటారా ఏమిటీ? | వమా జఅల్నా లి బషరిమ్ మిన్ కబ్లికల్ ఖుల్ద్. అఫ ఇమ్మిత్త ఫ హుముల్ ఖాలిదూన్ (34) | وَمَا جَعَلْنَا لِبَشَرٍ مِّنْ قَبْلِكَ الْخُلْدَ ۭ اَفَاۗىِٕنْ مِّتَّ فَهُمُ الْخٰلِدُوْنَ ۝ |
| **35** ప్రతి ప్రాణీ మృత్యువును చవి చూడవలసిందే. మేము మిమ్మల్ని పరీక్షించే నిమిత్తం కష్టసుఖాలకు (కలిమి లేములకు) గురిచేస్తూ ఉంటాము. ఎట్టకేలకు మీరు మా వద్దకే మరలించబడతారు. | కుల్లు నఫ్సిన్ జాఇకతుల్ మౌత్. వ నబ్లూకుమ్ బి ష్షర్రి వల్ ఖైరి ఫిత్నహ్. వ ఇలైనా తుర్జఊన్ (35) | كُلُّ نَفْسٍ ذَاۗىِٕقَةُ الْمَوْتِ ۭ وَنَبْلُوْكُمْ بِالشَّرِّ وَالْخَيْرِ فِتْنَةً ۭ وَاِلَيْنَا تُرْجَعُوْنَ ۝ |
| **36** ఈ అవిశ్వాసులు నిన్ను చూసినప్పుడల్లా నిన్ను ఎగతాళి చేయటం తప్ప వారికి వేరే పనీపాటా లేదు. "మీ దేవుళ్లను గురించి (చెడుగా) ప్రస్తావించేది ఈయన గారేనా!?" అని (వెటకారంగా) వారంటారు. మరి (చూడబోతే) కరుణామయుని ప్రస్తావన రాగానే తిరస్కారానికి పాల్పడుతున్నది వారే. | వ ఇజా రఆక ల్లజీన కఫరూ ఇయ్ యత్తఖిజూనక ఇల్లా హుజువా. అ హాజల్లజీ యజ్కురు ఆలిహతకుమ్. వ హుమ్ బి జిక్రిర్ రహ్మాని హుమ్ కాఫిరూన్ (36) | وَاِذَا رَاٰكَ الَّذِيْنَ كَفَرُوْٓا اِنْ يَّتَّخِذُوْنَكَ اِلَّا هُزُوًا ۭ اَھٰذَا الَّذِيْ يَذْكُرُ اٰلِهَتَكُمْ ۚ وَهُمْ بِذِكْرِ الرَّحْمٰنِ هُمْ كٰفِرُوْنَ ۝ |
| **37** మానవుడు మహా తొందర పాటు స్వభావిగా పుట్టించబడ్డాడు. మీకు నా సూచనలను ఇప్పుడే చూపిస్తాను– కనుక నన్ను తొందరపెట్టకండి. | ఖులికల్ ఇన్సాను మిన్ అజల్. స ఉరీకుమ్ ఆయాతీ ఫలా తస్తఅ్జిలూన్ (37) | خُلِقَ الْاِنْسَانُ مِنْ عَجَلٍ ۭ سَاُورِيْكُمْ اٰيٰتِيْ فَلَا تَسْتَعْجِلُوْنِ ۝ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ: 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 38 "మీరు సత్యవంతులే అయితే ఆ వాగ్దానం ఎప్పుడు సంభవిస్తుందో చెప్పండి?"అని వారు అంటున్నారు. | వ యకూలూన మతా హాజల్ వఅ్‌దు ఇన్ కున్‌తుమ్ స్వాదికీన్ (38) | وَيَقُولُونَ مَتَىٰ هَٰذَا الْوَعْدُ إِن كُنتُمْ صَادِقِينَ ﴿٣٨﴾ |
| 39 ఆ సమయంలో తాము ఈ నరకాగ్నిని తమ ముఖాల నుంచి గానీ, తమ వీపుల నుంచి గానీ తొలగించజాలరనీ, తమకు సహాయం కూడా అందజాలదనీ అవిశ్వాసులు తెలుసుకుంటే ఎంత బావుంటుంది! | లౌ యఅ్‌లము ల్లజీన కఫరూ హీన లా యకుఫ్ఫూన అన్ వుజూహిహిమున్ నార వలా అన్ జ్వుహూరిహిమ్ వలాహుమ్ యున్‌స్వరూన్ (39) | لَوْ يَعْلَمُ الَّذِينَ كَفَرُوا حِينَ لَا يَكُفُّونَ عَن وُجُوهِهِمُ النَّارَ وَلَا عَن ظُهُورِهِمْ وَلَا هُمْ يُنصَرُونَ ﴿٣٩﴾ |
| 40 (అవును!) ఆ ఘడియ అకస్మాత్తుగా వారిపై వచ్చిపడుతుంది. అది వారిని ఉక్కిరిబిక్కిరి చేసేస్తుంది. మరి వారు దాన్ని దాట వేయనూ లేరు, కొద్దిపాటి గడువు కూడా వారికి ఇవ్వబడదు. | బల్ తఅ్‌తీహిమ్ బగ్‌తతన్ ఫ తబ్‌హతుహుమ్ ఫలా యస్‌తతీవూన రద్దహా వలాహుమ్ యున్‌జ్వరూన్ (40) | بَلْ تَأْتِيهِم بَغْتَةً فَتَبْهَتُهُمْ فَلَا يَسْتَطِيعُونَ رَدَّهَا وَلَا هُمْ يُنظَرُونَ ﴿٤٠﴾ |
| 41 (ఓ ముహమ్మద్ – సఅసం!) నీకు పూర్వం వచ్చిన ప్రవక్తలను కూడా పరిహసించటం జరిగింది. అయితే చివరికి పరిహసిస్తూ ఉన్న వారికే, తాము పరిహసించినది చుట్టుకున్నది. | వలకదిస్‌తుహ్‌జిఅ బి రుసులి మ్మిన్ కబ్‌లిక ఫ హాక బిల్లజీన సఖిరూ మిన్‌హుమ్ మా కానూ బిహీ యస్‌తహ్‌జిఊన్ (41) | وَلَقَدِ اسْتُهْزِئَ بِرُسُلٍ مِّن قَبْلِكَ فَحَاقَ بِالَّذِينَ سَخِرُوا مِنْهُم مَّا كَانُوا بِهِ يَسْتَهْزِئُونَ ﴿٤١﴾ |
| 42 "(ఓ ప్రవక్తా!) కరుణామయుని (ఆగ్రహం) నుంచి రేయీ పగలూ మిమ్మల్ని రక్షించగలవాడెవడు?" అని వారిని అడుగు. అసలు విషయమేమిటంటే వాళ్లు తమ ప్రభువు ధ్యానం పట్ల విముఖులై ఉన్నారు. | కుల్ మయ్ యక్‌లఉకుమ్ బిల్ లైలి వన్నహారి మిన ర్రహ్మాన్. బల్ హుమ్ అన్ జిక్రి రబ్బిహిమ్ ముఅ్‌రిదూన్ (42) | قُلْ مَن يَكْلَؤُكُم بِاللَّيْلِ وَالنَّهَارِ مِنَ الرَّحْمَٰنِ ۗ بَلْ هُمْ عَن ذِكْرِ رَبِّهِم مُّعْرِضُونَ ﴿٤٢﴾ |

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూc...అగ్హూc... అన్నట్లు; గ్టర్ గ్హూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 43 ఏమిటీ, మేము తప్ప వారిని ఆపదల నుంచి కాపాడే వేరే దేవుళ్లు కూడా ఎవరయినా ఉన్నారా? వారు స్వయంగా తమకు సహాయం చేసుకునే శక్తిని కలిగిలేరు. మా తరఫున కూడా వారికెలాంటి అండదండలూ లేవు. | అమ్ లహుమ్ ఆలిహతున్ c తమ్నఉహుమ్ మిన్ c దూనినా. లా యస్తతీఉన నస్ర అన్ cఫుసిహిమ్ వలాహుమ్ మిన్నా యుస్హబూన్ (43) | أَمْ لَهُمْ آلِهَةٌ تَمْنَعُهُم مِّن دُونِنَا ۚ لَا يَسْتَطِيعُونَ نَصْرَ أَنفُسِهِمْ وَلَا هُم مِّنَّا يُصْحَبُونَ ﴿٤٣﴾ |
| 44 పైగా మేము వారికీ, వారి తాత ముత్తాతలకూ జీవనసామగ్రిని ఇచ్చాము. చివరికి (దాన్ని అనుభవిస్తూనే) వారి ఆయుషు గడచి పోయింది. మేము భూమిని దాని అంచుల నుంచి కుదించుకుంటూ రావటాన్ని వారు చూడటం లేదా? ఏమిటి, ఇప్పటికీ వీళ్ళే ప్రాబల్యం వహిస్తారటనా? | బల్ మత్తత్నా హాఉలాఇ వ ఆబాఅహుమ్ హత్తా త్వాల అలైహిముల్ ఉముర్. అఫలా యరౌన అన్నా నత్తిల్ అర్ద్వ నన్ cకుస్వుహా మిన్ అత్వ్రాఫిహా అఫ హుముల్ గాలిబూన్ (44) | بَلْ مَتَّعْنَا هَٰؤُلَاءِ وَآبَاءَهُمْ حَتَّىٰ طَالَ عَلَيْهِمُ الْعُمُرُ ۗ أَفَلَا يَرَوْنَ أَنَّا نَأْتِي الْأَرْضَ نَنقُصُهَا مِنْ أَطْرَافِهَا ۚ أَفَهُمُ الْغَالِبُونَ ﴿٤٤﴾ |
| 45(ఓ ప్రవక్తా!) "నేను మిమ్మల్ని కేవలం దైవసందేశం (వహీ) ఆధారంగా హెచ్చరిస్తున్నాను" అని వారికి చెప్పు. అయితే తమను హెచ్చరించినప్పుడు, చెవిటివారు ఆ పిలుపును వినరు. | కుల్ ఇన్నమా ఉన్ cజిరు కుమ్ బిల్ వహ్యి వలా యస్మఉ స్సుమ్ము ద్దుఆఅ ఇజా మా యున్ cజరూన్ (45) | قُلْ إِنَّمَا أُنذِرُكُم بِالْوَحْيِ ۚ وَلَا يَسْمَعُ الصُّمُّ الدُّعَاءَ إِذَا مَا يُنذَرُونَ ﴿٤٥﴾ |
| 46 ఒకవేళ నీ ప్రభువు శిక్షా తాకిడి వారికి ఏ కాస్త తగిలినా "అయ్యో! మా పాడుగాను! ముమ్మాటికీ మేమే దుర్మార్గులం" అని హాహాకారాలు చేస్తారు. | వల ఇమ్ మస్సత్హుమ్ నఫ్హతుమ్ మిన్ అజాబి రబ్బిక ల యకూలున్న యా వైలనా ఇన్నా కున్నా జ్వాలిమీన్ (46) | وَلَئِن مَّسَّتْهُمْ نَفْحَةٌ مِّنْ عَذَابِ رَبِّكَ لَيَقُولُنَّ يَا وَيْلَنَا إِنَّا كُنَّا ظَالِمِينَ ﴿٤٦﴾ |
| 47 మేము ప్రళయ దినాన న్యాయంగా తూచే త్రాసులను నెలకొల్పుతాము. మరి ఏ ప్రాణికీ | వ నద్వఉల్ మవాజీనల్ కిస్త్వ లి యౌమిల్ కియామతి ఫలా తుజ్లము నఫ్సున్ c షైఆ. | وَنَضَعُ الْمَوَازِينَ الْقِسْطَ لِيَوْمِ الْقِيَامَةِ فَلَا تُظْلَمُ نَفْسٌ شَيْئًا ۖ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ع / అ : అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث / త్స : 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ز ذ / జె : 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ / జ్వ : నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| రవంత అన్యాయం కూడా జరగదు. ఒకవేళ ఆవగింజంత ఆచరణ ఉన్నా మేము దానిని హాజరుపరుస్తాము. లెక్క తీసుకోవటానికి మేము చాలు. | వ ఇన్‌ కాన మిత్స్‌కాల హబ్బతిమ్ మిన్‌ ఖర్‌దలిన్ అతైనా బిహా వ కఫా బినా హాసిబీన్ (47) | وَإِنْ كَانَ مِثْقَالَ حَبَّةٍ مِّنْ خَرْدَلٍ أَتَيْنَا بِهَا ۗ وَكَفَىٰ بِنَا حَاسِبِينَ ﴿٤٧﴾ |
| **48** మేము మూసా, హారూనులకు తీర్పులు చేసే గీటురాయిని, జ్యోతినీ, భయభక్తులు గల వారికి హితోపదేశంతో కూడిన గ్రంథాన్నీఇచ్చాము. | వ లకద్ ఆతైనా మూసా వ హారూనల్ ఫుర్‌కాన వ ద్వియా అవ్‌ వ జిక్‌రల్ లిల్ ముత్తకీన్ (48) | وَلَقَدْ آتَيْنَا مُوسَىٰ وَهَارُونَ الْفُرْقَانَ وَضِيَاءً وَذِكْرًا لِّلْمُتَّقِينَ ﴿٤٨﴾ |
| **49** తమ ప్రభువును చూడకుండానే భయపడే భక్తులు వారు. ప్రళయ ఘడియపట్ల (గల తలంపుతోనే) వారు వణికిపోతారు. | అల్లజీన యఖ్‌షౌన రబ్బహుమ్ బిల్ గైబి వ హుమ్ మిన స్సాఅతి ముష్ఫికూన్ (49) | الَّذِينَ يَخْشَوْنَ رَبَّهُم بِالْغَيْبِ وَهُم مِّنَ السَّاعَةِ مُشْفِقُونَ ﴿٤٩﴾ |
| **50** ఇది శుభప్రదమైన ఉపదేశం. దీనిని అవతరింపజేసినది కూడా మేమే. అయినా మీరు దీనిని త్రోసి పుచ్చుతున్నారా? | వ హాజా జిక్‌రుమ్ ముబారకున్ అన్‌జల్‌నాహ్. అఫ అన్‌తుమ్ లహూ మున్‌కిరూన్ (50) | وَهَٰذَا ذِكْرٌ مُّبَارَكٌ أَنزَلْنَاهُ ۚ أَفَأَنتُمْ لَهُ مُنكِرُونَ ﴿٥٠﴾ |
| **51** అంతకుముందే మేము ఇబ్రాహీముకు అతని మార్గదర్శకత్వాన్ని (ప్రజ్ఞను) ప్రసాదించాము. అతని (యోగ్యత) గురించి మాకు ముందు నుంచే బాగా తెలుసు. | వ లకద్ ఆతైనా ఇబ్‌రాహీమ రుష్‌దహూ మిన్‌ కబ్‌లు వ కున్నా బిహీ ఆలిమీన్ (51) | وَلَقَدْ آتَيْنَا إِبْرَاهِيمَ رُشْدَهُ مِن قَبْلُ وَكُنَّا بِهِ عَالِمِينَ ﴿٥١﴾ |
| **52** అతను తన తండ్రితో, తన జాతి వారితో, "ఇంతకీ మీరు ఇంతటి శ్రద్ధాభక్తులతో పూజిస్తూ కూర్చున్న ఈ విగ్రహాల సంగతేమిటీ?" అని అడిగినప్పుడు, | ఇజ్ కాల లి అబీహి వ కౌమిహీ మా హాజిహి త్తమాత్సీలు ల్లతీ అన్‌తుమ్ లహా ఆకిఫూన్ (52) | إِذْ قَالَ لِأَبِيهِ وَقَوْمِهِ مَا هَٰذِهِ التَّمَاثِيلُ الَّتِي أَنتُمْ لَهَا عَاكِفُونَ ﴿٥٢﴾ |
| **53** "మా తాతముత్తాతలు వీటిని పూజిస్తూ ఉండగా మేము చూసి ఉన్నాము" అని వారంతా సమాధానమిచ్చారు. | కాలూ వజద్‌నా ఆబాఅనా లహా ఆబిదీన్ (53) | قَالُوا وَجَدْنَا آبَاءَنَا لَهَا عَابِدِينَ ﴿٥٣﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 54 "అలాగయితే మీరూ, మీ తాత ముత్తాతలంతా స్పష్టమైన అపమార్గానికి లోనైఉన్నారు" అని అతను అన్నాడు. | కాల లకద్ కున్‌తుమ్ అన్‌తుమ్ వ అబాఉకుమ్ ఫీ ద్వలాలిమ్ ముబీన్ (54) | قَالَ لَقَدْ كُنْتُمْ اَنْتُمْ وَاٰبَآؤُكُمْ فِيْ ضَلٰلٍ مُّبِيْنٍ ﴿٥٤﴾ |
| 55 "ఏమిటీ? నువ్వు మా వద్దకు నిజంగానే సత్యం తీసుకునివచ్చావా? లేక ఇట్టే ఆటపట్టిస్తు న్నావా?"అని అడిగారు వారు. | కాలూ అ జిఅ్‌తనా బిల్ హక్కి అమ్ అన్‌త మినల్లాఇబీన్ (55) | قَالُوْٓا اَجِئْتَنَا بِالْحَقِّ اَمْ اَنْتَ مِنَ اللّٰعِبِيْنَ ﴿٥٥﴾ |
| 56 అతను ఇలా చెప్పాడు: "కాదు, వాస్తవానికి భూమ్యాకాశాల ప్రభువే మీ ప్రభువు. ఆయనే వాటిని సృష్టించాడు. ఈ విషయానికి సాక్ష్యమిచ్చే వారిలో నేనూ ఒకణ్ణి. | కాల బర్రబ్బుకుమ్ రబ్బుస్సమావాతి వల్ అర్ద్వి ల్లజీ ఫత్వరహున్న వ అన అలా జాలికుమ్ మిన ష్షాహిదీన్ (56) | قَالَ بَلْ رَّبُّكُمْ رَبُّ السَّمٰوٰتِ وَالْاَرْضِ الَّذِيْ فَطَرَهُنَّ ۖ وَاَنَا عَلٰى ذٰلِكُمْ مِّنَ الشّٰهِدِيْنَ ﴿٥٦﴾ |
| 57 "అల్లాహ్ సాక్షిగా చెబుతున్నాను. మీరు వెనుతిరిగి వెళ్ళిపోయిన తరువాత నేను మీ విగ్రహాల అంతు చూస్తాను." | వ తల్లాహి ల అకీదన్న అస్నామకుమ్ బఅ్‌ద అన్‌ తువల్లూ ముద్‌బిరీన్ (57) | وَتَاللّٰهِ لَاَكِيْدَنَّ اَصْنَامَكُمْ بَعْدَ اَنْ تُوَلُّوْا مُدْبِرِيْنَ ﴿٥٧﴾ |
| 58 ఆ తరువాత అతను వాటన్నింటినీ ముక్కలు ముక్కలుగా పగులగొట్టాడు. అయితే పెద్ద విగ్రహాన్ని మాత్రం విడిచి పెట్టాడు. వారంతా దానివైపు మరలటానికే (అలా చేశాడు).[2] | ఫ జఅలహుమ్ జుజాజన్ ఇల్లా కబీర ల్లహుమ్ లఅల్లహుమ్ ఇలైహి యర్‌జిఊన్ (58) | فَجَعَلَهُمْ جُذٰذًا اِلَّا كَبِيْرًا لَّهُمْ لَعَلَّهُمْ اِلَيْهِ يَرْجِعُوْنَ ﴿٥٨﴾ |
| 59 "మా దేవుళ్లకు ఈ దుర్గతిని పట్టించిందెవరు?వాడెవడో నిజంగా | కాలూ మన్‌ ఫఅల హాజా బి | قَالُوْا مَنْ فَعَلَ هٰذَا بِاٰلِهَتِنَآ اِنَّهٗ |

2. వారంతా పండుగ జరుపుకోవటానికి ఊరు విడిచి బయటికి వెళ్ళిన రోజున, హజ్రత్ ఇబ్రాహీం (అలైహిస్సలాం) అందివచ్చిన అవకాశాన్ని దొరకబుచ్చుకుని, వారి విగ్రహాలన్నింటినీ విరగ్గొట్టారు. అక్కడున్న పెద్ద విగ్రహం జోలికి మాత్రం పోలేదు. గొడ్డలిని ఆ విగ్రహం చేతిలో పెట్టారని ఒక కథనం ఉంది. ఎవరయినా వచ్చి అడిగితే, 'ఏమో ఆ పెద్ద విగ్రహాన్నే అడగండి' అని చెప్పడానికే అలా చేశారు.(58వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ్ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| పెద్ద దుర్మార్గుడే" అని వారు అనసాగారు. | ఆలిహతినా ఇన్నహూ ల మినజ్వాలిమీన్ (59) | لَمِنَ الظّٰلِمِيْنَ ﴿٥٩﴾ |
| **60** "ఒక యువకుడు మా విగ్రహాలను గురించి (చెడుగా) ప్రస్తావించటం మేము విన్నాము. అతను ఇబ్రాహీంగా పిలువబడతాడు" అని కొందరు చెప్పారు. | కాలూ సమిత్‌నా ఫతయ్ ( యజ్‌కురుహుమ్ యుకాలు లహూ ఇబ్‌రాహీమ్ (60) | قَالُوْا سَمِعْنَا فَتًى يَّذْكُرُهُمْ يُقَالُ لَهٗۤ اِبْرٰهِيْمُ ﴿٦٠﴾ |
| **61** "అయితే అతన్ని ప్రజలందరి సమక్షంలోకి తీసుకురండి, అందరూ అతనికి ప్రత్యక్ష సాక్ష్యంగా ఉంటార"ని అన్నారు. | కాలూ ఫత్‌తూ బిహీ అలా అత్‌యుని న్నాసి లఅల్లహుమ్ యష్‌హదూన్ (61) | قَالُوْا فَاْتُوْا بِهٖ عَلٰۤى اَعْيُنِ النَّاسِ لَعَلَّهُمْ يَشْهَدُوْنَ ﴿٦١﴾ |
| **62** "ఓ ఇబ్రాహీం! మా విగ్రహాలకు ఈ (దు)స్థితిని కలిగించింది నువ్వేనా?" అని అతన్ని అడిగారు. | కాలూ అ అన్(త ఫఅల్‌త హాజా బి ఆలిహతినా యా ఇబ్‌రాహీమ్ (62) | قَالُوْۤا ءَاَنْتَ فَعَلْتَ هٰذَا بِاٰلِهَتِنَا يٰۤاِبْرٰهِيْمُ ﴿٦٢﴾ |
| **63** "ఆహా! ఆ పనిని వీళ్ళ పెద్దాయనే చేశాడు. ఒకవేళ వాళ్లు చెప్పగలిగితే వాళ్లనే అడిగి తెలుసుకోండి" అన్నాడు ఇబ్రాహీం. | కాల బల్ ఫఅలహ్. కబీరుహుమ్ హాజా ఫస్‌అలూహుమ్ ఇన్( కానూ యన్(త్వికూన్ (63) | قَالَ بَلْ فَعَلَهٗ ۖ كَبِيْرُهُمْ هٰذَا فَسْـَٔلُوْهُمْ اِنْ كَانُوْا يَنْطِقُوْنَ ﴿٦٣﴾ |
| **64** దాంతో వారు మనసుల్లోనే (వాస్తవాన్ని ఒప్పుకుని,) "అసలు దుర్మార్గులు మీరే కదా!" అని (పరస్పరం) గొణుక్కున్నారు. | ఫ రజఊ ఇలా అన్(ఫుసిహిమ్ ఫ కాలూ ఇన్నకుమ్ అన్తుముజ్వాలిమూన్ (64) | فَرَجَعُوْۤا اِلٰۤى اَنْفُسِهِمْ فَقَالُوْۤا اِنَّكُمْ اَنْتُمُ الظّٰلِمُوْنَ ﴿٦٤﴾ |
| **65** కాని తరువాత వారి బుద్ధి తలక్రిందులైంది; "ఇవి మాట్లాడలేవన్న సంగతి నీకూ తెలుసు కదా!" అన్నారు వారు. | త్సుమ్మ నుకిసూ అలా రుఊసిహిమ్. లకద్ అలిమ్‌త మా హాఉలాఇ యన్(త్వికూన్ (65) | ثُمَّ نُكِسُوْا عَلٰى رُءُوْسِهِمْ ۚ لَقَدْ عَلِمْتَ مَا هٰۤؤُلَآءِ يَنْطِقُوْنَ ﴿٦٥﴾ |
| **66** (ఇబ్రాహీమ్ అప్పటికప్పుడే) అడిగేశాడు: "(మీ పరిస్థితి కడు | కాల అఫ తత్‌బుదూన మిన్( దూనిల్లాహి మాలా యన్ఫఉ | قَالَ اَفَتَعْبُدُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ مَا |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| శోచనీయం!) మీరు అల్లాహ్‌ను వదలి మీకు ఏమాత్రం లాభం గానీ, నష్టంగానీ కలిగించలేని వాటిని పూజిస్తున్నారా?" | కుమ్ షైఅవ్ వలా యదుర్రు కుమ్ (66) | لَا يَنْفَعُكُمْ شَيْـًٔا وَّلَا يَضُرُّكُمْ ﴿٦٦﴾ |
| 67"ధూత్కారం, మీపైనా, అల్లాహ్‌ను కాదని మీరు పూజించే దేవుళ్ళపైనా. మీకు ఈపాటి ఇంగిత జ్ఞానం కూడా లేదా?" | ఉఫ్ఫిల్లకుమ్ వ లిమా తఅ్‌బుదూన మిన్ దూనిల్లాహ్. అఫలా తఅ్‌ఖిలూన్ (67) | أُفٍّ لَّكُمْ وَلِمَا تَعْبُدُونَ مِنْ دُونِ اللّٰهِ ۖ أَفَلَا تَعْقِلُونَ ﴿٦٧﴾ |
| 68 (దానికి వారి అహం దెబ్బ తిన్నది) "మీరేదన్నా చేయాలనే అనుకుంటే ఇతన్ని అగ్నికి ఆహుతి చేయండి. మీ దేవుళ్లకు సహాయంగా నిలబడండి" అని వారన్నారు. | కాలూ హర్రిఖూహు వన్సురూ ఆలిహతకుమ్ ఇన్ కున్తుమ్ ఫాఇలీన్ (68) | قَالُوْا حَرِّقُوْهُ وَانْصُرُوْٓا اٰلِهَتَكُمْ اِنْ كُنْتُمْ فٰعِلِيْنَ ﴿٦٨﴾ |
| 69 "ఓ అగ్నీ, నువ్వు ఇబ్రాహీమ్ కొరకు చల్లగానూ, సురక్షితంగానూ మారిపో"అని మేము ఆదేశించాము. | ఖుల్నా యా నారు కూనీ బర్‌దవ్ వ సలామన్ అలా ఇబ్‌రాహీమ్ (69) | قُلْنَا يٰنَارُ كُوْنِيْ بَرْدًا وَّسَلٰمًا عَلٰٓى اِبْرٰهِيْمَ ﴿٦٩﴾ |
| 70 వారు ఇబ్రాహీముకు కీడు చేయాలనుకున్నారు. కాని మేము వాళ్ళనే ఎక్కువగా నష్టానికి గురి చేశాము. | వ అరాదూ బిహీ కైదన్ ఫ జఅల్‌నాహుముల్ అఖ్‌సరీన్ (70) | وَاَرَادُوْا بِهٖ كَيْدًا فَجَعَلْنٰهُمُ الْاَخْسَرِيْنَ ﴿٧٠﴾ |
| 71 మేము అతనినీ, లూతునూ కాపాడి, లోకవాసుల కోసం శుభాలను పొందుపరచిన భూభాగం వైపుకు తీసుకువెళ్ళాము. | వ నజ్జైనాహు వ లూత్వన్ ఇలల్ అర్ద్వి ల్లతీ బారక్‌నా ఫీహా లిల్ ఆలమీన్ (71) | وَنَجَّيْنٰهُ وَلُوْطًا اِلَى الْاَرْضِ الَّتِيْ بٰرَكْنَا فِيْهَا لِلْعٰلَمِيْنَ ﴿٧١﴾ |
| 72 ఇంకా మేము అతనికి (ఇబ్రాహీమునకు) ఇస్‌హాఖును ప్రసాదించాము. ఆపైన అదనంగా (మనవడిగా) యాఖూబును కూడా అనుగ్రహించాము. వారందరినీ సద్వర్తనులుగా చేశాము. | వ వహబ్‌నా లహూ ఇస్‌హాక్ వ యఅ్‌ఖూబ నాఫిలహ్. వ కుల్లన్ జఅల్‌నా స్వాలిహీన్ (72) | وَوَهَبْنَا لَهٗٓ اِسْحٰقَ ۖ وَيَعْقُوْبَ نَافِلَةً ۖ وَكُلًّا جَعَلْنَا صٰلِحِيْنَ ﴿٧٢﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

ఆరబీ ఉచ్చారణకై ఏదైనా ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **73** ఇంకా – మా ఆదేశానుసారం ప్రజలకు మార్గదర్శకత్వం వహించటానికి మేము వారిని ఇమాములు (నాయకులు)గా తీర్చి దిద్దాము. పుణ్యకార్యాలు చేస్తూ ఉండాలనీ, నమాజులను నెలకొల్పుతూ ఉండాలనీ, జకాత్ (దానాన్ని) చెల్లిస్తూ ఉండాలనీ మేము వారికి సూచించాము (వారి వైపుకు వహీ పంపాము). వారంతా మమ్మల్నే ఆరాధించే వారు. | వ జఅల్‌నాహుమ్ అఇమ్మతయ్ం యహ్‌దూన బి అమ్‌రినా వ అవ్‌హైనా ఇలైహిమ్ ఫిఅ్‌లల్ ఖైరాతి వ ఇఖామ స్సలాతి వ ఈతాఅ జ్జకాహ్. వ కానూ లనా ఆబిదీన్ (73) | وَجَعَلْنٰهُمْ اَىِٕمَّةً يَّهْدُوْنَ بِاَمْرِنَا وَاَوْحَيْنَآ اِلَيْهِمْ فِعْلَ الْخَيْرٰتِ وَاِقَامَ الصَّلٰوةِ وَاِيْتَآءَ الزَّكٰوةِ ۚ وَكَانُوْا لَنَا عٰبِدِيْنَ ﴿٧٣﴾ |
| **74** మేము లూతు(అలైహిస్సలాం)కు నిర్ణయం గైకొనే శక్తినీ, జ్ఞానాన్నీ ప్రసాదించాము. నీతిమాలిన పనులకు లోనై ఉన్న జనవాసం బారి నుంచి అతనికి విముక్తిని కల్పించాము. ఆ జాతివారు పరమ నీచులు, అవిధేయులు. | వ లూత్వన్ ఆతైనాహు హుక్‌మవ్ం వ ఇల్‌మవ్ం వ నజ్జైనాహు మినల్ ఖర్‌యతిల్లతీ కానత్ తఅ్‌మలుల్ ఖబాఇస్. ఇన్నహుమ్ కానూ ఖౌమ సౌఇన్ం ఫాసికీన్ (74) | وَلُوْطًا اٰتَيْنٰهُ حُكْمًا وَّعِلْمًا وَّنَجَّيْنٰهُ مِنَ الْقَرْيَةِ الَّتِيْ كَانَتْ تَّعْمَلُ الْخَبٰٓىِٕثَ ۗ اِنَّهُمْ كَانُوْا قَوْمَ سَوْءٍ فٰسِقِيْنَ ﴿٧٤﴾ |
| **75** మేము లూతును మా కారుణ్యంలో చేర్చుకున్నాము. నిశ్చయంగా అతను సజ్జనుల కోవకు చెందినవాడు. | వ అద్‌ఖల్‌నాహు ఫీ రహ్‌మతినా ఇన్నహూ మిన స్సాలిహీన్ (75) | وَاَدْخَلْنٰهُ فِيْ رَحْمَتِنَا ۗ اِنَّهٗ مِنَ الصّٰلِحِيْنَ ﴿٧٥﴾ |
| **76** అంతకు ముందు నూహ్ మొరపెట్టుకున్నప్పటి సమయాన్ని కూడా గుర్తు చేసుకోండి. మేము అతని మొరను ఆలకించి ఆమోదించాము. అతన్నీ, అతని ఇంటివారినీ తీవ్రమైన వ్యధ నుంచి కాపాడాము. | వ నూహన్ ఇజ్ నాదా మిన్ం ఖబ్‌లు ఫస్‌తజబ్‌నా లహూ ఫ నజ్జైనాహు వ అహ్‌లహూ మినల్ కర్‌బిల్ అజీమ్ (76) | وَنُوْحًا اِذْ نَادٰى مِنْ قَبْلُ فَاسْتَجَبْنَا لَهٗ فَنَجَّيْنٰهُ وَاَهْلَهٗ مِنَ الْكَرْبِ الْعَظِيْمِ ﴿٧٦﴾ |
| **77** మా ఆయతులను ధిక్కరిస్తూ వచ్చిన జాతికి వ్యతిరేకంగా మేము అతనికి సహాయం చేశాము. నిశ్చ | వ నసర్‌నాహు మినల్ ఖౌమి ల్లజీన కజ్జబూ బి ఆయాతినా | وَنَصَرْنٰهُ مِنَ الْقَوْمِ الَّذِيْنَ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۗ اِنَّهُمْ كَانُوْا قَوْمَ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| యంగా ఆ జాతివారు పాపాత్ములు. అందుకే మేము వారందరినీ ముంచి వేశాము. | ఇన్నహుమ్ కానూ కౌమ సౌఇన్ ఫ అగ్ రక్నాహుమ్ అజ్మఈన్ (77) | سَوْءٍ فَأَغْرَقْنٰهُمْ أَجْمَعِينَ ﴿٧٧﴾ |
| 78 దావూదు, సులైమానులను కూడా (జ్ఞప్తికి తెచ్చుకోండి). కొందరి మేకలు రాత్రి పూట పొలంలో పడి మేయగా, ఆ పొలం విషయంలో వారిద్దరూ తీర్పు చేస్తున్నప్పుడు, ఆ తీర్పునంతటినీ మేము గమనిస్తూనే ఉన్నాము. | వ దావూద వ సులైమాన ఇజ్ యహ్కుమాని ఫిల్ హర్ స్ని ఇజ్ నఫషత్ ఫీహి గనముల్ కౌమ్. వ కున్నా లి హుక్మిహిమ్ షాహిదీన్ (78) | وَدَاوٗدَ وَسُلَيْمٰنَ إِذْ يَحْكُمٰنِ فِي الْحَرْثِ إِذْ نَفَشَتْ فِيهِ غَنَمُ الْقَوْمِ ۚ وَكُنَّا لِحُكْمِهِمْ شٰهِدِينَ ﴿٧٨﴾ |
| 79 మరి (ఆ సమయంలో ఆ వివాదంపై) మేము సులైమానుకు సరైన అవగాహనను కలుగ జేశాము.[3] ఆ మాటకొస్తే వారిలో ప్రతి ఒక్కరికీ మేము నిర్ణయం తీసు కునే శక్తినీ, జ్ఞానాన్నీ ఇచ్చిఉన్నాము. | ఫ ఫహ్హమ్నాహా సులైమాన్. వ కుల్లన్ ఆతైనా హుక్మన్ వ ఇల్మా. వ సఖ్ఖర్నా మఅ దావూదల్ జిబాల యుసబ్బిహ్న | فَفَهَّمْنٰهَا سُلَيْمٰنَ ۚ وَكُلًّا اٰتَيْنَا حُكْمًا وَّعِلْمًا ۖ وَّسَخَّرْنَا مَعَ دَاوٗدَ الْجِبَالَ يُسَبِّحْنَ وَالطَّيْرَ ۚ وَكُنَّا فٰعِلِينَ ﴿٧٩﴾ |

3. ఆ కేసు గురించి ఖుర్ఆన్ వ్యాఖ్యాతలు ఈ విధంగా వివరించారు: ఒకవ్యక్తి మేకలు రాత్రి సమయంలో మరోవ్యక్తి చేనులో పడి అడ్డదిడ్డంగా మేశాయి. చేనంతా తొక్కేశాయి. ఆ కాలంలో హజ్రత్ దావూద్ (అలైహిస్సలాం) ప్రవక్తతో పాటు రాజ్యాధికారి కూడాను. ఆయన ఆ కేసును గురించి విచారించి మేకల యజమాని తన మేకలన్నింటినీ పొలం యజమానికి ఇచ్చివేయాలని తీర్పు ఇచ్చారు. ఆ విధంగా పంటకు జరిగిన నష్టం భర్తీ అవుతుందని ఆయన తలపోశారు. కాని హజ్రత్ సులైమాన్ (అలైహిస్సలాం) ఈ తీర్పుతో విభేదించారు. మేకలను పొలం యజమానికి శాశ్వతంగా కాకుండా కొంతకాలం పాటు మాత్రమే స్వాధీనం చేయాలనీ, ఆ మేకల (పాలు) ద్వారా పొలం యజమాని లబ్ధిపొందవచ్చనీ, ఈ మధ్య కాలంలో మేకల యజమాని ఆ పొలానికి కాపలాగా ఉంటూ, దానికి నీరు సరఫరా చేస్తుండాలనీ, మేకలు పడి మేయక ముందు పొలం ఎలా ఉండేదో అలా తయారైన తరువాత వస్తుమార్పిడి చేసుకొని ఇద్దరూ పూర్వస్థితికి రావాలని, తద్వారా ఎవరికీ అన్యాయం జరగదని ఆయన తీర్పు ఇచ్చారు. మొదటి తీర్పుకంటే ఈ తీర్పు మెరుగైనది. ఎందుకంటే ఈ రెండవ తీర్పు ప్రకారం మేకల యజమాని కొంతకాలం పాటు శ్రమదానం చేసి రైతుకు జరిగిన నష్టాన్ని పూరించాడు. అటు రైతు కూడా ఈలోగా ఖాళీగా కూర్చోకుండా మేకల ద్వారా ప్రయోజనం పొందాడు. ఈ తీర్పు సులైమాన్ (అలైహిస్సలాం)కు ప్రసాదించబడిన విషయావగాహనకు, బుద్ధికుశలతకు ప్రబల నిదర్శనం. అయితే అల్లాహ్ వారిద్దరినీ మెచ్చుకున్నాడు. వారుభయు లకు తాను బుద్ధీవివేచనలను ప్రసాదించానని చెప్పాడు. (79వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జే | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| మేము దావూదుతోపాటు పర్వతాలు, పక్షులు అతనికి లోబడి (దైవ) స్తోత్రం చేసేవిగా చేశాము. ఇదంతా చేసినది మేమే. | వత్త్వైర్. వ కున్నా ఫాఇలీన్ (79) | |
| 80 మీ కోసం ఒక (ప్రత్యేక) వస్త్రాన్ని అల్లే కళను మేమతనికి నేర్పాము – తద్వారా మీరు యుద్ధంలో (వేటు పడకుండా) రక్షణ పొందటానికి![4] మరి మీరు కృతజ్ఞులుగా మసలు కుంటున్నారా? | వ అల్లమ్‌నాహు స్వన్‌అత లబూసి ల్లకుమ్ లి తుహ్స్విన కుమ్ మిమ్ బఅ్‌సికుమ్. ఫ హల్ అన్‌తుమ్ షాకిరూన్ (80) | وَعَلَّمْنٰهُ صَنْعَةَ لَبُوْسٍ لَّكُمْ لِتُحْصِنَكُمْ مِّنْۢ بَاْسِكُمْ ۚ فَهَلْ اَنْتُمْ شٰكِرُوْنَ ﴿٨٠﴾ |
| 81 ఇంకా మేము ప్రచండ వేగంతో వీచే గాలిని సులైమానుకు లోబర చాము. అది అతని ఆజ్ఞలననుస రించి, మేము శుభాలను ప్రోది చేసిన భూభాగం వైపుకు నడిచేది. అన్ని విషయాలూ మా జ్ఞాన పరిధిలో ఉన్నాయి. | వ లి సులైమాన ర్రీహ ఆస్విఫ తన్ తజ్‌రీ బి అమ్‌రిహీ ఇలల్ అర్ద్విల్లతీ బారక్‌నా ఫీహా. వ కున్నా బి కుల్లి షైఇన్ ఆలిమీన్ (81) | وَلِسُلَيْمٰنَ الرِّيْحَ عَاصِفَةً تَجْرِيْ بِاَمْرِهٖۤ اِلَى الْاَرْضِ الَّتِيْ بٰرَكْنَا فِيْهَا ۗ وَكُنَّا بِكُلِّ شَيْءٍ عٰلِمِيْنَ ﴿٨١﴾ |
| 82 అలాగే ఎన్నో షైతానులను కూడా మేము అతని అదుపాజ్ఞలలో ఉంచాము. అతని కోసం అవి (సముద్రంలో) మునకలు వేసేవి. ఇది గాకుండా ఇంకా ఇతరత్రా ఎన్నో పనులు కూడా చేసిపెట్టేవి. వాటన్నింటినీ మేమే పర్యవేక్షిస్తూ ఉండేవారం. | వ మినష్ షయాత్వీని మయ్ యగూస్వూన లహూ వ యఅ్‌మలూన అమలన్ దూన జాలిక్. వ కున్నా లహుమ్ హాఫిజ్వీన్ (82) | وَمِنَ الشَّيٰطِيْنِ مَنْ يَّغُوْصُوْنَ لَهٗ وَيَعْمَلُوْنَ عَمَلًا دُوْنَ ذٰلِكَ ۚ وَكُنَّا لَهُمْ حٰفِظِيْنَ ﴿٨٢﴾ |
| **87** శంఖం ఊదబడే రోజున ఆకాశాలలో ఉన్నవారు, భూమిపై ఉన్నవారంతా భీతావహులై పోతారు - కాని అల్లాహ్ తలచినవారికి మాత్రం ఆ స్థితి ఏర్పడదు. అందరూ (అశక్తులై), కడు వినమ్రులై ఆయన ముందు హాజరవుతారు. | వ యౌమ యున్(ఫఖు ఫి స్సూరి ఫ ఫజిఅ మన్( ఫి స్సమావాతి వ మన్( ఫిల్ అర్ద్వి ఇల్లా మన్( షాఅల్లాహ్. వ కుల్లున్ అతౌహు దాఖిరీన్ (87) | وَيَوْمَ يُنْفَخُ فِي الصُّوْرِ فَفَزِعَ مَنْ فِي السَّمٰوٰتِ وَمَنْ فِي الْاَرْضِ اِلَّا مَنْ شَآءَ اللّٰهُ ؕ وَكُلٌّ اَتَوْهُ دٰخِرِيْنَ﴿٨٧﴾ |
| **88** నీవు పర్వతాలను చూచి, అవి ఉన్న చోటే స్థిరంగా ఉంటాయని అనుకుంటున్నావు. కాని అవి కూడా మేఘ మాలికల్లా తేలిపోతుంటాయి. ఇది అల్లాహ్ పనితనం, ఆయన ప్రతి వస్తువును చాలా గట్టిగా చేశాడు. మీరు చేసేదంతా ఆయనకు తెలుసు. | వ తరల్ జిబాల తహ్సబుహా జామిదతవ్( వ హియ తముర్రు మర్ర స్సహాబ్. స్వున్అల్లాహి ల్లజీ అత్కన కుల్ల షైఇన్ ఇన్నహూ ఖబీరుమ్ బిమా తఫ్అలూన్ (88) | وَتَرَى الْجِبَالَ تَحْسَبُهَا جَامِدَةً وَّهِيَ تَمُرُّ مَرَّ السَّحَابِ ؕ صُنْعَ اللّٰهِ الَّذِيْٓ اَتْقَنَ كُلَّ شَيْءٍ ؕ اِنَّهٗ خَبِيْرٌۢ بِمَا تَفْعَلُوْنَ﴿٨٨﴾ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 89 ఎవరయితే మంచిని తీసుకు వస్తారో వారికి దానికంటే ఉత్తమమైన ప్రతిఫలం లభిస్తుంది. వారు ఆనాటి భయోత్పాతం నుండి సురక్షితంగా ఉంటారు. | మన్ జాఅ బిల్ హసనతి ఫ లహూ ఖైరుమ్ మిన్హా. వ హుమ్ మిన్ ఫజఇయ్ యౌమ ఇజిన్ ఆమినూన్ (89) | مَنْ جَآءَ بِالْحَسَنَةِ فَلَهٗ خَيْرٌ مِّنْهَا ۚ وَهُمْ مِّنْ فَزَعٍ يَّوْمَئِذٍ اٰمِنُوْنَ ﴿٨٩﴾ |
| 90 మరెవరయితే చెడును తీసుకు వస్తారో వారు బోర్లాగా అగ్నిలో పడవేయబడతారు. మీరు చేసుకున్న కర్మలకు తగిన ప్రతిఫలమే మీకు ఇవ్వబడుతుంది (అని వారితో అనబడుతుంది). | వ మన్ జాఅ బి స్సయ్యిఅతి ఫ కుబ్బత్ వుజూహుహుమ్ ఫిన్నార్. హల్ తుజ్జౌన ఇల్లా మా కున్ తుమ్ తఅమలూన్ (90) | وَمَنْ جَآءَ بِالسَّيِّئَةِ فَكُبَّتْ وُجُوْهُهُمْ فِى النَّارِ ۗ هَلْ تُجْزَوْنَ اِلَّا مَا كُنْتُمْ تَعْمَلُوْنَ ﴿٩٠﴾ |
| 91 నేను ఈ నగరం (మక్కా) ప్రభువును మాత్రమే ఆరాధిస్తూ ఉండాలని నాకు ఆదేశించబడింది. ఆయన దీన్ని పవిత్రమైనదిగా చేశాడు. అన్నింటికీ ఆయనే యజమాని. నేను విధేయులలో ఒకడిగా ఉండాలని కూడా నాకు ఆజ్ఞాపించబడింది. | ఇన్నమా ఉమిర్తు అన్ అఅబుద రబ్బ హాజిహిల్ బల్దతిల్లజీ హర్రమహా వ లహూ కుల్లు షైఇవ్ వ ఉమిర్తు అన్ అకూన మినల్ ముస్లిమీన్ (91) | اِنَّمَآ اُمِرْتُ اَنْ اَعْبُدَ رَبَّ هٰذِهِ الْبَلْدَةِ الَّذِىْ حَرَّمَهَا وَلَهٗ كُلُّ شَىْءٍ وَّاُمِرْتُ اَنْ اَكُوْنَ مِنَ الْمُسْلِمِيْنَ ﴿٩١﴾ |
| 92 ఇంకా, నేను ఖుర్ఆన్ను పారాయణం చేస్తూ ఉండాలి (అని కూడా నాకు ఆజ్ఞాపించబడింది). సన్మార్గానికి వచ్చినవాడు తన స్వయానికి మేలు చేసుకోవటానికే సన్మార్గానికి వచ్చాడు. మరెవరయినా అపమార్గానపోతే, "నేను హెచ్చరించే వాణ్ణి మాత్రమే" అని (ఓ ప్రవక్తా!) చెప్పు. | వ అన్ అత్లువల్ కుర్ఆన్. ఫ మనిహ్తదా ఫ ఇన్నమా యహ్తదీ లి నఫ్సిహ్. వ మన్ ద్వల్ల ఫ కుల్ ఇన్నమా అన మినల్ మున్జిరీన్ (92) | وَاَنْ اَتْلُوَا الْقُرْاٰنَ ۚ فَمَنِ اهْتَدٰى فَاِنَّمَا يَهْتَدِىْ لِنَفْسِهٖ ۚ وَمَنْ ضَلَّ فَقُلْ اِنَّمَآ اَنَا مِنَ الْمُنْذِرِيْنَ ﴿٩٢﴾ |
| 93 ఇంకా ఈ విధంగా చెప్పు: "సర్వ స్తోత్రములు అల్లాహ్కే శోభిస్తాయి. ఆయన త్వరలోనే తన సూచనలను మీకు చూపిస్తాడు. వాటిని మీరు స్వయంగా తెలుసుకుంటారు. మీరు చేసే పనుల విషయంలో అల్లాహ్ ఏమాత్రం అజాగ్రత్తగా లేడు. | వ కులిల్ హమ్దు లిల్లాహి స యురీకుమ్ ఆయాతిహీ ఫ తఅరిఫూనహా. వమా రబ్బుక బి గాఫిలిన్ అమ్మా తఅమలూన్ (93) | وَقُلِ الْحَمْدُ لِلّٰهِ سَيُرِيْكُمْ اٰيٰتِهٖ فَتَعْرِفُوْنَهَا ۗ وَمَا رَبُّكَ بِغَافِلٍ عَمَّا تَعْمَلُوْنَ ﴿٩٣﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా.. కా' |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్టు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 28. అల్ ఖసస్ | 28. సూరతుల్ కస్వస్వ | سورة القصص مكية 28

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ ○ |
| 1 తా – సీన్ – మీమ్. | త్వా. సీమ్. మీమ్. (1) | طٰسٓمّٓ ① |
| 2 ఇవి తేటతెల్లమైన గ్రంథానికి చెందిన ఆయతులు. | తిల్క ఆయాతుల్ కితాబిల్ ముబీన్ (2) | تِلۡکَ اٰیٰتُ الۡکِتٰبِ الۡمُبِیۡنِ ② |
| 3 విశ్వసించిన జనులకోసం[1] మేము నీకు మూసా, ఫిరౌనుల వృత్తాంతం (లోని కొంత భాగాన్ని) ఉన్నది వున్నట్లుగా వినిపిస్తున్నాము. | నత్లూ అలైక మిన్ నబఇ మూసా వ ఫిర్ఔన బిల్ హఖ్ఖి లి ఖౌమియ్ యుఅ్మినూన్ (3) | نَتۡلُوۡا عَلَیۡکَ مِنۡ نَّبَاِ مُوۡسٰی وَ فِرۡعَوۡنَ بِالۡحَقِّ لِقَوۡمٍ یُّؤۡمِنُوۡنَ ③ |
| 4 నిజంగానే ఫిరౌను భువిలో (ఈజిప్టు రాజ్యంలో) చెలరేగిపోయాడు. అక్కడి ప్రజలను విభిన్న వర్గాలుగా విభజించాడు. వారిలో ఒక వర్గంవారిని మరీ బలహీనుల్ని చేసేశాడు. వారి మగపిల్లలను చంపేసి, వారి ఆడపిల్లల్ని మాత్రం బ్రతకనిచ్చేవాడు. నిశ్చయంగా వాడు కల్లోలాన్ని రేకెత్తించినవారి కోవకు చెందినవాడు. | ఇన్న ఫిర్ఔన అలా ఫిల్ అర్ద్వి వ జఅల అహ్లహా షియ అయ్ యస్తద్వ్ ఇపు త్వాఇఫతమ్ మిన్హుమ్ యుజబ్బిహు అబ్నాఅహుమ్ వ యస్తహ్యీ నిసాఅహుమ్. ఇన్నహూ కాన మినల్ ముఫ్సిదీన్ (4) | اِنَّ فِرۡعَوۡنَ عَلَا فِی الۡاَرۡضِ وَ جَعَلَ اَہۡلَہَا شِیَعًا یَّسۡتَضۡعِفُ طَآئِفَۃً مِّنۡہُمۡ یُذَبِّحُ اَبۡنَآءَہُمۡ وَ یَسۡتَحۡیٖ نِسَآءَہُمۡ ؕ اِنَّہٗ کَانَ مِنَ الۡمُفۡسِدِیۡنَ ④ |
| 5 భువిలో మరీ బలహీనుల్ని చేసి అణచి వేయబడిన ఆ జనులను అనుగ్రహించాలనీ, వారికి సారథ్య బాధ్యతలు అప్పగించాలనీ, వారిని (భూమికి) వారసులుగా చేయాలనీ మేము కోరుకున్నాం. | వ నురీదు అన్ నమున్న అల ల్లజీన స్తుద్వ్ఇఫూ ఫిల్ అర్ద్వి వ నజ్అలహుమ్ అఇమ్మతవ్ వ నజ్అల హుముల్ వారిసీన్ (5) | وَ نُرِیۡدُ اَنۡ نَّمُنَّ عَلَی الَّذِیۡنَ اسۡتُضۡعِفُوۡا فِی الۡاَرۡضِ وَ نَجۡعَلَہُمۡ اَئِمَّۃً وَّ نَجۡعَلَہُمُ الۡوٰرِثِیۡنَ ⑤ |

1. ఆయన (సఅసం) వినిపించే ఈ వృత్తాంతం ద్వారా ప్రయోజనం చేకూరేది మటుకు విశ్వాసులకే. (3వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 6 భువిలో వారికి ప్రాబల్యాన్ని, స్థిరత్వాన్ని ప్రసాదించాలనీ, ఫిరౌను, హామాను మరియు వారి సైన్యాలకు వారు దేనికి భయపడుతూ ఉండే వారో దాన్నే చూపాలని (మేము అభిలషించాము). | వ నుమక్కిన లహుమ్ ఫిల్ అర్ద్వి వ నురియ ఫిర్ఔన వ హామాన వ జునూదహుమా మిన్‌హుమ్ మాకానూ యహ్జరూన్ (6) | وَنُمَكِّنَ لَهُمْ فِي الْأَرْضِ وَنُرِيَ فِرْعَوْنَ وَهَامٰنَ وَجُنُوْدَهُمَا مِنْهُمْ مَّا كَانُوْا يَحْذَرُوْنَ ⑥ |
| 7 మేము మూసా (అలైహిస్సలాం) తల్లికి ఇలా సూచించాము: "నువ్వు తనికి పాలిస్తూ ఉండు. అతని విషయంలో నువ్వు ఎప్పుడు ప్రమాదాన్ని పసిగట్టినా అతన్ని నదిలో విడిచి పెట్టు. భయపడకు. దుఃఖించకు. నిశ్చయంగా మేమతన్ని నీ వైపుకే మరలిస్తాము. ఇంకా, మేమతన్ని మా ప్రవక్తలలో ఒకడుగా చేసుకుంటాము" | వ ఔహైనా ఇలా ఉమ్మి మూసా అన్ అర్ద్విఈహి. ఫ ఇజా ఖిఫ్‌తి అలైహి ఫ అల్‌కీహి ఫిల్ యమ్మి వలా తఖాఫీ వలా తహ్జనీ. ఇన్నా రాద్దూహు ఇలైకి వ జాఇలూహు మినల్ ముర్‌సలీన్ (7) | وَاَوْحَيْنَآ اِلٰٓى اُمِّ مُوْسٰٓى اَنْ اَرْضِعِيْهِ ۚ فَاِذَا خِفْتِ عَلَيْهِ فَاَلْقِيْهِ فِي الْيَمِّ وَلَا تَخَافِيْ وَلَا تَحْزَنِيْ ۚ اِنَّا رَآدُّوْهُ اِلَيْكِ وَجَاعِلُوْهُ مِنَ الْمُرْسَلِيْنَ ⑦ |
| 8 చివరకు ఫిరౌను కుటుంబీకులు ఆ పసికందును ఎత్తుకున్నారు – ఎట్టకేలకు ఈ పసివాడే వారికి శత్రువుగా తయారై, వారి విషాదానికి కారకుడయ్యేందుకు. మొత్తానికి ఫిరౌను, హామాను, వారి సేనలు – వారందరూ పాపాత్ములనటంలో సందేహమే లేదు. | ఫల్‌తకత్వహూ ఆలు ఫిర్ఔన లి యకూన లహుమ్ అదువ్వవ్ వ హజనా. ఇన్న ఫిర్ఔన వ హామాన వ జునూదహుమా కానూ ఖాత్విఈన్ (8) | فَالْتَقَطَهٗٓ اٰلُ فِرْعَوْنَ لِيَكُوْنَ لَهُمْ عَدُوًّا وَّحَزَنًا ۗ اِنَّ فِرْعَوْنَ وَهَامٰنَ وَجُنُوْدَهُمَا كَانُوْا خٰطِـِٕيْنَ ⑧ |
| 9 ఫిరౌను భార్య (తన భర్తతో), "(ఏవండీ!) ఈ అబ్బాయి మీకూ, నాకూ కన్నుల పండువగా ఉన్నాడండీ! ఇతన్ని మాత్రం చంపకండీ! బహుశా ఇతను మనకు ఉపయోగపడవచ్చండీ! లేదంటే మనం ఇతన్ని | వ ఖాలతి మ్రఅతు ఫిర్ఔన ఖుర్రతు ఐనిల్ లీ వ లక్. లా తక్తులూహు అసా అయ్ యన్‌ఫఅనా ఔ నత్తఖిజహూ | وَقَالَتِ امْرَاَتُ فِرْعَوْنَ قُرَّتُ عَيْنٍ لِّيْ وَلَكَ ۗ لَا تَقْتُلُوْهُ ۖ عَسٰٓى اَنْ يَّنْفَعَنَآ اَوْ نَتَّخِذَهٗ وَلَدًا وَّهُمْ لَا يَشْعُرُوْنَ ⑨ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూc...అగ్హూc... అన్నట్లు; గటర్ గ్హూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వ్వా... కొ' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| మన పుత్రునిగానైనా దత్తత తీసుకో వచ్చుండి!" అని ప్రాధేయపడింది. కాని (దాని పర్యవసానం గురించి) వారికి తెలీదు. | వలదవ్c వ హుమ్ లా యష్ఉరూన్ (9) | |
| 10 మూసా తల్లి మనసు తల్లడిల్లి పోయింది. ఆమె విశ్వాసులలోనే స్థిరంగా ఉండడానికి మేము ఆమె మనసును కుదుటపరచి ఉండక పోతే, ఆ విషయాన్ని ఆమె బయట పెట్టి ఉండేదే! | వ అస్బహ ఫుఆదు ఉమ్మి మూసా ఫారిగా. ఇన్c కాదత్ ల తుబ్దీ బిహీ లౌలా అర్ రబత్నా అలా కల్బిహా లి తకూన మినల్ ముఅ్మినీన్ (10) | وَاَصۡبَحَ فُؤَادُ اُمِّ مُوۡسٰى فٰرِغًا ؕ اِنۡ كَادَتۡ لَتُبۡدِىۡ بِهٖ لَوۡلَاۤ اَنۡ رَّبَطۡنَا عَلٰى قَلۡبِهَا لِتَكُوۡنَ مِنَ الۡمُؤۡمِنِيۡنَ ﴿۱۰﴾ |
| 11 మూసా తల్లి, అతని అక్కతో, "నువ్వు ఇతని వెనకాలే వెళ్ళు" అని చెప్పింది. అందువల్ల ఆమె దూరం నుంచే గమనిస్తూ పోయింది. కాని ఆ సంగతి వారికి (ఫిరౌనీయులకు) తెలియదు. | వ కాలత్ లి ఉఖ్తిహీ కుస్సీహి ఫ బస్సురత్ బిహీ అన్c జునుబిన్c వ హుమ్ లా యష్ఉరూన్ (11) | وَقَالَتۡ لِاُخۡتِهٖ قُصِّيۡهِ ۫ فَبَصُرَتۡ بِهٖ عَنۡ جُنُبٍ وَّهُمۡ لَا يَشۡعُرُوۡنَ ۙ﴿۱۱﴾ |
| 12 అంతకు ముందే మేము మూసా కొరకు దాదుల పాలను నిషేధిం చాము.[2] (పరిస్థితుల స్వరూపాన్ని గమనించిన) ఆ బాలిక వారితో, "మీ కోసం ఈ బాలుణ్ణి పోషించే, ఇతని బాగోగులను కోరే ఇంటి వారిని గురించి నేను మీకు తెలు పనా?!" అని చెప్పింది.[3] | వ హర్రమ్నా అలైహిల్ మరాది అ మిన్c కబ్లు ఫ కాలత్ హల్ అదుల్లుకుమ్ అలా అహ్లి బైతియ్c యక్ఫులూనహూ లకుమ్ వ హుమ్ లహూ నాసిహూన్ (12) | وَحَرَّمۡنَا عَلَيۡهِ الۡمَرَاضِعَ مِنۡ قَبۡلُ فَقَالَتۡ هَلۡ اَدُلُّكُمۡ عَلٰٓى اَهۡلِ بَيۡتٍ يَّكۡفُلُوۡنَهٗ لَكُمۡ وَهُمۡ لَهٗ نٰصِحُوۡنَ ﴿۱۲﴾ |

2. అంటే, మేము మా ఆదేశానుసారం మూసా (అలైహిస్సలాం) కన్న తల్లిపాలు తప్ప మరెవరి పాలు కూడా త్రాగకుండా చేశాము. (12వ ఆయతు)

3. ఆ దృశ్యాన్ని మూసా అక్క దూరం నుంచే శ్రద్ధగా గమనించసాగింది. ఎంతకీ ఆ పిల్లవాడు ఏడ్పు మానక పోవ టంతో, అదను చూసి వారి దగ్గరకు వెళ్ళింది. వారు గనక అనుమతిస్తే ఈ పిల్లవాని ఆలనాపాలనా చూసే ఒక మంచి మహిళను చూపిస్తానని అంది. (12వ ఆయతు)

https://teluguislam.net/quran/



ع / అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث / త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز / జె — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ / జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| 13 ఆ విధంగా మేము అతన్ని తిరిగి అతని తల్లి దగ్గరకు చేర్చాము–తద్వారా ఆమె కన్నులు చల్లబడాలనీ, ఆమె దుఃఖితురాలు కాకుండా ఉండాలనీ, అల్లాహ్ వాగ్దానం సత్యమని ఆమె తెలుసుకోవాలని (మేమిలా చేశాము). కాని చాలా మందికి (ఇందలి పరమార్థం) తెలియదు. | ఫ రదద్‌నాహు ఇలా ఉమ్మిహీ కై తకర్ర ఐనుహా వలా తహ్‌జన వ లి తత్‌లమ అన్న వత్‌దల్లాహి హక్కువ్ వలాకిన్న అక్‌సర హుమ్ లా యత్‌లమూన్ (13) | فَرَدَدْنٰهُ اِلٰٓى اُمِّهٖ كَیْ تَقَرَّ عَیْنُهَا وَلَا تَحْزَنَ وَلِتَعْلَمَ اَنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَّلٰكِنَّ اَكْثَرَهُمْ لَا یَعْلَمُوْنَ ﴿۱۳﴾ |
| 14 మూసా తన యుక్త వయస్సుకు చేరుకుని, పరిపక్వతను పొందిన మీదట మేమతనికి వివేకాన్నీ, (ధర్మ) జ్ఞానాన్నీ ప్రసాదించాము. సద్వర్తనులకు మేము ఇలాగే (ఉత్తమ) ప్రతిఫలాన్ని ఇస్తుంటాము. | వ లమ్మా బలగ అషుద్దహూ వస్తవా ఆతైనాహు హుక్మవ్ వ ఇల్మా. వ కజాలిక నజ్‌జిల్ ముహ్‌సినీన్ (14) | وَلَمَّا بَلَغَ اَشُدَّهٗ وَاسْتَوٰٓى اٰتَیْنٰهُ حُكْمًا وَّعِلْمًا ؕ وَكَذٰلِكَ نَجْزِی الْمُحْسِنِیْنَ ﴿۱۴﴾ |
| 15 (ఒకసారి)నగరవాసులు ఏమరుపాటులో ఉన్న సమయంలో అతను నగరంలోకి వచ్చాడు. అక్కడ ఇద్దరు వ్యక్తులు దెబ్బలాడుకోవటం చూశాడు. వారిలో ఒకతను తన వర్గానికి చెందినవాడు, ఇంకొకతను వైరి వర్గానికి చెందినవాడు.[4] తన వర్గానికి చెందిన వ్యక్తి, శత్రువర్గానికి చెందినవానికి వ్యతిరేకంగా తనకు సహాయపడమని మూసాను పిలిచాడు. మూసా అతనికి ఒకే ఒక గుద్దు గుద్దాడు. అంతే, అది అతన్ని కడతేర్చింది. (అప్పుడు) మూసా "ఇది షైతాను పని. నిశ్చయంగా | వ దఖలల్ మదీనత అలా హీని గఫ్‌లతిమ్ మిన్ అహ్‌లిహా ఫ వజద ఫీహా రజులైని యక్‌తతిలాని హాజా మిన్ షీఅతిహీ వ హాజా మిన్ అదువ్విహ్. ఫస్తగాత్సహు ల్లజీ మిన్ షీఅతిహీ అల ల్లజీ మిన్ అదువ్వీహి ఫ వకజహూ మూసా ఫ కద్వా అలైహ్. కాల హాజా మిన్ అమలిష్ షైత్వాన్. ఇన్నహూ | وَدَخَلَ الْمَدِیْنَةَ عَلٰى حِیْنِ غَفْلَةٍ مِّنْ اَهْلِهَا فَوَجَدَ فِیْهَا رَجُلَیْنِ یَقْتَتِلٰنِ ۗ هٰذَا مِنْ شِیْعَتِهٖ وَهٰذَا مِنْ عَدُوِّهٖ ۚ فَاسْتَغَاثَهُ الَّذِیْ مِنْ شِیْعَتِهٖ عَلَى الَّذِیْ مِنْ عَدُوِّهٖ ۙ فَوَكَزَهٗ مُوْسٰى فَقَضٰى عَلَیْهِ ۗ قَالَ هٰذَا مِنْ عَمَلِ الشَّیْطٰنِ ؕ اِنَّهٗ عَدُوٌّ مُّضِلٌّ مُّبِیْنٌ ﴿۱۵﴾ |

4. శత్రువర్గానికి చెందినవాడు అంటే ఫిరౌనీయుడు అన్నమాట! (15వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్లు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| షైతాన్ బద్ధ విరోధి. స్పష్టంగా పెడ దారి పట్టించేవాడు" అని పలికాడు. | అదువ్వుమ్ ముద్విల్లుమ్ ముబీన్ (15) | |
| 16 ఆ తరువాత అతను "నా ప్రభూ! నాకు నేనే అన్యాయం చేసుకున్నాను. నన్ను క్షమించు" అని మొరపెట్టుకున్నాడు. అప్పుడు అల్లాహ్ అతన్ని క్షమించాడు. నిశ్చయంగా ఆయన క్షమాశీలుడు, దయామయుడు. | ఖాల రబ్బి ఇన్నీ జ్వలమ్తు నఫ్సీ ఫగ్ఫిర్లీ ఫ గఫర లహ్. ఇన్నహూ హువల్ గఫూరుర్ రహీమ్ (16) | قَالَ رَبِّ إِنِّي ظَلَمْتُ نَفْسِي فَاغْفِرْ لِي فَغَفَرَ لَهُ ۚ إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ ﴿١٦﴾ |
| 17 "నా ప్రభూ! నీవు నన్ను అనుగ్రహించినట్లే నేను కూడా ఇకమీదట ఏ నేరస్థునికీ సహాయ పడను" అని మూసా విన్నవించుకున్నాడు. | ఖాల రబ్బి బిమా అన్అమ్త అలయ్యా ఫ లన్ అకూన జ్వహీరల్ లిల్ ముజ్రిమీన్ (17) | قَالَ رَبِّ بِمَا أَنْعَمْتَ عَلَيَّ فَلَنْ أَكُونَ ظَهِيرًا لِّلْمُجْرِمِينَ ﴿١٧﴾ |
| 18 (మరునాడు) తెల్లవారుతుండగా మూసా భయపడుతూనే- నలువైపులా పరికిస్తూ - నగరంలోకి వెళ్ళాడు. అంతలోనే నిన్న సహాయం కోసం తనను అభ్యర్థించిన వ్యక్తే మళ్లీ తనకు ఫిర్యాదు చేశాడు. అప్పుడు మూసా అతన్నుద్దేశించి, "నువ్వు పూర్తిగా మార్గం తప్పిన వాడిలా ఉన్నావు" అన్నాడు. | ఫ అస్బహ ఫిల్ మదీనతి ఖాఇఫయ్ యతరక్కబు ఫ ఇజల్లజి స్తన్స్వరహూ బిల్ అమ్సి యస్తస్త్వరిఖుహ్. ఖాల లహూ మూసా ఇన్నక ల గవియ్యుమ్ ముబీన్ (18) | فَأَصْبَحَ فِي الْمَدِينَةِ خَائِفًا يَتَرَقَّبُ فَإِذَا الَّذِي اسْتَنْصَرَهُ بِالْأَمْسِ يَسْتَصْرِخُهُ ۚ قَالَ لَهُ مُوسَىٰ إِنَّكَ لَغَوِيٌّ مُّبِينٌ ﴿١٨﴾ |
| 19 ఆ తరువాత మూసా, తామిద్దరికీ శత్రువు అయిన వ్యక్తిని పట్టుకో బోతుండగా, "మూసా! ఏమిటీ, నువ్వు నిన్న ఒక వ్యక్తిని చంపేసినట్లే నన్ను కూడా చంపేయాలనుకుంటున్నావా? నువ్వు రాజ్యంలో దౌర్జన్యపరునిలా ప్రవర్తిస్తున్నావు. దిద్దుబాటు కోసం ప్రయత్నించాలన్న | ఫలమ్మా అన్ అరాద అయ్ యబ్త్విష బిల్లజీ హువ అదువ్వుల్ లహుమా ఖాల యా మూసా అ తురీదు అన్ తక్తులనీ కమా కతల్త నఫ్సమ్ బిల్ అమ్స్. ఇన్ తురీదు ఇల్లా అన్ తకూన జబ్బారన్ ఫిల్ అర్ద్వి వమా తురీదు | فَلَمَّا أَنْ أَرَادَ أَنْ يَبْطِشَ بِالَّذِي هُوَ عَدُوٌّ لَّهُمَا ۙ قَالَ يَا مُوسَىٰ أَتُرِيدُ أَنْ تَقْتُلَنِي كَمَا قَتَلْتَ نَفْسًا بِالْأَمْسِ ۖ إِنْ تُرِيدُ إِلَّا أَنْ تَكُونَ جَبَّارًا فِي الْأَرْضِ وَمَا تُرِيدُ أَنْ |

https://teluguislam.net/quran/



ع అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز జ: 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| ధ్యాస నీలో ఏ కోశానా లేదే?!" అని ఆ వ్యక్తి అన్నాడు. | అన్ తకూన మినల్ ముస్వ్లిహీన్ (19) | تَكُونَ مِنَ الْمُصْلِحِينَ ⑲ |
| 20 నగరం అటు చివరి నుంచి ఒక వ్యక్తి పరుగెత్తుకుంటూ వచ్చి, "మూసా! ఇక్కడి పెద్దలు నిన్ను తుదముట్టించేందుకు సంప్రతింపులు జరుపుతున్నారు. అందుకే నువ్వు తక్షణం ఇక్కడినుంచి వెళ్ళిపో (నా మాట నమ్ము). నీ మంచిని కోరేవారిలో నేనూ ఒకణ్ణి" అన్నాడు. | వ జాఅ రజులుమ్ మిన్ అఖ్స్వల్ మదీనతి యస్ఆ ఖాల యా మూసా ఇన్నల్ మలఅ యఅ్తమిరూన బిక లి యఖ్తులూక ఫఖ్రుజ్ ఇన్నీ లక మినన్ నాస్విహీన్ (20) | وَجَاءَ رَجُلٌ مِّنْ أَقْصَا الْمَدِينَةِ يَسْعَىٰ قَالَ يَا مُوسَىٰ إِنَّ الْمَلَأَ يَأْتَمِرُونَ بِكَ لِيَقْتُلُوكَ فَاخْرُجْ إِنِّي لَكَ مِنَ النَّاصِحِينَ ⑳ |
| 21 అప్పుడు మూసా, భయపడుతూనే, (అటూ ఇటూ)చూసుకుంటూ అక్కణ్ణుంచి బయటపడ్డాడు. "ప్రభూ! నన్ను దుర్మార్గ జనుల చెర నుండి కాపాడు" అని వేడుకోసాగాడు. | ఫ ఖరజ మిన్‌హా ఖాఇఫయ్ యతరక్కబు ఖాల రబ్బి నజ్జినీ మినల్ ఖౌమి జ్జ్వాలిమీన్ (21) | فَخَرَجَ مِنْهَا خَائِفًا يَتَرَقَّبُ ۖ قَالَ رَبِّ نَجِّنِي مِنَ الْقَوْمِ الظَّالِمِينَ ㉑ |
| 22 అతను (మూసా) మద్‌యన్ దిక్కుకు ప్రయాణమైనప్పుడు, "నా ప్రభువు నన్ను సరైన మార్గంలోనే తీసుకుపోతాడని ఆశిస్తున్నాను" అన్నాడు. | వ లమ్మా తవజ్జహ తిల్‌ఖాఅ మద్‌యన ఖాల అసా రబ్బీ అయ్ యహ్దియనీ సవాఅ స్సబీల్ (22) | وَلَمَّا تَوَجَّهَ تِلْقَاءَ مَدْيَنَ قَالَ عَسَىٰ رَبِّي أَن يَهْدِيَنِي سَوَاءَ السَّبِيلِ ㉒ |
| 23 అతను మద్‌యన్ నీటి (బావి) వద్దకు చేరుకున్నప్పుడు, అక్కడ ఓ ప్రజా సమూహం (తమ పశువులకు) నీరు త్రాగిస్తున్నట్లు చూశాడు. మరోవైపు ఇద్దరు స్త్రీలు వేరుగా నిలబడి తమ (పశువుల)ను ఆపుతూ ఉండటం కనిపించింది. "ఇంతకీ మీ సమస్య ఏమిటీ?" అని మూసా దర్యాప్తు చేయగా, "ఈ పశువుల | వ లమ్మా వరద మాఅ మద్‌యన వజద అలైహి ఉమ్మతమ్ మినన్ నాసి యస్ఖూన్. వ వజద మిన్ దూనిహి ముమ్‌రఅతైని తజూదాన్. ఖాల మా ఖత్వ్‌బుకుమా. ఖాలతా లా నస్‌ఖీ హత్తా యుస్వ్‌దిరర్ | وَلَمَّا وَرَدَ مَاءَ مَدْيَنَ وَجَدَ عَلَيْهِ أُمَّةً مِّنَ النَّاسِ يَسْقُونَ وَوَجَدَ مِن دُونِهِمُ امْرَأَتَيْنِ تَذُودَانِ ۖ قَالَ مَا خَطْبُكُمَا ۖ قَالَتَا لَا نَسْقِي حَتَّىٰ يُصْدِرَ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ : పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ : 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క : కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ : ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ : Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| కాపరులు తిరిగిపోనంతవరకూ మేము (మా పశువులకు) నీరు త్రాగించలేము. మా నాన్న గారేమో మరీ ముసలివారు" అని ఆ పడతులు చెప్పారు. | రిఆఉ. వ అబూనా షైఖున్‌ కబీర్ (23) | الرِّعَآءُ ۖ وَأَبُونَا شَيْخٌ كَبِيرٌ ﴿٢٣﴾ |
| 24 అందువల్ల అతను (స్వయంగా ముందుకు వచ్చి) వారి పశువులకు నీరు త్రాగించాడు. ఆ తరువాత నీడ వున్న చోటికి తిరిగి వచ్చి, "ప్రభూ! నువ్వు నా వద్దకు ఏ మేలును వంపినా నాకు దాని అవసరం ఎంతైనా వుంది"అని చెప్పుకున్నాడు. | ఫ సకా లహుమా సుమ్మ తవల్లా ఇల జ్జిల్లి ఫ కాల రబ్బి ఇన్నీ లిమా అన్‌జల్‌త ఇలయ్య మిన్ ఖైరిన్‌ ఫకీర్ (24) | فَسَقَىٰ لَهُمَا ثُمَّ تَوَلَّىٰٓ إِلَى ٱلظِّلِّ فَقَالَ رَبِّ إِنِّى لِمَآ أَنزَلْتَ إِلَىَّ مِنْ خَيْرٍ فَقِيرٌ ﴿٢٤﴾ |
| 25 అంతలోనే ఆ ఇద్దరు యువతులలో ఒకామె బిడియంతో అతని దగ్గరకు నడుచుకుంటూ వచ్చి, "మీరు మా (పశువుల)కు నీరు త్రాగించిన దానికి ప్రతిఫలం ఇవ్వటానికి, మా నాన్నగారు మిమ్మల్ని పిలుస్తున్నారు" అని చెప్పింది. మూసా ఆయనవద్దకు వచ్చినప్పుడు, తన వృత్తాంతమంతా వివరించాడు. "భయపడకు. నువ్వు దుర్మార్గ జనుల బారి నుంచి విముక్తి పొందావు" అని ఆయన ఓదార్చాడు. | ఫ జాఅత్‌హు ఇహ్‌దాహుమా తమ్‌షీ అల స్తిహ్‌యాఇన్‌ కాలత్ ఇన్న అబీ యద్ఊక లి యజ్‌జియక అజ్‌ర మా సకైత లనా. ఫ లమ్మా జాఅహూ వ కస్స అలైహిల్ కసస కాల లా తఖఫ్. నజౌత మినల్ కౌమి జ్జాలిమీన్ (25) | فَجَآءَتْهُ إِحْدَىٰهُمَا تَمْشِى عَلَى ٱسْتِحْيَآءٍ قَالَتْ إِنَّ أَبِى يَدْعُوكَ لِيَجْزِيَكَ أَجْرَ مَا سَقَيْتَ لَنَا ۚ فَلَمَّا جَآءَهُۥ وَقَصَّ عَلَيْهِ ٱلْقَصَصَ قَالَ لَا تَخَفْ ۖ نَجَوْتَ مِنَ ٱلْقَوْمِ ٱلظَّٰلِمِينَ ﴿٢٥﴾ |
| 26 ఆ ఇద్దరు అమ్మాయిలలో ఒకామె, "ఓ నాన్నా! ఈయన్ని జీతంపై పెట్టుకోండి. ఎందుకంటే, మీరు జీతంపై నియమించుకునే వారిలో బలవంతునిగా, నమ్మకస్థునిగా ఉండేవాడే ఉత్తముడు" అని అన్నది. | కాలత్ ఇహ్‌దాహుమా యా అబతి స్తఅ్‌జిర్‌హు ఇన్న ఖైర మనిస్తఅ్‌జర్‌తల్ కవియ్యుల్ అమీన్ (26) | قَالَتْ إِحْدَىٰهُمَا يَٰٓأَبَتِ ٱسْتَـْٔجِرْهُ ۖ إِنَّ خَيْرَ مَنِ ٱسْتَـْٔجَرْتَ ٱلْقَوِىُّ ٱلْأَمِينُ ﴿٢٦﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ: 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **27** (ఆ పెద్ద మనిషి) ఇలా అన్నాడు: "నా ఇద్దరు కుమార్తెలలో ఒకామెను నీకిచ్చి వివాహం చేయాలనుకుంటున్నాను. అయితే – నువ్వు (మహరుగా) ఎనిమిది సంవత్సరాలు నా దగ్గర సేవకునిగా ఉండాలి. ఒకవేళ నువ్వు పది సంవత్సరాలు పూర్తి చేయగలిగితే, అది నీ తరుపు నుంచి (నాకు చేసిన మేలు అవుతుంది.) నిన్ను ఇబ్బందుల పాలుచేయాలన్నది నా అభిమతం ఎంతమాత్రం కాదు. దైవచిత్తమయితే ముమ్ముందు నువ్వు నన్ను మంచివానిగా పొందుతావు." | ఖాల ఇన్నీ ఉరీదు అన్ ఉన్‌కిహ ఇహ్‌దబ్‌నతయ్య హాతైని అలా అన్‌ తత్‌జురనీ త్సమానియ హిజజ్. ఫ ఇన్ అత్‌మమ్‌త అష్‌రన్ ఫ మిన్ ఇన్‌దిక్. వమా ఉరీదు అన్ అషుక్క అలైక్. స తజిదునీ ఇన్‌షా అల్లాహు మిన స్సాలిహీన్ (27) | قَالَ إِنِّيٓ أُرِيدُ أَنۡ أُنكِحَكَ إِحۡدَى ٱبۡنَتَيَّ هَٰتَيۡنِ عَلَىٰٓ أَن تَأۡجُرَنِي ثَمَٰنِيَ حِجَجٖۖ فَإِنۡ أَتۡمَمۡتَ عَشۡرٗا فَمِنۡ عِندِكَۖ وَمَآ أُرِيدُ أَنۡ أَشُقَّ عَلَيۡكَۚ سَتَجِدُنِيٓ إِن شَآءَ ٱللَّهُ مِنَ ٱلصَّٰلِحِينَ ٢٧ |
| **28** "మీకూ నాకూ మధ్య ఇది (ఈ ఒప్పందం) కుదిరినట్లే. నేను ఈ రెండు గడువులలో ఏ ఒక్కటి పూర్తి చేసినా–ఆ తరువాత నాపై ఎలాంటి ఒత్తిడీ రాకూడదు. మనం చెప్పుకునే మాటలకు అల్లాహ్ సాక్షిగా ఉన్నాడు" అని మూసా పలికాడు. | ఖాల జాలిక బైనీ వ బైనక్. అయ్యమల్ అజలైని ఖదైతు ఫలా ఉద్‌వాన అలయ్య వల్లాహు అలా మా నఖూలు వకీల్ (28) | قَالَ ذَٰلِكَ بَيۡنِي وَبَيۡنَكَۖ أَيَّمَا ٱلۡأَجَلَيۡنِ قَضَيۡتُ فَلَا عُدۡوَٰنَ عَلَيَّۖ وَٱللَّهُ عَلَىٰ مَا نَقُولُ وَكِيلٞ ٢٨ |
| **29** మరి మూసా ఆ గడువును పూర్తి చేసి, తన ఇంటివారిని తీసుకుని వెళుతుండగా తూరు (పర్వతం) వైపు అగ్ని కనిపించింది. ఆయన తన ఇంటామెతో, "ఇక్కడే ఉండండి. నేను అగ్నిని చూశాను. బహుశా అక్కణ్ణుంచి నేను ఏదైనా సమాచారాన్నిగానీ, లేదా మీరు చలి కాచు | ఫలమ్మా ఖద్వా మూసల్ అజల వ సార బి అహ్‌లిహీ ఆనస మిన్‌ జానిబి త్తూరి నారా. ఖాల లి అహ్‌లిహిమ్‌కుత్హూ ఇన్నీ ఆనస్‌తు నారల్ లఅల్లీ ఆతీకుమ్ మిన్‌హా బి ఖబరిన్ | فَلَمَّا قَضَىٰ مُوسَى ٱلۡأَجَلَ وَسَارَ بِأَهۡلِهِۦٓ ءَانَسَ مِن جَانِبِ ٱلطُّورِ نَارٗاۖ قَالَ لِأَهۡلِهِ ٱمۡكُثُوٓاْ إِنِّيٓ ءَانَسۡتُ نَارٗا لَّعَلِّيٓ ءَاتِيكُم مِّنۡهَا بِخَبَرٍ أَوۡ جَذۡوَةٖ مِّنَ ٱلنَّارِ لَعَلَّكُمۡ |

https://teluguislam.net/quran/



ح హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంర్డించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| కోవటానికి నిప్పు రవ్వనుగానీ తెస్తాను" అన్నాడు. | ఔ జజ్వతిమ్ మిన న్నారి లఅల్లకుమ్ తస్తలూన్ (29) | تَصْطَلُوْنَ ٢٩ |
| 30 తీరా అక్కడకు చేరుకోగానే, ఆ లోయకు కుడి అంచున గల శుభప్రదమైన స్థలంలోని ఒక వృక్షం నుంచి, "మూసా! నేను సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌ను" అని పిలుపు వినవచ్చింది. | ఫలమ్మా అతాహా నూదియ మిన్ షాతిఇల్ వాదిల్ ఐమని ఫిల్ బుక్అతిల్ ముబారకతి మినష్ షజరతి అయ్ యా మూసా ఇన్నీ అనల్లాహు రబ్బుల్ ఆలమీన్ (30) | فَلَمَّآ اَتٰىهَا نُوْدِيَ مِنْ شَاطِئِ<br>الْوَادِ الْاَيْمَنِ فِي الْبُقْعَةِ الْمُبٰرَكَةِ<br>مِنَ الشَّجَرَةِ اَنْ يّٰمُوْسٰٓى اِنِّيْٓ اَنَا اللّٰهُ<br>رَبُّ الْعٰلَمِيْنَ ٣٠ |
| 31 "నీ చేతికర్రను పడవెయ్యి" (అన్న వాణి కూడా వినిపించింది). మరి ఆ కర్ర పాము మాదిరిగా మెలికలు తిరగటం చూసి, అతను వెనుతిరిగి పారిపోసాగాడు. కనీసం తిరిగి (దాని వంక) చూడనైనా లేదు. "ఓ మూసా! ముందుకు రా! భయపడకు. నిశ్చయంగా నువ్వు అన్ని విధాలా సురక్షితంగా ఉన్నావు." | వ అన్ అల్కి అసాక్. ఫ లమ్మా రఆహా తహ్తజ్జు క అన్నహా జాన్నువ్ వల్లా ముద్బిరవ్ వ లమ్ యుఅక్కిబ్. యా మూసా అక్బిల్ వలా తఖఫ్. ఇన్నక మినల్ ఆమినీన్ (31) | وَاَنْ اَلْقِ عَصَاكَ ۭ فَلَمَّا رَاٰهَا<br>تَهْتَزُّ كَاَنَّهَا جَاۗنٌّ وَّلّٰى مُدْبِرًا وَّلَمْ<br>يُعَقِّبْ ۭ يٰمُوْسٰٓى اَقْبِلْ وَلَا<br>تَخَفْ ۣ اِنَّكَ مِنَ الْاٰمِنِيْنَ ٣١ |
| 32 "నీ చేతిని నీ చొక్కా లోపల పెట్టుకో. అది ఎలాంటి లోపం లేకుండానే– తెల్లగా మెరిసిపోతూ– బయటికి వస్తుంది. భీతావహ స్థితి నుంచి (సురక్షితంగా ఉండటానికి) నీ చేతిని (మడచి) నీ పార్శ్వానికి ఆనించిపెట్టు. నువ్వు ఫిరౌను మరియు అతని అధికారుల వద్ద సమర్పించటానికి నీ ప్రభువు తరఫు నుంచి నీకు ఇవ్వబడిన రెండు మహిమలు ఇవి! నిశ్చయంగా వారంతా అవిధేయులుగా తయారయ్యారు" (అని మేమన్నాము). | ఉస్లుక్ యదక ఫీ జైబిక తఖ్రుజ్ బైదాఅ మిన్ గైరి సూఇవ్ వద్మముమ్ ఇలైక జనాహక మిన ర్రహ్బి ఫ జానిక బుర్హానాని మిర్రబ్బిక ఇలా ఫిర్ఔన వ మలఇహీ. ఇన్నహుమ్ కానూ ఖౌమన్ ఫాసిఖీన్ (32) | اُسْلُكْ يَدَكَ فِيْ جَيْبِكَ تَخْرُجْ<br>بَيْضَاۗءَ مِنْ غَيْرِ سُوْۗءٍ ۡ وَّاضْمُمْ<br>اِلَيْكَ جَنَاحَكَ مِنَ الرَّهْبِ<br>فَذٰنِكَ بُرْهَانٰنِ مِنْ رَّبِّكَ اِلٰى<br>فِرْعَوْنَ وَمَلَا۟ىِٕهٖ ۭ اِنَّهُمْ كَانُوْا<br>قَوْمًا فٰسِقِيْنَ ٣٢ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **33** మూసా ఇలా విన్నవించుకున్నాడు: "ప్రభూ! నేను వాళ్ల మనిషి నొకతన్ని చంపి ఉన్నాను. కాబట్టి వాళ్ళిప్పుడు నన్ను హతమారుస్తారేమోనని నాకు భయంగా ఉంది." | కాల రబ్బి ఇన్నీ కతల్‌తు మిన్‌హుమ్ నఫ్‌సన్ ఫ అఖాఫు అయ్ం యక్‌తులూన్ (33) | قَالَ رَبِّ إِنِّي قَتَلْتُ مِنْهُمْ نَفْسًا فَأَخَافُ أَنْ يَقْتُلُونِ ﴿٣٣﴾ |
| **34** "నా సోదరుడైన హారూను నా కంటే మంచి వాక్పటిమ కలవాడు. అందువల్ల నన్ను ధృవీకరించే నిమిత్తం అతన్ని నా సహాయకునిగా చేసి పంపు. వాళ్ళు నన్ను ధిక్కరిస్తారేమోనని నాకు భయంగా ఉంది." | వ అఖీ హారూను హువ అఫ్‌స్వహు మిన్నీ లిసానన్ ఫ అర్‌సిల్‌హు మఇయ రిద్‌అయ్ం యుస్వద్దికునీ ఇన్నీ అఖాఫు అయ్ం యుకజ్జిబూన్ (34) | وَأَخِي هَارُونُ هُوَ أَفْصَحُ مِنِّي لِسَانًا فَأَرْسِلْهُ مَعِيَ رِدْءًا يُصَدِّقُنِي ۖ إِنِّي أَخَافُ أَنْ يُكَذِّبُونِ ﴿٣٤﴾ |
| **35** "మేము నీ సోదరునిచే నీ బాహువులను బలపరుస్తాము. మీరిద్దరికీ ప్రాబల్యాన్ని ఇస్తాము. వాళ్లు అసలు మీ దాకా రాలేరు. మా సూచనల ఆధారంగా మీరు, మీ అనుయాయులు విజయం సాధిస్తారు" అని అల్లాహ్ సెలవిచ్చాడు. | కాల స నషుద్దు అద్దుదక బి అఖీక వ నజ్‌అలు లకుమా సుల్‌త్వానన్ ఫలా యస్వి లూన ఇలైకుమా. బి ఆయాతినా అన్‌తుమా వ మని త్తబఅకు మల్ గాలిబూన్ (35) | قَالَ سَنَشُدُّ عَضُدَكَ بِأَخِيكَ وَنَجْعَلُ لَكُمَا سُلْطَانًا فَلَا يَصِلُونَ إِلَيْكُمَا ۚ بِآيَاتِنَا ۚ أَنْتُمَا وَمَنِ اتَّبَعَكُمَا الْغَالِبُونَ ﴿٣٥﴾ |
| **36** ఆ తరువాత మూసా, మేము ప్రసాదించిన స్పష్టమైన మహిమలను తీసుకుని వారి వద్దకు వచ్చినప్పుడు, "ఇది కాల్పనిక మాంత్రిక విద్యలా ఉంది. మేము మా పూర్వీకులైన మా తాత ముత్తాతల కాలంలో కూడా దీన్ని గురించి ఎన్నడూ వినలేదు" అని వారన్నారు. | ఫలమ్మా జాఅహుమ్ మూసా బి ఆయాతినా బయ్యినాతిన్ కాలూ మా హాజా ఇల్లా సిహ్‌రుమ్ ముఫ్‌తరవ్ వమా సమి త్‌నా బి హాజా ఫీ ఆబాఇనల్ అవ్వలీన్ (36) | فَلَمَّا جَاءَهُمْ مُوسَىٰ بِآيَاتِنَا بَيِّنَاتٍ قَالُوا مَا هَٰذَا إِلَّا سِحْرٌ مُفْتَرًى وَمَا سَمِعْنَا بِهَٰذَا فِي آبَائِنَا الْأَوَّلِينَ ﴿٣٦﴾ |
| **37** మూసా ఇలా చెప్పాడు: "తన వద్ద నుంచి మార్గదర్శకత్వాన్ని తెచ్చే | వ కాల మూసా రబ్బీ అ త్‌లము బి మన్ జాఅ బిల్ హుదా | وَقَالَ مُوسَىٰ رَبِّي أَعْلَمُ بِمَنْ جَاءَ |

https://teluguislam.net/quran/



- ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.
- ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ'
- خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.
- غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూc...అగూc... అన్నట్లు; గటర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం.
- ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| వ్యక్తి గురించి, పరలోక పరిణామం రీత్యా కృతార్థులయ్యే వారి గురించి నా ప్రభువుకు బాగా తెలుసు. దుర్మార్గులు ఎన్నటికీ సాఫల్యం పొందరు." | మిన్ ఇన్(దిహీ వ మన్( తకూను లహూ ఆకిబతు దార్ ఇన్నహూ లా యుఫ్లిహు జ్జ్వాలిమూన్ (37) | بِالْهُدٰى مِنْ عِنْدِهٖ وَمَنْ تَكُوْنُ لَهٗ عَاقِبَةُ الدَّارِ ؕ اِنَّهٗ لَا يُفْلِحُ الظّٰلِمُوْنَ ۝٣٧ |
| 38 అప్పుడు ఫిరౌన్ ఇలా అన్నాడు: "ఓ ప్రముఖులారా! నేను తప్ప మీకు మరో దేవుడున్నాడన్న సంగతి నాకు తెలీదు. హామాన్! విను. నువ్వు నా కోసం మట్టిని కాల్చు (ఇటుకలు తయారు చేయి). నా కోసం ఓ ఎత్తయిన ఆకాశహర్మ్యం నిర్మించు.(దాని పైకెక్కి) మూసా దేవుణ్ణి(అసలున్నాడో లేడో) తొంగి చూస్తాను. ఇతను మాత్రం అసత్యవాదుల్లో ఒకడని నా అనుమానం." | వ కాల ఫిర్ఔను యా అయ్యుహల్ మలఉ మా అలిమ్తు లకుమ్ మిన్ ఇలాహిన్ గైరీ ఫ ఔకిద్ లీ యా హామాను అలత్తీని ఫజ్అల్ లీ స్వర్హల్ లఅల్లీ అత్త్వలిఉ ఇలా ఇలాహి మూసా వ ఇన్నీ ల అజ్వున్నుహూ మినల్ కాజిబీన్ (38) | وَقَالَ فِرْعَوْنُ يٰۤاَيُّهَا الْمَلَاُ مَا عَلِمْتُ لَكُمْ مِّنْ اِلٰهٍ غَيْرِىْ ۚ فَاَوْقِدْ لِىْ يٰهَامٰنُ عَلَى الطِّيْنِ فَاجْعَلْ لِّىْ صَرْحًا لَّعَلِّىْۤ اَطَّلِعُ اِلٰۤى اِلٰهِ مُوْسٰى ۙ وَاِنِّىْ لَاَظُنُّهٗ مِنَ الْكٰذِبِيْنَ ۝٣٨ |
| 39 వాడూ, వాడి సైనికులూ అకారణంగా రాజ్యంలో అహంకారం ప్రదర్శించారు. మా వద్దకు మరలి రావటం అనేది జరగదని వారు తలపోశారు. | వస్తక్బర హువ వ జునూదుహూ ఫిల్ అర్ద్వి బి గైరిల్ హక్కి వ జ్వన్నూ అన్నహుమ్ ఇలైనా లా యుర్జఊన్ (39) | وَاسْتَكْبَرَ هُوَ وَجُنُوْدُهٗ فِى الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ وَظَنُّوْۤا اَنَّهُمْ اِلَيْنَا لَا يُرْجَعُوْنَ ۝٣٩ |
| 40 ఎట్టకేలకు మేము వాణ్ణి, వాడి సైన్యాలను పట్టుకున్నాము. మరి వాళ్ళను సముద్రంలో పారేశాము. మరి చూడు, ఆ దుర్మార్గులకు ఏ గతిపట్టిందో! | ఫ అఖజ్నాహు వ జునూదహూ ఫ నబజ్నాహుమ్ ఫిల్ యమ్మి ఫన్(జ్వుర్ కైఫ కాన ఆకిబతు జ్జ్వాలిమీన్ (40) | فَاَخَذْنٰهُ وَجُنُوْدَهٗ فَنَبَذْنٰهُمْ فِى الْيَمِّ ۚ فَانْظُرْ كَيْفَ كَانَ عَاقِبَةُ الظّٰلِمِيْنَ ۝٤٠ |
| 41 మేము వాళ్ళను నరకం వైపునకు పిలిచే నాయకులుగా చేశాము. ప్రళయ దినాన వారు ఏ సహాయానికీ నోచుకోరు. | వ జఅల్నాహుమ్ అఇమ్మతయ్( యద్ఊన ఇలన్నార్. వ యౌమల్ కియామతి లా యున్(స్వరూన్ (41) | وَجَعَلْنٰهُمْ اَئِمَّةً يَّدْعُوْنَ اِلَى النَّارِ ۚ وَيَوْمَ الْقِيٰمَةِ لَا يُنْصَرُوْنَ ۝٤١ |

https://teluguislam.net/quran/



ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث / త్స: 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز / జ: 'Zoo' లోని 'Z'మాదిరి.

ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **42** మేము ఈ ప్రపంచంలో కూడా వారి వెనుక శాపాన్ని తగిలించాము. ప్రళయ దినాన కూడా వారు దౌర్భాగ్యుల జాబితాలో చేర్తారు. | వ అత్‌బఅ్‌నాహుమ్ ఫీ హాజిహి ద్దున్యా లఅ్‌నహ్. వ యౌమల్ ఖియామతి హుమ్ మినల్ మఖ్‌బూహీన్ (42) | وَاَتۡبَعۡنٰهُمۡ فِىۡ هٰذِهِ الدُّنۡيَا لَعۡنَةً‌ ۚ وَيَوۡمَ الۡقِيٰمَةِ هُمۡ مِّنَ الۡمَقۡبُوۡحِيۡنَ ﴿٤٢﴾ |
| **43** ఈ పాత తరాన్ని అంతమొందించిన తరువాత మేము మానవులకు వెలుగుగా, మార్గదర్శనంగా, కారుణ్యంగా ఉండే గ్రంథాన్ని మూసాకు ప్రసాదించాము - తద్వారా వారు గుణపాఠం గ్రహిస్తారని! | వ లఖద్ ఆతైనా మూసల్ కితాబ మిమ్ బఅ్‌ది మా అహ్‌లక్‌నల్ ఖురూనల్ ఊలా బసాఇర లిన్నాసి వ హుదవ్ వ రహ్మతల్ లఅల్లహుమ్ యతజక్కరూన్ (43) | وَلَقَدۡ اٰتَيۡنَا مُوۡسَى الۡكِتٰبَ مِنۡۢ بَعۡدِ مَاۤ اَهۡلَكۡنَا الۡقُرُوۡنَ الۡاُوۡلٰى بَصَآٮِٕرَ لِلنَّاسِ وَهُدًى وَّرَحۡمَةً لَّعَلَّهُمۡ يَتَذَكَّرُوۡنَ ﴿٤٣﴾ |
| **44** (ఓ ముహమ్మద్-స!) మేము మూసాకు ఆజ్ఞను అందజేసినప్పుడు నువ్వు (తూరు పర్వతం) పశ్చిమం వైపున లేవు. దానికి నువ్వు సాక్షివి కూడా కావు. | వమా కున్‌త బి జానిబిల్ గర్బియ్యి ఇజ్ ఖదైనా ఇలా మూసల్ అమ్‌ర వమా కున్‌త మినష్ షాహిదీన్ (44) | وَمَا كُنۡتَ بِجَانِبِ الۡغَرۡبِىِّ اِذۡ قَضَيۡنَاۤ اِلٰى مُوۡسَى الۡاَمۡرَ وَمَا كُنۡتَ مِنَ الشّٰهِدِيۡنَ ۙ ﴿٤٤﴾ |
| **45** కాని మేము ఎన్నోతరాల వారిని ప్రభవింపజేశాము. వారిపై సుదీర్ఘ కాలం గడచిపోయింది. అయితే నువ్వు మద్‌యన్ వాసుల మధ్య కూడా - మా ఆయతులను చదివి వినిపించడానికి అక్కడ నివసించి ఉండలేదు. కాని మేము మాత్రం ప్రవక్తలను పంపిస్తూనే ఉండే వారము. | వలా కిన్నా అన్‌షఅ్‌నా ఖురూనన్ ఫ తతావల అలైహి ముల్ ఉముర్. వమా కున్‌త త్సావియన్ ఫీ అహ్‌లి మద్‌యన తత్లూ అలైహిమ్ ఆయాతినా వలాకిన్నా కున్నా ముర్‌సిలీన్ (45) | وَلٰـكِنَّاۤ اَنۡشَاۡنَا قُرُوۡنًا فَتَطَاوَلَ عَلَيۡهِمُ الۡعُمُرُ‌ ۚ وَمَا كُنۡتَ ثَاوِيًا فِىۡۤ اَهۡلِ مَدۡيَنَ تَتۡلُوۡا عَلَيۡهِمۡ اٰيٰتِنَا ۙ وَلٰـكِنَّا كُنَّا مُرۡسِلِيۡنَ ﴿٤٥﴾ |
| **46** మేము (మూసాను) పిలిచినప్పుడు కూడా నువ్వు తూర్ (పర్వతం) వైపున లేవు. నిజానికి నీకు పూర్వం అప్రమత్తం చేసేవాడే వడూ రాని జాతిని నువ్వు అప్ర | వమా కున్‌త బిజానిబి త్తూరి ఇజ్ నాదైనా వలాకి ర్రహ్మ తమ్ మిర్ రబ్బిక లి తున్‌జిర ఖౌమమ్ మా అతాహుమ్ మిన్ | وَمَا كُنۡتَ بِجَانِبِ الطُّوۡرِ اِذۡ نَادَيۡنَا وَلٰـكِنۡ رَّحۡمَةً مِّنۡ رَّبِّكَ لِتُنۡذِرَ قَوۡمًا مَّاۤ اَتٰٮهُمۡ مِّنۡ نَّذِيۡرٍ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూూ...అగూూ... అన్నట్లు; గటర్ గూూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| మత్తం చేయడానికి; నీ ప్రభువు తరపున (నీకు వొసగబడిన) కారుణ్యం ఇది. దీనిద్వారా వారు బహుశా గుణపాఠం నేర్చుకుంటారేమో! | నజీరిమ్ మిన్ క్‌బ్‌లిక లఅల్ల హుమ్ యతజక్కరూన్ (46) | مِّنْ قَبْلِكَ لَعَلَّهُمْ يَتَذَكَّرُوْنَ ﴿٤٦﴾ |
| 47 వారు తమ చేతులారా ముందుగా చేసి పంపుకున్న (చెడు) కర్మల కారణంగా వారిపై ఏదన్నా ఆపద వచ్చిపడిన పక్షంలో, "మా ప్రభూ! నువ్వు మా వద్దకు ఏ ప్రవక్తనయినా ఎందుకు పంపలేదు? (పంపి ఉంటే) మేము నీ ఆయతులను అనుసరించి, విశ్వాసులలో చేరి ఉండేవారము కదా!" అని అనేవారు. వారలా అనకుండా ఉండే పక్షంలో(మేము వారివద్దకు ప్రవక్తను పంపి ఉండేవారమే కాదు). | వ లౌలా అన్ తుసీబహుమ్ ముసీబతుమ్ బిమా క్‌ద్దమత్ ఐదీహిమ్ ఫ యకూలూ రబ్బనా లౌలా అర్‌సల్‌త ఇలైనా రసూలన్ ఫ నత్తబిఅ అయాతిక వ నకూన మినల్ ముఅ్‌మినీన్ (47) | وَلَوْلَآ اَنْ تُصِيْبَهُمْ مُّصِيْبَةٌۢ بِمَا قَدَّمَتْ اَيْدِيْهِمْ فَيَقُوْلُوْا رَبَّنَا لَوْلَآ اَرْسَلْتَ اِلَيْنَا رَسُوْلًا فَنَتَّبِعَ اٰيٰتِكَ وَنَكُوْنَ مِنَ الْمُؤْمِنِيْنَ ﴿٤٧﴾ |
| 48 మరి వారి వద్దకు మా తరపు నుంచి సత్యం వచ్చినప్పుడు, "మూసాకు ఇవ్వబడినదే ఈయనకు ఎందుకు ఇవ్వబడలేదు?" అని అనసాగారు. మరైతే ఇంతకు మునుపు మూసాకు ఇవ్వబడిన దానిపట్ల జనులు తిరస్కార వైఖరిని అవలంబించలేదా ఏమిటి? "వీరిద్దరూ (ఆరితేరిన) మాంత్రికులే. ఒండొకరికి చేదోడు వాదోడుగా ఉన్నారు" అని తేల్చి చెప్పేశారు. "మేము వీళ్ళందరినీ త్రోసి పుచ్చుతున్నాము" అని కూడా అన్నారు. | ఫలమ్మా జాఅహుముల్ హక్కు మిన్ ఇన్‌దినా కాలూ లౌలా ఊతియ మిస్‌ల మా ఊతియ మూసా. అవ లమ్ యక్‌ఫురూ బిమా ఊతియ మూసా మిన్ క్‌బ్‌లు. కాలూ సిహ్‌రాని తజాహరా వ కాలూ ఇన్నా బి కుల్లిన్ కాఫిరూన్ (48) | فَلَمَّا جَآءَهُمُ الْحَقُّ مِنْ عِنْدِنَا قَالُوْا لَوْلَآ اُوْتِيَ مِثْلَ مَآ اُوْتِيَ مُوْسٰى ؕ اَوَلَمْ يَكْفُرُوْا بِمَآ اُوْتِيَ مُوْسٰى مِنْ قَبْلُ ۚ قَالُوْا سِحْرٰنِ تَظٰهَرَا ۟ وَقَالُوْٓا اِنَّا بِكُلٍّ كٰفِرُوْنَ ﴿٤٨﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉధ్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ — 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై వీడియో ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 49 "ఒకవేళ మీరు సత్యవంతులే అయితే ఈ రెండింటికన్నా ఎక్కువగా సన్మార్గం చూపే గ్రంథాన్ని అల్లాహ్ వద్దనుంచి తీసుకురండి. నేను దానిని అనుసరిస్తాను" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. | ఖుల్ ఫత్‌తూ బి కితాబిమ్ మిన్ ఇన్‌(దిల్లాహి హువ అహ్‌దా మిన్‌హుమా అత్తబిత్ హు ఇన్‌( కున్‌(తుమ్ స్వాదిఖీన్ (49) | قُلْ فَأْتُوا بِكِتَٰبٍ مِّنْ عِندِ ٱللَّهِ هُوَ أَهْدَىٰ مِنْهُمَآ أَتَّبِعْهُ إِن كُنتُمْ صَٰدِقِينَ ﴿٤٩﴾ |
| 50 మరి వారు గనక నీ సవాలును స్వీకరించకపోతే, వారు తమ మనోవాంఛలను అనుసరించే జనులని తెలుసుకో. అల్లాహ్ మార్గ దర్శకత్వాన్ని కాకుండా తన మనోవాంఛల వెనుక నడిచేవాని కన్నా ఎక్కువ మార్గభ్రష్టుడెవడుంటాడు? అల్లాహ్ దుర్మార్గులకు ఎట్టి పరిస్థితిలోనూ సన్మార్గం చూపడు. | ఫ ఇల్లమ్ యస్‌తజీబూ లక ఫత్‌లమ్ అన్నమా యత్తబిఊన అహ్‌వాఅహుమ్. వ మన్ అద్వల్లు మిమ్ మనిత్తబఅ హవాహు బిగైరి హుదమ్ మిన ల్లాహ్. ఇన్నల్లాహ లా యహ్‌దిల్ ఖౌమ జ్వాలిమీన్ (50) | فَإِن لَّمْ يَسْتَجِيبُوا لَكَ فَٱعْلَمْ أَنَّمَا يَتَّبِعُونَ أَهْوَآءَهُمْ ۚ وَمَنْ أَضَلُّ مِمَّنِ ٱتَّبَعَ هَوَىٰهُ بِغَيْرِ هُدًى مِّنَ ٱللَّهِ ۚ إِنَّ ٱللَّهَ لَا يَهْدِى ٱلْقَوْمَ ٱلظَّٰلِمِينَ ﴿٥٠﴾ |
| 51 ప్రజలు హితబోధను గ్రహించ గలందులకు మేము మాత్రం వారికి మా వాక్కును నిరంతరం పంపించాము. | వలఖద్ వస్సల్‌నా లహుముల్ ఖౌల లఅల్లహుమ్ యతజక్క రూన్ (51) | وَلَقَدْ وَصَّلْنَا لَهُمُ ٱلْقَوْلَ لَعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٥١﴾ |
| 52 మేము లోగడ ఎవరికయితే గ్రంథం వొసగామో వారు దీనిని (ఖుర్ఆన్‌ను) కూడా విశ్వసిస్తారు. | అల్లజీన ఆతైనాహుముల్ కితాబ మిన్‌( ఖబ్‌లిహీ హుమ్ బిహీ యుత్‌మినూన్ (52) | ٱلَّذِينَ ءَاتَيْنَٰهُمُ ٱلْكِتَٰبَ مِن قَبْلِهِۦ هُم بِهِۦ يُؤْمِنُونَ ﴿٥٢﴾ |
| 53 వారికి, దానిని (ఖుర్ఆన్‌ను) చదివి వినిపించినప్పుడు, "ఇది మా ప్రభువు తరపు నుంచి వచ్చిన సత్యం అని మేము విశ్వసిస్తున్నాము. అసలు మేము దీనికి ముందు నుంచే ముస్లిములుగా ఉన్నాము" అని వారు చెబుతారు. | వ ఇజా యుత్లా అలైహిమ్ ఖాలూ ఆమన్నా బిహీ ఇన్నహుల్ హఖ్ఖు మిర్రబ్బినా ఇన్నా కున్నా మిన్‌( ఖబ్‌లిహీ ముస్‌లిమీన్ (53) | وَإِذَا يُتْلَىٰ عَلَيْهِمْ قَالُوٓا ءَامَنَّا بِهِۦٓ إِنَّهُ ٱلْحَقُّ مِن رَّبِّنَآ إِنَّا كُنَّا مِن قَبْلِهِۦ مُسْلِمِينَ ﴿٥٣﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح ḥ (హ) | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ (ఖ) | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ (గ) | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూఁ...అగ్గూఁ... అన్నట్లు; గటర్ గ్గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق (క) | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' — అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف (ఫ) | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **54** తాము చూపిన నిలకడ (సహన స్థయిర్యాల)కు గాను వారు రెండింతల ప్రతిఫలం ప్రసాదించబడతారు. వారు మంచి ద్వారా చెడును పారద్రోలుతారు. మేము ప్రసాదించిన దానిలో నుంచి (దానధర్మాల రూపేణా) ఖర్చుపెడతారు. | ఉలాఇక యుత్‌తౌన అజ్‌రహుమ్ మర్రతైని బిమా స్వబరూ వ యద్‌రఊన బిల్ హసనతి స్సయ్యిఅత వ మిమ్మా రజక్‌నాహుమ్ యున్‌ఫికూన్ (54) | أُولَٰئِكَ يُؤْتَوْنَ أَجْرَهُم مَّرَّتَيْنِ بِمَا صَبَرُوا وَيَدْرَءُونَ بِالْحَسَنَةِ السَّيِّئَةَ وَمِمَّا رَزَقْنَاهُمْ يُنفِقُونَ ﴿٥٤﴾ |
| **55** వారు ఏదైనా పనికిమాలిన విషయం విన్నప్పుడు, వినీవిననట్లుగా తరలిపోతారు. "మా కర్మలు మావి. మీ కర్మలు మీవి. అయ్యా! మీకో సలాం. అజ్ఞానులతో వాదించ దలచుకోలేదు" అని చెప్పేస్తారు. | వ ఇజా సమిఉల్ లగ్‌వ అఅ్‌రదూ అన్‌హు వ కాలూ లనా అఅ్‌మాలూనా వ లకుమ్ అఅ్‌మాలుకుమ్ సలామున్ అలైకుమ్ లా నబ్‌తగిల్ జాహిలీన్ (55) | وَإِذَا سَمِعُوا اللَّغْوَ أَعْرَضُوا عَنْهُ وَقَالُوا لَنَا أَعْمَالُنَا وَلَكُمْ أَعْمَالُكُمْ سَلَامٌ عَلَيْكُمْ لَا نَبْتَغِي الْجَاهِلِينَ ﴿٥٥﴾ |
| **56** (ఓ ప్రవక్తా!) నువ్వు కోరిన వారినల్లా సన్మార్గానికి తేలేవు. అయితే అల్లాహ్ తాను కోరిన వారిని సన్మార్గానికి తీసుకువస్తాడు. సన్మార్గానికి రాగలిగేవారెవరో ఆయనకు బాగా తెలుసు. | ఇన్నక లా తహ్‌దీ మన్ అహ్‌బబ్‌త వలాకిన్నల్లాహ యహ్‌దీ మయ్ యషాఉ. వ హువ అఅ్‌లము బిల్ ముహ్‌తదీన్ (56) | إِنَّكَ لَا تَهْدِي مَنْ أَحْبَبْتَ وَلَٰكِنَّ اللَّهَ يَهْدِي مَن يَشَاءُ ۚ وَهُوَ أَعْلَمُ بِالْمُهْتَدِينَ ﴿٥٦﴾ |
| **57** "మేమే గనక నీతో చేరి సన్మార్గాన్ని అనుసరిస్తే మా భూభాగం నుంచి మేము తరిమి వేయబడటం ఖాయం" అని వారు గగ్గోలు చెందసాగారు. ఏమిటి? మేము వారికి సురక్షితమైన, పవిత్రమైన చోట స్థిరనివాసం కల్పించలేదా? అక్కడ వారికి అన్ని రకాల పండ్లు ఫలాలు ఉపాధి రూపంలో మావద్ద నుంచి సరఫరా చేయబడలేదా? కాని వారిలోని చాలామంది (ఈ యదార్థాన్ని) తెలుసుకోరు. | వ కాలూ ఇన్ నత్తబిఇల్ హుదా మఅక నుతఖత్త్వఫ్ మిన్ అర్‌ద్వినా. అవ లమ్ నుమక్కిల్లహుమ్ హరమన్ ఆమినయ్ యుజ్‌బా ఇలైహి సమరాతు కుల్లి షైఇర్ రిజ్‌కమ్ మిల్లదున్నా వలాకిన్న అక్‌సరహుమ్ లా యఅ్‌లమూన్ (57) | وَقَالُوا إِن نَّتَّبِعِ الْهُدَىٰ مَعَكَ نُتَخَطَّفْ مِنْ أَرْضِنَا ۚ أَوَلَمْ نُمَكِّن لَّهُمْ حَرَمًا آمِنًا يُجْبَىٰ إِلَيْهِ ثَمَرَاتُ كُلِّ شَيْءٍ رِّزْقًا مِّن لَّدُنَّا وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٥٧﴾ |

ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం: ఉదా: త్సునామీ, సంవత్సరం.

ز ذ జె — 'Zoo' లోని 'Z'మాదిరి.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **58** ఇంకా మేము, భోగభాగ్యాల మూలంగా మిడిసిపడే ఎన్నో జనవాసాలను తుదముట్టించాము. అవిగో, అవే వారి నివాస స్థలాలు! వారి తదనంతరం చాలా కొద్ది మంది మాత్రమే అక్కడ ఉండగలిగారు. ఆఖరికి అన్నింటికీ వారసులం అయ్యేది మేమే సుమా! | వ కమ్ అహ్‌లక్‌నా మిన్ ఖర్‌యతిమ్ బత్విరత్ మఈషతహా. ఫ తిల్‌క మసాకినుహుమ్ లమ్ తుస్‌కమ్ మిమ్ బఅ్‌ది హిమ్ ఇల్లా ఖలీలా. వ కున్నా నహ్‌నుల్ వారిత్సీన్ (58) | وَكَمْ أَهْلَكْنَا مِن قَرْيَةٍۭ بَطِرَتْ مَعِيشَتَهَا ۖ فَتِلْكَ مَسَٰكِنُهُمْ لَمْ تُسْكَن مِّنۢ بَعْدِهِمْ إِلَّا قَلِيلًا ۖ وَكُنَّا نَحْنُ ٱلْوَٰرِثِينَ ٥٨ |
| **59** జనవాసాల ముఖ్య పట్టణంలో తన ఆయతులను చదివి వినిపించే ప్రవక్తను పంపనంత వరకూ నీ ప్రభువు ఏ జనవాసాన్నీ (ఊరకే) నాశనం చేయడు. జనవాసాలలోని వారు దౌర్జన్యకాండకు ఒడిగట్టినప్పుడు మాత్రమే మేము వాటిని అంతమొందిస్తాము. | వమా కాన రబ్బుక ముహ్‌లికల్ ఖురా హత్తా యబ్అత్స ఫీ ఉమ్మిహా రసూలయ్ యత్‌లూ అలైహిమ్ ఆయాతినా. వమా కున్నా ముహ్‌లికిల్ ఖురా ఇల్లా వ అహ్‌లుహా జ్వాలిమూన్ (59) | وَمَا كَانَ رَبُّكَ مُهْلِكَ ٱلْقُرَىٰ حَتَّىٰ يَبْعَثَ فِىٓ أُمِّهَا رَسُولًا يَتْلُوا۟ عَلَيْهِمْ ءَايَٰتِنَا ۚ وَمَا كُنَّا مُهْلِكِى ٱلْقُرَىٰٓ إِلَّا وَأَهْلُهَا ظَٰلِمُونَ ٥٩ |
| **60** మీకు ఏదైతే ఇవ్వబడిందో అది (అశాశ్వితమైన) ప్రాపంచిక జీవిత సామగ్రి, దాని పైపూత (అలంకరణ) మాత్రమే. అయితే అల్లాహ్ వద్ద ఉన్నది అత్యుత్తమమైనది, శాశ్వితమైనదీను. ఏమిటి, మీరు ఆమాత్రం గ్రహించరా? | వమా ఊతీతుమ్ మిన్ షైఇన్ ఫ మతాఉల్ హయాతిద్ దున్‌యా వ జీనతుహా. వమా ఇన్‌దల్లాహి ఖైరున్ వ అబ్‌ఖా అఫలా తఅ్‌ఖిలూన్ (60) | وَمَآ أُوتِيتُم مِّن شَىْءٍ فَمَتَٰعُ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَزِينَتُهَا ۚ وَمَا عِندَ ٱللَّهِ خَيْرٌ وَأَبْقَىٰٓ ۚ أَفَلَا تَعْقِلُونَ ٦٠ |
| **61** మేము తనకు చేసిన మంచి వాగ్దానాన్ని పొందిన వ్యక్తీను, మేము ప్రాపంచిక జీవితపు కొన్ని లాభాలను ప్రసాదించిన తరువాత ప్రళయ దినాన (శిక్షకై) బంధించి తేబడిన వ్యక్తీను– ఇద్దరూ ఒక్కటవుతారా? | అఫ మవ్ వఅద్‌నాహు వఅ్‌దన్ హసనన్ ఫహువ లాఖీహి కమమ్ మత్తఅ్‌నాహు మతాఅల్ హయాతిద్దున్‌యా త్సుమ్మ హువ యౌమల్ ఖియామతి మినల్ ముహ్‌ద్వరీన్ (61) | أَفَمَن وَعَدْنَٰهُ وَعْدًا حَسَنًا فَهُوَ لَٰقِيهِ كَمَن مَّتَّعْنَٰهُ مَتَٰعَ ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا ثُمَّ هُوَ يَوْمَ ٱلْقِيَٰمَةِ مِنَ ٱلْمُحْضَرِينَ ٦١ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్ఛరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూఁ...అగ్గూఁ... అన్నట్లు; గటర్ గ్గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 62 ఆ రోజు ఆయన వారిని పిలిచి, "మీరు నాకు భాగస్వాములుగా తల పోసినవారెక్కడ?"అని అడుగుతాడు. | వ యౌమ యునాదీహిమ్ ఫ య కూలు ఐన షురకాఇయ ల్లజీన కున్‌తుమ్ తజ్‌ఉమూన్ (62) | وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ أَيْنَ شُرَكَاءِيَ الَّذِينَ كُنتُمْ تَزْعُمُونَ ﴿٦٢﴾ |
| 63 ఎవరెవరికి ఈ మాట వర్తిస్తుందో వారిలా జవాబిస్తారు: "మా ప్రభూ! మేము దారి తప్పించింది ఇదిగో వీళ్ళనే. మేము దారి తప్పినట్లుగానే వీళ్ళను కూడా దారి తప్పించాము. ఇక వాళ్ళతో మాకెలాంటి సంబంధం లేదని నీ సమక్షంలో ప్రకటిస్తున్నాము. వీళ్లు మమ్మల్ని పూజించేవారు కారు." | కాలల్లజీన హక్క అలైహిముల్ కౌలు రబ్బనా హాఉలాఇ ల్లజీన అగ్వైనా అగ్వైనాహుమ్ కమా గవైనా. తబర్రఅ్‌నా ఇలైక మా కానూ ఇయ్యానా యఅ్‌బుదూన్ (63) | قَالَ الَّذِينَ حَقَّ عَلَيْهِمُ الْقَوْلُ رَبَّنَا هَٰؤُلَاءِ الَّذِينَ أَغْوَيْنَا أَغْوَيْنَاهُمْ كَمَا غَوَيْنَا ۖ تَبَرَّأْنَا إِلَيْكَ ۖ مَا كَانُوا إِيَّانَا يَعْبُدُونَ ﴿٦٣﴾ |
| 64 "మీరు మీ 'భాగస్వాములను' పిలుచుకోండి"అని వారితో అనబడుతుంది. వారు వారిని (తమ భాగస్వాములను) పిలుస్తారు. కాని వారు కనీసం వారికి సమాధానం కూడా ఇవ్వరు. మరి వారంతా శిక్షను చూస్తారు. వారు సన్మార్గం పొంది ఉంటే ఎంత బావుండేది! | వ కీలద్ ఊ షురకాఅకుమ్ ఫ దఔహుమ్ ఫ లమ్ యస్‌త జీబూ లహుమ్ వ రఅవుల్ అజాబ్. లౌ అన్నహుమ్ కానూ యహ్‌తదూన్ (64) | وَقِيلَ ادْعُوا شُرَكَاءَكُمْ فَدَعَوْهُمْ فَلَمْ يَسْتَجِيبُوا لَهُمْ وَرَأَوُا الْعَذَابَ ۚ لَوْ أَنَّهُمْ كَانُوا يَهْتَدُونَ ﴿٦٤﴾ |
| 65 ఆ రోజు (అల్లాహ్) వారిని పిలిచి, "ఇంతకీ మీరు ప్రవక్తలకు ఏం సమాధానమిచ్చారు?" అని అడుగుతాడు. | వ యౌమ యునాదీహుమ్ ఫ య కూలు మాజా అజబ్‌తుముల్ ముర్‌సలీన్ (65) | وَيَوْمَ يُنَادِيهِمْ فَيَقُولُ مَاذَا أَجَبْتُمُ الْمُرْسَلِينَ ﴿٦٥﴾ |
| 66 మరి ఆ రోజు వారి నిదర్శనాలన్నీ మాయమయిపోతాయి. వారు పరస్పరం ఏమీ అడగనూ లేరు. | ఫఅమియత్ అలైహిముల్ అమ్‌బాఉ యౌమఇజిన్ ఫ హుమ్ లా యతసాఅలూన్ (66) | فَعَمِيَتْ عَلَيْهِمُ الْأَنبَاءُ يَوْمَئِذٍ فَهُمْ لَا يَتَسَاءَلُونَ ﴿٦٦﴾ |
| 67 అయితే ఎవరు పశ్చాత్తాపం చెంది, విశ్వసించి, సదాచరణ చేస్తారో వారు సాఫల్యం పొందే | ఫ అమ్మా మన్ తాబ వ ఆమన వ అమిల స్వాలిహన్ | فَأَمَّا مَن تَابَ وَآمَنَ وَعَمِلَ صَالِحًا فَعَسَىٰ أَن يَكُونَ مِنَ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ్ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| వారిలో చేరే అవకాశం ఎంతైనా ఉందని ఆశించ వచ్చు. | ఫ అసా అయ్ యకూన మినల్ ముఫ్లిహీన్ (67) | الْمُفْلِحِيْنَ ﴿٦٧﴾ |
| **68** నీ ప్రభువు తాను కోరినదాన్ని సృష్టిస్తాడు, తాను కోరిన వారిని ఎంపిక చేసుకుంటాడు. వారిలో ఎవరికీ ఎటువంటి అధికారం లేదు. అల్లాహ్ పరమ పవిత్రుడు. వారు కల్పించే భాగస్వామ్యాలన్నింటికీ ఆయన అతీతుడు, ఉన్నతుడు. | వ రబ్బుక యఖ్లుకు మా యషాఉ వ యఖ్తార్. మాకాన లహుముల్ ఖియరహ్. సుబ్హా నల్లాహి వ తఆలా అమ్మా యుష్రికూన్ (68) | وَرَبُّكَ يَخْلُقُ مَا يَشَآءُ وَيَخْتَارُ ؕ مَا كَانَ لَهُمُ الْخِيَرَةُ ؕ سُبْحٰنَ اللّٰهِ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ﴿٦٨﴾ |
| **69** వారి హృదయాలలో దాగి ఉండేదీ, వారు బయటపెట్టేది - అంతా నీ ప్రభువుకు తెలుసు. | వ రబ్బుక యఅ్లము మా తుకిన్ను స్సుదూరుహుమ్ వమా యుఅ్లినూన్ (69) | وَرَبُّكَ يَعْلَمُ مَا تُكِنُّ صُدُوْرُهُمْ وَمَا يُعْلِنُوْنَ ﴿٦٩﴾ |
| **70** ఆయనే అల్లాహ్. ఆయన తప్ప వేరొకరెవరూ ఆరాధనకు అర్హులు కారు. ఆదిలోనూ, అంతంలోనూ ఆయనే స్తుతింపదగినవాడు. శాసించే అధికారం కూడా ఆయనకే చెల్లుతుంది. (ఎట్టకేలకు) మీరంతా ఆయన వైపుకే మరలించబడతారు. | వ హువల్లాహు లా ఇలాహ ఇల్లా హువ లహుల్ హమ్దు ఫిల్ ఊలా వల్ ఆఖిరతి వ లహుల్ హుక్ము వ ఇలైహి తుర్జఊన్ (70) | وَهُوَ اللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ ؕ لَهُ الْحَمْدُ فِى الْاُوْلٰى وَالْاٰخِرَةِ ۫ وَلَهُ الْحُكْمُ وَاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٧٠﴾ |
| **71** (ఓ ప్రవక్తా!) వారిని అడుగు: "చూడండి! ఒకవేళ అల్లాహ్ ప్రళయ దినం వరకూ మీపై రాత్రిని- శాశ్వ తంగా - ఆవరింపజేస్తే, అట్టి ఫరిస్థితిలో అల్లాహ్ తప్ప మీ వద్దకు (పగటి) వెలుతురును తెచ్చే దేముడు ఎవడున్నాడు? మరి మీరు విన రేమిటి?" | కుల్ అ రఐతుమ్ ఇన్ జఅల ల్లాహు అలైకుముల్ లైల సర్మదన్ ఇలా యౌమిల్ కియా మతి మన్ ఇలాహున్ గైరుల్లాహి యత్తీకుమ్ బి ద్వియాఅ్. అఫలా తస్మఊన్ (71) | قُلْ اَرَءَيْتُمْ اِنْ جَعَلَ اللّٰهُ عَلَيْكُمُ الَّيْلَ سَرْمَدًا اِلٰى يَوْمِ الْقِيٰمَةِ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِضِيَآءٍ ؕ اَفَلَا تَسْمَعُوْنَ ﴿٧١﴾ |
| **72** (ఓ ప్రవక్తా!) వారిని అడుగు: "చూడండి! ఒకవేళ అల్లాహ్ ప్రళయ దినం వరకూ మీపై పగలును - | కుల్ అ రఐతుమ్ ఇన్ జఅల ల్లాహు అలైకుము న్నహార సర్మదన్ ఇలా యౌమిల్ | قُلْ اَرَءَيْتُمْ اِنْ جَعَلَ اللّٰهُ عَلَيْكُمُ النَّهَارَ سَرْمَدًا اِلٰى يَوْمِ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూc...అగూc... అన్నట్లు; గటర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| శాశ్వతంగా – విధించినట్లయితే అప్పుడైనా అల్లాహ్ తప్ప మీ వద్దకు – మీరు విశ్రాంతిని పొందేందుకు రాత్రిని తేగల దేవుడెవడు? మరి మీరు గమనించరేమిటి?" | కియామతి మన్ ఇలాహున్ గైరుల్లాహి యత్తీకుమ్ బి లైలిన్ తస్కునూన ఫీహ్. అఫలా తుబ్స్విరూన్ (72) | الْقِيٰمَةِ مَنْ اِلٰهٌ غَيْرُ اللّٰهِ يَاْتِيْكُمْ بِلَيْلٍ تَسْكُنُوْنَ فِيْهِ ؕ اَفَلَا تُبْصِرُوْنَ﴿۷۲﴾ |
| **73** ఆయనే తన కృపతో మీకోసం రేయింబవళ్ళను చేశాడు – మీరు రాత్రిపూట విశ్రాంతిని పొందటానికి, పగటిపూట ఆయన అనుగ్రహాన్ని అన్వేషించటానికీను! మీరు కృతజ్ఞులుగా వ్యవహరిస్తారనే ఇదంతా చేయబడింది. | వ మిర్ రహ్మతిహీ జఅల లకుముల్ లైల వన్ నహార లి తస్కునూ ఫీహి వలి తబ్తగూ మిన్ ఫద్ల్లిహీ వ లఅల్లకుమ్ తష్కురూన్ (73) | وَمِنْ رَّحْمَتِهٖ جَعَلَ لَكُمُ الَّيْلَ وَالنَّهَارَ لِتَسْكُنُوْا فِيْهِ وَلِتَبْتَغُوْا مِنْ فَضْلِهٖ وَلَعَلَّكُمْ تَشْكُرُوْنَ﴿۷۳﴾ |
| **74** ఆ రోజు ఆయన వారిని పిలిచి, "మీరు ఎవరెవరిని నా భాగస్వాములుగా తలపోసే వారో వారెక్కడ?" అని అడుగుతాడు. | వ యౌమ యునాదీహిమ్ ఫ యకూలు ఐన షురకాఇయల్ లజీన కున్తుమ్ తజ్ఉమూన్ (74) | وَيَوْمَ يُنَادِيْهِمْ فَيَقُوْلُ اَيْنَ شُرَكَآءِيَ الَّذِيْنَ كُنْتُمْ تَزْعُمُوْنَ﴿۷۴﴾ |
| **75** ఇంకా, మేము ప్రతి మానవ సముదాయం నుంచి ఒక్కో సాక్షిని తీసుకుంటాము. ఆ తరువాత, "ఏదీ, మీ ప్రమాణాన్ని తీసుకురండి" అని అంటాము. అప్పుడు వారు, సత్యం అల్లాహ్ పక్షానే ఉందని తెలుసుకుంటారు. వారు అల్లే కట్టు కథలన్నీ వారి నుండి మటుమాయమవుతాయి. | వ నజఅ్నా మిన్ కుల్లి ఉమ్మతిన్ షహీదన్ ఫ కుల్నా హాతూ బుర్హానకుమ్ ఫ అలిమూ అన్నల్ హక్క లిల్లాహి వ ద్వల్ల అన్హుమ్ మా కానూ యఫ్తరూన్ (75) | وَنَزَعْنَا مِنْ كُلِّ اُمَّةٍ شَهِيْدًا فَقُلْنَا هَاتُوْا بُرْهَانَكُمْ فَعَلِمُوْٓا اَنَّ الْحَقَّ لِلّٰهِ وَضَلَّ عَنْهُمْ مَّا كَانُوْا يَفْتَرُوْنَ﴿۷۵﴾ |
| **76** చూడబోతే, ఖారూన్ కూడా మూసా జాతికి చెందినవాడే. కాని వాడు తన వారిపైనే దురాగతాలకు పాల్పడసాగాడు. మేము వాడికి | ఇన్న కారూన కాన మిన్ కౌమి మూసా ఫ బగా అలైహిమ్ వ ఆతైనాహు మినల్ కునూజి మా ఇన్న మఫాతిహహూ ల | اِنَّ قَارُوْنَ كَانَ مِنْ قَوْمِ مُوْسٰى فَبَغٰى عَلَيْهِمْ ۪ وَاٰتَيْنٰهُ مِنَ الْكُنُوْزِ مَآ اِنَّ مَفَاتِحَهٗ لَتَنُوْٓاُ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ఎంత ఖజానాను ప్రసాదించామంటే దాని తాళపుచెవులను అనేక మంది బలాఢ్యులు కలసి కూడా అతి కష్టమ్మీద ఎత్తగలిగేవారు. ఒకసారి అతని జాతివారు అతన్నుద్దేశించి ఇలా అన్నారు: “మిడిసిపడకు. మిడిసిపడేవారిని అల్లాహ్ ఇష్ట పడడు. | తనూఉ బిల్ ఉస్బతి ఉలిల్ కువ్వతి ఇజ్ కాల లహూ కౌముహూ లా తఫ్రహ్ ఇన్న ల్లాహ లా యుహిబ్బుల్ ఫరిహీన్ (76) | بِالْعُصْبَةِ أُولِي الْقُوَّةِ ۚ إِذْ قَالَ لَهُ قَوْمُهُ لَا تَفْرَحْ إِنَّ اللَّهَ لَا يُحِبُّ الْفَرِحِينَ ﴿٧٦﴾ |
| 77. “అల్లాహ్ నీకు ప్రసాదించిన దానితో పరలోక స్థానాన్ని కూడా అన్వేషించు. మరి నీ ప్రాపంచిక భాగాన్ని కూడా మరువబోకు. అల్లాహ్ నీకు ఏ విధంగా మేలు చేశాడో అదేవిధంగా నువ్వు కూడా (ప్రజల పట్ల) సద్వ్యవహారం చెయ్యి. భువిలో అరాచకం కోసం ఆరాట పడకు. అరాచకం సృష్టించగోరే వారిని అల్లాహ్ ఎంతమాత్రం ఇష్ట పడడు.” | వబ్తగి ఫీమా ఆతాకల్లాహు ద్దారల్ ఆఖిరత వలా తన్స నసీబక మిన ద్దున్యా వ అహ్సిన్ కమా అహ్సనల్లాహు ఇలైక వలా తబ్గిల్ ఫసాద ఫిల్ అర్ద్. ఇన్నల్లాహ లా యుహిబ్బుల్ ముఫ్సిదీన్ (77) | وَابْتَغِ فِيمَا آتَاكَ اللَّهُ الدَّارَ الْآخِرَةَ وَلَا تَنْسَ نَصِيبَكَ مِنَ الدُّنْيَا وَأَحْسِنْ كَمَا أَحْسَنَ اللَّهُ إِلَيْكَ وَلَا تَبْغِ الْفَسَادَ فِي الْأَرْضِ ۖ إِنَّ اللَّهَ لَا يُحِبُّ الْمُفْسِدِينَ ﴿٧٧﴾ |
| 1 - 2 అలిఫ్-లామ్-మీమ్. (ఇది) సర్వ లోకాల ప్రభువు తరఫున అవతరింపజేయబడిన గ్రంథం. ఇందులో ఎలాంటి సందేహమే లేదు. | అలిఫ్.లామ్. మీమ్. (1) తన్‌జీలుల్ కితాబి లా రైబ ఫీహి మిర్ రబ్బిల్ ఆలమీన్ (2) | الٓمّٓ ﴿١﴾ تَنْزِيْلُ الْكِتٰبِ لَا رَيْبَ فِيْهِ مِنْ رَّبِّ الْعٰلَمِيْنَ ﴿٢﴾ |
| 3 ఏమిటీ, ఇతను (ప్రవక్త) స్వయంగా దీనిని కల్పించుకున్నాడని వారంటున్నారా? (ముమ్మాటికీ కాదు) వాస్తవానికి ఇది నీ ప్రభువు తరఫు నుండి వచ్చిన సత్యం – నీకు పూర్వం హెచ్చరించేవాడెవడూ రాని | అమ్ యకూలూన ఫ్తరాహ్. బల్ హువల్ హక్కు మిర్ రబ్బిక లి తున్‌జిర కౌమమ్ మా అతాహుమ్ మిన్ నజీరిమ్ | اَمْ يَقُوْلُوْنَ افْتَرٰىهُ ۚ بَلْ هُوَ الْحَقُّ مِنْ رَّبِّكَ لِتُنْذِرَ قَوْمًا مَّآ اَتٰىهُمْ مِّنْ نَّذِيْرٍ مِّنْ قَبْلِكَ لَعَلَّهُمْ يَهْتَدُوْنَ ﴿٣﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ్ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూం...అగ్హూం... అన్నట్లు; గటర్ గ్హూం... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... క్వా' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| వారిని నువ్వు హెచ్చరించటానికి, తద్వారా వారు సన్మార్గానికి రావటానికిగాను (ఇది పంపబడినది). | మిన్ క్బ్లిక లఅల్లహుమ్ యహ్తదూన్ (3) | |
| 4 అల్లాహ్‌యే ఆకాశాలనూ, భూమినీ, వాటి మధ్యనున్న సమస్తాన్నీ ఆరు రోజులలో సృష్టించాడు. ఆ తరువాత సింహాసనాన్ని (అర్ష్‌ను) అధిష్టించాడు. ఆయన తప్ప మీకు ఏ సహాయకుడూ, మరే సిఫారసు చేసేవాడూ లేడు. అయినా మీరు హితబోధను గ్రహించరేమిటీ? | అల్లాహుల్లజీ ఖలక స్సమావాతి వల్ అర్ద్వ వమా బైనహుమా ఫీ సిత్తతి అయ్యామిన్ త్సుమ్మ స్తవా అలల్ అర్ష్. మాలకుమ్ మిన్ దూనిహీ మివ్ వలియ్యివ్ వలా షఫీఇన్ అఫలా తతజక్కరూన్ (4) | اَللّٰهُ الَّذِیۡ خَلَقَ السَّمٰوٰتِ وَالۡاَرۡضَ وَمَا بَیۡنَهُمَا فِیۡ سِتَّةِ اَیَّامٍ ثُمَّ اسۡتَوٰی عَلَی الۡعَرۡشِ ؕ مَا لَكُمۡ مِّنۡ دُوۡنِهٖ مِنۡ وَّلِیٍّ وَّلَا شَفِیۡعٍ ؕ اَفَلَا تَتَذَكَّرُوۡنَ ۝٤ |
| 5 ఆయనే ఆకాశాలు మొదలుకుని భూమి వరకు (ప్రతి) పనిని నడుపుతున్నాడు. మరి అది (ఆ పని) మీరు లెక్కించే వెయ్యి సంవత్సరాలంతటి ఒకానొక రోజున పైకి ఆయన వద్దకు చేరిపోతుంది. | యుదబ్బిరుల్ అమ్ర మిన స్సమాఇ ఇలల్ అర్ద్వి త్సుమ్మ యఅ్రుజు ఇలైహి ఫీ యౌమిన్ కాన మిక్దారుహూ అల్ఫ సనతిమ్ మిమ్మా తఉద్దూన్ (5) | یُدَبِّرُ الۡاَمۡرَ مِنَ السَّمَآءِ اِلَی الۡاَرۡضِ ثُمَّ یَعۡرُجُ اِلَیۡهِ فِیۡ یَوۡمٍ كَانَ مِقۡدَارُهٗۤ اَلۡفَ سَنَةٍ مِّمَّا تَعُدُّوۡنَ ۝٥ |
| 6 ఆయనే గోప్యంగా, బహిర్గతంగా ఉన్న వాటిని ఎరిగినవాడు- అపార శక్తిసంపన్నుడు, అనంత కరుణామయుడు. | జాలిక ఆలిముల్ గైబి వ షహాదతిల్ అజీజుర్ రహీమ్ (6) | ذٰلِكَ عٰلِمُ الۡغَیۡبِ وَالشَّهَادَةِ الۡعَزِیۡزُ الرَّحِیۡمُ ۝٦ |
| 7 ఆయన ఏ వస్తువును చేసినా చాలా చక్కగా చేశాడు. మానవ సృష్టిని మట్టితో మొదలుపెట్టాడు. | అల్లజీ అహ్సన కుల్ల షైఇన్ ఖలకహూ వ బదఅ ఖల్కల్ ఇన్సాని మిన్ త్వీన్ (7) | الَّذِیۡۤ اَحۡسَنَ كُلَّ شَیۡءٍ خَلَقَهٗ وَبَدَاَ خَلۡقَ الۡاِنۡسَانِ مِنۡ طِیۡنٍ ۝٧ |
| 8 ఆ తరువాత అతని సంతతిని అత్యంత అల్పమైన నీటి సారం (వీర్యం)తో కొనసాగించాడు. | త్సుమ్మ జఅల నస్లహూ మిన్ సులాలతిమ్ మిమ్మాఇమ్ మహీన్ (8) | ثُمَّ جَعَلَ نَسۡلَهٗ مِنۡ سُلٰلَةٍ مِّنۡ مَّآءٍ مَّهِیۡنٍ ۝٨ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ — అ఼ ఇ఼ ఈ఼ ఉ఼ ఊ఼ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె — 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ‌ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 9 ఆ తరువాత తగు రీతిలో దానిని మలచి, అందులో తన వద్ద నుండి ఆత్మను ఊదాడు. మరి ఆయనే మీ చెవులను, కళ్లను, హృదయాలను చేశాడు. (ఈ ఉపకారాలకు కూడా) మీరు కృతజ్ఞతలు తెలుపుకునేది చాలా తక్కువే. | త్సుమ్మ సవ్వాహు వ నఫఖ఼ ఫీహి మిర్ రూహిహీ వ జఅ఼ల లకుము స్సమ్అ఼ వల్ అబ్‌స్వార వల్ అఫ్ఇదహ్. క఼లీలమ్ మా తష్కురూన్ (9) | ثُمَّ سَوّٰىهُ وَنَفَخَ فِيْهِ مِنْ رُّوْحِهٖ وَجَعَلَ لَكُمُ السَّمْعَ وَالْاَبْصَارَ وَالْاَفْـِٕدَةَ ؕ قَلِيْلًا مَّا تَشْكُرُوْنَ ⑨ |
| 10 "ఏమిటీ, మేము మట్టిలో కలసి, మాయమయిపోయిన తరువాత కూడా మళ్లీ సరికొత్తగా సృష్టించ బడతామా?"అని అంటారు. అసలు విషయం ఏమిటంటే వారు తమ ప్రభువును కలుసుకోవటాన్ని త్రోసి పుచ్చుతున్నారు. | వ కా఼లూ అ ఇజా఼ ద్వలల్‌నా ఫిల్ అర్ద్వి అ ఇన్నా లఫీ ఖ఼ల్‌కి఼న్‌ జదీద్. బల్ హుమ్ బి లికా఼ఇ రబ్బిహిమ్ కాఫిరూన్ (10) | وَقَالُوْٓا ءَاِذَا ضَلَلْنَا فِي الْاَرْضِ ءَاِنَّا لَفِيْ خَلْقٍ جَدِيْدٍ ؕ بَلْ هُمْ بِلِقَآئِ رَبِّهِمْ كٰفِرُوْنَ ⑩ |
| 11 (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "మీపై నియమించబడివున్న మృత్యు దూత మీ ప్రాణాలను వశపరచుకుంటాడు. ఆ తరువాత మీరంతా మీ ప్రభువు వైపునకు మరలించబడతారు." | కు఼ల్ యతవఫ్ఫాకుమ్ మల కుల్ మౌతి ల్లజీ఼ వుక్కిల బికుమ్ త్సుమ్మ ఇలా రబ్బి కుమ్ తుర్‌జఊ఼న్ (11) | قُلْ يَتَوَفّٰىكُمْ مَّلَكُ الْمَوْتِ الَّذِيْ وُكِّلَ بِكُمْ ثُمَّ اِلٰى رَبِّكُمْ تُرْجَعُوْنَ ⑪ |
| 12 అపరాధులు తమ ప్రభువు సమక్షంలో తలలు వంచుకుని ఉండటాన్ని నువ్వు చూస్తే ఎంత బావుంటుంది! (వారిలా అంటారు): "మా ప్రభూ! మేమంతా చూసుకున్నాము. (అంతా) విన్నాము. ఇక మమ్మల్ని తిరిగి పంపించు. (ఇక నుంచి) మేము సత్కార్యాలు చేస్తాము. మాకిక పూర్తి నమ్మకం కలిగింది." | వలౌ తరా ఇజి఼ల్ ముజ్‌రి మూన నాకిసూ రుఊ఼సిహిమ్ ఇన్‌ద రబ్బిహిమ్. రబ్బనా అబ్‌స్వర్‌నా వ సమి‌అ఼నా ఫర్‌జి అ఼నా నఅ఼మల్ స్వాలిహన్ ఇన్నా మూకి఼నూన్(12) | وَلَوْ تَرٰٓى اِذِ الْمُجْرِمُوْنَ نَاكِسُوْا رُءُوْسِهِمْ عِنْدَ رَبِّهِمْ ؕ رَبَّنَآ اَبْصَرْنَا وَسَمِعْنَا فَارْجِعْنَا نَعْمَلْ صَالِحًا اِنَّا مُوْقِنُوْنَ ⑫ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూc...అగ్గూc... అన్నట్టు; గటర్ గ్గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 13 మేము గనక తలచుకుంటే, ప్రతి ఒక్కరికీ సన్మార్గం ప్రసాదించి ఉండేవాళ్ళం. అయితే, "నేను నరకాన్ని జిన్నులతోనూ, మనుషులతోనూ తప్పకుండా నింపుతాను" అన్న నా మాట నిజమయింది. | వలౌ షిఅ్‌నా ల ఆతైనా కుల్ల నఫ్‌సిన్ హుదాహా వలాకిన్ హక్కల్ ఖౌలు మిన్నీ ల అమ్‌లఅన్న జహన్నమ మినల్ జిన్నతి వ న్నాసి అజ్‌మఈన్ (13) | وَلَوْ شِئْنَا لَآتَيْنَا كُلَّ نَفْسٍ هُدَاهَا وَلَٰكِنْ حَقَّ الْقَوْلُ مِنِّي لَأَمْلَأَنَّ جَهَنَّمَ مِنَ الْجِنَّةِ وَالنَّاسِ أَجْمَعِينَ ﴿١٣﴾ |
| 14 ఇక మీరు, మీకు చెందిన ఈనాటి సమావేశాన్ని విస్మరించినందుకు(శిక్ష) రుచిని చూడండి. మేము కూడా మిమ్మల్ని విస్మరించాము. ఇక మీరు చేసుకున్న చేష్టలకు (పర్యవసానంగా) శాశ్వతమైన శిక్ష రుచి చూడండి. | ఫ జూఖూ బిమా నసీతుమ్ లిఖాఅ యౌమికుమ్ హాజా ఇన్నా నసీనాకుమ్ వ జూఖూ అజాబల్ ఖుల్‌ది బిమా కున్‌తుమ్ తఅ్‌మలూన్ (14) | فَذُوقُوا بِمَا نَسِيتُمْ لِقَاءَ يَوْمِكُمْ هَٰذَا ۖ إِنَّا نَسِينَاكُمْ ۖ وَذُوقُوا عَذَابَ الْخُلْدِ بِمَا كُنْتُمْ تَعْمَلُونَ ﴿١٤﴾ |
| 15 మా ఆయతులు బోధించబడినప్పుడు సజ్దాలో పడిపోయేవారు, తమ ప్రభువును స్తుతిస్తూ ఆయన పవిత్రతను కొనియాడేవారు, గర్వపడనివారు మాత్రమే మా సూక్తులను నమ్ముతారు. | ఇన్నమా యుఅ్‌మిను బి ఆయాతిన ల్లజీన ఇజా జుక్కిరూ బిహా ఖర్రూ సుజ్జదవ్ँ వ సబ్బహూ బి హమ్‌ది రబ్బిహిమ్ వ హుమ్ లా యస్‌తక్‌బిరూన్ (15) (ఆయతె సజ్దహ్) | إِنَّمَا يُؤْمِنُ بِآيَاتِنَا الَّذِينَ إِذَا ذُكِّرُوا بِهَا خَرُّوا سُجَّدًا وَسَبَّحُوا بِحَمْدِ رَبِّهِمْ وَهُمْ لَا يَسْتَكْبِرُونَ ۩ ﴿١٥﴾ |
| 16 వారి ప్రక్కలు వారి పడకల నుంచి వేరుగా ఉంటాయి. వారు తమ ప్రభువును భయంతోనూ, ఆశతోనూ ప్రార్థిస్తారు. మేము వారికి ప్రసాదించిన దాని నుండి ఖర్చుపెడతారు. | తతజాఫా జునూబుహుమ్ అనిల్ మదాజిఇ యద్‌ఊన రబ్బహుమ్ ఖౌఫవ్ँ వ త్వమఅవ్ँ వ మిమ్మా రజఖ్‌నాహుమ్ యున్ँఫిఖూన్ (16) | تَتَجَافَىٰ جُنُوبُهُمْ عَنِ الْمَضَاجِعِ يَدْعُونَ رَبَّهُمْ خَوْفًا وَطَمَعًا وَمِمَّا رَزَقْنَاهُمْ يُنْفِقُونَ ﴿١٦﴾ |
| 17 వారు చేసిన కర్మలకు ప్రతిఫలంగా, వారి కళ్లకు చలువనిచ్చే ఎలాంటి సామగ్రిని మేము దాచి | ఫలా తఅ్‌లము నఫ్‌సుమ్ మా ఉఖ్ఫియ లహుమ్ మిన్ँ ఖుర్రతి | فَلَا تَعْلَمُ نَفْسٌ مَا أُخْفِيَ لَهُمْ مِنْ قُرَّةِ أَعْيُنٍ جَزَاءً بِمَا كَانُوا |

Shanti Margam Publications, Hyd \| Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| పెట్టామో (దాని గురించి) ఏ ప్రాణికీ తెలియదు. | అత్‌యున్. జజాఅమ్‌ బిమా కానూ యఅ్‌మలూన్ (17 | يَعْمَلُونَ ﴿١٧﴾ |
| 18 ఏమిటి? విశ్వసించిన వ్యక్తిని అవిధేయునితో సరిపోల్చటం తగునా? వారిద్దరు ఎన్నటికీ సమానులు కాజాలరు. | అఫ మన్‌ కాన ముఅ్‌మినన్‌ క మన్‌ కాన ఫాసిఖా లా యస్తవూన్ (18) | أَفَمَن كَانَ مُؤْمِنًا كَمَن كَانَ فَاسِقًا ۚ لَّا يَسْتَوُونَ ﴿١٨﴾ |
| 19 ఎవరు విశ్వసించి, సత్కార్యాలు కూడా చేశారో వారు చేసుకున్న కర్మలకు బదులుగా వారికి శాశ్వతమైన స్వర్గనివాసం ఆతిథ్యంగా లభిస్తుంది. | అమ్మల్లజీన ఆమనూ వ అమిలు స్స్వాలిహాతి ఫలహుమ్ జన్నాతుల్ మఅ్‌వా. నుజులమ్‌ బిమా కానూ యఅ్‌మలూన్ (19) | أَمَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ فَلَهُمْ جَنَّاتُ الْمَأْوَىٰ نُزُلًا بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿١٩﴾ |
| 20 మరెవరు అవిధేయతకు ఒడిగట్టారో వారి నివాసస్థలం నరకం అవుతుంది. దాన్నుంచి బయట పడేందుకు వారు ప్రయత్నించినప్పుడల్లా అందులోనికే నెట్టివేయబడతారు. "మీరు తిరస్కరిస్తూ ఉండిన అగ్ని శిక్షను చవిచూడండి" అని వారితో అనబడుతుంది. | వ అమ్మ ల్లజీన ఫసఖూ ఫ మఅ్‌వాహుము న్నార్. కుల్లమా అరాదూ అయ్‌ యఖ్‌రుజూ మిన్‌హా ఉఈదూ ఫీహా వ ఖీల లహుమ్ జూఖూ అజాబన్ నారి ల్లజీ కున్‌తుమ్ బిహీ తుకజ్జిబూన్ (20) | وَأَمَّا الَّذِينَ فَسَقُوا فَمَأْوَاهُمُ النَّارُ ۖ كُلَّمَا أَرَادُوا أَن يَخْرُجُوا مِنْهَا أُعِيدُوا فِيهَا وَقِيلَ لَهُمْ ذُوقُوا عَذَابَ النَّارِ الَّذِي كُنتُم بِهِ تُكَذِّبُونَ ﴿٢٠﴾ |
| 21 ఆ పెద్ద శిక్షకు ముందు మేము వారికి సమీపంలోని కొన్ని (చిన్నపాటి) శిక్షల[1] రుచి తప్పకుండా చూపిస్తూ ఉంటాము – (ఆ విధంగానయినా) వారు దారికి వస్తారని! | వల నుజీఖన్నహుమ్ మినల్ అజాబిల్ అద్‌నా దూనల్ అజాబిల్ అక్‌బరి లఅల్లహుమ్ యర్‌జిఊన్ (21) | وَلَنُذِيقَنَّهُم مِّنَ الْعَذَابِ الْأَدْنَىٰ دُونَ الْعَذَابِ الْأَكْبَرِ لَعَلَّهُمْ يَرْجِعُونَ ﴿٢١﴾ |
| 22 తన ప్రభువు ఆయతుల ఆధారంగా బోధపరచినప్పటికీ వాటి నుండి ముఖం త్రిప్పుకుపోయిన వాని కంటే దుర్మార్గుడెవడుంటాడు? | వ మన్ అజ్వలము మిమ్మన్‌ జుక్కిర బి ఆయాతి రబ్బిహీ త్సుమ్మ అఅ్‌రద్వ అన్‌హా. | وَمَنْ أَظْلَمُ مِمَّن ذُكِّرَ بِآيَاتِ رَبِّهِ ثُمَّ أَعْرَضَ عَنْهَا ۚ إِنَّا مِنَ |

1. 'చిన్నపాటి శిక్షలు' అంటే ప్రాపంచిక జీవితంలో ఎదురయ్యే కష్టాలు, ఆపదలు, రోగాలు మొదలైనవి. (21వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొా' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| మేము కూడా (అలాంటి) పాపాత్ము లకు తప్పకుండా ప్రతీకారం చేస్తాము. | ఇన్నా మినల్ ముజ్రిమీన మున్(తకిమూన్ (22) | الْمُجْرِمِيْنَ مُنْتَقِمُوْنَ ﴿٢٢﴾ |
| 23 నిశ్చయంగా మేము మూసాకు గ్రంథం వొసగి ఉన్నాము. కాబట్టి అతన్ని కలుసుకునే విషయంలో నువ్వు ఏమాత్రం సంశయంలో పడ కూడదు. మేము దానిని[2] ఇస్రా యీల్ సంతతి వారికోసం మార్గ దర్శక సాధనంగా చేశాము. | వ లకద్ ఆతైనా మూసల్ కితాబ ఫలా తకున్( ఫీ మిర్య తిమ్ మిల్ లికాఇహీ వ జఅల్ నాహు హుదల్ లి బనీ ఇస్రాఈల్ (23) | وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْكِتٰبَ فَلَا تَكُنْ فِيْ مِرْيَةٍ مِّنْ لِّقَآئِهٖ وَجَعَلْنٰهُ هُدًى لِّبَنِيْٓ اِسْرَآءِيْلَ ﴿٢٣﴾ |
| 24 మరి వారు సహన స్థయిర్యాలను కనబరచినప్పుడు, మా ఆదేశాను సారం జనులకు మార్గదర్శకత్వం వహించే నాయకులను మేము వారిలో చేశాము. వారు మా ఆయ తులపై దృఢ విశ్వాసం కలిగి ఉండే వారు. | వ జఅల్నా మిన్హుమ్ అఇమ్మ తయ్( యహ్దూన బి అమ్రినా లమ్మా స్వబరూ. వ కానూ బి ఆయాతినా యూకినూన్ (24) | وَجَعَلْنَا مِنْهُمْ اَىِٕمَّةً يَّهْدُوْنَ بِاَمْرِنَا لَمَّا صَبَرُوْا ۗ وَكَانُوْا بِاٰيٰتِنَا يُوْقِنُوْنَ ﴿٢٤﴾ |
| 25 వారు పరస్పరం విభేదించుకుం టున్న విషయాలపై ప్రళయ దినాన నీ ప్రభువు వారి మధ్య (తప్పకుండా) తీర్పు చేస్తాడు. | ఇన్న రబ్బక హువ యఫ్స్విలు బైనహుమ్ యౌమల్ కియా మతి ఫీమా కానూ ఫీహి యఖ్త లిఫూన్ (25) | اِنَّ رَبَّكَ هُوَ يَفْصِلُ بَيْنَهُمْ يَوْمَ الْقِيٰمَةِ فِيْمَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ﴿٢٥﴾ |
| 26 ఏమిటీ, మేము వారికి పూర్వం ఎన్నో సమాజాలను తుదముట్టించిన సంగతి కూడా వారికి సన్మార్గం చూపలేదా? మరి (చూడబోతే) వాళ్ళు నివసించిన స్థలాలలోకి వారు | అవ లమ్ యహ్ది లహుమ్ కమ్ అహ్లక్నా మిన్( కబ్లి హిమ్ మినల్ కురూని యమ్ | اَوَلَمْ يَهْدِ لَهُمْ كَمْ اَهْلَكْنَا مِنْ قَبْلِهِمْ مِّنَ الْقُرُوْنِ يَمْشُوْنَ فِيْ مَسٰكِنِهِمْ ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ ۗ |

2. 'దానిని' అంటే 'తౌరాత్ (గ్రంథాన్ని)' అని భావించాలి. ఒకవేళ 'అతన్ని' అని అనువదించుకుంటే హజ్రత్ మూసా (అలైహిస్సలాం) అని అనుకోవలసి ఉంటుంది.

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జె | 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| వస్తూ పోతూనే ఉన్నారు. నిశ్చయంగా ఇందులో (గొప్ప) సూచనలున్నాయి. అయినప్పటికీ వారు వినరా? | షూన ఫీ మసాకినిహిమ్. ఇన్న ఫీ జాలిక ల ఆయాత్. అఫలా యస్మఊన్ (26) | اَفَلَا يَسۡمَعُوۡنَ ﴿٢٦﴾ |
| 27 ఏమిటీ, వీళ్లు గమనించటం లేదా? – మేము నీళ్ళను బంజరు భూమి వైపుకు ప్రవహింపజేస్తూ తీసుకుపోతున్నాము, మరి దాని ద్వారా పంటలను వెలికి తీస్తున్నాము. వాటిని వారి పశువులూ తింటున్నాయి. స్వయంగా వారు కూడా (తింటున్నారు). అయినా వాళ్ళు దృష్టిని సారించరా? | అవ లమ్ యరౌ అన్నా నసూకుల్ మాఅ ఇలల్ అర్ద్విల్ జురుజి ఫ నుఖ్‌రిజు బిహీ జర్ అన్ తత్‌కులు మిన్‌హు అన్‌ఆముహుమ్ వ అన్‌ఫుసుమ్ అఫలా యుబ్‌స్విరూన్ (27) | اَوَلَمۡ يَرَوۡا اَنَّا نَسُوۡقُ الۡمَآءَ اِلَى الۡاَرۡضِ الۡجُرُزِ فَنُخۡرِجُ بِهٖ زَرۡعًا تَاۡكُلُ مِنۡهُ اَنۡعَامُهُمۡ وَاَنۡفُسُهُمۡ ؕ اَفَلَا يُبۡصِرُوۡنَ ﴿٢٧﴾ |
| 28 "ఇంతకీ ఈ తీర్పు ఎప్పుడు జరుగుతుంది? మీరు సత్యవంతులే అయితే (చెప్పండి)" అని వారంటున్నారు. | వ యకూలూన మతా హాజల్ ఫత్‌హు ఇన్ కున్‌తుమ్ స్వాదికీన్ (28) | وَيَقُوۡلُوۡنَ مَتٰى هٰذَا الۡفَتۡحُ اِنۡ كُنۡتُمۡ صٰدِقِيۡنَ ﴿٢٨﴾ |
| 29 (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "తీర్పు జరిగే దినాన విశ్వసించటం అవిశ్వాసులకు ఏ విధంగానూ ఉపకరించదు. వారికి గడువు కూడా ఇవ్వబడదు." | కుల్ యౌమల్ ఫత్‌హి లా యన్‌ఫఉల్ లజీన కఫరూ ఈమానుహుమ్ వలాహుమ్ యున్‌జ్వరూన్(29) | قُلۡ يَوۡمَ الۡفَتۡحِ لَا يَنۡفَعُ الَّذِيۡنَ كَفَرُوۡۤا اِيۡمَانُهُمۡ وَلَا هُمۡ يُنۡظَرُوۡنَ ﴿٢٩﴾ |
| 30 కనుక (ఓ ముహమ్మద్ – స!) వాళ్ళ సంగతిని వదలిపెట్టు. నిరీక్షించు. వాళ్ళు కూడా నిరీక్షిస్తున్నారు. | ఫ అఅ్‌రిద్వ్ అన్‌హుమ్ వన్‌తజ్వర్ ఇన్నహుమ్ మున్‌తజ్వెరూన్ (30) | فَاَعۡرِضۡ عَنۡهُمۡ وَانۡتَظِرۡ اِنَّهُمۡ مُّنۡتَظِرُوۡنَ ﴿٣٠﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 33. అల్ అహ్జాబ్ 33. సూరె అహ్జాబ్ ٣٣ سورة الأحزاب مدنية

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| 1 ఓ ప్రవక్తా! అల్లాహ్‌కు భయపడుతూ ఉండు. అవిశ్వాసులకు, కపటులకు విధేయత చూపకు. నిశ్చయంగా అల్లాహ్‌యే మహా జ్ఞాని, మహావివేకి. | యా అయ్యుహన్ నబియ్యు త్తఖిల్లాహ వలా తుత్విఇల్ కాఫిరీన వల్ మునాఫిఖీన. ఇన్నల్లాహ కాన అలీమన్ హకీమా (1) | يٰۤاَيُّهَا النَّبِىُّ اتَّقِ اللّٰهَ وَلَا تُطِعِ الۡكٰفِرِيۡنَ وَالۡمُنٰفِقِيۡنَ‌ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلِيۡمًا حَكِيۡمًا ۙ‏ ① |
| 2 నీ ప్రభువు తరపు నుంచి నీ వద్దకు వచ్చే వహీని అనుసరిస్తూ ఉండు. మీరు చేసే ప్రతి పనీ అల్లాహ్‌కు బాగా తెలుసు. | వత్తబిఅ్ మా యూహా ఇలైక మిర్ రబ్బిక్. ఇన్నల్లాహ కాన బిమా తఅ్‌మలూన ఖబీరా (2) | وَّاتَّبِعۡ مَا يُوۡحٰۤى اِلَيۡكَ مِنۡ رَّبِّكَ‌ؕ اِنَّ اللّٰهَ كَانَ بِمَا تَعۡمَلُوۡنَ خَبِيۡرًا ۙ‏ ② |
| 3 నువ్వు అల్లాహ్‌ను మాత్రమే నమ్ముకో. కార్యసిద్ధికి అల్లాహ్ ఒక్కడే చాలు. | వ తవక్కల్ అలల్లాహ్. వ కఫా బిల్లాహి వకీలా (3) | وَّتَوَكَّلۡ عَلَى اللّٰهِ‌ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيۡلًا‏ ③ |
| 4 ఏ మనిషి శరీరంలోనూ అల్లాహ్ రెండు హృదయాలను ఉంచలేదు. మీరు మీ భార్యల్లో ఎవరినయినా మీ తల్లులుగా ప్రకటించినంత మాత్రాన అల్లాహ్ వారిని (నిజంగానే) మీ తల్లులుగా చేయలేదు. మీ దత్తపుత్రులను కూడా మీ (కన్న) కొడుకులుగా చేయలేదు. ఇవన్నీ మీ నోటి మాటలే.[1] అల్లాహ్ సత్యం పలుకుతున్నాడు. ఆయన (రుజు) మార్గం చూపుతున్నాడు. | మా జఅలల్లాహు లి రజులిమ్ మిన్ ఖల్బైని ఫీ జౌఫిహీ వమా జఅల అజ్‌వాజకుము ల్లాఈ తుజాహిరూన మిన్‌హున్న ఉమ్మహాతికుమ్. వమా జఅల అద్‌ఇయాఅకుమ్ అబ్‌నాఅకుమ్. జాలికుమ్ ఖౌలుకుమ్ బి అఫ్వాహికుమ్. వల్లాహు యఖూలుల్ హక్క వ హువ యహ్‌ది స్సబీల్ (4) | مَا جَعَلَ اللّٰهُ لِرَجُلٍ مِّنۡ قَلۡبَيۡنِ فِىۡ جَوۡفِهٖ‌ۚ وَمَا جَعَلَ اَزۡوَاجَكُمُ الّٰٓـىِٴۡ تُظٰهِرُوۡنَ مِنۡهُنَّ اُمَّهٰتِكُمۡ‌ۚ وَمَا جَعَلَ اَدۡعِيَآءَكُمۡ اَبۡنَآءَكُمۡ‌ؕ ذٰ لِكُمۡ قَوۡلُـكُمۡ بِاَفۡوَاهِكُمۡ‌ؕ وَاللّٰهُ يَقُوۡلُ الۡحَـقَّ وَهُوَ يَهۡدِى السَّبِيۡلَ‏ ④ |

1. ఏ స్త్రీనయినా (భార్యనయినా) 'నువ్వు నా తల్లివి' అని భర్త నోరు జారినంత మాత్రాన ఆమె అతని కన్నతల్లి అయిపోదు. అలాగే దారినపోయే ఏ దానయ్యనయినా పట్టుకుని దత్తపుత్రునిగా (పెంపుడు కొడుకుగా) చేసుకున్నంత మాత్రాన అతను సొంత కొడుకు కాజాలడు. తల్లికి, కన్న కుమారునికి సంబంధించిన షరీఅత్‌పరమైన వ్యవహారాలు వారికి వర్తించవు. (4వ ఆయతు)

ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| 5 దత్తపుత్రులను వారి (కన్న) తండ్రుల సంబంధంతోనే పిలవండి. అల్లాహ్ దృష్టిలో ఇదే న్యాయం.[2] ఒకవేళ వారి (కన్న)తండ్రులెవరో మీకు తెలీకపోతే, అట్టి పరిస్థితిలో వారు మీ ధార్మిక సోదరులు, స్నేహితులు అవుతారు. మరుపు వల్ల మీచేత ఏదన్నా (తప్పు) జరిగిపోతే దాని పాపం మీపై ఉండదు. అయితే హృదయపూర్వకంగా చేసిన పక్షంలో అది పాపమే. అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, అమితంగా కనికరించేవాడు. | ఉద్ఊహుమ్ లి ఆబాఇహిమ్ హువ అక్సత్వు ఇన్‌(దల్లాహ్. ఫ ఇల్లమ్ తఅ్‌లమూ ఆబాఅ హుమ్ ఫ ఇఖ్‌వానుకుమ్ ఫిద్దీని వ మవాలీకుమ్. వ లైస అలైకుమ్ జునాహున్‌( ఫీమా అఖ్ త్వఅ్‌తుమ్ బిహీ వలాకిమ్ మా తఅమ్మదత్ ఖులూబుకుమ్. వ కానల్లాహు గఫూరర్ రహీమా (5) | ادْعُوهُمْ لِآبَائِهِمْ هُوَ أَقْسَطُ عِندَ اللَّهِ ۚ فَإِن لَّمْ تَعْلَمُوا آبَاءَهُمْ فَإِخْوَانُكُمْ فِي الدِّينِ وَمَوَالِيكُمْ ۚ وَلَيْسَ عَلَيْكُمْ جُنَاحٌ فِيمَا أَخْطَأْتُم بِهِ وَلَٰكِن مَّا تَعَمَّدَتْ قُلُوبُكُمْ ۚ وَكَانَ اللَّهُ غَفُورًا رَّحِيمًا ﴿٥﴾ |
| 6 దైవ ప్రవక్తకు విశ్వాసులపై స్వయంగా వారి ఆత్మల కన్నా ఎక్కువ హక్కు ఉంది. అతని భార్యలు విశ్వాసుల కొరకు తల్లులు. మరి దైవగ్రంథం ప్రకారం రక్తసంబంధీకులు ఇతర విశ్వాసుల, ముహాజిర్ల కన్నా పరస్పరం ఎక్కువ హక్కుదారులు. ఒకవేళ మీరు మీ స్నేహితుల యెడల సద్వ్యవహారం (ఏదన్నా) చేయదలిస్తే అది వేరేవిషయం. ఈ ఉత్తర్వు (దైవ) గ్రంథంలో లిఖితమై ఉంది. | అన్నబియ్యు ఔలా బిల్ ముఅ్‌మినీన మిన్ అన్‌(ఫుసిహిమ్ వ అజ్‌వాజుహూ ఉమ్మహాతుహుమ్. వ ఉలుల్ అర్‌హామి బఅ్‌దుహుమ్ ఔలా బి బఅ్‌ద్విన్‌( ఫీ కితాబిల్లాహి మినల్ ముఅ్‌మినీన వల్ ముహాజిరీన ఇల్లా అన్‌( తఫ్అలూ ఇలా ఔలియాఇకుమ్ మఅ్‌రూఫా. కాన జాలిక ఫిల్ కితాబి మస్‌త్వూరా (6) | النَّبِيُّ أَوْلَىٰ بِالْمُؤْمِنِينَ مِنْ أَنفُسِهِمْ ۖ وَأَزْوَاجُهُ أُمَّهَاتُهُمْ ۗ وَأُولُو الْأَرْحَامِ بَعْضُهُمْ أَوْلَىٰ بِبَعْضٍ فِي كِتَابِ اللَّهِ مِنَ الْمُؤْمِنِينَ وَالْمُهَاجِرِينَ إِلَّا أَن تَفْعَلُوا إِلَىٰ أَوْلِيَائِكُم مَّعْرُوفًا ۚ كَانَ ذَٰلِكَ فِي الْكِتَابِ مَسْطُورًا ﴿٦﴾ |
| 7 (ఆ సందర్భాన్ని జ్ఞాపకం చేసుకో) మేము ప్రవక్తలందరి నుండి వాగ్దానం తీసుకున్నాము – | వ ఇజ్ అఖజ్‌నా మిన న్నబియ్యీన మీసాఖహుమ్ వ మిన్‌(క వ మిన్ నూహిన్‌( వ | وَإِذْ أَخَذْنَا مِنَ النَّبِيِّينَ مِيثَاقَهُمْ وَمِنكَ وَمِن نُّوحٍ |

2. ఎవరయినా బుద్ధిపూర్వకంగా పెంపుడు కొడుకుల్ని కన్నకొడుకుగా పిలిస్తే మటుకు అది ముమ్మాటికీ తప్పే. పాపమే.

https://teluguislam.net/quran/
Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح హ - పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

ق క - కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ ఖ - 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ - ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ...అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ - Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| (ముఖ్యంగా) నీ నుండి, నూహ్ నుండి, ఇబ్రాహీం నుండి, మూసా నుండి, మర్యమ్ కుమారుడైన ఈసా నుండి. మేము వారందరి నుండి గట్టి వాగ్దానం తీసుకున్నాము- | ఇబ్రాహీమ వ మూసా వ ఈసబ్ని మర్యమ వ అఖజ్నా మిన్హుమ్ మీసాకన్ గలీజా (7) | وَإِبۡرَٰهِيمَ وَمُوسَىٰ وَعِيسَى ٱبۡنِ مَرۡيَمَۖ وَأَخَذۡنَا مِنۡهُم مِّيثَٰقًا غَلِيظٗا ٧ |
| 8 - అల్లాహ్ సత్యవంతులను వారి సత్యత గురించి ప్రశ్నించటానికి. అవిశ్వాసుల కొరకు ఆయన బాధాకరమైన శిక్షను సిద్ధంచేసి ఉంచాడు. | లి యస్అలస్సాదికీన అన్ సిద్కిహిమ్ వ అఅద్ద లిల్ కాఫిరీన అజాబన్ అలీమా (8) | لِّيَسۡـَٔلَ ٱلصَّٰدِقِينَ عَن صِدۡقِهِمۡۚ وَأَعَدَّ لِلۡكَٰفِرِينَ عَذَابًا أَلِيمٗا ٨ |
| 9 ఓ విశ్వాసులారా! అల్లాహ్ మీపై కురిపించిన దయానుగ్రహాన్ని కాస్త జ్ఞప్తికి తెచ్చుకోండి.[3] మీపై సైనిక దళాలు దండెత్తి వచ్చినప్పుడు మేము వాటిపై ప్రచండమైన పెనుగాలిని, మీకు కానరాని సైన్యాలను పంపాము. మీరు చేస్తున్నదంతా అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు. | యా అయ్యుహల్లజీన ఆమనుజ్ కురూ నిఅ్మతల్లాహి అలైకుమ్ ఇజ్ జాఅత్కుమ్ జునూదున్ ఫ అర్సల్నా అలైహిమ్ రీహన్ వ జునూదల్ లమ్ తరౌహా. వ కానల్లాహు బిమా తఅ్మలూన బసీరా (9) | يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُواْ ٱذۡكُرُواْ نِعۡمَةَ ٱللَّهِ عَلَيۡكُمۡ إِذۡ جَآءَتۡكُمۡ جُنُودٞ فَأَرۡسَلۡنَا عَلَيۡهِمۡ رِيحٗا وَجُنُودٗا لَّمۡ تَرَوۡهَاۚ وَكَانَ ٱللَّهُ بِمَا تَعۡمَلُونَ بَصِيرًا ٩ |
| 10 (శత్రువులు) మీపైకి పైతట్టు నుంచీ, లోతట్టునుంచీ దండెత్తి వచ్చినప్పుడు (మీరు) కళ్ళు తేలవేసినప్పుడు, (మీ) గుండెలు గొంతుల దాకా వచ్చేసినప్పుడు, మీరు అల్లాహ్ విషయంలో రకరకాల అనుమానాలకు లోనయ్యారు. | ఇజ్ జాఊకుమ్ మిన్ ఫౌకికుమ్ వ మిన్ అస్ఫల మిన్కుమ్ వ ఇజ్ జాగతిల్ అబ్సారు వ బలగతిల్ కులూబుల్ హనాజిర వ తజున్నూన బిల్లాహి జ్జునూనా (10) | إِذۡ جَآءُوكُم مِّن فَوۡقِكُمۡ وَمِنۡ أَسۡفَلَ مِنكُمۡ وَإِذۡ زَاغَتِ ٱلۡأَبۡصَٰرُ وَبَلَغَتِ ٱلۡقُلُوبُ ٱلۡحَنَاجِرَ وَتَظُنُّونَ بِٱللَّهِ ٱلظُّنُونَا۠ ١٠ |
| 11 అప్పుడు విశ్వాసులు పరీక్షించబడ్డారు. తీవ్రంగా కుదిపివేయబడ్డారు.[4] | హునాలికబ్తులియల్ ముఅ్మినూన వ జుల్జిలూ జిల్జాలన్ షదీదా (11) | هُنَالِكَ ٱبۡتُلِيَ ٱلۡمُؤۡمِنُونَ وَزُلۡزِلُواْ زِلۡزَالٗا شَدِيدٗا ١١ |

3. ఈ ఆయతుల ద్వారా హిజ్రీ 5వ సం॥లో జరిగిన అహ్జాబ్ యుద్ధానికి సంబంధించిన కొంత సమాచారం ఇవ్వబడింది.
4. అంటే ముస్లింలను భయాందోళనలకు, ఆకలిబాధకు, ప్రాణభీతికి లోనుచేసి వారిలో కల్తీ సరకు ఎంత ఉందో- మేలిమి సరకు ఎంత ఉందో పరికించటం జరిగింది. (11వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ = అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స = 'త'కు – 'స'కు మధ్య నుండి ఉధ్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె = 'Zoo' లోని 'Z'మాదిరి. (అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.) | ظ జ్వ = నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ‌ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **12** ఆ సమయంలో కపటులు, హృదయాలలో (అనుమానపు) రోగం ఉన్నవారు, "అల్లాహ్, ఆయన ప్రవక్త మాతో చేసిన వాగ్దానం మోసం తప్ప మరేమీ కాదు" అని చెప్పసాగారు. | వ ఇజ్ యకూలుల్ మునాఫి కూన వల్లజీన ఫీ కులూబి హిమ్ మరదున్మ్ మా వఅదన ల్లాహు వ రసూలుహూ ఇల్లా గురూరా (12) | وَإِذْ يَقُولُ الْمُنَافِقُونَ وَالَّذِينَ فِي<br>قُلُوبِهِمْ مَرَضٌ مَا وَعَدَنَا اللَّهُ<br>وَرَسُولُهُ إِلَّا غُرُورًا ﴿١٢﴾ |
| **13** అప్పుడు వారిలోని ఒక వర్గం ఈ విధంగా గగ్గోలు చెందింది: "ఓ యస్రిబ్ (మదీనా) వాసులారా! ఇక మీరిక్కడ ఉండటానికి అవకాశమే లేదు. తిరుగు ముఖం పట్టండి." మరి వారిలోని ఒక బృందం, "మా ఇండ్లు సురక్షితంగా లేవు"[5] అని చెప్పి దైవప్రవక్త (స) నుంచి అనుమతి కోరసాగింది. మరి (చూడబోతే) అవి అభద్రంగా ఏమీలేవు. (అసలు) వారి ఉద్దేశం పలాయనం చిత్తగించాలన్నదే. | వ ఇజ్ కాలత్ త్వాఇఫతుమ్ మిన్‌హుమ్ యా అహ్‌ల యత్స్ రిబ లా ముకామ లకుమ్ ఫర్‌జిఊ వ యస్తఅజిను ఫరీకుమ్ మిన్‌హుమున్ నబియ్య యకూలూన ఇన్న బుయూతనా ఔరహ్. వమా హియ బి ఔరహ్. ఇఁయ్ యురీ దూన ఇల్లా ఫిరారా (13) | وَإِذْ قَالَتْ طَائِفَةٌ مِنْهُمْ يَا أَهْلَ<br>يَثْرِبَ لَا مُقَامَ لَكُمْ فَارْجِعُوا ۚ<br>وَيَسْتَأْذِنُ فَرِيقٌ مِنْهُمُ النَّبِيَّ<br>يَقُولُونَ إِنَّ بُيُوتَنَا عَوْرَةٌ ۛ وَمَا<br>هِيَ بِعَوْرَةٍ ۖ إِنْ يُرِيدُونَ إِلَّا<br>فِرَارًا ﴿١٣﴾ |
| **14** ఒకవేళ (మదీనా) నగరం నలు వైపుల నుంచీ (శత్రువులు) చొచ్చుకు వచ్చి, అరాచకం సృష్టించమని వారిని కోరితే దానికి వారు తప్పకుండా అలా చేస్తారు. చాలా కొద్దిగా తప్ప ఆలస్యం చేయరు. | వలౌ దుఖిలత్ అలైహిమ్ మిన్ అక్‌త్వారిహా త్సుమ్మ సుఇలుల్ ఫిత్‌నత ల ఆతౌహా వమా తల బ్బత్సూ బిహా ఇల్లా యసీరా (14) | وَلَوْ دُخِلَتْ عَلَيْهِمْ مِنْ أَقْطَارِهَا<br>ثُمَّ سُئِلُوا الْفِتْنَةَ لَآتَوْهَا وَمَا<br>تَلَبَّثُوا بِهَا إِلَّا يَسِيرًا ﴿١٤﴾ |
| **15** ఇదివరకు వారు, తాము వెన్ను చూపము అని అల్లాహ్‌కు మాటిచ్చి ఉన్నారు. అల్లాహ్‌తో చేసిన బాస గురించి తప్పకుండా ప్రశ్నించటం జరుగుతుంది. | వ లకద్ కానూ ఆహదుల్లాహ మిన్‌ఁ కబ్‌లు లా యువల్లూనల్ అద్‌బార్. వ కాన అహ్‌దుల్లాహి మస్‌ఊలా (15) | وَلَقَدْ كَانُوا عَاهَدُوا اللَّهَ مِنْ<br>قَبْلُ لَا يُوَلُّونَ الْأَدْبَارَ ۚ وَكَانَ<br>عَهْدُ اللَّهِ مَسْئُولًا ﴿١٥﴾ |

5. అంటే బనూ ఖురైజా వారు నగరంలోకి జొరబడే ప్రమాదం పొంచి ఉంది. అదేగనక జరిగితే తమ ఆడవాళ్ళ మానమర్యాదలు మంట గలుస్తాయి. తమ ఆస్తిపాస్తులు దోచుకోబడతాయి అన్నది వారి మాటల్లోని ఆంతర్యం.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అఘూఁ...అఘూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 16 (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "మీరు చావు నుండి లేదా వధ బారి నుండి భయపడి పారిపోతే ఈ పారిపోవటం మీకేమాత్రం ప్రయోజనం కలిగించదు. అట్టి పరిస్థితిలో మీరు కొద్దిపాటి ప్రయోజనాన్ని మాత్రమే పొందుతారు. | ఖుల్ లయ్ యన్‌ఫఅకు ముల్ ఫిరారు ఇన్ ఫరర్‌తుమ్ మినల్ మౌతి అవిల్ ఖత్‌లి వ ఇజల్ లా తుమత్తఊన ఇల్లా ఖలీలా(16) | قُلْ لَّنْ يَّنْفَعَكُمُ الْفِرَارُ اِنْ فَرَرْتُمْ مِّنَ الْمَوْتِ اَوِ الْقَتْلِ وَاِذًا لَّا تُمَتَّعُوْنَ اِلَّا قَلِيْلًا ﴿١٦﴾ |
| 17 వారిని అడుగు: "ఒకవేళ అల్లాహ్ మీకు ఏదన్నా కీడు కలుగజేయాలనుకున్నా లేక మీపై దయ జూపాలనుకున్నా ఆయన నుండి మిమ్మల్ని కాపాడగలవాడెవడు? (లేక అడ్డుకోగల వాడెవడు?) వారు తమ కోసం అల్లాహ్ తప్ప ఏ సంరక్షకుణ్ణీ, ఏ సహాయకుణ్ణీ పొందలేరు. | ఖుల్ మన్ జల్లజీ యఅ్‌సిము కుమ్ మినల్లాహి ఇన్ అరాద బికుమ్ సూఅన్ ఔ అరాద బికుమ్ రహ్మహ్. వలా యజిదూన లహుమ్ మిన్ దూనిల్లాహి వలియ్యవ్ వలా నస్వీరా (17) | قُلْ مَنْ ذَا الَّذِيْ يَعْصِمُكُمْ مِّنَ اللّٰهِ اِنْ اَرَادَ بِكُمْ سُوْٓءًا اَوْ اَرَادَ بِكُمْ رَحْمَةً ؕ وَلَا يَجِدُوْنَ لَهُمْ مِّنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا وَّلَا نَصِيْرًا ﴿١٧﴾ |
| 18 మీలో ఇతరులను అడ్డుకునే వారెవరో, తమ సోదరులనుద్దేశించి, "మా దగ్గరకు వచ్చేయండి" అని చెప్పే వారెవరో అల్లాహ్‌కు (బాగా) తెలుసు. వారు ఎప్పుడో గాని యుద్ధానికి రారు. | ఖద్ యఅ్‌లముల్లాహుల్ ముఅవ్వికీన మిన్‌కుమ్ వల్ ఖాఇలీన లి ఇఖ్‌వానిహిమ్ హలుమ్మ ఇలైనా. వలా యఅ్‌తూనల్ బఅ్‌స ఇల్లా ఖలీలా (18) | قَدْ يَعْلَمُ اللّٰهُ الْمُعَوِّقِيْنَ مِنْكُمْ وَالْقَآئِلِيْنَ لِاِخْوَانِهِمْ هَلُمَّ اِلَيْنَا ۚ وَلَا يَاْتُوْنَ الْبَاْسَ اِلَّا قَلِيْلًا ﴿١٨﴾ |
| 19 వారు మీకు తోడ్పడే విషయంలో (పరమ) పీనాసులు. మరి భయాందోళనల పరిస్థితి ఎదురైనప్పుడు, చచ్చిపోయేవాడు కనుగుడ్లు తేలవేసినట్లు, వారు నీ వైపు అదే పనిగా చూడటాన్ని నువ్వు గమనిస్తావు. ఆ తరువాత భయోత్పాతం వీడిపోతున్నప్పుడు, తమ పదునైన నాలుక | అషిహ్హతన్ అలైకుమ్. ఫ ఇజా జాఅల్ ఖౌఫు రఐతహుమ్ యన్‌జ్హురూన ఇలైక తదూరు అఅ్‌యునుహుమ్ కల్లజీ యుగ్‌షా అలైహి మినల్ మౌత్. ఫ ఇజా జహబల్ ఖౌఫు సలఖూకుమ్ బి అల్‌సినతిన్ హిదాదిన్ అషిహ్హతన్ అలల్ ఖైర్. | اَشِحَّةً عَلَيْكُمْ ۖ فَاِذَا جَآءَ الْخَوْفُ رَاَيْتَهُمْ يَنْظُرُوْنَ اِلَيْكَ تَدُوْرُ اَعْيُنُهُمْ كَالَّذِيْ يُغْشٰى عَلَيْهِ مِنَ الْمَوْتِ ۚ فَاِذَا ذَهَبَ الْخَوْفُ سَلَقُوْكُمْ بِاَلْسِنَةٍ حِدَادٍ اَشِحَّةً |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| లతో కోతలు కోస్తూ, నీ దగ్గరకు వస్తారు. విపరీతమైన ధన వ్యామోహం ఉన్నవారు. వారసలు విశ్వసించనే లేదు. అల్లాహ్ వారి కర్మలన్నింటినీ వృథాగావించాడు. అలా చేయటం అల్లాహ్‌కు చాలా తేలిక. | ఉలాఇక లమ్ యుత్‌మినూ ఫ అహ్బత్వల్లాహు అత్‌మాల హుమ్. వ కాన జ్వాలిక అలల్లాహి యసీరా (19) | عَلَى الْخَيْرِ ۚ أُولَٰئِكَ لَمْ يُؤْمِنُوا فَأَحْبَطَ اللَّهُ أَعْمَالَهُمْ ۚ وَكَانَ ذَٰلِكَ عَلَى اللَّهِ يَسِيرًا ﴿١٩﴾ |
| 20 (దండెత్తి వచ్చిన) సైన్యాలు ఇంతవరకూ తిరిగి వెళ్ళలేదనే వారు భావిస్తున్నారు. ఒకవేళ సైన్యాలు (మళ్లీ) వచ్చిపడినట్లయితే, తాము ఎడారుల్లో పల్లెవాసులతోనే ఉండి, మీ సమాచారాలు తెలుసుకుంటూ ఉంటే బావుండేదే' అని కోరుకుంటారు. ఒకవేళ వారు మీ మధ్యలో వున్నా (ఒరిగేదేమీ లేదు. వారు) అంతంత మాత్రంగానే పోరాడ తారు. | యహ్సబూనల్ అహ్జాబ లమ్ యజ్హబూ వ ఇయ్ యత్ తిల్ అహ్జాబు యవద్దూ లౌ అన్నహుమ్ బాదూన ఫిల్ అత్ రాబి యస్అలూన అన్ అమ్ బాఇకుమ్. వలౌ కానూ ఫీకుమ్ మా కాతలూ ఇల్లా కలీలా (20) | يَحْسَبُونَ الْأَحْزَابَ لَمْ يَذْهَبُوا ۖ وَإِن يَأْتِ الْأَحْزَابُ يَوَدُّوا لَوْ أَنَّهُم بَادُونَ فِي الْأَعْرَابِ يَسْأَلُونَ عَنْ أَنبَائِكُمْ ۖ وَلَوْ كَانُوا فِيكُم مَّا قَاتَلُوا إِلَّا قَلِيلًا ﴿٢٠﴾ |
| 21 నిశ్చయంగా దైవప్రవక్తలో మీ కొరకు అత్యుత్తమ ఆదర్శం ఉంది- అల్లాహ్ పట్ల, అంతిమ దినం పట్ల ఆశ కలిగి ఉండి, అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే ప్రతిఒక్కరి కొరకు. | లకద్ కాన లకుమ్ ఫీ రసూలిల్లాహి ఉస్వతున్ హసనతుల్ లి మన్ కాన యర్జుల్లాహ వల్ యౌమల్ ఆఖిర వ జకరల్లాహ కత్సీరా (21) | لَّقَدْ كَانَ لَكُمْ فِي رَسُولِ اللَّهِ أُسْوَةٌ حَسَنَةٌ لِّمَن كَانَ يَرْجُو اللَّهَ وَالْيَوْمَ الْآخِرَ وَذَكَرَ اللَّهَ كَثِيرًا ﴿٢١﴾ |
| 22 విశ్వాసులు (అవిశ్వాసుల) సేనలను చూడగానే (అప్రయత్నంగా) ఇలా అన్నారు: "అల్లాహ్, ఆయన ప్రవక్త మనకు వాగ్దానం చేసిన విషయం ఇదే. అల్లాహ్, ఆయన ప్రవక్త చెప్పింది నిజమే." ఆ సంఘ | వ లమ్మా రఅల్ ముత్‌మినూనల్ అహ్జాబ కాలూ హాజా మా వఅదనల్లాహు వ రసూలుహూ వ స్వదకల్లాహు వ రసూలుహూ వమా జాదహుమ్ ఇల్లా ఈమానవ్ వ తస్లీమా (22) | وَلَمَّا رَأَى الْمُؤْمِنُونَ الْأَحْزَابَ قَالُوا هَٰذَا مَا وَعَدَنَا اللَّهُ وَرَسُولُهُ وَصَدَقَ اللَّهُ وَرَسُولُهُ ۚ وَمَا زَادَهُمْ إِلَّا إِيمَانًا وَتَسْلِيمًا ﴿٢٢﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ... అగూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| టన వారి విశ్వాసాన్ని, ఆత్మ సమర్పణా భావాన్ని మరింత అధికం చేసింది. | | |
| 23 విశ్వాసులలో కొందరు అల్లాహ్‌తో చేసిన వాగ్దానాన్ని నిజం చేసి చూపిన వారున్నారు. కొందరు తమ వాగ్దానాన్ని నెరవేర్చుకోగా, మరి కొందరు (అవకాశం కోసం) ఎదురు చూస్తున్నారు.[6] వారు (తమ పోరాట స్ఫూర్తిలో) ఎలాంటి మార్పు రానివ్వలేదు. | మినల్ ముఅ్‌మినీన రిజాలున్ స్వదకూ మా ఆహదుల్లాహ అలైహి ఫ మిన్‌హుమ్ మన్ కద్వా నహ్‌బహూ వ మిన్‌హుమ్ మయ్ యన్‌తజిరు వమా బద్దలూ తబ్‌దీలా (23) | مِنَ الْمُؤْمِنِيْنَ رِجَالٌ صَدَقُوْا مَا عَاهَدُوا اللّٰهَ عَلَيْهِ ۚ فَمِنْهُمْ مَّنْ قَضٰى نَحْبَهٗ وَمِنْهُمْ مَّنْ يَّنْتَظِرُ ۖ وَمَا بَدَّلُوْا تَبْدِيْلًا ﴿٢٣﴾ |
| 24 (ఎందుకంటే) అల్లాహ్ సత్య వంతులకు వారి సత్యత యొక్క ప్రతిఫలం వొసగటానికి, ఇంకా (అల్లాహ్) తాను కోరితే కపటులను శిక్షించటానికి లేదా వారి పశ్చాత్తాపాన్ని స్వీకరించటానికి(ఇదంతా జరిగింది). అల్లాహ్ అపారంగా క్షమించేవాడు, అమితంగా కరుణించేవాడు. | లి యజ్‌జియల్లాహు స్సాదికీన బి స్విద్‌కిహిమ్ వ యుఅజ్జిబల్ మునాఫికీన ఇన్ షాఅ ఔ యతూబ అలైహిమ్. ఇన్నల్లాహ కాన గఫూరర్ రహీమా (24) | لِّيَجْزِيَ اللّٰهُ الصّٰدِقِيْنَ بِصِدْقِهِمْ وَيُعَذِّبَ الْمُنٰفِقِيْنَ اِنْ شَآءَ اَوْ يَتُوْبَ عَلَيْهِمْ ۭ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ﴿٢٤﴾ |
| 25 అల్లాహ్ అవిశ్వాసులను వారి కోపం (రగులుతున్న) స్థితిలోనే వెనక్కి తరిమాడు. (అక్కడ) వారు ఏ లాభాన్నీ పొందలేదు. విశ్వాసుల పక్షాన యుద్ధం చేయటానికి అల్లాహ్‌యే సరిపోయాడు. అల్లాహ్ మహాబలుడు, ప్రాబల్యం కలవాడు. | వ రద్దల్లాహు ల్లజీన కఫరూ బి గైజ్వేహిమ్ లమ్ యనాలూ ఖైరా వ కఫల్లాహుల్ ముఅ్‌మినీనల్ కితాల్. వ కానల్లాహు కవియ్యన్ అజీజా (25) | وَرَدَّ اللّٰهُ الَّذِيْنَ كَفَرُوْا بِغَيْظِهِمْ لَمْ يَنَالُوْا خَيْرًا ۭ وَكَفَى اللّٰهُ الْمُؤْمِنِيْنَ الْقِتَالَ ۭ وَكَانَ اللّٰهُ قَوِيًّا عَزِيْزًا ﴿٢٥﴾ |

6. బద్ర్ యుద్ధంలో పాల్గొనలేకపోయిన కారణంగా, భవిష్యత్తులో జరిగే యుద్ధంలో వీరోచితంగా పోరాడతామని ప్రతిన బూనిన సహాబీల గురించి కూడా ఇందులో చెప్పటం జరిగింది. ఉదాహరణకు: నజర్ బిన్ అనస్ (రజి) తదితరులు.

https://teluguislam.net/quran/
Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి ముని పళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **26** వారికి (అంటే అవిశ్వాసులకు) తోడ్పడిన గ్రంథవహులను కూడా అల్లాహ్ వారి కోటల నుంచి దించేశాడు. (మీ పట్ల) వారి గుండెలలో గుబులును నింపేశాడు. (దాంతో) మీరు వారిలోని ఒక వర్గాన్ని వధించసాగారు, మరో వర్గాన్ని బందీలుగా పట్టుకోసాగారు. | వ అన్‌(జలల్ లజీన జ్వాహరూహుమ్ మిన్ అహ్లిల్ కితాబి మిన్( స్వయాస్వీహిమ్ వ ఖజఫ ఫీ ఖులూబిహిముర్ రుఅ్‌బ ఫరీఖన్( తఖ్‌తులూన వ తఅ్‌సిరూన ఫరీఖా (26) | وَاَنْزَلَ الَّذِيْنَ ظَاهَرُوْهُمْ مِّنْ اَهْلِ الْكِتٰبِ مِنْ صَيَاصِيْهِمْ وَقَذَفَ فِيْ قُلُوْبِهِمُ الرُّعْبَ فَرِيْقًا تَقْتُلُوْنَ وَتَاْسِرُوْنَ فَرِيْقًا ﴿٢٦﴾ |
| **27** ఇంకా ఆయన వారి భూములకు, వారి ఇండ్లకు, వారి సిరిసంపదలకు మిమ్మల్ని వారసులుగా చేశాడు. మీరు కాలు మోపని భూమిని కూడా (అయన మీ పాదాక్రాంతం చేశాడు). అల్లాహ్ అన్నింటిపై అధికారం కలవాడు సుమా![7] | వ ఔరత్సకుమ్ అర్ద్వహుమ్ వ దియారహుమ్ వ అమ్‌వాలహుమ్ వ అర్ద్వల్ లమ్ తత్వఊహా. వ కానల్లాహు అలా కుల్లి షైఇన్( ఖదీరా (27) | وَاَوْرَثَكُمْ اَرْضَهُمْ وَدِيَارَهُمْ وَاَمْوَالَهُمْ وَاَرْضًا لَّمْ تَطَـُٔوْهَا ۭ وَكَانَ اللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرًا ﴿٢٧﴾ |
| **28** ఓ ప్రవక్తా! నీ భార్యలకు ఇలా చెప్పు: "మీరు గనక ప్రాపంచిక జీవితాన్ని, దాని తళుకు బెళుకులను కోరుకుంటూ ఉన్నట్లయితే, రండి, నేను మీకు ఎంతో కొంత ఇచ్చి, మిమ్మల్ని ఉత్తమరీతిలో సాగనంపుతాను – | యా అయ్యుహన్ నబియ్యు కుల్ లి అజ్‌వాజిక ఇన్( కున్(తున్న తురిద్‌నల్ హయాతద్దున్‌యా వ జీనతహా ఫ తఆలైన ఉమత్తిఅ్‌కున్న వ ఉసర్రిహ్‌కున్న సరాహన్( జమీలా (28) | يٰٓاَيُّهَا النَّبِيُّ قُلْ لِّاَزْوَاجِكَ اِنْ كُنْتُنَّ تُرِدْنَ الْحَيٰوةَ الدُّنْيَا وَزِيْنَتَهَا فَتَعَالَيْنَ اُمَتِّعْكُنَّ وَاُسَرِّحْكُنَّ سَرَاحًا جَمِيْلًا ﴿٢٨﴾ |
| **29** "కాని ఒకవేళ అల్లాహ్‌ను, అయన ప్రవక్తను, పరలోక నిలయాన్ని పొందాలన్నదే మీ లక్ష్యమైతే, మీలోని సద్వర్తనుల కోసం అల్లాహ్ గొప్ప పుణ్య ఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు." | వ ఇన్( కున్(తున్న తురిద్‌నల్లాహ వ రసూలహూ వ ద్దారల్ ఆఖిరత ఫ ఇన్నల్లాహ అఅద్ద లిల్ ముహ్‌సినాతి మిన్(కున్న అజ్‌రన్ అజ్వీమా (29) | وَاِنْ كُنْتُنَّ تُرِدْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ وَالدَّارَ الْاٰخِرَةَ فَاِنَّ اللّٰهَ اَعَدَّ لِلْمُحْسِنٰتِ مِنْكُنَّ اَجْرًا عَظِيْمًا ﴿٢٩﴾ |

7. ఈ ఆయతులో బనూ ఖురైజాతో జరిగిన యుద్ధ ప్రస్తావన ఉంది. (27వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح | హ్ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ఁా అంటాము కదా! అలాగా. | |
| خ | ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంక్రించి పలికినట్టు ఖ అని ఉచ్ఛరించాలి. | |
| ق | క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| غ | గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గ్టర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ف | ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| 30 ఓ ప్రవక్త సతీమణులారా! మీలో ఎవరయినాసరే స్పష్టంగా అసభ్యకరమైన చేష్టకి పాల్పడినట్లయితే ఆమెకు రెండింతల శిక్ష విధించబడుతుంది. ఇది అల్లాహ్‌కు చాలా తేలిక. | యా నిసాఅన్ నబియ్యి మయ్ఁ యఅ్తి మిన్ఁకున్న బి ఫాహిష తిమ్ ముబయ్యినతియ్ యుద్వా అఫ్ లహల్ అజాబు ద్విఅ్ఫైన్. వ కాన జాలిక అలల్లాహి యసీరా (30) | يٰنِسَآءَ النَّبِيِّ مَنْ يَّأْتِ مِنْكُنَّ بِفَاحِشَةٍ مُّبَيِّنَةٍ يُّضٰعَفْ لَهَا الْعَذَابُ ضِعْفَيْنِ ۗ وَكَانَ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرًا ۝٣٠ |
| 31 మరి మీలో ఎవరు అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత కనబరుస్తారో, సదాచరణ చేస్తారో ఆమెకు మేము రెండింతల పుణ్యఫలాన్ని ప్రసాదిస్తాము. ఆమె కోసం మేము గౌరవ ప్రదమైన ఉపాధిని సిద్ధం చేసి ఉంచాము. | వ మయ్ఁ యఖ్నుత్ మిన్ఁ కున్న లిల్లాహి వ రసూలిహీ వ తఅ్మల్ స్వాలిహన్ నుఅ్తిహా అజ్రహా మర్రతైని వ అఅ్తద్ నా లహా రిజ్ఖన్ఁ కరీమా (31) | وَمَنْ يَّقْنُتْ مِنْكُنَّ لِلّٰهِ وَرَسُوْلِهٖ وَتَعْمَلْ صَالِحًا نُّؤْتِهَآ اَجْرَهَا مَرَّتَيْنِ ۙ وَاَعْتَدْنَا لَهَا رِزْقًا كَرِيْمًا ۝٣١ |
| 32 ఓ ప్రవక్త సతీమణులారా! మీరు సాధారణ స్త్రీల వంటివారు కారు. మీరు (అల్లాహ్‌కు) భయపడేవారే అయితే సుతిమెత్తని శైలిలో మాట్లాడకండి. దానివల్ల హృదయంలో (దురాలోచనా) రోగం ఉన్నవాడు అత్యాశకు పోవచ్చు. కనుక మాట్లాడితే ఉత్తమ రీతిలోనే మాట్లాడండి. | యా నిసాఅన్ నబియ్యి లస్తున్న క అహదిమ్ మినన్ నిసాఇ ఇనిత్తఖైతున్న ఫలా తఖ్ ద్వఅ్న బిల్ ఖౌలి ఫ యత్వమ అల్లజీ ఫీ ఖల్బిహీ మరద్వ్ఁ వ ఖుల్న ఖౌలమ్ మఅ్రూఫా (32) | يٰنِسَآءَ النَّبِيِّ لَسْتُنَّ كَاَحَدٍ مِّنَ النِّسَآءِ اِنِ اتَّقَيْتُنَّ فَلَا تَخْضَعْنَ بِالْقَوْلِ فَيَطْمَعَ الَّذِيْ فِيْ قَلْبِهٖ مَرَضٌ وَّقُلْنَ قَوْلًا مَّعْرُوْفًا ۝٣٢ |
| 33 మీరు మీ ఇండ్లల్లోనే ఆగి ఉండండి. పూర్వపు అజ్ఞాన కాలంలో మాదిరిగా మీ సింగారాన్ని చూపిస్తూ తిరగకండి. నమాజుచేస్తూ ఉండండి. జకాతు ఇస్తూ ఉండండి. అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు విధేయత చూపుతూ ఉండండి. ఓ ప్రవక్త ఇంటివారలారా! మీ నుండి (అన్ని రకాల) మాలిన్యాన్ని దూరం చేయా | వ ఖర్న ఫీ బుయూతికున్న వలా తబర్రజ్న తబర్రుజల్ జాహిలియ్యతిల్ ఊలా వ అఖిమ్న స్వలాత వ ఆతీన జ్జకాత వ అతిఅ్నల్లాహ వ రసూలహూ ఇన్నమా యురీదుల్లాహు లి యుజ్హిబ అన్‌కుముర్ రిజ్స | وَقَرْنَ فِيْ بُيُوْتِكُنَّ وَلَا تَبَرَّجْنَ تَبَرُّجَ الْجَاهِلِيَّةِ الْاُوْلٰى وَاَقِمْنَ الصَّلٰوةَ وَاٰتِيْنَ الزَّكٰوةَ وَاَطِعْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ ۗ اِنَّمَا يُرِيْدُ اللّٰهُ لِيُذْهِبَ عَنْكُمُ الرِّجْسَ اَهْلَ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| లన్నది, మిమ్మల్ని పూర్తిగా పరిశుద్ధ పరచాలన్నది అల్లాహ్ అభిలాష. | అహ్‌లల్ బైతి వ యుత్వహ్హి ర కుమ్ తత్వ్‌హీరా (33) | الْبَيْتِ وَيُطَهِّرَكُمْ تَطْهِيرًا ﴿٣٣﴾ |
| **34** మీ ఇండ్లలో పారాయణం చేయబడే అల్లాహ్ ఆయతులను, ప్రవక్త ప్రవచనాలను స్మరించుకుంటూ ఉండండి. నిశ్చయంగా అల్లాహ్ మృదు స్వభావి, అన్నీ తెలిసినవాడు. | వజ్కుర్‌న మా యుత్‌లా ఫీ బుయూతికున్న మిన్ ఆయాతి ల్లాహి వల్ హిక్‌మహ్. ఇన్నల్లాహ కాన లతీఫన్ ఖబీరా (34) | وَاذْكُرْنَ مَا يُتْلَىٰ فِي بُيُوتِكُنَّ مِنْ آيَاتِ اللَّهِ وَالْحِكْمَةِ ۚ إِنَّ اللَّهَ كَانَ لَطِيفًا خَبِيرًا ﴿٣٤﴾ |
| **35** నిశ్చయంగా ముస్లిం పురుషులు– ముస్లిం స్త్రీలు, విశ్వాసులైన పురుషులు – విశ్వాసులైన స్త్రీలు, విధేయులైన పురుషులు– విధేయులైన స్త్రీలు, సత్య సంధులైన పురుషులు – సత్యసంధులైన స్త్రీలు, సహనశీలురైన పురుషులు– సహనవతులైన స్త్రీలు, అణకువ గల పురుషులు – అణకువ గల స్త్రీలు, దానధర్మాలు చేసే పురుషులు – దానధర్మాలు చేసే స్త్రీలు, ఉపవాసం ఉండే పురుషులు– ఉపవాసం ఉండే స్త్రీలు, తమ మర్మాంగాలను కాపాడుకునే పురుషులు–కాపాడుకునే స్త్రీలు, అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించే పురుషులు – స్మరించే స్త్రీలు – వీరందరి కోసం అల్లాహ్ (విస్తృతమైన) మన్నింపును, గొప్ప పుణ్యఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు. | ఇన్నల్ ముస్‌లిమీన వల్ ముస్‌లిమాతి వల్ ముఅ్‌మినీన వల్ ముఅ్‌మినాతి వల్ ఖానితీన వల్ ఖానితాతి వ స్సాదికీన వ స్సాదిఖాతి వ స్సాబిరీన వస్ స్సాబిరాతి వల్ ఖాషిఈన వల్ ఖాషిఆతి వల్ ముతసద్దికీన వల్ ముతసద్దిఖాతి వ స్సాఇమీన వ స్సాఇమాతి వల్ హాఫిజ్వీన ఫురూజహుమ్ వల్ హాఫిజ్వాతి వ జ్జాకిరీనల్లాహ కసీరవ్ వ జ్జాకిరాతి అఅద్ద ల్లాహు లహుమ్ మగ్ఫిరతవ్ వ అజ్‌రన్ అజ్వీమా (35) | إِنَّ الْمُسْلِمِينَ وَالْمُسْلِمَاتِ وَالْمُؤْمِنِينَ وَالْمُؤْمِنَاتِ وَالْقَانِتِينَ وَالْقَانِتَاتِ وَالصَّادِقِينَ وَالصَّادِقَاتِ وَالصَّابِرِينَ وَالصَّابِرَاتِ وَالْخَاشِعِينَ وَالْخَاشِعَاتِ وَالْمُتَصَدِّقِينَ وَالْمُتَصَدِّقَاتِ وَالصَّائِمِينَ وَالصَّائِمَاتِ وَالْحَافِظِينَ فُرُوجَهُمْ وَالْحَافِظَاتِ وَالذَّاكِرِينَ اللَّهَ كَثِيرًا وَالذَّاكِرَاتِ أَعَدَّ اللَّهُ لَهُمْ مَغْفِرَةً وَأَجْرًا عَظِيمًا ﴿٣٥﴾ |
| **36** (చూడండి) అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఏ వ్యవహారంలో సయినా ఒక నిర్ణయం చేసిన తరువాత విశ్వాసులైన ఏ పురుషునికి | వమా కాన లి ముఅ్‌మినివ్ వలా ముఅ్‌మినతిన్ ఇజా ఖద్వ ల్లాహు వ రసూలుహూ అమ్‌రన్ | وَمَا كَانَ لِمُؤْمِنٍ وَلَا مُؤْمِنَةٍ إِذَا قَضَى اللَّهُ وَرَسُولُهُ أَمْرًا أَنْ يَكُونَ لَهُمُ الْخِيَرَةُ مِنْ أَمْرِهِمْ ۗ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూc...అగూc... అన్నట్లు; గటర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

وَمَنْ يَّعْصِ اللّٰهَ وَرَسُوْلَهٗ فَقَدْ
ضَلَّ ضَلٰلًا مُّبِيْنًا ۝

అయ్‌c యకూన లహుముల్ ఖియరతు మిన్ అమ్‌రిహిమ్. వ మయ్‌c యఅ్‌స్విల్లాహ వ రసూలహూ ఫకద్ ద్వల్ల ద్వలాలమ్ ముబీనా (36)

గానీ, స్త్రీకి గానీ తమకు వర్తించే ఆ వ్యవహారంలో ఎలాంటి స్వయం నిర్ణయాధికారం మిగిలి ఉండదు. ఒకవేళ ఎవరైనా అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు అవిధేయత చూపితే అతను స్పష్టమైన అపమార్గానికి లోనైనట్లే (జాగ్రత్త!).

وَاِذْ تَقُوْلُ لِلَّذِيْٓ اَنْعَمَ اللّٰهُ عَلَيْهِ
وَاَنْعَمْتَ عَلَيْهِ اَمْسِكْ عَلَيْكَ
زَوْجَكَ وَاتَّقِ اللّٰهَ وَتُخْفِيْ فِيْ
نَفْسِكَ مَا اللّٰهُ مُبْدِيْهِ وَتَخْشَى
النَّاسَ ۚ وَاللّٰهُ اَحَقُّ اَنْ تَخْشٰىهُ ۭ
فَلَمَّا قَضٰى زَيْدٌ مِّنْهَا وَطَرًا
زَوَّجْنٰكَهَا لِكَيْ لَا يَكُوْنَ عَلَى
الْمُؤْمِنِيْنَ حَرَجٌ فِيْٓ اَزْوَاجِ
اَدْعِيَاۗىِٕهِمْ اِذَا قَضَوْا مِنْهُنَّ
وَطَرًا ۭ وَكَانَ اَمْرُ اللّٰهِ مَفْعُوْلًا ۝

వ ఇజ్ తకూలు లిల్లజీ అన్అమల్లాహు అలైహి వ అన్అమ్‌త అలైహి అమ్‌సిక్ అలైక జౌజక వత్తకిల్లాహ వ తుఖ్‌ఫీ ఫీ నఫ్‌సిక మల్లాహు ముబ్‌దీహి వ తఖ్‌షన్నాస్. వల్లాహు అహక్కు అన్‌c తఖ్‌షాహ్. ఫ లమ్మా కద్వా జైదుమ్ మిన్‌హా వత్వరన్ జవ్వజ్‌నాకహా లి కైలా యకూన అలల్ ముఅ్‌మినీన హరజున్‌c ఫీ అజ్‌వాజి అద్‌ఇయాఇహిమ్ ఇజా కద్వౌ మిన్‌హున్న వత్వరా. వ కాన అమ్‌రుల్లాహి మఫ్‌ఊలా (37)

37 (ఓ ప్రవక్తా! ఆ సందర్భాన్ని కాస్త జ్ఞాపకం చేసుకో) అల్లాహ్ అనుగ్రహించిన వ్యక్తితో, నువ్వు సయితం ఉపకారం చేసినవానితో "నువ్వు నీ భార్యను నీ దగ్గరే ఉండనివ్వు, అల్లాహ్‌కు భయపడు" అని చెప్పేవాడివి. కాని అల్లాహ్ బయటపెట్టాలని ఉన్న ఒక విషయాన్ని నువ్వు నీ మనసులోనే దాచిపెట్టావు. నువ్వు జనులకు భయపడేవాడివి. నిజానికి నువ్వు భయపడటానికి అల్లాహ్‌యే ఎక్కువ హక్కుదారుడు. మరి జైద్ ఆ స్త్రీతో తన లాంఛనాలన్నీ పూర్తిచేసిన తరువాత, మేము ఆమె వివాహం నీతో జరిపించాము. దత్తపుత్రులు తమ భార్యల లాంఛనాలన్నీ పూర్తి చేసిన తరువాత (వారికి విడాకులిచ్చిన పిమ్మట) వారి భార్యల (ను వివాహమాడే) విషయంలో ముస్లింలు ఎలాంటి సంకోచానికీ లోనుకాకుండా ఉండేటందుకు మేమిలా చేశాము. అల్లాహ్ ఆజ్ఞ అమలు జరిగి తీరవలసిందే.

https://teluguislam.net/quran/



ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز జ — 'Zoo' లోని 'Z'మాదిరి.

ఆరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| 38 అల్లాహ్ తన ప్రవక్త కోసం నిర్ధారించిన దానిని ప్రవక్త అవలంబించటం ఏ విధంగానూ ఆక్షేపణీయం కాదు. పూర్వం గతించిన వారిలో కూడా దేవుని ఈ సంప్రదాయమే ఉండేది. అల్లాహ్ ఆజ్ఞ నిర్ణీత లక్ష్యాలతో కూడుకున్నదై ఉంటుంది. | మా కాన అలన్నబియ్యి మిన్ హరజిన్ ఫీమా ఫరద్యల్లాహు లహ్. సున్నతల్లాహి ఫిల్లజీన ఖలౌ మిన్ కబ్ల్. వ కాన అమ్రుల్లాహి కదరమ్ మక్దూరా (38) | مَا كَانَ عَلَى النَّبِيِّ مِنْ حَرَجٍ فِيمَا فَرَضَ اللهُ لَهُ ۚ سُنَّةَ اللهِ فِي الَّذِينَ خَلَوْا مِنْ قَبْلُ ۚ وَكَانَ أَمْرُ اللهِ قَدَرًا مَّقْدُورًا ﴿٣٨﴾ |
| 39 వారంతా (దైవప్రవక్తలంతా) అల్లాహ్ సందేశాలను అందజేసేవారు. అల్లాహ్‌కు మాత్రమే భయపడేవారు. అల్లాహ్‌కు తప్ప వేరొకరికి భయపడేవారు కారు. లెక్క తేల్చటానికి అల్లాహ్ ఒక్కడే చాలు. | అల్లజీన యుబల్లిగూన రిసాలాతిల్లాహి వ యఖ్షౌనహూ వలా యఖ్షౌన అహదన్ ఇల్లల్లాహ్. వ కఫా బిల్లాహి హసీబా (39) | الَّذِينَ يُبَلِّغُونَ رِسٰلٰتِ اللهِ وَيَخْشَوْنَهُ وَلَا يَخْشَوْنَ أَحَدًا إِلَّا اللهَ ۗ وَكَفٰى بِاللهِ حَسِيبًا ﴿٣٩﴾ |
| 40 ((ప్రజలారా!) ముహమ్మద్ (సఅసం) మీ మగవారిలో ఎవరికీ తండ్రికాదు. అయితే ఆయన అల్లాహ్ యొక్క సందేశహరుడు. ప్రవక్తల పరంపరను పరిసమాప్తం చేసే (చివరి) వాడు. అల్లాహ్ ప్రతిదీ తెలిసినవాడు. | మా కాన ముహమ్మదున్ అబా అహదిమ్ మిర్రిజాలికుమ్ వలాకి ర్రసూలల్లాహి వ ఖాతమ న్నబియ్యీన్. వ కానల్లాహు బి కుల్లి షైఇన్ అలీమా (40) | مَا كَانَ مُحَمَّدٌ أَبَا أَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ رَّسُولَ اللهِ وَخَاتَمَ النَّبِيّٖنَ ۗ وَكَانَ اللهُ بِكُلِّ شَيْءٍ عَلِيمًا ﴿٤٠﴾ |
| 41 ఓ విశ్వాసులారా! అల్లాహ్‌ను అత్యధికంగా స్మరించండి. | యా అయ్యుహల్లజీన ఆమను జ్కురుల్లాహ జిక్రన్ కసీరా (41) | يٰٓأَيُّهَا الَّذِينَ اٰمَنُوا اذْكُرُوا اللهَ ذِكْرًا كَثِيرًا ﴿٤١﴾ |
| 42 ఉదయం, సాయంకాలం ఆయన పవిత్రతను కొనియాడండి. | వ సబ్బిహూహు బుక్రతవ్ వ అసీలా (42) | وَّسَبِّحُوهُ بُكْرَةً وَّأَصِيلًا ﴿٤٢﴾ |
| 43 మీపై తన కరుణానుగ్రహాలను పంపేవాడు ఆయనే. ఇంకా ఆయన దూతలు కూడా (మీపై కారుణ్యం కురవాలని ప్రార్థిస్తారు)– ఆయన మిమ్మల్ని చీకట్ల నుంచి వెలికితీసి | హువల్లజీ యుసల్లీ అలైకుమ్ వ మలాఇకతుహూ లి యుఖ్రిజకుమ్ మిన జ్జులుమాతి | هُوَ الَّذِي يُصَلِّي عَلَيْكُمْ وَمَلٰٓئِكَتُهُ لِيُخْرِجَكُمْ مِّنَ الظُّلُمٰتِ إِلَى النُّورِ ۚ وَكَانَ |

https://teluguislam.net/quran/



ح హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్ఛరించాలి.

غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూఁ...అగ్గూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వొ... కొ'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| వెలుగు వైపుకు తీసుకు వచ్చేటందుకు! అల్లాహ్ విశ్వాసుల పాలిట అపార కరుణామయుడు. | ఇలన్ నూర్. వ కాన బిల్ ముఅ్మినీన రహీమా (43) | بِالْمُؤْمِنِينَ رَحِيمًا ﴿٤٣﴾ |
| 44 వారు ఆయన్ని (అల్లాహ్‌ను) కలుసుకున్న రోజున, వారికి 'సలాం'తో స్వాగత సత్కారాలు లభిస్తాయి. వారి కోసం అల్లాహ్ గౌరవప్రదమైన పుణ్య ఫలాన్ని సిద్ధం చేసి ఉంచాడు. | తహియ్యతుహుమ్ యౌమ యల్‌ఖౌనహూ సలామ్. వ అఅద్ద లహుమ్ అజ్‌రన్ కరీమా (44) | تَحِيَّتُهُمْ يَوْمَ يَلْقَوْنَهُ سَلَامٌ ۚ وَأَعَدَّ لَهُمْ أَجْرًا كَرِيمًا ﴿٤٤﴾ |
| 45 ఓ ప్రవక్తా! నిశ్చయంగా మేమే నిన్ను (ప్రవక్తగా ఎన్నుకుని) సాక్ష్యమిచ్చేవానిగా, శుభవార్తలు వినిపించేవానిగా, హెచ్చరించేవానిగా చేసి పంపాము. | యా అయ్యుహ న్నబియ్యు ఇన్నా అర్‌సల్‌నాక షాహిదవ్ వ ముబష్షిరవ్ వ నజీరా (45) | يَا أَيُّهَا النَّبِيُّ إِنَّا أَرْسَلْنَاكَ شَاهِدًا وَمُبَشِّرًا وَنَذِيرًا ﴿٤٥﴾ |
| 46 ఇంకా– అల్లాహ్ ఆజ్ఞచే ఆయన వైపుకు పిలిచేవానిగా, వెలుగును విరజిమ్మే దీపంగా (చేసి పంపాము). | వ దాఇయన్ ఇలల్లాహి బి ఇజ్‌నిహీ వ సిరాజమ్ మునీరా (46) | وَدَاعِيًا إِلَى اللَّهِ بِإِذْنِهِ وَسِرَاجًا مُنِيرًا ﴿٤٦﴾ |
| 47 విశ్వసించిన వారికి అల్లాహ్ తరఫున గొప్ప అనుగ్రహం ఉందన్న శుభవార్తను నువ్వు వారికి వినిపించు. | వ బష్షిరిల్ ముఅ్మినీన బి అన్న లహుమ్ మినల్లాహి ఫద్‌లన్ కబీరా (47) | وَبَشِّرِ الْمُؤْمِنِينَ بِأَنَّ لَهُمْ مِنَ اللَّهِ فَضْلًا كَبِيرًا ﴿٤٧﴾ |
| 48 అవిశ్వాసుల, వంచకుల మాట వినకు. (వారి తరఫున జరిగే) వేధింపులను లెక్కచేయకు. అల్లాహ్‌నే నమ్ముకో. కార్య సాధకునిగా అల్లాహ్ (ఒక్కడే) చాలు. | వలా తుతిఇల్ కాఫిరీన వల్ మునాఫిఖీన వ దఅ్ అజాహుమ్ వ తవక్కల్ అలల్లాహ్. వ కఫా బిల్లాహి వకీలా (48) | وَلَا تُطِعِ الْكَافِرِينَ وَالْمُنَافِقِينَ وَدَعْ أَذَاهُمْ وَتَوَكَّلْ عَلَى اللَّهِ ۚ وَكَفَىٰ بِاللَّهِ وَكِيلًا ﴿٤٨﴾ |
| 49 ఓ విశ్వాసులారా! మీరు విశ్వాసులైన స్త్రీలను వివాహమాడినపుడు, వారిని తాకక ముందే మీరు వారికి విడాకులిస్తే, అట్టి పరిస్థితిలో మీరు | యా అయ్యుహల్లజీన ఆమనూ ఇజా నకహ్‌తుముల్ ముఅ్మినాతి త్సుమ్మ త్వల్లఖ్‌తుమూహున్న మిన్ ఖబ్‌లి అన్ తమ | يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا نَكَحْتُمُ الْمُؤْمِنَاتِ ثُمَّ طَلَّقْتُمُوهُنَّ مِنْ قَبْلِ أَنْ تَمَسُّوهُنَّ فَمَا لَكُمْ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్ప్రూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| لیکించే గడువు... | | |

లెక్కించే గడువు కాలం(ఇద్దత్) పూర్తి చేయమని వారిని కోరే అధికారం మీకు లేదు. కాబట్టి వారికి ఎంతో కొంత ముట్టజెప్పి ఉత్తమ రీతిలో సాగనంపండి.[8]

స్సూహున్న ఫమా లకుమ్ అలై హిన్న మిన్ ఇద్దతిన్ తఅ్తద్దూన హా. ఫ మత్తిఊహున్న వ సర్రిహూ హున్న సరాహన్ జమీలా (49)

عَلَيْهِنَّ مِنْ عِدَّةٍ تَعْتَدُّوْنَهَا ۚ فَمَتِّعُوْهُنَّ وَسَرِّحُوْهُنَّ سَرَاحًا جَمِيْلًا ﴿٤٩﴾

50 ఓ ప్రవక్తా! నువ్వు మహర్ సొమ్మును చెల్లించిన నీ భార్యలను నీ కోసం ధర్మ సమ్మతం చేశాము. ఇంకా – విజయప్రాప్తిగా అల్లాహ్ నీకు ప్రసాదించిన బానిస స్త్రీలను, నీతో పాటు వలస వచ్చిన[9] నీ పిన తండ్రి, పెత్తండ్రి కుమార్తెలను, నీ మేనత్తల పుత్రికలను, నీ మేన మామ కూతుళ్ళను, నీ పిన్నమ్మ, పెద్దమ్మల కుమార్తెలను కూడా నీకు ధర్మసమ్మతం చేశాము. మరి విశ్వ సించిన ఒక స్త్రీ తనను తాను దైవ ప్రవక్తకు అర్పించుకోదలిస్తే[10] – అట్టి పరిస్థితిలో దైవప్రవక్త కూడా ఆమెను పెండ్లాడదలిస్తే– పెండ్లాడ వచ్చు. (ఓ ప్రవక్తా!) ఈ మినహా యింపు విశ్వాసులందరికీ కాకుండా నీకొక్కనికే ప్రత్యేకం. సాధారణ ముస్లింలకు వారి భార్యల, వారి

యా అయ్యుహ న్నబియ్యు ఇన్నా అహ్లలల్నా లక అజ్వాజ కల్లాతీ ఆతైత ఉజూరహున్న వమా మలకత్ యమీనుక మిమ్మా అఫా అల్లాహు అలైక వ బనాతి అమ్మిక వ బనాతి అమ్మాతిక వ బనాతి ఖాలిక వ బనాతి ఖాలాతిక ల్లాతీ హాజర్‌న మఅక వమ్‌రఅతమ్ ముఅ్మిన తన్ ఇన్ వహబత్ నఫ్సహా లి న్నబియ్యి ఇన్ అరాద న్నబియ్యు అయ్ యస్తన్‌కి హహా ఖాలిస్వతల్ లక మిన్ దూనిల్ ముఅ్మినీన్. ఖద్ అలిమ్‌నా మా ఫరద్వ్‌నా అలై హిమ్ ఫీ అజ్వాజిహిమ్ వ మా

يٰٓاَيُّهَا النَّبِيُّ اِنَّآ اَحْلَلْنَا لَكَ اَزْوَاجَكَ الّٰتِيْٓ اٰتَيْتَ اُجُوْرَهُنَّ وَمَا مَلَكَتْ يَمِيْنُكَ مِمَّآ اَفَآءَ اللّٰهُ عَلَيْكَ وَبَنٰتِ عَمِّكَ وَبَنٰتِ عَمّٰتِكَ وَبَنٰتِ خَالِكَ وَبَنٰتِ خٰلٰتِكَ الّٰتِيْ هَاجَرْنَ مَعَكَ ۡ وَامْرَاَةً مُّؤْمِنَةً اِنْ وَّهَبَتْ نَفْسَهَا لِلنَّبِيِّ اِنْ اَرَادَ النَّبِيُّ اَنْ يَّسْتَنْكِحَهَا ۚ خَالِصَةً لَّكَ مِنْ دُوْنِ الْمُؤْمِنِيْنَ ۭ قَدْ عَلِمْنَا مَا فَرَضْنَا عَلَيْهِمْ فِيْٓ اَزْوَاجِهِمْ وَمَا مَلَكَتْ اَيْمَانُهُمْ لِكَيْلَا

| **23** అల్లాహ్ అత్యుత్తమమైన విషయాన్ని అవతరింపజేశాడు. అది పరస్పరం పోలిక కలిగి ఉండే, పదే పదే పునరావృతం అవుతూ ఉండే ఆయతులతో కూడిన గ్రంథం రూపంలో ఉంది. దానివల్ల తమ ప్రభువుకు భయపడేవారి శరీరాలపై రోమాలు నిక్కబొడుచు కుంటాయి. ఆ తరువాత వారి శరీరాలు, హృదయాలు అల్లాహ్ స్మరణపట్ల మెత్తబడిపోతాయి. ఇదీ అల్లాహ్ మార్గదర్శకత్వం. దాని ద్వారా ఆయన తాను కోరినవారిని సన్మార్గానికి తెస్తాడు. మరి అల్లాహ్ ఎవరిని మార్గంనుండి తప్పిస్తాడో అతనికి మార్గంచూపేవాడెవడూ ఉండడు. | అల్లాహు నజ్జల అహ్‌సనల్ హ‌దీసి కితాబమ్ ముతషాబిహమ్ మత్సానియ తక్‌షఇర్రు మిన్‌హు జులూదు ల్లజీన యఖ్‌షౌన రబ్బహుమ్. త్సుమ్మ తలీను జులూదుహుమ్ వ కులూబుహుమ్ ఇలా జిక్‌రిల్లాహ్. జాలిక హుదల్లాహి యహ్‌దీ బిహీ మయ్ యషాఅ్. వ మయ్ యుద్వ్‌లి లిల్లాహు ఫమా లహూ మిన్ హాద్ (23) | ٱللَّهُ نَزَّلَ أَحْسَنَ ٱلْحَدِيثِ كِتَٰبًا مُّتَشَٰبِهًا مَّثَانِيَ تَقْشَعِرُّ مِنْهُ جُلُودُ ٱلَّذِينَ يَخْشَوْنَ رَبَّهُمْ ثُمَّ تَلِينُ جُلُودُهُمْ وَقُلُوبُهُمْ إِلَىٰ ذِكْرِ ٱللَّهِ ۚ ذَٰلِكَ هُدَى ٱللَّهِ يَهْدِي بِهِۦ مَن يَشَآءُ ۚ وَمَن يُضْلِلِ ٱللَّهُ فَمَا لَهُۥ مِنْ هَادٍ ٢٣ |
| **24** ఎవరయితే ప్రళయదినాన దుర్భరమైన శిక్ష పడకుండా తన ముఖాన్ని డాలుగా పెట్టుకుంటాడో (అతను ప్రళయదినాన నిశ్చింతగా ఉండేవానితో సమానం కాగలడా?) "మీరు సంపాదించుకున్న దాని రుచిని చూడండి" అని ఆ దుర్మార్గులతో అనబడుతుంది. | అఫ మయ్ యత్తకీ బి వజ్‌హిహీ సూఅల్ అజాబి యౌమల్ కియామహ్. వ కీల లి జ్జాలిమీన జూకూ మా కున్‌తుమ్ తక్‌సిబూన్(24) | أَفَمَن يَتَّقِي بِوَجْهِهِۦ سُوٓءَ ٱلْعَذَابِ يَوْمَ ٱلْقِيَٰمَةِ ۚ وَقِيلَ لِلظَّٰلِمِينَ ذُوقُوا۟ مَا كُنتُمْ تَكْسِبُونَ ٢٤ |
| **25** వారి పూర్వీకులు (కూడా) ధిక్కరించారు. మరి వారిపై వారు | కజ్జబ ల్లజీన మిన్ కబ్‌లిహిమ్ ఫ అతాహుముల్ అజాబు మిన్ | كَذَّبَ ٱلَّذِينَ مِن قَبْلِهِمْ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ع / అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث / త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز / జె: 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై వీడైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ / జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| ఊహించనైనా లేని చోటునుంచి శిక్ష వచ్చిపడింది. | హైత్సు లా యష్ఉరూన్ (25) | فَأَتٰىهُمُ الْعَذَابُ مِنْ حَيْثُ لَا يَشْعُرُونَ ﴿٢٥﴾ |
| 26 అల్లాహ్ ప్రాపంచిక జీవితం లోనే వారికి అవమానం రుచి చూపించాడు. పరలోక యాతనైతే ఇంతకన్నా ఎంతో పెద్దది. ఈ సంగతిని వారు గ్రహిస్తే ఎంత బావుండు! | ఫ అజాకహుముల్లాహుల్ ఖిజ్ యఫిల్ హయాతి ద్దున్‌యా వల అజాబుల్ ఆఖిరతి అక్‌బర్. లౌ కానూ యఅ్‌లమూన్ (26) | فَأَذَاقَهُمُ اللّٰهُ الْخِزْيَ فِي الْحَيٰوةِ الدُّنْيَا ۚ وَلَعَذَابُ الْاٰخِرَةِ أَكْبَرُ ۘ لَوْ كَانُوا يَعْلَمُونَ ﴿٢٦﴾ |
| 27 నిశ్చయంగా మేము ఈ ఖుర్ఆనులో ప్రజల కొరకు అన్ని రకాల ఉపమానాలను వివరించాము–బహుశా వారు హితబోధను గ్రహిస్తారేమోనని! | వ లకద్ ద్వరబ్‌నా లిన్నాసి ఫీ హాజల్ కుర్ఆని మిన్ కుల్లి మత్సలిల్ లఅల్లహుమ్ యతజక్కరూన్ (27) | وَلَقَدْ ضَرَبْنَا لِلنَّاسِ فِي هٰذَا الْقُرْاٰنِ مِنْ كُلِّ مَثَلٍ لَّعَلَّهُمْ يَتَذَكَّرُونَ ﴿٢٧﴾ |
| 28(ఈ) ఖుర్ఆన్ అరబీలో ఉంది. ఇందులో ఎలాంటి వక్రతా లేదు. (దీని ద్వారా) వారు బహుశా భయభక్తుల వైఖరిని అవలంబించవచ్చు. | కుర్ఆనన్ అరబియ్యన్ గ్హైర జీ ఇవజిల్ లఅల్లహుమ్ యత్తకూన్ (28) | قُرْاٰنًا عَرَبِيًّا غَيْرَ ذِي عِوَجٍ لَّعَلَّهُمْ يَتَّقُونَ ﴿٢٨﴾ |
| 29 అల్లాహ్ ఒక ఉదాహరణ ఇస్తున్నాడు: ఒక (బానిస) వ్యక్తి ఉన్నాడు. అతను విరుద్ధ భావాలు గల అనేకమంది భాగస్వాముల క్రింద ఉన్నాడు. రెండవ వ్యక్తి ఒక్కనికే చెందినవాడు (ఒక యజమానికి చెందిన బానిస). వారిద్దరూ సమానులవుతారా? ప్రశంసలన్నీ అల్లాహ్ కొరకే. కాని వారిలో చాలా మంది తెలియనివారు. | ద్వరబల్లాహు మత్సలర్ రజులన్ ఫీహి షురకాఉ ముతషాకిసూన వ రజులన్ సలమల్ లి రజుల్. హల్ యస్‌తవియాని మత్సలా. అల్ హమ్‌దు లిల్లాహ్. బల్ అక్‌త్సరుహుమ్ లా యఅ్‌లమూన్ (29) | ضَرَبَ اللّٰهُ مَثَلًا رَّجُلًا فِيهِ شُرَكَاءُ مُتَشَاكِسُونَ وَرَجُلًا سَلَمًا لِّرَجُلٍ ۖ هَلْ يَسْتَوِيَانِ مَثَلًا ۚ الْحَمْدُ لِلّٰهِ ۚ بَلْ أَكْثَرُهُمْ لَا يَعْلَمُونَ ﴿٢٩﴾ |
| 30 నిశ్చయంగా (ఏదో ఒకనాడు) నీకూ చావు వస్తుంది. వారికీ చావు వస్తుంది. | ఇన్నక మయ్యితువ్ వ ఇన్నహుమ్ మయ్యితూన్ (30) | إِنَّكَ مَيِّتٌ وَإِنَّهُمْ مَيِّتُونَ ﴿٣٠﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
|---|---|---|---|
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **31** తర్వాత మీరంతా ప్రళయ దినాన మీ ప్రభువు ఎదుట గొడవ పడతారు. | థుమ్మ ఇన్నకుమ్ యౌమల్ ఖియామతి ఇన్ద రబ్బికుమ్ తఖ్తస్విమూన్ (31) | ثُمَّ اِنَّكُمْ يَوْمَ الْقِيٰمَةِ عِنْدَ رَبِّكُمْ تَخْتَصِمُوْنَ﴿٣١﴾ |
| **32** అల్లాహ్‌పై అబద్ధాలు చెప్పేవాడి కంటే, తనవద్దకు సత్య ధర్మం వచ్చినప్పుడు దాన్ని అసత్యమని ధిక్కరించేవాడి కంటే పరమ దుర్మార్గుడు ఎవడుంటాడు?[2] అటువంటి తిరస్కారుల నివాస స్థలం నరకం కాక మరేమవుతుందీ?? | ఫ మన్ అజ్లము మిమ్మన్ కజబ అలల్లాహి వ కజ్జబ బిస్సిద్ఖి ఇజ్ జాఅహ్. అ లైస ఫీ జహన్నమ మథ్వల్ లిల్ కాఫిరీన్ (32) | فَمَنْ اَظْلَمُ مِمَّنْ كَذَبَ عَلَى اللّٰهِ وَكَذَّبَ بِالصِّدْقِ اِذْ جَآءَهٗ ؕ اَلَيْسَ فِىْ جَهَنَّمَ مَثْوًى لِّلْكٰفِرِيْنَ﴿٣٢﴾ |
| **33** ఎవరయితే సత్యధర్మాన్ని తీసుకు వచ్చాడో, మరెవరయితే దాన్ని సత్యమని ధృవీకరించాడో అటువంటి వారే భయభక్తులు గలవారు. | వల్లజీ జాఅ బి స్సిద్ఖి వ స్వద్దఖ బిహీ ఉలాఇక హుముల్ ముత్తఖూన్ (33) | وَالَّذِىْ جَآءَ بِالصِّدْقِ وَصَدَّقَ بِهٖۤ اُولٰٓئِكَ هُمُ الْمُتَّقُوْنَ﴿٣٣﴾ |
| **34** వారికోసం వారి ప్రభువు దగ్గర వారు కోరినదల్లా ఉంది. సదాచార సంపన్నులకు లభించే ప్రతిఫలం ఇదే. | లహుమ్ మా యషాఊన ఇన్ద రబ్బిహిమ్. జాలిక జజాఉల్ ముహ్సినీన్ (34) | لَهُمْ مَّا يَشَآءُوْنَ عِنْدَ رَبِّهِمْ ؕ ذٰلِكَ جَزٰٓؤُا الْمُحْسِنِيْنَ﴿٣٤﴾ |
| **35** అల్లాహ్ వారి దురాచరణలను వారి నుండి దూరం చేయటానికి, వారు చేసిన సదాచరణలకుగాను ఉత్తమ పుణ్యఫలం ఇవ్వటానికి (ఈ వ్యవస్థను నెలకొల్పుతాడు). | లి యుకఫ్ఫిరల్లాహు అన్హుమ్ అస్వఅల్లజీ అమిలూ వ యజ్జియహుమ్ అజ్రహుమ్ బి అహ్సనిల్లజీ కానూ యఅ్మలూన్ (35) | لِيُكَفِّرَ اللّٰهُ عَنْهُمْ اَسْوَاَ الَّذِىْ عَمِلُوْا وَيَجْزِيَهُمْ اَجْرَهُمْ بِاَحْسَنِ الَّذِىْ كَانُوْا يَعْمَلُوْنَ﴿٣٥﴾ |
| **36** ఏమిటి, తన దాసునికి అల్లాహ్ సరిపోడా? వీళ్లు నిన్ను అల్లాహ్ తప్ప ఇతరుల గురించి భయపెడుతున్నారు. అల్లాహ్ అపమార్గం పట్టించినవానికి మార్గం చూపించగల వాడెవడూ లేడు. | అ లైసల్లాహు బి కాఫిన్ అబ్దహూ వ యుఖవ్విఫూనక బిల్లజీన మిన్ దూనిహ్. వ మయ్ యుద్లిలి ల్లాహు ఫమా లహూ మిన్ హాద్ (36) | اَلَيْسَ اللّٰهُ بِكَافٍ عَبْدَهٗ ؕ وَيُخَوِّفُوْنَكَ بِالَّذِيْنَ مِنْ دُوْنِهٖ ؕ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ هَادٍ﴿٣٦﴾ |

2. అంటే అల్లాహ్‌కు ఆలుబిడ్డలున్నారని, ఆయనకు భాగస్వాములున్నారని ఎవరయినా చెబితే అది పచ్చి అబద్ధం.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ع అ = అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ث త్స = 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ذ ز జ = 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై వీడైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ظ జ్వ = నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| **37** అల్లాహ్ మార్గం చూపినవానిని ఎవడూ అపమార్గం పట్టించలేడు. ఏమిటి, అల్లాహ్ ప్రాబల్యం కల వాడు, ప్రతీకారం చేసేవాడు కాడా? | వ మయ్ యహ్‌దిల్లాహు ఫమా లహూ మిమ్ ముద్విల్ల్. అ లైస ల్లాహు బి అజీజిన్ జి న్‌తికామ్ (37) | وَمَنْ يَّهْدِ اللّٰهُ فَمَا لَهٗ مِنْ مُّضِلٍّ ۗ اَلَيْسَ اللّٰهُ بِعَزِيْزٍ ذِى انْتِقَامٍ ﴿٣٧﴾ |
| **38** ఆకాశాలను, భూమిని సృష్టించిన వాడెవడు? అని నువ్వు గనక వారిని అడిగితే, "అల్లాహ్" అని వారు తప్పకుండా చెబుతారు. వారితో చెప్పు: "సరే! చూడండి. మీరు అల్లాహ్‌ను వదలి ఎవరెవరిని పిలుస్తున్నారో వారు, అల్లాహ్ నాకేదన్నా కీడు చేయదలిస్తే, ఆ కీడును తొలగించగలరా? పోనీ, అల్లాహ్ నన్ను కటాక్షించదలిస్తే, వారు ఆయన కృపను అడ్డుకోగలరా?" ఇలా అను: "నాకు అల్లాహ్ చాలు. నమ్మేవారు ఆయన్నే నమ్ముకుంటారు." | వల ఇన్ సఅల్‌తహుమ్ మన్ ఖలకస్ సమావాతి వల్ అర్ద్వ లయకూలున్నల్లాహ్. కుల్ అఫ రఐతుమ్ మా తద్ఊన మిన్ దూనిల్లాహి ఇన్ అరాదనియల్లాహు బి ద్వుర్రిన్ హల్ హున్న కాషిఫాతు ద్వుర్రిహీ ఔ అరాదనీ బి రహ్మతిన్ హల్ హున్న ముమ్‌సికాతు రహ్మతిహ్. కుల్ హస్‌బియ ల్లాహ్. అలైహి యతవక్కలుల్ ముతవక్కిలూన్ (38) | وَلَئِنْ سَاَلْتَهُمْ مَّنْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ لَيَقُوْلُنَّ اللّٰهُ ۗ قُلْ اَفَرَءَيْتُمْ مَّا تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ اِنْ اَرَادَنِيَ اللّٰهُ بِضُرٍّ هَلْ هُنَّ كٰشِفٰتُ ضُرِّهٖٓ اَوْ اَرَادَنِيْ بِرَحْمَةٍ هَلْ هُنَّ مُمْسِكٰتُ رَحْمَتِهٖ ۗ قُلْ حَسْبِيَ اللّٰهُ ۗ عَلَيْهِ يَتَوَكَّلُ الْمُتَوَكِّلُوْنَ ﴿٣٨﴾ |
| **39** ఇలా చెప్పు "నా జాతి ప్రజలారా! మీరున్న స్థితిలో మీరు ఆచరిస్తూ ఉండండి. నేను కూడా ఆచరిస్తున్నాను. త్వరలోనే మీరు తెలుసుకుంటారు – | కుల్ యా కౌమిఅ్‌మలూ అలా మకానతికుమ్ ఇన్నీ ఆమిల్. ఫ సౌఫ తఅ్‌లమూన్ (39) | قُلْ يٰقَوْمِ اعْمَلُوْا عَلٰى مَكَانَتِكُمْ اِنِّيْ عَامِلٌ ۚ فَسَوْفَ تَعْلَمُوْنَ ﴿٣٩﴾ |
| **40** "పరాభవానికి గురిచేసే శిక్ష ఎవరిపై రానున్నదో, శాశ్వతంగా ఉండే శిక్ష ఎవరిపై పడుతుందో! (మీకే తెలుస్తుంది)." | మయ్ యత్‌తీహి అజాబుయ్ యుఖ్‌జీహి వ యహిల్లు అలైహి అజాబుమ్ ముకీమ్ (40) | مَنْ يَّاْتِيْهِ عَذَابٌ يُّخْزِيْهِ وَيَحِلُّ عَلَيْهِ عَذَابٌ مُّقِيْمٌ ﴿٤٠﴾ |
| **41** (ఓ ముహమ్మద్- సఅసం!) జనుల కోసం మేము ఈ గ్రంథాన్ని సత్యబద్ధంగా నీ వద్దకు పంపాము. | ఇన్నా అన్‌జల్‌నా అలైకల్ కితాబ లిన్నాసి బిల్ హక్క్. ఫ | اِنَّآ اَنْزَلْنَا عَلَيْكَ الْكِتٰبَ لِلنَّاسِ بِالْحَقِّ ۚ فَمَنِ اهْتَدٰى |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| కాబట్టి ఎవడయినా దారికి వస్తే అతను తన స్వయానికే మేలు చేసుకున్నాడు. మరెవరయినా దారి తప్పితే ఆ పెడదారి (పాపం) అతని మీదే పడుతుంది. నీవు వారికి బాధ్యుడవు కావు. | మనిహ్తదా ఫలి నఫ్సిహ్. వ మన్ ద్వల్ల ఫ ఇన్నమా యద్విల్లు అలైహా. వమా అన్‌త అలైహిమ్ బి వకీల్ (41) | فَلِنَفْسِهٖ ۚ وَمَنْ ضَلَّ فَاِنَّمَا يَضِلُّ عَلَيْهَا ۚ وَمَآ اَنْتَ عَلَيْهِمْ بِوَكِيْلٍ ﴿٤١﴾ |
| 42 అల్లాహ్‌యే ఆత్మలను వాటి మరణ సమయంలో స్వాధీనం చేసుకుంటాడు. మరణం రాని వారి ఆత్మలను కూడా వాటి నిద్రావస్థలో ఆయన వశపరచుకుంటున్నాడు. మరి మరణ ఉత్తర్వు ఖరారైన వారి ఆత్మలను ఆపుకుంటున్నాడు.[3] ఇతర ఆత్మలను ఒక నిర్ణీత గడువు వరకు వదలిపెడుతున్నాడు. చింతన చేసే వారికోసం ఇందులో ఎన్నో సూచనలున్నాయి. | అల్లాహు యతవఫ్ఫల్ అన్‌ఫుస హీన మౌతిహా వల్లతీ లమ్ తముత్ ఫీ మనామిహా. ఫ యుమ్సికుల్లతీ ఖద్వా అలైహల్ మౌత వ యుర్సిలుల్ ఉఖ్రా ఇలా అజలిమ్ ముసమ్మా. ఇన్న ఫీ జాలిక ల ఆయాతిల్ లి కౌమియ్ యతఫక్కరూన్ (42) | اَللّٰهُ يَتَوَفَّى الْاَنْفُسَ حِيْنَ مَوْتِهَا وَالَّتِيْ لَمْ تَمُتْ فِيْ مَنَامِهَا ۚ فَيُمْسِكُ الَّتِيْ قَضٰى عَلَيْهَا الْمَوْتَ وَيُرْسِلُ الْاُخْرٰٓى اِلٰٓى اَجَلٍ مُّسَمًّى ۗ اِنَّ فِيْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ يَّتَفَكَّرُوْنَ ﴿٤٢﴾ |
| 43 ఏమిటి, వారు అల్లాహ్‌ను వదలి (వేరితరులను) సిఫార్సు చేసేవారుగా చేసుకుంటున్నారా? "వారికి ఏ అధికారం లేకున్నా, తెలివి లేకపోయినా (మీరు వారిని సిఫార్సు కోసం నిలబెడతారా?)?" అని (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు. | అమిత్తఖజూ మిన్ దూనిల్లాహి షుఫఅత్. ఖుల్ అవ లౌ కానూ లా యమ్లికూన షైఅవ్ వలా యఅ్కిలూన్ (43) | اَمِ اتَّخَذُوْا مِنْ دُوْنِ اللّٰهِ شُفَعَآءَ ۗ قُلْ اَوَلَوْ كَانُوْا لَا يَمْلِكُوْنَ شَيْـًٔا وَّلَا يَعْقِلُوْنَ ﴿٤٣﴾ |
| 44 "సిఫారసు అంతా అల్లాహ్ అధీనంలోనే ఉంది. భూమ్యాకాశాల సామ్రాజ్యం ఆయనదే. కడకు మీరంతా ఆయన వైపునకే మరలించబడతారు" అని చెప్పు. | ఖుల్ లిల్లాహిష్ షఫాఅతు జమీఆ లహూ ముల్కుస్ సమావాతి వల్ అర్ద్వ్. తుమ్మ ఇలైహి తుర్జఊన్ (44) | قُلْ لِّلّٰهِ الشَّفَاعَةُ جَمِيْعًا ۗ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۗ ثُمَّ اِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٤٤﴾ |

3. అంటే – నిర్ధారిత మరణ ఘడియలు రాకుండా ఉండేవరకూ వారి ఆత్మలు వాపసు చేయబడుతూనే ఉంటాయి. కాబట్టి నిద్ర స్థితిలో ఉన్న మనిషి చిన్న మరణం పొంది మళ్లీ బ్రతుకుతాడు (మేల్కొంటాడు). (42వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 45 అల్లాహ్ ఒక్కని గురించి ప్రస్తావించినప్పుడు పరలోకాన్ని నమ్మని వారి గుండెలు అక్కసుతో ఉడికిపోతాయి. మరి అల్లాహ్ తప్ప ఇతరుల గురించి చెప్పినప్పుడు మాత్రం అవి ఆనందంతో విప్పారుతాయి. | వ ఇజా జుకిరల్లాహు వహ్‌దహుష్ మఅజ్జత్ ఖులూబు ల్లజీన లా యుఅ్‌మినూన బిల్ ఆఖిరతి వ ఇజా జుకిర ల్లజీన మిన్‌దూనిహీ ఇజాహుమ్ యస్తబ్షిరూన్ (45) | وَاِذَا ذُكِرَ اللّٰهُ وَحْدَهُ اشْمَاَزَّتْ قُلُوْبُ الَّذِيْنَ لَا يُؤْمِنُوْنَ بِالْاٰخِرَةِ ۚ وَاِذَا ذُكِرَ الَّذِيْنَ مِنْ دُوْنِهٖٓ اِذَا هُمْ يَسْتَبْشِرُوْنَ ﴿٤٥﴾ |
| 46 (ఓ ప్రవక్తా! నువ్వు ఇలా) అను: "ఓ అల్లాహ్! భూమ్యాకాశాల సృష్టికర్తా! గోచర అగోచరాలను గురించి తెలిసినవాడా! నీ దాసులు విభేదించుకుంటున్న విషయాలపై నీవు మాత్రమే తీర్పు చేస్తావు." | ఖులిల్లాహుమ్మ ఫాత్విరస్ సమావాతి వల్ అర్ద్వి ఆలిమల్ గైబి వ షహాదతి అన్‌త తహ్‌కుము బైన ఇబాదిక ఫీమా కానూ ఫీహి యఖ్‌తలిఫూన్ (46) | قُلِ اللّٰهُمَّ فَاطِرَ السَّمٰوٰتِ وَالْاَرْضِ عٰلِمَ الْغَيْبِ وَالشَّهَادَةِ اَنْتَ تَحْكُمُ بَيْنَ عِبَادِكَ فِيْ مَا كَانُوْا فِيْهِ يَخْتَلِفُوْنَ ﴿٤٦﴾ |
| 47 దుర్మార్గానికి ఒడిగట్టేవారి వద్ద భూమి యందలి సమస్తమూ ఉన్నా, దాంతోపాటు మరి అంతటి సంపద ఉన్నా ఘోర శిక్ష నుండి తప్పించుకోవటానికి ప్రళయ దినాన వారు దాన్నంతటినీ కూడా–పరిహారంగా–ఇచ్చివేస్తారు. వారు ఊహించి కూడా ఉండనిది అల్లాహ్ తరఫున వారి ముందు ప్రస్ఫుటమవుతుంది. | వలౌ అన్న లిల్లజీన జ్వలమూ మా ఫిల్ అర్ద్వి జమీఅవ్ వ మిత్స్‌లహూ మఅహూ లఫ్తదౌ బిహీ మిన్ సూఇల్ అజాబి యౌమల్ ఖియామహ్. వ బదా లహుమ్ మినల్లాహి మాలమ్ యకూనూ యహ్‌తసిబూన్ (47) | وَلَوْ اَنَّ لِلَّذِيْنَ ظَلَمُوْا مَا فِى الْاَرْضِ جَمِيْعًا وَّمِثْلَهٗ مَعَهٗ لَافْتَدَوْا بِهٖ مِنْ سُوْٓءِ الْعَذَابِ يَوْمَ الْقِيٰمَةِ ۚ وَبَدَا لَهُمْ مِّنَ اللّٰهِ مَا لَمْ يَكُوْنُوْا يَحْتَسِبُوْنَ ﴿٤٧﴾ |
| 48 వారు చేసుకున్న దురాగతాల దుష్ఫలితాలన్నీ వారికి ఎదురవుతాయి. దేని గురించి వారు వేళాకోళం చేసేవారో అదే వారిని చుట్టుముట్టుతుంది. | వ బదా లహుమ్ సయ్యిఆతు మా కసబూ వ హాఖ బిహిమ్ మా కానూ బిహీ యస్తహ్‌జి ఊన్ (48) | وَبَدَا لَهُمْ سَيِّاٰتُ مَا كَسَبُوْا وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿٤٨﴾ |
| 49 మనిషికి ఏదన్నా ఆపద వచ్చిపడినప్పుడు అతడు మమ్మల్ని (సహాయం కోసం) మొరపెట్టుకో | ఫ ఇజా మస్సల్ ఇన్‌సాన ద్వుర్రున్ దఆనా త్సుమ్మ ఇజా ఖవ్వల్‌నాహు నిఅ్‌మతమ్ | فَاِذَا مَسَّ الْاِنْسَانَ ضُرٌّ دَعَانَا ۖ ثُمَّ اِذَا خَوَّلْنٰهُ نِعْمَةً |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖురఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| సాగుతాడు. మరి మేమతనికి మా తరపునుండి ఏదైనా అనుగ్రహాన్ని ప్రసాదిస్తే "ఇది నా ప్రజ్ఞా పాటవాల మూలంగా నాకు ఇవ్వబడింద"ని అంటాడు. కాదు, వాస్తవానికి అదొక పరీక్ష. కాని వారిలో చాలామంది ఈ విషయాన్ని గ్రహించరు. | మిన్నా కాల ఇన్నమా ఊతీతు హూ అలా ఇల్మ్. బల్ హియ ఫిత్నతువ్‌ వలాకిన్న అక్‌సర హుమ్ లా యఅలమూన్ (49) | مِّنَّا ۙ قَالَ إِنَّمَآ أُوتِيتُهُۥ عَلَىٰ عِلْمٍ ۚ بَلْ هِىَ فِتْنَةٌ وَلَٰكِنَّ أَكْثَرَهُمْ لَا يَعْلَمُونَ ﴿٤٩﴾ |
| **50** వారి పూర్వీకులు కూడా అదే మాటన్నారు. కాని వారు ఆర్జించినదేదీ వారికి ఎంతమాత్రం ఉపయోగపడలేదు. | కద్ కాలహ ల్లజీన మిన్‌ కబ్‌లిహిమ్ ఫమా అగ్‌నా అన్ హుమ్ మా కానూ యక్సిబూన్ (50) | قَدْ قَالَهَا ٱلَّذِينَ مِن قَبْلِهِمْ فَمَآ أَغْنَىٰ عَنْهُم مَّا كَانُوا۟ يَكْسِبُونَ ﴿٥٠﴾ |
| **51** మరి వారి దురాగతాల దుష్ఫలితాలన్నీ వారిపైనే పడ్డాయి. ఇక వీరిలోని పాపాత్ములు చేసిన పాప కార్యాల దుష్ఫలితాలు కూడా వీరిపై వచ్చిపడతాయి. వీరు మమ్మల్ని (ఎట్టి పరిస్థితిలోనూ) అశక్తుల్ని చేయలేరు. | ఫ అస్వాబహుమ్ సయ్యిఆతు మా కసబూ వల్లజీన జ్వలమూ మిన్ హాఉలాఇ స యుస్వీబుహుమ్ సయ్యిఆతు మా కసబూ వమా హుమ్ బి ముఅ్‌జిజీన్ (51) | فَأَصَابَهُمْ سَيِّـَٔاتُ مَا كَسَبُوا۟ ۚ وَٱلَّذِينَ ظَلَمُوا۟ مِنْ هَٰٓؤُلَآءِ سَيُصِيبُهُمْ سَيِّـَٔاتُ مَا كَسَبُوا۟ ۙ وَمَا هُم بِمُعْجِزِينَ ﴿٥١﴾ |
| **52** ఏమిటి, అల్లాహ్ తాను కోరిన వారి ఉపాధిని విస్తృతపరుస్తాడనీ, పరిమితం కూడా చేయగలడని వారికి తెలియదా? విశ్వసించే జనుల కోసం ఇందులో (గొప్ప) సూచనలున్నాయి. | అవ లమ్ యఅలమూ అన్న ల్లాహ యబ్‌సుత్వుర్ రిజ్‌క లి మయ్‌ యషాఉ వ యక్‌దిర్. ఇన్న ఫీ జాలిక ల ఆయాతిల్ లి కౌమియ్‌ యుఅ్‌మినూన్ (52) | أَوَلَمْ يَعْلَمُوٓا۟ أَنَّ ٱللَّهَ يَبْسُطُ ٱلرِّزْقَ لِمَن يَشَآءُ وَيَقْدِرُ ۚ إِنَّ فِى ذَٰلِكَ لَءَايَٰتٍ لِّقَوْمٍ يُؤْمِنُونَ ﴿٥٢﴾ |
| **53** (ఓ ప్రవక్తా! నా తరపున వారికి ఇలా) చెప్పు: "తమ ఆత్మలపై అన్యాయానికి ఒడిగట్టిన ఓ నా దాసులారా! మీరు అల్లాహ్ కారుణ్యం పట్ల నిరాశ చెందకండి. నిశ్చయంగా | కుల్ యా ఇబాదియ ల్లజీన అస్‌రఫూ అలా అన్‌ఫుసిహిమ్ లా తక్‌నత్వూ మిర్ రహ్మతి ల్లాహ్. ఇన్నల్లాహ యగ్‌ఫిరు | قُلْ يَٰعِبَادِىَ ٱلَّذِينَ أَسْرَفُوا۟ عَلَىٰٓ أَنفُسِهِمْ لَا تَقْنَطُوا۟ مِن رَّحْمَةِ ٱللَّهِ ۚ إِنَّ ٱللَّهَ يَغْفِرُ ٱلذُّنُوبَ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| **ع అ** అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | **ث త్స** 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| **ذ ز జ** 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | **ظ జ్వ** నాలుకను స్ప్రూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| అల్లాహ్ పాపాలన్నింటినీ క్షమిస్తాడు. నిజంగా ఆయన అమితంగా క్షమించేవాడు, అపారంగా కరుణించేవాడు. | జ్జునూబ జమీఅ. ఇన్నహూ హువల్ గఫూరుర్ రహీమ్ (53) | جَمِيعًا ۚ إِنَّهُ هُوَ الْغَفُورُ الرَّحِيمُ ﴿٥٣﴾ |
| **54** "మీపై విపత్తు వచ్చిపడకముందే మీరు మీ ప్రభువు వైపునకు మరలండి. ఆయనకు విధేయత చూపండి. ఆ తరువాత మీకెలాంటి సహాయమూ లభించదు. | వ అనీబూ ఇలా రబ్బికుమ్ వ అస్‌లిమూ లహూ మిన్ కబ్‌లి అయ్ యత్‌తియకుముల్ అజాబు త్సుమ్మ లా తున్‌స్వరూన్ (54) | وَأَنِيبُوا إِلَىٰ رَبِّكُمْ وَأَسْلِمُوا لَهُ مِنْ قَبْلِ أَنْ يَأْتِيَكُمُ الْعَذَابُ ثُمَّ لَا تُنْصَرُونَ ﴿٥٤﴾ |
| **55** "మీకు తెలియకుండానే మీపై అకస్మాత్తుగా ఆపద వచ్చి పడకముందే, మీ ప్రభువు తరఫు నుండి మీకు పంపబడిన ఉత్తమ విషయాన్ని అనుసరించండి."[4] | వత్తబిఊ అహ్‌సన మా ఉన్‌జిల ఇలైకుమ్ మిర్‌రబ్బికుమ్ మిన్ కబ్‌లి అయ్ యత్‌తియకుముల్ అజాబు బగ్‌తతవ్ వ అన్‌తుమ్ లా తష్ ఉరూన్ (55) | وَاتَّبِعُوا أَحْسَنَ مَا أُنْزِلَ إِلَيْكُمْ مِنْ رَبِّكُمْ مِنْ قَبْلِ أَنْ يَأْتِيَكُمُ الْعَذَابُ بَغْتَةً وَأَنْتُمْ لَا تَشْعُرُونَ ﴿٥٥﴾ |
| **56** "అప్పుడు ఏ ప్రాణి అయినా, 'అయ్యో! ఏమి దురవస్థ నాది! నేను అల్లాహ్ విషయంలో లోటుచేశానే! నేను గేలి చేసేవారిలో ఉండి పోయానే!?' అని చెబుతుందేమో! (ఆ పరిస్థితి రాకూడదు సుమా!) | అన్ తకూల నఫ్సుయ్ యా హస్‌రతా అలా మా ఫర్రత్తు ఫీ జమ్‌బిల్లాహి వ ఇన్ కున్‌తు ల మిన స్సాఖిరీన్ (56) | أَنْ تَقُولَ نَفْسٌ يَا حَسْرَتَىٰ عَلَىٰ مَا فَرَّطْتُ فِي جَنْبِ اللَّهِ وَإِنْ كُنْتُ لَمِنَ السَّاخِرِينَ ﴿٥٦﴾ |
| **57** "లేదా 'అల్లాహ్ గనక నాకు సన్మార్గం చూపి ఉంటే నేను కూడా భయభక్తులు గలవారిలో చేరి ఉండే దాన్నేమో!' అని చెబుతుందేమో! | ఔ తకూల లౌ అన్నల్లాహ హదానీ ల కున్‌తు మినల్ ముత్తకీన్ (57) | أَوْ تَقُولَ لَوْ أَنَّ اللَّهَ هَدَانِي لَكُنْتُ مِنَ الْمُتَّقِينَ ﴿٥٧﴾ |
| **58** "లేదా శిక్షను చూసిన తరువాత, 'ఎలాగయినాసరే నేను తిరిగి (ప్రపంచానికి) పంపబడితే నేను సజ్జను | ఔ తకూల హీన తరల్ అజాబ లౌ అన్న లీ కర్రతన్ ఫ అకూన | أَوْ تَقُولَ حِينَ تَرَى الْعَذَابَ لَوْ أَنَّ لِي كَرَّةً فَأَكُونَ مِنَ الْمُحْسِنِينَ ﴿٥٨﴾ |

4. అంటే శిక్ష వచ్చిపడకముందే పశ్చాత్తాపం చెంది, మంచి పనులు చేసుకోండి.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| ق / ఖ | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూc...అగ్హూc... అన్నట్లు; గ్టర్ గ్హూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్ఛారణతో పవిత్ర ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| లలో చేరుతాను' అని పలుకుతుం దేమో! (మీకు ఆ దురవస్థ రాకూడ దనే ఈ విషయాలన్నీ విడమరచి చెప్పబడ్డాయి)." | మినల్ ముహ్సినీన్ (58) | |
| 59 "అదికాదు, నిశ్చయంగా నా సూచనలు నీ వద్దకు వచ్చాయి. కాని నువ్వు వాటిని ధిక్కరించావు. గర్వాతిశయంతో విర్రవీగావు. అసలు నువ్వు అవిశ్వాసులలో ఒకడవు" (అని అనబడుతుంది). | బలా కద్ జాఅత్క ఆయాతీ ఫ కజ్జబ్త బిహా వస్తక్బర్త వ కున్త మినల్ కాఫిరీన్ (59) | بَلٰى قَدْ جَآءَتْكَ اٰيٰتِىْ فَكَذَّبْتَ بِهَا وَاسْتَكْبَرْتَ وَكُنْتَ مِنَ الْكٰفِرِيْنَ﴿٥٩﴾ |
| 60 ఎవరయితే అల్లాహ్‌పై అబద్ధాలు చెప్పారో, ప్రళయ దినాన వారి ముఖాలు నల్లగా మారిపోవటాన్ని నీవు చూస్తావు. ఏమిటి, గర్వంతో విర్రవీగేవారి నివాస స్థలం నరకం కాదా? | వ యౌమల్ కియామతి తరల్లజీన కజబూ అలల్లాహి వుజూహుహుమ్ ముస్వద్దహ్. అ లైస ఫీ జహన్నమ మత్వల్ లిల్ ముతకబ్బిరీన్ (60) | وَيَوْمَ الْقِيٰمَةِ تَرَى الَّذِيْنَ كَذَبُوْا عَلَى اللّٰهِ وُجُوْهُهُمْ مُّسْوَدَّةٌ ؕ اَلَيْسَ فِىْ جَهَنَّمَ مَثْوًى لِّلْمُتَكَبِّرِيْنَ﴿٦٠﴾ |
| 61 మరెవరయితే భయభక్తులతో మెలిగారో వారిని అల్లాహ్, వారి సాఫల్యంతో సహా కాపాడుతాడు. వారిని ఏ బాధ కూడా తాకదు. వారికి ఏ దుఃఖం ఉండదు. | వ యునజ్జిల్లాహు ల్లజీన త్తకౌ బి మఫాజతిహిమ్ లా యమస్సుహుము స్సూఉ వలా హుమ్ యహ్జనూన్ (61) | وَيُنَجِّى اللّٰهُ الَّذِيْنَ اتَّقَوْا بِمَفَازَتِهِمْ ۚ لَا يَمَسُّهُمُ السُّوْٓءُ وَلَا هُمْ يَحْزَنُوْنَ﴿٦١﴾ |
| 62 అన్ని వస్తువులనూ సృష్టించిన వాడు అల్లాహ్‌యే. అన్ని వస్తువు లకూ సంరక్షకుడు కూడా ఆయనే. | అల్లాహు ఖాలికు కుల్లి షైఇవ్ వ హువ అలా కుల్లి షైఇవ్ వకీల్ (62) | اَللّٰهُ خَالِقُ كُلِّ شَىْءٍ ۚ وَّهُوَ عَلٰى كُلِّ شَىْءٍ وَّكِيْلٌ﴿٦٢﴾ |
| 63 భూమ్యాకాశాల తాళం చెవు లకు యజమాని ఆయనే. అల్లాహ్ సూచనలను తిరస్కరించినవారే (చివరకు) నష్టపోయేవారు. | లహూ మకాలీదు స్సమావాతి వల్ అర్ద్వ్. వల్లజీన కఫరూ బి ఆయాతి ల్లాహి ఉలాఇక హుముల్ ఖాసిరూన్ (63) | لَهٗ مَقَالِيْدُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَالَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ﴿٦٣﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ: 'Zoo' లోని 'Z'మాదిరి. ఆరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **64** "ఓ అజ్ఞానులారా! అల్లాహ్‌ను వదలి ఇతరులను పూజించమని మీరు నాకు చెబుతారా?" అని (ఓ ప్రవక్తా!) వారిని అడుగు. | ఖుల్ అఫ గైరల్లాహి తఅ్మురూన్నీ అఅ్బుదు అయ్యుహల్ జాహిలూన్ **(64)** | قُلْ اَفَغَيْرَ اللّٰهِ تَاْمُرُوْٓنِّيْٓ اَعْبُدُ اَيُّهَا الْجٰهِلُوْنَ ﴿٦٤﴾ |
| **65** నిశ్చయంగా నీ వద్దకు, నీ పూర్వీకులైన ప్రవక్తల వద్దకు పంపబడిన సందేశం(వహీ) ఇది: "ఒకవేళ నువ్వు గనక బహుదైవారాధనకు పాల్పడితే నువ్వు చేసుకున్నదంతా వృథా అయిపోతుంది. మరి నిశ్చయంగా నువ్వు నష్టపోయినవారిలో చేర్తావు." | వ లఖద్ ఊహియ ఇలైక వ ఇలల్ లజీన మిన్‌ ఖబ్‌లిక్. ల ఇన్ అష్‌రక్‌త ల యహ్‌బత్వన్న అమలుక వల తకూనన్న మినల్ ఖాసిరీన్ **(65)** | وَلَقَدْ اُوْحِيَ اِلَيْكَ وَاِلَى الَّذِيْنَ مِنْ قَبْلِكَ ۚ لَئِنْ اَشْرَكْتَ لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ﴿٦٥﴾ |
| **66** కాదు, నువ్వు మాత్రం (ఒక్కడైన) అల్లాహ్‌నే ఆరాధించు. కృతజ్ఞతలు తెలుపుకునే వారిలో చేరిపో. | బలిల్లాహ ఫఅ్‌బుద్ వ కుమ్ మిన ష్షాకిరీన్ **(66)** | بَلِ اللّٰهَ فَاعْبُدْ وَكُنْ مِّنَ الشّٰكِرِيْنَ ﴿٦٦﴾ |
| **67** వారసలు అల్లాహ్‌ను గౌరవించవలసిన విధంగా గౌరవించలేదు. ప్రళయ దినాన భూమి అంతా ఆయన గుప్పెట్లో ఉంటుంది. ఆకాశాలన్నీ ఆయన కుడిచేతిలో చుట్టబడి ఉంటాయి. ఆయన పవిత్రుడు. వీళ్లు కల్పించే భాగస్వామ్యాలకు అతీతుడు – ఎంతో ఉన్నతుడు. | వమా ఖదరుల్లాహ హఖ్ఖ ఖద్‌రిహీ వల్ అర్‌ద్వు జమీఅన్‌ ఖబ్‌ద్వతుహూ యౌమల్ ఖియామతి వస్సమావాతు మత్వియ్యాతుమ్‌ బియమీనిహ్. సుబ్‌హానహూ వ తఆలా అమ్మా యుష్‌రికూన్ **(67)** | وَمَا قَدَرُوا اللّٰهَ حَقَّ قَدْرِهٖ ۖ وَالْاَرْضُ جَمِيْعًا قَبْضَتُهٗ يَوْمَ الْقِيٰمَةِ وَالسَّمٰوٰتُ مَطْوِيّٰتٌۢ بِيَمِيْنِهٖ ۭ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ﴿٦٧﴾ |
| **68** మరి శంఖం ఊదబడగానే ఆకాశాలలో, భూమిలో ఉన్నవారంతా స్పృహ తప్పి పడిపోతారు – కాని అల్లాహ్ కోరినవారు మాత్రం (స్పృహ కోల్పోరు)! మళ్లీ శంఖం పూరించబడగానే వారంతా ఒక్కసారిగా లేచి చూస్తూ ఉంటారు. | వ నుఫిఖ ఫి స్సూరి ఫ స్వఇఖ మన్‌ ఫి స్సమావతి వ మన్‌ ఫిల్ అర్‌ద్వి ఇల్లా మన్‌ షాఅల్లాహ్. త్సుమ్మ నుఫిఖ ఫీహి ఉఖ్‌రా ఫ ఇజా హుమ్ ఖియాముయ్‌ యన్‌జురూన్ **(68)** | وَنُفِخَ فِي الصُّوْرِ فَصَعِقَ مَنْ فِي السَّمٰوٰتِ وَمَنْ فِي الْاَرْضِ اِلَّا مَنْ شَاۗءَ اللّٰهُ ۭ ثُمَّ نُفِخَ فِيْهِ اُخْرٰى فَاِذَا هُمْ قِيَامٌ يَّنْظُرُوْنَ ﴿٦٨﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **69** భూమి తన ప్రభువు జ్యోతితో ధగధగా మెరిసిపోతుంది. కర్మల పత్రాలు హాజరుపరచబడతాయి. ప్రవక్తలు, సాక్షులు రప్పించబడతారు. వారిమధ్య న్యాయసమ్మతంగా తీర్పు చేయబడుతుంది. వారికి అన్యాయం అనేది జరగదు. | వ అష్రకతిల్ అర్దు బి నూరి రబ్బిహా వ వుదిఅల్ కితాబు వ జీఅ బి న్నబియ్యీన వ ష్షుహదాఇ వ కుదియ బైనహుమ్ బిల్ హక్కి వ హుమ్ లా యుజ్లమూన్ (69) | وَأَشْرَقَتِ الْأَرْضُ بِنُورِ رَبِّهَا وَوُضِعَ الْكِتَابُ وَجِيءَ بِالنَّبِيِّينَ وَالشُّهَدَاءِ وَقُضِيَ بَيْنَهُمْ بِالْحَقِّ وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٦٩﴾ |
| **70** ప్రతి ప్రాణికీ – అది చేసుకున్న దాన్నిబట్టి పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ప్రజలు చేసేవన్నీ ఆయనకు బాగా తెలుసు. | వ ఉఫ్ఫియత్ కుల్లు నఫ్సిమ్ మా అమిలత్ వ హువ అఅ్లము బిమా యఫ్అలూన్ (70) | وَوُفِّيَتْ كُلُّ نَفْسٍ مَا عَمِلَتْ وَهُوَ أَعْلَمُ بِمَا يَفْعَلُونَ ﴿٧٠﴾ |
| **71** అవిశ్వాసులు గుంపులు గుంపులుగా నరకంవైపు తోలబడతారు. వారు అక్కడకు చేరుకోగానే దాని ద్వారాలు తెరువబడతాయి. "ఏమిటి? మీ ప్రభువు వాక్యాలను చదివి వినిపించే, ఈ దినం రానున్నదని మిమ్మల్ని హెచ్చరించే ప్రవక్తలు -మీలో నుంచి- ఎవరూ రాలేదా?" అని అక్కడి పర్యవేక్షకులు వారిని అడుగుతారు. దానికి వారు "ఎందుకు రాలేదు? (వచ్చారు). కాని అవిశ్వాసులపై శిక్షా ఉత్తర్వు ఖరారైపోయింది" అని చెబుతారు. | వ సీకల్లజీన కఫరూ ఇలా జహన్నమ జుమరా. హత్తా ఇజా జాఊహా ఫుతిహత్ అబ్వాబుహా వ కాల లహుమ్ ఖజనతుహా అ లమ్ యఅ్తికుమ్ రుసులుమ్ మిన్కుమ్ యత్లూన అలైకుమ్ ఆయాతి రబ్బికుమ్ వ యున్జిరూనకుమ్ లికాఅ యౌమికుమ్ హాజా కాలూ బలా వలాకిన్ హక్కత్ కలిమతుల్ అజాబి అలల్ కాఫిరీన్ (71) | وَسِيقَ الَّذِينَ كَفَرُوا إِلَىٰ جَهَنَّمَ زُمَرًا ۖ حَتَّىٰ إِذَا جَاءُوهَا فُتِحَتْ أَبْوَابُهَا وَقَالَ لَهُمْ خَزَنَتُهَا أَلَمْ يَأْتِكُمْ رُسُلٌ مِنْكُمْ يَتْلُونَ عَلَيْكُمْ آيَاتِ رَبِّكُمْ وَيُنْذِرُونَكُمْ لِقَاءَ يَوْمِكُمْ هَٰذَا ۚ قَالُوا بَلَىٰ وَلَٰكِنْ حَقَّتْ كَلِمَةُ الْعَذَابِ عَلَى الْكَافِرِينَ ﴿٧١﴾ |
| **72** "ఇక నరక ద్వారాలలో ప్రవేశించండి. మీరు శాశ్వతంగా ఉండాల్సింది అక్కడే. తలబిరుసుల నివాసస్థలం చాలా చెడ్డది" అని అనబడుతుంది. | కీలద్ఖులూ అబ్వాబ జహన్నమ ఖాలిదీన ఫీహా. ఫ బిఅ్స మస్వల్ ముతకబ్బిరీన్ (72) | قِيلَ ادْخُلُوا أَبْوَابَ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا ۖ فَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِينَ ﴿٧٢﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **73** మరెవరయితే తమ ప్రభువుకు భయపడుతూ ఉండేవారో, వారు గుంపులు గుంపులుగా స్వర్గం వైపునకు పంపబడతారు. తుదకు వారు అక్కడకు చేరుకునేటప్పటికే దాని ద్వారాలు తెరువబడి ఉంటాయి. స్వర్గ పర్యవేక్షకులు వారినుద్దేశ్యించి, "మీపై శాంతి కురియుగాక! మీరు హాయిగా ఉండండి. శాశ్వతంగా ఉండేటందుకు ఇందులో ప్రవేశించండి" అంటారు. | వ సీకల్లజీన త్తకౌ రబ్బహుమ్ ఇలల్ జన్నతి జుమరా. హత్తా ఇజా జాఊహా వ ఫుతిహత్ అబ్‌వాబుహా వ కాల లహుమ్ ఖజనతుహా సలామున్ అలైకుమ్ త్విబ్‌తుమ్ ఫద్ఖులూహా ఖాలిదీన్ (73) | وَسِيقَ الَّذِينَ اتَّقَوْا رَبَّهُمْ إِلَى الْجَنَّةِ زُمَرًا ۖ حَتَّىٰ إِذَا جَاءُوهَا وَفُتِحَتْ أَبْوَابُهَا وَقَالَ لَهُمْ خَزَنَتُهَا سَلَامٌ عَلَيْكُمْ طِبْتُمْ فَادْخُلُوهَا خَالِدِينَ ﴿٧٣﴾ |
| **74** "అల్లాహ్‌కే కృతజ్ఞతలు. ఆయన మాకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చాడు. మమ్మల్ని ఈ భూమికి వారసులుగా చేశాడు. ఇక స్వర్గంలో మేము కోరిన చోటల్లా ఉంటాము. మొత్తానికి (మంచి) కర్మలు చేసే వారికి లభించే ప్రతిఫలం ఎంత గొప్పది!" అని వారు అంటారు. | వ కాలుల్ హమ్‌దు లిల్లాహిల్లజీ స్వదకనా వఅ్‌దహూ వ ఔరత్సనల్ అర్‌ద్వ నతబవ్వఉ మినల్ జన్నతి హైత్సు నషాఉ ఫ నిఅ్‌మ అజ్‌రుల్ ఆమిలీన్ (74) | وَقَالُوا الْحَمْدُ لِلَّهِ الَّذِي صَدَقَنَا وَعْدَهُ وَأَوْرَثَنَا الْأَرْضَ نَتَبَوَّأُ مِنَ الْجَنَّةِ حَيْثُ نَشَاءُ ۖ فَنِعْمَ أَجْرُ الْعَامِلِينَ ﴿٧٤﴾ |
| **75** మరి నువ్వు, దైవదూతలు దైవ సింహాసనం చుట్టూ చేరి, తమ ప్రభువు పవిత్రతను కొనియాడటాన్ని, స్తోత్రంచేయటాన్ని చూస్తావు. వారి మధ్య న్యాయబద్ధంగా తీర్పు చేయబడుతుంది. "సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కే సర్వస్తోత్రాలు" అని అనబడుతుంది. | వ తరల్ మలాఇకత హాఫ్ఫీన మిన్ హౌలిల్ అర్షి యుసబ్బిహూన బి హమ్‌ది రబ్బిహిమ్ వ కుద్వియ బైనహుమ్ బిల్ హక్కి వ కీలల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ (75) | وَتَرَى الْمَلَائِكَةَ حَافِّينَ مِنْ حَوْلِ الْعَرْشِ يُسَبِّحُونَ بِحَمْدِ رَبِّهِمْ ۖ وَقُضِيَ بَيْنَهُمْ بِالْحَقِّ وَقِيلَ الْحَمْدُ لِلَّهِ رَبِّ الْعَالَمِينَ ﴿٧٥﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఫ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. | خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

## 40. అల్ మూ'మిన్ 40. సూరతుల్ ముఅ్మిన్ 40 سُورَةُ الْمُؤْمِنِ مَكِّيَّةٌ

| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
|---|---|---|
| **1 - 2** హా మీమ్. ఈ గ్రంథావతరణ అల్లాహ్ తరఫున జరిగింది. ఆయన మహా శక్తిమంతుడు, సర్వం తెలిసినవాడు. | హా.మీమ్ (1)<br>తన్జీలుల్ కితాబి మినల్లాహిల్ అజీజిల్ అలీమ్ (2) | حٰمٓ ① تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ الْعَلِيْمِ ② |
| **3** పాపాలను క్షమించేవాడు, పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు, కఠినంగా శిక్షించేవాడు, (అనంతంగా) అనుగ్రహించేవాడు - ఆయన తప్ప వేరే ఆరాధ్య దైవం లేడు. ఆయన వద్దకే మరలి పోవలసి ఉన్నది. | గ్ఫాఫిరి జ్జమ్బి వ కాబిలి త్తౌబి షదీదిల్ ఇకాబి జీ త్త్వేల్. లా ఇలాహ ఇల్లా హువ ఇలైహిల్ మస్వీర్(3) | غَافِرِ الذَّنْبِ وَقَابِلِ التَّوْبِ شَدِيْدِ الْعِقَابِ ۙ ذِي الطَّوْلِ ۭ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۭ اِلَيْهِ الْمَصِيْرُ ③ |
| **4** సత్యతిరస్కారులు మాత్రమే అల్లాహ్ వాక్యాల విషయంలో వాదులాడుతారు. కాబట్టి పట్టణ ప్రాంతాలలో వారి స్వైరవిహారం నిన్ను మోసపుచ్చకూడదు సుమా![1] | మా యుజాదిలు ఫీ ఆయాతి ల్లాహి ఇల్లల్లజీన కఫరూ ఫ లా యగ్రుర్క తకల్లుబుహుమ్ ఫిల్ బిలాద్ (4) | مَا يُجَادِلُ فِيْٓ اٰيٰتِ اللّٰهِ اِلَّا الَّذِيْنَ كَفَرُوْا فَلَا يَغْرُرْكَ تَقَلُّبُهُمْ فِي الْبِلَادِ ④ |
| **5** వీరికి పూర్వం నూహ్ జాతివారు, వారి తరువాత వచ్చిన వర్గాలవారు కూడా ధిక్కార వైఖరికి ఒడిగట్టారు. ప్రతి సముదాయం వారూ తమ ప్రవక్తను పట్టుకోజూశారు.[2] అస | కజ్జబత్ కబ్లహుమ్ కౌము నూహివ్ వల్ అహ్జాబు మిమ్ బఅ్దిహిమ్ వ హమ్మత్ కుల్లు ఉమ్మతిమ్ బి రసూలిహిమ్ | كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ وَّالْاَحْزَابُ مِنْۢ بَعْدِهِمْ ۠ وَهَمَّتْ كُلُّ اُمَّةٍۢ بِرَسُوْلِهِمْ |

1. వర్తకం నిమిత్తం ఈ అవిశ్వాసులు దేశదేశాలలో యథేచ్ఛగా సంచరిస్తున్నారు. వివిధ పట్టణాలలో వ్యాపార లావాదేవీలు జరిపి ఇబ్బడిముబ్బడిగా లాభాలను ఆర్జిస్తున్నారు. అంతమాత్రాన మేము వారిని విడిచిపెట్టేశామని అనుకోరాదు. వారికి కొంతగడువు ఇచ్చిన సంగతి వాస్తవమే. అయితే వారు తమ తిరస్కార వైఖరి మూలంగా అనతి కాలంలోనే దేవుని ఉచ్చులో చిక్కుబడిపోతారు. (4వ ఆయతు)
2. ప్రవక్తను కారాగారంలో వేయాలనో, లేక చంపేయాలనో వారు పథకం వేసేవారు.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ్ | అ్ ఇ్ ఈ్ ఉ్ ఊ్ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| త్యంతో సత్యాన్ని దెబ్బ తీసేందుకు పిడివాదనలు చేశారు. అందుకే నేను వాళ్ళను పట్టుకున్నాను. మరి నా తరపున ఎలా దెబ్బపడిందో(చూడు)! | లి యత్ఖుజూహు వ జాదలూ బిల్ బాత్విలి లి యుద్హిద్వూ బిహిల్ హఖ్ఖ ఫ అఖజ్తుహుమ్ ఫ కైఫ కాన ఇకాబ్ (5) | لِيَأْخُذُوهُ وَجَادَلُوا بِالْبَاطِلِ لِيُدْحِضُوا بِهِ الْحَقَّ فَأَخَذْتُهُمْ فَكَيْفَ كَانَ عِقَابِ ٥ |
| 6 ఈ విధంగా – సత్యతిరస్కారులు నరక వాసులవుతారన్న నీ ప్రభువు వాక్కు నిజమని రుజువయింది. | వ కజాలిక హఖ్ఖత్ కలిమతు రబ్బిక అల ల్లజీన కఫరూ అన్న హుమ్ అస్హాబున్నార్ (6) | وَكَذَٰلِكَ حَقَّتْ كَلِمَتُ رَبِّكَ عَلَى الَّذِينَ كَفَرُوا أَنَّهُمْ أَصْحَابُ النَّارِ ٦ |
| 7 అర్ష్ (అల్లాహ్ సింహాసనం)ను మోసేవారు, దానిచుట్టూ ఉన్నవారు (దైవదూతలు) స్తోత్ర సమేతంగా తమ ప్రభువు పవిత్రతను కొనియాడుతున్నారు. వారు ఆయన్ని విశ్వసిస్తున్నారు. విశ్వాసుల మన్నింపు కొరకు ప్రార్థిస్తూ వారు ఇలా అంటారు: "మా ప్రభూ! నీవు ప్రతి వస్తువును నీ దయానుగ్రహంతో, పరిజ్ఞానంతో ఆవరించి ఉన్నావు. కనుక పశ్చాత్తాపం చెంది, నీ మార్గాన్ని అనుసరించినవారిని నీవు క్షమించు. ఇంకా వారిని నరక శిక్ష నుంచి కూడా కాపాడు. | అల్లజీన యహ్మిలూనల్ అర్ష వ మన్ హౌలహూ యుసబ్బిహూన బి హమ్ది రబ్బిహిమ్ వ యుఅ్మినూన బిహీ వ యస్తగ్ఫిరూన లిల్లజీన ఆమనూ. రబ్బనా వసిఅ్త కుల్ల షైఇర్ రహ్మతవ్ వ ఇల్మన్ ఫగ్ఫిర్ లిల్లజీన తాబూ వత్తబఊ సబీలక వకిహిమ్ అజాబల్ జహీమ్ (7) | الَّذِينَ يَحْمِلُونَ الْعَرْشَ وَمَنْ حَوْلَهُ يُسَبِّحُونَ بِحَمْدِ رَبِّهِمْ وَيُؤْمِنُونَ بِهِ وَيَسْتَغْفِرُونَ لِلَّذِينَ آمَنُوا رَبَّنَا وَسِعْتَ كُلَّ شَيْءٍ رَّحْمَةً وَعِلْمًا فَاغْفِرْ لِلَّذِينَ تَابُوا وَاتَّبَعُوا سَبِيلَكَ وَقِهِمْ عَذَابَ الْجَحِيمِ ٧ |
| 8 "మా ప్రభూ! నువ్వు వారికి వాగ్దానం చేసివున్న శాశ్వతమైన స్వర్గవనాలలో వారికి ప్రవేశం కల్పించు. మరి వారి పితామహుల లోని, సతీమణులలోని, సంతానం లోని సజ్జనులకు కూడా (స్వర్గంలో స్థానంకల్పించు). నిశ్చయంగా నీవు సర్వసత్తాధికారివి, వివేక సంప న్నుడివి. | రబ్బనా వ అద్ఖిల్‌హుమ్ జన్నాతి అద్నినిల్లతీ వ అత్తహుమ్ వ మన్ స్వలహ మిన్ ఆబాఇహిమ్ వ అజ్వాజిహిమ్ వ జుర్రియ్యాతిహిమ్. ఇన్నక అన్‌తల్ అజీజుల్ హకీమ్ (8) | رَبَّنَا وَأَدْخِلْهُمْ جَنَّاتِ عَدْنٍ الَّتِي وَعَدتَّهُمْ وَمَن صَلَحَ مِنْ آبَائِهِمْ وَأَزْوَاجِهِمْ وَذُرِّيَّاتِهِمْ إِنَّكَ أَنتَ الْعَزِيزُ الْحَكِيمُ ٨ |

https://teluguislam.net/quran/



ح / హ్ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ అంటాము కదా! అలాగా.

خ / ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق / క — కోడిపుంజు చేసే శబ్దం 'క్కొ... కొ'

ف / ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 9 "వారిని చెడుల నుండి కూడా కాపాడు. యదార్థమేమిటంటే ఆనాడు నీవు చెడుల నుంచి కాపాడినవారిపై నీవు (అమితంగా) దయజూపినట్లే. గొప్ప సాఫల్యం అంటే అదే!" | వకిహిము స్సయ్యిఆత్. వ మన్ తకి స్సయ్యిఆతి యౌమ ఇజిన్ ఫ కద్ రహిమ్తహ్. వ జాలిక హువల్ ఫౌజుల్ అజీమ్ (9) | وَقِهِمُ السَّيِّاٰتِ ۗ وَمَنْ تَقِ السَّيِّاٰتِ يَوْمَئِذٍ فَقَدْ رَحِمْتَهٗ ۗ وَذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿٩﴾ |
| 10 తిరస్కార వైఖరిని అవలంబించినవారిని పిలిచి ఇలా అనబడుతుంది : "మీపై మీకు ఎంత కోపం వస్తుందో, అంతకంటే ఎక్కువగానే అల్లాహ్‌కు మీపై కోపం వచ్చేది- మిమ్మల్ని విశ్వాసం వైపునకు పిలిచినపుడు, మీరేమో అవిశ్వాసానికి ఒడిగట్టేవారు." | ఇన్నల్లజీన కఫరూ యునాదౌన ల మక్తుల్లాహి అక్బరు మిమ్ మక్తికుమ్ అన్ఫుసకుమ్ ఇజ్ తుద్ఔన ఇలల్ ఈమాని ఫ తక్ఫురూన్ (10) | اِنَّ الَّذِيْنَ كَفَرُوْا يُنَادَوْنَ لَمَقْتُ اللّٰهِ اَكْبَرُ مِنْ مَّقْتِكُمْ اَنْفُسَكُمْ اِذْ تُدْعَوْنَ اِلَى الْاِيْمَانِ فَتَكْفُرُوْنَ ﴿١٠﴾ |
| 11 (అప్పుడు వారు) "మా ప్రభూ! నీవు రెండుసార్లు మాకు చావుని చ్చావు. రెండుసార్లు బ్రతికించావు. ఇప్పుడు మేము మా పాపాలను ఒప్పుకుంటున్నాము. మరి ఇప్పుడు బయటపడేమార్గం ఏదన్నా ఉందా?" అని విన్నవించుకుంటారు. | కాలూ రబ్బనా అమత్తనత్నతైని వ అహ్యైతనత్నతైని ఫ'అ్తరఫ్నా బి జునూబినా ఫ హల్ ఇలా ఖురూజిమ్ మిన్ సబీల్ (11) | قَالُوْا رَبَّنَآ اَمَتَّنَا اثْنَتَيْنِ وَاَحْيَيْتَنَا اثْنَتَيْنِ فَاعْتَرَفْنَا بِذُنُوْبِنَا فَهَلْ اِلٰى خُرُوْجٍ مِّنْ سَبِيْلٍ ﴿١١﴾ |
| 12 (సమాధానంగా ఇలా అనబడుతుంది) "మీకు ఈ దుర్గతి ఎందుకు పట్టిందంటే, ఒక్కడైన అల్లాహ్‌ను గురించి ప్రస్తావించబడినపుడు మీరు త్రోసిపుచ్చేవారు. మరి అదే ఆయనకు ఎవరినయినా సహవర్తుల్ని కల్పించినపుడు (సంతోషంగా) అంగీకరించేవారు. కాబట్టి ఇప్పుడు (అంతిమ) నిర్ణయాధికారం | జాలికుమ్ బి అన్నహూ ఇజా దుఇయల్లాహు వహ్దహూ కఫర్తుమ్. వ ఇయ్ యుష్రక్ బిహీ తుఅ్మినూ. ఫల్ హుక్ము లిల్లాహిల్ అలియ్యిల్ కబీర్ (12) | ذٰلِكُمْ بِاَنَّهٗٓ اِذَا دُعِيَ اللّٰهُ وَحْدَهٗ كَفَرْتُمْ ۚ وَاِنْ يُّشْرَكْ بِهٖ تُؤْمِنُوْا ۗ فَالْحُكْمُ لِلّٰهِ الْعَلِيِّ الْكَبِيْرِ ﴿١٢﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్ఛారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| సర్వోన్నతుడు, గొప్పవాడు అయిన అల్లాహ్‌దే." | | |
| 13 ఆయనే తన సూచనలను మీకు చూపిస్తున్నాడు. మీ కోసం ఆకాశం నుంచి ఉపాధిని కురిపిస్తున్నాడు. (అల్లాహ్ వైపునకు) మరలేవారు మాత్రమే దీన్నుండి హితబోధను గ్రహిస్తారు. | హువల్లజీ యురీకుమ్ ఆయాతిహీ వ యునజ్జిలు లకుమ్ మిన స్సమాఇ రిజ్కా వమా యతజక్కరు ఇల్లా మయ్ యునీబ్ (13) | هُوَ الَّذِىۡ يُرِيۡكُمۡ اٰيٰتِهٖ وَيُنَزِّلُ لَـكُمۡ مِّنَ السَّمَآءِ رِزۡقًا ؕ وَمَا يَتَذَكَّرُ اِلَّا مَنۡ يُّنِيۡبُ ﴿۱۳﴾ |
| 14 కాబట్టి మీరు మీ ధర్మాన్ని అల్లాహ్‌కే ప్రత్యేకం చేసుకుని ఆయన్నే వేడుకుంటూ ఉండండి – అవిశ్వాసులకు అది ఎంతగా సహిం చరానిదైనా సరే! | ఫద్‌ఉల్లాహ ముఖ్‌లిస్వీన లహు ద్దీన వలౌ కరిహల్ కాఫిరూన్ (14) | فَادۡعُوا اللّٰهَ مُخۡلِصِيۡنَ لَهُ الدِّيۡنَ وَلَوۡ كَرِهَ الۡكٰفِرُوۡنَ ﴿۱۴﴾ |
| 15 ఆయన ఉన్నత శ్రేణులు కల వాడు, అర్ష్‌కు (సింహాసనానికి) అధిపతి. ఆయన తన దాసులలో తాను కోరినవారిపై తన సందేశాన్ని (వహీని) అవతరింపజేస్తాడు– సమా వేశం కానున్న ఆ దినం గురించి అతడు (ప్రవక్త) భయపెట్టడానికి! | రఫీఉ ద్దరజాతి జుల్ అర్ష్. యుల్‌కి ర్రూహ మిన్ అమ్‌రిహీ అలా మయ్ యషాఉ మిన్ ఇబాదిహీ లి యున్‌జిర యౌమ త్తలాక్ (15) | رَفِيۡعُ الدَّرَجٰتِ ذُو الۡعَرۡشِ ۚ يُلۡقِى الرُّوۡحَ مِنۡ اَمۡرِهٖ عَلٰى مَنۡ يَّشَآءُ مِنۡ عِبَادِهٖ لِيُنۡذِرَ يَوۡمَ التَّلَاقِ ۙ﴿۱۵﴾ |
| 16 ఆ రోజున అందరూ బయల్ప డతారు.[3] అప్పుడు వారి (లోగుట్టు) విషయమేదీ అల్లాహ్ నుండి దాగి ఉండదు. ఈ రోజు విశ్వసార్వ భౌమత్వం ఎవరిది? ఒక్కడైన, తిరుగు లేనివాడైన అల్లాహ్‌ది మాత్రమే. | యౌమ హుమ్ బారిజూన్. లా యఖ్ఫా అలల్లాహి మిన్‌హుమ్ షైఉ. లి మనిల్ ముల్‌కుల్ యౌమ్. లిల్లాహిల్ వాహిదిల్ కహ్హార్ (16) | يَوۡمَ هُمۡ بٰرِزُوۡنَ ۚ لَا يَخۡفٰى عَلَى اللّٰهِ مِنۡهُمۡ شَىۡءٌ ؕ لِمَنِ الۡمُلۡكُ الۡيَوۡمَ ؕ لِلّٰهِ الۡوَاحِدِ الۡقَهَّارِ ﴿۱۶﴾ |

3. అంటే వారు బ్రతికి సమాధులలో నుంచి లేచి వచ్చినప్పుడు.... (16వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **17** ఈ రోజు ప్రతి ప్రాణికీ అది సంపాదించిన దాని ప్రతిఫలం ఇవ్వబడుతుంది. ఈ రోజు (ఎవరికీ, ఎలాంటి) అన్యాయం జరగదు. నిశ్చయంగా అల్లాహ్ బహు శీఘ్రంగా లెక్క తేల్చేవాడు. | అల్ యౌమ తుజ్జా కుల్లు నఫ్సిమ్ బిమా కసబత్. లా జ్వల్మల్ యౌమ్. ఇన్నల్లాహ సరీఉల్ హిసాబ్ (17) | اَلْيَوْمَ تُجْزٰى كُلُّ نَفْسٍۭ بِمَا كَسَبَتْ ؕ لَا ظُلْمَ الْيَوْمَ ؕ اِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ⑰ |
| **18** (ఓ ప్రవక్తా!) చాలా దగ్గరలోనే ఉన్న ఆ దినం గురించి వారిని హెచ్చరించు. అప్పుడు వారి గుండెలు గొంతుల దాకా వచ్చేస్తాయి. వారంతా గమ్మున (బాధను) దిగ మ్రింగుతూ ఉంటారు. (ఆ రోజు) దుర్మార్గులను ఆదుకునే ఆప్త మిత్రుడుగానీ, మాట చెలామణీ చేసుకోగల సిఫారసు చేసేవాడుగానీ ఎవడూ ఉండడు. | వ అన్జిర్హుమ్ యౌమల్ ఆజిఫతి ఇజిల్ కులూబు లదల్ హనాజిరి కాజ్మీన్. మా లి జ్జాలిమీన మిన్ హమీమివ్ వలా షఫీఇయ్ యుత్వాత్ (18) | وَاَنْذِرْهُمْ يَوْمَ الْاٰزِفَةِ اِذِ الْقُلُوْبُ لَدَى الْحَنَاجِرِ كٰظِمِيْنَ ؕ۬ مَا لِلظّٰلِمِيْنَ مِنْ حَمِيْمٍ وَّلَا شَفِيْعٍ يُّطَاعُ ؕ⑱ |
| **19** ఆయన కళ్లల్లోని మోసాన్ని, గుండెల్లోని గుట్టును సయితం (బాగా) ఎరిగినవాడు. | యత్లము ఖాఇనతల్ అత్యుని వమా తుఖ్ఫిస్ స్సుదూర్ (19) | يَعْلَمُ خَآئِنَةَ الْاَعْيُنِ وَمَا تُخْفِى الصُّدُوْرُ ⑲ |
| **20** అల్లాహ్ ఖచ్చితంగా న్యాయంగా తీర్పు చేస్తాడు. మరి అల్లాహ్‌ను వదలి వారు ఎవరెవరిని మొరపెట్టుకునేవారో వారు ఏ విషయంలోనూ తీర్పు చేయలేరు. నిశ్చయంగా అల్లాహ్ అంతా వినేవాడు, అంతా చూసేవాడు. | వల్లాహు యక్ద్వీ బిల్ హక్కి వల్లజీన యద్ఊన మిన్ దూనిహీ లా యక్ద్వూన బి షైఇత్. ఇన్నల్లాహ హువ స్సమీఉల్ బస్వీర్ (20) | وَاللّٰهُ يَقْضِىْ بِالْحَقِّ ؕ وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ لَا يَقْضُوْنَ بِشَىْءٍ ؕ اِنَّ اللّٰهَ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ⑳ |
| **21** ఏమిటి, వారు భూమిపై సంచరించి, తమకు పూర్వం గడచిన వారికి పట్టిన గతేమిటో చూడలేదా? | అవ లమ్ యసీరూ ఫిల్ అర్ద్వి ఫ యన్జురూ కైఫ కాన ఆకిబతుల్లజీన కానూ మిన్ | اَوَلَمْ يَسِيْرُوْا فِى الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు ‘అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ’ లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ث త్స | ‘త’కు – ‘స’కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| బలపరాక్రమాల రీత్యాగానీ, భూమిపై వదలి వెళ్ళిన చిహ్నాల దృష్ట్యాగానీ వారు వీరికన్నా గట్టి వారే. మరి అల్లాహ్ వారి దురాగతాల కారణంగా వారిని పట్టుకున్నాడు. మరి అల్లాహ్‌కు వ్యతిరేకంగా వారిని ఆదుకునేవాడెవడూ లేకపోయాడు. | ఖబ్‌లిహిమ్. కానూ హుమ్ అషద్ద మిన్‌హుమ్ ఖువ్వతవ్‌ వ ఆసారన్ ఫిల్ అర్ద్వి ఫ అఖజ హుముల్లాహు బి జునూబిహిమ్ వమా కాన లహుమ్ మినల్లాహి మిన్‌ వాఖ్ (21) | الَّذِينَ كَانُوا مِن قَبْلِهِمْ ۚ كَانُوا هُمْ أَشَدَّ مِنْهُمْ قُوَّةً وَآثَارًا فِي الْأَرْضِ فَأَخَذَهُمُ اللَّهُ بِذُنُوبِهِمْ ۚ وَمَا كَانَ لَهُم مِّنَ اللَّهِ مِن وَاقٍ ﴿٢١﴾ |
| 22 వారికీ దుర్గతి పట్టటానికి కారణమేమిటంటే, వారి వద్దకు వారి ప్రవక్తలు స్పష్టమైన సూచనలను తీసుకు వచ్చేవారు. కాని వారు మాత్రం వాటిని త్రోసిపుచ్చేవారు. అందుకే అల్లాహ్ వారిని పట్టుకున్నాడు. నిస్సందేహంగా ఆయన బలాఢ్యుడు. కఠినంగా శిక్షించేవాడు. | జాలిక బి అన్నహుమ్ కానత్ తఅ్‌తీహిమ్ రుసులుహుమ్ బిల్ బయ్యినాతి ఫ కఫరూ ఫ అఖజహుముల్లాహ్. ఇన్నహూ ఖవియ్యున్‌ షదీదుల్ ఇఖాబ్ (22) | ذَٰلِكَ بِأَنَّهُمْ كَانَت تَّأْتِيهِمْ رُسُلُهُم بِالْبَيِّنَاتِ فَكَفَرُوا فَأَخَذَهُمُ اللَّهُ ۚ إِنَّهُ قَوِيٌّ شَدِيدُ الْعِقَابِ ﴿٢٢﴾ |
| 23 మేము మూసా (అలైహిస్సలాం)కు మా నిదర్శనాలను, తిరుగులేని ప్రమాణాన్ని ఇచ్చి పంపాము- | వ లఖద్ అర్‌సల్నా మూసా బి ఆయాతినా వ సుల్‌త్వానిమ్ ముబీన్ (23) | وَلَقَدْ أَرْسَلْنَا مُوسَىٰ بِآيَاتِنَا وَسُلْطَانٍ مُّبِينٍ ﴿٢٣﴾ |
| 24 ఫిరౌను, హామాను, ఖారూను వద్దకు (పంపాము). కాని వారేమో, “ఇతను మాంత్రికుడు, అబద్ధాల కోరు” అని అన్నారు. | ఇలా ఫిర్‌ఔన వ హామాన వ ఖారూన ఫ ఖాలూ సాహిరున్‌ కజ్జాబ్ (24) | إِلَىٰ فِرْعَوْنَ وَهَامَانَ وَقَارُونَ فَقَالُوا سَاحِرٌ كَذَّابٌ ﴿٢٤﴾ |
| 25 మరి అతను (మూసా) వారి వద్దకు మా తరఫు నుంచి సత్యాన్ని తీసుకుని వచ్చినప్పుడు, “అతని పంచన చేరి విశ్వసించిన వారి కొడుకులను చంపేయండి, వారి ఆడవాళ్ళను మాత్రం బ్రతక | ఫలమ్మా జాఅహుమ్ బిల్ హఖ్ఖి మిన్ ఇన్‌దినా ఖాలుఖ్‌తులూ అబ్‌నాఅ ల్లజీన ఆమనూ మఅహూ వస్‌తహ్‌యూ నిసాఅహుమ్ | فَلَمَّا جَاءَهُم بِالْحَقِّ مِنْ عِندِنَا قَالُوا اقْتُلُوا أَبْنَاءَ الَّذِينَ آمَنُوا مَعَهُ وَاسْتَحْيُوا نِسَاءَهُمْ ۚ وَمَا كَيْدُ الْكَافِرِينَ إِلَّا فِي ضَلَالٍ ﴿٢٥﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
|---|---|---|---|
| | | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూc...అగూc... అన్నట్లు; గటర్ గూc... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' — అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| నివ్వండి" అని వారు పలికారు. కాని అవిశ్వాసుల ఎత్తుగడలన్నీ భ్రష్టమైనవి. | వమా కైదుల్ కాఫిరీన ఇల్లా ఫీ ద్వలాల్ (25) | |
| **26** ఫిరౌన్ ఇలా అన్నాడు: "నన్ను వదలండి. నేను మూసాను చంపేస్తాను. అతడు తన ప్రభువును పిలుచుకోనివ్వండి. ఇతడు మీ మతాన్ని ఎక్కడ మార్చివేస్తాడో లేక రాజ్యంలో (చాలా పెద్ద) అరాచకాన్ని ఎక్కడ సృష్టిస్తాడోనని నేను భయపడుతున్నాను." | వ కాల ఫిర్ఔను జరూనీ అక్తులు మూసా వల్ యద్ఉ రబ్బహ్. ఇన్నీ అఖాఫు అయ్c యుబద్దిల దీనకుమ్ ఔ అయ్c యుజ్హిర ఫిల్ అర్ద్విల్ ఫసాద్ (26) | وَقَالَ فِرْعَوْنُ ذَرُونِيٓ أَقْتُلْ مُوسَىٰ وَلْيَدْعُ رَبَّهُۥٓ ۚ إِنِّيٓ أَخَافُ أَن يُبَدِّلَ دِينَكُمْ أَوْ أَن يُظْهِرَ فِى ٱلْأَرْضِ ٱلْفَسَادَ ﴿٢٦﴾ |
| **27** దానికి మూసా, "లెక్కల దినాన్ని విశ్వసించని ప్రతి దురహంకారి (కీడు) నుంచి రక్షణకై నేను నా ప్రభువును, మీ ప్రభువును వేడుకుంటున్నాను" అన్నాడు. | వ కాల మూసా ఇన్నీ ఉజ్తు బి రబ్బీ వ రబ్బికుమ్ మిన్c కుల్లి ముతకబ్బిరి ల్లా యుఅ్మిను బి యౌమిల్ హిసాబ్ (27) | وَقَالَ مُوسَىٰٓ إِنِّى عُذْتُ بِرَبِّى وَرَبِّكُم مِّن كُلِّ مُتَكَبِّرٍ لَّا يُؤْمِنُ بِيَوْمِ ٱلْحِسَابِ ﴿٢٧﴾ |
| **28** (అప్పటి వరకూ) తన విశ్వాసాన్ని గోప్యంగా ఉంచిన, ఫిరౌన్ వంశానికి చెందిన విశ్వాసి అయిన ఒక పురుషుడు ఇలా అన్నాడు: "ఏమిటీ, 'అల్లాహ్ నా ప్రభువు' అని అన్నంత మాత్రానికే ఒక వ్యక్తిని మీరు చంపేస్తారా? నిజానికి అతడు మీ ప్రభువు తరపు నుంచి స్పష్టమైన నిదర్శనాలను తీసుకువచ్చాడు. ఒకవేళ అతను చెప్పేది అబద్ధమైతే అతని అబద్ధం (పాపఫలం) అతని మీదే పడుతుంది. మరి అతను గనక తన వాదనలో సత్యవంతుడైతే, అతను మీకు చేసేవాగ్దానం (శిక్ష)లో | వకాల రజులుమ్ ముఅ్మినుమ్ మిన్ ఆలి ఫిర్ఔన యక్తుము ఈమానహూ అ తక్తులూన రజులన్ అయ్c యకూల రబ్బి యల్లాహు వ కద్ జాఅకుమ్ బిల్ బయ్యినాతి మిర్ రబ్బికుమ్ వ ఇయ్c యకు కాజిబన్c ఫ అలైహి కజిబుహ్. వ ఇయ్c యకు స్వాదికయ్c యుస్విబ్ కుమ్ బఅ్దు ల్లజీ యఇదు కుమ్. ఇన్నల్లాహ లా యహ్దీ | وَقَالَ رَجُلٌ مُّؤْمِنٌ مِّنْ ءَالِ فِرْعَوْنَ يَكْتُمُ إِيمَٰنَهُۥٓ أَتَقْتُلُونَ رَجُلًا أَن يَقُولَ رَبِّىَ ٱللَّهُ وَقَدْ جَآءَكُم بِٱلْبَيِّنَٰتِ مِن رَّبِّكُمْ ۖ وَإِن يَكُ كَٰذِبًا فَعَلَيْهِ كَذِبُهُۥ ۖ وَإِن يَكُ صَادِقًا يُصِبْكُم بَعْضُ ٱلَّذِى يَعِدُكُمْ ۖ إِنَّ ٱللَّهَ لَا يَهْدِى مَنْ هُوَ مُسْرِفٌ كَذَّابٌ ﴿٢٨﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్ఛరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| ఎంతో కొంత మీపై కూడా వచ్చి పడుతుంది. బరితెగించి పోయే వాడికి, అబద్ధాలకోరుకి అల్లాహ్ సన్మార్గం చూపడు. | మన్ హువ ముస్‌రిఫున్‌ కజ్జాబ్ (28) | |
| 29 "ఓ నా జాతి ప్రజలారా! ఈ రోజు మీరు అధికారంలో ఉన్నారు. భూమిపై మీ ఆధిక్యత కొనసాగుతోంది. కాని అల్లాహ్ తరఫున మనపై ఏదైనా విపత్తు వచ్చిపడితే, మనల్ని ఆదుకునే వాడెవడు?" దానికి ఫిరౌన్ ఇలా సమాధానమిచ్చాడు: "నేను చూసేదే మీకు చెబుతున్నాను. సక్రమమైన మార్గం వైపుకే మీకు దర్శకత్వం వహిస్తున్నాను." | యా ఖౌమి లకుముల్ ముల్కు ల్ యౌమ జ్వాహిరీన ఫిల్ అర్ద్వి ఫ మయ్‌ యన్‌స్వురునా మిమ్‌ బఅ్సిల్లాహి ఇన్‌ జాఅనా. ఖాల ఫిర్‌ఔను మా ఉరీకుమ్ ఇల్లా మా అరా వమా అహ్‌దీకుమ్ ఇల్లా సబీల ర్రషాద్. (29) | يٰقَوْمِ لَكُمُ الْمُلْكُ الْيَوْمَ ظٰهِرِيْنَ فِي الْاَرْضِ ۚ فَمَنْ يَّنْصُرُنَا مِنْۢ بَاْسِ اللّٰهِ اِنْ جَآءَنَا ۭ قَالَ فِرْعَوْنُ مَآ اُرِيْكُمْ اِلَّا مَآ اَرٰى وَمَآ اَهْدِيْكُمْ اِلَّا سَبِيْلَ الرَّشَادِ ﴿٢٩﴾ |
| 30 అప్పుడు ఆ విశ్వాసి ఇలా అన్నాడు: "ఓ నా జాతివారలారా! ఇతర సముదాయాలపై వచ్చిన(గడ్డు) దినం మీపై కూడా వస్తుందేమోనని నాకు భయంగా ఉంది. | వ ఖాలల్లజీ ఆమన యా ఖౌమి ఇన్నీ అఖాఫు అలైకుమ్ మిత్స్‌ల యౌమిల్ అహ్‌జాబ్ (30) | وَقَالَ الَّذِيْٓ اٰمَنَ يٰقَوْمِ اِنِّيْٓ اَخَافُ عَلَيْكُمْ مِّثْلَ يَوْمِ الْاَحْزَابِ ﴿٣٠﴾ |
| 31"ఉదాహరణకు నూహ్, ఆద్, సమూద్ జాతుల వారికి, ఆ తరువాత వచ్చినవారికి (పట్టిన దుర్గతే మీకూ పట్టవచ్చు). తన దాసులకు అన్యాయం చేయాలన్నది అల్లాహ్ అభిమతం ఎంతమాత్రం కాదు. | మిత్స్‌ల దఅ్బి ఖౌమి నూహివ్‌ వ ఆదివ్‌ వ త్సమూద వల్లజీన మిమ్‌ బఅ్దిహిమ్. వమల్లాహు యురీదు జ్వుల్‌మల్ లిల్ ఇబాద్ (31) | مِثْلَ دَاْبِ قَوْمِ نُوْحٍ وَّعَادٍ وَّثَمُوْدَ وَالَّذِيْنَ مِنْۢ بَعْدِهِمْ ۭ وَمَا اللّٰهُ يُرِيْدُ ظُلْمًا لِّلْعِبَادِ ﴿٣١﴾ |
| 32 "మరి ఓ నా జాతివారలారా! కేకలేసి పిలిచే రోజు[4] మీకు దాపురిస్తుందన్న భయం కూడా నాకుంది. | వ యా ఖౌమి ఇన్నీ అఖాఫు అలైకుమ్ యౌమ త్తనాద్ (32) | وَيٰقَوْمِ اِنِّيْٓ اَخَافُ عَلَيْكُمْ يَوْمَ التَّنَادِ ﴿٣٢﴾ |

4. ప్రళయం నాడు ఒండొకరిని కేకలేసి పిలుస్తుంటారు. స్వర్గవాసులు నరకవాసుల్ని, నరకవాసులు స్వర్గవాసుల్ని పిలుస్తుంటారు (అల్ ఆరాఫ్ – 48, 49).

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల. గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **33** "ఆ రోజు మీరు వెన్ను చూపి తిరిగిపోతారు. మిమ్మల్ని అల్లాహ్ (పట్టు) నుండి కాపాడేవాడెవడూ ఉండడు. అల్లాహ్ మార్గభ్రష్టతకు గురిచేసినవారికి సన్మార్గం చూపే వాడెవడూ ఉండడు. | యౌమ తువల్లూన ముద్బిరీన్. మా లకుమ్ మినల్లాహి మిన్ ఆస్విమ్. వ మయ్ యుద్వ్లిలిల్లాహు ఫమా లహూ మిన్ హాద్ (33) | يَوْمَ تُوَلُّونَ مُدْبِرِينَ مَا لَكُم مِّنَ اللَّهِ مِنْ عَاصِمٍ وَمَن يُضْلِلِ اللَّهُ فَمَا لَهُ مِنْ هَادٍ ﴿٣٣﴾ |
| **34** "లోగడ యూసుఫ్ (అలైహిస్సలాం) కూడా మీ వద్దకు స్పష్టమైన ప్రమాణాలను తీసుకువచ్చాడు. అయినప్పటికీ ఆయన తెచ్చిన విషయాలపై మీరు అనుమానంతోనే ఉన్నారు. చివరకు ఆయన మరణించినపుడు, 'ఈయన తరువాత అల్లాహ్ ఇంకా ఏ ప్రవక్తనూ పంపబోడు' అని మీరు చెప్పుకోసాగారు. ఈ విధంగా అల్లాహ్ హద్దుమీరే వారినీ, సందేహాలతో బతికేవారిని అపమార్గానికి లోనుచేస్తాడు. | వ లకద్ జా అకుమ్ యూసుఫు మిన్ కబ్లు బిల్ బయ్యినాతి ఫమా జిల్తుమ్ ఫీ షక్కిమ్ మిమ్మా జాఅకుమ్ బిహీ హత్తా ఇజా హలక కుల్తుమ్ లయ్ యబ్అత్సల్లాహు మిమ్ బఅ్దిహీ రసూలా. కజాలిక యుద్విల్లుల్లాహు మన్ హువ ముస్రిఫుమ్ ముర్తాబ్ (34) | وَلَقَدْ جَاءَكُمْ يُوسُفُ مِن قَبْلُ بِالْبَيِّنَاتِ فَمَا زِلْتُمْ فِي شَكٍّ مِّمَّا جَاءَكُم بِهِ حَتَّىٰ إِذَا هَلَكَ قُلْتُمْ لَن يَبْعَثَ اللَّهُ مِن بَعْدِهِ رَسُولًا كَذَٰلِكَ يُضِلُّ اللَّهُ مَنْ هُوَ مُسْرِفٌ مُّرْتَابٌ ﴿٣٤﴾ |
| **35** "(ఎందుకంటే) వారు తమ వద్దకు వచ్చిన ఏ ప్రమాణమూ లేకుండానే, అల్లాహ్ నిదర్శనాల విషయంలో (మొండిగా) వాదిస్తారు. ఈ పోకడ అల్లాహ్ వద్ద, విశ్వాసుల వద్ద కూడా ఎంతో అయిష్టకరమైనది. ఈ విధంగా గర్విష్టి, క్రూరుడైన ప్రతి వ్యక్తి హృదయంపై అల్లాహ్ ముద్ర వేసేస్తాడు." | అల్లజీన యుజాదిలూన ఫీ ఆయాతిల్లాహి బి గైరి సుల్త్వానిన్ అతాహుమ్. కబుర మక్తన్ ఇన్దల్లాహి వ ఇన్దల్లజీన ఆమనూ. కజాలిక యత్బవుల్లాహు అలా కుల్లి కల్బి ముతకబ్బిరిన్ జబ్బార్ (35) | الَّذِينَ يُجَادِلُونَ فِي آيَاتِ اللَّهِ بِغَيْرِ سُلْطَانٍ أَتَاهُمْ كَبُرَ مَقْتًا عِندَ اللَّهِ وَعِندَ الَّذِينَ آمَنُوا كَذَٰلِكَ يَطْبَعُ اللَّهُ عَلَىٰ كُلِّ قَلْبِ مُتَكَبِّرٍ جَبَّارٍ ﴿٣٥﴾ |
| **36** ఫిరౌన్ ఇలా అన్నాడు: "ఓ హామాన్! నా కోసం ఒక ఎత్తయిన | వ కాల ఫిర్ఔను యా హామాను బ్ని లీ స్వర్హల్ లఅల్లీ | وَقَالَ فِرْعَوْنُ يَا هَامَانُ ابْنِ لِي |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ — అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స — 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె — 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ జ్వ — నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై వీడినా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| కట్టడాన్ని నిర్మించు. బహుశా నేను ఆ మార్గాలపైకి పోతానేమో– | అబ్లుగుల్ అస్బాబ్ (36) | صَرْحًا لَّعَلِّيٓ أَبْلُغُ الْأَسْبَابَ ۝٣٦ |
| 37 "ఆ గగన మార్గాలలోకి పోయి, మూసా ఆరాధిస్తున్న దేవుణ్ణి తొంగి చూస్తాను. ఖచ్చితంగా ఇతను (మూసా) అబద్ధాల కోరని నా అనుమానం." ఈ విధంగా ఫిరౌన్ దురాగతాలు అతనికి అందమైనవిగా చూపబడ్డాయి.[5] అతడు సన్మార్గం నుంచి ఆపి వేయబడ్డాడు. ఫిరౌన్ పన్నిన పన్నాగాలన్నీ (అతని) వినాశానికే దోహదపడ్డాయి. | అస్బాబస్సమావాతి ఫ అత్త్వలిఅ ఇలా ఇలాహి మూసా వ ఇన్నీ ల అజ్వున్నుహూ కాజిబా. వ కజాలిక జుయ్యిన లి ఫిర్ఔన సూఉ అమలిహీ వ స్వుద్ద అని స్సబీల్. వమా కైదు ఫిర్ఔన ఇల్లా ఫీ తబాబ్ (37) | أَسْبَابَ السَّمَٰوَٰتِ فَأَطَّلِعَ إِلَىٰٓ إِلَٰهِ مُوسَىٰ وَإِنِّي لَأَظُنُّهُۥ كَٰذِبًا ۚ وَكَذَٰلِكَ زُيِّنَ لِفِرْعَوْنَ سُوٓءُ عَمَلِهِۦ وَصُدَّ عَنِ السَّبِيلِ ۚ وَمَا كَيْدُ فِرْعَوْنَ إِلَّا فِي تَبَابٍ ۝٣٧ |
| 38 విశ్వసించిన ఆ వ్యక్తే ఇంకా ఇలా అన్నాడు: "ఓ నా జాతి (ప్రజలారా)! మీరు (అందరూ) నన్ను అనుసరించండి. నేను మిమ్మల్ని మంచి మార్గం వైపుకు దర్శకత్వం వహిస్తాను. | వ ఖాలల్లజీ ఆమన యా ఖౌమి త్తబిఊని అహ్దికుమ్ సబీలర్ రషాద్ (38) | وَقَالَ الَّذِيٓ ءَامَنَ يَٰقَوْمِ اتَّبِعُونِ أَهْدِكُمْ سَبِيلَ الرَّشَادِ ۝٣٨ |
| 39 "ఓ నా జాతి (వారలారా!) ఈ ప్రాపంచిక జీవిత సౌఖ్యాలు తాత్కాలికమైనవి. పరలోకమే శాశ్వతంగా ఉండే నిలయం. | యా ఖౌమి ఇన్నమా హాజిహిల్ హయాతు ద్దున్యా మతాఉవ్ వ ఇన్నల్ ఆఖిరత హియ దారుల్ ఖరార్ (39) | يَٰقَوْمِ إِنَّمَا هَٰذِهِ الْحَيَوٰةُ الدُّنْيَا مَتَٰعٌ وَإِنَّ الْءَاخِرَةَ هِيَ دَارُ الْقَرَارِ ۝٣٩ |
| 40 "ఎవడయినా పాపానికి పాల్పడితే దానికి సరిసమానమైన (పాప) ఫలమే అతనికి లభిస్తుంది. మరెవడయినా పుణ్యకార్యం చేస్తే – అతడు పురుషుడైనా, స్త్రీ అయినా–అతడు | మన్ అమిల సయ్యిఅతన్ ఫలా యుజ్జా ఇల్లా మిత్స్లహా. వ మన్ అమిల స్వాలిహమ్ మిన్ జకరిన్ ఔ ఉన్ త్సా వ హువ ముఅ్మినున్ ఫ ఉలాఇక యద్ ఖులూనల్ జన్నత | مَنْ عَمِلَ سَيِّئَةً فَلَا يُجْزَىٰٓ إِلَّا مِثْلَهَا ۖ وَمَنْ عَمِلَ صَٰلِحًا مِّن ذَكَرٍ أَوْ أُنثَىٰ وَهُوَ مُؤْمِنٌ فَأُولَٰٓئِكَ |

5. ఈ విధంగా షైతాన్ అతన్ని (ఫిరౌనును) అపమార్గానికి గురిచేశాడు. అతను చేసే దుష్కార్యాలన్నీ అతని కంటికి మంచి పనులుగా కానరాసాగాయి. (37వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ్ఞ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ఞా అంటాము కదా! అలాగా. | خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఢ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| గనక విశ్వాసి అయివుంటే - అలాంటి వారంతా స్వర్గంలో ప్రవేశిస్తారు. వారక్కడ లెక్క లేనంత ఉపాధిని పొందుతారు. | యుర్జకూన ఫీహా బి గైరి హిసాబ్ (40) | يَدْخُلُونَ الْجَنَّةَ يُرْزَقُونَ فِيهَا بِغَيْرِ حِسَابٍ ۝٤٠ |
| 41 "ఓ నా జాతి (జనులారా)! నేను మిమ్మల్ని మోక్షం వైపునకు పిలుస్తుంటే, మీరు నన్ను నరకాగ్ని వైపునకు పిలుస్తారేమిటి? | వ యా కౌమి మాలీ అద్ఊకుమ్ ఇల న్నజాతి వ తద్ఊననీ ఇల న్నార్ (41) | وَيٰقَوْمِ مَا لِيٓ اَدْعُوكُمْ اِلَى النَّجٰوةِ وَتَدْعُونَنِيٓ اِلَى النَّارِ ۝٤١ |
| 42 "నేను అల్లాహ్‌ను తిరస్కరించాలనీ, నేనెరుగని వాటిని ఆయనకు సహవర్తులుగా నిలబెట్టాలని మీరు నన్ను ఆహ్వానిస్తుంటే, నేను మాత్రం మిమ్మల్ని అసాధారణ శక్తిశాలి, క్షమాశీలి (అయిన అల్లాహ్) వైపునకు ఆహ్వానిస్తున్నాను. | తద్ఊననీ లి అక్ఫుర బిల్లాహి వ ఉష్రిక బిహీ మా లైస లీ బిహీ ఇల్‌ముఁవ్ వ అన అద్ఊకుమ్ ఇలల్ అజీజిల్ గఫ్ఫార్ (42) | تَدْعُونَنِي لِاَكْفُرَ بِاللّٰهِ وَاُشْرِكَ بِهٖ مَا لَيْسَ لِي بِهٖ عِلْمٌ ۡ وَّاَنَا اَدْعُوكُمْ اِلَى الْعَزِيزِ الْغَفَّارِ ۝٤٢ |
| 43 "మీరు నన్ను ఎవరి వైపునకు పిలుస్తున్నారో వారు ఇహలోకంలోగానీ, పరలోకంలోగానీ పిలువటానికి అసలు యోగ్యులు కారన్న విషయంలో సందేహానికి ఆస్కారమే లేదు. మరి మనమంతా మరలిపోవలసింది అల్లాహ్ వద్దకే (అన్నది కూడా నిర్వివాదాంశమే). మరి బరితెగించి పోయేవారే నరక వాసులవుతారు (అనేదికూడా ముమ్మాటికీ నిజం). | లా జరమ అన్నమా తద్ఊననీ ఇలైహి లైస లహూ దఅ్వతుఁన్ ఫి ద్దున్యా వలా ఫిల్ అఖిరతి వ అన్న మరద్దనా ఇలల్లాహి వ అన్నల్ ముస్రిఫీన హుమ్ అస్హాబున్నార్ (43) | لَا جَرَمَ اَنَّمَا تَدْعُونَنِيٓ اِلَيْهِ لَيْسَ لَهٗ دَعْوَةٌ فِي الدُّنْيَا وَلَا فِي الْاٰخِرَةِ وَاَنَّ مَرَدَّنَآ اِلَى اللّٰهِ وَاَنَّ الْمُسْرِفِينَ هُمْ اَصْحٰبُ النَّارِ ۝٤٣ |
| 44 "మున్ముందు మీరు నేను చెప్పిన మాటల్ని జ్ఞాపకం చేసుకుంటారు. నేను మటుకు నా వ్యవ | ఫస తజ్కురూన మా అకూలు లకుమ్. వ ఉఫవ్విద్వు అమ్రీ | فَسَتَذْكُرُونَ مَآ اَقُولُ لَكُمْ ۚ وَاُفَوِّضُ اَمْرِيٓ اِلَى اللّٰهِ ۚ اِنَّ اللّٰهَ |

https://teluguislam.net/quran/



ع / అ – అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز / జె – 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث / త్స – 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ / జ్వ – నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| హారాన్ని అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను. నిశ్చయంగా అల్లాహ్ తన దాసులందరినీ చూస్తూనే ఉన్నాడు." | ఇలల్లాహ్. ఇన్నల్లాహ బస్వీరుమ్ బిల్ ఇబాద్ (44) | بَصِيْرٌۢ بِالْعِبَادِ ۝٤٤ |
| **45** ఎట్టకేలకు అల్లాహ్ అతన్ని, వారు పన్నిన దుష్టపన్నాగాల కీడు నుంచి రక్షించాడు. కాగా; ఫిరౌనీయులపై బహు చెడ్డ విపత్తు విరుచుకుపడింది. | ఫ వఖాహుల్లాహు సయ్యిఆతి మా మకరూ వ హాఖ బి ఆలి ఫిర్ఔన సూఉల్ అజాబ్ (45) | فَوَقٰىهُ اللّٰهُ سَيِّاٰتِ مَا مَكَرُوْا وَحَاقَ بِاٰلِ فِرْعَوْنَ سُوْٓءُ الْعَذَابِ ۝٤٥ |
| **46** (ఇదిగో) అగ్ని– దాని ఎదుట వారు ప్రతి ఉదయం, సాయంత్రం రప్పించబడుతుంటారు.[6] మరి ప్రళయం సంభవించిననాడు, "ఫిరౌను జనులను దుర్భరమైన శిక్షలో పడవేయండి" (అని సెలవీయబడుతుంది). | అన్నారు యుఅ్రదూన అలైహా గుదువ్వవ్ వ అషియ్యా. వ యౌమ తఖూము స్సాఅహ్. అద్‌ఖిలూ ఆల ఫిర్ఔన అషద్దల్ అజాబ్ (46) | اَلنَّارُ يُعْرَضُوْنَ عَلَيْهَا غُدُوًّا وَّعَشِيًّا ۚ وَيَوْمَ تَقُوْمُ السَّاعَةُ ۗ اَدْخِلُوْٓا اٰلَ فِرْعَوْنَ اَشَدَّ الْعَذَابِ ۝٤٦ |
| **47** మరి వారు నరకాగ్నిలో (కాలుతూ) పరస్పరం వాదోపవాదాలు మొదలెట్టినప్పుడు బలహీనులు, గర్విష్ఠులనుద్దేశించి, "మేము మీకు తాబేదార్లుగా ఉన్నాం కదా! మరి మీరిప్పుడు ఈ అగ్నిలో ఏ కొంత భాగాన్నయినా మా నుండి తొలగించగలరా?!" అని అంటారు. | వ ఇజ్ యతహాజ్జూన ఫిన్నారి ఫ యఖూలు ద్దుఅఫాఉ లిల్లజీన స్తక్‌బరూ ఇన్నా కున్నా లకుమ్ తబఅన్ ఫ హల్ అన్‌తుమ్ ముగ్‌నూన అన్నా నస్వీబమ్ మిన న్నార్ (47) | وَاِذْ يَتَحَآجُّوْنَ فِى النَّارِ فَيَقُوْلُ الضُّعَفٰٓؤُا لِلَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا كُنَّا لَكُمْ تَبَعًا فَهَلْ اَنْتُمْ مُّغْنُوْنَ عَنَّا نَصِيْبًا مِّنَ النَّارِ ۝٤٧ |
| **48** దానికి ఆ గర్విష్ఠులు "మనమంతా ఈ అగ్నిలో ఉన్నాం కదా! అల్లాహ్ తన దాసుల మధ్య తీర్పు చేసేశాడు" అని సమాధానమిస్తారు. | ఖాల ల్లజీనస్తక్‌బరూ ఇన్నా కుల్లున్ ఫీహా ఇన్నల్లాహ కద్ హకమ బైనల్ ఇబాద్ (48) | قَالَ الَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا كُلٌّ فِيْهَآ ۙ اِنَّ اللّٰهَ قَدْ حَكَمَ بَيْنَ الْعِبَادِ ۝٤٨ |

6. అంటే బర్జఖ్ అవస్థలో–సమాధిలో–వారు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అగ్ని ముందు హాజరుపరచబడతారు. దీనిద్వారా సమాధి యాతన నిజమని రూఢీ అవుతోంది. (46వ ఆయతు)

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఢ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూఁ...అగ్గూఁ... అన్నట్లు; గటర్ గ్గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **49** మరి నరకవాసులంతా కలసి, "(కనీసం) ఒక్కరోజు శిక్షనైనా కాస్త తగ్గించమని మీ ప్రభువును కోరండి" అని నరక పాలకులతో అంటారు. | వ కాల ల్లజీన ఫిన్నారి లి ఖజనతి జహన్నమద్ఉ రబ్బకుమ్ యుఖఫ్ఫిఫ్ అన్నా యౌమమ్ మినల్ అజాబ్(49) | وَقَالَ الَّذِيْنَ فِي النَّارِ لِخَزَنَةِ جَهَنَّمَ ادْعُوْا رَبَّكُمْ يُخَفِّفْ عَنَّا يَوْمًا مِّنَ الْعَذَابِ ﴿٤٩﴾ |
| **50** దానికి వారు, "ఎందుకు, మీ ప్రవక్తలు స్పష్టమైన నిదర్శనాలు తీసుకుని మీ వద్దకు రాలేదా?!" అని అడుగుతారు. "ఎందుకు రాలేదు? (వచ్చిన సంగతి నిజమే)" అని నరక వాసులు అంటారు. "మరైతే మీరే విజ్ఞప్తి చేసుకోండి" అని నరక పాలకులు చెబుతారు. (కాని) అవిశ్వాసుల విజ్ఞాపనలు నిరర్థకం తప్ప మరేమీ కావు. | కాలూ అవ లమ్ తకు తత్తీకుమ్ రుసులుకుమ్ బిల్ బయ్యినాత్. కాలూ బలా. కాలూ ఫద్ఉ వమా దుఆఉల్ కాఫిరీన ఇల్లా ఫీ ద్వలాల్ (50) | قَالُوْٓا اَوَلَمْ تَكُ تَاْتِيْكُمْ رُسُلُكُمْ بِالْبَيِّنٰتِ ۭ قَالُوْا بَلٰى ۭ قَالُوْا فَادْعُوْا ۚ وَمَا دُعٰۗؤُا الْكٰفِرِيْنَ اِلَّا فِيْ ضَلٰلٍ ﴿٥٠﴾ |
| **51** నిశ్చయంగా మేము మా ప్రవక్తలకు, విశ్వాసులకు ప్రాపంచిక జీవితంలోనూ సహాయపడతాము, సాక్ష్యాలిచ్చేవారు నిలబడే రోజున[7] కూడా (సహాయం చేస్తాము). | ఇన్నా ల నన్(స్సురు రుసులనా వల్లజీన ఆమనూ ఫిల్ హయాతి ద్దున్యా వ యౌమ యకూముల్ అష్హాద్ (51) | اِنَّا لَنَنْصُرُ رُسُلَنَا وَالَّذِيْنَ اٰمَنُوْا فِي الْحَيٰوةِ الدُّنْيَا وَيَوْمَ يَقُوْمُ الْاَشْهَادُ ﴿٥١﴾ |
| **52** ఆ రోజు దుర్మార్గులకు వారి సంజాయిషీ ఎంతమాత్రం ఉపయోగపడదు. వారిపై శాపం పడుతుంది. మరి వారి కోసం బహుచెడ్డ నివాసం ఉంటుంది. | యౌమ లా యన్ఫఉ జ్జాలిమీన మఅ్జిరతుహుమ్ వలహుముల్ లఅ్నతు వలహుమ్ సూఉద్దార్ (52) | يَوْمَ لَا يَنْفَعُ الظّٰلِمِيْنَ مَعْذِرَتُهُمْ وَلَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوْۗءُ الدَّارِ ﴿٥٢﴾ |
| **53** మరి మేము మూసాకు మార్గదర్శిని ప్రసాదించాము. ఇస్రాయీల్ సంతతిని ఆ గ్రంథానికి వారసులుగా చేశాము.[8] | వ లకద్ ఆతైనా మూసల్ హుదా వ ఔరత్నా బనీ ఇస్రాఈలల్ కితాబ్ (53) | وَلَقَدْ اٰتَيْنَا مُوْسَى الْهُدٰى وَاَوْرَثْنَا بَنِيْٓ اِسْرَاۗءِيْلَ الْكِتٰبَ ﴿٥٣﴾ |

7. ప్రళయదినాన దైవదూతలు దైవప్రవక్తల కార్యనిర్వహణ గురించి సాక్ష్యమిస్తారు. లేదా దైవప్రవక్తలు మరియు దైవదూతలు కలిసి తమ పని తీరు గురించి సాక్ష్యమిస్తారు. ప్రళయదినాన్ని సాక్షులు నిలబడే రోజుగా పేర్కొనటం జరిగింది.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **54** బుద్ధి జీవులకు అది మార్గదర్శి నిగా, హితబోధినిగా ఉండేది. | హుదవ్ వ జిక్రా లి ఉలిల్ అల్‌బాబ్ (54) | هُدًى وَّذِكْرٰى لِاُولِى الْاَلْبَابِ ﴿٥٤﴾ |
| **55** కనుక (ఓ ప్రవక్తా!) సహనం వహించు. నిస్సందేహంగా అల్లాహ్ వాగ్దానం నిజమైనది. నువ్వు నీ పొరపాట్ల[9] క్షమాపణకై వేడుకుంటూ ఉండు. సాయం సమయంలోనూ, ప్రభాత సమయంలోనూ నీ ప్రభువు పవిత్రతను కొనియాడుతూ, స్తోత్రం చేస్తూ ఉండు. | ఫస్బిర్ ఇన్న వ అ్‌దల్లాహి హక్కువ్ వస్‌తగ్‌ఫిర్ లి జమ్బిక వ సబ్బిహ్ బి హమ్‌ది రబ్బిక బిల్ అషియ్యి వల్ ఇబ్‌కార్ (55) | فَاصْبِرْ اِنَّ وَعْدَ اللّٰهِ حَقٌّ وَّاسْتَغْفِرْ لِذَنْۢبِكَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ بِالْعَشِيِّ وَالْاِبْكَارِ ﴿٥٥﴾ |
| **56** ఎవరయితే తమవద్దకు వచ్చిన ప్రమాణమేదీ లేకుండానే అల్లాహ్ ఆయతుల విషయంలో గొడవపడుతున్నారో, వారి ఆంతర్యాలలో గర్వం తప్ప మరేమీ లేదు. వారు ఎలాగూ దానిని (తమ లక్ష్యాన్ని) చేరుకోలేరు. కనుక నువ్వు మాత్రం అల్లాహ్ శరణు వేడుతూ ఉండు. నిశ్చయంగా ఆయన అంతా వినేవాడు, అన్నింటినీ చూసేవాడు. | ఇన్నల్లజీన యుజాదిలూన ఫీ ఆయాతిల్లాహి బి గైరి సుల్‌త్వానిన్ అతాహుమ్ ఇన్ ఫీ స్సుదూరిహిమ్ ఇల్లా కిబ్‌రుమ్ మా హుమ్ బి బాలిగీహ్. ఫస్‌తఇజ్ బిల్లాహ్. ఇన్నహూ హువస్ సమీఉల్ బసీర్ (56) | اِنَّ الَّذِيْنَ يُجَادِلُوْنَ فِيْٓ اٰيٰتِ اللّٰهِ بِغَيْرِ سُلْطٰنٍ اَتٰىهُمْ ۙ اِنْ فِيْ صُدُوْرِهِمْ اِلَّا كِبْرٌ مَّا هُمْ بِبَالِغِيْهِ ۚ فَاسْتَعِذْ بِاللّٰهِ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ﴿٥٦﴾ |
| **57** నిశ్చయంగా భూమ్యాకాశాల సృష్టి మానవ సృష్టికన్నా గొప్ప విషయం. కాని చాలామంది దీన్ని తెలుసుకోరు. | ల ఖల్‌కు స్సమావాతి వల్ అర్‌ద్వి అక్‌బరు మిన్ ఖల్‌కి న్నాసి వలాకిన్న అక్‌త్సర న్నాసి లా యఅ్‌లమూన్ (57) | لَخَلْقُ السَّمٰوٰتِ وَالْاَرْضِ اَكْبَرُ مِنْ خَلْقِ النَّاسِ وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُوْنَ ﴿٥٧﴾ |

8. మూసా (అలైహిస్సలాం) తదనంతరం కూడా తౌరాతు గ్రంథం మిగిలి ఉంది. బనీ ఇస్రాయీల్‌లో అనేక తరాల వారు – ఒకరి తరువాత మరొకరు – దానికి వారసులుగా చెలామణీ అయ్యారు. లేదా ఇక్కడ 'గ్రంథం' అంటే ఇస్రాయీల్ వంశీయుల్లో ప్రవక్తల ద్వారా అందజేయబడిన అన్ని గ్రంథాలు అని భావం.
9. ఇక్కడ 'పొరపాట్లు' అంటే మానవ సహజమైన దౌర్బల్యం వల్ల జరిగే చిన్నపాటి పొరపాట్లు, మరుపువల్ల జరిగే లోపాలు అని భావం. (55వ ఆయతు)

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح ఫ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా. | ఖ్ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొా' — అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గ్టర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **58** గుడ్డివాడు – చూపున్నవాడు సమానులుకారు. అలాగే విశ్వసించి, మంచి పనులు చేసేవారు – పాపాత్ములు (సమానులు కాజాలరు). కాని మీరు హితబోధను గ్రహించేది (చాలా) తక్కువ. | వమా యస్తవిల్ అఅ్మా వల్ బసీర్. వల్లజీన ఆమనూ వ అమిలు స్సాలిహాతి వలల్ ముసీఉ. కలీలమ్ మా తతజక్క రూన్ (58) | وَمَا يَسْتَوِي الْأَعْمَىٰ وَالْبَصِيرُ وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَلَا الْمُسِيءُ ۚ قَلِيلًا مَّا تَتَذَكَّرُونَ ﴿٥٨﴾ |
| **59** ప్రళయం (రావటం) తథ్యం. అందులో సందేహానికి తావే లేదు. కాని చాలామంది దీన్ని విశ్వసించరు (అది వేరే విషయం). | ఇన్నస్సాఅత ల ఆతియతుల్ లా రైబ ఫీహా వలాకిన్న అక్సరన్నాసి లా యుఅ్మినూన్ (59) | إِنَّ السَّاعَةَ لَآتِيَةٌ لَّا رَيْبَ فِيهَا وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يُؤْمِنُونَ ﴿٥٩﴾ |
| **60** మరి మీ ప్రభువు ఏమంటున్నాడంటే, "మీరు నన్నే ప్రార్థించండి. నేను మీ ప్రార్థనలను ఆమోదిస్తాను. నా దాస్యం పట్ల గర్వాహంకారం ప్రదర్శించేవారు త్వరలోనే అవమానితులై నరకంలో ప్రవేశించటం తథ్యం." | వ కాల రబ్బుకుము ద్ఊనీ అస్తజిబ్ లకుమ్. ఇన్నల్లజీన యస్తక్బిరూన అన్ ఇబాదతీ స యద్ఖులూన జహన్నమ దాఖిరీన్ (60) | وَقَالَ رَبُّكُمُ ادْعُونِي أَسْتَجِبْ لَكُمْ ۚ إِنَّ الَّذِينَ يَسْتَكْبِرُونَ عَنْ عِبَادَتِي سَيَدْخُلُونَ جَهَنَّمَ دَاخِرِينَ ﴿٦٠﴾ |
| **61** అల్లాహ్ మీ కొరకు రాత్రిని చేశాడు–అందులో మీరు విశ్రాంతి పొందటానికి! మరి ఆయనే పగటిని (మీరు) చూడగలిగేదిగా చేశాడు. నిశ్చయంగా అల్లాహ్ ప్రజల పట్ల దయాదాక్షిణ్యాలు గలవాడు. కాని ప్రజలలో చాలామంది కృతజ్ఞత తెలుపరు. | అల్లాహుల్లజీ జఅల లకుముల్ లైల లి తస్కునూ ఫీహి వన్నహార ముబ్సిరా. ఇన్నల్లాహ ల జూ ఫద్లిన్ అలన్నాసి వలాకిన్న అక్సరన్నాసి లా యష్కురూన్ (61) | اللَّهُ الَّذِي جَعَلَ لَكُمُ اللَّيْلَ لِتَسْكُنُوا فِيهِ وَالنَّهَارَ مُبْصِرًا ۚ إِنَّ اللَّهَ لَذُو فَضْلٍ عَلَى النَّاسِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُونَ ﴿٦١﴾ |
| **62** ఈ అల్లాహ్‌యే మీ (అందరికీ) ప్రభువు, ప్రతి వస్తువునూ సృష్టించినవాడు. ఆయన తప్ప వేరే ఆరాధ్యుడు లేడు. మరి మీరు ఎటు తిరిగిపోతున్నారు? | జాలికుముల్లాహు రబ్బుకుమ్ ఖాలికు కుల్లి షైఇ. లా ఇలాహ ఇల్లా హువ ఫఅన్నా తుఅ్ఫకూన్ (62) | ذَٰلِكُمُ اللَّهُ رَبُّكُمْ خَالِقُ كُلِّ شَيْءٍ لَّا إِلَٰهَ إِلَّا هُوَ ۖ فَأَنَّىٰ تُؤْفَكُونَ ﴿٦٢﴾ |

https://teluguislam.net/quran/



ع అ: అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز జ: 'Zoo' లోని 'Z'మాదిరి.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ث త్స: 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం.

ظ జ్వ: నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి.

| | | |
|---|---|---|
| **63** ఇదే విధంగా (పూర్వం) అల్లాహ్ ఆయతులను తిరస్కరించేవారు కూడా తిరిగిపోయేవారు. | కజాలిక యుఅ్ఫకుల్లజీన కానూ బి ఆయాతిల్లాహి యజ్ హదూన్ (63) | كَذٰلِكَ يُؤْفَكُ الَّذِيْنَ كَانُوْا بِاٰيٰتِ اللّٰهِ يَجْحَدُوْنَ ﴿٦٣﴾ |
| **64** అల్లాహ్‌యే మీ కోసం భూమిని నివాసస్థలంగా చేశాడు. ఆకాశాన్ని పందిరిగా నిర్మించాడు. మీ రూపు రేఖలను తీర్చిదిద్దాడు. మీకు చాలా అందమైన రూపాన్నిచ్చాడు. తినటానికి పరిశుద్ధమైన ఆహార పదార్థాలను ప్రసాదించాడు. ఈ అల్లాహ్‌యే మీ ప్రభువు. మరి సకల లోకాలకు ప్రభువైన అల్లాహ్ శుభాలు కలవాడు. | అల్లాహుల్లజీ జఅల లకుముల్ అర్ద్వ కరారవ్ వ స్సమాఅ బినాఅవ్ వ స్వవ్వరకుమ్ ఫ అహ్సన స్వువరకుమ్ వ రజకకుమ్ మిన త్త్వయ్యిబాత్. జాలికుముల్లాహు రబ్బుకుమ్. ఫ తబారకల్లాహు రబ్బుల్ ఆలమీన్ (64) | اَللّٰهُ الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَرْضَ قَرَارًا وَّالسَّمَآءَ بِنَآءً وَّصَوَّرَكُمْ فَاَحْسَنَ صُوَرَكُمْ وَرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ ؕ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ ۚۖ فَتَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ﴿٦٤﴾ |
| **65** ఆయన సజీవుడు. ఆయన తప్ప మరో ఆరాధ్యుడు లేడు. కాబట్టి మీరు స్వచ్ఛమైన ఆరాధనను ఆయనకే సమర్పిస్తూ ఆయన్ని వేడుకోండి. ప్రశంసలన్నీ సకల లోకాల ప్రభువైన అల్లాహ్‌కే చెందుతాయి. | హువల్ హయ్యు లా ఇలాహ ఇల్లా హువ ఫద్ఊహు ముఖ్లిస్వీన లహుద్దీన్. అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ (65) | هُوَ الْحَيُّ لَآ اِلٰهَ اِلَّا هُوَ فَادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ؕ اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ﴿٦٥﴾ |
| **66** (ఓ ప్రవక్తా!) వారికి ఈ విధంగా చెప్పు: "మీరు అల్లాహ్‌ను వదలి మొరపెట్టుకుంటున్నటువంటి వాటిని నేను పూజించటాన్ని వారించటం జరిగింది. ఆ మేరకు నా వద్దకు నా ప్రభువు తరఫున సూచనలు వచ్చేశాయి. సకల లోకాల ప్రభువుకే నేను విధేయుడనై ఉండాలని (కూడా) నాకు ఆజ్ఞాపించబడింది." | కుల్ ఇన్నీ నుహీతు అన్ అఅ్బుద ల్లజీన తద్ఊన మిన్ దూనిల్లాహి లమ్మా జాఅనియల్ బయ్యినాతు మిర్ రబ్బీ వ ఉమిర్తు అన్ ఉస్లిమ లి రబ్బిల్ ఆలమీన్ (66) | قُلْ اِنِّيْ نُهِيْتُ اَنْ اَعْبُدَ الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَمَّا جَآءَنِيَ الْبَيِّنٰتُ مِنْ رَّبِّيْ ؗ وَاُمِرْتُ اَنْ اُسْلِمَ لِرَبِّ الْعٰلَمِيْنَ ﴿٦٦﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح ఘ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ **ఘ** అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంధ్రించి పలికినట్లు **ఖ** అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూ౯...అగూ౯... అన్నట్లు; గటర్ గూ౯... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | **Fan** (ఫ్యాన్)లోని **'F'** లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **67** ఆయనే మిమ్మల్ని మట్టితో, పిమ్మట వీర్యపు బిందువుతో, ఆ తరువాత ఘనీభవించిన రక్తంతో సృష్టించాడు. తరువాత మిమ్మల్ని శిశువు రూపంలో(తల్లి గర్భంనుంచి) బయటకు తీస్తున్నాడు. మరి మీరు యుక్తవయస్సుకు చేరేటందుకు మీకు ఎదుగుదలను ఇస్తున్నాడు, ఆపైన వార్ధక్యానికి చేరుకునేందుకు (గడువు ఇస్తున్నాడు). మీలో కొందరు ఆ స్థితికి చేరకముందే చనిపోతున్నారు. మీరు నిర్ణీత గడువుకు చేరుకోవటానికి, మీరు గ్రహించగలగటానికి (వీలుగా ఆయన మీకు అవకాశం ఇస్తూ ఉన్నాడు). | హువల్లజీ ఖలకకుమ్ మిన్౯ తురాబిన్ త్సుమ్మ మిన్ నుత్ఫతిన్ త్సుమ్మ మిన్ అలకతిన్ త్సుమ్మ యుఖ్రిజుకుమ్ త్విఫ్లన్౯ త్సుమ్మ లి తబ్లుగూ అషుద్దకుమ్ త్సుమ్మ లితకూనూ షుయూఖా. వ మిన్౯కుమ్ మయ్౯ యుతవఫ్ఫా మిన్౯ కబ్లు వలి తబ్లుగూ అజలమ్ ముసమ్మవ్౯ వ లఅల్లకుమ్ తఅ్కిలూన్ (67) | هُوَ الَّذِيْ خَلَقَكُمْ مِّنْ تُرَابٍ ثُمَّ مِنْ نُّطْفَةٍ ثُمَّ مِنْ عَلَقَةٍ ثُمَّ يُخْرِجُكُمْ طِفْلًا ثُمَّ لِتَبْلُغُوْٓا اَشُدَّكُمْ ثُمَّ لِتَكُوْنُوْا شُيُوْخًا ۚ وَمِنْكُمْ مَّنْ يُّتَوَفّٰى مِنْ قَبْلُ وَلِتَبْلُغُوْٓا اَجَلًا مُّسَمًّى وَّلَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿٦٧﴾ |
| **68** జీవితాన్ని ప్రసాదించేవాడు, మరణాన్ని వొసగేవాడు ఆయనే. మరి ఆయన ఏ పనైనా చేయాలని నిర్ణయించుకున్నప్పుడు, దాన్నుద్దేశించి 'అయిపో' అని మాత్రమే అంటాడు. అంతే, అది అయిపోతుంది. | హువల్లజీ యుహ్యీ వ యుమీత్. ఫ ఇజా కదా అమ్‌రన్ ఫ ఇన్నమా యకూలు లహూ కున్౯ ఫ యకూన్ (68) | هُوَ الَّذِيْ يُحْيٖ وَيُمِيْتُ ۚ فَاِذَا قَضٰٓى اَمْرًا فَاِنَّمَا يَقُوْلُ لَهٗ كُنْ فَيَكُوْنُ ﴿٦٨﴾ |
| **69** అల్లాహ్ వాక్యాల విషయంలో గొడవ చేసేవారిని నువ్వు చూడలేదా? ఇంతకీ వారెక్కడికి మరలించబడుతున్నట్టు? | అలమ్ తర ఇలల్లజీన యుజాదిలూన ఫీ ఆయాతిల్లాహ్ అన్నా యుస్రఫూన్ (69) | اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ يُجَادِلُوْنَ فِيْٓ اٰيٰتِ اللّٰهِ ۗ اَنّٰى يُصْرَفُوْنَ ﴿٦٩﴾ |
| **70** వారు గ్రంథాన్ని, మా ప్రవక్తలతోపాటు పంపినదానిని కూడా ధిక్కరించారు. వారు త్వరలోనే (యదార్థం ఏమిటో) తెలుసుకుంటారు. | అల్లజీన కజ్జబూ బిల్ కితాబి వ బిమా అర్‌సల్నా బిహీ రుసులనా. ఫ సౌఫ యఅ్లమూన్ (70) | الَّذِيْنَ كَذَّبُوْا بِالْكِتٰبِ وَبِمَآ اَرْسَلْنَا بِهٖ رُسُلَنَا ۚ فَسَوْفَ يَعْلَمُوْنَ ﴿٧٠﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ్‌ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **71** అప్పుడు వారి మెడలలో(ఇనుప) పట్టాలు వేయబడి ఉంటాయి, సంకెళ్లు కూడా ఉంటాయి. మరి వారు ఈడ్వబడతారు | ఇజిల్ అగ్‌లాలు ఫీ అత్‌నాకిహిమ్ వ స్సలాసిల్. యుస్‌హబూన్ (71) | إِذِ الْأَغْلَالُ فِي أَعْنَاقِهِمْ وَالسَّلَاسِلُ يُسْحَبُونَ ﴿٧١﴾ |
| **72** సలసలా కాగే నీళ్లలోకి. తరువాత నరకాగ్నిలో కాల్చబడతారు. | ఫిల్ హమీమి త్సుమ్మ ఫిన్నారి యుస్‌జరూన్ (72) | فِي الْحَمِيمِ ثُمَّ فِي النَّارِ يُسْجَرُونَ ﴿٧٢﴾ |
| **73** "మీరు అల్లాహ్‌ను వదలి సాటి కల్పించినవారు (చిల్లర దేవుళ్లు) ఎక్కడున్నారు?" అని వారిని అడగటం జరుగుతుంది. | త్సుమ్మ కీల లహుమ్ ఐన మా కున్‌తుమ్ తుష్‌రికూన్ (73) | ثُمَّ قِيلَ لَهُمْ أَيْنَ مَا كُنتُمْ تُشْرِكُونَ ﴿٧٣﴾ |
| **74** (అంటే) అల్లాహ్‌ను వదలి అన్న మాట. "వారు మా నుండి అదృశ్యమైపోయారు. కాదు, మేమింతకు ముందు అసలు దేనినీ మొరపెట్టుకోనే లేదు"అని వారు (తడబడుతూ) చెబుతారు. ఈ విధంగా అల్లాహ్ అవిశ్వాసులను దారి తప్పిస్తాడు. | మిన్‌దూనిల్లాహ్. కాలూ ద్వల్లూ అన్నా బల్ లమ్ నకున్ నద్‌ఊ మిన్ కబ్‌లు షైఅ. కజాలిక యుద్విల్లు ల్లాహుల్ కాఫిరీన్ (74) | مِن دُونِ اللَّهِ قَالُوا ضَلُّوا عَنَّا بَل لَّمْ نَكُن نَّدْعُوا مِن قَبْلُ شَيْئًا كَذَٰلِكَ يُضِلُّ اللَّهُ الْكَافِرِينَ ﴿٧٤﴾ |
| **75** "మీరు భూమ్మీద అన్యాయంగా అదిరిపడుతూ, అనుచిత రీతిలో మిడిసి పడినందుకు జరిగిన శాస్తి ఇది. | జాలికుమ్ బిమా కున్‌తుమ్ తఫ్‌రహూన ఫిల్ అర్ద్వి బిగైరిల్ హక్కి వబిమా కున్‌తుమ్ తమ్‌రహూన్ (75) | ذَٰلِكُم بِمَا كُنتُمْ تَفْرَحُونَ فِي الْأَرْضِ بِغَيْرِ الْحَقِّ وَبِمَا كُنتُمْ تَمْرَحُونَ ﴿٧٥﴾ |
| **76** "ఇక నరక ద్వారాలలోనికి ప్రవేశించండి, ఎల్లకాలం అందులోనే పడి ఉందురుగాని; అహంకారులకు లభించిన ఈ చోటు ఎంత చెడ్డది?!" (అని అనబడుతుంది). | ఉద్‌ఖులూ అబ్‌వాబ జహన్నమ ఖాలిదీన ఫీహా. ఫ బిత్‌స మత్స్‌వల్ ముతకబ్బిరీన్ (76) | ادْخُلُوا أَبْوَابَ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا فَبِئْسَ مَثْوَى الْمُتَكَبِّرِينَ ﴿٧٦﴾ |
| **77** కనుక (ఓ ముహమ్మద్ –స!) నువ్వు సహనం వహించు. అల్లాహ్ వాగ్దానం ముమ్మాటికీ సత్యమైనది. | ఫస్వ్‌బిర్ ఇన్న వత్‌దల్లాహి హక్కున్ ఫ ఇమ్మా నురియన్నక | فَاصْبِرْ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ فَإِمَّا نُرِيَنَّكَ بَعْضَ الَّذِي نَعِدُهُمْ أَوْ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ్హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్హ అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూం... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... క్వా' — అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| మేము వారికి చేసివున్న వాగ్దానాలలో (హెచ్చరికలలో) కొన్నింటిని మేము నీకు చూపించినా లేక (అంతకుముందే) మేము నీకు మరణం వొసగినా (ఎట్టకేలకు) వారంతా మరలిరావలసింది మా వద్దకే కదా! | బఅ్ద్వల్లజీ నఇదుహుమ్ ఔ నతవప్ఫయన్నక ఫ ఇలైనా యుర్జఊన్ (77) | نَتَوَفَّيَنَّكَ فَاِلَيْنَا يُرْجَعُوْنَ۝٧٧ |
| 78 నిశ్చయంగా నీకు పూర్వం కూడా మేము ఎంతోమంది ప్రవక్తల్ని పంపి ఉన్నాము. వారిలో కొందరి సంగతులు మేము నీకు తెలియపర్చాము. మరికొందరి వృత్తాంతాలను అసలు నీకు తెలుపనే లేదు. ఏ ప్రవక్త కూడా అల్లాహ్ అనుజ్ఞ లేకుండా ఏ మహిమనూ తీసుకు రాలేకపోయేవాడు. మరి అల్లాహ్ ఆజ్ఞ వచ్చేసినపుడు సత్య (న్యాయ) బద్ధంగా తీర్పు జరిగి తీరుతుంది. మరి అసత్యవాదులు మాత్రం అక్కడ నష్టానికి గురవుతారు. | వ లకద్ అర్సల్నా రుసులమ్ మిన్ కబ్లిక మిన్హుమ్ మన్ కస్వస్నా అలైక వ మిన్హుమ్ మల్లమ్ నక్స్వుస్ అలైక్. వ మా కాన లి రసూలిన్ అయ్ యఅ్తియ బి ఆయతిన్ ఇల్లా బి ఇజ్నిల్లాహ్. ఫ ఇజా జాఅ అమ్రుల్లాహి కుద్వియ బిల్ హక్కి వ ఖసిర హునాలికల్ ముబ్త్విలూన్ (78) | وَلَقَدْ اَرْسَلْنَا رُسُلًا مِّنْ قَبْلِكَ مِنْهُمْ مَّنْ قَصَصْنَا عَلَيْكَ وَمِنْهُمْ مَّنْ لَّمْ نَقْصُصْ عَلَيْكَ ۭ وَمَا كَانَ لِرَسُوْلٍ اَنْ يَّاْتِيَ بِاٰيَةٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ۚ فَاِذَا جَاۗءَ اَمْرُ اللّٰهِ قُضِيَ بِالْحَقِّ وَخَسِرَ هُنَالِكَ الْمُبْطِلُوْنَ۝٧٨ |
| 79 అల్లాహ్ – ఆయనే మీ కొరకు పశువులను చేశాడు. వాటిలో కొన్నింటిపై మీరు స్వారీ చేస్తారు. మరి కొన్నింటిని తింటారు. | అల్లాహుల్లజీ జఅల లకుముల్ అన్ఆమ లి తర్కబూ మిన్హా వ మిన్హా తఅ్కులూన్ (79) | اَللّٰهُ الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَنْعَامَ لِتَرْكَبُوْا مِنْهَا وَمِنْهَا تَاْكُلُوْنَ۝٧٩ |
| 80 వాటిలో మీ కొరకు మరెన్నో ప్రయోజనాలున్నాయి. మీరు వాటిపై ఎక్కి మీ ఆంతర్యాల్లో ఉన్న అక్కరలను సాధించటానికి(అవి ఉపయోగపడుతున్నాయి) – మీరు వాటిపైన, ఓడలపైన తరలించబడుతున్నారు. | వ లకుమ్ ఫీహా మనాఫిఉ వ లి తబ్లుగూ అలైహా హాజతన్ ఫీ స్వుదూరికుమ్ వ అలైహా వ అలల్ ఫుల్కి తుహ్మలూన్ (80) | وَلَكُمْ فِيْهَا مَنَافِعُ وَلِتَبْلُغُوْا عَلَيْهَا حَاجَةً فِيْ صُدُوْرِكُمْ وَعَلَيْهَا وَعَلَى الْفُلْكِ تُحْمَلُوْنَ۝٨٠ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| **81** (ఈ విధంగా) అల్లాహ్ మీకు తన (శక్తి) సూచనలను చూపుతూ పోతున్నాడు. మరి మీరు అల్లాహ్ సూచనల్లో వేటిని తిరస్కరించగలరు? | వ యురీకుమ్ ఆయాతిహీ. ఫ అయ్య ఆయాతిల్లాహి తున్(కి రూన్ (81) | وَيُرِيْكُمْ اٰيٰتِهٖ ۖ فَاَيَّ اٰيٰتِ اللّٰهِ تُنْكِرُوْنَ ﴿٨١﴾ |
| **82** వీరు భువిలో సంచారం చేసి, తమకు పూర్వం గడచినవారికి పట్టిన గతేమిటో చూడలేదా? వారు సంఖ్యాపరంగా వీరి కన్నా అధికులే. బలపరాక్రమాల రీత్యా వీళ్లకన్నా గట్టివారే. భువిలో వారు ఎన్నో చిహ్నాలను (కూడా) వదలిపోయారు. కాని వారి ఘన కార్యాలు వారికి ఏ విధంగానూ ఉపయోగపడలేదు. | అఫ లమ్ యసీరూ ఫిల్ అర్ద్వి ఫ యన్(జ్యూరూ కైఫ కాన ఆకిబ తుల్లజీన మిన్( కబ్లిహిమ్. కానూ అక్‌త్సర మిన్‌హుమ్ వ అషద్ద కువ్వతవ్( వ ఆత్సారన్ ఫిల్ అర్ద్వి ఫమా అగ్‌నా అన్ హుమ్ మా కానూ యక్సిబూన్ (82) | اَفَلَمْ يَسِيْرُوْا فِي الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ۭ كَانُوْٓا اَكْثَرَ مِنْهُمْ وَاَشَدَّ قُوَّةً وَّاٰثَارًا فِي الْاَرْضِ فَمَآ اَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ﴿٨٢﴾ |
| **83** వారివద్దకు వారి ప్రవక్తలు ఎప్పుడు స్పష్టమైన సూచనలను తీసుకు వచ్చినా తమవద్ద ఉన్న 'విద్య' [10] ఆధారంగా వారు వికటాట్టహాసం చేసేవారు. వారు దేనిని పరిహసించేవారో ఎట్టకేలకు అదే వారిపై విరుచుకుపడింది. | ఫలమ్మా జాఅత్‌హుమ్ రుసులు హుమ్ బిల్ బయ్యినాతి ఫరిహూ బిమా ఇన్(దహుమ్ మినల్ ఇల్మి వ హాక బిహిమ్ మా కానూ బిహీ యస్‌తహ్‌జిఊన్ (83) | فَلَمَّا جَاۗءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ فَرِحُوْا بِمَا عِنْدَهُمْ مِّنَ الْعِلْمِ وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿٨٣﴾ |
| **84** మరి మా శిక్షను చూశాక- "ఒక్కడైన అల్లాహ్‌ను మేము విశ్వసించాము. ఆయనకు సహవర్తులుగా నిలబెడుతూ వచ్చిన వారందరినీ మేము త్రోసిపుచ్చుతున్నాం" అని చాటి చెప్పారు. | ఫలమ్మా రఔ బఅ్‌సనా కాలూ ఆమన్నా బిల్లాహి వహ్‌దహూ వ కఫర్‌నా బిమా కున్నా బిహీ ముష్‌రికీన్ (84) | فَلَمَّا رَاَوْا بَاْسَنَا قَالُوْٓا اٰمَنَّا بِاللّٰهِ وَحْدَهٗ وَكَفَرْنَا بِمَا كُنَّا بِهٖ مُشْرِكِيْنَ ﴿٨٤﴾ |
| **85** కాని మా శిక్షను చూసిన తరువాత, వారి 'విశ్వాసం' వారికే విధంగానూ లాభదాయకం కాలేకపోయింది. ఇది అల్లాహ్ సంప్రదాయం! ఇది (తర తరాలుగా) ఆయన దాసుల్లో నెరవేరుతూ వస్తోంది. (దాన్ననుసరించే) అక్కడ అవిశ్వాసులు ఘోరంగా నష్టపోయారు. | ఫలమ్ యకు యన్(ఫఉహుమ్ ఈమానుహుమ్ లమ్మా రఔ బఅ్‌సనా. సున్నతల్లాహిల్లతీ కద్ ఖలత్ ఫీ ఇబాదిహీ వ ఖసిర హునాలికల్ కాఫిరూన్ (85) | فَلَمْ يَكُ يَنْفَعُهُمْ اِيْمَانُهُمْ لَمَّا رَاَوْا بَاْسَنَا ۭ سُنَّتَ اللّٰهِ الَّتِيْ قَدْ خَلَتْ فِيْ عِبَادِهٖ ۚ وَخَسِرَ هُنَالِكَ الْكٰفِرُوْنَ ﴿٨٥﴾ |

10. ఇక్కడ వారి 'విద్య' అంటే వారు కల్పించుకున్న మూఢాచారాలు, కాల్పనిక సిద్ధాంతాలు, మిథ్యావాదాలు అని భావం.

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 41. హామీమ్ అస్సజ్దహ్ 41. సూరహ్ హామీమ్ సజ్దహ్ 41 سورۃ حم السجدۃ مکیۃ

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| **1-2** హా మీమ్. (ఇది) అపార కరుణామయుడు, పరమ కృపా శీలుడైన వాని తరఫునుంచి అవత రింపజేయబడినది. | హా.మీమ్ (1) తన్‌జీలుమ్ మినర్ రహ్మానిర్ రహీమ్ (2) | حٰمٓ ۚ﴿۱﴾ تَنۡزِيۡلٌ مِّنَ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۚ﴿۲﴾ |
| **3** (ఇది) ఎటువంటి గ్రంథమంటే, దీని వాక్యాలు చాలా విపులంగా వివరించబడ్డాయి. జ్ఞానమున్న జనుల కోసం అరబీలో ఉన్న ఖుర్‌ఆన్ ఇది..... | కితాబున్ ఫుస్సిలత్ ఆయాతుహూ ఖుర్‌ఆనన్ అరబియ్యల్ లి కౌమియ్ యత్‌లమూన్ (3) | كِتٰبٌ فُصِّلَتۡ اٰيٰتُهٗ قُرۡاٰنًا عَرَبِيًّا لِّقَوۡمٍ يَّعۡلَمُوۡنَ ۙ﴿۳﴾ |
| **4** శుభ వార్తను ఇచ్చేది, హెచ్చరిక చేసేది కూడా. అయినప్పటికీ వారి లోని అధికులు విముఖత చూపారు. అందుకే వారు (కనీసం) విననైనా వినటం లేదు. | బషీరవ్ వ నజీరన్ ఫ అఅ్ రద అక్‌సరుహుమ్ ఫ హుమ్ లా యస్‌మఊన్ (4) | بَشِيۡرًا وَّنَذِيۡرًا ۚ فَاَعۡرَضَ اَكۡثَرُهُمۡ فَهُمۡ لَا يَسۡمَعُوۡنَ ﴿۴﴾ |
| **5** వారిలా అన్నారు: "నువ్వు దేని వైపుకు మమ్మల్ని పిలుస్తున్నావో దానికి సంబంధించి మా హృద యాలు తెరలలో ఉన్నాయి.[1] మా చెవులలో భారం ఉంది.[2] నీకూ - మాకూ మధ్య ఒక (అడ్డు) తెరఉంది. కాబట్టి నీ పనేదో నువ్వు చేసుకో. మా పనిని మేము చేసి తీరుతాము." | వ కాలూ కులూబునా ఫీ అకిన్న తిమ్ మిమ్మా తద్‌ఊన ఇలైహి వ ఫీ ఆజానినా వక్‌రువ్ వ మిమ్ బైనినా వ బైనిక హిజాబున్ ఫఅ్‌మల్ ఇన్ననా ఆమిలూన్ (5) | وَقَالُوۡا قُلُوۡبُنَا فِىۡۤ اَكِنَّةٍ مِّمَّا تَدۡعُوۡنَاۤ اِلَيۡهِ وَفِىۡۤ اٰذَانِنَا وَقۡرٌ وَّمِنۡۢ بَيۡنِنَا وَبَيۡنِكَ حِجَابٌ فَاعۡمَلۡ اِنَّنَا عٰمِلُوۡنَ ﴿۵﴾ |

1. అంటే నువ్వు చెప్పే విషయాలు మా హృదయాలకు అందవు. అవి నీ మాటలపట్ల పరదా వహించినాయి. ఏకదైవారాధనా వాదం వాటికి సరిపడదు అని వారు చెప్పదలిచారన్నమాట! (5వ ఆయతు)
2. అంటే సత్య విషయం దగ్గరికొచ్చేసరికి వారి చెవులు మొరాయిస్తున్నాయన్నమాట!

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. | |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. | |

| | | |
|---|---|---|
| **6** (ఓ ప్రవక్తా!) వారికీవిధంగా చెప్పు: "నేనూ మీలాంటి మానవ మాత్రుణ్ణే. 'మీరందరి ఆరాధ్యదైవం అల్లాహ్ ఒక్కడే' అనే వహీ(వాణి) నా వద్దకు వస్తుంది. కనుక మీరంతా అయన వైపునే (నిజాయితీగా) నిల బడండి. మన్నింపు కోసం ఆయన్ని అర్థించండి." ఈ ముష్రిక్కులకు వినాశం ఉంది. | కుల్ ఇన్నమా అన బషరుమ్ మిత్స్‌లుకుమ్ యూహా ఇలయ్య అన్నమా ఇలాహుకుమ్ ఇలాహు వ్‌ వాహిదున్‌ ఫస్తకీమూ ఇలైహి వస్తగ్ఫిరూహ్. వ వైలుల్ లిల్ ముష్రికీన్ (6) | قُلْ إِنَّمَآ أَنَا بَشَرٌ مِّثْلُكُمْ يُوحَىٰٓ إِلَىَّ أَنَّمَآ إِلَٰهُكُمْ إِلَٰهٌ وَٰحِدٌ فَٱسْتَقِيمُوٓا إِلَيْهِ وَٱسْتَغْفِرُوهُ ۗ وَوَيْلٌ لِّلْمُشْرِكِينَ ۝٦ |
| **7** వారు జకాత్ ఇవ్వరు. పర లోకాన్ని కూడా తిరస్కరిస్తుంటారు. | అల్లజీన లా యుత్తూన జ్జకాత వ హుమ్ బిల్ ఆఖిరతి హుమ్ కాఫిరూన్ | ٱلَّذِينَ لَا يُؤْتُونَ ٱلزَّكَوٰةَ وَهُم بِٱلْءَاخِرَةِ هُمْ كَٰفِرُونَ ۝٧ |
| **8** నిశ్చయంగా విశ్వసించి, సత్కా ర్యాలు చేసినవారి కొరకు ఎన్నటికీ అంతంకాని పుణ్యఫలమున్నది. | ఇన్నల్లజీన ఆమనూ వ అమిలు స్స్వాలిహాతి లహుమ్ అజ్‌రున్ గైరు మమ్‌నూన్ (8) | إِنَّ ٱلَّذِينَ ءَامَنُوا وَعَمِلُوا ٱلصَّٰلِحَٰتِ لَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ۝٨ |
| **9** (ఓ ప్రవక్తా! వారికి) నువ్వు ఇలా చెప్పు: ఏమిటి, రెండు రోజులలో భూమిని సృష్టించిన వానినే (అల్లాహ్‌ను) మీరు తిరస్కరి స్తారా? ఇతరులను ఆయనకు భాగ స్వాములుగా నిలబెడతారా? ఆయనే (వాస్తవానికి) సకల లోకా లకు ప్రభువు సుమా! | కుల్ అ ఇన్నకుమ్ ల తక్ఫు రూన బిల్లజీ ఖలకల్ అర్ద్వ ఫీ యౌమైని వ తజ్‌అలూన లహూ అన్‌దాదా. జాలిక రబ్బుల్ ఆలమీన్ (9) | قُلْ أَئِنَّكُمْ لَتَكْفُرُونَ بِٱلَّذِى خَلَقَ ٱلْأَرْضَ فِى يَوْمَيْنِ وَتَجْعَلُونَ لَهُۥٓ أَندَادًا ۚ ذَٰلِكَ رَبُّ ٱلْعَٰلَمِينَ ۝٩ |
| **10** మరి ఆయనే భూమిలో, దానిపై నుంచి పర్వతాలను పాతిపెట్టాడు. అందులో శుభాన్ని పొందుపరి చాడు. అందులో (నివసించే వారి కొరకు) ఆహార పదార్థాలను కూడా తగు మోతాదులో సమకూర్చాడు. ఇదంతా (కేవలం) నాలుగు రోజుల్లో అయిపోయింది. ఇది అడిగేవారికి తగిన విధంగా ఉంది. | వ జఅల ఫీహా రవాసియ మిన్‌ ఫౌకిహా వ బారక ఫీహా వ కద్దర ఫీహా అక్వాతహా ఫీ అర్‌బఅతి అయ్యామ్. సవాఅల్ లి స్సాఇ లీన్ (10) | وَجَعَلَ فِيهَا رَوَٰسِىَ مِن فَوْقِهَا وَبَٰرَكَ فِيهَا وَقَدَّرَ فِيهَآ أَقْوَٰتَهَا فِىٓ أَرْبَعَةِ أَيَّامٍ ۚ سَوَآءً لِّلسَّآئِلِينَ ۝١٠ |

https://teluguislam.net/quran/



ح / హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా.

خ / ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ / గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق / క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... క్వా'

ف / ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 11 తరువాత ఆయన పొగ (మాదిరి)గా ఉన్న ఆకాశం వైపు దృష్టిని మరల్చాడు. మరి దానినీ, భూమినీ ఉద్దేశించి, "మీకు ఇష్టం ఉన్నాసరే, ఇష్టం లేకున్నాసరే (ఉనికి లోకి) వచ్చేయండి" అన్నాడు. "మేము ఇష్టపూర్వకంగా వచ్చే శాము" అని అవి పలికాయి. | సుమ్మస్తవా ఇలస్సమాఇ వ హియ దుఖానున్ ఫ కాల లహా వ లిల్ అర్ద్వితితియా త్వాఅన్ ఔ కర్హా. కాలతా అతైనా త్వాఇఈన్ (11) | ثُمَّ اسْتَوٰٓى إِلَى السَّمَآءِ وَهِيَ دُخَانٌ فَقَالَ لَهَا وَلِلْأَرْضِ ائْتِيَا طَوْعًا أَوْ كَرْهًا ۖ قَالَتَآ أَتَيْنَا طَآئِعِينَ ⑪ |
| 12 అంతే! రెండు రోజులలో సప్తాకాశాలను చేసేశాడు. ప్రతి ఆకాశంలోనూ తగిన ఆదేశాలతో కూడుకున్న 'వహీ'ని పంపాడు. ఇంకా మేము సమీప ఆకాశాన్ని (క్రింది ఆకాశాన్ని) దీపాలతో ముస్తాబు చేశాము. (వాటి ద్వారా) దాన్ని సురక్షితమైనదిగా చేశాము. ఇదంతా సర్వాధిక్యుడు, జ్ఞానసంపన్నుడైన అల్లాహ్ నియామకం. | ఫ కద్వాహున్న సబ్అ సమావాతిన్ ఫీ యౌమైని వ ఔహా ఫీ కుల్లి సమాఇన్ అమ్రహా. వ జయ్యన్ నస్సమా అద్దున్యా బి మస్వాబీహ వ హిఫ్జ్వా. జాలిక తక్దీరుల్ అజీజిల్ అలీమ్ (12) | فَقَضٰىهُنَّ سَبْعَ سَمٰوَاتٍ فِي يَوْمَيْنِ وَأَوْحٰى فِي كُلِّ سَمَآءٍ أَمْرَهَا ۚ وَزَيَّنَّا السَّمَآءَ الدُّنْيَا بِمَصَابِيحَ ۖ وَحِفْظًا ۚ ذٰلِكَ تَقْدِيرُ الْعَزِيزِ الْعَلِيمِ ⑫ |
| 13 అప్పటికీ వాళ్ళు గనక వైముఖ్యాన్ని ప్రదర్శిస్తే వారికీ విధంగా చెప్పేయ్ : "ఆద్ సమూద్ జాతులపై అకస్మాత్తుగా విరుచుకుపడినటు వంటి విపత్తు గురించి నేను మిమ్మల్ని హెచ్చరిస్తున్నాను." | ఫ ఇన్ అఅ్రదూ ఫ కుల్ అన్జర్తుకుమ్ స్వాఇకతమ్ మిత్స్ల స్వాఇకతి ఆదివ్ వ సమూద్ (13) | فَإِنْ أَعْرَضُوا فَقُلْ أَنْذَرْتُكُمْ صٰعِقَةً مِّثْلَ صٰعِقَةِ عَادٍ وَّثَمُودَ ⑬ |
| 14 ప్రవక్తలు వారి దగ్గరకు వారి ముందు వైపు నుంచీ, వెనుక వైపు నుంచీ వచ్చి "మీరు అల్లాహ్‌ను తప్ప మరొకరిని ఆరాధించకండి" అని చెప్పినపుడు, "మా ప్రభువు గనక కోరితే, ఆయన (తన) దూతలనే | ఇజ్ జాఅత్‌హుము రుసులు మిమ్ బైని ఐదీహిమ్ వ మిన్ ఖల్ఫిహిమ్ అల్లా తఅ్బుదూ ఇల్లల్లాహ్. కాలూ లౌ షాఅ రబ్బునా ల అన్జల మలాఇక | إِذْ جَآءَتْهُمُ الرُّسُلُ مِنْ بَيْنِ أَيْدِيهِمْ وَمِنْ خَلْفِهِمْ أَلَّا تَعْبُدُوٓا إِلَّا اللّٰهَ ۖ قَالُوا لَوْ شَآءَ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| పంపి ఉండేవాడు. అందుకే మీకు ఇచ్చి పంపబడిన దానిని మేము త్రోసిపుచ్చుతున్నాం" అని చెప్పారు. | తన్ ఫ ఇన్నా బిమా ఉర్‌సిల్ తుమ్ బిహీ కాఫిరూన్ (14) | رَبُّنَا لَاَنْزَلَ مَلٰٓئِكَةً فَاِنَّا بِمَآ اُرْسِلْتُمْ بِهٖ كٰفِرُوْنَ ﴿١٤﴾ |
| 15 ఆద్ (జాతివారి) విషయానికి వస్తే, వారు ఏ హక్కూ లేకుండానే భువిలో చెలరేగి పోయారు. "బల పరాక్రమాలలో మాకన్నా మొనగాడె వడున్నాడు?' అని (బీరాలు) పలి కారు. ఏమిటి, తమను పుట్టించిన అల్లాహ్ తమకన్నా ఎంతో బలవం తుడన్న సంగతి వారికి స్ఫురించ లేదా? (కడ దాకా) వారు మా ఆయతులను తిరస్కరిస్తూనే ఉండే వారు. | ఫ అమ్మా ఆదున్ ఫస్తక్‌బరూ ఫిల్ అర్‌ద్వి బిగైరిల్ హఖ్ఖి వ ఖాలూ మన్ అషద్దు మిన్నా ఖువ్వహ్. అవ లమ్ యరౌ అన్నల్లాహ ల్లజీ ఖలఖహుమ్ హువ అషద్దు మిన్ హుమ్ ఖువ్వహ్. వ కానూ బి ఆయాతినా యజ్‌హదూన్(15) | فَاَمَّا عَادٌ فَاسْتَكْبَرُوْا فِى الْاَرْضِ بِغَيْرِ الْحَقِّ وَقَالُوْا مَنْ اَشَدُّ مِنَّا قُوَّةً ؕ اَوَلَمْ يَرَوْا اَنَّ اللّٰهَ الَّذِىْ خَلَقَهُمْ هُوَ اَشَدُّ مِنْهُمْ قُوَّةً ؕ وَكَانُوْا بِاٰيٰتِنَا يَجْحَدُوْنَ ﴿١٥﴾ |
| 16 ఎట్టకేలకు మేము వారికి, ప్రాపంచిక జీవితంలోనే అవమాన కరమైన శిక్షను రుచి చూపించటా నికి – దుర్దినాలలో వారిపై భయం కరమైన ఓ పెనుగాలిని పంపాము. పరలోక శిక్ష ఇంతకన్నా పరాభ వంతో కూడుకున్నది సుమా! మరి (అక్కడ) వారికెలాంటి సహాయమూ అందదు. | ఫ అర్‌సల్‌నా అలైహిమ్ రీహన్ స్వర్‌స్వరన్ ఫీ అయ్యామిన్ నహి సాతిల్ లి నుజీఖహుమ్ అజాబల్ ఖిజ్‌యి ఫిల్ హయాతి ద్దున్‌యా. వల అజాబుల్ ఆఖిరతి అఖ్‌జా వ హుమ్ లా యున్‌స్వరూన్ (16) | فَاَرْسَلْنَا عَلَيْهِمْ رِيْحًا صَرْصَرًا فِىْٓ اَيَّامٍ نَّحِسَاتٍ لِّنُذِيْقَهُمْ عَذَابَ الْخِزْىِ فِى الْحَيٰوةِ الدُّنْيَا ؕ وَلَعَذَابُ الْاٰخِرَةِ اَخْزٰى وَهُمْ لَا يُنْصَرُوْنَ ﴿١٦﴾ |
| 17 ఇకపోతే సమూద్ (జాతి) వారు; మేము వారికి కూడా సన్మార్గం చూపించాము. అయినప్పటికీ వారు మార్గదర్శనంపై అంధత్వానికే ప్రాధాన్యత ఇచ్చారు. మరి వారి దురాగతాలకు బదులుగా వారిని (నిలువెల్లా) అవమానకరమైన శిక్ష యొక్క గర్జన కబళించింది. | వ అమ్మా త్సమూదు ఫ హదైనా హుమ్ ఫస్తహబ్బుల్ అమా అలల్ హుదా ఫ అఖజత్ హుమ్ స్వాఇఖతుల్ అజాబిల్ హూని బిమా కానూ యక్సిబూన్ (17) | وَاَمَّا ثَمُوْدُ فَهَدَيْنٰهُمْ فَاسْتَحَبُّوا الْعَمٰى عَلَى الْهُدٰى فَاَخَذَتْهُمْ صٰعِقَةُ الْعَذَابِ الْهُوْنِ بِمَا كَانُوْا يَكْسِبُوْنَ ﴿١٧﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గ్గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| 18 మరయితే విశ్వాసులను, భక్తి పరాయణులను మాత్రం మేము (ఆ విపత్తు నుంచి) కాపాడాము. | వ నజ్జైనల్లజీన ఆమనూ వ కానూ యత్తకూన్ (18) | وَنَجَّيْنَا الَّذِيْنَ اٰمَنُوْا وَكَانُوْا يَتَّقُوْنَ ﴿١٨﴾ |
| 19 ఏ రోజున అల్లాహ్ విరోధులు నరకాగ్ని వైపుకు సమీకరించబడతారో, అప్పుడు వారంతా (పలు సమూహాలుగా) విడగొట్టబడతారు. | వ యౌమ యుహ్షరు అఅ్దాఉల్లాహి ఇలన్నారి ఫ హుమ్ యూజఊన్ (19) | وَيَوْمَ يُحْشَرُ اَعْدَآءُ اللّٰهِ اِلَى النَّارِ فَهُمْ يُوْزَعُوْنَ ﴿١٩﴾ |
| 20 ఆ విధంగా వారు నరకాగ్నికి చాలా సమీపంలోకి రాగానే వారి చెవులు, వారి కళ్లు, వారి చర్మాలు సయితం వారు చేస్తూ ఉండిన పనుల గురించి సాక్ష్యమిస్తాయి. | హత్తా ఇజా మా జాఊహా షహిద అలైహిమ్ సమ్ఉహుమ్ వ అబ్స్వారుహుమ్ వ జులూదుహుమ్ బిమా కానూ యఅ్మలూన్ (20) | حَتّٰٓى اِذَا مَا جَآءُوْهَا شَهِدَ عَلَيْهِمْ سَمْعُهُمْ وَاَبْصَارُهُمْ وَجُلُوْدُهُمْ بِمَا كَانُوْا يَعْمَلُوْنَ ﴿٢٠﴾ |
| 21 "మీరు మాకు వ్యతిరేకంగా ఎందుకు సాక్ష్యమిచ్చారు?" అని వారు తమ చర్మాలనుద్దేశించి అడుగుతారు. "అన్ని వస్తువులకూ మాట్లాడేశక్తిని ఇచ్చిన అల్లాహ్‌యే మాకూ మాట్లాడేశక్తిని ప్రసాదించాడు. ఆయనే మిమ్మల్ని తొలిసారి పుట్టించాడు. మరి ఆయన వైపునకే మీరంతా మరలించబడతారు" అని సమాధానమిస్తాయి. | వ కాలూ లి జులూదిహిమ్ లిమ షహిత్తుమ్ అలైనా. కాలూ అన్‌త్వకనల్లాహు ల్లజీ అన్‌త్వక కుల్ల షైఇన్ వ హువ ఖలకకుమ్ అవ్వల మర్రతివ్ వ ఇలైహి తుర్జఊన్ (21) | وَقَالُوْا لِجُلُوْدِهِمْ لِمَ شَهِدْتُّمْ عَلَيْنَا ؕ قَالُوْٓا اَنْطَقَنَا اللّٰهُ الَّذِيْٓ اَنْطَقَ كُلَّ شَيْءٍ وَّهُوَ خَلَقَكُمْ اَوَّلَ مَرَّةٍ وَّاِلَيْهِ تُرْجَعُوْنَ ﴿٢١﴾ |
| 22 "మీరు రహస్యంగా (చెడు పనులకు) పాల్పడుతున్నప్పుడు మీ చెవులు, మీ కళ్లు, మీ చర్మాలు మీకు వ్యతిరేకంగా సాక్ష్యమిస్తాయన్న ఆలోచన మీకు ఉండేది కాదు. పైగా మీరు చేసే చాలా పనులు అల్లాహ్‌కు కూడా తెలియవని అనుకునేవారు." | వమా కున్‌తుమ్ తస్‌తతిరూన అయ్ యష్హద అలైకుమ్ సమ్ఉకుమ్ వలా అబ్స్వారుకుమ్ వలా జులూదుకుమ్ వలాకిన్ జన్నన్‌తుమ్ అన్నల్లాహ లా యఅ్లము కసీరమ్ మిమ్మా తఅ్మలూన్ (22) | وَمَا كُنْتُمْ تَسْتَتِرُوْنَ اَنْ يَّشْهَدَ عَلَيْكُمْ سَمْعُكُمْ وَلَآ اَبْصَارُكُمْ وَلَا جُلُوْدُكُمْ وَلٰكِنْ ظَنَنْتُمْ اَنَّ اللّٰهَ لَا يَعْلَمُ كَثِيْرًا مِّمَّا تَعْمَلُوْنَ ﴿٢٢﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 23 "మీ ప్రభువు గురించి మీరు చేసిన ఈ దురాలోచనే మిమ్మల్ని సర్వనాశనం చేసింది. చివరకు మీరు ఘోర నష్టానికి గురయ్యారు." | వ జాలికుమ్ జ్వన్నుకుము ల్లజీ జ్వనన్‌తుమ్ బి రబ్బికుమ్ అర్‌దాకుమ్ ఫ అస్బహ్‌తుమ్ మినల్ ఖాసిరీన్ (23) | وَذٰلِكُمْ ظَنُّكُمُ الَّذِىْ ظَنَنْتُمْ بِرَبِّكُمْ اَرْدٰىكُمْ فَاَصْبَحْتُمْ مِّنَ الْخٰسِرِيْنَ ﴿٢٣﴾ |
| 24 ఈ స్థితిలో వీరు ఓర్పు వహించినా (వహించకపోయినా), నరకాగ్నే వారి నివాసం. ఒకవేళ వారు క్షమాభిక్ష కోసం అర్థించినా క్షమించబడరు. | ఫ ఇయ్ యస్బిరూ ఫన్నారు మత్స్‌వల్లహుమ్. వ ఇయ్ యస్‌తఅ్‌తిబూ ఫమా హుమ్ మినల్ ముఅ్‌తబీన్ (24) | فَاِنْ يَّصْبِرُوْا فَالنَّارُ مَثْوًى لَّهُمْ ۚ وَاِنْ يَّسْتَعْتِبُوْا فَمَا هُمْ مِّنَ الْمُعْتَبِيْنَ ﴿٢٤﴾ |
| 25 మేము వారి వెంట కొందరు సహవాసులను నియమించాము. వారేమో వీరికి ముందూ వెనుకా ఉన్న వీరి కర్మలను అందమైనవిగా కనిపించేలా చేశారు. వీరికి పూర్వం గతించిన జిన్నాతుల, మానవ జాతుల విషయంలో ఖరారైన అల్లాహ్ వాక్కే వీరి విషయంలో కూడా జరిగింది. నిశ్చయంగా వీరు నష్టపోయిన వారయ్యారు. | వ కయ్యద్‌నా లహుమ్ కురనాఅ ఫ జయ్యనూ లహుమ్ మా బైన ఐదీహిమ్ వమా ఖల్‌ఫహుమ్ వ హక్క అలైహిముల్ కౌలు ఫీ ఉమమిన్ కద్ ఖలత్ మిన్ కబ్‌లిహిమ్ మినల్ జిన్ని వల్ ఇన్‌సి ఇన్నహుమ్ కానూ ఖాసిరీన్ (25) | وَقَيَّضْنَا لَهُمْ قُرَنَآءَ فَزَيَّنُوْا لَهُمْ مَّا بَيْنَ اَيْدِيْهِمْ وَمَا خَلْفَهُمْ وَحَقَّ عَلَيْهِمُ الْقَوْلُ فِىْٓ اُمَمٍ قَدْ خَلَتْ مِنْ قَبْلِهِمْ مِّنَ الْجِنِّ وَالْاِنْسِ ۚ اِنَّهُمْ كَانُوْا خٰسِرِيْنَ ﴿٢٥﴾ |
| 26 అవిశ్వాసులు ఇలా అన్నారు: "ఈ ఖుర్ఆన్‌ను అస్సలు వినకండి. (అది పఠించబడినప్పుడు) గోల (గలాటా) చేయండి. బహుశా (అలాగైనా) మీది పైచేయి కావచ్చు." | వ కాలల్లజీన కఫరూ లా తస్మఊ లి హాజల్ కుర్ఆని వల్‌గౌ ఫీహి లఅల్లకుమ్ తగ్‌లిబూన్ (26) | وَقَالَ الَّذِيْنَ كَفَرُوْا لَا تَسْمَعُوْا لِهٰذَا الْقُرْاٰنِ وَالْغَوْا فِيْهِ لَعَلَّكُمْ تَغْلِبُوْنَ ﴿٢٦﴾ |
| 27 కాబట్టి మేము తప్పకుండా ఈ అవిశ్వాసులకు చాలా కఠినమైన శిక్ష రుచి చూపిస్తాము. వారు చేస్తూ ఉండిన పరమ దుష్కార్యాలకు తగిన ప్రతిఫలాన్ని తప్పకుండా ఇస్తాము. | ఫల నుజీకన్న ల్లజీన కఫరూ అజాబన్ షదీదవ్ వల నజ్‌జియన్నహుమ్ అస్‌వఅల్లజీ కానూ యఅ్‌మలూన్ (27) | فَلَنُذِيْقَنَّ الَّذِيْنَ كَفَرُوْا عَذَابًا شَدِيْدًا ۙ وَّلَنَجْزِيَنَّهُمْ اَسْوَاَ الَّذِىْ كَانُوْا يَعْمَلُوْنَ ﴿٢٧﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్ఛరించాలి. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూం...అగూం... అన్నట్లు; గటర్ గూం... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **28** అల్లాహ్ విరోధులకు శిక్ష(గా లభించవలసింది) ఈ నరకాగ్నే. అందులో వారి శాశ్వత నివాస గృహం ఉంటుంది. మా ఆయతులను త్రోసిపుచ్చినందుకు (వారికి లభించిన) ప్రతి ఫలం ఇది. | జాలిక జజాఉ అఅ్‌దాఇల్లాహి న్నార్. లహుమ్ ఫీహా దారుల్ ఖుల్‌ద్. జజాఅమ్‌ బిమా కానూ బి ఆయాతినా యజ్‌హదూన్ **(28)** | ذَٰلِكَ جَزَآءُ أَعْدَآءِ ٱللَّهِ ٱلنَّارُ ۖ لَهُمْ فِيهَا دَارُ ٱلْخُلْدِ ۖ جَزَآءًۢ بِمَا كَانُوا۟ بِـَٔايَٰتِنَا يَجْحَدُونَ ٢٨ |
| **29** (అప్పుడు) అవిశ్వాసులు,"మా ప్రభూ! మమ్మల్ని పెడదారి పట్టించిన జిన్నులను, మనుషులను కాస్త చూపించు. వాళ్ళను మేము మా పాదాల క్రిందవేసి, (నరకంలో) అట్టడుగు స్థానానికి పోయేలా తొక్కి వేస్తాము" అని విన్నవించుకుంటారు. | వ కాల ల్లజీన కఫరూ రబ్బనా అరినల్లజైని అదల్లానా మినల్ జిన్ని వల్ ఇన్‌సి నజ్‌అల్ హుమా తహ్‌త అక్‌దామినా లి యకూనా మినల్ అస్ఫలీన్ **(29)** | وَقَالَ ٱلَّذِينَ كَفَرُوا۟ رَبَّنَآ أَرِنَا ٱلَّذَيْنِ أَضَلَّانَا مِنَ ٱلْجِنِّ وَٱلْإِنسِ نَجْعَلْهُمَا تَحْتَ أَقْدَامِنَا لِيَكُونَا مِنَ ٱلْأَسْفَلِينَ ٢٩ |
| **30** "మా ప్రభువు అల్లాహ్ మాత్రమే" అని పలికి, దానిపై స్థిరంగా ఉన్నవారి వద్దకు దైవదూతలు దిగివచ్చి, (ఇలా అంటూ ఉంటారు): "మీరు భయపడకండి. దుఃఖించకండి. మీకు వాగ్దానం చేయబడిన స్వర్గలోకపు శుభవార్తను అందుకోండి. | ఇన్నల్లజీన కాలూ రబ్బున ల్లాహు త్సుమ్మ స్తకాము తతనజ్జలు అలైహిముల్ మలాఇకతు అల్లా తఖాఫూ వలా తహ్‌జనూ వ అబ్‌షిరూ బిల్ జన్నతి ల్లతీ కున్‌తుమ్ తూఅదూన్ **(30)** | إِنَّ ٱلَّذِينَ قَالُوا۟ رَبُّنَا ٱللَّهُ ثُمَّ ٱسْتَقَٰمُوا۟ تَتَنَزَّلُ عَلَيْهِمُ ٱلْمَلَٰٓئِكَةُ أَلَّا تَخَافُوا۟ وَلَا تَحْزَنُوا۟ وَأَبْشِرُوا۟ بِٱلْجَنَّةِ ٱلَّتِى كُنتُمْ تُوعَدُونَ ٣٠ |
| **31** "ప్రాపంచిక జీవితంలో కూడా మేము మీ నేస్తాలుగా ఉంటూ వచ్చాము. పరలోకంలో కూడా ఉంటాము. మీ మనసు కోరినదల్లా, మీరు అడిగినదల్లా అందులో మీకు లభిస్తుంది. | నహ్‌ను ఔలియాఉకుమ్ ఫిల్ హయాతి ద్దున్‌యా వ ఫిల్ ఆఖిరహ్. వ లకుమ్ ఫీహా మా తష్‌తహీ అన్‌ఫుసుకుమ్ వ లకుమ్ ఫీహా మా తద్దఊన్ **(31)** | نَحْنُ أَوْلِيَآؤُكُمْ فِى ٱلْحَيَوٰةِ ٱلدُّنْيَا وَفِى ٱلْءَاخِرَةِ ۖ وَلَكُمْ فِيهَا مَا تَشْتَهِىٓ أَنفُسُكُمْ وَلَكُمْ فِيهَا مَا تَدَّعُونَ ٣١ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ̣ | అ̣ ఇ̣ ఈ̣ ఉ̣ ఊ̣ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 32 "క్షమాశీలి, దయాశీలి (అయిన అల్లాహ్) తరపున లభించే ఆతిథ్య మిది." | నుజులమ్ మిన్ గ̣ఫూరి ర్రహీ̣మ్ (32) | نُزُلًا مِّنْ غَفُوْرٍ رَّحِيْمٍ ﴿٣٢﴾ |
| 33 అల్లాహ్ వైపు (జనులను) పిలుస్తూ, సత్కార్యాలు చేస్తూ 'నేను విధేయుల (ముస్లింల)లో ఒకడను' అని పలికేవాని మాట కంటే మంచి మాట మరెవరిది కాగలదు? | వ మన్ అహ్̣సను క̣ౌలమ్ మిమ్మన్ దఆ̣ ఇలల్లాహి వ అ̣మిల స్వాలిహ̣వ్ం వ కా̣ల ఇన్ననీ మినల్ ముస్‌లిమీన్ (33) | وَمَنْ اَحْسَنُ قَوْلًا مِّمَّنْ دَعَآ اِلَى اللّٰهِ وَعَمِلَ صَالِحًا وَّقَالَ اِنَّنِيْ مِنَ الْمُسْلِمِيْنَ ﴿٣٣﴾ |
| 34 మంచీ – చెడు (ఎట్టి పరిస్థితి లోనూ) సమానం కాలేవు. (ఓ ప్రవక్తా!) చెడును మంచి ద్వారా తొలగించు. ఆ తరువాత (నువ్వే చూద్దువుగాని), నీకూ–తనకూ మధ్య బద్ధ విరోధం ఉన్న అతను సైతం నీకు ప్రాణస్నేహితుడైపోతాడు. | వలా తస్‌తవిల్ హ̣సనతు వల స్సయ్యిఅహ్. ఇద్‌ఫఅ̣ బిల్లతీ హియ అహ్̣సను ఫ ఇజల్లజీ బైనక వ బైనహూ అ̣దావతున్ం కఅన్నహూ వలియ్యున్ హ̣మీమ్ (34) | وَلَا تَسْتَوِى الْحَسَنَةُ وَلَا السَّيِّئَةُ ؕ اِدْفَعْ بِالَّتِيْ هِيَ اَحْسَنُ فَاِذَا الَّذِيْ بَيْنَكَ وَبَيْنَهٗ عَدَاوَةٌ كَاَنَّهٗ وَلِيٌّ حَمِيْمٌ ﴿٣٤﴾ |
| 35 అయితే ఈ భాగ్యం సహనశీలు రకు మాత్రమే ప్రాప్తిస్తుంది. దీన్ని గొప్ప అదృష్టవంతులు మాత్రమే పొందగలుగుతారు. | వమా యులక్కా̣హా ఇల్లల్లజీన స్వబరూ వమా యులక్కా̣హా ఇల్లా జూ హ̣జ్జ్విన్ అ̣జ్వీమ్ (35) | وَمَا يُلَقّٰىهَآ اِلَّا الَّذِيْنَ صَبَرُوْا ۚ وَمَا يُلَقّٰىهَآ اِلَّا ذُوْ حَظٍّ عَظِيْمٍ ﴿٣٥﴾ |
| 36 ఒకవేళ (ఏ సమయంలో నయినా) షైతాను తరపున నీకు ఏదయినా దుష్ప్రేరణ కలిగితే అల్లాహ్ శరణు వేడుకో. నిస్సందే హంగా ఆయన అంతా వినేవాడు, అన్నీ తెలిసినవాడు. | వ ఇమ్మా యన్‌జగ̣న్నక మినష్ షైత్వాని నజ్‌గు̣న్ం ఫస్‌తఇజ్ బిల్లాహ్. ఇన్నహూ హువ స్సమీ ఉ̣ల్ అ̣లీమ్ (36) | وَاِمَّا يَنْزَغَنَّكَ مِنَ الشَّيْطٰنِ نَزْغٌ فَاسْتَعِذْ بِاللّٰهِ ؕ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿٣٦﴾ |
| 37 రేయింబవళ్లూ, సూర్యచంద్రులు కూడా ఆయన (శక్తి) సూచనలలో నివే. మీరు సూర్యునికిగానీ, చంద్రునికిగానీ సాష్టాంగప్రణామం | వ మిన్ ఆయాతిహిల్ లైలు వన్ నహారు వ షమ్‌సు వల్ క̣మర్. లా తస్‌జుదూ లిష్ షమ్‌సి | وَمِنْ اٰيٰتِهِ الَّيْلُ وَالنَّهَارُ وَالشَّمْسُ وَالْقَمَرُ ؕ لَا تَسْجُدُوْا |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح ఘ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఘ అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| (సజ్దా) చేయకండి. నిజంగా మీరు అల్లాహ్ దాస్యం చేసేవారే అయితే వీటన్నింటినీ సృష్టించిన అల్లాహ్ ముందు సాష్టాంగపడండి. | వలా లిల్ కమరి వస్జుదూ లిల్లా హిల్లజీ ఖలకహున్న ఇన్ కున్ తుమ్ ఇయ్యాహు తఅ్బుదూన్ (37) | لِلشَّمْسِ وَلَا لِلْقَمَرِ وَاسْجُدُوْا لِلّٰهِ الَّذِيْ خَلَقَهُنَّ اِنْ كُنْتُمْ اِيَّاهُ تَعْبُدُوْنَ ﴿۳۷﴾ |
| 38 అయినప్పటికీ వారు గనక అహంకారంతో హఠం చేస్తే (చేయనివ్వు) నీ ప్రభువు దగ్గర ఉన్న వారు (దైవదూతలు) అహోరాత్రులు ఆయన పవిత్రతను కొనియాడు తున్నారు. (ఈ పనిలో ఎన్నటికీ) వారు విసిగిపోరు. | ఫ ఇనిస్తక్బరూ ఫల్లజీన ఇన్ద రబ్బిక యుసబ్బిహూన లహూ బిల్ లైలి వ న్నహారి వ హుమ్ లా యస్అమూన్ (38) (ఆయతె సజ్దహ్) | فَاِنِ اسْتَكْبَرُوْا فَالَّذِيْنَ عِنْدَ رَبِّكَ يُسَبِّحُوْنَ لَهٗ بِالَّيْلِ وَالنَّهَارِ وَهُمْ لَا يَسْـَٔمُوْنَ ﴿۳۸﴾ السجدۃ |
| 39 ఆయన శక్తిసూచనలలో మరొక టేమిటంటే నేల అణగిమణగి ఉండటాన్ని నువ్వు చూస్తావు. మరి దానిపై మేము వర్షం కురిపించగానే అది చిగురిస్తూ, ఉబికివస్తుంది. ఈ నేలను బ్రతికించినవాడే నిస్సందేహంగా మృతులను కూడా బ్రతికిస్తాడు. నిశ్చయంగా ఆయన ప్రతిదీ చేయగల అధికారం గలవాడు. | వ మిన్ ఆయాతిహీ అన్నక తరల్ అర్ద్వ ఖాషిఅతన్ ఫ ఇజా అన్జల్నా అలైహల్ మాఅ హ్తజ్జత్ వ రబత్. ఇన్నల్లజీ అహ్యాహా లముహ్ యిల్ మౌతా. ఇన్నహూ అలా కుల్లి షైఇన్ కదీర్ (39) | وَمِنْ اٰيٰتِهٖۤ اَنَّكَ تَرَى الْاَرْضَ خَاشِعَةً فَاِذَآ اَنْزَلْنَا عَلَيْهَا الْمَآءَ اهْتَزَّتْ وَرَبَتْ ؕ اِنَّ الَّذِيْۤ اَحْيَاهَا لَمُحْيِ الْمَوْتٰى ؕ اِنَّهٗ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿۳۹﴾ |
| 40 మా వాక్యాల విషయంలో వక్ర వైఖరిని అవలంబిస్తున్నవారు మా దృష్టిలో లేకుండా లేరు. (చెప్పండి!) అగ్నిలో పడవేయబడేవాడు మేలా? లేక ప్రళయ దినాన సురక్షితంగా (ప్రశాంత స్థితిలో)వచ్చేవాడు మేలా? మీరు ఇష్టం వచ్చింది చేసుకుంటూ పోండి. ఆయన మీరు చేసే పనులన్నిటినీ చూస్తూనే ఉన్నాడు. | ఇన్నల్లజీన యుల్హిదూన ఫీ ఆయాతినా లా యఖ్ఫౌన అలైనా. అఫ మయ్ యుల్కా ఫిన్నారి ఖైరున్ అమ్ మయ్ యఅ్తీ ఆమినయ్ యౌమల్ కియామహ్. ఇఅ్మలూ మా షిఅ్తుమ్ ఇన్నహూ బిమా తఅ్మలూన బసీర్ (40) | اِنَّ الَّذِيْنَ يُلْحِدُوْنَ فِيْۤ اٰيٰتِنَا لَا يَخْفَوْنَ عَلَيْنَا ؕ اَفَمَنْ يُّلْقٰى فِي النَّارِ خَيْرٌ اَمْ مَّنْ يَّاْتِيْۤ اٰمِنًا يَّوْمَ الْقِيٰمَةِ ؕ اِعْمَلُوْا مَا شِئْتُمْ ۙ اِنَّهٗ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ﴿۴۰﴾ |

https://teluguislam.net/quran/



ع అ = అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా.

ذ ز జ = 'Zoo' లోని 'Z'మాదిరి.

| 9 ఇక ఎడమ పక్షంవారు; ఆ ఎడమ పక్షం వారి (దురదృష్టం) గురించి ఏమని చెప్పేది?! | వ అస్హాబుల్ మష్అమతి మా అస్హాబుల్ మష్అమహ్ (9) | وَاَصْحٰبُ الْمَشْئَمَةِ ۙ۬ مَاۤ اَصْحٰبُ الْمَشْئَمَةِ ؕ ٩ |
| 10 ఇక (విశ్వాసంలో) ముందంజ వేసిన వారు! ఎంతైనా వారు మున్ముందు ఉండేవారే. | వ స్సాబిఖూన స్సాబిఖూన్ (10) | وَالسّٰبِقُوْنَ السّٰبِقُوْنَ ۚ ١٠ |
| 11 వారే (దైవ) సామీప్యం పొందిన వారు. | ఉలాఇకల్ ముఖర్రబూన్ (11) | اُولٰٓئِكَ الْمُقَرَّبُوْنَ ۚ ١١ |
| 12 వారు అనుగ్రహభరితమైన స్వర్గవనాలలో ఉంటారు. | ఫీ జన్నాతిన్ నఈమ్ (12) | فِىْ جَنّٰتِ النَّعِيْمِ ١٢ |
| 13 వారిలో అత్యధికులు తొలి (కాలపు) తరాలకు చెందినవారై ఉంటారు. | త్సుల్లతుమ్ మినల్ అవ్వలీన్ (13) | ثُلَّةٌ مِّنَ الْاَوَّلِيْنَ ۙ ١٣ |
| 14 కొద్దిమంది మాత్రం తరువాతి (తరాలకు చెందిన) వారై ఉంటారు. | వ ఖలీలుమ్ మినల్ ఆఖిరీన్ (14) | وَقَلِيْلٌ مِّنَ الْاٰخِرِيْنَ ؕ ١٤ |
| 15 వారు బంగారు తీగలతో నేయ బడిన పీఠాలపై ఉంటారు. | అ఼లా సురురిమ్ మౌద్వూనహ్ (15) | عَلٰى سُرُرٍ مَّوْضُوْنَةٍ ۙ ١٥ |
| 16 ఎదురెదురుగా దిండ్లకు ఆనుకుని కూర్చుని ఉంటారు. | ముత్తకిఈన అ఼లైహా ముతఖాబి లీన్ (16) | مُّتَّكِـِٕيْنَ عَلَيْهَا مُتَقٰبِلِيْنَ ١٦ |

https://teluguislam.net/quran/



ح హ – పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ – 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ – ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గ్హటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క – కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

ف ఫ – Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| **17** వారి సేవలో నిత్యం (అబ్బాయిలు గానే ఉండే) అబ్బాయిలు తిరుగాడుతూ ఉంటారు. | యతూఫు అలైహిమ్ విల్దానుమ్ ముఖల్లదూన్ (17) | يَطُوفُ عَلَيْهِمْ وِلْدَانٌ مُّخَلَّدُونَ ﴿١٧﴾ |
| **18** వారు గిన్నెలు, కూజాలు, గ్లాసులు పట్టుకుని, ప్రవహించే మధువు నుంచి గిన్నెలు నింపుకుని (తిరుగుతూ ఉంటారు). | బి అక్వాబివ్ వ అబారీఖ వ కఅ్సిమ్ మిమ్ మఈన్ (18) | بِأَكْوَابٍ وَأَبَارِيقَ ۙ وَكَأْسٍ مِّن مَّعِينٍ ﴿١٨﴾ |
| **19** ఆ మధుపానం వల్ల వారికి తలనొప్పి రావటంగానీ, బుద్ధి తికమక పడటంగానీ జరగదు. | లా యుస్వద్దఊన అన్హా వలా యున్జిఫూన్ (19) | لَّا يُصَدَّعُونَ عَنْهَا وَلَا يُنزِفُونَ ﴿١٩﴾ |
| **20** వారు మెచ్చిన పండ్లు ఫలాలను, | వ ఫాకిహతిమ్ మిమ్మా యతఖయ్యరూన్ (20) | وَفَاكِهَةٍ مِّمَّا يَتَخَيَّرُونَ ﴿٢٠﴾ |
| **21** వారు ఇష్టపడిన పక్షులమాంసాన్ని (ఆ అబ్బాయిలు) సమర్పిస్తారు. | వ లహ్మి త్వైరిమ్ మిమ్మా యష్తహూన్ (21) | وَلَحْمِ طَيْرٍ مِّمَّا يَشْتَهُونَ ﴿٢١﴾ |
| **22** (వారి కొరకు) పెద్దపెద్ద కన్నులు గల సుందరాంగులు ఉంటారు. | వ హూరున్ ఈన్ (22) | وَحُورٌ عِينٌ ﴿٢٢﴾ |
| **23** వారు (ఆ సుందరాంగులు) దాచి పెట్టిన స్వచ్ఛమైన ముత్యాల్లా ఉంటారు. | క అమ్సాలిల్ లుఅ్లుఇల్ మక్నూన్ (23) | كَأَمْثَالِ اللُّؤْلُؤِ الْمَكْنُونِ ﴿٢٣﴾ |
| **24** వారు చేసుకున్న సత్కర్మలకు తగిన ప్రతిఫలం ఇది. | జజాఅమ్ బిమా కానూ యఅ్మలూన్ (24) | جَزَاءً بِمَا كَانُوا يَعْمَلُونَ ﴿٢٤﴾ |
| **25** అక్కడ వారు వ్యర్థ ప్రేలాపనలు గానీ, పాప విషయాలుగానీ వినరు. | లా యస్మఊన ఫీహా లగ్వవ్ వలా తఅ్సీమా (25) | لَا يَسْمَعُونَ فِيهَا لَغْوًا وَلَا تَأْثِيمًا ﴿٢٥﴾ |
| **26** (ఎటు చూచినా) శాంతి శుభ దాయకమైన పలుకులే ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. | ఇల్లా ఖీలన్ సలామన్ సలామా (26) | إِلَّا قِيلًا سَلَامًا سَلَامًا ﴿٢٦﴾ |
| **27** ఇక కుడి పక్షంవారు; కుడిపక్షం వారి (అదృష్టం) గురించి ఏమని చెప్పేది?! | వ అస్హాబుల్ యమీని మా అస్హాబుల్ యమీన్ (27) | وَأَصْحَابُ الْيَمِينِ ۙ مَا أَصْحَابُ الْيَمِينِ ﴿٢٧﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా [redacted] ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 28 వారు ముళ్లు లేని రేగుచెట్ల మధ్య ఉంటారు. | ఫీ సిద్‌రిమ్ మఖ్‌ద్వూద్ (28) | فِيْ سِدْرٍ مَّخْضُوْدٍ ۝٢٨ |
| 29 ఇంకా ఒక దానిపై ఒకటి దట్టంగా పేరుకున్న అరటి గెలలు, | వ త్వల్‌హిమ్ మన్‌ద్వూద్ (29) | وَّطَلْحٍ مَّنْضُوْدٍ ۝٢٩ |
| 30 సుదూరంగా విస్తరించిన నీడలు, | వ జ్వల్లిమ్ మమ్‌దూద్ (30) | وَّظِلٍّ مَّمْدُوْدٍ ۝٣٠ |
| 31 ప్రవహించే నీళ్లు, | వ మాఇమ్ మస్‌కూబ్ (31) | وَّمَاۤءٍ مَّسْكُوْبٍ ۝٣١ |
| 32 పుష్కలమైన పండ్లుఫలాల మధ్య, | వ ఫాకిహతిన్ కత్సీరహ్ (32) | وَّفَاكِهَةٍ كَثِيْرَةٍ ۝٣٢ |
| 33 ఎన్నటికీ తరగని, మరెన్నటికీ ఆపుకోబడనివి. | లా మక్‌తూఅతివ్ వలా మమ్‌నూఅహ్ (33) | لَّا مَقْطُوْعَةٍ وَّلَا مَمْنُوْعَةٍ ۝٣٣ |
| 34 ఎత్తయిన పరుపుల మధ్య (హాయిగా) ఉంటారు. | వ ఫురుషిమ్ మర్‌ఫూఅహ్ (34) | وَّفُرُشٍ مَّرْفُوْعَةٍ ۝٣٤ |
| 35 మేము వారి (భార్యల)ని ప్రత్యేకంగా ప్రభవింపజేశాము. | ఇన్నా అన్‌షఅ్‌నా హున్న ఇన్‌షాఅన్ (35) | اِنَّاۤ اَنْشَاْنٰهُنَّ اِنْشَاۤءً ۝٣٥ |
| 36 మరి మేము వారిని కన్యలుగా చేశాము. | ఫ జఅల్‌నాహున్న అబ్‌కారా (36) | فَجَعَلْنٰهُنَّ اَبْكَارًا ۝٣٦ |
| 37 వారు మనసైన వారై, సమ వయస్కులై ఉంటారు. | ఉరుబన్ అత్‌రాబా (37) | عُرُبًا اَتْرَابًا ۝٣٧ |
| 38 కుడిపక్షం వారికి ప్రాప్తమయ్యే భాగ్యాలివి. | లి అస్వ్హాబిల్ యమీన్ (38) | لِّاَصْحٰبِ الْيَمِيْنِ ۝٣٨ |
| 39 వీరిలో పూర్వీకుల్లో నుంచి (కూడా) చాలామంది ఉంటారు. | త్సుల్లతుమ్ మినల్ అవ్వలీన్ (39) | ثُلَّةٌ مِّنَ الْاَوَّلِيْنَ ۝٣٩ |
| 40 తరువాతి తరాల వారిలో నుంచి (కూడా) అత్యధికమంది ఉంటారు. | వ త్సుల్లతుమ్ మినల్ ఆఖిరీన్ (40) | وَثُلَّةٌ مِّنَ الْاٰخِرِيْنَ ۝٤٠ |
| 41 ఇకపోతే ఎడమ పక్షంవారు; ఎడమ పక్షం వారి (దుర్భర స్థితి) గురించి ఎలా చెప్పేది?! | వ అస్వ్హాబు షిమాలి మా అస్వ్హాబు షిమాల్ (41) | وَاَصْحٰبُ الشِّمَالِ ۙ مَاۤ اَصْحٰبُ الشِّمَالِ ۝٤١ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح ఫ : పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ ఫ అంటాము కదా! అలాగా.

ق క : కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

خ ఖ : 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంఢ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ : ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ : Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| 42 వారు తీవ్రమైన సెగలలో, సలసలా కాగే నీళ్లలో (చిక్కుకుని) ఉంటారు. | ఫీ సమూమివ్ వ హమీమ్ 42) | فِيْ سَمُوْمٍ وَّحَمِيْمٍ ۝٤٢ |
| 43 ఇంకా నల్లని పొగల నీడలో... | వ జ్వేల్లిమ్ మియ్ యహ్మూమ్ (43) | وَّظِلٍّ مِّنْ يَّحْمُوْمٍ ۝٤٣ |
| 44 అది చల్లగానూ ఉండదు, ఆహ్లాదకరంగానూ ఉండదు. | లా బారిదివ్ వలా కరీమ్ (44) | لَّا بَارِدٍ وَّلَا كَرِيْمٍ ۝٤٤ |
| 45 (అవును మరి!) అంతకుముందు వారంతా సుఖ విలాసాలలో తేలి యాడిన వారే. | ఇన్నహుమ్ కానూ కబ్ల జాలిక ముత్రఫీన్ (45) | اِنَّهُمْ كَانُوْا قَبْلَ ذٰلِكَ مُتْرَفِيْنَ ۝٤٥ |
| 46 ఇంకా వారు, మహాపరాధాలపై హఠం చేసేవారు. | వ కానూ యుస్విర్రూన అలల్ హిన్సిల్ అజీమ్ (46) | وَكَانُوْا يُصِرُّوْنَ عَلَى الْحِنْثِ الْعَظِيْمِ ۝٤٦ |
| 47 పైగా వారిలా అనేవారు: "ఏమిటి, మేము మరణించి, మట్టిగా, ఎముకలుగా అయిపోయాక, మళ్లీ సజీవులుగా లేపబడతామా?! | వ కానూ యకూలూన అ ఇజా మిత్నా వ కున్నా తురాబవ్ వ ఇజామన్ అ ఇన్నా ల మబ్ఊసూన్ (47) | وَكَانُوْا يَقُوْلُوْنَ ۙ اَىِٕذَا مِتْنَا وَكُنَّا تُرَابًا وَّعِظَامًا ءَاِنَّا لَمَبْعُوْثُوْنَ ۝٤٧ |
| 48 "(మాతోపాటు) మా పూర్వీకులైన తాతముత్తాతలు కూడానా?!" | అవ ఆబాఉనల్ అవ్వలూన్ (48) | اَوَاٰبَاۤؤُنَا الْاَوَّلُوْنَ ۝٤٨ |
| 49 (ఓ ప్రవక్తా!) వారికి చెప్పు: "పూర్వీకులు, తరువాతి వారూ అందరూ, | కుల్ ఇన్నల్ అవ్వలీన వల్ ఆఖిరీన్ (49) | قُلْ اِنَّ الْاَوَّلِيْنَ وَالْاٰخِرِيْنَ ۝٤٩ |
| 50 "ఒకరోజు తప్పకుండా నిర్ధారిత సమయాన సమీకరించబడతారు. | ల మజ్మూఊన ఇలా మీకాతి యౌమిమ్ మఅలూమ్ (50) | لَمَجْمُوْعُوْنَ ۙ اِلٰى مِيْقَاتِ يَوْمٍ مَّعْلُوْمٍ ۝٥٠ |
| 51 "మరి మీరు – ఓ మార్గభ్రష్టులారా! ధిక్కార జనులారా! | సుమ్మ ఇన్నకుమ్ అయ్యుహ ద్దాల్లూనల్ ముకజ్జిబూన్ (51) | ثُمَّ اِنَّكُمْ اَيُّهَا الضَّاۤلُّوْنَ الْمُكَذِّبُوْنَ ۝٥١ |
| 52 "మీరు జెముడు వృక్షాలను తింటారు. | ల ఆకిలూన మిన్ షజరిమ్ మిన్ జక్కూమ్ (52) | لَاٰكِلُوْنَ مِنْ شَجَرٍ مِّنْ زَقُّوْمٍ ۝٥٢ |
| 53 "వాటితోనే మీరు మీ కడుపులు నింపుకోవలసి ఉంటుంది. | ఫ మాలిఊన మిన్హల్ బుతూన్ (53) | فَمَالِـُٔوْنَ مِنْهَا الْبُطُوْنَ ۝٥٣ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ع అ̤ | అ̤ ఇ̤ ఈ̤ ఉ̤ ఊ̤ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ̤ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| **54** "మరి ఆపైన మీరు సలసల కాగే నీరు త్రాగబోతున్నారు... | ఫ షారిబూన అ̤లైహి మినల్ హ̤మీమ్ (54) | فَشٰرِبُوْنَ عَلَيْهِ مِنَ الْحَمِيْمِ ﴿٥٤﴾ |
| **55** "దప్పికగొన్న ఒంటెలు త్రాగినట్లు తాగుతారు." | ఫ షారిబూన షుర్‌బల్ హీమ్ (55) | فَشٰرِبُوْنَ شُرْبَ الْهِيْمِ ﴿٥٥﴾ |
| **56** తీర్పుదినాన వారికి లభించే (మొదటి) ఆతిథ్యం ఇది! | హాజా నుజులుహుమ్ యౌమ ద్దీన్ (56) | هٰذَا نُزُلُهُمْ يَوْمَ الدِّيْنِ ﴿٥٦﴾ |
| **57** మీ అందరినీ పుట్టించినది మేమే అయినప్పుడు, మీరీ సత్యాన్ని ఎందుకు ధృవీకరించరు? | నహ్‌ను ఖలక్‌నాకుమ్ ఫ లౌలా తుస్వద్దికూన్ (57) | نَحْنُ خَلَقْنٰكُمْ فَلَوْلَا تُصَدِّقُوْنَ ﴿٥٧﴾ |
| **58** అది సరేగాని, మీరు వదిలే రేతస్సును గురించి ఎప్పుడైనా ఆలోచించారా?! | అఫ రఐతుమ్ మా తుమ్‌నూన్ (58) | اَفَرَءَيْتُمْ مَّا تُمْنُوْنَ ﴿٥٨﴾ |
| **59** ఏమిటి, దాంతో (మనిషిని) సృష్టించేది మీరా? లేక మేము సృష్టిస్తున్నామా? | అ అన్‌(తుమ్ తఖ్‌లుకూనహూ అమ్ నహ్‌నుల్ ఖాలికూన్ (59) | ءَاَنْتُمْ تَخْلُقُوْنَهٗۤ اَمْ نَحْنُ الْخٰلِقُوْنَ ﴿٥٩﴾ |
| **60** మేమే మీ మధ్య చావును నియమించాము. ఈ విషయంలో మేము అశక్తులము కాము. | నహ్‌ను కద్దర్‌నా బైనకుముల్ మౌత వమా నహ్‌ను బి మస్‌బూకీన్ (60) | نَحْنُ قَدَّرْنَا بَيْنَكُمُ الْمَوْتَ وَمَا نَحْنُ بِمَسْبُوْقِيْنَ ﴿٦٠﴾ |
| **61** మీ స్థానంలో మీ వంటివారిని తీసుకువచ్చే, మీరెరుగని అవస్థలో మిమ్మల్ని తిరిగి లేపే శక్తి మాకుంది. | అ̤లా అన్ నుబద్దిల అమ్‌సా̤లకుమ్ వ నున్‌(షిఅకుమ్ ఫీమా లా తఅ̤లమూన్ (61) | عَلٰۤى اَنْ نُّبَدِّلَ اَمْثَالَكُمْ وَنُنْشِئَكُمْ فِيْ مَا لَا تَعْلَمُوْنَ ﴿٦١﴾ |
| **62** మొదటి పుట్టుక గురించి మీకు ఎలాగూ తెలుసు. మరి దానిద్వారా గుణపాఠం ఎందుకు నేర్చుకోరు? | వ లకద్ అ̤లిమ్‌తుమున్ నష్ అతల్ ఊలా ఫ లౌలా తజక్క రూన్ (62) | وَلَقَدْ عَلِمْتُمُ النَّشْاَةَ الْاُوْلٰى فَلَوْلَا تَذَكَّرُوْنَ ﴿٦٢﴾ |
| **63** సరే! మీరు నాటే వస్తువును (విత్తనాన్ని) గురించి ఎప్పుడైనా ఆలోచించారా? | అఫ రఐతుమ్ మా తహ్‌రు స్సూన్ (63) | اَفَرَءَيْتُمْ مَّا تَحْرُثُوْنَ ﴿٦٣﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ్ఁ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| | | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్హూ...అగ్హూ... అన్నట్లు; గ్హటర్ గ్హూ... అన్న పావురపు కూతలోని గ్హ శబ్దం. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' — అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **64** ఏమిటి, దాన్ని మీరు పండిస్తున్నారా? లేక దానిని పండించేది మేమా? | అ అన్‌తుమ్ తజ్‌రఊనహూ అమ్ నహ్ను జ్జారిఊన్ (64) | ءَاَنْتُمْ تَزْرَعُوْنَهٗٓ اَمْ نَحْنُ الزّٰرِعُوْنَ ﴿٦٤﴾ |
| **65** మేమే గనక తలచుకుంటే దానిని పొట్టుపొట్టుగా చేసేయగలము. మరి మీరు ఆశ్చర్యంతో లబోదిబోమంటూ, | లౌ నషాఉ ల జఅల్‌నాహు హుతామన్ ఫ జ్వల్‌తుమ్ తఫక్కహూన్ (65) | لَوْ نَشَآءُ لَجَعَلْنٰهُ حُطَامًا فَظَلْتُمْ تَفَكَّهُوْنَ ﴿٦٥﴾ |
| **66** "అసలుకే నష్టపోయామే! | ఇన్నా ల ముగ్‌రమూన్ (66) | اِنَّا لَمُغْرَمُوْنَ ﴿٦٦﴾ |
| **67** "అంతేకాదు, మేము దేనికీ నోచుకోకుండా పోయాము" అని వాపోతారు. | బల్ నహ్ను మహ్‌రూమూన్ (67) | بَلْ نَحْنُ مَحْرُوْمُوْنَ ﴿٦٧﴾ |
| **68** పోనీ, మీరు త్రాగే మంచినీరు గురించి ఎన్నడయినా ఆలోచించారా? | అఫ రఐతుముల్ మాఅ ల్లజీ తష్‌రబూన్ (68) | اَفَرَءَيْتُمُ الْمَآءَ الَّذِيْ تَشْرَبُوْنَ ﴿٦٨﴾ |
| **69** దాన్ని మేఘాల నుంచి మీరు కురిపిస్తున్నారా? లేక దానిని కురిపించేది మేమా? | అ అన్‌తుమ్ అన్‌జల్‌తుమూహు మినల్ ముజ్‌ని అమ్ నహ్నుల్ మున్‌జిలూన్ (69) | ءَاَنْتُمْ اَنْزَلْتُمُوْهُ مِنَ الْمُزْنِ اَمْ نَحْنُ الْمُنْزِلُوْنَ ﴿٦٩﴾ |
| **70** మేమే గనక తలచుకుంటే దానిని చేదు నీరుగా మార్చేయగలం. మరలాంటప్పుడు మీరు కృతజ్ఞులుగా ఎందుకు మసలుకోరు? | లౌ నషాఉ జఅల్‌నాహు ఉజాజన్ ఫ లౌలా తష్కురూన్ (70) | لَوْ نَشَآءُ جَعَلْنٰهُ اُجَاجًا فَلَوْلَا تَشْكُرُوْنَ ﴿٧٠﴾ |
| **71** పోనీ, మీరు రాజేసే నిప్పును గురించి ఎప్పుడైనా ఆలోచించారా? | అఫ రఐతుము న్నార ల్లతీ తూరూన్ (71) | اَفَرَءَيْتُمُ النَّارَ الَّتِيْ تُوْرُوْنَ ﴿٧١﴾ |
| **72** దాని వృక్షాన్ని మీరు ఉత్పత్తి చేశారా? లేక దానిని ఉత్పన్నం చేసినది మేమా? | అ అన్‌తుమ్ అన్‌షఅ్‌తుమ్ షజరతహా అమ్ నహ్నుల్ మున్‌షిఊన్ (72) | ءَاَنْتُمْ اَنْشَاْتُمْ شَجَرَتَهَآ اَمْ نَحْنُ الْمُنْشِـُٔوْنَ ﴿٧٢﴾ |
| **73** మేము దానిని గుణపాఠ సూచనగా, బాటసారులకు ప్రయోజనకర వస్తువుగా చేశాము. | నహ్ను జఅల్‌నాహా తజ్‌కిరతవ్ వ మతాఅ ల్లిల్ ముక్‌వీన్ (73) | نَحْنُ جَعَلْنٰهَا تَذْكِرَةً وَّمَتَاعًا لِّلْمُقْوِيْنَ ﴿٧٣﴾ |

https://teluguislam.net/quran/

| | | | |
|---|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, అ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

| | | |
|---|---|---|
| 74 కాబట్టి (ఓ ప్రవక్తా!) మహోన్నతుడగు నీ ప్రభువు నామ పవిత్రతను కొనియాడు. | ఫ సబ్బిహ్ బిస్మి రబ్బికల్ అజ్వీమ్ (74) | فَسَبِّحْ بِاسْمِ رَبِّكَ الْعَظِيمِ ﴿٧٤﴾ |
| 75 అది కాదు, నక్షత్రాలు రాలి పడటంపై నేను ప్రమాణం చేస్తున్నాను. | ఫలా ఉఖ్సిము బి మవాకిఇన్ నుజూమ్ (75) | فَلَا أُقْسِمُ بِمَوَاقِعِ النُّجُومِ ﴿٧٥﴾ |
| 76 మీరు గనక తెలుసుకోగలిగితే ఇది చాలా పెద్ద ప్రమాణం. | వ ఇన్నహూ ల ఖసముల్ లౌ తఅ్‌లమూన అజ్వీమ్ (76) | وَإِنَّهُ لَقَسَمٌ لَّوْ تَعْلَمُونَ عَظِيمٌ ﴿٧٦﴾ |
| 77 నిశ్చయంగా ఈ ఖుర్ఆన్ చాలా గౌరవ ప్రదమైనది. | ఇన్నహూ ల ఖుర్ఆనున్ కరీమ్ (77) | إِنَّهُ لَقُرْآنٌ كَرِيمٌ ﴿٧٧﴾ |
| 78 అదొక సురక్షితమైన గ్రంథంలో (నమోదై) ఉంది. | ఫీ కితాబిమ్ మక్నూన్ (78) | فِي كِتَابٍ مَّكْنُونٍ ﴿٧٨﴾ |
| 79 పరిశుద్ధులు మాత్రమే దాన్ని ముట్టుకోగలరు. | లా యమస్సుహూ ఇల్లల్ ముత్వహ్హరూన్ (79) | لَّا يَمَسُّهُ إِلَّا الْمُطَهَّرُونَ ﴿٧٩﴾ |
| 80 ఇది సర్వలోకాల ప్రభువు తరఫున అవతరించింది. | తన్‌జీలుమ్ మిర్ రబ్బిల్ ఆలమీన్ (80) | تَنزِيلٌ مِّن رَّبِّ الْعَالَمِينَ ﴿٨٠﴾ |
| 81 మరి ఇటువంటి (గొప్ప) విషయాన్ని మీరు తేలిగ్గా తీసుకుంటున్నారా? | అఫ బి హాజల్ హదీసి అన్‌తుమ్ ముద్‌హినూన్ (81) | أَفَبِهَٰذَا الْحَدِيثِ أَنتُم مُّدْهِنُونَ ﴿٨١﴾ |
| 82 ధిక్కార వైఖరినే మీ వాటా (ఆహార సామగ్రి)గా గ్రహిస్తున్నారా? | వ తజ్అలూన రిజ్ఖకుమ్ అన్నకుమ్ తుకజ్జిబూన్ (82) | وَتَجْعَلُونَ رِزْقَكُمْ أَنَّكُمْ تُكَذِّبُونَ ﴿٨٢﴾ |
| 83 మరి (గుండెలోని) ప్రాణం గొంతు దాకా వచ్చేసినపుడు, | ఫ లౌలా ఇజా బలగతిల్ హుల్ఖూమ్ (83) | فَلَوْلَا إِذَا بَلَغَتِ الْحُلْقُومَ ﴿٨٣﴾ |
| 84 ఆ స్థితిని మీరు కళ్లారా చూస్తూ ఉండిపోతారు. | వ అన్‌తుమ్ హీనఇజిన్ తన్‌జ్వురూన్ (84) | وَأَنتُمْ حِينَئِذٍ تَنظُرُونَ ﴿٨٤﴾ |
| 85 మేము ఆ చనిపోయే వ్యక్తికి మీ కన్నా చాలా సమీపంలో ఉంటాము. కాని మీరు మాత్రం చూడలేరు. | వ నహ్ను అఖ్రబు ఇలైహి మిన్‌కుమ్ వలాకిల్ లా తుబ్స్వెరూన్ (85) | وَنَحْنُ أَقْرَبُ إِلَيْهِ مِنكُمْ وَلَٰكِن لَّا تُبْصِرُونَ ﴿٨٥﴾ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ఼ా అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ఼ అని ఉచ్ఛరించాలి. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ఼ూ... అగ఼ూ... అన్నట్లు; గ఼టర్ గ఼ూ... అన్న పావురపు కూతలోని గ఼ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **86** మరి మీరే గనక ఒకరి ఆజ్ఞకు లోబడి ఉండకపోతే, | ఫ లౌలా ఇన్‌ కున్‌తుమ్ గైర మదీనీన్ **(86)** | فَلَوْلَآ إِن كُنتُمْ غَيْرَ مَدِينِينَ ٨٦ |
| **87** మీరు (మీ వాదనలో) సత్య వంతులే అయితే, ఆ పోయే ప్రాణాన్ని (కాస్త) తిరిగి రప్పించు కోండి! | తర్‌జిఊనహా ఇన్‌ కున్‌తుమ్ స్వాదిక఼ీన్ **(87)** | تَرْجِعُونَهَآ إِن كُنتُمْ صَٰدِقِينَ ٨٧ |
| **88** మరెవడయితే దైవసామీప్యం పొందినవారిలో చేరాడో, | ఫ అమ్మా ఇన్‌ కాన మినల్ ముక఼ర్రబీన్ **(88)** | فَأَمَّآ إِن كَانَ مِنَ ٱلْمُقَرَّبِينَ ٨٨ |
| **89** అతని కొరకు సౌఖ్యం, మధుర భక్ష్యాలు, అనుగ్రహభరితమైన స్వర్గవనం ఉంది. | ఫ రౌహువ్‌ వ రైహ఼ానువ్‌ వ జన్నతు నఈమ్ **(89)** | فَرَوْحٌ وَرَيْحَانٌ وَجَنَّتُ نَعِيمٍ ٨٩ |
| **90** మరెవడయితే కుడిపక్షం వారిలో చేరి ఉంటాడో, | వ అమ్మా ఇన్‌ కాన మిన్ అస్హ఼ాబిల్ యమీన్ **(90)** | وَأَمَّآ إِن كَانَ مِنْ أَصْحَٰبِ ٱلْيَمِينِ ٩٠ |
| **91** కుడిపక్షం వారిలో చేరినందున నీకు సలాం! (అని అనబడుతుంది). | ఫ సలాముల్ లక మిన్ అస్హ఼ా బిల్ యమీన్ **(91)** | فَسَلَٰمٌ لَّكَ مِنْ أَصْحَٰبِ ٱلْيَمِينِ ٩١ |
| **92** కాని ఎవడయినా ధిక్కరించే మార్గభ్రష్టుల్లో గనక చేరిపోతే, | వ అమ్మా ఇన్‌ కాన మినల్ ముకజ్జిబీన జ్జాల్లీన్ **(92)** | وَأَمَّآ إِن كَانَ مِنَ ٱلْمُكَذِّبِينَ ٱلضَّآلِّينَ ٩٢ |
| **93** వాడికి ఆతిథ్యంగా సలసల కాగేనీరు ఉంటుంది. | ఫ నుజులుమ్ మిన్ హ఼మీమ్ **(93)** | فَنُزُلٌ مِّنْ حَمِيمٍ ٩٣ |
| **94** నరకప్రవేశం ఉంటుంది. | వ తస్లియతు జహీ఼మ్ **(94)** | وَتَصْلِيَةُ جَحِيمٍ ٩٤ |
| **95** నిశ్చయంగా ఇది తిరుగులేని సత్యం. (అత్యంత నమ్మదగిన విషయం.) | ఇన్న హాజా ల హువ హ఼క్కుల్ యక఼ీన్ **(95)** | إِنَّ هَٰذَا لَهُوَ حَقُّ ٱلْيَقِينِ ٩٥ |
| **96** కనుక (ఓ ప్రవక్తా!) నువ్వు మహోన్నతుడగు నీ ప్రభువు నామ పవిత్రతను కొనియాడు. | ఫ సబ్బిహ్ బిస్మి రబ్బికల్ అజీ఼మ్ **(96)** | فَسَبِّحْ بِٱسْمِ رَبِّكَ ٱلْعَظِيمِ ٩٦ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ: అ: ఇ: ఈ: ఉ: ఊ: = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث త్స 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జ 'Zoo' లోని 'Z'మాదిరి. (అరబీ ఉచ్చారణకై ఏదైనా [illegible] ఆడియో సహాయం తీసుకోగలరు.) | ظ జ్వ నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

## 57. అల్ హదీద్ — 57. సూరతుల్ హ్‌దీద్ — 57 سُورَةُ الْحَدِيد مَدَنِيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్‌మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 ఆకాశాలలోనూ, భూమిలోనూ ఉన్న వస్తువులన్నీ అల్లాహ్ పవిత్రతను కొనియాడుతున్నాయి. ఆయన గొప్ప శక్తిశాలి, వివేచనాశీలి. | సబ్బహ లిల్లాహి మా ఫి స్సమావాతి వల్ అర్ద్వ్. వ హువల్ అజీజుల్ హకీమ్ (1) | سَبَّحَ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝١ |
| 2 భూమ్యాకాశాల సార్వభౌమత్వం ఆయనదే. జీవన్మరణాల ప్రదాత ఆయనే. ఆయన ప్రతిదీ చేయగల అధికారం గలవాడు. | లహూ ముల్కు స్సమావాతి వల్ అర్ద్వ్. యుహ్‌యీ వ యుమీత్. వ హువ అలా కుల్లి షైఇన్‌ కదీర్ (2) | لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ يُحْيٖ وَيُمِيْتُ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝٢ |
| 3 ఆయనే మొదటివాడు, చివరివాడు. ఆయనే బాహ్యం. ఆయనే నిగూఢం. ఆయన ప్రతిదీ తెలిసినవాడు. | హువల్ అవ్వలు వల్ ఆఖిరు వ జ్వాహిరు వల్ బాత్విన్. వ హువ బి కుల్లి షైఇన్ అలీమ్ (3) | هُوَ الْاَوَّلُ وَالْاٰخِرُ وَالظَّاهِرُ وَالْبَاطِنُ ۚ وَهُوَ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۝٣ |
| 4 ఆయనే భూమ్యాకాశాలను ఆరు రోజులలో సృష్టించాడు. ఆ తరువాత సింహాసనాన్ని అధిష్టించాడు. భూమి లోపలికి పోయేదీ, అందులో నుంచి బయల్పడేదీ, ఆకాశంనుంచి క్రిందికి దిగేదీ, మరందులోకి ఎక్కి పోయేదీ –అంతా ఆయనకు (బాగా) తెలుసు. మీరెక్కడ ఉన్నా ఆయన మీతోనే ఉంటాడు. మరి మీరు చేసే పనులన్నింటినీ అల్లాహ్ చూస్తూనే ఉన్నాడు. | హువల్లజీ ఖలక స్సమావాతి వల్ అర్ద్వ ఫీ సిత్తతి అయ్యామిన్‌ త్సుమ్మ స్తవా అలల్ అర్ష్. యఅ్‌లము మా యలిజు ఫిల్ అర్ద్వి వమా యఖ్‌రుజు మిన్‌హా వమా యన్‌జిలు మిన స్సమాఇ వమా యఅ్‌రుజు ఫీహా. వ హువ మఅకుమ్ ఐన మా కున్‌తుమ్ వల్లాహు బిమా తఅ్‌మలూన బస్వీర్ (4) | هُوَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۚ يَعْلَمُ مَا يَلِجُ فِي الْاَرْضِ وَمَا يَخْرُجُ مِنْهَا وَمَا يَنْزِلُ مِنَ السَّمَآءِ وَمَا يَعْرُجُ فِيْهَا ۚ وَهُوَ مَعَكُمْ اَيْنَ مَا كُنْتُمْ ۚ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ۝٤ |
| 5 భూమ్యాకాశాల సార్వభౌమత్వం ఆయనదే. సమస్త వ్యవహారాలు (తీర్పు నిమిత్తం) ఆయన వైపుకే మరలించబడతాయి. | లహూ ముల్కు స్సమావాతి వల్ అర్ద్వ్. వ ఇలల్లాహి తుర్‌జఉల్ ఉమూర్ (5) | لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَاِلَى اللّٰهِ تُرْجَعُ الْاُمُوْرُ ۝٥ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంౘ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూఁ...అగ్గూఁ... అన్నట్లు; గటర్ గ్గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

| | | |
|---|---|---|
| **6** ఆయనే రాత్రిని పగటిలోనికి ప్రవేశింపజేస్తున్నాడు, మరి ఆయనే పగటిని రాత్రిలోనికి జొప్పిస్తున్నాడు. ఆయన గుండెల్లోని గుట్టును (సయితం) బాగా ఎరిగినవాడు. | యూలిజుల్ లైల ఫిన్ నహారి వ యూలిజున్ నహార ఫిల్ లైల్ వ హువ అలీముమ్ బి జాతి స్సుదూర్ (6) | يُولِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُولِجُ النَّهَارَ فِي الَّيْلِ ۚ وَهُوَ عَلِيمٌ بِذَاتِ الصُّدُورِ ⑥ |
| **7** మీరు అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసించండి. అల్లాహ్ మిమ్మల్ని ఏ సంపదకైతే వారసులుగా చేశాడో అందులో నుంచి ఖర్చు చేయండి. మరి మీలో విశ్వసించి, దానధర్మాలు చేసేవారికి గొప్ప పుణ్యఫలం లభిస్తుంది. | ఆమినూ బిల్లాహి వ రసూలిహీ వ అన్ఁఫికూ మిమ్మా జఅల కుమ్ ముస్తఖ్‌లఫీన ఫీహి. ఫల్లజీన ఆమనూ మిన్ఁకుమ్ వ అన్ఁఫకూ లహుమ్ అజ్‌రున్ఁ కబీర్ (7) | اٰمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَاَنْفِقُوْا مِمَّا جَعَلَكُمْ مُّسْتَخْلَفِيْنَ فِيْهِ ۚ فَالَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَاَنْفَقُوْا لَهُمْ اَجْرٌ كَبِيْرٌ ⑦ |
| **8** మీరు అల్లాహ్‌ను ఎందుకు విశ్వసించరు? అసలు మీకేమైపోయిందీ? చూడబోతే దైవప్రవక్త స్వయంగా మీ ప్రభువును విశ్వసించమని మీకు పిలుపు ఇస్తున్నాడు. మీరు నిజంగా విశ్వసించినవారైతే ఆయన మీ నుండి గట్టి వాగ్దానం కూడా తీసుకున్నాడు (అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి). | వమా లకుమ్ లా తుఅ్‌మినూన బిల్లాహ్. వ ర్రసూలు యద్ఊ కుమ్ లి తుఅ్‌మినూ బి రబ్బి కుమ్ వ కద్ అఖజ మీసాక కుమ్ ఇన్ఁ కున్ఁతుమ్ ముఅ్ మినీన్ (8) | وَمَا لَكُمْ لَا تُؤْمِنُوْنَ بِاللّٰهِ ۚ وَالرَّسُوْلُ يَدْعُوْكُمْ لِتُؤْمِنُوْا بِرَبِّكُمْ وَقَدْ اَخَذَ مِيْثَاقَكُمْ اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ⑧ |
| **9** మిమ్మల్ని కారు చీకట్ల నుంచి వెలికితీసి కాంతివైపు తీసుకుపోవటానికి తన దాసునిపై తేటతెల్లమైన ఆయతులను అవతరింప చేసినవాడు ఆయనే (అల్లాహ్‌యే). నిశ్చయంగా అల్లాహ్ మీ యెడల మృదుస్వభావి, దయాశీలి. | హువల్లజీ యునజ్జిలు అలా అబ్‌దిహీ ఆయాతిమ్ఁ బయ్యినాతిల్ లి యుఖ్‌రిజకుమ్ మినజ్జులుమాతి ఇలన్ నూర్. వ ఇన్నల్లాహ బికుమ్ ల రఊఫుర్ రహీమ్ (9) | هُوَ الَّذِيْ يُنَزِّلُ عَلٰى عَبْدِهٖۤ اٰيٰتٍ بَيِّنٰتٍ لِّيُخْرِجَكُمْ مِّنَ الظُّلُمٰتِ اِلَى النُّوْرِ ۚ وَاِنَّ اللّٰهَ بِكُمْ لَرَءُوْفٌ رَّحِيْمٌ ⑨ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉధ్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 10 మీరు అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టకపోవటానికి కారణం ఏమిటి? అసలు మీకేమయింది? వాస్తవానికి భూమ్యాకాశాలలోని వారసత్వం అంతా అల్లాహ్‌కే చెందుతుంది. మీలో (మక్కా) విజయానికి పూర్వం దైవమార్గంలో ఖర్చు చేసినవారు, పోరాడినవారూ – ఇతరులూ సమానులు కాలేరు. (మక్కా) విజయం తర్వాత ఖర్చుచేసి, పోరాడిన వారి కంటే వీరు గొప్ప అంతస్థులు కలవారు. అయితే మేలు చేస్తానన్న అల్లాహ్ వాగ్దానం మాత్రం వీరందరికీ వర్తిస్తుంది. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు. | వమా లకుమ్ అల్లా తున్ఫిఖూ ఫీ సబీలిల్లాహి వ లిల్లాహి మీరాత్సు స్సమావాతి వల్ అర్‌ద్వ్. లా యస్‌తవీ మిన్‌కుమ్ మన్ అన్ఫఖ మిన్ ఖబ్‌లిల్ ఫత్‌హి వ ఖాతల్. ఉలాఇక అత్‌జ్వము దర్‌జతమ్ మినల్లజీన అన్ఫఖూ మిమ్ బఅ్‌దు వ ఖాతలూ. వ కుల్లవ్ వఅదల్లాహుల్ హుస్‌నా. వల్లాహు బిమా తఅ్‌మలూన ఖబీర్ (10) | وَمَا لَكُمْ أَلَّا تُنْفِقُوا فِي سَبِيلِ اللَّهِ وَلِلَّهِ مِيرَاثُ السَّمٰوٰتِ وَالْأَرْضِ ۚ لَا يَسْتَوِي مِنْكُمْ مَنْ أَنْفَقَ مِنْ قَبْلِ الْفَتْحِ وَقٰتَلَ ۚ أُولٰئِكَ أَعْظَمُ دَرَجَةً مِنَ الَّذِينَ أَنْفَقُوا مِنْ بَعْدُ وَقٰتَلُوا ۚ وَكُلًّا وَعَدَ اللَّهُ الْحُسْنٰى ۚ وَاللَّهُ بِمَا تَعْمَلُونَ خَبِيرٌ ﴿١٠﴾ |
| 11 అల్లాహ్‌కు ఉత్తమ (రీతిలో) రుణం ఇచ్చేవాడెవడు? దాన్ని ఆయన అతని కోసం పెంచుతూ పోతాడు. అతని యెడల అది అత్యుత్తమ ప్రతిఫలంగా రూపొందుతుంది. | మన్ జల్లజీ యుఖ్‌రిద్వుల్లాహ ఖర్‌ద్వన్ హసనన్ ఫ యుద్వాఇఫహూ లహూ వలహూ అజ్‌రున్ కరీమ్ (11) | مَنْ ذَا الَّذِي يُقْرِضُ اللَّهَ قَرْضًا حَسَنًا فَيُضٰعِفَهُ لَهُ وَلَهُ أَجْرٌ كَرِيمٌ ﴿١١﴾ |
| 12 ఆ రోజు (ప్రళయదినాన) విశ్వాసులైన పురుషులను, విశ్వాసులైన స్త్రీలను నీవు చూస్తావు. వారి కాంతి వారికి ముందు వైపున, కుడి వైపున పరుగెడుతూ ఉంటుంది. "ఈ రోజు మీకో శుభవార్త! క్రింద కాలువలు ప్రవహించే స్వర్గవనాలు మీకోసం ఉన్నాయి. అందులో మీరు కలకాలం | యౌమ తరల్ ముఅ్‌మినీన వల్ ముఅ్‌మినాతి యస్‌ఆ నూరుహుమ్ బైన ఐదీహిమ్ వబి ఐమానిహిమ్ బుష్రాకుముల్ యౌమ జన్నాతున్ తజ్రీ మిన్ తహ్‌తిహల్ అన్‌హారు ఖాలిదీన ఫీహా. జాలిక హువల్ ఫౌజుల్ అజ్వీమ్ (12) | يَوْمَ تَرَى الْمُؤْمِنِينَ وَالْمُؤْمِنٰتِ يَسْعٰى نُورُهُمْ بَيْنَ أَيْدِيهِمْ وَبِأَيْمٰنِهِمْ بُشْرٰىكُمُ الْيَوْمَ جَنّٰتٌ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهٰرُ خٰلِدِينَ فِيهَا ۚ ذٰلِكَ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



ح హ: పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ: 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

غ గ: ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ق క: కోడిపుంజు చేసే శబ్దం 'క్వొ... కొ'

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

ف ఫ: Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

| | | |
|---|---|---|
| ఉంటారు. ఇదే గొప్ప సాఫల్యం!" (అని వారితో అనబడుతుంది). | | هُوَ الْفَوْزُ الْعَظِيمُ ﴿١٢﴾ |
| 13 ఆ రోజు కపటులైన పురుషులు, కపటులైన స్త్రీలు విశ్వాసుల నుద్దేశించి, "కాస్త మాకోసం ఆగండి! మేము కూడా మీ కాంతి నుండి కాస్త లబ్ధి పొందుతాం" అని అంటారు. "మీరు వెనక్కి మరలండి. వెలుతురును అక్కడే వెతుక్కోండి" అని వారికి సమాధానం ఇవ్వబడుతుంది. మరి వారి మధ్య ఒక అడ్డుగోడ ఏర్పరచబడుతుంది. అందులో ఒక ద్వారం కూడా ఉంటుంది. దాని లోపలి వైపు కారుణ్యం ఉంటుంది. బయటి వైపు మాత్రం యాతన ఉంటుంది. | యౌమ యకూలుల్ మునాఫికూన వల్ మునాఫికాతు లిల్లజీన ఆమను న్జుర్రూనా నక్తబిస్ మిన్ నూరికుమ్. కీలర్జిఊ వరాఅకుమ్ ఫల్తమిసూ నూరా. ఫ ద్రురిబ బైనహుమ్ బి సూరిల్ లహూ బాబ్. బాత్వినుహూ ఫీహి ర్రహ్మతు వ జ్జాహిరుహూ మిన్ కిబలిహిల్ అజాబ్ (13) | يَوْمَ يَقُولُ الْمُنَافِقُونَ وَالْمُنَافِقَاتُ لِلَّذِينَ آمَنُوا انظُرُونَا نَقْتَبِسْ مِن نُّورِكُمْ قِيلَ ارْجِعُوا وَرَاءَكُمْ فَالْتَمِسُوا نُورًا فَضُرِبَ بَيْنَهُم بِسُورٍ لَّهُ بَابٌ بَاطِنُهُ فِيهِ الرَّحْمَةُ وَظَاهِرُهُ مِن قِبَلِهِ الْعَذَابُ ﴿١٣﴾ |
| 14 వీళ్లు (కపటులు) వారిని (విశ్వాసులను) బిగ్గరగా పిలుస్తూ, "మేము మీ వెంటలేమా?!" అనంటారు. దానికి వారు, "అవును. మా వెంట ఉన్న సంగతి నిజమే. కాని మీరు మీ ఆత్మలను వంచించుకున్నారు. (మాపై గడ్డుకాలం రావాలని) ఎదురు చూశారు. సందేహాలలో ఊగిసలాడారు. పనికిమాలిన మీ అభిలాషలే మిమ్మల్ని దగా చేశాయి. ఎట్టకేలకు దైవాజ్ఞ రానే వచ్చింది. అల్లాహ్ విషయంలో మోసగించిన వాడు (షైతాన్), మిమ్మల్ని (కడదాకా) మోసంలోనే ఉంచాడు." | యునాదూనహుమ్ అలమ్ నకుమ్ మఅకుమ్. కాలూ బలా వలాకిన్నకుమ్ ఫతన్తుమ్ అన్ఫుసకుమ్ వ తరబ్బస్తుమ్ వర్తబ్తుమ్ వ గర్రత్కుముల్ అమానియ్యు హత్తా జాఅ అమ్రుల్లాహి వ గర్రకుమ్ బిల్లాహిల్ గరూర్ (14) | يُنَادُونَهُمْ أَلَمْ نَكُن مَّعَكُمْ قَالُوا بَلَىٰ وَلَٰكِنَّكُمْ فَتَنتُمْ أَنفُسَكُمْ وَتَرَبَّصْتُمْ وَارْتَبْتُمْ وَغَرَّتْكُمُ الْأَمَانِيُّ حَتَّىٰ جَاءَ أَمْرُ اللَّهِ وَغَرَّكُم بِاللَّهِ الْغَرُورُ ﴿١٤﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع — అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث — త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ — జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ — జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 15 ఏమైనా ఈ రోజు మీ నుండి గానీ, అవిశ్వాసుల నుండి గానీ పరిహారం తీసుకోబడదు. మీ అందరి నివాస స్థలం నరకాగ్నే. అదే మీ నేస్తం. అది మహా చెడ్డ గమ్యస్థానం. | ఫల్ యౌమ లా యుత్ఖజు మిన్‌ కుమ్ ఫిద్‌యతువ్‌ వలా మినల్లజీన కఫరూ. మత్‌వాకుము న్నార్. హియ మౌలాకుమ్. వ బిత్‌సల్ మస్వీర్ (15) | فَالْيَوْمَ لَا يُؤْخَذُ مِنْكُمْ فِدْيَةٌ وَّلَا مِنَ الَّذِيْنَ كَفَرُوْا ۚ مَاْوٰىكُمُ النَّارُ ۚ هِيَ مَوْلٰىكُمْ ۚ وَبِئْسَ الْمَصِيْرُ ﴿١٥﴾ |
| 16 ఏమిటీ, విశ్వాసుల హృదయాలు అల్లాహ్ జ్ఞాపకంపట్ల, ఆయన అవతరింపజేసిన సత్యం పట్ల మెత్తబడే సమయం ఇంకా వారికి ఆసన్నం కాలేదా? వీరికి మునుపు గ్రంథం వొసగబడిన వారి మాదిరిగా వీరు కాకూడదు. మరి ఆ గ్రంథవహులపై ఒక సుదీర్ఘ కాలం గడచిపోయేసరికి వారి హృదయాలు కఠినమైపోయాయి. వారిలో చాలామంది అవిధేయులు. | అలమ్ యత్ని లిల్లజీన అమనూ అన్‌ తఖ్షఅ కులూబుహుమ్ లి జిక్‌రిల్లాహి వమా నజల మినల్ హక్కి వలా యకూనూ కల్లజీన ఊతుల్ కితాబ మిన్‌ కబ్లు ఫ త్వాల అలైహిముల్ అమదు ఫ కసత్ కులూబుహుమ్. వ కత్సీరుమ్ మిన్‌హుమ్ ఫాసికూన్ (16) | اَلَمْ يَاْنِ لِلَّذِيْنَ اٰمَنُوْٓا اَنْ تَخْشَعَ قُلُوْبُهُمْ لِذِكْرِ اللّٰهِ وَمَا نَزَلَ مِنَ الْحَقِّ ۙ وَلَا يَكُوْنُوْا كَالَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلُ فَطَالَ عَلَيْهِمُ الْاَمَدُ فَقَسَتْ قُلُوْبُهُمْ ۚ وَكَثِيْرٌ مِّنْهُمْ فٰسِقُوْنَ ﴿١٦﴾ |
| 17 బాగా తెలుసుకోండి! భూమి మృతి చెందిన మీదట, అల్లాహ్‌యే దానిని తిరిగి బ్రతికిస్తున్నాడు. మీరు అర్థం చేసుకునేటందుకు మేము మా సూచనలను బాగా విడమరచి చెప్పాము. | ఇత్‌లమూ అన్నల్లాహ యుహ్‌యిల్ అర్ద్వ బత్‌ద మౌతిహా. కద్ బయ్యన్నా లకుముల్ ఆయాతి లఅల్లకుమ్ తత్‌కిలూన్ (17) | اِعْلَمُوْٓا اَنَّ اللّٰهَ يُحْيِ الْاَرْضَ بَعْدَ مَوْتِهَا ۚ قَدْ بَيَّنَّا لَكُمُ الْاٰيٰتِ لَعَلَّكُمْ تَعْقِلُوْنَ ﴿١٧﴾ |
| 18 నిశ్చయంగా దానధర్మాలు చేసే పురుషులు, దానధర్మాలు చేసే స్త్రీలు, అల్లాహ్‌కు (చిత్తశుద్ధితో) మంచి రుణం ఇచ్చేవారు – వారు ఇచ్చినది వారి కొరకు పెంచబడుతుంది. మరి వారి కొరకు గౌరవప్రదమైన ప్రతిఫలం ఉంది. | ఇన్నల్ ముస్స్వద్దికీన వల్ ముస్స్వద్దికాతి వ అక్‌రద్వుల్లాహ కర్‌ద్వన్ హసనయ్‌ యుద్వాఅఫు లహుమ్ వ లహుమ్ అజ్‌రున్‌ కరీమ్ (18) | اِنَّ الْمُصَّدِّقِيْنَ وَالْمُصَّدِّقٰتِ وَاَقْرَضُوا اللّٰهَ قَرْضًا حَسَنًا يُّضٰعَفُ لَهُمْ وَلَهُمْ اَجْرٌ كَرِيْمٌ ﴿١٨﴾ |

| | | |
|---|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్ఛరించాలి. | |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అఘూఁ... అన్నట్టు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. | |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. | |

19 మరెవరయితే అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తను విశ్వసిస్తారో వారే తమ ప్రభువు దగ్గర సత్యవంతులు, సాక్షులు. వారికొరకు వారి పుణ్య ఫలం కూడా ఉంటుంది. వారిజ్యోతి కూడా ఉంటుంది. మరెవరయితే అవిశ్వాసులై మా సూచనలను ధిక్క రించారో వారే నరకవాసులవుతారు.

వల్లజీన ఆమనూ బిల్లాహి వ రుసులిహీ ఉలాఇక హుముస్సిద్దీఖూన వ షుహదాఉ ఇన్‌ద రబ్బిహిమ్. లహుమ్ అజ్‌రుహుమ్ వ నూరుహుమ్. వల్లజీన కఫరూ వ కజ్జబూ బి ఆయాతినా ఉలాఇక అస్హాబుల్ జహీమ్ (19)

وَالَّذِينَ آمَنُوا بِاللَّهِ وَرُسُلِهِ أُولَٰئِكَ هُمُ الصِّدِّيقُونَ ۖ وَالشُّهَدَاءُ عِندَ رَبِّهِمْ لَهُمْ أَجْرُهُمْ وَنُورُهُمْ ۖ وَالَّذِينَ كَفَرُوا وَكَذَّبُوا بِآيَاتِنَا أُولَٰئِكَ أَصْحَابُ الْجَحِيمِ ﴿١٩﴾

20 బాగా తెలుసుకోండి! ఈ ప్రాపంచిక జీవితం ఒక ఆట, తమాషా, అలంకార ప్రాయం, పరస్పరం బడాయిని చాటుకోవటం, సిరి సంపదలు, సంతానం విషయంలో ఒండొకరిని మించిపోవడానికి ప్రయత్నించటం మాత్రమే. (దీని) ఉపమానం వర్షపు నీరు లాంటిది. దానివల్ల మొలచిన పైరు రైతులను అలరిస్తుంది. మరి ఆ పంట ఎండి పోగానే అది పసుపువన్నెగా మారి పోవటం నీవు చూస్తావు. ఆ తరువాత అది పొట్టుపొట్టుగా తయారవుతుంది. మరి పరలోకంలో మాత్రం తీవ్రమైన శిక్ష ఉంది, అల్లాహ్ తరపున క్షమాపణ, ఆయన ప్రీతి కూడా ఉంది. మొత్తానికి ప్రాపంచిక జీవితం మభ్యపెట్టే వస్తువు తప్ప మరేమీ కాదు.

ఇఅ్‌లమూ అన్నమల్ హయాతు ద్దున్‌యా లఇబువ్ వ లహ్వువ్ వ జీనతువ్ వ తఫాఖురుమ్ బైనకుమ్ వ తకాసురున్ ఫిల్ అమ్వాలి వల్ ఔలాద్. క మసలి గైసిన్ అఅ్‌జబల్ కుఫ్ఫార నబాతుహూ సుమ్మ యహీజు ఫ తరాహు ముస్ఫర్రన్ సుమ్మ యకూను హుతామా. వ ఫిల్ ఆఖిరతి అజాబున్ షదీదువ్ వ మగ్ఫిరతుమ్ మినల్లాహి వ రిద్వాన్. వ మల్ హయాతు ద్దున్‌యా ఇల్లా మతాఉల్ గురూర్ (20)

اعْلَمُوا أَنَّمَا الْحَيَاةُ الدُّنْيَا لَعِبٌ وَلَهْوٌ وَزِينَةٌ وَتَفَاخُرٌ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِي الْأَمْوَالِ وَالْأَوْلَادِ ۖ كَمَثَلِ غَيْثٍ أَعْجَبَ الْكُفَّارَ نَبَاتُهُ ثُمَّ يَهِيجُ فَتَرَاهُ مُصْفَرًّا ثُمَّ يَكُونُ حُطَامًا ۖ وَفِي الْآخِرَةِ عَذَابٌ شَدِيدٌ وَمَغْفِرَةٌ مِّنَ اللَّهِ وَرِضْوَانٌ ۚ وَمَا الْحَيَاةُ الدُّنْيَا إِلَّا مَتَاعُ الْغُرُورِ ﴿٢٠﴾

21 (రండి!) మీ ప్రభువు క్షమాభిక్ష వైపు పరుగెత్తండి. ఇంకా, భూమ్యా

సాబిఖూ ఇలా మగ్ఫిరతిమ్ మిర్ రబ్బికుమ్ వ జన్నతిన్

سَابِقُوا إِلَىٰ مَغْفِرَةٍ مِّن رَّبِّكُمْ

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| కాశాలంత వెడల్పు గల స్వర్గం వైపు పరుగిడండి. అల్లాహ్‌ను, ఆయన ప్రవక్తలను విశ్వసించేవారి కోసం అది తయారు చేయబడింది. ఇది అల్లాహ్ అనుగ్రహం! ఆయన దీనిని తానుకోరిన వారికి ఇస్తాడు. అల్లాహ్ గొప్ప అనుగ్రహం కలవాడు. | అర్ద్వుహా క అర్ద్విస్సమాఇ వల్ అర్ద్వి ఉఇద్దత్ లిల్లజీన ఆమనూ బిల్లాహి వ రుసులిహ్. జాలిక ఫద్వ్‌లుల్లాహి యుత్‌తీహి మయ్ యషాఉ. వల్లాహు జుల్ ఫద్వ్‌లిల్ అజ్వీమ్ (21) | وَجَنَّةٍ عَرْضُهَا كَعَرْضِ السَّمَآءِ وَالْاَرْضِ ۙ اُعِدَّتْ لِلَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَرُسُلِهٖ ؕ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿٢١﴾ |
| 22 ఏ ఆపద అయినా సరే - అది భూమిలో వచ్చేదైనా, స్వయంగా మీ ప్రాణాలపైకి వచ్చేదైనా - మేము దానిని పుట్టించకమునుపే అదొక ప్రత్యేక గ్రంథంలో వ్రాయబడిఉంది. ఇలా చేయటం అల్లాహ్‌కు చాలా తేలిక. | మా అస్వాబ మిమ్ ముసీబతిన్ ఫిల్ అర్ద్వి వలా ఫీ అన్‌ఫుసి కుమ్ ఇల్లా ఫీ కితాబిమ్ మిన్ ఖబ్‌లి అన్ నబ్‌రఅహా. ఇన్న జాలిక అలల్లాహి యసీర్ (22) | مَآ اَصَابَ مِنْ مُّصِيْبَةٍ فِي الْاَرْضِ وَلَا فِيْٓ اَنْفُسِكُمْ اِلَّا فِيْ كِتٰبٍ مِّنْ قَبْلِ اَنْ نَّبْرَاَهَا ؕ اِنَّ ذٰلِكَ عَلَى اللّٰهِ يَسِيْرٌ ﴿٢٢﴾ |
| 23 పోయేదానిపై మీరు దుఃఖించ కుండా, ప్రసాదించబడిన దానిపై మిడిసిపడకుండా ఉండాలని (మీకీ సంగతి తెలియజేయబడింది). అదిరి పడే ఏ అహంభావినీ అల్లాహ్ ఇష్ట పడడు సుమా! | లి కైలా తఅ్‌సౌ అలా మా ఫాత కుమ్ వలా తఫ్‌రహూ బిమా ఆతాకుమ్. వల్లాహు లా యుహి బ్బు కుల్ల ముఖ్‌తాలిన్ ఫఖూర్ (23) | لِّكَيْلَا تَاْسَوْا عَلٰى مَا فَاتَكُمْ وَلَا تَفْرَحُوْا بِمَآ اٰتٰىكُمْ ؕ وَاللّٰهُ لَا يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُوْرٍ ﴿٢٣﴾ |
| 24 వారెలాంటి వారంటే తాము (స్వయంగా) పిసినారితనం చూప టమే గాక ఇతరులను (కూడా) పిసినారితనానికి పురికొల్పుతారు. ఎవడు (అల్లాహ్ మార్గం నుండి) ముఖం త్రిప్పుకునిపోయినా అల్లాహ్ అక్కర లేనివాడు, స్తోత్రనీయుడన్న సంగతిని అతను గుర్తుంచుకోవాలి. | అల్లజీన యబ్‌ఖలూన వ యఅ్ మురూనన్నాస బిల్ బుఖ్‌ల్. వ మయ్ యతవల్ల ఫ ఇన్నల్లాహ హువల్ గనియ్యుల్ హమీద్ (24) | الَّذِيْنَ يَبْخَلُوْنَ وَيَاْمُرُوْنَ النَّاسَ بِالْبُخْلِ ؕ وَمَنْ يَّتَوَلَّ فَاِنَّ اللّٰهَ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ﴿٢٤﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ<br>పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. | خ ఖ<br>'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క<br>కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' | غ గ<br>ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف ఫ<br>Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| **25** నిశ్చయంగా మేము మా ప్రవక్త<br>లకు స్పష్టమైన నిదర్శనాలను ఇచ్చి<br>పంపాము. వారితో పాటు గ్రంథాన్ని,<br>ధర్మకాఁటాను కూడా అవతరింప<br>జేశాము– ప్రజలు న్యాయంపై నిలిచి<br>ఉండటానికి! ఇంకా మేము ఇను<br>మును కూడా అవతరింపజేశాము.<br>అందులో చాలాబలం ఉంది, జనుల<br>కొరకు (ఇతరత్రా) ప్రయోజనాలు<br>కూడా ఉన్నాయి. ఇంకా– చూడకుం<br>డానే తనకు, తన ప్రవక్తలకు<br>తోడ్పడే వారెవరో అల్లాహ్ తెలుసు<br>కోదలిచాడు. నిస్సందేహంగా<br>అల్లాహ్ మహాబలుడు, తిరుగులేని<br>వాడు. | లకద్ అర్సల్నా రుసులనా<br>బిల్ బయ్యినాతి వ అన్ఁజల్నా<br>మఅహుముల్ కితాబ వల్<br>మీజాన లి యకూమన్నాసు<br>బిల్ కిస్త్వి వ అన్ఁజల్నల్<br>హదీద ఫీహి బత్సున్ఁ షదీ<br>దువ్ఁ వ మనాఫిఉ లిన్నాసి వ<br>లి యత్లమల్లాహు మయ్ఁ<br>యన్ఁస్వురుహూ వ రుసులహూ<br>బిల్ గైబ్. ఇన్నల్లాహ కవియ్యున్<br>అజీజ్ (25) | لَقَدْ اَرْسَلْنَا رُسُلَنَا بِالْبَيِّنٰتِ<br>وَاَنْزَلْنَا مَعَهُمُ الْكِتٰبَ<br>وَالْمِيْزَانَ لِيَقُوْمَ النَّاسُ<br>بِالْقِسْطِ ۚ وَاَنْزَلْنَا الْحَدِيْدَ فِيْهِ<br>بَاْسٌ شَدِيْدٌ وَّمَنَافِعُ لِلنَّاسِ<br>وَلِيَعْلَمَ اللّٰهُ مَنْ يَّنْصُرُهٗ وَرُسُلَهٗ<br>بِالْغَيْبِ ؕ اِنَّ اللّٰهَ قَوِيٌّ عَزِيْزٌ ۝٢٥ |
| **26** మేము నూహును, ఇబ్రాహీమును<br>ప్రవక్తలుగా చేసిపంపాము. మరి<br>వారిద్దరి సంతతిలో ప్రవక్త పదవిని,<br>గ్రంథ పరంపరను ఉంచాము.<br>అయితే వారిలో కొందరు సన్మార్గ<br>భాగ్యం పొందగా, అత్యధికులు<br>అవిధేయులయ్యారు. | వ లకద్ అర్సల్నా నూహవ్ఁ<br>వ ఇబ్రాహీమ వ జఅల్నా ఫీ<br>జుర్రియ్యతిహిమన్ నుబువ్వత<br>వల్ కితాబ ఫ మిన్హుమ్<br>ముహ్తద్. వ కసీరుమ్ మిన్ఁ<br>హుమ్ ఫాసికూన్ (26) | وَلَقَدْ اَرْسَلْنَا نُوْحًا وَّاِبْرٰهِيْمَ<br>وَجَعَلْنَا فِيْ ذُرِّيَّتِهِمَا النُّبُوَّةَ<br>وَالْكِتٰبَ فَمِنْهُمْ مُّهْتَدٍ ۚ وَكَثِيْرٌ<br>مِّنْهُمْ فٰسِقُوْنَ ۝٢٦ |
| **27** మరి వారి వెనుకే మేము మా<br>ప్రవక్తలను నిరంతరం పంప<br>సాగాము. వారి తరువాత మర్యమ్<br>కుమారుడైన ఈసాను పంపాము.<br>అతనికి ఇన్జీలు గ్రంథాన్ని వొస<br>గాము. అతన్ని అనుసరించేవారి<br>హృదయాలలో మృదుత్వాన్ని, జాలిని | సుమ్మ కఫ్ఫైనా అలా ఆసారి<br>హిమ్ బి రుసులినా వ కఫ్ఫైనా<br>బి ఈసబ్ని మర్యమ వ ఆతై<br>నాహుల్ ఇన్ఁజీల వ జఅల్నా<br>ఫీ కులూబి ల్లజీన త్తబఊహు<br>రఅ్ఫతవ్ఁ వ రహ్మహ్. వ | ثُمَّ قَفَّيْنَا عَلٰٓى اٰثَارِهِمْ بِرُسُلِنَا<br>وَقَفَّيْنَا بِعِيْسَى ابْنِ مَرْيَمَ<br>وَاٰتَيْنٰهُ الْاِنْجِيْلَ ۙ وَجَعَلْنَا فِيْ<br>قُلُوْبِ الَّذِيْنَ اتَّبَعُوْهُ رَاْفَةً<br>وَّرَحْمَةً ؕ وَرَهْبَانِيَّةَ ابْتَدَعُوْهَا |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| సృజించాము. మరైతే సన్యాసత్వాన్ని (రహ్బానియత్‌ను) వారంతట వారే కల్పించుకున్నారు. మేము మాత్రం దీనిని వారిపై విధించలేదు, దైవ ప్రీతిని తప్ప! మరి వారు దానికి తగురీతిలో కట్టుబడి ఉండలేక పోయారు. అయినప్పటికీ మేము వారిలో విశ్వసించిన వారికి వారి పుణ్యఫలాన్ని ప్రసాదించాము. వారిలో అధికులు మాత్రం అవిధేయులుగా తయారయ్యారు. | రహ్బానియ్యత నిబ్‌తదఊహా మా కతబ్‌నాహా అలైహిమ్ ఇల్ల బ్‌తిగాఅ రిద్వానిల్లాహి ఫమా రఆహా హక్క రిఆయతిహా. ఫ ఆతైనల్లజీన ఆమనూ మిన్‌హుమ్ అజ్‌రహుమ్. వ కత్సీరుమ్ మిన్‌హుమ్ ఫాసికూన్ (27) | مَا كَتَبْنٰهَا عَلَيْهِمْ اِلَّا ابْتِغَآءَ رِضْوَانِ اللّٰهِ فَمَا رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا ۚ فَاٰتَيْنَا الَّذِيْنَ اٰمَنُوْا مِنْهُمْ اَجْرَهُمْ ۚ وَكَثِيْرٌ مِّنْهُمْ فٰسِقُوْنَ ﴿٢٧﴾ |
| 28 ఓ విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడండి. అతని ప్రవక్తను విశ్వసించండి. అల్లాహ్ మీకు తన కారుణ్యం నుంచి రెట్టింపు భాగాన్ని ప్రసాదిస్తాడు. ఇంకా మీకు జ్యోతిని అనుగ్రహిస్తాడు. దాని వెలుగులో మీరు నడుస్తారు. ఆయన మీ పాపాలను కూడా క్షమిస్తాడు. అల్లాహ్ గొప్ప క్షమాశీలి, దయాశీలి. | యా అయ్యుహ ల్లజీన ఆమను త్తకుల్లాహ వ ఆమినూ బి రసూలిహీ యుత్‌తికుమ్ కిఫ్‌లైని మిర్ రహ్మతిహీ వ యజ్‌అల్ లకుమ్ నూరన్ తమ్షూన బిహీ వ యగ్ఫిర్ లకుమ్. వల్లాహు గఫూరు ర్రహీమ్ (28) | يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَاٰمِنُوْا بِرَسُوْلِهٖ يُؤْتِكُمْ كِفْلَيْنِ مِنْ رَّحْمَتِهٖ وَيَجْعَلْ لَّكُمْ نُوْرًا تَمْشُوْنَ بِهٖ وَيَغْفِرْ لَكُمْ ۭ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٢٨﴾ |
| 29 దైవానుగ్రహంలోని ఏ భాగంపై కూడా తమకెలాంటి అధికారం లేదని, అనుగ్రహమంతా దేవుని చేతిలోనే ఉందనీ, ఆయన తాను కోరినవారికి దాన్ని ప్రసాదిస్తాడని గ్రంథ ప్రజలు తెలుసుకోవాలని (ఆయన ఈ విధంగా చేశాడు). అల్లాహ్ గొప్ప అనుగ్రహంకలవాడు. | లి అల్లా యత్‌లమ అహ్‌లుల్ కితాబి అల్లా యక్‌దిరూన అలా షైఇమ్ మిన్ ఫద్విలిల్లాహి వ అన్నల్ ఫద్వ్‌ల బి యదిల్లాహి యుత్‌తీహి మయ్ యషాఅ్. వల్లాహు జుల్ ఫద్విలిల్ అజ్వీమ్(29) | لِّئَلَّا يَعْلَمَ اَهْلُ الْكِتٰبِ اَلَّا يَقْدِرُوْنَ عَلٰي شَيْءٍ مِّنْ فَضْلِ اللّٰهِ وَاَنَّ الْفَضْلَ بِيَدِ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿٢٩﴾ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ̤ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ̤ా అంటాము కదా! అలాగా. |
| خ ఖ̤ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ̤ అని ఉచ్చరించాలి. |
| غ గ̤ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ̤ూఁ...అగ̤ూఁ... అన్నట్లు; గ̤టర్ గ̤ూఁ... అన్న పావురపు కూతలోని గ̤ శబ్దం. |
| ق క̤ | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కొ' |
| ف ఫ̤ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 58. అల్ ముజాదలహ్ — 58.సూరతుల్ ముజాదలహ్ — ٥٨ سُورَةُ المُجَادلَة مَدَنِيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్̤మానిర్ రహీ̤మ్ | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ ① |
| **1** (ఓ ప్రవక్తా!) తన భర్త విషయమై నీతో వాదిస్తూ, అల్లాహ్‌కు ఫిర్యాదు చేసుకుంటూ ఉన్న ఆ స్త్రీ[1] మాటను అల్లాహ్ విన్నాడు. ఇంకా, అల్లాహ్ మీరిద్దరి మధ్య జరిగిన సంవాదనను (కూడా) విన్నాడు. నిశ్చయంగా అల్లాహ్ (అంతా) వినేవాడు, చూసే వాడు. | క̤ద్ సమిఅల్లాహు క̤ౌల ల్లతీ తుజాదిలుక ఫీ జౌజిహా వ తష్తకీ ఇలల్లాహ్. వల్లాహు యస్మఉ తహ̤ావురకుమా ఇన్నల్లాహ సమీఉమ్ బసీ̤ర్ (1) | قَدۡ سَمِعَ ٱللَّهُ قَوۡلَ ٱلَّتِي تُجَٰدِلُكَ فِي زَوۡجِهَا وَتَشۡتَكِيٓ إِلَى ٱللَّهِ وَٱللَّهُ يَسۡمَعُ تَحَاوُرَكُمَآۚ إِنَّ ٱللَّهَ سَمِيعُۢ بَصِيرٌ ① |
| **2** మీలో ఎవరయినా సరే తమ భార్యలపై 'జిహార్'ను ప్రయోగించి నంత మాత్రాన (నీవు నా తల్లి వీపు లాంటి దానవు అని నోరు జారినంత మాత్రాన) వారు వారికి తల్లులైపోరు. వారిని కన్నవారు మాత్రమే వాస్తవానికి వారి తల్లులు. నిజానికి ఈ విధంగా పలికేవారు అసహ్యామైన మాటను, అబద్ధాన్ని పలికారు. నిశ్చయంగా అల్లాహ్ మన్నించేవాడు, క్షమాభిక్ష పెట్టే వాడూను. | అల్లజీ̤న యుజా̤హిరూన మిన్‌కుమ్ మిన్ నిసాఇహిమ్ మా హున్న ఉమ్మహాతిహిమ్. ఇన్ ఉమ్మహాతుహుమ్ ఇల్లల్లాఈ వలద్‌నహుమ్. వ ఇన్నహుమ్ ల యకూ̤లూన మున్‌కరమ్ మినల్ క̤ౌలి వ జూ̤రా. వ ఇన్నల్లాహ ల అఫువ్వున్ గ̤ఫూర్ (2) | ٱلَّذِينَ يُظَٰهِرُونَ مِنكُم مِّن نِّسَآئِهِم مَّا هُنَّ أُمَّهَٰتِهِمۡۖ إِنۡ أُمَّهَٰتُهُمۡ إِلَّا ٱلَّٰٓـِٔي وَلَدۡنَهُمۡۚ وَإِنَّهُمۡ لَيَقُولُونَ مُنكَرٗا مِّنَ ٱلۡقَوۡلِ وَزُورٗاۚ وَإِنَّ ٱللَّهَ لَعَفُوٌّ غَفُورٞ ② |
| **3** మరెవరయినా తమ భార్యలపై 'జిహార్'ను ప్రయోగించి, తమ నోటి ద్వారా జారిపోయిన (తప్పుడు) మాటను ఉపసంహరించదలచు | వల్లజీ̤న యుజా̤హిరూన మిన్ నిసాఇహిమ్ త్సుమ్మ యఊదూన లిమా కా̤లూ ఫ తహ్̤రీరు రక̤బ | وَٱلَّذِينَ يُظَٰهِرُونَ مِن نِّسَآئِهِمۡ ثُمَّ يَعُودُونَ لِمَا قَالُواْ فَتَحۡرِيرُ |

1. ఆ స్త్రీ పేరు హ̤జ్రత్ ఖౌలా బిన్తె మాలిక్ బిన్ సాలబ (ర.అన్హా). అజ్ఞాన కాలంలో అరబ్బులు తమ భార్యలతో గొడవపడినపుడు కోపావేశంలో "నువ్వు నాకు తల్లిలాంటి దానవు" అని చెప్పేవారు. ఈ మాటపైనే విడాకులు జరిగిపోయేవి. లేదా వారు తమ భార్యకు దూరమైపోయేవారు. ఈ పద్ధతిని వారు 'జిహార్'గా వ్యవహరించేవారు. ఒకసారి హ̤జ్రత్ ఖౌలా భర్త ఔస్ బిన్ సామిత్ (రజి) కూడా అదే పని చేశారు.

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| కుంటే వారు ఒకరినొకరు తాకక ముందే అతను ఒక బానిసకు స్వేచ్ఛను ప్రసాదించాలి. దీనిద్వారా మీకు గుణపాఠం నేర్పబడుతున్నది. మీరు చేసేదంతా అల్లాహ్‌కు తెలుసు. | తిమ్ మిన్ ఖబ్‌లి అయ్ యతమాస్సా. జాలికుమ్ తూఅజ్వూన బిహ్. వల్లాహుబిమా తఅ్‌మలూన ఖబీర్ (3) | رَقَبَةٍ مِّنْ قَبْلِ اَنْ يَّتَمَآسَّا ؕ ذٰلِكُمْ تُوْعَظُوْنَ بِهٖ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ③ |
| 4 ఈ స్థోమత లేనివాడు, భార్యాభర్తలు పరస్పరం ముట్టుకోక ముందే అతను రెండు మాసాలపాటు ఎడతెగకుండా ఉపవాసాలు పాటించాలి. ఈపాటి శక్తి కూడా లేనివాడు అరవైమంది అగత్యపరులకు అన్నం పెట్టాలి. అల్లాహ్ మరియు ఆయన ప్రవక్తపై మీ పరిపూర్ణ విశ్వాసం రూఢీ కావటానికే ఇది మీపై విధింపబడింది. ఇవి అల్లాహ్ నిర్ణయించిన హద్దులు. అవిశ్వాసులకు బాధాకరమైన శిక్ష ఖాయం. | ఫ మల్ లమ్ యజిద్ ఫ స్వియాము షహ్‌రైని ముతతాబిఇని మిన్ ఖబ్‌లి అయ్ యతమాస్సా. ఫ మల్ లమ్ యస్తత్విఅ్ ఫ ఇత్వ్‌ఆము సిత్తీన మిస్కీనా. జాలిక లి తుఅ్‌మినూ బిల్లాహి వ రసూలిహ్. వ తిల్‌క హుదూదుల్లాహ్. వ లిల్ కాఫిరీన అజాబున్ అలీమ్ (4) | فَمَنْ لَّمْ يَجِدْ فَصِيَامُ شَهْرَيْنِ مُتَتَابِعَيْنِ مِنْ قَبْلِ اَنْ يَّتَمَآسَّا ۚ فَمَنْ لَّمْ يَسْتَطِعْ فَاِطْعَامُ سِتِّيْنَ مِسْكِيْنًا ؕ ذٰلِكَ لِتُؤْمِنُوْا بِاللّٰهِ وَرَسُوْلِهٖ ؕ وَتِلْكَ حُدُوْدُ اللّٰهِ ؕ وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ اَلِيْمٌ ④ |
| 5 అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకు వ్యతిరేకంగా వ్యవహరించేవారు వారి పూర్వీకులు పరాభవం పాలైనట్లే పరాభవం పాలవుతారు. నిశ్చయంగా మేము స్పష్టమైన నిదర్శనాలను అవతరింపజేసి ఉన్నాము. అవిశ్వాసులకు అవమానకరమైన శిక్ష తథ్యం. | ఇన్నల్లజీన యుహాద్దూనల్లాహ వ రసూలహూ కుబితూ కమా కుబితల్లజీన మిన్ ఖబ్‌లిహిమ్ వ ఖద్ అన్‌జల్‌నా ఆయాతిమ్ బయ్యినాత్. వ లిల్ కాఫిరీన అజాబుమ్ ముహీన్ (5) | اِنَّ الَّذِيْنَ يُحَآدُّوْنَ اللّٰهَ وَرَسُوْلَهٗ كُبِتُوْا كَمَا كُبِتَ الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ وَقَدْ اَنْزَلْنَآ اٰيٰتٍۢ بَيِّنٰتٍ ؕ وَلِلْكٰفِرِيْنَ عَذَابٌ مُّهِيْنٌ ⑤ |
| 6 ఏ రోజున అల్లాహ్ వారందరినీ తిరిగి లేపుతాడో అప్పుడు వారికి వారు చేసుకున్న కర్మలను తెలియపరుస్తాడు. అల్లాహ్ దాన్ని లెక్కించి పెట్టాడు. వారు మాత్రం దానిని మరచిపోయారు. కాని అల్లాహ్ అన్నింటికీ సాక్షిగా ఉన్నాడు. | యౌమ యబ్‌అసుహుముల్లాహు జమీఅన్ ఫ యునబ్బిఉహుమ్ బిమా అమిలూ. అహ్‌స్వాహుల్లాహు వ నసూహు. వల్లాహు అలా కుల్లి షైఇన్ షహీద్ (6) | يَوْمَ يَبْعَثُهُمُ اللّٰهُ جَمِيْعًا فَيُنَبِّئُهُمْ بِمَا عَمِلُوْا ؕ اَحْصٰىهُ اللّٰهُ وَنَسُوْهُ ؕ وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ شَهِيْدٌ ⑥ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్కో... కొ' |
| غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

أَلَمْ تَرَ أَنَّ اللَّهَ يَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْأَرْضِ ۖ مَا يَكُونُ مِن نَّجْوٰى ثَلٰثَةٍ إِلَّا هُوَ رَابِعُهُمْ وَلَا خَمْسَةٍ إِلَّا هُوَ سَادِسُهُمْ وَلَآ أَدْنٰى مِن ذٰلِكَ وَلَآ أَكْثَرَ إِلَّا هُوَ مَعَهُمْ أَيْنَ مَا كَانُوا ۖ ثُمَّ يُنَبِّئُهُم بِمَا عَمِلُوا يَوْمَ الْقِيٰمَةِ ۚ إِنَّ اللَّهَ بِكُلِّ شَيْءٍ عَلِيمٌ ⑦

అలమ్ తర అన్నల్లాహ యత్ లము మా ఫి స్సమావాతి వమా ఫిల్ అర్ద్వ్. మా యకూను మిన్ నజ్వా త్సలాత్సతిన్ ఇల్లా హువ రాబిఉహుమ్ వలా ఖమ్సతిన్ ఇల్లా హువ సాదిసుహుమ్ వలా అద్నా మిన్ జాలిక వలా అక్త్సర ఇల్లా హువ మఅహుమ్ ఐన మా కానూ. త్సుమ్మ యునబ్బిఉహుమ్ బిమా అమిలూ యౌమల్ కియామహ్. ఇన్నల్లాహ బి కుల్లి షైఇన్ అలీమ్ (7)

7 భూమ్యాకాశాలలో ఉన్న ప్రతి వస్తువు గురించి అల్లాహ్‌కు తెలుసన్నది నీవు చూడటం లేదా? నాల్గవ వాడుగా అల్లాహ్ లేకుండా ఏ ముగ్గురి మధ్య కూడా రహస్య మంతనాలు జరగవు. ఆరవవాడుగా అల్లాహ్ లేకుండా ఏ ఐదుగురి మధ్యన కూడా (రహస్య సమాలోచనలు సాగవు). అంతకన్నా తక్కువ మంది ఉన్నా, ఎక్కువ మంది ఉన్నా– వారెక్కడ ఉన్నా – ఆయన వారితో ఉంటాడు. మరి వారు చేసుకున్న వన్నీ ప్రళయదినాన వారికి తెలియపరుస్తాడు. నిశ్చయంగా అల్లాహ్ అన్నీ తెలిసినవాడు.

أَلَمْ تَرَ إِلَى الَّذِينَ نُهُوا عَنِ النَّجْوٰى ثُمَّ يَعُودُونَ لِمَا نُهُوا عَنْهُ وَيَتَنٰجَوْنَ بِالْإِثْمِ وَالْعُدْوَانِ وَمَعْصِيَتِ الرَّسُولِ ۖ وَإِذَا جَآءُوكَ حَيَّوْكَ بِمَا لَمْ يُحَيِّكَ بِهِ اللَّهُ ۙ وَيَقُولُونَ فِيٓ أَنفُسِهِمْ لَوْلَا يُعَذِّبُنَا اللَّهُ بِمَا نَقُولُ ۚ حَسْبُهُمْ جَهَنَّمُ ۖ يَصْلَوْنَهَا ۖ فَبِئْسَ الْمَصِيرُ ⑧

అలమ్ తర ఇలల్లజీన నుహూ అనిన్ నజ్వా త్సుమ్మ యఊదూన లిమా నుహూ అన్హు వ యతనాజౌన బిల్ ఇత్స్మి వల్ ఉద్వాని వ మఅ్స్యియతిర్ రసూలి వ ఇజా జాఊక హయ్యౌక బిమా లమ్ యుహయ్యిక బిహిల్లాహు వ యకూలూన ఫీ అన్(ఫుసిహిమ్ లౌలా యుఅజ్జిబునల్లాహు బిమా నకూల్. హస్బుహుమ్ జహన్నము యస్వ్లౌనహా. ఫ బిఅ్సల్ మస్వీర్ (8)

8 రహస్య మంతనాలు జరపరాదని వారించబడినవారిని నీవు చూడలేదా? అయినాసరే వారు వారింపబడిన దానికే మళ్లీ పాల్పడుతున్నారు. వారు పాపం, అత్యాచారం, ప్రవక్త పట్ల అవిధేయతలకు సంబంధించిన రహస్య మంతనాలను సాగిస్తున్నారు. వారు నీ దగ్గరకు వచ్చినపుడు, అల్లాహ్ నీకు ఏ పదజాలంతో సలాం చెయ్యలేదో ఆ పదజాలంతో నీకు సలాంచేస్తారు. పైపెచ్చు, "మనం పలికే ఈ మాటలపై అల్లాహ్ మనల్ని ఎందుకు శిక్షించటంలేదు?!" అని లోలోపలే చెప్పుకుంటారు. వారికి నరకం (యాతన) సరిపోతుంది. వారు

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ز ذ / జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి. మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| అందులోకి ప్రవేశిస్తారు. అది అత్యంత చెడ్డ గమ్యస్థానం. | | |
| 9 ఓ విశ్వాసులారా! మీరు గనక (పరస్పరం) రహస్య సమాలోచన జరిపితే పాపం, అత్యాచారం, ప్రవక్త పట్ల అవిధేయత గురించిన సమాలోచన జరపకండి. దానికి బదులు సత్కార్యం, భయభక్తులకు సంబంధించిన సమాలోచన జరపండి. అల్లాహ్‌కు భయపడుతూ ఉండండి. ఆయన వద్దకే మీరంతా సమీకరించబడతారు. | యా అయ్యుహల్లజీన ఆమనూ ఇజా తనాజైతుమ్ ఫలా తతనాజౌ బిల్ ఇత్స్‌మి వల్ ఉద్వాని వ మఅ్‌సియతిర్ రసూలి వ తనాజౌ బిల్ బిర్రి వత్తఖ్వా. వ త్తఖుల్లాహ ల్లజీ ఇలైహి తుహ్‌షరూన్ (9) | يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓا۟ إِذَا تَنَٰجَيْتُمْ فَلَا تَتَنَٰجَوْا۟ بِٱلْإِثْمِ وَٱلْعُدْوَٰنِ وَمَعْصِيَتِ ٱلرَّسُولِ وَتَنَٰجَوْا۟ بِٱلْبِرِّ وَٱلتَّقْوَىٰ ۖ وَٱتَّقُوا۟ ٱللَّهَ ٱلَّذِىٓ إِلَيْهِ تُحْشَرُونَ ⑨ |
| 10 విశ్వాసులను వ్యాకుల పరచాలనుకునే (కుత్సిత) సమాలోచనలు షైతాను ప్రేరణలే. అల్లాహ్ అనుజ్ఞ కానంత వరకూ వాడు వారికి ఎలాంటి కీడు కలిగించలేడన్నది నిజం. విశ్వాసులు మాత్రం అల్లాహ్‌నే నమ్ముకోవాలి. | ఇన్నమన్ నజ్వా మినష్ షైత్వాని లి యహ్‌జునల్లజీన ఆమనూ వ లైస బి ద్వార్రిహిమ్ షైఅన్ ఇల్లా బి ఇజ్‌నిల్లాహ్. వ అలల్లాహి ఫల్ యతవక్కలిల్ ముఅ్‌మినూన్ (10) | إِنَّمَا ٱلنَّجْوَىٰ مِنَ ٱلشَّيْطَٰنِ لِيَحْزُنَ ٱلَّذِينَ ءَامَنُوا۟ وَلَيْسَ بِضَآرِّهِمْ شَيْـًٔا إِلَّا بِإِذْنِ ٱللَّهِ ۚ وَعَلَى ٱللَّهِ فَلْيَتَوَكَّلِ ٱلْمُؤْمِنُونَ ⑩ |
| 16 మట్టిలో పడివున్న ఏ నిరుపేదకు గానీ (అన్నం పెట్టడం)! | అవ్ మిస్కీనన్ జా మత్రబహ్ (16) | اَوْ مِسْكِيْنًا ذَا مَتْرَبَةٍ ⑯ |
| 17 అటుపిమ్మట, విశ్వసించి పరస్పరం సహనబోధ చేసుకుంటూ, ఒండొకరికి దయాదాక్షిణ్యాల గురించి తాకీదు చేసుకునేవారై పోవాలి. | త్సుమ్మ కాన మినల్ లజీన ఆమనూ వ తవాస్వౌ బి స్సబ్రి వ తవాస్వౌ బిల్ మర్హమహ్ (17) | ثُمَّ كَانَ مِنَ الَّذِيْنَ اٰمَنُوْا وَتَوَاصَوْا بِالصَّبْرِ وَتَوَاصَوْا بِالْمَرْحَمَةِ ⑰ |
| 18 వీళ్ళే కుడిపక్షం వారు (భాగ్యవంతులు). | ఉలాఇక అస్హాబుల్ మైమనహ్ (18) | اُولٰٓىِٕكَ اَصْحٰبُ الْمَيْمَنَةِ ⑱ |
| 19 మరెవరయితే మా ఆయతుల పట్ల తిరస్కార వైఖరిని అవలంబించారో వారు దౌర్భాగ్యులు. | వల్లజీన కఫరూ బి ఆయాతినా హుమ్ అస్హాబుల్ మష్అమహ్ (19) | وَالَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِنَا هُمْ اَصْحٰبُ الْمَشْـَٔمَةِ ⑲ |
| 20 వారిని (అన్ని వైపుల నుంచి) అగ్ని చుట్టుముట్టుతుంది. | అలైహిమ్ నారుమ్ ముఅ్స్వదహ్ (20) | عَلَيْهِمْ نَارٌ مُّؤْصَدَةٌ ⑳ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. | ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. | ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 91. అష్ షమ్స్ — సూరతుష్ షమ్స్ — سُوْرَةُ الشَّمْسِ مَكِّيَّةٌ 91

| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
|---|---|---|
| 1 సూర్యుని సాక్షిగా! దాని ఎండ సాక్షిగా! | వష్ షమ్‌సి వ ద్వుహాహా (1) | وَالشَّمْسِ وَضُحٰىهَا ① |
| 2 (సూర్యుణ్ణి) వెంబడిస్తూ వచ్చే టప్పటి చంద్రుని సాక్షిగా! | వల్ కమరి ఇజా తలాహా (2) | وَالْقَمَرِ اِذَا تَلٰىهَا ② |
| 3 (సూర్యుణ్ణి) దేదీప్యమానం చేసి నప్పటి పగటి సాక్షిగా! | వ న్నహారి ఇజా జల్లాహా (3) | وَالنَّهَارِ اِذَا جَلّٰىهَا ③ |
| 4 (సూరీడును) క్రమ్ముకున్నప్పటి రాత్రి సాక్షిగా! | వల్ లైలి ఇజా యగ్‌షాహా (4) | وَالَّيْلِ اِذَا يَغْشٰىهَا ④ |
| 5 ఆకాశం సాక్షిగా! దాని (అద్భుత) నిర్మాణం సాక్షిగా! | వ స్సమాఇ వమా బనాహా (5) | وَالسَّمَآءِ وَمَا بَنٰىهَا ⑤ |
| 6 భూమి సాక్షిగా! దాన్ని సుగమం చేసిన ప్రక్రియ సాక్షిగా! | వల్ అర్ద్వి వమా త్వహాహా (6) | وَالْاَرْضِ وَمَا طَحٰىهَا ⑥ |
| 7 ఆత్మ సాక్షిగా! దాన్ని తీర్చిదిద్దిన వాని సాక్షిగా! | వ నఫ్‌సివ్ఁ వమా సవ్వాహా (7) | وَنَفْسٍ وَّمَا سَوّٰىهَا ⑦ |
| 8 మరి (ఆయన) దానికి చెడునూ, చెడు నుంచి తప్పించుకుని మసలు కునే ప్రేరణను ఇచ్చాడు. | ఫ అల్‌హమహా ఫుజూరహా వ తక్‌వాహా(8) | فَاَلْهَمَهَا فُجُوْرَهَا وَتَقْوٰىهَا ⑧ |
| 9 దానిని (అంతరాత్మను, మన సును) పరిశుద్ధపరచుకున్నవాడు సాఫల్యం పొందాడు. | కద్ అఫ్‌లహ మన్ఁ జక్కాహా (9) | قَدْ اَفْلَحَ مَنْ زَكّٰىهَا ⑨ |
| 10 దాన్ని అణచి పెట్టినవాడు నష్ట పోయాడు. | వ కద్ ఖాబ మన్ఁ దస్సాహా (10) | وَقَدْ خَابَ مَنْ دَسّٰىهَا ⑩ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 11 సమూదు (జాతి) వారు తమ పొగరు మూలంగా (వారి ప్రవక్తను) ధిక్కరించారు. | కజ్జబత్ సమూదు బి త్వగ్వాహా (11) | كَذَّبَتْ ثَمُودُ بِطَغْوٰىهَآ ﴿١١﴾ |
| 12 అప్పుడు వారిలోని ఒక పెద్ద దౌర్భాగ్యుడు (వారి తలబిరుసు పోకడలకు సారథిగా) నిలబడ్డాడు. | ఇజిమ్ బఅస అష్కాహా (12) | إِذِ انۢبَعَثَ أَشْقٰىهَا ﴿١٢﴾ |
| 13 "మీరు దేవుని ఈ ఆడ ఒంటె విషయంలో, దాని నీళ్ల వంతు విషయంలో జాగ్రత్తగా ఉండండి" అని దైవప్రవక్త వారిని హెచ్చరించాడు. | ఫ కాల లహుమ్ రసూలుల్లాహి నాకతల్లాహి వ సుక్యాహా (13) | فَقَالَ لَهُمْ رَسُولُ اللّٰهِ نَاقَةَ اللّٰهِ وَسُقْيٰهَا ﴿١٣﴾ |
| 14 కాని వారు మాత్రం తమ ప్రవక్త (మాటల)ను త్రోసిపుచ్చి, దాని గిట్టెలను నరికి(చంపేశారు). అంతే! వారి ప్రభువు వారి దురాగతాల కారణంగా వారిపై వినాశాన్ని పంపాడు. వారందరినీ సమానం (నేలమట్టం) చేశాడు. | ఫ కజ్జబూహు ఫ అకరూహా. ఫ దమ్దమ అలైహిమ్ రబ్బుహుమ్ బి జమ్బిహిమ్ ఫ సవ్వాహా (14) | فَكَذَّبُوهُ فَعَقَرُوهَا ۖ فَدَمْدَمَ عَلَيْهِمْ رَبُّهُمْ بِذَنۢبِهِمْ فَسَوّٰىهَا ﴿١٤﴾ |
| 15 దాని పరిణామాలను గురించి ఆయన ఏమాత్రం భయపడడు. | వలా యఖాఫు ఉక్బాహా (15) | وَلَا يَخَافُ عُقْبٰهَا ﴿١٥﴾ |

## 92. అల్ లైల్ • సూరతుల్ లైల్ • 92 سُورَةُ اللَّيْلِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ ○ |
| 1 (చీకటిని) అలుముకున్నప్పటి రాత్రి సాక్షిగా! | వల్ లైలి ఇజా యగ్షా (1) | وَاللَّيْلِ إِذَا يَغْشٰى ﴿١﴾ |
| 2 వెలుగును విరజిమ్మేటప్పటి పగటి సాక్షిగా! | వ న్నహారి ఇజా తజల్లా (2) | وَالنَّهَارِ إِذَا تَجَلّٰى ﴿٢﴾ |
| 3 మగ, ఆడ జాతులను సృష్టించిన వాని సాక్షిగా! | వమా ఖలక జ్జకర వల్ ఉన్సా (3) | وَمَا خَلَقَ الذَّكَرَ وَالْأُنْثٰى ﴿٣﴾ |
| 4 నిశ్చయంగా మీ కృషి (ప్రయత్నం) అనేక విధాలుగా ఉంటుంది. | ఇన్న సఅయకుమ్ ల షత్తా (4) | إِنَّ سَعْيَكُمْ لَشَتّٰى ﴿٤﴾ |

| | |
|---|---|
| ع / అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز / జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث / త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ / జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై [ఏ]దైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 5 ఎవరయితే (దైవమార్గంలో) ఇచ్చాడో, (తన ప్రభువుకు) భయ పడుతూ ఉన్నాడో, | ఫ అమ్మా మన్ అఅ్‌త్వా వ తత్‌కా (5) | فَأَمَّا مَنْ أَعْطَىٰ وَاتَّقَىٰ ﴿٥﴾ |
| 6 ఇంకా సత్పరిణామాన్ని సత్యమని ధృవపరిచాడో, | వ స్వద్దక బిల్ హుస్నా(6) | وَصَدَّقَ بِالْحُسْنَىٰ ﴿٦﴾ |
| 7 అతనికి మేము సులువైన మార్గపు సౌకర్యం వొసగుతాము. | ఫస నుయస్సిరుహూ లిల్ యుస్రా (7) | فَسَنُيَسِّرُهُ لِلْيُسْرَىٰ ﴿٧﴾ |
| 8 మరెవరయితే పిసినారిగా తయారై, నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శిం చాడో, | వ అమ్మా మమ్ (బ)ఖిల వస్‌తగ్‌నా (8) | وَأَمَّا مَن بَخِلَ وَاسْتَغْنَىٰ ﴿٨﴾ |
| 9 సత్పరిణామాన్ని త్రోసిపుచ్చాడో, | వ కజ్జబ బిల్ హుస్నా(9) | وَكَذَّبَ بِالْحُسْنَىٰ ﴿٩﴾ |
| 10 అతనికి మేము కఠిన (దుర్) మార్గపు సామగ్రిని సమకూరు స్తాము. | ఫస నుయస్సిరుహూ లిల్ ఉస్రా (10) | فَسَنُيَسِّرُهُ لِلْعُسْرَىٰ ﴿١٠﴾ |
| 11 అతను పడిపోయే సమయంలో అతని ధనం అతనికే విధంగానూ పనికిరాదు. | వమా యుగ్‌నీ అన్‌హు మాలుహూ ఇజా తరద్దా (11) | وَمَا يُغْنِي عَنْهُ مَالُهُ إِذَا تَرَدَّىٰ ﴿١١﴾ |
| 12 నిజంగా మార్గం చూపే బాధ్యత మాదే. | ఇన్న అలైనా లల్ హుదా (12) | إِنَّ عَلَيْنَا لَلْهُدَىٰ ﴿١٢﴾ |
| 13 పరలోకం, ఇహలోకం కూడా నిజంగా మా అధీనంలోనే ఉన్నాయి. | వ ఇన్న లనా లల్ ఆఖిరత వల్ ఊలా (13) | وَإِنَّ لَنَا لَلْآخِرَةَ وَالْأُولَىٰ ﴿١٣﴾ |
| 14 మరి నేను మటుకు నిప్పులు చెరిగే నరకాగ్ని గురించి మిమ్మల్ని హెచ్చరించాను. | ఫ అన్‌జర్‌తుకుమ్ నారన్ తలజ్జ్వా (14) | فَأَنذَرْتُكُمْ نَارًا تَلَظَّىٰ ﴿١٤﴾ |
| 15 దౌర్భాగ్యుడు మాత్రమే దానికి ఆహుతి అవుతాడు. | లా యస్వ్‌లాహా ఇల్లల్ అష్‌కా (15) | لَا يَصْلَاهَا إِلَّا الْأَشْقَى ﴿١٥﴾ |
| 16 వాడు (సత్యాన్ని) ధిక్కరించి, (దాన్నుండి) ముఖం తిప్పుకుని పోయాడు. | అల్లజీ కజ్జబ వ తవల్లా (16) | الَّذِي كَذَّبَ وَتَوَلَّىٰ ﴿١٦﴾ |

https://teluguislam.net/quran/
Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 17 దైవభీతిపరుడు మాత్రం దాన్నుండి సురక్షితంగా ఉంచబడతాడు - | వస యుజన్నబుహల్ అత్కా (17) | وَسَيُجَنَّبُهَا الْأَتْقَى ﴿١٧﴾ |
| 18 (ఎందుకంటే) అతను పవిత్రుదయ్యే నిమిత్తం తన ధనాన్ని ఇస్తాడు. | అల్లజీ యుత్తీ మాలహూ యతజక్కా (18) | الَّذِي يُؤْتِي مَالَهُ يَتَزَكَّىٰ ﴿١٨﴾ |
| 19 పోనీ, అతనెవరికయినా ప్రత్యుపకారం చేస్తున్నాడా అంటే, అతనిపై ఒకరి ఉపకారం కూడా లేదాయె. (అయినాసరే అతను ఉపకారం చేస్తూనేఉన్నాడు). | వ మా లి అహదిన్ ఇన్‌దహూ మిన్ నిత్‌మతిన్ తుజ్‌జా (19) | وَمَا لِأَحَدٍ عِندَهُ مِن نِّعْمَةٍ تُجْزَىٰ ﴿١٩﴾ |
| 20 మహోన్నతుడైన తన ప్రభువు ప్రసన్నతను పొందటానికి మాత్రమే అతను ఈ పని చేస్తున్నాడు. | ఇల్లబ్ తి గాఅ వజ్‌హి రబ్బిహిల్ అత్‌లా (20) | إِلَّا ابْتِغَاءَ وَجْهِ رَبِّهِ الْأَعْلَىٰ ﴿٢٠﴾ |
| 21 కాబట్టి ఆయన (కూడా) తప్పకుండా సంతోషిస్తాడు. | వల సౌఫ యర్‌ద్వా (21) | وَلَسَوْفَ يَرْضَىٰ ﴿٢١﴾ |
| **93. అజ్ జుహా** | **సూరతు ద్దుహా** | **93 سُورَةُ الضُّحَىٰ مَكِّيَّة** |
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ |
| 1 పొద్దెక్కుతున్నప్పటి ఎండ సాక్షిగా! | వద్దుహా (1) | وَالضُّحَىٰ ﴿١﴾ |
| 2 కుదుటపడిన రాత్రి సాక్షిగా! | వల్ లైలి ఇజా సజా (2) | وَاللَّيْلِ إِذَا سَجَىٰ ﴿٢﴾ |
| 3 (ఓ ముహమ్మద్ – సఅసం!) నీ ప్రభువు నిన్ను వదలిపెట్టనూ లేదు, నీతో విసిగిపోనూ లేదు. | మా వద్దఅక రబ్బుక వమా ఖలా (3) | مَا وَدَّعَكَ رَبُّكَ وَمَا قَلَىٰ ﴿٣﴾ |
| 4 నిశ్చయంగా నీ కోసం చివరి కాలం తొలికాలం కన్నా మేలైనదిగా ఉంటుంది. | వలల్ ఆఖిరతు ఖైరుల్ లక మినల్ ఊలా (4) | وَلَلْآخِرَةُ خَيْرٌ لَّكَ مِنَ الْأُولَىٰ ﴿٤﴾ |
| 5 నీ ప్రభువు త్వరలోనే నీకు (గొప్ప బహుమానం)వొసగుతాడు. దాంతో నీవు సంతోషపడతావు. | వల సౌఫ యుత్‌త్వీక రబ్బుక ఫ తర్‌ద్వా (5) | وَلَسَوْفَ يُعْطِيكَ رَبُّكَ فَتَرْضَىٰ ﴿٥﴾ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జె | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 6 ఏమిటి, నువ్వు అనాథగా ఉండటం చూసి, ఆయన నీకు ఆశ్రయం కల్పించ లేదా? | అ లమ్ యజిద్‌క యతీమన్ ఫ ఆవా (6) | اَلَمْ يَجِدْكَ يَتِيْمًا فَاٰوٰى ۞ |
| 7 మరి నిన్ను మార్గం తెలియని వానిగా గ్రహించి, సన్మార్గం చూప లేదా? | వ వజదక ద్వాల్లన్ ఫ హదా (7) | وَوَجَدَكَ ضَآلًّا فَهَدٰى ۞ |
| 8 ఇంకా - నిన్ను అభాగ్యునిగా పొంది భాగ్యవంతునిగా చేయలేదా? | వ వజదక ఆఇలన్ ఫ అగ్‌నా (8) | وَوَجَدَكَ عَآئِلًا فَاَغْنٰى ۞ |
| 9 కాబట్టి (ఓ ప్రవక్తా!) నువ్వు కూడా అనాథ పట్ల దురుసుగా ప్రవర్తిం చకు. | ఫ అమ్మల్ యతీమ ఫలా తఖ్‌హర్ (9) | فَاَمَّا الْيَتِيْمَ فَلَا تَقْهَرْ ۞ |
| 10 యాచించేవానిని కసిరికొట్టకు. | వ అమ్మ స్సాఇల ఫలా తన్‌హర్ (10) | وَاَمَّا السَّآئِلَ فَلَا تَنْهَرْ ۞ |
| 11 ఇంకా నీ ప్రభువు అనుగ్రహా లను గురించి పొగుడుతూ ఉండు. | వ అమ్మా బి నిఅ్‌మతి రబ్బిక ఫ హద్దిత్స్ (11) | وَاَمَّا بِنِعْمَةِ رَبِّكَ فَحَدِّثْ ۞ |

## 94. అష్ షరహ్ సూరా — సూరతుల్ ఇన్‌షిరాహ్ — 94 سُورَةُ الشَّرح مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 (ఓ ముహమ్మద్ - స!) ఏమిటి, మేము నీ హృదయాన్ని నీ కోసం విప్పలేదా? | అ లమ్ నష్‌రహ్ లక స్వద్‌రక్ (1) | اَلَمْ نَشْرَحْ لَكَ صَدْرَكَ ۞ |
| 2 ఇంకా నీ మీది నుంచి నీ భారాన్ని కూడా మేము దించేశాము. | వ వద్వఅ్‌నా అన్‌క విజ్‌రక్ (2) | وَوَضَعْنَا عَنْكَ وِزْرَكَ ۞ |
| 3 అది నీ వీపును విరిచివేస్తూ ఉండేది. | అల్లజీ అన్‌ఖద్వ జ్వహ్‌రక్ (3) | الَّذِيْٓ اَنْقَضَ ظَهْرَكَ ۞ |
| 4 ఇంకా - మేము నీ కీర్తిని ఉన్నతం చేశాము. | వ రఫఅ్‌నా లక జిక్‌రక్ (4) | وَرَفَعْنَا لَكَ ذِكْرَكَ ۞ |

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 5 అయితే (ప్రతి) కష్టంతోపాటే సౌలభ్యం కూడా ఉంది. | ఫ ఇన్న మఅల్ ఉస్‌రి యుస్‌రా (5) | فَإِنَّ مَعَ الْعُسْرِ يُسْرًا ۝٥ |
| 6 నిశ్చయంగా (ప్రతి) కష్టంతోపాటే సౌలభ్యం కూడా ఉంది. | ఇన్న మఅల్ ఉస్‌రి యుస్‌రా (6) | إِنَّ مَعَ الْعُسْرِ يُسْرًا ۝٦ |
| 7 కాబట్టి నీకు తీరిక చిక్కినప్పుడు (ఆరాధనలో) గట్టిగా శ్రమించు. | ఫ ఇజా ఫరగ్‌త ఫన్‌స్వబ్ (7) | فَإِذَا فَرَغْتَ فَانْصَبْ ۝٧ |
| 8 నీ ప్రభువు వైపే మనసును లగ్నం చెయ్యి. | వ ఇలా రబ్బిక ఫర్‌గబ్ (8) | وَإِلَىٰ رَبِّكَ فَارْغَبْ ۝٨ |

## 95. అత్ తీన్ | సూరతు త్తీన్ | 95 سورة التين مكية

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ ۝ |
| 1 అత్తిపండు సాక్షిగా! ఆలివు సాక్షిగా! | వ త్తీని వ జ్జైతూన్ (1) | وَالتِّينِ وَالزَّيْتُونِ ۝١ |
| 2 సినాయ్ పర్వతం సాక్షిగా! | వ తూ్వరి సీనీన్ (2) | وَطُورِ سِينِينَ ۝٢ |
| 3 శాంతియుతమైన ఈ నగరం (మక్కా) సాక్షిగా! | వ హాజల్ బలదిల్ అమీన్ (3) | وَهَٰذَا الْبَلَدِ الْأَمِينِ ۝٣ |
| 4 నిశ్చయంగా మేము మానవుణ్ణి అత్యుత్తమమైన ఆకృతిలో సృజించాము. | లకద్ ఖలక్‌నల్ ఇన్‌సాన ఫీ అహ్‌సని తక్‌వీమ్ (4) | لَقَدْ خَلَقْنَا الْإِنْسَانَ فِي أَحْسَنِ تَقْوِيمٍ ۝٤ |
| 5 అటుపిమ్మట అతణ్ణి అధమాతి అధమ స్థానానికి మళ్ళించాము. | త్సుమ్మ రదద్‌నాహు అస్‌ఫల సాఫిలీన్ (5) | ثُمَّ رَدَدْنَاهُ أَسْفَلَ سَافِلِينَ ۝٥ |
| 6 అయితే విశ్వసించి, ఆ పైన మంచి పనులు చేసినవారికి మాత్రం ఎన్నటికీ తరగని పుణ్యఫలం ఉంది. | ఇల్ల ల్లజీన ఆమనూ వ అమిలు స్వాలిహాతి ఫ లహుమ్ అజ్‌రున్ గైరు మమ్‌నూన్ (6) | إِلَّا الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ فَلَهُمْ أَجْرٌ غَيْرُ مَمْنُونٍ ۝٦ |
| 7 మరైతే (ఓ మానవుడా!) ప్రతిఫల దినాన్ని ధిక్కరించమని ఏ వస్తువు నిన్ను పురమాయిస్తున్నది? | ఫమా యుకజ్జిబుక బఅ్‌దు బి ద్దీన్ (7) | فَمَا يُكَذِّبُكَ بَعْدُ بِالدِّينِ ۝٧ |
| 8 ఏమిటి, అధికారులందరికంటే అల్లాహ్ గొప్ప అధికారి కాదా? | అ లైసల్లాహు బి అహ్‌కమిల్ హాకిమీన్ (8) | أَلَيْسَ اللَّهُ بِأَحْكَمِ الْحَاكِمِينَ ۝٨ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ఼ | అ఼ ఇ఼ ఈ఼ ఉ఼ ఊ఼ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ఼ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ్‌ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 96. అల్ అలఖ్ — సూరతుల్ అలక్ — 96 سورة العلق مكية

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ |
| 1 (ఓ ముహమ్మద్–సఅసం!) చదువు, సృష్టించిన నీ ప్రభువు పేరుతో. | ఇఖ్రఅ్ బిస్మి రబ్బికల్లజీ ఖలక్ (1) | ٱقۡرَأۡ بِٱسۡمِ رَبِّكَ ٱلَّذِي خَلَقَ ١ |
| 2 ఆయన మనిషిని నెత్తుటి ముద్దతో సృష్టించాడు. | ఖలకల్ ఇన్‌సాన మిన్ అలక్ (2) | خَلَقَ ٱلۡإِنسَٰنَ مِنۡ عَلَقٍ ٢ |
| 3 నువ్వు చదువుతూ పో. నీ ప్రభువు దయాశీలి. | ఇఖ్రఅ్ వ రబ్బుకల్ అక్రమ్ (3) | ٱقۡرَأۡ وَرَبُّكَ ٱلۡأَكۡرَمُ ٣ |
| 4 ఆయన కలం ద్వారా (జ్ఞాన) బోధ చేశాడు. | అల్లజీ అల్లమ బిల్ కలమ్ (4) | ٱلَّذِي عَلَّمَ بِٱلۡقَلَمِ ٤ |
| 5 ఆయన మనిషికి, అతడు ఎరుగని దానిని నేర్పాడు. | అల్లమల్ ఇన్‌సాన మా లమ్ యఅ్లమ్ (5) | عَلَّمَ ٱلۡإِنسَٰنَ مَا لَمۡ يَعۡلَمۡ ٥ |
| 6 అది కాదు. అసలు విషయం ఏమిటంటే మానవుడు హద్దుమీరి పోతున్నాడు. | కల్లా ఇన్నల్ ఇన్‌సాన ల యత్వ్‌గా (6) | كَلَّآ إِنَّ ٱلۡإِنسَٰنَ لَيَطۡغَىٰٓ ٦ |
| 7 ఎందుకంటే, తనకు ఎవరి అవసరమూ లేదన్న భావన అతనికుంది. | అర్ రఆహు స్తగ్నా (7) | أَن رَّءَاهُ ٱسۡتَغۡنَىٰٓ ٧ |
| 8 నిశ్చయంగా (అందరూ) మరలి పోవలసింది నీ ప్రభువు వైపే. | ఇన్న ఇలా రబ్బికర్ రుజ్అ (8) | إِنَّ إِلَىٰ رَبِّكَ ٱلرُّجۡعَىٰٓ ٨ |
| 9 అడ్డు తగిలేవాడిని నీవు చూశావా? | అ రఐత ల్లజీ యన్‌హా (9) | أَرَءَيۡتَ ٱلَّذِي يَنۡهَىٰ ٩ |
| 10 ఒక దాసుణ్ణి, అతను నమాజు చేస్తుండగా (అడ్డుకున్నాడు). | అబ్దన్ ఇజా స్వల్లా (10) | عَبۡدًا إِذَا صَلَّىٰٓ ١٠ |
| 11 ఇదిగో చూడు! ఒకవేళ అతను గనక సన్మార్గాన ఉంటే.... | అ రఐత ఇన్ కాన అలల్ హుదా (11) | أَرَءَيۡتَ إِن كَانَ عَلَى ٱلۡهُدَىٰٓ ١١ |

https://teluguislam.net/quran/



ح హ — పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా.

خ ఖ — 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి.

ق క — కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా'

غ గ — ఒట్టి 'గ' అని కాదు పసికందు అగూఁ...అగూఁ... అన్నట్లు; గటర్ గూఁ... అన్న పావురపు కూతలోని గ శబ్దం.

ف ఫ — Fan (ఫ్యాన్)లోని 'F' లాగా.

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

| | | |
|---|---|---|
| 12 లేదా అతను భయభక్తులను గురించి ఆజ్ఞాపిస్తూ ఉన్నట్లయితే.... (అతని గురించి నీ ఉద్దేశం ఏమిటి?) | అవ్ అమర బి తఖ్వా (12) | أَوْ أَمَرَ بِالتَّقْوَىٰ ﴿١٢﴾ |
| 13 ఇదిగో చూడు! వాడేమో ధిక్కార వైఖరిని అవలంబిస్తూ, ముఖం త్రిప్పుకుని పోతుంటే.... (వాడి గురించి నీ అభిప్రాయం ఏమిటి)? | అ రఐత ఇన్ కజ్జబ వ తవల్లా (13) | أَرَأَيْتَ إِن كَذَّبَ وَتَوَلَّىٰ ﴿١٣﴾ |
| 14 ఏమిటి, అల్లాహ్ తనను గమనిస్తున్నాడన్న విషయం అతనికి తెలియదా? | అ లమ్ యఅలమ్ బి అన్నల్లాహ యరా (14) | أَلَمْ يَعْلَم بِأَنَّ اللَّهَ يَرَىٰ ﴿١٤﴾ |
| 15 కానేకాదు. ఒకవేళ వాడు గనక (తన వ్యతిరేక ధోరణిని) మానుకోక పోతే మేము వాడి నుదుటి జుత్తును పట్టి ఈడుస్తాము. | కల్లా ల ఇల్ లమ్ యన్తహి ల నస్ఫఅమ్ బి న్నాస్వియహ్ (15) | كَلَّا لَئِن لَّمْ يَنتَهِ لَنَسْفَعًا بِالنَّاصِيَةِ ﴿١٥﴾ |
| 16 అబద్ధాలతో, దురంతాలతో కూడుకున్న (వాడి)నుదుటి జుత్తును! | నాస్వియతిన్ కాజిబతిన్ ఖాత్విఅహ్ (16) | نَاصِيَةٍ كَاذِبَةٍ خَاطِئَةٍ ﴿١٦﴾ |
| 17 (కావాలంటే) వాడు తన సలహా మండలి సభ్యులను (సహాయార్థం) పిలుచుకోవచ్చు. | ఫల్ యద్ఉ నాదియహ్ (17) | فَلْيَدْعُ نَادِيَهُ ﴿١٧﴾ |
| 18 మేము కూడా (నరక) భటులను పిలుస్తాము. | స నద్ఉ జ్జబానియహ్ (18) | سَنَدْعُ الزَّبَانِيَةَ ﴿١٨﴾ |
| 19 తస్మాత్ జాగ్రత్త! నువ్వు వాడి మాట వినకు. (నీ ప్రభువు సన్నిధిలో) సాష్టాంగపడి, సామీప్యం పొందు. | కల్లా లా తుత్విఅ్హు వస్జుద్ వఖ్తరిబ్ (19) (ఆయతె సజ్దహ్) | كَلَّا لَا تُطِعْهُ وَاسْجُدْ وَاقْتَرِب ۩ ﴿١٩﴾ |

https://teluguislam.net/quran/



## 97. అల్ ఖద్ర్ | సూరతుల్ ఖద్ర్ | 97 سُورَةُ الْقَدْرِ مَكِّيَّةٌ

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 నిశ్చయంగా మేము దీనిని (ఈ ఖుర్ఆనును) ఘనమైన రాత్రి యందు అవతరింపజేశాము. | ఇన్నా అన్జల్నాహు ఫీ లైలతిల్ ఖద్ర్ (1) | اِنَّاۤ اَنْزَلْنٰهُ فِيْ لَيْلَةِ الْقَدْرِ ① |
| 2 ఘనమైన రాత్రి గురించి నువ్వేమనుకున్నావు? | వమా అద్రాక మా లైలతుల్ ఖద్ర్ (2) | وَمَاۤ اَدْرٰىكَ مَا لَيْلَةُ الْقَدْرِ ② |
| 3 ఘనమైన రాత్రి వెయ్యి నెలల కంటే కూడా మేలైనది. | లైలతుల్ ఖద్రి ఖైరుమ్ మ్మిన్ అల్ఫి షహ్ర్ (3) | لَيْلَةُ الْقَدْرِ ۙ خَيْرٌ مِّنْ اَلْفِ شَهْرٍ ③ |
| 4 ఆ రాత్రి యందు దైవదూతలు, ఆత్మ (జిబ్రయీల్) తమ ప్రభువు ఉత్తర్వుపై సమస్త విషయాల (నిర్వహణ) నిమిత్తం (దివి నుంచి భువికి) దిగివస్తారు. | తనజ్జలుల్ మలాఇకతు వ ర్రూహు ఫీహా బి ఇజ్ని రబ్బిహిమ్ మిన్ కుల్లి అమ్ర్ (4) | تَنَزَّلُ الْمَلٰٓىِٕكَةُ وَالرُّوْحُ فِيْهَا بِاِذْنِ رَبِّهِمْ ۚ مِنْ كُلِّ اَمْرٍ ④ |
| 5 ఆ రాత్రి ఆసాంతం శాంతియుతమైనది – తెల్లవారే వరకూ (అది ఉంటుంది). | సలామున్ హియ హత్తా మత్ లఇల్ ఫజ్ర్ (5) | سَلٰمٌ ۛ هِيَ حَتّٰى مَطْلَعِ الْفَجْرِ ⑤ |

## 98. అల్ బయ్యినహ్ | సూరతుల్ బయ్యినహ్ | 98 سُورَةُ الْبَيِّنَةِ مَدَنِيَّةٌ

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 గ్రంథవహులకు చెందిన తిరస్కారులు, బహుదైవారాధకులు తమ వద్దకు స్పష్టమైన నిదర్శనం రానంత వరకూ (తమ తిరస్కార వైఖరిని) మానుకోనివారుగా ఉండేవారు. (ఇంతకీ ఆ నిదర్శనం ఏమిటంటే...) | లమ్ యకుని ల్లజీన కఫరూ మిన్ అహ్లిల్ కితాబి వల్ ముష్రికీన మున్ఫక్కీన హత్తా తఅ్తియ హుముల్ బయ్యినహ్ (1) | لَمْ يَكُنِ الَّذِيْنَ كَفَرُوْا مِنْ اَهْلِ الْكِتٰبِ وَالْمُشْرِكِيْنَ مُنْفَكِّيْنَ حَتّٰى تَاْتِيَهُمُ الْبَيِّنَةُ ① |
| 2 పరిశుద్ధమైన గ్రంథ పత్రములను చదివి వినిపించే దైవప్రవక్త తమ వద్దకు రావాలి. | రసూలుమ్ మినల్లాహి యత్లూ సుహుఫమ్ ముతహ్హరహ్ (2) | رَسُوْلٌ مِّنَ اللّٰهِ يَتْلُوْا صُحُفًا مُّطَهَّرَةً ② |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | | |
|---|---|---|
| 3 మరి వాటిలో (ఆ గ్రంథ పత్రాలలో) స్థిరమైన, సవ్యమైన ఆదేశాలు ఉండాలి. | ఫీహా కుతుబున్‌ ఖయ్యిమహ్ (3) | فِيهَا كُتُبٌ قَيِّمَةٌ ۝٣ |
| 4 మరి (ఈ) గ్రంథవహులు తీరా తమ వద్దకు స్పష్టమైన నిదర్శనం వచ్చేసిన తరువాతే (విభేదించుకుని) చీలిపోయారు. | వమా తఫర్రఖ ల్లజీన ఊతుల్ కితాబ ఇల్లా మిమ్ బఅ్‌ది మా జాఅత్‌హుముల్ బయ్యినహ్(4) | وَمَا تَفَرَّقَ الَّذِينَ أُوتُوا الْكِتَٰبَ إِلَّا مِنۢ بَعْدِ مَا جَآءَتْهُمُ الْبَيِّنَةُ ۝٤ |
| 5 వారు అల్లాహ్‌నే ఆరాధించాలని, ధర్మాన్ని ఆయన కొరకే ప్రత్యేకించుకోవాలనీ,ఏకాగ్రచిత్తులై–నమాజును నెలకొల్పాలనీ, జకాత్‌ను ఇస్తూ ఉండాలని మాత్రమే వారికి ఆదేశించబడింది. ఇదే స్థిరమైన, సవ్యమైన ధర్మం. | వమా ఉమిరూ ఇల్లా లి యఅ్‌బుదుల్లాహ ముఖ్‌లిస్వీన లహు ద్దీన హునఫాఅ వ యుఖీము స్సలాత వ యుఅ్‌తు జ్జకాత వ జాలిక దీనుల్ ఖయ్యిమహ్ (5) | وَمَآ أُمِرُوٓا إِلَّا لِيَعْبُدُوا اللَّهَ مُخْلِصِينَ لَهُ الدِّينَ ۙ حُنَفَآءَ وَيُقِيمُوا الصَّلَوٰةَ وَيُؤْتُوا الزَّكَوٰةَ وَذَٰلِكَ دِينُ الْقَيِّمَةِ ۝٥ |
| 6 గ్రంథవహులలో తిరస్కారవైఖరికి పాల్పడినవారు, బహు దైవారాధకులు తప్పకుండా నరకాగ్నికి ఆహుతి అవుతారు. వారందులో కలకాలం ఉంటారు. వారు సృష్టితాలలో అందరి కంటే చెడ్డవారు. | ఇన్న ల్లజీన కఫరూ మిన్ అహ్‌లిల్ కితాబి వల్ ముష్‌రికీన ఫీ నారి జహన్నమ ఖాలిదీన ఫీహా. ఉలాఇక హుమ్ షర్రుల్ బరియ్యహ్ (6) | إِنَّ الَّذِينَ كَفَرُوا مِنْ أَهْلِ الْكِتَٰبِ وَالْمُشْرِكِينَ فِي نَارِ جَهَنَّمَ خَٰلِدِينَ فِيهَآ ۚ أُولَٰٓئِكَ هُمْ شَرُّ الْبَرِيَّةِ ۝٦ |
| 7 అయితే విశ్వసించి, సత్కార్యాలు చేసినవారు; నిశ్చయంగా సృష్టిలో వారే అందరికన్నా ఉత్తములు. | ఇన్న ల్లజీన ఆమనూ వ అమిలు స్సాలిహాతి ఉలాఇక హుమ్ ఖైరుల్ బరియ్యహ్ (7) | إِنَّ الَّذِينَ ءَامَنُوا وَعَمِلُوا الصَّٰلِحَٰتِ ۙ أُولَٰٓئِكَ هُمْ خَيْرُ الْبَرِيَّةِ ۝٧ |
| 8 వారికి ప్రతిఫలంగా వారి ప్రభువు దగ్గర శాశ్వతమైన స్వర్గ వనాలున్నాయి. వాటి క్రింద కాలువలు ప్రవహిస్తూ ఉంటాయి. వాటిలో వారు కలకాలం ఉంటారు. అల్లాహ్ వారి పట్ల ప్రసన్నుడయ్యాడు. వారు అల్లాహ్ పట్ల సంతోషపడ్డారు. ఈ అనుగ్రహ భాగ్యం తన ప్రభువుకు భయపడేవానికి మాత్రమే. | జజాఉహుమ్ ఇన్‌ద రబ్బిహిమ్ జన్నాతు అద్‌నిన్‌ తజ్రీ మిన్‌ తహ్‌తిహల్ అన్‌హారు ఖాలిదీన ఫీహా అబదా. రద్వియల్లాహు అన్‌హుమ్ వ రదూ అన్‌హ్. జాలిక లి మన్ ఖషియ రబ్బహ్ (8) | جَزَآؤُهُمْ عِنْدَ رَبِّهِمْ جَنَّٰتُ عَدْنٍ تَجْرِي مِنْ تَحْتِهَا الْأَنْهَٰرُ خَٰلِدِينَ فِيهَآ أَبَدًا ۖ رَضِيَ اللَّهُ عَنْهُمْ وَرَضُوا عَنْهُ ۚ ذَٰلِكَ لِمَنْ خَشِيَ رَبَّهُ ۝٨ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ̤ | అ̤ ఇ̤ ఈ̤ ఉ̤ ఊ̤ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జ̤ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా [redacted] ఆడియో సహాయం తీసుకోగలరు.

## 99. అజ్ జిల్‌జాల్ | సూరతు జ్జిల్‌జాల్ | 99 سُورَةُ الزَّلْزَلَةِ مَدَنِيَّةٌ

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| 1 భూమి చాలా తీవ్రమైన తన ప్రకంపనలతో కంపింపజేయబడినప్పుడు, | ఇజా జుల్‌జిలతిల్ అర్‌ద్వు జిల్‌జాలహా (1) | اِذَا زُلۡزِلَتِ الۡاَرۡضُ زِلۡزَالَهَا ۙ﴿۱﴾ |
| 2 మరి భూమి తన బరువులన్నింటినీ తీసి బయటపడవేసినప్పుడు, | వ అఖ్‌రజతిల్ అర్‌ద్వు అత్స్‌కాలహా (2) | وَاَخۡرَجَتِ الۡاَرۡضُ اَثۡقَالَهَا ۙ﴿۲﴾ |
| 3 "అరె! దీనికేమైపోయిందీ?" అని మనిషి (కలవరపడుతూ) అంటాడు. | వ కాలల్ ఇన్‌సాను మా లహా (3) | وَقَالَ الۡاِنۡسَانُ مَا لَهَا ۚ﴿۳﴾ |
| 4 ఆ రోజు భూమి తన సంగతులన్నీ వివరిస్తుంది. | యౌమఇజిన్ తుహద్దిత్సు అఖ్‌బారహా (4) | يَوۡمَئِذٍ تُحَدِّثُ اَخۡبَارَهَا ۙ﴿۴﴾ |
| 5 ఎందుకంటే నీ ప్రభువు దానికి, ఆ మేరకు ఆజ్ఞాపించి ఉంటాడు. | బి అన్న రబ్బక అవ్‌హా లహా (5) | بِاَنَّ رَبَّكَ اَوۡحٰى لَهَا ؕ﴿۵﴾ |
| 6 ఆ రోజు జనులు– వారి కర్మలు వారికి చూపబడేందుకుగాను – వేర్వేరు బృందాలుగా తరలివస్తారు. | యౌమఇజియ్ యస్వ్‌దురున్నాసు అష్‌తాతల్ లి యురౌ అత్‌మాలహుమ్ (6) | يَوۡمَئِذٍ يَّصۡدُرُ النَّاسُ اَشۡتَاتًا ۙ لِّيُرَوۡا اَعۡمَالَهُمۡ ؕ﴿۶﴾ |
| 7 కనుక ఎవడు అణుమాత్రం సత్కార్యం చేసినా దాన్ని అతను చూసుకుంటాడు. | ఫ మైఁ యత్‌మల్ మిత్స్‌కాల జర్రతిన్ ఖైరైఁ యరహ్ (7) | فَمَنۡ يَّعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٍ خَيۡرًا يَّرَهٗ ؕ﴿۷﴾ |
| 8 మరెవడు అణుమాత్రం దుష్కార్యం చేసినా దాన్ని అతను చూసుకుంటాడు. | వ మైఁ యత్‌మల్ మిత్స్‌కాల జర్రతిన్ షర్రైయ్ యరహ్ (8) | وَمَنۡ يَّعۡمَلۡ مِثۡقَالَ ذَرَّةٍ شَرًّا يَّرَهٗ ﴿۸﴾ |

https://teluguislam.net/quran/



## 100. అల్ ఆదియాత్ | సూరతుల్ ఆదియాత్ | 100 سورة العاديات مكية

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| **1** రొప్పుతూ, రివ్వున దూసుకు పోయే గుర్రాల సాక్షిగా! | వల్ ఆదియాతి ద్వబ్హా (1) | وَالۡعٰدِيٰتِ ضَبۡحًا ۙ‏ ١ |
| **2** మరి డెక్కల రాపిడితో నిప్పు రవ్వ లను చెరిగేవాటి సాక్షిగా! | ఫల్ మూరియాతి ఖద్హా (2) | فَالۡمُوۡرِيٰتِ قَدۡحًا ۙ‏ ٢ |
| **3** మరి ప్రభాత సమయాన (ప్రత్య ర్థులపై) మెరుపుదాడి చేసేవాటి సాక్షిగా! | ఫల్ ముగీరాతి స్వుబ్హా (3) | فَالۡمُغِيۡرٰتِ صُبۡحًا ۙ‏ ٣ |
| **4** మరి ఆ సమయంలో అవి దుమ్ము ధూళిని రేపుతాయి. | ఫ అసర్న బిహీ నఖ్అ (4) | فَاَثَرۡنَ بِهٖ نَقۡعًا ۙ‏ ٤ |
| **5** మరి దాంతో పాటు (శత్రు) సైనిక పంక్తుల మధ్యలోకి చొచ్చుకు పోతాయి. | ఫ వసత్న బిహీ జమ్అ (5) | فَوَسَطۡنَ بِهٖ جَمۡعًا ۙ‏ ٥ |
| **6** అసలు విషయం ఏమిటంటే మానవుడు తన ప్రభువు (విష యంలో) చేసిన మేలును మరచిన వాడుగా తయారయ్యాడు. | ఇన్నల్ ఇన్సాన లి రబ్బిహీ ల కనూద్ (6) | اِنَّ الۡاِنۡسَانَ لِرَبِّهٖ لَـكَنُوۡدٌ ۚ‏ ٦ |
| **7** నిజానికి ఈ విషయానికి స్వయంగా అతనే సాక్షి! | వ ఇన్నహూ అలా జాలిక ల షహీద్ (7) | وَاِنَّهٗ عَلٰى ذٰلِكَ لَشَهِيۡدٌ ۚ‏ ٧ |
| **8** యదార్థానికి అతను ధన ప్రేమలో మహాఘటికుడు. | వ ఇన్నహూ లి హుబ్బిల్ ఖైరి ల షదీద్ (8) | وَاِنَّهٗ لِحُبِّ الۡخَيۡرِ لَشَدِيۡدٌ ؕ‏ ٨ |
| **9** ఏమిటి, సమాధుల్లోని వాటిని బయటికి కక్కించబడే సమయం గురించి అతనికి తెలియదా? | అఫలా యఅ్లము ఇజా బుఅ్సిర మా ఫిల్ ఖుబూర్ (9) | اَفَلَا يَعۡلَمُ اِذَا بُعۡثِرَ مَا فِى الۡقُبُوۡرِ ۙ‏ ٩ |
| **10** గుండెల్లోని గుట్టంతా రట్టు చేయబడే సమయం గురించి (అత నికి తెలీదా?) | వ హుస్సిల మా ఫి స్సుదూర్ (10) | وَحُصِّلَ مَا فِى الصُّدُوۡرِ ۙ‏ ١٠ |
| **11** నిశ్చయంగా ఆ రోజు వారి ప్రభువుకు వారి గురించి బాగా తెలిసి ఉంటుంది. | ఇన్న రబ్బహుమ్ బిహిమ్ యౌమఇజిల్ ల ఖబీర్ (11) | اِنَّ رَبَّهُمۡ بِهِمۡ يَوۡمَٮِٕذٍ لَّخَبِيۡرٌ ١١ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ذ ز జె | 'Zoo' లోని 'Z'మాదిరి. అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. |
| ث త్స | 'త'కు – 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

## 101. అల్ ఖారిఅహ్ — సూరతుల్ కారిఅహ్ — 101 سُورَةُ القَارِعَةِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ○ |
| 1 ఎడా పెడా బాదేది. | అల్ కారిఅహ్ (1) | اَلۡقَارِعَةُ ① |
| 2 ఏమిటీ, ఆ ఎడా పెడా బాదేది? | మల్ కారిఅహ్ (2) | مَا الۡقَارِعَةُ ② |
| 3 ఆ ఎడా పెడా బాదే దాని గురించి నీకేం తెలుసు? | వమా అద్‌రాక మల్ కారిఅహ్ (3) | وَمَاۤ اَدۡرٰىكَ مَا الۡقَارِعَةُ ③ |
| 4 ఆరోజు మనుషులు చెల్లాచెదురైన దీపపు పురుగుల్లా అయిపోతారు. | యౌమ యకూను న్నాసు కల్ ఫరాషిల్ మబ్‌త్సూస్ (4) | يَوۡمَ يَكُوۡنُ النَّاسُ كَالۡفَرَاشِ الۡمَبۡثُوۡثِ ④ |
| 5 పర్వతాలు ఏకిన రంగురంగుల దూది పింజాల్లా (లేక ఉన్నిలా) అయిపోతాయి. | వ తకూనుల్ జిబాలు కల్ ఇహ్‌నిల్ మన్‌ఫూష్ (5) | وَتَكُوۡنُ الۡجِبَالُ كَالۡعِهۡنِ الۡمَنۡفُوۡشِ ⑤ |
| 6 ఎవరి త్రాసు పళ్ళాలు బరువుగా ఉంటాయో. | ఫ అమ్మా మన్ త్సకులత్ మవాజీనుహ్ (6) | فَاَمَّا مَنۡ ثَقُلَتۡ مَوَازِيۡنُهٗ ⑥ |
| 7 అతను మనసు మెచ్చిన భోగ భాగ్యాలతో కూడిన జీవితంలో ఉంటాడు. | ఫ హువ ఫీ ఈషతిర్ రాద్వియహ్ (7) | فَهُوَ فِىۡ عِيۡشَةٍ رَّاضِيَةٍ ⑦ |
| 8 మరెవరి త్రాసు పళ్ళాలు తేలికగా ఉంటాయో, | వ అమ్మా మన్ ఖఫ్ఫత్ మవాజీనుహ్ (8) | وَاَمَّا مَنۡ خَفَّتۡ مَوَازِيۡنُهٗ ⑧ |
| 9 అతని నివాస స్థానం 'హావియా' అవుతుంది. | ఫ ఉమ్ముహూ హావియహ్ (9) | فَاُمُّهٗ هَاوِيَةٌ ⑨ |
| 10 అదేమిటో ('హావియా' అంటే ఏమిటో) నీకేం తెలుసు? | వమా అద్‌రాక మా హియహ్ (10) | وَمَاۤ اَدۡرٰىكَ مَا هِيَهۡ ⑩ |
| 11 అది దహించివేసే అగ్ని. | నారున్ హామియహ్ (11) | نَارٌ حَامِيَةٌ ⑪ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హా అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 102. అత్ తకాసుర్ — సూరతు త్తకాత్సుర్ — 102 سُورَةُ التَّكَاثُرِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 అధికంగా పొందాలన్న ఆశ మిమ్మల్ని పరధ్యానంలో పడవేసింది. | అల్హాకుము త్తకాత్సుర్ (1) | اَلْهٰىكُمُ التَّكَاثُرُ ① |
| 2 ఆఖరికి మీరు(ఈ ఆశల ఆరాటం లోనే) సమాధులకు చేరుకుంటారు. | హత్తా జుర్‌తుముల్ మకాబిర్ (2) | حَتّٰى زُرْتُمُ الْمَقَابِرَ ② |
| 3 ఎన్నటికీ కాదు. మీరు తొందర గానే తెలుసుకుంటారు. | కల్లా సౌఫ తఅ్‌లమూన్ (3) | كَلَّا سَوْفَ تَعْلَمُوْنَ ③ |
| 4 మరెన్నటికీ కాదు... మీరు చాలా తొందరగానే తెలుసుకుంటారు. | త్సుమ్మ కల్లా సౌఫ తఅ్‌లమూన్ (4) | ثُمَّ كَلَّا سَوْفَ تَعْلَمُوْنَ ④ |
| 5 అది కాదు. మీరు గనక నిశ్చిత జ్ఞానంతో తెలుసుకున్నట్లయితే (అసలు పరధ్యానంలోనే పడి ఉండరు). | కల్లా లౌ తఅ్‌లమూన ఇల్‌మల్ యకీన్ (5) | كَلَّا لَوْ تَعْلَمُوْنَ عِلْمَ الْيَقِيْنِ ⑤ |
| 6 మీరు నరకాన్ని చూసి తీరుతారు. | ల తరవున్నల్ జహీమ్ (6) | لَتَرَوُنَّ الْجَحِيْمَ ⑥ |
| 7 అవును! మీరు దానిని ఖచ్చితంగా కళ్ళారా చూస్తారు సుమా! | త్సుమ్మ ల తరవున్నహా ఐనల్ యకీన్ (7) | ثُمَّ لَتَرَوُنَّهَا عَيْنَ الْيَقِيْنِ ⑦ |
| 8 మరి ఆ రోజు (దేవుని) అనుగ్ర హాల గురించి మిమ్మల్ని తప్ప కుండా ప్రశ్నించటం జరుగుతుంది. | త్సుమ్మ ల తుస్‌అలున్న యౌమ ఇజిన్ అనిన్ నఈమ్ (8) | ثُمَّ لَتُسْـَٔلُنَّ يَوْمَىِٕذٍ عَنِ النَّعِيْمِ ⑧ |

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ع అ | అ ఇ ఈ ఉ ఊ = మామూలు 'అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ' లాగా కాకుండా గొంతుక రంధ్రాన్ని కొద్దిగా మూసి పలకాలి. ఉదా: లేగదూడ అరుపులాగా. |
| ث త్స | 'త'కు - 'స'కు మధ్య నుండి ఉద్భవించే శబ్దం. ఉదా: త్సునామీ, సంవత్సరం. |
| ز ذ జ | 'Zoo' లోని 'Z'మాదిరి. |
| ظ జ్వ | నాలుకను స్పూన్‌లాగా మలచి మునిపళ్లను తాకుతూ గాలి విడుస్తూ బొద్దుగా పలకాలి. జ్వ ను చాలా సాఫ్ట్‌గా ఉచ్చరించాలి. |

అరబీ ఉచ్ఛారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 103. అల్ అస్ర్ — సూరతుల్ అస్ర్ — 103 سُورَةُ الْعَصْرِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝ |
| 1 కాలం సాక్షిగా! | వల్ అస్ర్ (1) | وَالۡعَصۡرِۙ ۝١ |
| 2 నిశ్చయంగా మానవుడు నష్టంలో పడిఉన్నాడు. | ఇన్నల్ ఇన్‌సాన ల ఫీ ఖుస్ర్ (2) | اِنَّ الۡاِنۡسَانَ لَفِىۡ خُسۡرٍۙ ۝٢ |
| 3 అయితే విశ్వసించి, సత్కార్యాలు చేసినవారు, పరస్పరం సత్యం గురించి ఉపదేశించినవారు, ఒండొకరికి సహనం (స్థైర్యం) గురించి తాకీదు చేసినవారు మాత్రం నష్టపోరు. | ఇల్ల ల్లజీన ఆమనూ వ అమిలు స్వాలిహాతి వ తవాస్వౌ బిల్ హఖ్ఖి వ తవాస్వౌ బిస్ స్వబ్ర్ (3) | اِلَّا الَّذِيۡنَ اٰمَنُوۡا وَعَمِلُوا الصّٰلِحٰتِ وَتَوَاصَوۡا بِالۡحَقِّ ۙ وَتَوَاصَوۡا بِالصَّبۡرِ ۝٣ |

## 104. అల్ హుమజహ్ — సూరతుల్ హుమజహ్ — 104 سُورَةُ الْهُمَزَةِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ ۝ |
| 1 (ఇతరుల) తప్పులెన్నుతూ, పరోక్ష నిందకు పాల్పడే ప్రతి ఒక్కడికీ మూడుతుంది. | వైలుల్ లి కుల్లి హుమజతిల్ లుమజహ్ (1) | وَيۡلٌ لِّكُلِّ هُمَزَةٍ لُّمَزَةِ ۙ ۝١ |
| 2 వాడు ధనాన్ని పోగుచేసి, పదే పదే లెక్కపెడుతూ ఉంటాడు. | అల్లజీ జమఅ మాలౌఁ వ అద్దదహ్ (2) | اۨلَّذِىۡ جَمَعَ مَالًا وَّعَدَّدَهٗ ۙ ۝٢ |
| 3 తన ధనం ఎల్లకాలం తన వెంటే ఉంటుందని వాడనుకుంటున్నాడు. | యహ్సబు అన్న మాలహూ అఖ్లదహ్ (3) | يَحۡسَبُ اَنَّ مَالَهٗۤ اَخۡلَدَهٗ ۚ ۝٣ |
| 4 ఎన్నటికీ అలా జరగదు. వాడు తుత్తునియలు చేసివేసే దాంట్లో విసిరివేయబడతాడు. | కల్లా ల యుమ్బజన్న ఫిల్ హుత్వమహ్ (4) | كَلَّا لَيُنۡۢبَذَنَّ فِى الۡحُطَمَةِ ۖ ۝٤ |
| 5 ఆ తుత్తునియలు చేసివేసేదాన్ని గురించి ఏమనుకున్నావు? | వమా అద్‌రాక మల్ హుత్వమహ్ (5) | وَمَاۤ اَدۡرٰٮكَ مَا الۡحُطَمَةُ ؕ ۝٥ |

https://teluguislam.net/quran/



| | | | |
|---|---|---|---|
| ح / హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. | خ / ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాంద్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق / క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' | غ / గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గ్గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| | అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు. | ف / ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

| | | |
|---|---|---|
| 6 అది అల్లాహ్ రాజేసినటువంటి అగ్ని. | నారుల్లాహిల్ మూకదహ్ (6) | نَارُ اللّٰهِ الْمُوْقَدَةُ ۙ﴿٦﴾ |
| 7 అది హృదయాల వరకూ చొచ్చుకు పోయేటటు వంటిది. | అల్లతీ తత్తలిఉ అలల్ అఫ్ఇదహ్ (7) | الَّتِيْ تَطَّلِعُ عَلَى الْاَفْـِٕدَةِ ؕ﴿٧﴾ |
| 8 ఆ అగ్ని వారిపై అన్ని వైపుల నుండీ మూసివేయబడుతుంది. | ఇన్నహా అలైహిమ్ ముఅ్స్వదహ్ (8) | اِنَّهَا عَلَيْهِمْ مُّؤْصَدَةٌ ۙ﴿٨﴾ |
| 9 వారు పొడవాటి స్తంభాల (అగ్ని కీలల) మధ్య (చిక్కుకుని ఉంటారు). | ఫీ అమదిమ్ ముమద్దదహ్ (9) | فِيْ عَمَدٍ مُّمَدَّدَةٍ ࣖ﴿٩﴾ |

## 105. అల్ ఫీల్ — సూరతుల్ ఫీల్ — 105 سُورَةُ الفِيلِ مَكِّيَّةٌ

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ |
| 1 ఏమిటీ, నీ ప్రభువు ఏనుగుల వారి పట్ల వ్యవహరించిన తీరును నీవు చూడలేదా? | అ లమ్ తర కైఫ ఫఅల రబ్బుక బి అస్హాబిల్ ఫీల్ (1) | اَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِاَصْحٰبِ الْفِيْلِ ؕ﴿١﴾ |
| 2 ఏమిటీ, వాళ్ల కుట్రను (ఆయన) భగ్నం చేయలేదా? | అ లమ్ యజ్అల్ కైదహుమ్ ఫీ తద్లీల్ (2) | اَلَمْ يَجْعَلْ كَيْدَهُمْ فِيْ تَضْلِيْلٍ ۙ﴿٢﴾ |
| 3 వాళ్లపై ఆయన గుంపులు గుంపులుగా పక్షులను పంపించాడు. | వ అర్సల అలైహిమ్ త్వైరన్ అబాబీల్ (3) | وَّاَرْسَلَ عَلَيْهِمْ طَيْرًا اَبَابِيْلَ ۙ﴿٣﴾ |
| 4 అవి వారిపై మట్టితో తయారైన కంకర్రాళ్ళను కురిపించసాగాయి. | తర్మీహిమ్ బి హిజారతిమ్ మిన్ సిజ్జీల్ (4) | تَرْمِيْهِمْ بِحِجَارَةٍ مِّنْ سِجِّيْلٍ ۙ﴿٤﴾ |
| 5 ఎట్టకేలకు, ఆయన వారిని తిని (తొక్కి వేసి)న తొక్కు మాదిరిగా చేసేశాడు. | ఫ జఅలహుమ్ క అస్ఫిమ్ మఅ్కూల్ (5) | فَجَعَلَهُمْ كَعَصْفٍ مَّأْكُوْلٍ ࣖ﴿٥﴾ |

https://teluguislam.net/quran/



## 106. ఖురైష్ | సూరతుల్ కురైష్ | ١٠٦ سُورَةُ قُرَيْشٍ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 ఖురైషులను అలవాటు చేసిన కారణంగా, | లి ఈలాఫి కురైష్ (1) | لِاِيْلٰفِ قُرَيْشٍ ١ |
| 2 (అంటే) చలికాలపు, ఎండా కాలపు ప్రయాణాలకు వారిని అలవాటు చేసిన కారణంగా, | ఈలాఫిహిమ్ రిహ్లతష్షితాఇ వస్ సైఫ్ (2) | اٖلٰفِهِمْ رِحْلَةَ الشِّتَآءِ وَالصَّيْفِ ٢ |
| 3 వారు ఈ (కాబా) గృహం యొక్క ప్రభువునే ఆరాధించాలి. | ఫల్ యఅ్‌బుదూ రబ్బ హాజల్ బైత్ (3) | فَلْيَعْبُدُوْا رَبَّ هٰذَا الْبَيْتِ ٣ |
| 4 ఆయనే వారికి ఆకలిగొన్నప్పుడు అన్నం పెట్టాడు. భయాందోళనల స్థితిలో భద్రత కల్పించాడు. | అల్లజీ అత్ఆమహుమ్ మిన్ జూఇవ్ వ ఆమన హుమ్ మిన్ ఖౌఫ్ (4) | الَّذِيْٓ اَطْعَمَهُمْ مِّنْ جُوْعٍ ۙ وَّاٰمَنَهُمْ مِّنْ خَوْفٍ ٤ |

## 107. అల్ మాఊన్ | సూరతుల్ మాఊన్ | ١٠٧ سُورَةُ الْمَاعُونِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 తీర్పు (దినము)ను ధిక్కరించే వాడిని నీవు చూశావా?! | అ రఐతల్లజీ యుకజ్జిబు బి ద్దీన్ (1) | اَرَءَيْتَ الَّذِيْ يُكَذِّبُ بِالدِّيْنِ ١ |
| 2 వీడే అనాధను గెంటివేసేవాడు. | ఫ జాలికల్లజీ యదుఉ్‌ఉల్ యతీమ్(2) | فَذٰلِكَ الَّذِيْ يَدُعُّ الْيَتِيْمَ ٢ |
| 3 నిరుపేదకు అన్నం పెట్టమని కనీసం (ఇతరులకు) ప్రేరేపించని వాడు. | వలా యహుద్దు అలా త్వఆమిల్ మిస్కీన్ (3) | وَلَا يَحُضُّ عَلٰى طَعَامِ الْمِسْكِيْنِ ٣ |
| 4 ఆ నమాజీలకు వినాశం తప్పదు ('వైల్' అనే నరకస్థానం వారి కొరకు ఉన్నది). | ఫ వైలుల్ లిల్ ముస్వల్లీన్ (4) | فَوَيْلٌ لِّلْمُصَلِّيْنَ ٤ |
| 5 (ఎందుకంటే) వారు తమ నమాజుల పట్ల అశ్రద్ధ వహిస్తారు. | అల్లజీన హుమ్ అన్ స్వలాతి హిమ్ సాహూన్ (5) | الَّذِيْنَ هُمْ عَنْ صَلَاتِهِمْ سَاهُوْنَ ٥ |
| 6 వారు (ఒకవేళ నమాజు చేసినా) పరులకు చూపటానికి చేస్తారు. | అల్లజీన హుమ్ యురాఊన్ (6) | الَّذِيْنَ هُمْ يُرَآءُوْنَ ٦ |
| 7 అతి సామాన్యమైన వాడుక వస్తువులు సయితం ఇవ్వటానికి వారు నిరాకరిస్తారు. | వ యమ్నఊనల్ మాఊన్ (7) | وَيَمْنَعُوْنَ الْمَاعُوْنَ ٧ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



| | |
|---|---|
| ح హ | పచ్చి మిరపకాయ తినటం వల్ల గొంతు మంటతో గొంతుక రంధ్రాన్ని మూస్తూ హ అంటాము కదా! అలాగా. |
| خ ఖ | 'ఖరము'లోని ఖ లాగా కాకుండా గొంతును కాండ్రించి పలికినట్టు ఖ అని ఉచ్చరించాలి. |
| ق క | కోడిపుంజు చేసే శబ్దం 'క్వా... కా' |
| غ గ | ఒట్టి 'గ' అని కాదు పసికందు అగ్గూ...అగ్గూ... అన్నట్లు; గటర్ గూ... అన్న పావురపు కూతలోని గ శబ్దం. |
| ف ఫ | Fan (ఫ్యాన్)లోని 'F' లాగా. |

అరబీ ఉచ్చారణకై ఏదైనా ఖుర్‌ఆన్ ఆడియో సహాయం తీసుకోగలరు.

## 108. అల్ కౌసర్ — సూరతుల్ కౌత్సర్ — 108 سُورَةُ الكَوْثَرِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ |
| 1 నిశ్చయంగా మేము నీకు కౌసర్ (సరస్సును, మరెన్నో వరాల)ను ప్రసాదించాము. | ఇన్నా అఅ్‌తైనా కల్ కౌత్సర్ (1) | اِنَّآ اَعْطَيْنٰكَ الْكَوْثَرَ ۟ؕ ① |
| 2 కాబట్టి నువ్వు నీ ప్రభువు కోసమే నమాజు చెయ్యి, ఖుర్బానీ ఇవ్వు. | ఫ స్వల్లి లి రబ్బిక వన్‌హర్ (2) | فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ ۟ؕ ② |
| 3 ముమ్మాటికీ నీ శత్రువే నామ రూపాల్లేకుండా పోయేవాడు. | ఇన్న షానిఅక హువల్ అబ్‌తర్ (3) | اِنَّ شَانِئَكَ هُوَ الْاَبْتَرُ ۟ ③ |

## 109. అల్ కాఫిరూన్ — సూరతుల్ కాఫిరూన్ — 109 سُورَةُ الكَافِرُونَ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ |
| 1 (ఓ ప్రవక్తా! వారికి) చెప్పు: "ఓ తిరస్కారులారా! | ఖుల్ యా అయ్యుహల్ కాఫిరూన్ (1) | قُلْ يٰۤاَيُّهَا الْكٰفِرُوْنَ ۟ۙ ① |
| 2 "మీరు ఆరాధించేవాటిని నేను ఆరాధించటం లేదు. | లా అఅ్‌బుదు మా తఅ్‌బుదూన్ (2) | لَاۤ اَعْبُدُ مَا تَعْبُدُوْنَ ۟ۙ ② |
| 3 "నేను ఆరాధిస్తున్న వానిని మీరు ఆరాధించరు. | వలా అన్‌తుమ్ ఆబిదూన మా అఅ్‌బుద్ (3) | وَلَاۤ اَنْتُمْ عٰبِدُوْنَ مَاۤ اَعْبُدُ ۟ۚ ③ |
| 4 "మీరు ఆరాధించే వాటిని నేను ఆరాధించబోను. | వలా అన ఆబిదుమ్ మా అబత్తుమ్ (4) | وَلَاۤ اَنَا عَابِدٌ مَّا عَبَدْتُّمْ ۟ۙ ④ |
| 5 "మరి నేను ఆరాధించేవానిని మీరె లాగూ ఆరాధించరు. | వలా అన్‌తుమ్ ఆబిదూన మా అఅ్‌బుద్ (5) | وَلَاۤ اَنْتُمْ عٰبِدُوْنَ مَاۤ اَعْبُدُ ۟ؕ ⑤ |
| 6 "మీ ధర్మం మీది, నా ధర్మం నాది." | లకుమ్ దీనుకుమ్ వ లియ దీన్ (6) | لَكُمْ دِيْنُكُمْ وَلِيَ دِيْنِ ۟ ⑥ |

Shanti Margam Publications, Hyd | Ph: 7730016040

https://teluguislam.net/quran/



## 110. అన్ నస్ర్ — సూరతున్ నస్ర్ — 110 سُورَةُ النَّصْرِ مَدَنِيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 (ఓ ప్రవక్తా!) అల్లాహ్ సహాయం అందినప్పుడు, విజయం వరించి నప్పుడు, | ఇజా జాఅ నస్రుల్లాహి వల్ ఫత్హ్ (1) | إِذَا جَآءَ نَصْرُ اللّٰهِ وَالْفَتْحُ ① |
| 2 ప్రజలు గుంపులు గుంపులుగా అల్లాహ్ ధర్మంలోకి వచ్చి చేరటాన్ని నీవు చూసినప్పుడు, | వ రఐత న్నాస యద్ఖులూన ఫీ దీనిల్లాహి అఫ్వాజా (2) | وَرَاَيْتَ النَّاسَ يَدْخُلُوْنَ فِيْ دِيْنِ اللّٰهِ اَفْوَاجًا ② |
| 3 నీవు నీ ప్రభువు స్తోత్రంతో సహా ఆయన పవిత్రతను కొనియాడుతూ ఉండు. మన్నింపుకై ఆయన్ని ప్రార్థించు. నిస్సందేహంగా ఆయన మహా గొప్పగా పశ్చాత్తాపాన్ని ఆమోదించేవాడు. | ఫ సబ్బిహ్ బి హమ్ది రబ్బిక వస్తగ్ఫిర్హు. ఇన్నహూ కాన తవ్వాబా (3) | فَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ وَاسْتَغْفِرْهُ ۚ اِنَّهٗ كَانَ تَوَّابًا ③ |

## 111. అల్ లహబ్ — సూరతుల్ లహబ్ — 111 سُورَةُ اللَّهَبِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 అబూ లహబ్ చేతులు రెండూ విరిగి పోయాయి. వాడు సయితం నాశనమై పోయాడు. | తబ్బత్ యదా అబీ లహబివ్ వ తబ్బ్ (1) | تَبَّتْ يَدَآ اَبِيْ لَهَبٍ وَّتَبَّ ① |
| 2 వాడి ధనంగానీ, వాడి సంపాదన గాని వాడికేమాత్రం పనికి రాలేదు. | మా అగ్నా అన్హు మాలుహూ వమా కసబ్ (2) | مَآ اَغْنٰى عَنْهُ مَالُهٗ وَمَا كَسَبَ ② |
| 3 త్వరలోనే వాడు భగ భగ మండే అగ్నికి ఆహుతి అవుతాడు. | స యస్లా నారన్ జాత లహబ్ (3) | سَيَصْلٰى نَارًا ذَاتَ لَهَبٍ ③ |
| 4 ఇంకా అతని భార్య; పుల్లలు మోసుకుంటూ ఆమె కూడా (నరకానికి పోతుంది). | వ మ్రఅతుహూ హమ్మాలతల్ హతబ్ (4) | وَّامْرَاَتُهٗ ۚ حَمَّالَةَ الْحَطَبِ ④ |
| 5 ఆమె మెడలో (ఖర్జూర అకుతో) గట్టిగా పేనిన ఒక త్రాడు ఉంటుంది. | ఫీ జీదిహా హబ్లుమ్ మిమ్ మసద్ (5) | فِيْ جِيْدِهَا حَبْلٌ مِّنْ مَّسَدٍ ⑤ |

## 112. అల్ ఇఖ్లాస్ — సూరతుల్ ఇఖ్లాస్ — 112 سُورَةُ الإِخْلَاصِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 (ఓ ముహమ్మద్-స!) వారికి ఇలా చెప్పు: ఆయన అల్లాహ్ (నిజమైన ఆరాధ్యుడు) ఒక్కడు. | ఖుల్ హువల్లాహు అహద్ (1) | قُلْ هُوَ اللّٰهُ اَحَدٌ ① |
| 2 అల్లాహ్ నిరపేక్షాపరుడు. (ఏ అక్కరా లేనివాడు). | అల్లాహు స్సమద్ (2) | اَللّٰهُ الصَّمَدُ ② |
| 3 ఆయన (ఎవరినీ) కనలేదు. ఆయన (కూడా) ఎవరికీ పుట్టిన వాడు కాదు. | లమ్ యలిద్ వ లమ్ యూలద్ (3) | لَمْ يَلِدْ ۙ وَلَمْ يُوْلَدْ ③ |
| 4 ఆయనకు సరిసమానుడు (పోల్చ దగిన వాడు) ఎవడూ లేడు. | వ లమ్ యకుల్ లహూ కుఫువన్ అహద్ (4) | وَلَمْ يَكُنْ لَّهٗ كُفُوًا اَحَدٌ ④ |

## 113. అల్ ఫలఖ్ — సూరతుల్ ఫలక్ — 113 سُورَةُ الفَلَقِ مَكِّيَّة

| | | |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○ |
| 1 చెప్పు: నేను ప్రాతఃకాలపు ప్రభువు శరణు కోరుతున్నాను – | ఖుల్ అఊజు బి రబ్బిల్ ఫలక్ (1) | قُلْ اَعُوْذُ بِرَبِّ الْفَلَقِ ① |
| 2 ఆయన సృష్టించిన వాటన్నింటి కీడు నుండి, | మిన్ షర్రి మా ఖలక్ (2) | مِنْ شَرِّ مَا خَلَقَ ② |
| 3 కటిక చీకటి క్రమ్ముకున్నప్పటి రాత్రి చీకటి కీడు నుండి, | వ మిన్ షర్రి గాసికిన్ ఇజా వకబ్ (3) | وَمِنْ شَرِّ غَاسِقٍ اِذَا وَقَبَ ③ |
| 4 (మంత్రించి) ముడులలో ఊదే వారి కీడు నుండి, | వ మిన్ షర్రిన్ నఫ్ఫాసాతి ఫిల్ ఉకద్ (4) | وَمِنْ شَرِّ النَّفّٰثٰتِ فِى الْعُقَدِ ④ |
| 5అసూయాపరుడు అసూయ చెంది నప్పటి కీడునుండి (నేను నా ప్రభువు రక్షణ కోరుతున్నాను). | వ మిన్ షర్రి హాసిదిన్ ఇజా హసద్ (5) | وَمِنْ شَرِّ حَاسِدٍ اِذَا حَسَدَ ⑤ |

https://teluguislam.net/quran/



| 114. అన్ నాస్ | సూరతు న్నాస్ | 114 سورة الناس مكية |
|---|---|---|
| అపార కరుణామయుడు, పరమ కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో ప్రారంభం | బిస్మిల్లాహిర్ రహ్మానిర్ రహీమ్ | بِسۡمِ ٱللَّهِ ٱلرَّحۡمَٰنِ ٱلرَّحِيمِ |
| 1 (ఈ విధంగా) చెప్పు: "నేను మానవుల ప్రభువు రక్షణ కోరుతున్నాను. | ఖుల్ అఊజు బి రబ్బి న్నాస్ (1) | قُلۡ أَعُوذُ بِرَبِّ ٱلنَّاسِ ١ |
| 2 మానవుల చక్రవర్తిని, | మలికి న్నాస్ (2) | مَلِكِ ٱلنَّاسِ ٢ |
| 3 మానవుల ఆరాధ్య దైవాన్ని (ఆశ్రయిస్తున్నాను)– | ఇలాహి న్నాస్ (3) | إِلَٰهِ ٱلنَّاسِ ٣ |
| 4 దురాలోచనలను రేకెత్తించి, తప్పించుకునేవాడి కీడు నుండి, | మిన్ షర్రిల్ వస్వాసిల్ ఖన్నాస్ (4) | مِن شَرِّ ٱلۡوَسۡوَاسِ ٱلۡخَنَّاسِ ٤ |
| 5 వాడు జనుల హృదయాలలో దురాలోచనలను రేకెత్తి స్తాడు – | అల్లజీ యువస్విసు ఫీ స్సుదూరి న్నాస్ (5) | ٱلَّذِي يُوَسۡوِسُ فِي صُدُورِ ٱلنَّاسِ ٥ |
| 6 – వాడు జిన్ను వర్గానికి చెందినవాడైనా సరే, మానవ వర్గానికి చెందినవాడైనా సరే! | మినల్ జిన్నతి వ న్నాస్ (6) | مِنَ ٱلۡجِنَّةِ وَٱلنَّاسِ ٦ |

https://teluguislam.net/quran/



## ఖుర్‌ఆన్ పారాయణ క్రమంలో సజ్దా చేయవలసిన సందర్భాలు

దివ్య ఖుర్‌ఆన్ పారాయణం చేస్తున్నప్పుడు ఈ క్రింది సందర్భాల్లో సజ్దా (సాష్టాంగ ప్రణామం) చేయటం సంప్రదాయం.

| క్ర.సం. | సూరా పేరు | సూరా నెం. | ఆయతు నెం. |
|---|---|---|---|
| 1 | అల్ ఆరాఫ్ | 07 | 206 |
| 2 | అర్ రాద్ | 13 | 15 |
| 3 | అన్ నహ్ల్ | 16 | 50 |
| 4 | బనీ ఇస్రాయీల్ | 17 | 109 |
| 5 | మర్‌యమ్ | 19 | 58 |
| 6 | అల్ హజ్ | 22 | 18 |
| 7★ | అల్ హజ్ | 22 | 77★ |
| 8 | అల్ ఫుర్‌ఖాన్ | 25 | 60 |
| 9 | అన్ నమ్ల్ | 27 | 26 |
| 10 | అస్ సజ్దా | 32 | 15 |
| 11 | సాద్ | 38 | 24 |
| 12 | హా మీమ్ సజ్దా | 41 | 38 |
| 13 | అన్ నజ్మ్ | 53 | 62 |
| 14 | అల్ ఇన్‌షిఖాఖ్ | 84 | 21 |
| 15 | అల్ అలఖ్ | 96 | 19 |

★ దివ్య ఖుర్‌ఆన్‌లో మొత్తం పద్నాలుగు సందర్భాల్లో సజ్దా (అనగా సజ్దయె తిలావత్) చేయాలన్న విషయమై ముస్లిం పండితులు, ధర్మవేత్తలందరి మధ్య ఏకాభిప్రాయం ఉంది. ఇమామ్ షాఫయీ గారు అదనంగా ఈ సందర్భంలో కూడా సజ్దా చేయాలని అభిప్రాయపడ్డారు.

సజ్దయె తిలావత్‌లో ఈ క్రింది దుఆ పఠించాలి:

**"సజద వజ్‌హియ లిల్లజీ ఖలకహూ వ స్వవ్వరహూ, వ షక్క సమ్‌అహూ, వ బస్వరహూ తబారకల్లాహు అహ్‌సనుల్ ఖాలికీన్"**

నా ముఖం తనను సృష్టించిన, తనను తీర్చిదిద్దిన, తన చెవులనూ, కళ్లనూ తెరిచినవాని ముందు మోకరిల్లింది. అత్యుత్తమ సృష్టికర్త అయిన అల్లాహ్ శుభకరుడు. *(సహీహ్ ముస్లిం;4:201)*